UNIVERSAL
LIBRARY
OU_204167
UNIVERSAL
LIBRARY

[illegible]

(LAKE OF PALMS)

రొమేశచంద్రదత్

అనువాదకులు :

బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులుగారు



ప్రకాశకులు :

[illegible]

శ్రీ సత్యనారాయణ బుక్‌డిపో,

రాజమండ్రి.

కాపీరైటు రిజిష్టర్డు]

[వెల 2—0—0.

లక్ష్మీ ప్రెస్, వేలూరు.

1947

సుధాకరచ్చంద్రము

మొదటి ప్రకరణము

బంగాళాదేశమునందు నివాసయోగ్యంబైన తాల్పుకారను గ్రామమునకలదు; తాల్పుకారనగా బంగాళీభాషలో తాళ్ళచెరువని యర్థము, ఆ గ్రామమున నొక చెరువు కలదు. ఆ తటాకంబునకు పడ్డాణముపగిది చుట్టును వేనవేలు తాళీవృక్షములు కలవు. ఈ తాళ్ళచెరువువుబట్టియే యాగ్రామమున కానామముకలిగెను. ఆ తటాక ప్రాంతమున పడిచేలు కనుపండుపులై యుండును. పట్టణప్యాన్నము ప్రొద్దు వెత్తినగాని మున్నీటిపుటొత్తిడి దక్కి వసుమతీతలంబు ముష్యముగా సుదయాస్థయములయందుఁ దటాకజలంబు నిరంతరము తాటిచెట్లుపీడచేసి ప్రమ్మఁబడి యుండుటచే సముద్ర జలంబునుఁబోలి నల్లనై యంధకారపుంజమట్లుండును.

ఒక్కనాడు సాయంకాలము భానుఁడస్తగిరిలబ్ధని గ్రుంగినపిదప నొక్క యంగన నడుములోతునీట స్నానము చేయుచు నిలిచియుండెను. ఒడ్డుననున్న మెట్లనీఁద నొమ్మిదియేండ్ల ప్రాయముగల యొకబాలిక తన చెల్లెల్లిం జంకఁబెట్టుకొని తల్లికాక నిరీక్షించుచుండెను. స్నానము చేయుచున్న యాయింతి ప్రక్కనీరు గొంపోవలసిన పెద్దకుండ యొకటి యుండెను. స్నానము చేయుమున్న యా వితంతువుయొక్కయు గట్టుననున్న యిరువురు బిడ్డలయొక్కయుఁ జరిత్ర మిక్కిలి దయనీయమైనది. ఆ పతివ్రత గౌరవముగల కాయస్థకుటుంబమున జన్మించి హరిదాస మల్లికుఁ డనువానికిచ్చి వివాహము చేయబడెను. ఆమె తలిదండ్రులు భర్తయు సామాన్యస్థితి గలవారు. ఆమె మగని కాఁకరముల భూమి యుండెను. కాయస్థుఁడు చేత నాగలిఁబూని దున్నకూడదు. కావున హరిదాసమల్లికుఁడు పాలేళ్ళంబెట్టి తన చిన్నభూమి సేద్యము చేయించుచు వచ్చెను. పండిన ధాన్యమందు దివాణమున కీయవలసిన పన్నులు, పాలేళ్ళకీయవలసిన భాగము పోఁగా మిగిలిన ధాన్యము స్వకుటుంబ పోషణమునకు బాలని హరిదాసు తలు

చుగా ద్రవ్యములేక యిబ్బందినప్పుడప్పు డితరుల సహాయము నపేక్షింప వలసిన వాడి గుచు వచ్చేను. హిందూదేశమున నాలు మగడుఁ గంపెడుపిల్లలుగల కుటుంబము లనేకము లీతెఱంగునఁ నే దినమునకు నాలుగైగణాల రాబడి గలిగి లోకయాత్ర సెంతోకష్ట ముగా గడుపుకొనుచుండుట మనముండలా మెటిగినదేకదా! హరిదాసు సంవత్సరము పాడు గున కష్టపడినను వాని కంతిమాత్రమైనఁ జేఁజిక్కుట కష్టమయ్యె. హరిదాసుయొక్క పెద తండ్రి కుమారుఁడు తారుణీముల్లికుఁడు బర్ద్వాను (వర్ధమాన) పట్టణమున మహారాజుగారి కొలువులో నుండెను. అన్నదమ్ములే పరస్పరసహాయము జేసికొనుట యరుదైన యా దినములలో పెదతండ్రి కుమారులవలన సహాయ మపేక్షించుట యా కాళవృత్తులయొక్క ఫలముల నపేక్షించుటయే యైన నప్పుడప్పుడు తారుణీముల్లికుఁడు, హరిదాసు సొమ్మున కిబ్బందిపడి తన్నడిగినప్పుడు చేబదులుగ పదిగాని నైబుగాని రూపాయలు బదులిచ్చి తిరిగి యత్నఁడా సొమ్మిచ్చివేయునప్పుడు వడ్డీమాత్రము గ్రహింపక నుపకారము చేయుచుండును. ఆట్లగుట హరిదాసు జీవనము మొదటినుండియుఁ గష్టజీవనమే యైన నతఁడు సంతుష్టుఁడై కాలక్షేపము చేయుచు వచ్చెను.

వివాహమైన పదియారు సంవత్సరములకు హరిదాసున కొక ముద్దులకూఁతురు పుట్టెను. ఆ ప్రథమ సంతానముకంటె దరిద్రులు ముద్దిడుదై బిందుదేవి యని పేరు పెట్టిరి. లేకలేక పుట్టినబిడ్డయగుటచే నీఁదు మిక్కిలి గారాబమునం దెరుగుచుండెను. ఇదనీజనకుల గారాబము దాండ్రినాను రూపుమాప లేకదా! అందుచేత బిందు తల్లిదండ్రు లెంతముద్దుచేసినను వీరభద్రుడే నాయుండెను. తారుణీముల్లికుఁడు దివీ నవరాత్రములకు వర్ధమానపట్టణమునుండి స్వగ్రామమగు తార్పిచెరువునకుఁ బోయి తన కూఁతుదైన యమునకు సన్నగువ్వలువలు బంగారుమురుగులు వెండియందెలు కడి యములు మొదలగునవి లెచ్చుచుండును. అదిచూచి తాను చేవవారి బిడ్డనన్నమాట యెఱుగక బిందు తనకుకూడ నట్టివిదెమ్మని పోరుపెట్టుచు వచ్చినంతన తల్లిదండ్రులా పోరు పడలేక యప్పుచేసి బిందు చేతులకు గుల్లమురుగులు, కాళ్ళకు గుల్లకడియములు జేయించిరి. అందుకైన ఋణము హరిదాసు చాలాకాలమునకుఁగాని తీర్పలేక పోయెను. ఋణమైనను నది వస్తురూపముగా నుండుటచే గుటుంబమున కెప్పటి కైన నుపయోగించు విలువసొమ్మని చెప్పవచ్చును. హిందూదేశమున పేద కుటుంబ ములలో స్త్రీలు చేయించుకొను నగలే వారికిఁగల సొత్తగుటచే నదంతగా గుటుంబ మున కెంతో యుపయోగములుగా నుండుట మనమెరుంగుదుము కదా! అందుచే బీదలు నగలకొఱకై ప్రాణులాకుటగర్హ్యము కాదు. ఈబిందులు సమానవయస్కు లగుట బిందు తటుమటుగా నుషతో నాఁడుకొనుటకుఁ బోవుచుండును. బిందు సహ

జముగా సాదుస్వభావయు మితభాషిణియు నగుటచే నుకు కామెయందు గాఢాను రాగముండెను. ఉపకుఁ దల్లిదండ్రులు తినుటకు మిఠాయి పండ్లు మొదలగు మధుర పదార్థము లిచ్చునప్పుఁడామె తన ప్రక్కను మేకపిల్లవలెకదలక మెదలక పేదచూపులం జూచుచు, నిలిచియున్న బిందుని కందు కొంచెము పెట్టుచుండును. తనవారు చేరువ యూరి సంతనుండి తనకు లక్కపిడతలు, బొమ్మలు తెచ్చినవనియు తెచ్చియిచ్చునప్పు డాబాలిక సెనరు గలిగి బిందును జేఁబిలిచి యప్పుడప్పు డొక బొమ్మయు నొక లక్క పిడతయు నిచ్చుచుండును. దానిం జేకొని బిందు పట్టరాని యానందము నొంది పరుగు పరుగున నింటికిం జని తల్లికింజూపి ముటియు చుండును. నిత్యపేద యగుతల్లి కూఁతు కొత్తకొని ముద్దాడి ముద్దులు మూటగట్టి బిడ్డకు దానేమియుం గొని యియ్యలేనందుకుఁ గంటఁ దడి జెట్టుకొనుచుండును. బిందు పుట్టిన నాలుగేండ్లకు హరిదాసునకు మఱియొక పుత్రిక పుట్టెను. పెద్దకూఁతురు కొంచెము చామనచాయ గలది. కాని క్రొత్తగాఁ బుట్టిన యీబాలిక మహారూపవతియై యప్పగసవలె నుండెను. ఆమెమేనిచాయ మేలిమి పలె నుండును. కన్నులచ్చముగ తుమ్మెదలే. పెదవులుదొండపండులే. నవ్వులమృతపుఁ ములే. చక్కనిచుక్కయగు నాబిడ్డకుఁ దల్లిదండ్రులు "సుధ" యని నామకరణముచేసిరి. సుధ యనఁగా నమృతము. సుధకు జననీ జనకుల ముద్దలే కాని మరియేమునుమఁటిసెమలు లేవు. ఆమె పుట్టినపెనుక కుటుంబమునకు వ్యయ మధిక మగుటచే దండ్రికి మనోవ్యథ యధికమయ్యెను. ఏలయన, బిడ్డకు పాలు కావలసివచ్చెను. కాళ్ళకు చిన్న యుంజెలు కడియములు గావలసివచ్చెను. ఇరుగు పొరు గమ్మలక్కలకు బిడ్డను జూపవలసి వచ్చినప్పుడు మందిపరికిణీలు మొదలగునవి కట్టవలసివచ్చెను. వీనికన్నిటికి సొమ్ము కావలసి వచ్చెను. అది లక్షింపనప్పుడు కన్నతల్లి హృదయ మెంత కరుగునో చెప్పఁజాలుంగును. పేదతండ్రి మనోవ్యథ నేకవి వర్ణింపఁజాలును.

ఇట్లు దారిద్ర్యముతోను, మనోవ్యథతోను, హరిదాసు దినమెల్ల శ్రమపడి కుటుంబపోషణ చేయుచుండె వానియిల్లాలు పనిసాధ్వియై యనిని పటిచర్యయందును బిడ్డలపోషణయందును దత్పరతయు సేమాకివచ్చెను. నిదుములు సుఖముగా సెంచికొనుచు సంసార మెఱిగితగా నడపుచుండెను. అమె తెల్లవాఱకమున్ను లేచి వంటచేసికొను నిత్తడిపాత్రలు తోమికొని యిల్లు వాకిలి చిమ్మికొని పిల్లలకుంబాలుపోసికొని వంటచేసి కొను చుండును. మగని భోజనానంతము చెయివుసకుఁబోసి స్నానముచేసి నీరుతెచ్చి కొనును. ఆమెమధ్యాహ్నభోజనముచేసి దొడ్డిలోనున్న చెట్లనీడల బిడ్డలుండానును బవళించి యించుకసేపు నిద్రించుచుండును. సాయంకాలము మరల నెప్పటిపన్లు వంట మొదలగు గృహకృత్యముల నెఱవేర్చి రాత్రిభోజనమగువఱకు నెడతెగక పనిచేసి భర్తను

బిడ్డలను విడ్రుచ్చి యనంతరము తాను కూడుగుడిచి కంచములు పళ్ళేములు తోమకొని తలుపులకు గొళ్ళెములుపెట్టి ప్రాణనాథునిప్రక్కఁ బవళించును. భర్తపేదయేమి తనకోధన మునుగా సెంచికొనుచుది కాపున మరిదాసుభాగ్య నిరుపేదతనమం దుండియు దానిని లెక్కసేయక మిక్కిలి భాగ్యముతో దులతూఁగుచున్నవారికంటె సెక్కువసౌఖ్య మనుభవించుచు సంసారము దిద్దికొనుచుండును. ఆమె నిజముగా పేదరిన మనుభవించు చున్నదా? లేదు. ఆమె కున్న భాగ్యము కోటిలోనొకరికైన దొరకునా? ఎట్లన, నదృష్ట వశమున నామెకు సుగుణవంతుఁడు బరుసోధువునై తన పాలిటిదైవమని చెప్పదగిన భర్త లభించెను. వెండియు వెలతేరిశత్రులనగలుబంటి ముద్దుబిడ్డ లిద్దరుండిరి. ఈభాగ్యము లుండుటంబట్టి యాయిలాలు నిర్విచారముగఁ గాపురముసేయఁగలిగెను, పేదరాలై పరిపూర్ణమైన కులకాంత కితరకంటెఁ గావలసిన దేమున్నది.

కటకటా! యీ సౌఖ్య మామె చిరకాల మనుభవింపఁ జాలదయ్యె. పాపపు విధి నిర్ణయ మటు లుండఁ బదన్య మెట్లు కాగలదు. నుధ జనియించిన నాలుగు సంవత్స రములకు మరిదాసు మళ్ళీక్కు కాలధర్మము నొందెను. ఆప్పు డమ్మహాపతివ్రత శోక పంతప్తమై పలుకూతుమూర్ఛిల్లి, మొత్తికొని, గుండెలు మోదుకొని గ్రామమంతయుఁ బ్రతిధ్వను లిచ్చునట్లు వినువారిగుండెలుపగులునట్లు విలపించెను. పరమసాధ్వీమణు సాయింతి గృహమునకు వల్లభుఁడగు పురుషుని దైవ మంత్రకారముగా శీల గొంపోవల యును? ఆపేదయింటికిం బ్రకాశతగలుగఁజేయు దీపము నతఁ డేలయార్పవలయును? ఊరివా రందఱువచ్చి వారిసంతాపమునుజూచి తాము నించుక విలపించి యామెనూర డించుచు వచ్చిరి. కాపువాండ్రు పొలమునకుఁబోవునప్పు డామెయింటిముందొక నిము సము నిలిచి కంట బడివెళ్ళికొని పోవుచుందురు. భర్తవియోగమైన సంవత్సరమునకు, జ్ఞాతియగు తారుణీమల్లికుఁడు మరిదాసుభాగ్యులను నేవ్యము చేయింప సమకట్టి స్వాధీ నము చేసికొనెను. కాని యతఁ డిచ్చుధాన్యము పాప మావితేంతువునకు నామె యిరు పురుబిడ్డలకుఁ గడుపుండి తినుటకుఁ జాల దయ్యెను. ఇంటిచుట్టు మోరడివేయించికొనుట కైన నామెకు సామర్థ్యము లేకయ్యె. ఇండ్లు కూలియుచున్నను మరల నేయించికొనఁ జాలదయ్యెను. అంచుచేత నాపతివ్రత తనచిన్నయిల్లమ్మికొని వ్రేలువిడిచిన బావగారైన తారుణీమల్లికుని యింటిపద్ద రెక్కలకష్టముచేసి బిడ్డలుం దానును బ్రతుకఁదలంచి వాని యింటికిఁబోయి వానిపాలం బడెను. అక్కడ నామె రెండుసారులు వంట జేయుటయే గాక గృహసంబంధమైన కృత్యములు నీచములనక యుచ్చములనక చేయఁబోచ్చెను. తన గారాబుబిడ్డలసం బింటను, సుధను నేలఁగూర్చుండఁబెట్టి తారుణీమల్లికునికూఁతు సైతికొని మోయుచుండును. ఇంటికి గావలసిననీరు దెమ్మచుండును, అంట్లు తోము

చుండును. కసవుచిమ్ముచుండును. అనాథలై జీవనమునిమిత్త మొకిరియాధారమును బడసినవారు మిక్కిలి యోర్పుగలిగి యుండవలయును గావున నీవితంతువు చీవాట్లకు లెక్కసేయక యెన్నడు నధరస్పందము చేయకయుండెను. అప్పుడప్పుడు హృదయము దుఃఖపూరితమగుటయు నొంటిగ నొకతావున కటిగి కన్నీరువిడిచి మనంబున నీవిధంబున నీశ్వరప్రార్థనచేయుచుండును. "ఓదీనదయాళూ ! నాచిన్నకూనలగు బిందును సుధను రక్షింపుము. వాండ్రు సుఖపడునట్లు లలాటములమీద వ్రాయుము. నీకరుణామృతము వారిపై వెదజల్లుము. సుధకు బిందుకు నేను బ్రతికియుండగానే వివాహము లగునట్లను గ్రహింపుము. నాకింతకన్న గావలసినది లేదు." చెఱువులో మొలబంటు నీటను దిగి స్నానము చేయుచున్న యాపడుచుయొక్కయు మెట్లపైనున్న యిరువురు బాలికల యొక్కయుఁ బూర్వచరిత్రమిది.

కొంతసేపటి కాయింతి నీరముంచి కడవ భుజముపైఁబెట్టుకొని "అమ్మా బిందూ ! యింక నింటికి పోదము లెమ్ము. నీవు చెల్లెలి నెత్తికొనగలవా ? పాపము యింటివద్దనుండి నడచివచ్చునప్పటికి దాని లేతకాళ్ళు నొప్పులెత్తి యుండును. ఆది దూరమెట్లు నడవగలదు ? అయ్యో ! పాపము నిద్రకూడ పోయినదా ? యనుచు నీరు వెడలి బిడ్డలవైపు వచ్చెను." "అవునమ్మా ! చెల్లెలు నిద్రపోయినది. ఏలాగో నేనెత్తుకొని వచ్చెదనులే" యని బిందు తల్లికు త్తరముచెప్పెను. "నా తల్లీ వద్దువద్దు. నిద్రపోవుటచే బిడ్డ యెక్కువ బరువుగా నుండును. కావున నీవెత్తుకొనలేవు. దానిని నాచంక కందిచ్చి నీవు నా చీరకొంగు పట్టుకొని నాతోనె కనేరమ్ము. అదిగో మబ్బులు కాఁబోక్రమ్ముచున్నవి. ఈరాత్రి తెప్పక వర్షముకురియును. త్వరగా బోవుదమురమ్ము" అని తల్లి పలికెను. పలుకుటయు బిందు అమ్మా ! సుధను నేనెత్తుకొని రాగలనే. మొన్నరాత్రి మన కాళిగారియింటికి నేను చెల్లెల నెత్తుకొని రాలేదా ? ఈ కొంచెము దూరమే మోయ లేనా ? యని బదులుచెప్పుటయు "సరే ! అలాగే యెత్తుకొనిరా, కాని చాల చీకటిగా నున్నది. నీవు పడి దానిం బడవేయక జాగ్రత్తగా నడువుము. మొన్న మన యిమ తీర్థములోనుండి వచ్చునప్పుడు దారిలో బడెను. పాపము దానికి మొగముమీద పెద్ద పెద్దగాయము తగిలి నెత్తురు వచ్చె"నని తల్లి యుపదేశపూర్వకముగా బలికెను. ఆ పలుకులు విని బిందు అమ్మా ! ఏర్థమునకే మన యిమ పోయినది ? ఆది కొనితెచ్చికొనిన బొమ్మలు నేను చూచితిని. యెంతబాగున్నవో ? అంతమించి వెక్కిడి కొకినవో ! యని యడిగెను. నాతల్లీ ! నీవెఱుగవఁట. ఆగ్రద్వీపమున నేఁటేట గొప్పపర్వము జరుగును. అక్కడికి [illegible] వ్యాపారులు వస్తువులుపట్టుకొని వస్తారు. అటక్కడి వైష్ణవులు పదార్థాలు ఎగ్గి పూజనము చేయుచుందురు. అనుసూయాదేవియు ఫలములతోను భగవద్గీతలతోను పెండ

యుండును. ఆని తల్లి భక్తికతో బలికెను. అమ్మా ! నీవెప్పుడైన నాతీర్థమునకు పోయితివఁటే యని బిందు ప్రశ్నవైచెను. అందుకుఁ దల్లి యిట్లనియె. "నేను నీయంత పిల్లనై యుండఁగా నొక్కసారి యాతీర్థమునకుఁబోయి చూచితిని. మాయప్పయు, నాయనయు నేను, మాచుట్టాలుకలిసివెళ్ళి మూఁడునా ళ్ళక్కడ జెట్లక్రిందనే బసచేసి యుంటిమి. "చెట్లక్రిందనా? అయ్యోరిలో ఇండ్లులేవా" యని బిందు మహాశ్చర్యముతో నడుగుటయు "నాతల్లీ ! అందఱుకు నిండ్లు దొరకునా? యేఁబదివేలమంది యాతీర్థమునకుఁ వత్తురు. అందుచేత నందఱు జెట్లక్రిందనే యుందురు. ఆక్కడొక పెద్దమామిడితోట యున్నది. ఆచెట్లక్రిందనే వర్తకులు దుకాణము పెట్టుకొని యన్నిసరకుల నమ్ముకొందురని తల్లి బిడ్డకు బదులుచెప్పెను. "అమ్మా ! ఆ తీర్థము నాకుఁ జూడవలెనని యున్నది. ఆది నా కొక్కసారి చూపెట్టవే ?" అని బిందు ముచ్చటపడి వేఁడఁ దల్లి సన్నకంఠముతో "అమ్మా తీర్థమును నీకుఁ జూపించుటకు నేనందరివంటి యదృష్టవంతురాలనా ? ఆ ప్రయాణమునకుఁ జాలడబ్బు ఖర్చగునని పలికెను. ఆ మాటల కిష్టపడక బిందు పోసీ, ముందునాటికి నన్నుబంపు. మన యుమ, కాళి, వెళ్ళిచూడఁగా నేనెందుకు వెళ్ళకూడదే ? యని యజ్ఞానవశమున దనసితి యెఱుంగక పచియించుటయు జనని యిట్లనియె. "నాతల్లీ ! నీవు మంచిదానవు. మోటపట్టు పట్టఁగూడదు. ఉమతండ్రి కాళితండ్రి భాగ్యవంతులు. కావున వారొక్కడకైనఁ బోవఁగలరు. మీరు పేదరాలి బిడ్డలు కారా? మీకు ముచ్చటలు, వేడుకలు తక్కిన వారితోఁబాటు తీరునా ! బ్రహ్మదేవుఁడు మీరు సుఖపడవలెనని మీనొసట వ్రాసినపట్టమున నా కడుపున నేల పుట్టుదురు. బంగారపు బొమ్మలవంటి నా చిటితలులిద్దరు మటియొకరియింటఁ గడుపుకూటి నిమిత్తమై యేలయుందురు ? దైవమా ! నీ నిర్ణయము జరుగుచున్నదిగదా !

కాఱుమబ్బులు, మబ్బుల ననుసరించి గాఢాంధకారములు నలుదిక్కుల వ్యాపించెను. మెఱుపు తళతళమని నడుమనడుమ మెఱయఁజొచ్చెను. మబ్బుపైగాలి చెట్లయాకులను గలగల లాడించుచు వీచఁజొచ్చె. గ్రామమంతయు నిశ్శబ్దముగ నుండెను. నక్కలూళలుతప్ప మటియేధ్వనులు వారిచెవులకు వినఁబడవయ్యె. ఆకసమున నొకటిరెండు నక్షత్రములు దూరమున నేఁ బంటనో మిణుకుమిణుకు మనుచున్న చిన్న దీపముతప్ప మటియు వెల్లురు గానబడుటలేదు. ఆ చిమ్మచీకటిలో బిందు తల్లి చీరకొంగువట్టుకొని చెట్లక్రిందనుండి యూరివ్రుతలో నడువఁజొచ్చెను. చీకటియగుటచేతఁ దల్లి కన్నీరువెట్టు కొని నడుచుచున్నదని బిందు కనుఁగొనలేక పోయెను. ఇట్లుపోయి తల్లి బిడ్డ లిల్లు జేరిరి.

రెండవ ప్రకరణము.

ఆక్కచెల్లెండ్రు

తొళ్ళిచెఱువు గ్రామమున దట్టమగు చెట్లతోట డుమ నొకచిన్న కుటీరము కలదు. అది మట్టమధ్యాహ్నము. చుట్టుప్రక్కల పొలములు మండువేసంగిఁ జండతరుఁడైన భాస్కరుని యెండలో మెఱయం జొచ్చెను. ఘటకారపులు రెండు జాములవరకు పొలములలోఁ బనిజేసి నాగళ్ళు భుజములపై వైచికొని పశువులఁ దోలుకొని యిండ్లకుఁ బోవుచుందురు. అతి పరిశ్రమముచేత నలసిసొలసిన కొందఱు కాపులు గృహముల కరుగలేక పొలములో నేచెట్టునీడనోబడి నిద్రింపుచుండ వారికొఱకు భార్యయో, బిడ్డయో, తోఁబుట్టునో యింటనుండి యన్నము గొనిపోవుచుండెను. కన్నులు మిరుమిట్లు గొలుపు నా మధ్యాహ్నపుటెండలో నీడగల యా గ్రామమే చల్లనితావు. గ్రామము నందలి ప్రతి ప్రదేశమున విశేషముగఁ జెట్లుగిసి వెదురుపొదలయాకులు గాడ్పునకుఁ గదలజొచ్చె. తరుచుగా రెండుమణుగుల బరువుండు పనసపండ్లు తియ్యని నీరుగల కొబ్బరిబొండములు గ్రామమునఁ బ్రతి పాటి పెరటియందుఁ బ్రతియింటిముంగు బండుచుండును. మూఁడడుగుల పొడవుగల యరటిగెలలు నున్నని యాకులనడుమ వ్రేలాడుచు గనులపండువు సేయును. గ్రామమునఁ గొన్నిచోట్ల వీధులకిరుప్రక్కల బొమ్మచెముడు మొదలగు ముండ్లచెట్లు మొలిచి మార్గమును సన్నముగ జేసెను. ఊరిలో సగముభాగ మడవిమొక్కలతో నిండియుండును. ప్రక్కనున్నమామిడితోఁట రెండుమూఁడెకరములనేల నాక్రమించుకొని చల్లదనమునకు దానై నీడలనిచ్చుచు మనోహరముగ నుండును ఆ మధ్యాహ్నమున సూర్యుఁడు తీక్ష్ణములై శూలములట్లున్న తన ధవళ కిరణములను తోఁటలోని చెట్లయాకుల సందునుండి నేల మెఱయుచుండు పచ్చగడ్డిపై బ్రసరింపఁజేయజొచ్చె. ఆ తోఁపునుండి యావలకు వినఁబడునట్లు నిముసమైన నెడలెగక కూయు పావురముదక్క దక్కిన పక్షులన్నియు నెండవేడిమిచేత నోరెండి పలుకఁ జాలవయ్యె.

ఆయూరి నీడగల యొకచోట నొకగృహము గలదు. దాని వీధిచావడికి నలు ప్రక్కలఁ గొబ్బరిమొక్కలు గలవు. దాని వెనుక నొకవాలియు దానినంటి యొక గృహమును గలవు. ఈ గృహమే యింటివారికి నివాసయోగ్యమై శయనయోగ్యమై యుండును. దానికి ముందువైపొక పంచపాళిగలదు. ఈ ప్రక్కనొక చిన్న వంటయిల్లు గలదు. దొడ్డిలో నొక పసులపాక యుండెను. అం దొక్కటే పాడియావున్నది.

ఇవి యన్నియుఁ ద్రాటియాకు గృహములే. ఈ గృహమందుఁ వసియించు కుటుంబము లోనివారప్పుడప్పుడే మధ్యాహ్నభోజనము ముగించియుండిరి. పాయిలోని నిప్పు సయిత మార్పివేయఁబడెను. కోడిమీఁదఁ గాల్చిబట్ట లెండవేయఁ బడియుండెను. దొడ్డిలోనున్న దిగుడుబావినీటిలో వంటగిన్నెలు, పాత్రములు వేయఁబడి యుండెను. కాని వానినప్పటి కెవ్వరుఁ దోమియుండలేదు. ఆబావియొడ్డున గొన్నియరటిచెట్లుమాత్రమేకలవు. తక్కిన దొడ్డి యంతయు ముండ్లచెట్లతో నిండియుండును. పండుకొను గదితలుపు మూయఁబడి యుగడుటచే గదియంతయు నంధకారబంధురమయ్యెను. ఆ గృహయజమానురాలు గదిలో నిటట్టు పచారుసేయుచుండెను. రెండేండ్ల వయసుగల యామె చిన్నబిడ్డ గదిలో నొక చాపమీఁద నిద్రపోవుచుండెను. ఆఱునెలల ప్రాయముగల కొడుకును నిద్రపుచ్చుటకై యామె గదిలో నిటట్టు దిరుగుచుఁ జేతితో బాలకుని దోఁకొట్టుచు నెడనెడ శ్రావ్యముగా జోలపాడుచు వచ్చెను. ఆ యువతి రమారమి యిరువదేండ్ల వయసుగలది. ఆమె కరచరణములు మిక్కిలి కోమలములైయుండెను. ముఖము మఁజులమే యగును. కాని యే కారణంబుననో యించుక తెల్లబారియుండెను. ఆ యెలనాగ కన్నులు వెడదలై నీలోత్పలంబులవలె నిగనిగలాడుచు మొగమున కెంతయు వన్నె దెచ్చుచుండెను. అన్యదేశములందలి యువతు లీవయస్సున నీమెకంటె శరీరదార్ఢ్యము కలిగి ముఖలావణ్యము కలిగియుందురు. హిందూదేశమున నువిద లిరువదియేండ్లు వచ్చునప్పటికి గృహిణులై యిద్దరు ముగ్గురు బిడ్డల తల్లులై యుండుటచేతను సంసార సంబంధములగు మనోవ్యథలు వారిం బీడించుచుండుట చేతను సాధారణముగ ముఖవర్చస్సు దొలంగియుందురు.

కొంతసేపటికి బాలుఁడు నిద్రపోయెను. పెద్దగుట నామెయుఁ జేయి తలగడఁగాఁ బెట్టుకొని కొండొకసేపు విశ్రమింపఁ బండుకొనెను. అది మధ్యాహ్నమైనను. ప్రచండమైన యెండవేడిమిచేత ఒక మార్ధరాత్రమయినవలె మాటుమణిగి యుండెను. బహిఃప్రపంచమువలెనే గదియు నిశ్శబ్దమయి యుండెను. బాలిక యసదృశ యామాత్ బిడ్డలప్రక్క నిదురించెను. సంసారబాధలా సమయమున నామెను విడిచి దవ్వరుగుటచే నా ప్రశాంత సమయమున నామెమొగము మేఘాచ్ఛన్నమయినట్టికంటె వికాసపంథమై యలరుచుండెను. ఆమె రమారమి యొక గంటసేపు నిదురించునప్పటి కేదో చప్పుడయ్యెను. ఆ చప్పుడుని యామె మేలుకాంచె. ఆమె కన్నులు తెఱచి చూచునప్పటికి మెఱుఁగు గన్నుగవతోఁ బరుసన్వ వెన్నెలలుగాయు ముఖచంద్రమండలమతో ముద్దులు మూటగట్టు నొక బాలిక పిల్ల పిల్లతో నాడఁ గొనుచు నామె యెట్టయెదుట గానంబడెను. ఆ బాలిక [illegible]

నా వస్తు వాహనాల కిరోరమున కిద్దుకడియుంటోలె నడిచుచున్నది. తుదకొకను నప్పుడు దూరముగ లాగుచు వినోదము కలిగించెను. ఆ దేశపు నటీమణుల సుకోమలమగు కాని దీర్ఘాలోచన కాని మొలక లెత్తలేదు. అవి నయనాకర్షణము లాసక్తిని గ్రక్కుచుండెను. పెదవులు చిఱునవ్వులతో వెలయు చుండెను. పృథులమైన యూమి బాహువులు మెత్తని పుంపుపుట్టలతో నిండినవేగలలాగున మనోహరములై యుండెను. ఆమెకది పదియారవయేఁడు. బాల్యమునుండి యూపధర్మబ్రహ్మసత్రమునకు సంక్రమించిన చాకిరిన్యము మొదలగుగ వాఁడె నష్టటికిని భాగ్యులేదు.

ఆటు లున్న యూ మద్దుగుమ్మను జూచి గృహయజమానురాలు "సుధా ! యెంత పే పైనదే నీవు పట్టి" యని యడిగెను. ఆప్పు డా యక్కచెల్లెండ్ర కీ క్రింది సంభాషణ జరిగెను.

సుధ—చాలా పే పైనదే ! నీవు గాఢముగ నిద్రపోవుచుంటివని లేపలేదు. ఆక్కయ్యా వాఁడను, ఈ పిల్లపిల్ల నే నెక్కడికిపోయిన నక్కడికిని నా వెంట వచ్చును. నేను పంటయింటి తలుపుపుయూసి యంటుకొన్నలఁ బోయిటకి దిగుపుంగాని కదుకుఁ బోవ నని తూష నన్ను వెంబడించినది.

ఆక్క—గిన్నెలఁ తోమి గదిలో పెట్టితివా ?

సుధ—ఆ. పెట్టితిని. ఆ పని జేసికొని యీ పిల్లపిల్లను పశులశాలలోఁ బడవైచి తిని. కాని యది తెడకల సంయనుండి దూటి మూల నడ్డుకై వచ్చినది. ఈ వస్తువు దానికి గావలెనఁట. కాని నేను దానికియ్యను.

ఆక్క—నీకు రాత్రియూఁ సరిగా నిద్ర లేదా ! నీవు కొంచెము నే పెందుకు నిదపోవే ?

సుధ—'ఆక్కయ్యా ! పగలు నాకు నిద్రరాదే ! అయినను రాత్రి నాకు సరి గానే నిద్రపట్టినది. నీ పిల్లవా డెడ్డిచెప్పు డొక్కసారిమాత్రము నేను మేలుకొంటిని. పిల్లవా డీపూట నేలాగున నున్నాడు ?'

ఆక్క—వాని కిప్పుడు నెమ్మదిగానే యున్నది. రాత్రి యొడలు కొంచెము వేడిగా నుండును. తండ్రి కాట్యానుండి యీ పూట కొంచము ముందుఁ దెచ్చి వేయు దురు. ఆ మందు జ్వరమును తగ్గించి సుఖముగా నిద్ర పట్టించును.

సుధ—ఆక్కయ్యా ! కాట్యానుండి బావ యెప్పుడు వచ్చునే ?

ఆక్క—సాయంకాలము వత్తునని చెప్పివెళ్ళినారు. ఎందుకేమిటి ?

సుధ—(నవ్వుచు) ఎందుకా నేను బావను కొంచెము హాస్యము చేయవలెనని యున్నదిలే ! అది యేమిటో నే నిప్పుడు చెప్పను. బావ రాంగానే చూడఁగలవు. ఆ వేళ నా మీఁద సిరాపాడి వేసినాఁడు. అందుకు నే నిప్పుడు కసితీర్చుకోవలెను.

అక్క—నీ వేమి చేయఁదలచుకొన్నావో చెప్పరాదఁటే!

సుధ—చెప్పఁగ. నీవు ముందుగ నతనితోఁ జెప్పివేయుదువు.

అక్క—చెప్పను లే.

సుధ—చెప్పవుగదా! నిజముగా చెప్పవు గద?

అక్క—నిజముగానే చెప్పను.

అంతట సుధ నీరజాంగుఁడి విప్పి యొక చిత్ర వస్తువుఁ బైకి తీయ మరల నక్క-సొల్లెం డిల్లు సంభాషించిరి.

బిందు—అమ్మాయి! యిది యేమిటే?

సుధ—అక్కయ్యా! చూడఁగానే తెలియ లేదఁటే?

బిందు—తెలియు చున్నది. ఇది జనపనార కాదఁటే?

సుధ—అవును. జనపనారయే కాని దానికి నేను కుసుంభవర్ణమువైచితిని.

బిందు—అట్లయిన నీ కీ రంగుపీఁ చెందుకే?

సుధ—ఎందుకో చెప్పుకో.

బిందు—నేనెట్లు చెప్పుకోగలను.

సుధ—ఇంతే ఇదేచెప్పుకోలేవఁటే. ఈ రాత్రి బావ నిద్రపోవునప్పుడు నేనీ పీఁచాతని గడ్డముకు గట్టి యతఁడు లేచినప్పుడు పెద్దగడ్డం బావజీగారు వచ్చిరారని యొగతాళిజేసి నవ్వెదను. ఇది మంచి వేళకోలము కాదూ?

అని సుధ తనమాటలకుఁ దానే వికవిక నవ్వెను. బిందు లోపలినుండి వచ్చు చిఱునవ్వు నాపికొనలేక యొక్కసారి నవ్వి సుధయొక్క ముఖారవిందమునుఁజూచి తనలో నిట్లని విచారించెను. "ఆయ్యో! నాత్మ వెఱ్ఱిసుధ. నీ చిరునవ్వు లెంత మనోహరములుగా నున్నవే? కటకటా! నీకన్నము కాలిన దనియు నీ బ్రతుకు వృథయైన దనియు నీవెఱుఁగవుగద. ఆ పాపిష్టిదైవ మింతచిన్నతనములో నీ మొగమున నెక్కడవైధవ్యము వ్రాసెనో గదా."

ఈ గ్రంథారంభమం దొకనాటి సాయంకాలము తల్లియు నిద్దఱుకుమార్తెలు తాళ్ళిచెఱువువద్దకు నీరునిమిత్తమువచ్చి యింపటికి పదియొకండు పత్సరములైనది. మనము పైన చదివిన కథనుబట్టి యీ నడుమ కాలగతి యెట్లుమాఱెనో తెలిసికొనవచ్చును. ఈ బాలికలతల్లి జ్ఞాతిగృహమునందు బిడ్డలం బెంచెను. మగని మరణానంతరమామె సౌఖ్యమన నెట్టిదో యెన్నఁడెఱుంగక పోయినను దనకుమారికల కీరువురకు నెట్లయిన వివాహమైనంజాలునని యెల్లప్పుడు గోరుచుండెను. ముద్దుకూఁతుల పెండ్లిండ్లు కన్నులార జూచు కుతూహలముచేతనో వివాహము కాకుండఁ గన్యల నిలుపఁగూడదను మత

నిర్బంధముచేతనో చాలకాలముపటుకు నిలిపిన పురుచి సంబంధములు దొరకవను భయము చేతనో మనదేశమునఁ దల్లిదండ్రులు కూఁతుల కే డెనిమిదేండ్లు వచ్చినది మొదలు భర్తల వెదకు చుందురు. అందుచేతనే తల్లి బిందుసకుఁ బదియవయేఁడు రాఁగానే పెండ్లి నిమిత్తము తొందరపడి వరుని వెదకఁజొచ్చెను. పరుషగల కుటుంబమునఁ బుట్టినను బీదబాలికల కనుకూలసంబంధములు లభించుట యరిదిగదా. పట్టణములందుండు సాగరికులగు తల్లిదండ్రులు కొడుకుల వివాహములప్పుడు వేనవేలు రూప్యములఁ గట్నములుగా నపేక్షించుట యాచారమైయున్నది. పల్లెలలో నీ దురాచార మంతగాఁ బ్రబలి యుండకపోయినను జనసీ జనకులు తమకుమారులకు భాగ్యవంతుల కూఁతులఁ దెచ్చి పెండ్లిచేయుటకై యత్నింతురుగాని మగఁడు మృతినొందఁ జుట్టముల పంచను జేరి రెక్కలకష్టముఁ జేసి పొట్టలో బిడ్డలం బెంచుకొనుచున్న పేదరాలికూఁతు నేతలిదండ్రులు తమకుమారునకు నెటిఁగియెటిఁగి వివాహము జేయుదురు? దిక్కుమాలిన యాయిల్లా లొక్కతెయె బిందు వివాహమును గూర్చి బెంగగొని సంబంధములు వెదకఁ బోచ్చెను. కాని తార్ణమ్మకుఁ బాపము తండ్రిలేని బిడ్డకదాయని జాలిదలచి బిందు పెండ్లినిగూర్చి యేప్రయత్నముఁ జేయలేదు. చుట్టము లంతకంటె నుపేక్షఁ జేసిరి. పేద వారికిఁ చుట్టములకు జుట్టములు కారుకదా. పేదతనమేగాక బిందునకు సౌందర్యలోపము గూడ కలదు. ఇవి కారణములుగఁ జాలసంబంధములు కాలక్రమమున వచ్చుటయు నవియెల్ల నేదోనెపమునఁ జెడిపోవుటయుఁ దటస్థించెను. తారుణీనిర్మికుని భార్య సాయంకాలము లోపలివసారాలోఁ గూర్చుండి ప్రతిదినము బిందు భోజనే వలయఁవించు కొనుచు నప్పుడప్పుడా పేదరాలి నీవిధముగ నూరడించుచుండును.

"అమ్మాయి! పిల్ల పెండ్లినిగూర్చి నీకింత బెంగ నెందుకమ్మా? మనయింటి యాడుపడుచు, పెండ్లింద్దనుగురించి బెంగ బెట్టికొనక్కరలేదు. వీండ్లకు వివాహములు కాకపోవు. మన కుటుంబస్థితి, మన గౌరవము పగ్గకూనపట్టణములో మీ బావగారికున్న యుద్యోగము నెవ రెఱుఁగరు? తలక్రిందుగాఁ దపస్సుఁ జేసిన మన సంబంధమువంటి సంబంధము దొరకునా? అందుచేత నీవు బిందు విషయమున విశేషము మనస్తాపము నొందకుము. మీ బావగారు నవరాత్రములకు వచ్చినప్పుడు నేనాయనతో మాటలాడి మన మర్యాదకుఁ దగినసంబంధము వెదకునట్లు చేసెదను. అదియునుఁగాక మాయమ్మాయి యుమకుఁగూడఁ బదియవయేఁడు వచ్చినదికదా! అన్ని ప్రక్కలనుండి దానినిమిత్తము వందలకొలఁది సంబంధములు వచ్చిపడుచున్నవి. దాని కిప్పుడు పెండ్లిచేయుటకు నే నొప్పుకొంటినా కన్నులనద్దికొని దానిని దీసికొని బోవుదురు. కాని యింతలో వివాహము చేయుట నాకిష్టములేదు. మా చిట్టితల్లికిఁ బెండ్లిచేయఁ దలఁపుమేని మనకుటుంబమునకు

ప్రతిసంబంధమే తీసికొని వత్తుమనదా! కాని యీమకు బిందుకుఁ జక్కఁదనములోఁ గొంచెము భేదమున్నది. ఈమ యెఱుఁగు. బిందు నలుఁగు. దానికిఁదోడుగ నీవద్దడబ్బులేదు. నీమగఁడెల్లవారివలె గడుసరికానందున సాలుగుడబ్బులు వెనుక వేసికొనలేఁ బోయెను. కుటుంబ గౌరవము సమానమైనను బిల్లలిద్దరికిఁ గలభేదమిది. ఆయినను భయపడి ఆదేబెంగ పెట్టికొనకు. నేను మనసారఁదలపెట్టితినా నీకార్యము గట్టెక్కింపగలను" అని హస్తకంకణములు ఘల్లుఘల్లున మ్రోయునట్లు తల ముడుచుకొనుచుఁ దోడికోడలు ధైర్యము సెప్పి బిందుత్తి విచారమును విడిచి కూఁతురు పెండ్లినిమిత్త మువ్విళ్ళూరుచుండును.

అనంతరము జోపినవరాత్రములు వచ్చెను. తారుణీమల్లికుఁడు వర్ధమానమునుండి స్వగ్రామమునకు వచ్చెను. ఆయన వచ్చునప్పుడు భూజావస్త్రములు నగలు డక్కాచీరలు భార్యనిమిత్తము, మంచి పరికిణీగుడ్డలు మొదలగునవి కూఁతురునిమిత్తము, కొన్నివస్తువులు నాకర్లనిమిత్తముఁ దెచ్చెను. వర్ధమానమునుండి నాజరుగారు విలువగల బహు పదార్థములతో వచ్చిరననాక్ష గ్రామమంతయు వ్యాపించెను. ఆయన దర్శనముఁ జేయుటకు జనులు గుంపులుగుంపులుగాఁ బోయిరి. పోయి వారుదయాస్తమయమును లొక్కఁబరుసఁజేసి వాని నూరక పాగడఁజొచ్చిరి. కొందరు పూజఁజేసికొనుటకు సామ్ములేక బదులడుగఁ బోయిరి. మఱికొందఱు వ్యవహారపు జిక్కులఁగూర్చి యాలోచన మడుగఁబోయిరి. ఒకఁడు తన కుమారునకు నుద్యోగమిమ్మని వేఁడబోయెను. మరియొకఁడు వానితోఁ బనియేమియు లేకయే వృద్ధాచార మనుసరించి యాయనదర్శనముఁ జేయుటకుఁబోయి కొంతసేపు పాగడి స్వగృహమునకుఁ బోయెను. ఈ మహోత్సవములలో బిందుమాట యెవరికిఁ గావలెను? పూజలు ముగిసెను. పదునైదు దినములు సెలవులు గతించెను తారుణీమల్లికుఁడు వర్ధమానపురమున కరిగెను. బిందు వివాహ ప్రసంగ మతనివద్ద రాసేలేదు.

చుట్టములసాయ మట్టగుటచేత బింగుత్తి యిరుగుపొరుగమ్మలక్కలఁ గలిసికొని నపుడు వారిని ప్రతికావివాహవిషయమున నోపినసాయముఁ జేయుండని వేఁ చుండును. ఆయమ్మలక్క లామెవేడికోలుచిని, తలయూఁచి "అమ్మా! దానికేమి; మీయమ్మాయికి సంబంధమే వెదకిపెట్టఁజాలమా? ఈపాటి సాయముఁజేయుటకు నీకంటెను ముఖ్యులెవరమ్మా? కాని యాఁడ్డపిల్లలకు పెండ్లిఁజేయుట యీదినములలో మహాకష్టమమ్మా. కట్నమిచ్చుటకు నీదగ్గఱసొమ్ము లేదాయెను. ఈయమ్మాయి తండ్రి యెప్పటి సొమ్మప్పుడే సంసారముకిందఁబెట్టినే కాని ంచెము తెలివి గలిగి నాలుగుడబ్బులు వెనుకఁ జేయలేక

పోయెను. మీబావగారిపలె కొంచెముసొమ్ము నిలువఁజేసినయెడల వివాహమున కింతకష్ట మక్కఱలేక పోవునుగదా తల్లీ. అప్పుడు నీసగనితో ఖర్చులలోఁ గొంచెము మితముగా నుండుమని మేమెన్నివిధములనో చెప్పితిమి. కాని వినలేదు. మగవాఁడేలాగునఁ గర్పుఁ జేసినను నీవైన మామాటఁ జెవిని బెట్టితివా ? చూడు! మఱియిప్పు డెంతతలమీఁదకుపచ్చినదో, పెండ్లియనఁగా మాటలా అయినదీమోయయినది. దానికేమి, ఎక్కడనో యొక చోట సంబంధము తీసికొనిరాలేక పోదుమా, ఎవరివిషయమునసైన నూరకుందుముగాని, చిట్టితల్లి, బిందు విషయమై యశ్రద్ధఁజేయుదుమా ? యని చెప్పఁజుండురు. మనసులో నున్నకోరిక ఫలముదూరమైనకొలఁది బాధయధిక మగుచుండునుగదా ! అందుచేత బిందు తల్లి తనకోరిక గార్హ్యములో వయసుగడిచినపెద్దలతోఁ జెప్పుకొని సహాయమునువేఁడ చెలువుగట్టున వారిం గలిసికొన్నప్పుడు, త్రోవలో నెమురై నప్పుడు విడ్డుకయదేపనిగా వారింబతిమాలుచుండ వారును దమగొప్పతనము తేటపడునట్లామెతో నిట్లనుచుండిరి.

"బిడ్డా ! యిన్నాళ్ళనుండి యీసంగతి మాతో నేల చెప్పకపోయితివి ? చెప్పక యూరకుండిన నెట్లు తెలియును ? కాళితల్లి సంబంధము వెదకివెదకి వేసారి యెంతను గానక చిట్టచివర క్రిందటినెల మాకువ్యవహారమంపినది. అప్పుడు మే మేవో చిక్కులు పడి యొకసంబంధముఁగుదిర్చితిమి. కాళికిఁగూడ మీఅమ్మాయియిఁడే. దానికిఁగూడ పదియపయేఁడువచ్చినది. ఎంతమంచిసంబంధము కుదిర్చినామోచూడుఁడు. వర్ధమానపట్టణ మంచున్న రాయకుటుంబమువారు కుబేరులెయంత ధనవంతులు. సకల భాగ్యభోగ్యములుఁ గలవు. కొండ్లికుమారునకు ద్వితీయము. వయస్సుకొంచము ముదిరినచనుమాటతప్ప లెక్కిన నెత్తియేమియులేదు. కావలసినంత యైశ్వర్యము. ఆ పట్టణములో వారికున్న గౌరవ మెవరికిలేదు. ఎంతపలుకుబడి ! యెంతశ్యసహారము ! ఆయన సెలవుగ దొరలకు విందు చేయుచుండును. వారితోఁగలసి గుఱ్ఱపుబండ్లమీఁద దిరుగుచుండును. వేయేల ? ఆతఁడు ఒమ్మిందారువై శివ మనుష్ఠించుచున్నాఁడు. మేము తలఁచుకోవఁటికాని యాపిల్లతల్లి స్వయముగా వెదకికొనిన నిటువంటి సంబంధము దొరకునా ? ఈరోజులలో మనుష్యులకు స్వాతంత్ర్యములు యిచ్చి పెద్దలతోఁ జెప్పక వ్యవహారములు చేయఁజూతురు కాని యని నెఱవేఱునా ? కాని యిప్పటికైన నీవు తెలివైనపనిఁజేసితివి. మావచ్చుకుపచ్చి యిందులో మమ్మాలోచన మడిగితివి. మామాట జ్ఞాపకమున్నది; కొంతనయమే."

పాప మాపేదరాలు వారిమాటలు మనఃపూర్వకముగా వచ్చినవే యనుకొని కంటఁ [illegible] మ్మగరంకఁ [illegible]

దయార్ద్రహృదయులై మరల నామెతో "నీవిఁకఁ బెండ్లివిషయమున బెంగపెట్టుకొన నక్కరలేదు. మాచెవిని వేసితివిగనుక నీకార్యము నెఱవేఱినదే యని నిశ్చయముగ నమ్ముకో" యని ప్రత్యుత్తర మిచ్చుచుండుఁడు. బిందుతల్లి యరచేతిలో వైకుంఠము గనఁ బడినట్లు, చందమామ చేతికి దొరికినట్లు, మిక్కిలి యుబ్బొంగి పరవళముఁజెంది నిదాఘోర ములుసైతము మానుకొనుచు వచ్చెను. క్రమక్రమమున దినములు వారములు నెలలు గడ చెను. రెండు సంవత్సరములు గతించినను గూఁతునకుఁ బండ్లెండువయేఁడు వెళ్ళివచ్చినను సంబంధము వెదకి తెచ్చు వా రెవ్వరు లేకపోయిరి. హరిదాసుమల్లికున కాగ్రామము నందె యొక ప్రియమిత్రుఁ డుండెను. ఆయనకొకపుత్రుఁడు కలఁడు. అతని పేరు హేమ చంద్రబోసు. హేమచంద్రుఁడు విద్యాభ్యాసముఁజేసి పద్ధమానపుగ్రామునఁ బ్రవేశపరీక్ష యందుఁగృతార్థుఁడై హైచసువులఁ జదువుచుమిత్తము కలకత్తానగరమునకుఁ బోయెను. కాని దైవవశమునఁ దండ్రి పరలోకగతుఁడుకాఁగా, హేమచంద్రుఁడు విద్య ముగింపకయె స్వగ్రామమునకుఁబోయి యే యుద్యోగమునఁ బ్రవేశింపక పితార్జితమైన యా స్థితో గౌరవమునఁ గాలక్షేపమునఁ జేయసాగెను. హేమచంద్రుఁడు బిందును బాల్యమునుండి యెఱుఁగును; కావునఁ జక్కదనముకంటె గుణములయం దధికాసక్తుఁడై యా బాలికను వివాహమాడ నిశ్చయించుకొనెను. ఆవిషయ మాతనిలోనిపెద్దలు తండ్రి స్నేహితుని బిడ్డయెనంతమాత్రమున నిఱుపేదలపిల్లను బెండ్లియాఁడఁ దలఁచుటచేత హేముఁడు బుద్ధిహీనుఁడు నిర్భాగ్యుఁడు నని తలంచిరి. ఆందఱు మిత్రులు మాతులు విఱిచినవారే. హేమచంద్రుని చుట్టములు, కుటుంబగౌరవమునకుఁ బగదని సంబంధముఁ జెడగొట్ట దలఁచిరి. కాని హేముఁడు స్వతంత్రుఁడు. పట్టుదలగలవాఁడు సగుటచే నెవ్వరిమాటలు సరకుసేయక బిందు తల్లికడకుఁబోయి తానే స్వయముగ వివాహము నిశ్చయించుకొనెను. పెద్దలమాట హేముఁడు త్రోసివైచినాఁడను నీసున నూరిలోని యమ్మలక్కలు నీరాడు లేవులలోఁ జేరినప్పుడు "అక్కయ్యా! విన్నావమ్మా! యీచోద్యము, హేమునికెంత సిగులేదో! వానిసాహసముకాల. పెండ్లికాకముందే బిందును దఱుచుగా జూచుటకు వెళ్ళుచుండెనఁట" యని యొకతెయన మఱొకతె "పదినే అంతెన్న చిత్రమువిను. బిందు సాయంకాలము చెఱువుపద్దనుండి వెళ్ళునప్పుడు హేముఁడు త్రోవలోఁగాచిగొని దానితో గుసగుసలు గసగసలును. మాయకలికాలము వచ్చెగదా!" యని వింతలు చూచినట్లే చెప్పుచుండును. ఎవరెట్లు చెప్పుకొన్నను సంబంధము నిశ్చయమయ్యెను. తారుణిభార్యసంగూర్చి నీ సంబంధ మిష్టముగా నేయుండెను. ఆమె వెనుక నభియుచ్చి నట్లు బిందు వివాహమునుఁగూర్చి మగనితో నూటలాడుకున్నను భాగ్యవశమున సంబంధము కుదిరినప్పుడు మాత్రము మనసార సంతసించెను. అంతట సుముహూర్తము నిశ్చయ మయ్యెను. తారుణీనుల్లకుఁడు భార్యయుఁ బిలలనిండాఁ గుంకుమబండి కన్యాప్రదానమొనర్చిరి.

ఈ వివాహమైన కొలదికాలమునసే తారుణిపుత్రికయగు సునుక్కుగూడ మిక్కిలి భాగ్యముగల సంబంధము వచ్చుటచే నా దంపతులు మఱింత యానందమునొందిరి. ఈమాబిందులకొక్క సంవత్సరమందె వివాహమయ్యెను. బిందునకు వివాహమైనదిమొదలు తల్లి సుధకుగూడ బదియవయేఁడు వచ్చినంతనె తాను వివాహమునుగూర్చి మనసునెంతో యాత్రముపడుచు నెడనెడ నిట్లు తలంచు చుండెను. "నేను బ్రతికియుండఁగానే దీనికిగూడ మూఁడుముళ్ళు పడెనా నే నేమైనను భయము లేదు. అప్పుడు నాకోర్కె సఫలమగును" అటులామె తలంచుచుండఁగనే యొక సంబంధము దొరకెను. వరుఁడు సుధకన్నఁ గొంచెము పెదవాఁడు. వివాహానంతరము తల్లి యిరువురుకుమార్తలఁ జేర్చియొక ప్రక్కఁ గూర్చుండిపెట్టికొని కన్నుల నానంద బాష్పములుతొఁగఁగ "నాతల్లులారా! నాజన్మమిప్పటికి తరించిన"దని ముద్దిడి తనయంతటి యర్హస్థవంతురా లీలోకమున లేదని బ్రహ్మానందభరితయయ్యెను. పాప మీ యిల్లాలు పగని మరణానంతరము నేత్రములనుండి యానందబాష్పములువిడిచి మనసారా సంతసించిన దీయొక్కసారికే. ఆహాహా! హైమ మెంత యోర్వలేనివాఁడో కాని సుధకు వివాహమైన కొన్నినెలలకె పుట్టులకు లోకమునకు బరువైనదని కాబో ఱాచేదరాలు కష్టములుగట్టికొని సుధపడుకాలమున నామె నెత్తికొని పోయెను. బిందు పండ్రెండవయేఁట దల్లి పోవుటచే నంతంటి కరుగవలసివచ్చెను. సోమచంద్రుఁడు శ్రద్ధముమ్మనుండి యామెయందదనురాగ మధికముగుటంజేసి నపనాగకుండగుటచే నెవ్వరికింజంకక యాబాలికకు విద్యయు బుద్ధియుఁజెప్పి దయతో నాదరించి యుక్తవయస్కురాలైనపిదప నామె తనయంతదక్షతకు గృత్తి నిశ్వాసములు కలిగియుండునట్లు చేసెను. ఈఁడుపచ్చినపిదప బిందు పరిపూర్ణయువతి యయ్యెను. భార్య యనఁగా నామెకు పతియేదైవము. పతితోడిదే లోకము.

సుధయొక్క చరిత్రము మాత్రము మిక్కిలివిచిత్రమైనది. బదియవయేట నామె వధువై పండ్రెండవయేట విధవయయ్యెను. వివాహ మగుటయెమో వైధవ్యము వచ్చుట యెమో యామెకు దెలియకుండ దా! దిక్కులేని యాబాలనితాదుర్దశ బిందు తనయింటికి దీసికొని పోయెను. సుధ వివాహాలంకారములం దీసినైచి ధవిస్యశాస్త్రములనందినకిరా దలచినకష్టము లేవియో యెఱుఁగక తనయింటు బాలికల పిచ్చపైఁ యాటలాడుచుఁ బాటలబాడుచు గాఁబోసము సేయఁజొచ్చెను. వెనుకటి ప్రకరణములో జెప్పబడిన తెఱఁగున నామె పిన్నితనముతో వాడినయాటలే దానికి వాత్సల్యాంశములు.

ఇట్లు నాలుగు సంవత్సరములు గడిచెను. బిందున కనుపుము బిడ్డలుకలిగిరి. కాలయు నుమయు భర్తలతో గాపురము జేయఁబోయిరి. వారప్పటప్పటి స్వగ్రామమునకు వచ్చి చిన్ననాటి చెలికత్తెయు సమానవయస్కురాలునగు సుధతోడి కష్టసుఖములు జెప్పుకొనుచుండిరి.

మూడవ పరిచ్ఛేదము

పంపతులు.

అప్పుడు జామురాత్రి యయ్యెను. తొళ్ళిచెఱువుగ్రామము తొళ్ళివృక్షముల నీడలఁ బండుకొని నిద్రపోవుదానివలె నుండెను. చంద్రకిరణములు చెట్లయాకులలోఁబడి క్రిందికిఁ బ్రసరింపలేక యలసి యయ్యాకుపాన్పులఁ బండుకొన్నట్లనటనే నిలిచెను. చెట్లు పొదలు తోఁటలు గృహములు తెల్లని ముసుఁగులు వైచికొనిన చెలువమునఁ జూపె. చంద్రమామ కిరణములు తెఱకమధ్యమునఁ దళితళి లాడుచు నీటిమీఁద నాట్యముసేయు తెఱంగున శోభనప్రదములై యుండెను. కాలపురుషుఁడను సేవకుఁడు గ్రామమంతటఁ బఱచిన మల్లెపూల పాన్పుచందంబున వెన్నెల ప్రతిపదార్థమును దెల్లబాఱఁజేసి సకలజంతువులకు బాహ్యాంతఃపహారకముగా నుండెను. గ్రామవాసులలో నసేకులు భోజనముచేసి తలుపులు మూసికొని నిద్రింపఁబోయిరి. అక్కడక్కడ నిదురరామి యొకముసలివాఁడు వీధియరుఁగుపై గూర్చుండి చుట్టలుదాగుచుండెను. ఇంటిపనియంతయు సత్వరముగా జేసికొనలేని యాఁడుదియు నిచ్చటిచ్చటఁ దొంపరతో నంట్లు తోముచు పళ్ళెములు కడుగుకొనుచుండెను. నిశ్శబ్దమైన యానిశాసమయమునఁ దూరపుఁబొలములలో నిదురపట్టని కాపువాఁడు పాడినపాటమాత్రము సన్నసన్నముగా మేలుకొన్నవారి చెవులం బడఁ జొచ్చెను. తక్కిన ప్రపంచమంతయు నిద్రాపరవశమై నిశ్శబ్దమై యుండెను. బిందు గృహకృత్యము లన్నియు జేసికొని భర్త యెంతసేపటికి రానందున మేలుకొని తన మది యరుఁగుమీఁద గూర్చుండెను. చల్లని చంద్రకాంతి యామె చీఁటిమీఁదను విలాసవంతమైన మొగము మీఁదను బడి ప్రొత్తసౌందర్యముఁ దెచ్చెను. నిద్రయు బాఁతకారి జనపదీచుగిడ్డము కట్టి హాస్యముఁజేయఁ దలఁచినది. కాపునఁ జాలసేపు మేలుకొని క్రమ్మకొనివచ్చు నిదుర నాపికొన లేక పండుకొనెను. ఆమె పెదవులు విఱుచుగవు నవ్వునప్పుడు తెఱంచి యున్నట్లే విడి యున్నందున చంద్రకాంతిపైఁ బడినట్లయ్యో మంచికలయు నామె మనఁబున బడి యుండి వచ్చునని బిందు తలంచెను. కొంతసేపు కనిపట్టికొని యుండు నప్పటికి వీధితలుపులపద్ద నడుగులచప్పుడు కాఁగా బిందు వేవేగ లేచి పరుగుపరుగునవెళ్ళి కవాటము దెఱచెను. హేమచంద్రుఁడు గృహమును బ్రవేశించెను. ఆప్పటికిహేమచంద్రుఁడు పదిరుపదినాలుగేండ్ల ప్రాయమువాఁడు. అతనిముఖము సుందరమై తెలిపిన వ్యక్తము సేయు చుండును. అతని లలాట మున్నతముగానుండెను. చాలదూరము నడిచి వచ్చుటచే నతఁడు మిక్కిలి యలసి యుండెను. వాదాక్షులు భూమితో నిండియుండెను. బిందు పీటవేసి హేమచంద్రుఁడు దానిపై గూర్చుండఁ డయామె తనమిత్తము దెచ్చిన చల్లనినీటితోఁ గాళ్ళు చేతులు మొగము గడుగుకొనెను. అంతట వారిద్విధంబున మాటలాడిరి.

బిందు—చాల ప్రొద్దుపోయి వచ్చినావే. ఇంకను భోజనము కాలేదా? ఏమిటో,

హేమ—నేను పెందలకడనే బయలుదేరితిని. కాని కట్నాలో నొక పెద్దకొండ తుండు. నన్ను దనయింటికి దీసికొనిపోయి ఫలహారమును చేయుమని బలవంతపు చెల్లను, మీ రందఱు భోజనము చేసినారా?

బిందు—నుథ భోజనము చేసి పండుకొన్నది. నాభోజనము కాలేదు, గాని నేమిటొండిలు, నీకాకు యిందు వడ్డించెద నుండుండి!

"వా కంతవిశేషముగా నాకలిలేదు. నొండరపడ నక్కఱలేదు" అని భర్త యనుచుండగానే బిందు చప్పుచప్పున నట్టింటనొంచెమునీడ్చి చల్లి చిత్రాసనము బఱచి వంటయింటికిఁ జని నీళ్ళపళ్ళెములో నన్నము పెచ్చిపెట్టి పప్పు వేపలకూర కొన్ని కాయగూరలు మొదలగునవి వడ్డించెను. ఈవంటకములకుం బోడగా వాపె భర్త నిమిత్తము దొడ్డిలోనున్న నిమ్మ చెట్టునుండి పెందునిమ్మకాయలు చెక్కలుగా గోసి సిద్ధముఁ జేసి కొబ్బరిబొండెము తెప్పించుటఁ బడిపైచి యాపుపాలు కాచి పంచదార కలిపి యుంచెను, అత్తఁడుచిత్రాసనమునఁ గూర్చుండఁగా భోజన మారంభి స భార్య ప్రక్కను గూర్చుండి కావలసినవస్తువులు కూర వడ్డింప చుండెను. ఆప్పుడు సంభాషణ లిట్లు సంభాషించిరి.

హేమ—నేను కుటుంబానికి కుందు తెచ్చినాను. అది యిప్పుడు వేయకుము. నిద్ర పట్టక యేడ్చినా వేయవచ్చును. నేను కాట్నా వెళ్ళినచెండవపని యేమియుం గాలేదు.

బిందు—ఎందుచేతఁ గాలేదు,

హేమ—కాట్నాలోఁ జిరకాలమునుండి నే నెఱిగినస్నేహ మొకఁడుండఁగా మీనాన్నగారి పాలములఁ గూర్చి సలహా నడుగుటకువెళ్ళి యుంటిని.

బిందు—ఆయన యేమన్నాఁడు?

హేమ—కోర్టుకు వెళ్ళినఁ గాని వ్యవహారము తేలదని చెప్పినాఁడు.

బిందు—ఛా! మాపెదబాబయ్యగారివిూఁద కక్కుఁగట్టి నేను కోర్టు కెక్కనా? అయ్యో! మానాన్న పోయినతరువాత నన్నుఁ బెంచి పెద్దదానినిఁ జేసినందుకు మంచి సంబంధముఁ దెచ్చి మీకు పెండ్లి చేసినందుకు నే నాయనవిూఁద వ్యాజ్యముపేయనా? మా పెదతల్లి నే నన్న పంచప్రాణములు విడుచును. ప్రతి పండుగకుఁ బ్రతిపర్వమునకు నాకేవో బహుమానములఁ బంపుచునే యుండును. వారివిూఁద వ్యాజ్యము వేయుటకు నా మన సొప్పుకున్నది.

హేమ—(చిఱునవ్వు నవ్వి) నీ వివాహవిషయమై మీ పెదబాబయ్యగారి యుపకారము నే నేమియుఁ బొంద లేదు. నీ వప్పుడు చిన్న పిల్ల వగుటచే జరిగిన సంగతు లెఱుఁగవు. నీ కవి తెలియవలసినంత యవసరము లేదు. ఆయనతో వివాదము లాడుటకు నాకుఁగూడ నెంతమాత్ర మిష్టములేదు. తప్పక వచ్చినవుఁ డేమి చేయవలెను?

బిందు—ఏమయినను సరే కాని మా పెదబాబయ్యగారిమీద వ్యాజ్యములు వేయుట బాగుండదు. అంతేకాక మనకు డబ్బుకూడలేదు. వ్యాజ్యములకు బోలెడు సొమ్ము కావలయును. ఈస్థితిలో మనము కుటుంబసంరక్షణముం జేసికొని భగవంతుండిచ్చిన యీయిద్దఅబిడ్డలను పెంచికొనుచు, నొకతిని 'చేహీ' యని యడుగకుండ గౌరవముగఁ గాలక్షేపము చేసితిమా యదే పదివేలు. మన కేకొఱ్ఱాజ్యములు వద్దు. ఇతరుల సొమ్ము మనకెందుకు? మీ భూములు రత్నగర్భములు. బంగారము పండును. అవి బాగు చేసికొనినయెడల మనము తిని యొకరికి పెట్టవచ్చును. మన కేపదిమందియున్నారు తినుటకు? మీతండ్రిగారి దగ్గ్రమున మనకు దివ్యస్థవన మీయిల్లు దొఱకినది. ఇదియే మనకు రాజ్యము. మహారాజులలాగు మనము సుఖముగా నుండినచ్చును.

హేమ—నేను నిన్ను పెండ్లియాడినప్పుడు మన మెల్లకాలము దారిద్ర్య మనుభవింప వలసి యుండునని యనుకొనలేదు. నీవు పరమశాంతురాలవు. సంతృప్తికలదానవు. మంచిదానవు. గృహములో నిధి యున్నది, యది లేదని విసుగుకొని యెఱుంగవు. ఈవిషయమున దప్ప నా కెన్నఁడు నెదురాడినదాననవు కావు. ఏనను మగవాఁడ నగుటచే నీ కున్నంత శాంతము నాకు లేదు.

బిందు—మన మనుభవించుచున్నది దారిద్ర్యమా? చాలుచాలండి. ఈయిల్లు, యీదొడ్డి, యీఫలవృక్షములు గుంటగా మనకేమికొఱవ. హాయిగా రాజులలాగున నుండవచ్చును. ఇదిగో మహారాజ్ఞను దొఱకని క్రొత్తవస్తువు మీ కొఱకు చేసి యించితిని. తెచ్చెద నుండండి.

హేమ—(చిఱునగవుతో) సరే. నేను రాజును. నీవురాణివి. ఏది రాజుల కయినను దొరకని యాయపురూపవస్తువు చూతము లెమ్ము.

భర్త రాకముందు బిందు దొడ్డిలోనున్న మామిడిచెట్టునుండి కొన్నిపచ్చికాయలు కోసి యెంతో రుచిగిల్లునట్లు కూరవండెను. ఆమాట మగనిభోజనమునడుమ జ్ఞాపికిరాగా నామె లోనికిఁబోని యా కూర నొక తెల్లసిరాతిచిప్పలో వైచి మగని ముందఱ పెట్టి 'మహారాజుగారు దీనినారగింప వలయు' నని నవ్వుచుఁ బల్కెను. హేమచంద్రుఁడాకూర నన్నములోఁ గలుపుకొని యది మిక్కిలి రుచిగానుండుటచే, నిది నిశ్చయముగా మహారాజులకుఁ దగినకూరయే. కాని మిక్కిలిరుచిమైన యీకూర దినునదృష్టము మారాజ్యమువలన రాలేదు. మారాణిగారి చాతుర్యమువలననే గలిగినదని మెచ్చుకొనుచుఁ గూరలు మెదలగువానితోఁ గొంతయన్నము కలుపుకొని తిని కడపట చక్కిర

గలిపినపాలతో మిగిలినయన్నము కలిపికొని తినుచు మంచిపాలిచ్చిన తమ యావును బాలలోఁ జక్కఁగ సరిగాఁ గలిపిన భార్యను గొనియాఁడుచు భోజనము ముగించి చేయిఁ గడుగుకొని భార్య యదివఱకేచుట్టి యప్పు డందిచ్చిన తమలపాకులనూట్లలు నోటనిడుకొని నములుచు భూమివ్యవహారమునుం గూర్చి ప్రసంగము మఱలరాఁగా వారిట్లు మాటాడిరి.

మా పెదబాబయ్యతో నీవ్యవహారములో రాజీనామా చేసికొనుట బాగుండదా! మనకు మధ్యవర్తులుగా నుండి వ్యవహారముఁ బరిష్కరింపఁ గల పెద్దలు గ్రామములోఁ బలమంది కలరు కదా!

హేమ—ఆప్రయత్నమునైనది. కాని కార్యకారి కాలేదు. ఆయన పాలమతనదే యనుచున్నాఁడు. అది తనభుక్తములోనే యున్నదఁట. పదియేండ్లనుండి మరమ్మత్తులఁ జేయించి పన్నులు చెల్లించినాఁడఁట. లెక్కలలోఁ దనపేరు నమోదుచేయించు కొన్నాఁడట. అందుచేత నేమైనను సరే విడిచిపెట్టఁడఁట. కాని నిన్ను సుఖను తనబిడ్డలవలెనే చూచికొనుచుండుటచేత మీకాభూమిలోఁ గొంతభాగము దయాధర్మభిక్షముగ నిచ్చునఁట. భాగమనఁగా మూఁడవ వంతో నాల్గవ వంతో యని యాళి పడుచున్నావేమో, కళ్ళనీళ్ళు తుడుచుట కేరోయొక చవుటిపట్టి నిచ్చును. మనము పెదవాండ్రఁ బేమియుఁ జేయలేమని యఱఁడు బాగుగ నెఱుఁగును. అందుచేతనే యీయాటలాడుచున్నాఁడు.

బిందు—నే నాఁడుదాననుగదా! ఈ వ్యవహారపు చిక్కులు నాకేమియుఁ దెలియవు. ఏమో పెద్దవాఁడు, చిన్నప్పటినుండియుఁ బెంచి పెద్దవాండ్రను జేసినాడు. అందుచేత సతఁడేమిచ్చునో యది పుచ్చుకొని యూరకుండుట మంచిది. పోనియ్యండి. ఆతఁడు తిన్నను మంచిదే. పరాయివాఁడు కాఁడుకదా! కోర్టుల కెక్కితిమా బోలెడు సొమ్ము పోయవలెను. మనదగ్గఱ డబ్బులేమఱకు నెక్కడనైన బదులు తేవలయును. ఆ బదులు తీఱుట యెట్లు? ఒకవేళ మఁమే నెగ్గగలమనుకొనుఁడు. వ్యాజ్యమునకయిన ఖర్చులక్రింద భూమి మనచేతులార మఁమే యమ్ముకొనవలయును. నేలదక్కదుసరేగదా మా పెద్దబాబయ్యతో యావజ్జీవము నోటిమాట కంటిమాపు లేకుండ నుండవలయును. నెగ్గకపోతిమా భూమికి సొమ్ముకుఁ గూడ చెడుదుము. కొద్దో గొప్పో యాయన యిచ్చినంత పుచ్చుకొని తగవులేకుండ జేసికొందము. నే నాఁడ కూతురను. వ్యవహారములు తెలియనిదానను. మీరు మగవారు. అన్నియుఁ దెలిసినవారు కనుక బాగుగ నాలోచించికొని మీకు దోఁచినట్లు చేయుఁడు. వెట్టోమెట్టో నాకు దోఁచినమాట చెప్పినాను.

హేమ—(కొంతసేపాలోచించి మెల్లగా) అవును; నీవాడదానవే. నీవంటి యాఁడది యెవనికి భార్యనై యాలోచన చెప్పుమండునో యతఁడదృష్టవంతుఁడు. నేను ముందుగా నిన్నాలోచన మడుగక వెట్టివాఁడనై యొక్కడిలో వెళ్ళి ప్లీడరులసలహా నడిగి వచ్చితిని. నీవు చెప్పినమాట నాకు నచ్చినది. అలాగేచేసెదను. మీబాబయ్యగారు వచ్చినారఁట. లేపువెళ్ళి యాయనతోఁ గలిసి మాటలాడి యేదో విధమున రాజీచేసికొని యెదను. ఇఁకొకసారి నా కేవ్యవహారములోనైన సలహా కావలసి వచ్చినప్పుడు నా గృహదేవతయైన యీ పెద్దప్లీడరు గారినే యడిగెదను; కాని తిక్కిన ప్లీడర్ల జోలికుఁ బోను.

మగఁడు తన్ను గొప్పప్లీడరుగాఁ బ్రశంసించినందుకు బిందు మునిమునినవ్వులు నవ్వుకొనుచుఁ బ్రసంగము చాలించి గదిలోనికిఁ బోయి పాన్పు సవరించి మఱియొకసారి తాంబూలమిచ్చి మగఁడు పండుకొన్నపిదప నాతిప్రక్కను గూర్చుండి చాలసేపు గృహకృత్యంబులఁ గూర్చి కూటలాపజోచ్చెను. ప్రేమాస్పదులైన దంపతుల సంభాషణ ముల కంతముండదుగదా! అట్లు కొంతసేపు సంభాషణమైనపిదప భార్య భోజనము చేయలేదన్నమాట జ్ఞాపికరాఁగ హేమచంద్రుఁడు ప్రియురాలి నుద్దేశించి నీవింకను భోజనముఁ జేయలేదు కాఁబోలు. వెళ్ళి త్వరగా భోజనము చేయుము. మనమాటలకు తెంపున్నదా. జలయారినట్లూరుమనే యుండునని యామెను త్వరిపెట్టి పంపెను. భర్తకు తనమీఁదఁగల గాఢానురాగముచేత బిందు తనవంటి యదృష్టవంతురాలు లేదని యుబ్బి రెండుఝాములరాత్రి దాటినను భోజనమునకు ప్రొద్దుపోయెనని విచారపడక తిని పనిజేసికొని నిదురింపఁజూచున్న భర్తప్రక్కను బండుకొని సుఖనిద్రఁ బొందెను.

———

సొల్లవ ప్రకరణము.

భవిష్యత్కాల సూచనము.

మఱునాఁడుసాయంకాలము హేమచంద్రుఁడు తారణీమల్లికుని గృహంబున కరిగెను. ఆ గృహావరణమున సింహద్వారము దాఁటగానే రెండుమూఁడు ధాన్యపు గాదెలు కనఁబడెను. ఒక ప్రక్కను పెద్ద పశువులశాలయొకటి యుండెను. దాని నిండ నావులు నెద్దులుగలవు. కొంతదూరమువెళ్ళి దేవతార్చనగృహము కలదు. వేరొకచోట భాగవతములు జలక్రీడలు మొదలగునవి యాడించుటకు స్తంభములమీఁద గట్టిన గొప్ప పాకకలదు. బంగాళాదేశములో ధనపంతులు వినోదములనిమిత్త మిట్టివి గృహావరణము లలో నిర్మించుకొందురు. పుణ్యదినములలో గ్రామమందలి జనులందఱువచ్చి యా వినోదములఁజూచి సంతసించి పోవుచుందురు. మనవైపున నిట్టి వినోదములు వీధులలోనే పందిళ్ళక్రింద జరుగుచుండును. ఆప్పటికి రెండేండ్లక్రిందట తారణీమల్లికుఁడు లోపలి యిండ్లకు సంబంధములేకుండ నిటుకగోడలతో నొక కచ్చేరిగది కట్టించికొనియెను. సూర్యాస్తమయ మగుటచే నొక యిత్తడి స్తంభముమీఁద నా గదిలో దీపము వెలుఁగు చుండెను. ఆ గదిలో నొకప్రక్క నెత్తుగా గట్టఁబడిన దాసవేదికమీఁద జముఖానముపై బాలీసునకుఁ జేరఁబడి హుక్కా త్రాగుచు తారణీమల్లికుఁడు కూర్చుండెను. ఇరుగుపొరుగు వారు కొందఱు దగ్గనమునకువచ్చి యప్పుడప్పటితోఁ బ్రసంగించుచుండిరి. హేమచంద్రుఁడు రాఁగానే మల్లికుఁడు దయగమర నేమముడిగి నేవకునిపిల్చి లోపలికిఁబోయి దోడ్కొని పొమ్మని యానతిచ్చెను. స్త్రీలు వసియించుగదుల పసారాలకు నలుప్రక్కలు తడకలు కట్టఁబడియుండెను. మల్లికుని పడకగది విశాలమై మట్టిదిమ్మల మీఁద కట్టఁబడియుండెను. ఆ గదిప్రక్కను విశాలమైన వంటయిల్లు మఱొకొన్ని చిన్నగదులు గలవు. దొడ్డిలోనొక దిగుడుబావి యుండెను. దానిచుట్టు మామిళ్ళ నారికేళములు మొదలగు ఫలవృక్షముల తోట యుండెను. హేమచంద్రుఁడు నేవకునివెంట లోనికరిగి పెద్దత్తగారింగాంచి నేలఁజూరిగిలఁబడి యామెకు నమస్కరించెను. ఆమె యల్లునిదీవించి కుశలమడిగి లేచి కూర్చుండుమని చెప్పెను. ఆమె నలుపదియేండ్లు వయస్సుగలది. మొగము కలకలలాడు చుండును. చేతులు గుండ్రనై మొద్దుగనుండును. ఆమె పొట్టిగనుండినను నడకనైఖరి మొగలగునని నికాముగనుండక యింపుగ గౌరవనీయముగ నుండును. కాళ్ళనందెలు కడియములు మొదలగు వెండిజతలు, చేతులఁ గంకణాలు ముంగుటలు మొదలగు బంగారపు జతలు ధరియించుండెను. ఆ నగలాపై శరీరమునకుఁ దగియే యుండెను. ముంగస ముఖములు స్నిగ్ధభీషణములు లేఁగివ్రులు కప్పనాఁ భాస్వరయుగుటను సూచించెను. అయిన ఆమె యప్పుడప్పుడొంటికి గర్వోన్నతులఁ బలుకుచుండినను మొత్తమ్మీఁద గలకీ

కట్టుతనము గలిగి వచ్చినవారిని గౌరవించునట్టి మంచి స్వభావము గలదని చెప్పవచ్చును. హేమచంద్రుఁడు లేచి యొక కుర్చీమీఁద గూర్చుండినపిదప, నల్లనకు న[illegible] నీ క్రింది సంభాషణము జరిగెను.

ఆత్త—నాయనా! మీయిల్లు మాయిల్లు గుమ్మములో గుమ్మములాగున మిక్కిలి చేరువనున్నను నీవొకసారియైన నిన్నాళ్ళినుండి మా గడపఁ దొక్కవైతివిగదా? పెద్దదానను బ్రతికియున్నానో లేదో యింతిమాత్రము కనుగొనకూడదా?

హేమ—ఆత్తయ్యా! మీరాలాగున ననుకొనవద్దు. మీక్షేమము ప్రతి నిమేషము దెలియుచునేయుండును. ఏమో పేదవాండ్రముగద నౌకర్లు చాకర్లు లేనివాండ్రము. రోజుల్ల గృహకృత్యములతోను, పిల్లలతోను సరిపోవుచున్నది.

ఆత్త—మంచివంక దొరికినదిలే; నీమాటయటుంచు. మా బిందుకూడా నా కంట బడుటలేదుకద. దాని నీ చేతులతోఁజెంచి పెద్దదానినిఁజేసి నీకు పెండ్లిచేసితినిగదా. అది యొక్కసారివచ్చి పెద్దదానినిఁజూచి పోఁగూడదూ?

హేమ—ఆత్తయ్యా! రాకేమి. ఉభయకుశలమానము లది మీమాటే పలవరించుచుండును. ఉమ పుట్టినింటికివచ్చినదని విన్నదిమొద లిక్కడకు నెప్పుడు వచ్చిపడుదునాయని వేగిరపడుచున్నది. కాని, ఆత్తయ్యా! తెల్లవాఁటి లేచినది మొదలుకొని గంపంత పని. ఆ పయిన యీనడుమ పిల్లవానికి గొంచెము జబ్బుచేసినది దానదీన తీఱికలేక యిల్లు కదలలేదు. పోనీ యొక పరియాయ మా యింటికిఁపండి. పిల్లలను దానినిఁజూచి యొకపూటక్కడినుండి తిరిగిపచ్చును.

ఆత్త—ఆది వీలులేదు. ఉమ భాగ్యవంతుల కోడలయినది. కనుక ఆత్తవారి కామె యిక్కడికి నక్కడికి వెళ్ళుట యిష్టములేదు. దాని యత్తవారు ధనపురములో మిక్కిలి యెన్నికయైన గొప్ప కుటుంబములోనివారు. వెనుక ధనపురమున నవాబులపద్ద దివాను ధనేశ్వరుఁ డుండెడువాఁడని వినలేదూ? ఆయనవంశమువారే వీరు. అంతే గొప్పవారీ చుట్టుపక్కలలేరు.

హేమ—ఆత్తయ్యా! ఆ సంగతిని నేనెఱుఁగుదును.

ఆత్త—ఆవును నీవెఱుఁగకేమి! ధనేశ్వరుని కుటుంబమెఱుఁగని వారెవ్వరు? దానములలోనేమి, ధర్మములలోనేమి యనాథరక్షణములలోనేమి వారికి వారిగొప్పకుఁ దీసిపోరు. వారింటి యాడపడుచుచే పేరుమోసినదొంగతనము చేయుచున్న వగ్గి మోసములో నొకటికిచి రివాహము చేసినారు. నామాట నమ్ముచున్నదో లేదో. ఎంతదేలుమాపాయలు

ఖర్చుచేసినారు. అంతసొమ్ము ఖర్చయినదని వారికేమైన లెక్కయున్నదా, వారికది యెంత ఖర్చా ?

హేమ—(ఇంగ్లీషు చదువుకొని యర్థశాస్త్రము నభ్యసించిన నవనాగరకుడుగుటచే నత్తగారిపల్కులకు కిష్టపడక మెల్లగా) అత్తయ్యా ! అది దూబరఖర్చు కాదా ?

అత్త—అది దూబరఖర్చా ! సరిలే. హే బ్రాహ్మణులకు సంతర్పణలక్రింద, సంభావనలక్రింద, వస్త్రదానములక్రింద విశేషముగ ఖర్చుపెట్టినారు. ఒక బ్రాహ్మణులే కాదు. ఆనాటి జనులెల్ల సైగదినములక్కూడనేపక్షాన్నాగు. అది ధర్మగుణమనుకొనుచుగాని దూబరగాదు. ఎంతపుణ్యమున్నవారలో. వేదములుచదువుకొన్న బ్రాహ్మణులకు, కర్మిష్ఠులకు, శాస్త్రవేత్తలకు విశేషముగ నప్పుడు బహుమానములు దొరికినవి. నాయనా ! పిల్లను మాయింటికి తెన్నట్లు వారు రానీయరు. ఒక్క రోజైన రాత్రిములకు రానిచ్చుచున్నారు. పది దొక్కేటిలు. ఖిమామంగారమ్మాయి వేనగిడి గొన్నాళ్ళు సెలవుమీద వచ్చినారు. ఆయనవచ్చినవెంటనె లెక్కపాగుబు బ్రహ్మానములు పంపడగా బంపగా నిప్పుడొకసారి పంపినారు. రెండువారములకంటె నెక్కువయుంచుటలేదని స్పష్టముగాజెప్పినారు. పదునాలుగురోజులు కాగానే యొకగడియుయుండను. అంచుకయి చీరలు, పండ్లు, పసుపు, కుంకుమ తెచ్చుటకు వర్ధమానమునకు మనుష్యులనంపినాము. రాకరాక వచ్చినదిగనుక కొన్నాళ్ళుండుమని చెప్పితిమి. ఎట్లయినా నీయవద్దా ?

హేమ—అత్తయ్యా ! పోనీ ఈమె మాయింటికి పచ్చుటకు వీలులేదనుకొనుడు నేనే మీ అమ్మాయిని, పిల్లలను మీయింటికి మమను చూచుటకు బంపెదను.

అత్త—తప్పకుండబంపు నాయనా ! దీనిమీద నా దిగులంటినే. కనుక వీలయినప్పుడెల్ల నన్నుచూచుటకు రావలసినదేకదా.

హేమ—ఆలాగే వచ్చుచుండునులెండి. ఈమె యిక్కడ నింక నెన్నాళ్ళుండును ?

అత్త—ఎన్నాళ్ళుండునా ! ఒక్కనిమిషముండును. పగ్గమాసమునుండి వరకులు రాగానే పంపివేయుదుము. షష్టిపూర్తి పగ్గంటకు వచ్చునన్నచో అదియొక పెద్దఖర్చు.

హేమ—అవును.

అత్త—ఆ కష్టినాడల్లుని దీసికొనివచ్చి కట్నములు కానుకలిచ్చుట యొక యాచారమున్నదిగదా! ఏనాటి పద్ధతో ఏర్పాటించినారో యది మనము మానకూడదు గదా! సరేగానీ నాయనా! మీ పిల్లలు బాగున్నారా!

హేమ—చంటిపిల్లవాని కొద్దిరోజులనుండి జ్వరము వచ్చుచున్నది. కాట్యా నుండి మందుదెచ్చి వేయుచున్నాను. కొంచెము నెమ్మదిగా నున్నది.

అత్త—మంచిపనిజేసినావు నాయనా! చిన్నప్పుడు పాపము బిందునకుగూడ ఈలాగునసే తరుచుగా జ్వరము వచ్చుచుండెడిది. అది పట్టి యరవేదపిల్ల. ఏదో దైవానుగ్రహమువల్ల దాని కడుపున రెండుకాయలు కాచినవిగాని, మా బిందు మొన్నమొన్నటి పిల్ల కాదటయ్యా! ఓడ్డ యెంతి నెమ్మదయిన దనుకొన్నావు. ఆకలగుచున్నదమ్మా యన్నము పెట్టుమని నోరెత్తి యడిగి యెఱుగదుగదా. నే పిలిచిపెట్టిన కద్దు. లేనిచో లేదు. మంచినీళ్ళయిన నంతేసుమా నాయనా! నే నంటే ప్రాణముకాదా దానికి. తండ్రి పోయినతఱువాత వాళ్ళత్తల్లి పెంచిపెట్టుకొని వీళ్ళ సంరక్షణము జేయుటయే మానినది. అన్నము తినిపించుట నేనే. బట్టలుకట్టుట నేనే. ఉమయేలాటిదో బిందుకూడ నాకాలాటిదె. అందుచేత నొకమారువచ్చి చూచిపొమ్మను నాయనా!

హేమ—అయ్యో! తప్పక పచ్చి చూచును.

అత్త—క్రిందటి సంవత్సరాత్రిములకు బిందు మాయింటికివచ్చి యానాడే వెళ్ళిపోయినది. ఈసారి యట్లుచేయక రెండుదినములుంచు. అది మాయింటి యాడపడుచు. పూజాదినములలో మాయింట మాతోపాటుండి పనిపాటులలో సాయము చేయవలసినదే; ఆ తొమ్మిదిరోజు లెంతపని ఎంతపని. చుట్టుప్రక్కల రెండుమూడుక్రోసుల దూరములో నున్న పల్లెలలోనివాండ్రందఱు దేవీవిగ్రహము జూచుటకు మందిమందలుగా వచ్చి పడుదురు. నీవు కొచ్చేరోచావడికివచ్చి, నావడినుండియే వెళ్ళిపోవువాడవు కనుక లోపల పనిలోందఱలు నీకుందెలియవు. తెల్లవాఱుజామున గాడిప్రొయిలో నిప్పుంటించి, హండీ లెక్కించి, మధ్యాహ్నము మూడుగంటలపటికు వార్చిపోసినను నిజముగా నొక్క పొత్తుకైన మిగిలెడిది కాదు. ఏమిజనము! ఏమియన్నదానము! లెక్కపెట్టశక్యమా?

హేమ—దేవస్థలమా, నాకుదెలియదా? ప్రతి సంవత్సరము జరుగుచున్న దేవీ [illegible] ఎన్నిమాట్లు పొయ్యినాము? ఎన్నిగుట్లు యెవ్వరేమనుకొరు?

ఆత్మ....ఆయోధ్యానాథుడా ! పెద్దలకుర్యాద విలువకెట్టనట్లు, ఆగుణమే మీరూపు గార్మ్లు చేయుకవచ్చును. అడవిరు పూజలు చేయుచున్నారా? మీపాదపద్మము లెప్పుడును నా హృదయమున నిలుపుకొనియున్నాను. నీ మట్టుకు నీవు పూజచేయుచుండుము చాలదే ప. కొందరు వేర్వేరు వ్యక్తులు గలవారుగనుక మీరూపుగారు చేయుకపోయినట్లెవరి లోకులుందురు, గనుకవ్యక్తము గొప్పదిగనుక దాని పూర్వగౌరవము నిలుపవచ్చు,

ఈవిధముగ మల్లికవాళగౌరవమునుగూర్చియు, నుమ్మత్తీవారగు ధనపుర్మయుల వైభవమును గూర్చియు, తనభాగ్యమును గురించియు దేవీపదత్రాత్రములకు కనయింటి జరుగు పూజలనుగురించియు నెంతసేపటివఱకామె తెంపులేకుండ ప్రపంచించినదో నుదుపు చెప్పఁజాలము. పాపము ప్రొద్దుపోవుటచే హేమచంద్రుని కన్నులు నిద్రావశమున మూతలు పడుచుండెను. అంతచేత నతఁడప్పటికి యంతముట్టో సోకెవంటి సంభాషణము నకు విసుగుఁ జెంది, యామె ధ్యేయమునొందిన నది యని చెప్పుమూగసాకులు నిద్రిం చావుంచెను. ఎంత విసుగుఁజెందిన, నామె తనసోదర మానవంతుఁడ నాపుఁజెప్పలేమీయుఁగ నడుమునడుము నామెయడిగిన ప్రశ్నములకు నవు చవుని యుత్తరమిచ్చు మాత్రమ, ఆ యుత్తరమునుబట్టి తనమాట లల్లుఁడు శ్రద్ధగానాలించుచున్నాఁడని, యామాయాస్వరూపులో గుల్లమువలె తనకథ నామె ముట్టించి పోవుచు వచ్చెను. అప్పటికిబిగింటలువాఁకెను, నిద్రాపరవశుఁడయిన హేమచంద్రుని యద్భుతకథ యుఁ జాలుమాటాడకున్న గదిలోలుపు వద్ద నంజెల చప్పుడయ్యెను. ఆధ్వని జీవనికిటి యామె కథాప్రవాహమున కడ్డు గట్టయ్యెను. ఈమ ధనపురపు ధనేశ్వరుకుటుంబమునా కోడలుకావుట వెలలేని బంగారు నగలు, రత్నాలలోడవ్వులు మేనంతట మెఱయుచుండ జరీ ముద్దపంటి చీరగట్టికొని సొగసులు గుల్కునట్లు మంద మందగమనములతో గది ప్రవేశించి కుశలప్రశ్న మడుగు టకు హేమచంద్రుని యెదుట నిలిచెను. ఆమె యిరువది యేండ్లది. మేనిచాయ శుద్ధసువర్ణ మువలె పచ్చనై లావణ్యము గ్రక్కుచుండెను. నవయౌవన ప్రాగర్భావము చక్కదనమునకుం దోడగుటంజేసి యాగ్రామమున నామెతోఁ బోల్పఁదగిన విలాసవతియేలేదు. కాఱుమబ్బులవంటి తలవెండ్రుకలను సిగ జుట్టికొనియెను. చందమామ వేలు నిశాల ఫాలభాగమున రత్నపుం బాపటబొట్టు మెఱయుచుండెను. సిగమీఁద వజ్రములుచెక్కిన బంగరుతుమ్మెదయమర్పఁబడెను. చేతులనున్న పోచీలు, కంకణాలు మొదలగు బంగారు జతలు వర్ణింపనలవిఁ గాదు. నడుమున వడ్డాణమునకు బదులు మేలుపసిండి మొలతాలు మెఱయుచుండెను. నవరత్నములు చెక్కిన బంగరుపల్లెడయు వైదుషేటల ముత్యాల హారము మెడనలంకరించెను. ఆమె వేషముజూచి హేమచంద్రుఁడు చిన్ననాడు తన కిండ్లిష్షపాఠశాలలో స్త్రీలకు నగలు చేయించుకూడదనిన నాగరకుఁడగుపాధ్యాయుఁడు

చెప్పినమాట జ్ఞప్తికొచ్చినది. తనలో "ఎందుకువచ్చినడంబమిది. సొమ్ముపాడునకేగాని" యనుకొనెను. ఆభరణములు హిందూదేశ స్త్రీలకు జీవనాధారములైన యాస్థియని హోమచంద్రునకుఁ దోఁచలేదు. హిందూదేశ స్త్రీలందరు డంబమునకే యీయాయలంకారములను ధరింపరు. అలంకార రూపకమైనసొత్తు వారికి స్త్రీధనమై స్వాధీనమై పరమపవిత్రమై ఋణప్రదాతకుఁగాని దొరతనమువారికిగాని చేఁబడనటకు వీలులేక యావజ్జీవ మభయప్రదాయకమైయుండును. ఆడుది విత్తుంటైనను సంతానహీనురాలైనను వేయేల! యెంతదిక్కుమాలిన దైనను స్త్రీధనముతోలికిమాత్ర మెవ్వరు వచ్చటకువీలులేదు. కృషివలన జీవించు కాపుకుటుంబము లనేకములు కరవుకాలములలో నాడవాండ్ర వెండిబంగారు నగలమ్ముకొని తినుటవలననే నశింపక నిలువగలిగెను. ఇంక భాగ్యవంతులో పూర్వార్జితములగు నగ్రహారములు మాన్యములు మేడలు మిద్దెలు మొదలగు సర్వస్వము కాలవశమున నన్యాక్రాంతములైపోయినను వంశపారంపర్యముగఁ బలుతరములనుండి గృహముల నుండెడు రత్నాభరణములను సువర్ణాలంకారములను విక్రయించుకొనుటచేతనే కష్టకాలములలోఁ దొల్లింటిగౌరవముఁ గొంతయైన నిలువఁబెట్టికొని జీవించుచున్నారు. నగ లెన్ని యాపదలైన గడిపఁ జాలును కావున హోమచంద్రుఁడనుకొనునట్లు గర్వ్యములు కావు. ఆంతట నుమా హోమచంద్రు లీ లెఱుంగున మాటలాడిరి.

ఉమ—బావా! ఇది సుదినము. ఈవేళ యుదయమున నే నేమంచిమొగముఁ జూచినానో గాని నీదర్శన మైనది.

హోమ—అదృష్టము నాది. నీదికాదు. ఏమో? మాపంటి పేదవాండ్రకు సుకృతము లేనిదే మీపంటివా రగుపడుదురా!

ఉమ—సరి సరి బావా బాగున్నది. నేనిక్కడికి పదిదినములక్రిందట వచ్చినను నీవొక్కనాటికైన నన్నుఁ జూడవచ్చితివి కావుగద! పోనీ దానికేమిలే. నీవు బాగున్నాలుకదా! అక్కయ్య, పిల్లలు బాగున్నారు కదా!

హోమ—ఆ! మేమందరము సెమ్మదిగా నున్నాము. నీవు కులాసాగా నున్నాలె గదా!

ఉమ—ఆ! నీదయవల్ల. నీకు మామీఁద దయ యున్నది గనుక మా క్షేమము విచారించినావు. ఈరాత్రి నీవు భర్తనుమెచ్చుటకైతే నీకు మామీఁద నపారమైనదయకలదు. ఇప్పుడైనను మా బిడ్డక్కయ్య పంపబట్టి నీవు వచ్చియుందువు. చాలప్రొద్దుపోవువఱకు నీ చిక్కుడు నుండకు. నీవెక్కడికో వెళ్ళినాడని యామె యనుమానపడగలదు.

హాసు—(గుటవలు హాస్యపుమాటలు విని ముసిముసినవ్వులు నవ్వుకొని) ఊహూ ! సాధ్యమయినంత త్వరలోనే మీయక్క నిన్నుఁ జూచుటకు వచ్చును. ఆమె ప్రతినిమేషము నీమాటయే స్మరించుచుండును. తెఱపి చేసికొని రావలయునని చాచు చున్నది. రేపు తప్పక వచ్చునులే. అప్పుడు పిల్లలను జూడ వచ్చును.

ఊహ—సరే, రేపుపంపు. ఒక్కసారి పిల్లలను జూడవలయునని యెంతో ముచ్చటగా నున్నది. (ఊహకు బిడ్డలు లేనందున పిల్లలపేరు చెప్పగానే వారినిజూచుట కామెకుఁ గుతూహల మెక్కువయ్యెను.)

హాసు—తప్పక రేపే పంపుదును. నీ పత్తివారియింట నున్నపుడుగూడ నీక్షేమ సమాచారములు తఱుచుగా మీయక్క కనుగొనుచునే యుండును.

ఊహ—ఆది సే సెఱుగనా. బిందక్కయ్యకు నేనంటేప్రాణముకాదా, చిన్నపు డొక్కకంచములోదిని యొక్క మంచమునీఁద పండుకొన్ననాఁటముకామా. ఒకనిమిస మైన నొకరినొకరువిడిచి యున్నవారమా. పెద్దవాఁడైనతరువాతగూడ మేమిద్దఱు యెక్కడుంటేయండి క్రొత్తదిన మొకరినొకరు చూచుచుండునట్లు లొక్కఁగ్రామముననే యుండవలయునని నిరుతొను చుండువారము. కాని దైవయత్నములవల్ల నిద్దఱముఁ దెఱయొకయూరను బడిపోయి దూరమైపోయినాము. ఆ చిన్ననాటి యాటలు ముచ్చటలుఁ దలఁచుకొంటిమా యిప్పటికి నెంతోహాయిగ నుండును. రేపు తప్పక యక్కయ్యాబ్బాను పిల్లలను పంపుసుమా ?

హాసు—సరే యిన్నిమాటలు చెప్పవలెనా ?

ఊహకు బిందును జూచునభిలాష మనసార జనియించెనేకాని నటన నిమిత్తము వచ్చినది కాదు. ఏలయన, గౌరవము సంపాదించుటకై గొప్పవారితో వియ్యమందిన తండ్రిదొరకుఁడంబముకాని యెంతసేపైన వినుము లేక తన గొప్పతనము తనగొడవలుఁ జెప్పికొనుటలోయొక్క వెట్టిగర్వముకాని యామెకడ లేనందునను మఱియెంతో చక్కని దయ్యు బలలేనిరతనాలనగలు మేన దాల్చినదయ్యు మహా శ్రీమంతులకోడలయ్యు రవంతదొరుని గరువము నందక చిన్ననాఁడు తాను బిందుతో జేసిన సెయ్యమును హృదయమునం దుంచుకొనియె. ఆమె యొయ్యారము నామె యైశ్వర్యముఁ జూడఁగానే యామె చుట్టములెల్ల మఱచియుండునని మొట్టమొదట హేమచంద్రుఁ డమయూన పడెను. కాని యామె కొండొకతడవు మాటలాడి తన యత్తవారికుటుంబ గౌఁయనకుం దగిన సలంమున కెడమీయక హృదయపూర్వకమైన ప్రేమను జూపినతోడనే యా

యుమునానము నశించెను. ఉన్నతస్థితి సంపద ముళ్ళగునని చిన్నవాటి సహజమైత్రినిఁ దునుమొట్టింపక యుండుటేని ప్రపంచము సౌఖ్యభూయిష్టమై భాగ్యవంతమై యుండుఁగదా. హేమచంద్రుఁ డట్లుపలికి స్వగృహమునకు బోవఁబలఁపఁ గుమ "బావా నీ పాద ధూళితో మా గృహమునుఁ బావనముఁజేసి యనుగ్రహించితివి కాన చిన్న విందారగించి మమ్ము మఱింత ధన్యులఁజేయ వేడుచున్నాను. కొంచెము ఫలహారముఁజేసి పోవ్వు" మని బతిమాలి రమ్మని యుండెలు ఘల్లుఘల్లుమనిపోయి తాను ముందు నడవసాగెను; హేమచంద్రుఁ డామెనూటి త్రోసివేయలేక వెనువెంట వంటయింటికిఁ జనియెను. ఆ యింట రెండు త్రొవ్వువత్తుల దీపములు ధగధగ వెలుఁగుచుండెను. ఒక వెండియాకులోఁ గొన్ని మధుర పదార్థములు రొట్టెలు నుండెను. దానిచుట్టును వెండిగిన్నెలతోఁ గొన్ని కూరలు క్షీరాన్నము పాలు పెట్టబడి యుండెను. భాగ్యవంతులుగూడ సాధారణముగ పట్టియాకులలోను పళ్ళెములలోను భుజియింతురు. కాని యల్లుఁడు వచ్చినప్పుడు గొప్ప మిత్రులు చుట్టములు వచ్చినప్పుడు తమవైభవముఁ జూచుటకు వెండియాకులు గిన్నెలుఁ బయటికితీయుదురు. పాపము హేమచంద్రుఁడు జన్మమెత్తిన తరువాత తొన్నఁడు సంతవెలఁగలపళ్ళెరంబులలో గిన్నెలలో సంతరుచిగల పదార్థములను భుజించి యెఱుఁగఁడు. ఆ పాత్రలకైనధనము తనకుటుంబమున కొకసంవత్సర గ్రాసమగునని యతఁడు తలంచెను.. ఆంతట నుమ చతురమైన యొక చిత్రాసనము వెండియాకుపద్ద వేయించి, బావా! కూర్చుండుము. మొగమాటపడక యీ చిన్న విందారగింపుము. మావలన లోపములున్న నవి బుద్ధిపూర్వకముగాఁ జేయలేదు. కావున క్షమియింపుమని పల్కెను. హేముఁడు చిత్రాసనమునీవఁ గూర్చుండి భుజియించుచుండ నుమ వాని ప్రక్కనే కూర్చుండి మాటలాడుచుండెను. ఈమ పక్కనిచుక్క. ధనపురముజమీందారుని కుమారుఁడు మిక్కిలి చక్కనివాఁడనేగాని పెండ్లి యాడఁడని పట్టుపట్టుటచే నాతనితండ్రి తొల్లిచెఱువు గ్రామమున నతిలావణ్యవతి యైన యీబాలిక యున్నదని కర్ణాకర్ణిని విని యామె నిమిత్తము విశ్వప్రయత్నముఁజేసి పెండ్లిఁజేసెను. తారుణీమల్లికుఁడు సహజముగ గొంచెము మంచిస్థితిగలవాఁడయినను ధనపురముజమీందారుతో వియ్య మందుటకుఁ దగినభాగ్యవంతుఁడు కాఁడు కావున నీవివాహముచేత నతఁడును, మాయామర్మము లెఱుఁగని వాని భార్యయు మునుపటికంటె నెక్కుడుగౌరవము కలిగి యించుక గర్వించు లయి యుండిరి.

ధనము సకలసౌఖ్యప్రదాయ మని యుమయు నెఱుంగును. కానియంతటి భాగ్యవంతులకోడలై యామె సౌఖ్యపడుచున్నదో లేదో యిప్పటికి మనకుఁ దెలియదు. ఈ కథాప్రచారమున ముందు ముందు మనము ధనపురముజమీందారును గలిసికొని నప్పు

డావృత్తాంతము నెఱుంగ వచ్చును. కాని ప్రస్తుత మొక మాటమాత్రము చెప్పగలము. ఆ చిన్నజమీందారుఁడు బాల్యమును విడిచి యౌవనముఁ బ్రాప్తించినపిదప చక్కఁదన ములమీద నెక్కువమక్కువఁ గలవాడయ్యెనని యు, నొకయేఁడు పైఁబడినకొలఁది భోగపరాయణుఁడు డగుచున్నాడని యు నొకవాడుక లోకమున వెల్లడియయ్యెను. తాళ్ళ చెఱువుపల్లియలో నున్న పేదలచరిత్రల వ్రాయుచున్న మన కీవుడు భాగ్యవంతులు, మదోన్మత్తులు నయిన యాజమీందారులగొడవ లక్కఱలేదు.

ఈమతో హేముఁడు చాలసేపనేకవిషయములను గుఱించి ప్రసంగించెను. ఆ ప్రసంగము రానురాను కొంత తడవున కామె యత్తవారిగొడవలలోనికి దిగెను. అత్త వారి ప్రసంగముపచ్చినప్పు డామె బదులుపలుకక మౌనముతాల్చుచు వచ్చెను. అదిచూచి హేమునిమనస్సునఁ గొంతయనుమానము దానితో వ్యాకులమును గలుగఁ జొచ్చెను. తాళ్ళ చెఱువునం బుట్టినయామెపడుచులలోనెల్ల లావణ్యవంతురాలు భాగ్యవంతురాలు సౌఖ్యవంతురాలు నని పేరువడిన యీ ముద్దుగుమ్మ హృదయ మింత లేతవయసున బింత యను నగ్నిహోత్రముచేత గాల్పఁబడుచుండునా యని సందేహముఁ బోప హేముఁ డామెమొగమువంక రెప్పవాల్పక పలుమాఱు చూచి దొడఁగెను. చూడఁజూడ ననేక రత్నాభరణముల యమరుగుననున్న యామె మనస్సులో పైకి రాక యడఁగియున్న విషాదము కనులొలుకులయందు పైకిరాక యడఁగియున్న కన్నీరు వానికిం బొడగట్టిన ట్లయ్యెను. "ఈమె ముఖారవిందమున గుప్తముగు విషాదము నిజముగా నా కగపడు చున్నదా లేక నాకన్నులు భ్రమఁజెందినవా" యని హేముఁ డొకటి రెండుసారులు తనలోఁ దాను వితర్కించుకొనెను.

ప్రథమ ప్రకరణము

మిత్రదర్శనము

ఆట్లు హేమచంద్రుడు విందారగించి తారుణీమల్లికునిం గలిసికొని తన వ్యవహార మాయనతో మాటలాడి యింటికిఁ బోవ పయన మగునప్పటి కర్ధరాత్ర మయ్యెను. బిందు తలవాకిట నిలిచి భర్త నిమిత్త మెదురు చూచుచుండఁ గొండొకతడవున కామె కతని దర్శనమయ్యెను. అగుటయు నామె మొగము సంతోషముతో వికసింప "నిప్పటి కైన నింటిమాట జ్ఞాపక ముంచుకొని వచ్చినారు నయమే; యెక్కడనో డాగి తప్పినా రనుకొని భయపడుచున్నాను. పాపము మాయుమ తన యత్తవారిగొడవలు చెప్పుమొదలు పెట్టి యుండును. ఆ తియ్యనిపలుకులు చెవులు దోరపెట్టి వినుచు పదలి రాలేకపోయి నారుకాఁబోలు" నని పరిహాస మాడెను. అనవుఁడు "బిందూ! యెందు కీమెత్తని మందలింపులు. అంతవిశేషము ప్రొద్దుపోయినదాయేమి" యని హేముఁడు పలుక అబ్బే! యెంతో ప్రొద్దు పోయినదా రెండు యామము లయినది. ఊరు మాటామణిగినది. మీ స్నేహితుఁడు చీకటిపడగానే వచ్చి మీరిప్పుడే వత్తురో యప్పుడేవత్తురో యని మీనిమిత్త మెదురు చూచుచున్నాడని బిందు ప్రత్యుత్తర మిచ్చెను. అనగానే హేముఁడు తొట్రుపడి యెవరువచ్చినా రెవరు వచ్చినారు. ఏడీ యెక్కడ, యన బిందు రండి చూతురుగాని, యని యాతని లోనికిఁ గొంపోయెను.

లోనికిం జనినతోడనే చక్కని మేనిచాయయు సుందరమగు నెమ్మొగముఁగల యొకపడుచువాఁడు హేమచంద్రుని కెదురుగా వచ్చెను. హేమచంద్రుఁడు వాతనిని గొంతసేపటివఱకు గానవాలుపట్టలేక కలవర మందుచుండ బిందు చిరునవ్వులు నవ్వఁ జొచ్చెను. కొంతతడవునకు హేముఁడు తనమిత్రుని గుర్తుపట్టి యోహోహో! శరచ్చంద్రుఁడా, యని పలుకరించెను. అంతట వారీ క్రిందివిధమున సంభాషించిరి.

శర—ఆవును నేనే జ్ఞాపకము వచ్చినదే?

హేమ—నీవు కలకత్తానుండి యెప్పుడు వచ్చినావోయి. ఎంత మాఱిపోయినావు. నిన్ను నేను చూచి పదియేండ్లయినదిసుమా. నాఁడు మీయప్ప కాళి పెండ్లిలోఁ గలిసి కొనినాము. అప్పుడు నీవు చిన్నపిల్లవాఁడవు. వర్ధమానములోఁ జదువుకొనుచుంటివి. ఇప్పుడు చాల పొడుగైనావు. మీసకట్టు పటుముగ తిరిగినది. అందుచేత వెంటనే పోల్చలేకపోయినాను.

శర—ఆవును. మాయప్ప పెండ్లియైన కొద్దికాలములోనే మాతాతగారు పోయినారు. అంతట మాయమ్మ నాతోఁగూడ వర్ధమానమునకు వచ్చినది. అందుచేత నప్పటినుండి యిక్కడకు రావలసిన యవసరము లేకపోయినది. అందుచేత గృహస్థుఁడైన పిదప ప్రథమశాస్త్రపరీక్షఁ జదువఁ దలచి కలకత్తాకు పోయితిని. యామమ్మనాతో రాక నీయూరికి వచ్చి యుండెను. ఇవి వేసవికాలపు సెలవులు గనుక నేనామెను జూడ వచ్చితిని. పదియేండ్ల తరువాత నేనే మాటిపోవుటయదియొక యాశ్చర్యమా! మీరందఱు మాత్రము మాఅలేదా! మాబింబవదినె నాకంటె నొకయేఁడు పెద్దదన్నమాటయే గాని మేమిద్దఱు మొకయిండువాఁడుపఱలెనె జిన్నప్పు డెంతో సంతోషముతో నాడుకొనువారము. ఒకరిని విడచి యొకరముండువారము కాము. వారియింటికి నేనైనను బోవలయును; నుభ నెత్తుకొని యామెయైన మాయింటికి రావలయును. అప్పుడొకమాఱు మాయింటి ప్రక్కవారి జామిచెట్టునుండి కిఱ్ఱుఁ గొంకిగట్టి జామిపండ్లు దొంగతనముగాఁ గోసికొని వచ్చినది. అమ్మా! చిన్నపుడు బిందెంత గజదొంగనుకున్నావు. అలాటి దిప్పుడు పెద్దయారిందయై యిద్దఱు పిల్లలతల్లియై గృహయజమానురాలై కాపురము జేయుచున్నది.

బింద—(చిఱునవ్వుతో) చాలుచాలు! గజదొంగ లేదు గిజదొంగ లేదు. నాజోలికిరాకు నీమాట జెప్పకొనుము. నీవీయూరిలో నున్నకాలము మామిడిచెట్ల నెక్కఁడనైన నొకపిందియైన నుండినదా? అలాటివాఁడ విప్పుడు కలకత్తా కాలేజిలోఁ జేరి పెద్దచదువులు చదువుచున్నావు. చాల తెలివిమైనవాఁడవని యందఱుఁ జెప్పికొను చున్నారు. ఆదినములలో నీలాగున సెట్లనవలీలగ నెక్కఁగలనాఁడు కోట దొంగతిన ములు చేయఁగలవాఁడు లేఁడు. ఈదినములలో నీలాగున జదువునకు దెలివికి జేయఁబడిన వాఁడును లేఁడు. పదియేండ్లలో నెంతమార్పో చూడు!

శర—ఆబద్ధమాడకు. ఉన్న నిజమంతయు నెప్పు. ఆదొంగతనములు చేయించిన వారు నెవరఁ! చాటునుండి నీవే కాదూ? మీగొడ్డిలో నున్న పచ్చిమామిడి కాయలు తినవద్దని మీ పెత్తి యడ్డుపెట్టుచు వచ్చినంతన నేను నీకంటిపడఁగానే కోడి దుమికి చెట్లక్కి కాయలుకోసి వంట యింటివసారాలో నీవు నిలిచి యుండఁగా నేను గిరవాట్లు వైచెదువాడవు కానా? జ్ఞాపకము వచ్చినదా?

హేమ—(నవ్వుచు) చాలు చాలు. ఒకరిగుట్టు లొకరు బయటపెట్టికొనకండి. మీరు చేసే చెప్పకొన నక్కఱలేదు. మీరిద్ద రెంత గజదొంగలో నేనెఱుంగుదును.

(ఆని శరచ్చంద్రునితో) చంద్రా ! ఆదినములలో నేనుగూడ మీయింటికి వచ్చు చుండెడి వాడను. జ్ఞాపకమున్నదా ! అక్కడనే సుధాబిందు లిద్దలు నుండువారు. ఆప్పటికి సుధ యూ యేండ్లది. (ఆని సుధవంకఁజూచి) సుధా ! మీయక్కతో గలిసి పీరి యింటికి వెళ్ళెడుదానపు జ్ఞాపకము లేదటే !

సుధ —(తన చిన్నాటిసహకారి యగు శరచ్చంద్రఘోషు మొగము జూచి కొంచెము సిగ్గుపడి తలవంచి) ఆవును. జ్ఞాపకమువచ్చినది.

హేమ—ఆయితే చంద్రా ! నీభోజన మైనదా ?

శర—ఆయినది. ఈవేళ బిందువదినె మామిడికాయ పచ్చడి యొకటిపసందుగా జేసిన దనుకొన్నావు. ఈలాటిపచ్చడి నెప్పుడు నేను తినలేదు.

బిందు— (పరిహాసముగా) సందెనీడకటిలో మామిడిచెట్లెక్కి కాయలెత్తికొని పచ్చి తిన్నప్పటికన్న బాగున్నదా ?

శర—సందేహమా ? అంతకన్న బాగున్నది. పచ్చికాయలు పలుమాఱులు తిన్నాను. కాని యిట్టిపచ్చ డెప్పుడు తినలేదు. జిహ్వా లేచివచ్చుచున్నదికాదా?

బిందు—అప్పుడు పచ్చడిచేసినదాఁక ఆగుటకు నీ కోపికయేది ?

హేమ—(బిందుతో) సుధయు నీవుగూడ భోజనము చేసినారా ?

బిందు—సుధ యన్నము తిన్నది. నాభోజనము కాలేదు. మీది కడుపులుండిన చేరములాగున్నది. ఆత్తవాటయింట విం దాఁకగించి పచ్చినట్లున్నారు. నేనింకఁ బోయి భోజనము చేసివత్తునా ? మీ కేపూట నేమియు నాశ లేదుగదా ?

హేమ—ఆవును. మీ పెదబాబయ్యగారియింటఁ గడుపులుండాతిన్నాను. నీవు భోజనముఁ జేసి రమ్ము.

అంతట బిందు భోజనమునిమిత్తము వంటసాలకుఁ జనియెను. సుధ బావగారు పచ్చవఱకు మేలుకొనియుండి యూయన వచ్చినపిదపఁ గొంతసేపు మాటాడి పసారాలో నొకచాపఁ బఱచికొని పండుకొనియెను. ఆమె లేతపసన్ను విచ్చాగములకు నిలయము కానందున బండుకొనినతోడనే మలయమారుతముయొక్కయుఁ బయిపయిఁ ప్రసరించు వెన్నెలయొక్కయుఁ జల్లదనముచేత నామెకు హాయిగ నిదురపట్టను. తాళ్ళిచెరువు గ్రామ మంతయు నిశ్శబ్దమై నిద్రావశమైయుండెను. శరచ్చంద్రఘోషు హేమచంద్ర

బోసుతో మఱల సంభాషణ మారంభించెను. వా రిరువురుఁ జిరకాలమునకు గలసికొన్న మిత్రు లగుటచే వారి సంభాషణమున కెడలెంపులు లేక పోయెను. ఘోషకుటుంబము బోసుకుటుంబము సంబంధబాంధవ్యములచేత పూర్వులనాటనుండియు బద్ధములై యుండెను. దానికిం దోడుఁగ నా యుభయ పరిశానుకూలురు నగు హేమచంద్ర శరచ్చంద్రులు చిన్ననాటనుండియుఁ బరమ మిత్రులు. హేమచంద్రుఁడు శరచ్చంద్రుని తన తమ్మునియట్లభావించి యాతని యౌదార్యమును చిత్తైర్మల్యమును సంభాషణపటిమను గ్రహించి తద్దయు నాదరించెను. శరచ్చంద్రుఁడు హేముని దన యన్నయట్ల భావించి వానియెడ మిక్కిలి గౌరవ ముంచెను. ఎడతెగని యా యిరువుర సంభాషణముఁ జరుగుచుండఁగనే భోజనముఁజేసి బిందు వచ్చి తనచెల్లెలు సుధ తలగడలేక పండుకొనుటఁ జూచి యామె తలను మెల్లగ దన తొడపై నిడుకొని ప్రేమాతిశయమున అలకలు నిమురుచు తానుగూడ సంభాషణములో దిగెను. అంతట వా రిట్లు ప్రసంగించిరి.

హేమ—చంద్రా ! నీ విప్పుడు బియ్యేకుఁ జదువుమన్నావుగదా ! ఇక నైదాఱు నెలలోఁ బరీక్షయగును. పరీక్షలోఁ జేటేన పిరప నేమిచేయుదువు ?

శర—ఆ విషయమై నేను యోచింపలేదు. మాయమ్మ కాశీవెళ్ళవలెనని సంకల్పించుకొన్నది. అందుచేత నా పరీక్ష ముగియగానే నన్నిక్కడకు రమ్మనియు మాభూమి పుట్ర చూచికొమ్మనియు నన్నామె బలవంతపెట్టుచున్నది. ఆసికొంచెము. దానివలన నేఁడాది కాలాఁడు పండలడూపాయలకంటె నెక్కువరాదు. మాయమ్మ కాశీలోనే దన జీవితకాలశేషముఁ గడపఁ దలచుకొన్నది గావున నామె నక్కడ ప్రవేశపెట్టి భూముల మీఁద శిస్తామె కిచ్చుచు నేనేదైన తగిన యుద్యోగము సంపాదించికొనవలయునని యున్నది. ఈ నెలవులలో నేను మాయమ్మను గాశీఁ దీసికొని పోవుటకుం దగు నేర్పాటులు చేసినాను.

హేమ—నీయాలోచన బాగుగ నున్నది. మీ తల్లి కాశిలో నివసింపఁ దలఁచుకొన్నది గావున తప్పక యామె నక్కడ దిగవిడచి తిరిగి కలకత్తాకుఁ బోయి కాలేజీలోఁ జేరి కష్టపడిచదువు. పరీక్ష చాలాకష్టము. ఇదివఱకు నీవు ప్రవేశ పరీక్షలోను ప్రథమ శాస్త్ర పరీక్షలోను గృతాస్త్రుడవైనట్లే, యింపులోఁగూడ గౌరవముగ మొదటి తరగతిలో గృతార్థుడ వగుటకు కృషిచేయుము.

శర—చదువును మఱికిష్టపడి, తరువాత నైదమున్నాఁడు. కలకత్తాకు సాధ్యమై నంత త్వరగా వెళ్ళెదను. మీరుగూడవచ్చి కలకత్తాలోఁ గొంతకాల మున్న పక్షమున భాగుండును. ఎల్లకాల మీ పల్లెటూరిలో నీవేలాగున నుండగలవయ్యా ! పదియేండ్ల

క్రిందట నీవు కాలేజీలోఁ జదివినప్పుడు స్వల్పకాలము మాత్రము కలకత్తాలోనుంటివి. బీసువదిసె కలకత్తా మొగమే యెఱుఁగదు. అందుచేత మీ రిద్దఱువచ్చి రెండునెలల పాటక్కడ నుండఁగూడదా? ఊడుపులైపోయినవి కదా! అందుచేత నీవు నాతోవచ్చి కొన్నాళ్ళు కలకత్తాలో నుండవచ్చు. అంతగా రావలసి వచ్చిన పక్షమున కోతిలరోజులలో రావచ్చును.

హేమ—చంద్రా! నీవెంతో మంచివాఁడవు; కనుక నింత దయతో నన్ను రమ్మని పిలిచినావు సరే! నేనువచ్చి కలకత్తాలో నేమిచేయుదును? నీవంటే లేవు ప్రొద్దున పరీక్షలోఁ దేఱుదువు. మంచియుద్యోగము సంపాదించుకొందువు. ఆక్కడ నా కేమి పనియున్నదోయి తిని కూర్చుండనా?

శర—నీవు మాత్రము తలఁచుకొంటే నేడైన మంచియుద్యోగము సంపాదించుకొన లేవటోయి? ఈ మాఱుమూల పల్లెటూరిలో నెల్లకాలము గడప వలయునా? నీవు ప్రవేశ పరీక్షలోఁ దేఱినావుగదా! ఆది యటుండఁగా నీవు చదువు మానినప్పటినుండి యెల్లవారివలె కాక యెన్నో పుస్తకములు చదివి చాల జ్ఞానము సంపాదించినావు. నీకున్నంత యింగ్లీషుపాండిత్యము బియ్యేల నుని బడాయి చెప్పికొను మాలో నెవరికి లేదు. ఇంత పాండిత్యము నింతయోపిక యింతపట్టుదల గల నీవంటివాఁడు ప్రపంచములో గొప్పవాఁడగుట యొకకష్టమా?

హేమ—నా పాండిత్యమెంత. అతిస్వల్పము. నే నెప్పుడైనఁ బుస్తకము చదువుట పాండిత్యము సంపాదించుకొనుటకుఁ గాదు. ఏమియు దోచుక కలకత్తావంటి పట్టణములలో నెన్నో పెద్దపెద్ద పరీక్షలలో దేఱి గొప్పపండితులై యుద్యోగముల నిమిత్తము మేజిస్టరీలు చేసికొని యుద్యోగములు లేక విసికి పోవుచున్న వారెందఱో యున్నారు. అక్కడ నా లెక్కయేమిటి! అక్కడ నే నుద్యోగము కొఱకు ప్రయత్నముఁజేయుటపృథ. చివరకు జరిగెడు దేమనఁగా కొన్నాళ్ళక్కడనుండి చేతులు నలుపుకొనుచు మఱల నీయూరు రావలసివచ్చును.

శర—పోనీ! అలాగే జరుగు ననుకో! వచ్చిననష్టమేమి? మీరు నాతో బాటు గంజియో అంబలియో త్రాగియుండవచ్చును. కర్చులకు మీకేయవసరము నుండదు. ఉద్యోగమునిమిత్తము గట్టి ప్రయత్నముఁ జేసినవాఁడు పడును. మనుష్యమహోసము దమని చెప్పఁదగిన యాకలకత్తాలోఁగూడ పేరు దెచ్చికొని మంచియుద్యోగము సంపాదించుకొనుటకు వీలున్నదని నాయభిప్రాయము. ఏదియుదోరకక పోయెనా మీయూరికి వచ్చుట యుండనేయున్నది. ఇంగవలన నీకు వచ్చిననష్టమేమియు లేదు. వదినెయు సుధయుఁ గలకత్తా జూచినవారగుదురు.

హేమ—(కొంచె మాలోచించి) నా కేకర్చులు లేకుండ నీతో బాటుగ నుండు మన్నావు కాని మేము వచ్చిన పక్షమున నేకే బసలోనుండుటయే పుంచిది. ఏలయన మేముండుటవలన నీచదువు తిన్నగ జరగదు. అయినప్పటి కావిషయ మీ రాత్రియే స్థిరపఱుచనక్కఱలేదు. మాపెదమామగారు వర్తమానము రప్పించుచున్నారు. నీవుకలకత్తా రమ్మనుచున్నావు. నాకుఁ గూడ కొంతకాలము స్థలముమార్చ వలయునని యున్నది. సమీపముగ నాలోచించి నీవు వెళ్ళకముందే యేదో యొకటి చెప్పుచునుంటే. ఏదైన నీతో నాలోచింపకుండఁ జేయను.

శర—వదినె ! నీయభిప్రాయ మేమి టమ్మా ? కలకత్తావంటి మహాపట్టణముఁ జూడవలెనని లేదూ ?

బింగు—చూడవలె నని లేకపోవుటా ? నాయనా ? ఊఁ లేమాత్రము సాగునా ? మహాపట్టణము గాదా ? మాటాడితే డబ్బు కావలెను. మేము పెదవాఁడ్రము. ఇక్కడ నున్నప్పుడే డబ్బు కెంతెంతో బిక్కుబిక్కు చున్నాము. ఇక నక్కడి నెట్లు బ్రతుక గలము ?

శర—మీకంత డబ్బెక్కువ యుంటే పాడవైచికొన వచ్చును. కాని మీకే కర్చులు యవసరము లేదు. మీరు మాయింటనే యుండవచ్చును. మీరుండుటవలన నాచదువు చెడిపోదు. తఱచుగా నేను రోజంతయుఁ జదువుకొని విసికివిసికి హాయిగ బ్రౌణమిచ్చి మాటాడువారు లేక యెంతో విచారముగ నుందును. మీరున్నపక్షమున నా చదువు చెడిపోదు. సరే కదా, సంతోషము చెత మటింత సాగును.

బింగు—(నవ్వుచుఁ బరిహాసముగా) మఱేమి భయము లేదు కాని నీవు చదువు కొనుచు జదువుకొనుచు మధ్యమధ్య చిన్ననాటి ముచ్చటలు జ్ఞాపకము వచ్చినప్పుడు పుస్తకము లక్కడ పెట్టి వంటయింటికివచ్చి తోటలో జేసిన మామిడికాయల దొంగ తనము నాతోఁ జెప్పుచుందువని భయపడు చున్నాను.

శర—అలా గనుకొనకపోతే చిట్టుపల్లి తోటలలో మామిడికాయ లేవైన నున్నవేమో దొంగించుకొని నమ్మని నన్నే నీవు పిలుతువనుకొనరావా? ఎట్లయిన మంచి పచ్చడి చేసి పెట్టుదవు కనుక లాభము నాదేలే.

బింగు—నీ వేలాగైన నదృష్టవంతుఁడవే నాయన ! నేను నిన్న విన్న మాట నిజమో యబద్ధమో కాని నీ కన్ని పన్నెళ్ళు, నన్నిపంటలు చేసిపెట్టుటకొకమ్మాయి గారు సిద్ధముగు చున్నారని తెలిసినది.

శర—ఆ యమ్మాయిగా రెవగమ్మోయి !

బిందు—ఏమి నంగనాచినోయి ? పాప మేమియు నెఱుగవు. మీ యమ్మ నీకు పెండ్లిజేయుటకు సంబంధము వెదకుట లేదా ? ఆబద్ధమాడక చెప్పు.

శర—(కొంచెము సిగ్గుపడి) పెండ్లిసేను. ఏమిలేదు.

బిందు—(నవ్వుచు) నిజమే యెయుంకునని నాకుఁ దోఁచుచున్నది. నీవు సిగ్గుపడి చెప్పవు. మీయమ్మ కాశికి వెళ్ళికమునుపు నీసంతర్పణముఁ జేసి నిన్ను బాగుగఁ గనిపెట్టఁగల పెండ్లామును నీకు గట్టిపెట్టియే వెళ్ళునఁట !

శర—ఈవిషయములో మాయమ్మ పట్టుదల యంతగా లేదు. ఆమెవైరాగ్య మేమో యామె యేమో కాని యీగొడవ లామె కక్కఱలేదు ! ఈపట్టుదల యంతయు మాయప్ప కాళీది. ఆమె వర్ధమానములో నాకుఁ దగినసంబంధ మొకటి విచారించినదట. ఇక్కడకు వచ్చినప్పటినుండియు నాసంబంధ మెప్పుడొమ్మని యామె మాయమ్మను బల వంత పెట్టుచున్నది. కాని బి.ఏ., పరీక్షలోఁ గృతార్థుఁడనై కుటుంబపోషణముఁ జేసి కొనుటకు మంచియుద్యోగము సంపాదించుకొనువఱకు పెండ్లిచేసికొననని వారికితో స్పష్టముగఁ జెప్పినాను.

బిందు—పాపము కాళినిజూచి ఎన్నాళ్ళో యైనది. అదియును, నేను చిన్ననాఁటి నెల్లప్పు డొక్కచోటనే యుండువారముగదా ! ఇప్పుడిదమపట్ల మాఱు మాసముల కొఁ సారియైన నొకరినొకరు చూచికొనుట లేదు. నేఁడు వాఁడిదగ్గఱను నే నేదో వీలుజేసి కొని తప్పక చూచి తీరవలయును.

శర—సరే, మాయక్కయ్య యుమను మాచటకు నేఁడు వెళ్ళువలె ననుకొను చున్నది. మీ పెదబాబయ్యగారి యింటికి వెళ్ళితినా, అక్కడ నీ విద్దఱినిఁ జూడఁగలవు.

బిందు—అక్కడికే వెళ్ళుదును. మీ యన్నను జూడవలెనని నాకు తో యుబలా టముగా నున్నది. పాప మది యెన్నాళ్ళికోగాని రాదు. పచ్చటకు పీలులేదు. ఏమంటే కటుంబము పెద్దది. పైగా వఁగఱు రోగిష్టి. అయన కేదియవపడి పచ్చి నట్లున్నది. చూచి చూచి మీ యమ్మ కాళిని దానికంటు నిరువయెండ్లు పెట్టవానికి రెండవపెండ్లి వాని కిచ్చినదేమిటోయి !

శర—ఆమాట నన్నడుగ కమ్మా ! మాయమ్మ కాసంబంధము సుతరా మిష్టము లేదు. వారు కులీనబ్రాహ్మణు లఁట ! ఆంధ్రదేశ మిమ సొమ్మంత పడిపోయినట్లు మా

చుట్టములు పురోహితులుఁ జేరి మాయమ్మను మెడలు విఱిచి ఈ సంబంధము చేయించినారు. పాపము దానికిఁగూడ మాలాగున నున్నది. అది మేకపిల్లవంటిది గదా. ముసలి పగఁడైనను దానంతేపెట్టి పుట్టినానని తృప్తిఁజెంది యుండునుగదా ! ఆటిపెండ్లిచేసినంగు కొకరిని పలెత్తిమాటాడఁగుఁగదా. మగనిమీఁద పరపురుషకృత్యకదా.

అంతట నుగియక యాసంభాషణ మొకరవిషయములలోనికిఁ దిగెను మిక్కిలి ప్రొద్దుపోయిన దని శరచ్చంద్రుఁడు లేచి "బడికె ! చాలప్రొద్దు పోయినది. నే నింటికిఁ బోయెదను. రేపు మఱల వచ్చెదను. రేపే కాదు నే నక్కడ నున్నంతకాలము ప్రొద్దునము వచ్చి మామిడికాయ పచ్చడి కొంచెము గుచి చూచి పోవుచుందును. మీరు కలకత్తాకు వచ్చినపక్షమున నేను సుఖముగా రాచబిడ్డవలె నుందు" నని పలికెను. "ఆవిషయము ముందుమందు విచారించికొనఁ బచ్చునులే. ఆన్నట్లొకన్న ముంగ నేపు మీయమ్మను కడసి కొని ఈ రాచబిడ్డగారికి మామిడికాయపచ్చడిలో నేలోటు రాకుండ జేసిపెట్టుగల చిన్ని రాణీని దీసికొనిరమ్ము నిట్టిగ నొక్కి చెప్పెద" నని చిఱునవ్వుతో బిందు ప్రత్యుత్తర మిచ్చెను. శరచ్చంద్రుఁడును మందహాసము చేసి వాటికిఁడ కెలవుగైకొని గృహమునకుఁ గదిగెను.

ఆప్పటికిని సుధ మేలుకాంచనేలేదు. కలువపువ్వు నెక్కసక్కెముఁజాడగల నామె ముద్దుమొగమువిూఁద బందమాము తనకిరణపుంజముం బ్రసరింపఁజేసి సహజమైన యామె లావణ్యమున కొకవింతలావణ్యమును బొదచ్చెను. అక్కొంజె లేలగిజెగా నిసుఁ చుచు సుధ నిసురలోసహితము మందహాససుధాసారము జిలుకుచేయుచుండెను. శరచ్చంద్రుఁడు బయలుదేఱి మనసులో నెక్కెక్కొన్న సంతోషములు మఱల్గొనఁగా నాకసము, గడ్డాచినమచుచు తనలో నిట్లు వితర్కించికొనెను. "నేను కలకత్తాలోను సుధామాయిలోను గొప్పకుటుంబములను గొప్ప మేడలను మిద్దెలను నెన్నోఁజూచితిని. కాని యాచిన్ని తాటిగూకుల యింటిలో నున్నంతసౌఖ్యము, సంతుష్టి, విశ్వాసము నెందుఁగనఁబడుఁగద. ఆహాహా ! ఆ సోమచంద్రుని హృదయ మెంతదయాపూర్ణమైనదో ! ఆబిందుమున నంతమెత్తదో ! ఆమెసబుకు నెంతస్నుదుపులో ! స్త్రీ స్వభావమంతయును నీ బిందూపము నాకిన ట్లున్నది. ఆ సుధనుఖాంబింగ నెంత ముద్దలు మూటగట్టునన్నదో ! ఆమె మనస్సు నిష్కలుషము గదా ! ఈసాధుజనముతోఁ గలసిమెలసి కొంతకాలము నరియింతునేని బాధుప్రేమమొట్టో కొలుంగని నా కినహృదయ నిందుకి మెత్తపడి యనురాగాస్పదము కాకుండునా ? ఏ నేడుకలులేక యిట్టిమొడారివలెనుండు నా చదువులగడి విడిచి నిజమైన మానవగేహమని చెప్పవచ్చిన ఈ సాధుజనుల నిలయమునఁ బ్రవేశించి యెన్నఁడైన సుఖింతునే ! ప్రాణములేని బొమ్మవలెనున్న నాకు నిజమైన చైతన్య మెన్నఁడైనఁ గలుగునే !"

అశ్రితులు

ప్రభాతకాలము తల్లిచేత సింగారింపబడి బయటకు బంపబడిన పెండ్లికూఁతురవలె నుండునని వేదములలో వర్ణింపఁబడి యున్నది. ఆకాశలక్ష్మికిం గారాబుకూఁతురై తెల్లని దువ్వలువ గట్టినట్లు వెలయు ప్రభాతకన్య తనరాకచే నెల్ల చీకటులను దవ్వుగ దోలి ఇంటుకోటికి నపనపవైతన్యము గలిగించెను. ఈ ప్రభాతకన్యం బట్టికొని పాణిగ్రహణము చేసికొనుటకు నరుణారుణ ముఖుఁడైన సూర్యుడు సప్తవర్ణము లనియెడు సప్త తురంగములం బూన్చిన యారదము నెక్కి యక్కన్య వెనువెంట దగిలెనోయన మూర్పు దిక్కునం దోఁచె కాని యాతని రాఁజూచి సిగ్గుపడి యవ్వలకుం దొలఁగెనో యన ధవళి ప్రభాతకన్య యదృశ్యయయ్యె.

బిందు ప్రభాతకాలమున లేచి యిల్లువాకిలి చిమ్మి పెట్టిలోనున్న దిగుడు బావిలో రాత్రి పఁటజేసినపాత్రలు తోముకొనుటకుఁ బోయెను. ఆమెయాపనిలో నుండ గనే యెవ్వరో వీధితలుపు తట్టిరి. అప్పటికి సుధకు హేమచంద్రునకు మెలకువరానంతన సగముతోమిన పాత్రల దిగుడుబావిలోనే యుంచి బిందు తలుపు దీయుటకు పోయెను. అవచ్చినది కులమున పెద్దవాఁడై పృత్తిని సేద్యకాఁడైన సోమాతెనుఁ దనువాని భార్య. బంగాళాదేశమున పెద్దలను పైపర్తులని వాడుదురు. ఈపైపర్త స్త్రీని బిందు చిన్ననాఁటి వరుస కక్కయ్యా యని పిలుచుట కలవాటు పడుటచేనప్పుడును "అక్కయ్యా! ప్రొద్దునసే వచ్చితి వేమమ్మా? ఆచేతిలోని దేమిటి?" యని పలుకరించెను. అంతట వారి కీక్రింది సంభాషణ జరిగెను.

పైవర్తస్త్రీ—ఊరక వచ్చినాను. నాచేతిలోనిది మఁ చెప్పిలేవమ్మా! నిమ్మును జూచి యెన్నాళ్ళో యైనది గనుక నోకితూర్ యీవేళప్రొద్దున్న జూడాలని నిన్నటి మాపనుఁ జేసినాను. వచ్చునప్పుడు పట్టిచేతులతో రాసేల నని మన సుధకు పెరుగు గిన్నెము గనుక గట్టిపెరుగు తోడుపెట్టి తెచ్చినాను. చిన్నమ్మాయి లేచినదా?

బిందు—లేవలేదు. అక్కయ్యా! నీ వెప్పుడు మాకోస మేమోకష్టపడి తెచ్చి పెట్టుచునే యుందువు. మీరుమాత్రము డబ్బున్నవాళ్లా! చేయునది సంసారిముగదా. ఈలాగున మాటిమాటికి తేబోకమ్మా! పుచ్చికొనుటకు మాకు నెంతో కష్టముగా నుండును.

పైవ—ఇదేమాతభాగ్యమమ్మా! వరాలా, మూఁటలా! ఇవి మాయాపుపాలేకాని డబ్బుపెట్టి కొన్నవికావు. అందులోకించెము తోడుపెట్టి నీకిచ్చినంతి మాత్రాన

నా సొమ్మంతయు పోవునా? మీ కేల యవ్వనొరి బ్రతుకుమన్నాయనగా తల్లీ! మా యాపు మీ దే. మాయిల్లు మీ దే. మా వన్నియు మీవే. ఈలాటికి మీకు లేవో తే మళ్ళీ కిచ్చికొందము? మీరు కాము దురు. మేము పాడి కాపులము.

బీం—ఇంతకన్నతోడ వచ్చినప్పుడు చెప్పనగుడ్డలే! అమ్మా! మాకొరకు కొట్టి భోజనము చేయునప్పుడు పోసికొందము. అక్కయ్యా! నీవు పెరుగు తోడు పెట్టిన ట్లవ్యగను పెట్టలేదు. నీ పెరుగంటే సుధకంతో యిష్టము. (ఆని గుప్పుమని) ఇదేమిటక్కయ్యా! కన్నులు తడిగా నున్నవి. ఏడ్చుచున్నావా యేమిటి?

నానాతేను భార్య యిదివరకెంతకో లోలోపల విచారించుచు యుండెను. బీందు కాలంబడగానే యది వెల్లివిరిసి పారగము. చీకొంగుతో నామె కన్నులు కొంతవఱకు దుడిచెను. కాని ప్రవాహ మాగలేదు. ఆదిమూది బీందు మరల "యే మక్కయ్యా ఇది? నానాతేనుడు సెమ్మదిగా నున్నాడా" యని యడిగెను. ఆంతట నీ క్రింది సంభాషణ జరిగెను.

కైవ—ఆయనకేమి! ఆయన సుఖముగానే యున్నాడు.

బీం—మీ పిల్ల సెమ్మగిగా నున్నదా! అమ్మా!

కైవ—మీ దయవల్ల పిల్ల బాగానే యున్నది తల్లీ!

బీం—అందఱు సెమ్మగిగా నుంట ప్రొద్దున్నే ఈ దుఃఖమేమకమ్మా! అంత యేమిమునిగి పోయినది?

కైవ—మునిగేమి లేదమ్మా! చీకటితోన మనుషులొచ్చిగార్ యింటికి వెళ్ళినాము. అక్కడ—

బీం—ఏమి చెప్పనమ్మా! (అని గద్గదకంఠముతో నేడ్వసాగెను.)

బీం—ఆక్కడ నేమిజరిగినది? ఎవ్వరయిన దిట్టిరా కొట్టిరా?

కైవ—తిట్టుటకు గొట్టుటకు మే మెవరిసొమ్ము తిన్నామని? నామగడితే తోడ మాటినవాడైనను మీ దయవల్ల చెమటూడ్చి కిష్టపడి నాకింత గంజి పోచ్చి పోషించగలడు. మే మెంత లేనివాళ్ళమైనను కొంచెము పతివ్రతరియాదలకోసము తిండి పడుచుండుము. కనుక నెవరిచేత మాటలు పడము.

బిం—(మిగుడు తేలివిమాలినవాఁ డని కైవర్తస్త్రీ చెప్పినంటకు చిఱునవ్వునవ్వి) అయితే నీ కీ యేడుపొగకమ్మా! పోనీ నిన్న వగడు తిన్నఁగా జూచుటలేదా యేమిటి?

కైవ—ఆడి దయ్యాడా! నన్ను తిట్టడమే! నన్ను తిడిలే ఆడికొంప నూనేవో పెరుగో? పాయిలో అగ్గినేవో లెవరు, కుంచములోకి కుంభం రాడ్డూ! నే లేకపోతే ఆ డీపాటి కిల్లకాట్లు యుండునో! ఆడునన్ను తిట్టి పాణాలతో బతికిపోనిమే! రోక లుచ్చుకొని దుమ్ము దీగి మిడవనూ!

బిం—(మూల చిఱునవ్వు నవ్వి కొంచెము కినముగా) అయితే నీ బుడిబుడి దుఃఖమునకుఁ గారణ మేమిటమ్మా! ప్రొద్దున్నే యేడువవలసినంత పుట్టేమి మునిగినది?

కైవ—ఏమీ లేదమ్మా! యేమిలేదు. ఆ గోసుగారియింటికాడికి ప్రొద్దున్నే యెళ్లినప్పుడు—అయ్యో! నా కర్మమా యేం జెప్పనుతల్లీ!

బిం—(విసుగుతో) నీయిస్టము వచ్చినంతసేపేడు. సంగతిచెప్పు విదేమిపాపము! ఆవతల గంపంత పనియున్నది. నేను నీతో నిలిచియుండుటకు వీలులేదు. ఇత్తడి పాము నులు కిడోలు తోమలేదు. పాలు దాలిమీద పెట్టలేదు. పిల్లలులేవగానే పాలు పాలని పోరుపెట్టుదురు. మాయింటిపని యెంతకు తెమల్చవైతివి.

అంతలో సుధ మేలుకాంచి యప్పుడప్పుడే వికసించిన తామరపువ్వు చందమున విలాసమును వెదజల్లు మొగముతో సచ్చిటికెబల్లయి తన యక్కప్రక్క నిలిచెను.

బిం—(సుధతో) ఆమ్మాయి! ఇంత పెందలకడ లేచినావేమమ్మా! ఇదిగో మన జొస్యర్కయ్య నీకోసము గట్టిపెరుగు మంతలోఁ దోడుపెట్టి తెచ్చినది. ఆవ కన్నములోఁ బోసికొంచవుగాని, నేను వెళ్ళి పాయిరాజవేసికొందును. పిల్లలు లేమ వేళ గాసుది.

ఆ పలుకులు విని సుధ యా పెరుగుముంత లోనికిం దీసికొనిపోయి యుట్టిమీద పెట్టి పరుగుపరుగున దిగుడుబావికిం బోయి తన యప్ప సగము తోమివిడిచిన పాత్రలం గడుగబూనెను. ఇక్కడ సీమ సోనాతిని భార్య చెప్పెడు గొడవ తెమలనంటన వినీకి లోనికిం బోపడలచి పెల్లగ మొగ వాపలకుఁ ద్రిప్పచుండ నంతిలో జొస్యయిల్లాలు కన్నులనీరు తుడిచుకొని గొంతు సవరించుకొని "ఆప్పయ్యగారూ నే నన్నమాట నిజమేనాండీ" యని యడిగెను.

బిం—ఏమి మాట?

కైవ—నేను గోనుగారి యింట్లో విన్న మాటమ్మా

బిం—అక్కడ నేమి విన్నావు?

కైవ—అయితే నే విన్నది నిజమేనమ్మా. ఈ మాట విన్నానికే కామోను దిక్కుమాలినబతు కిన్నాళ్ళు బతికినాను. అయ్యో! అయ్యో! ఎంతపాపమమ్మా! మన నుధమొగము జూడకుండ నే నొక్కపూటుండగలనా?

అని మహీమియు బలుకక యా బెస్తయిల్లాలు మహాపదవాటిల్లిన క్లేలుగతి బరోరున నేడ్వసాగెను. ఈ రోదనధ్వని నిద్రించుచున్న హేమచంద్రుని గదిలోనికి గొప్ప భూకంపధ్వనివలె వినబడినందున నతడు కలిపలీము నందుము మేలుకాంచి చివాలున లేచి తొట్రుపడుచు గది వెడలివచ్చి బిందుంజూచి "ఆ మనిషి యెందుకట్లు పెద్దపెట్టున నేడ్చుచున్న" దని యడిగెను. "ఎందుకులేదు. ఆవిడ యెక్కడనో యేదో చెడుమాట విన్నదట. దానికై యేడ్చుచున్న" దని బిందు భర్తకు బ్రత్యుత్తరము చెప్పెను. ఆది విని హేమచంద్రుడు పల్లెయిల్లాలిజూచి "యేమియాపద మూడినది? నీకేమి చెడుమాటవిన్నావు? మీవాండ్రందరు నెన్నడిగా నున్నారా?"యని యడిగెను. అనవుడు నాకైవర్తకాంత దుఃఖమునాపి కన్నీరు దుడుచుకొని మగవారియెదుట బట్టి తలతో నిలువగూడదు గావున నీరుచెఱంగు నేమిసుంగు చెనిబొని పిరుదుసుండ పలయించుక వంచి దండముపెట్టి మెల్లగ "బాబయ్యగారిలా! ఆంతా కుశలాగా నున్నామండి. ఇబ్బంది యేమి లేదండి. ఏదో పాడుమాటవిని చెనిబడినవంది. ఆవిడమేమో కనుగొందామని, అప్పయ్యగారికాడికి వచ్చినాంది" యని బదులు చెప్పెను. అదివిని బిందు భర్తతో "ఆ పాడుమాట యేమిటో చెప్పమని నేనాగంటనుంది పీకుతిని తిను చున్నను, అవిడనోటనుండి యామాట చెప్పించుటకు నా తాతత్తమైనకాకు. మీరు చెప్పించగలరేమో చూడండి" యని పలికెను.

అనవుడు హేమచంద్రుడు నవ్వుచు "ఆడవాండ్రనొడవ లాడవాండ్రికేగాని మాకు దెలియవు. మిసోదెలు మగవాండ్ర కర్థములేదు. రాత్రి మన మనుకొన్న సంగతుల గూర్చి మాటలాడుటకు నేనిప్పుడు కిరస్పగ్రని యింటికి బోవుచున్నాను. యక్కడి నిలువక మెల్లగ నావలకుబోయెను. అనంతరము బిందు కైవర్తని తెలంగున మాటలాడిరి.

కైవ—ఆదిగో ! ఆదిగో ! నేను విన్నమాటనిజమే; బాబయ్యగారక్కడికే పోవుచున్నారు.

బిం—(కోపముతో) నీకీవేళ చయ్యము పట్టినదా యేమి ? ఎన్నడులేది యీలాగున మాటాడ నారంభించినావేమి ? నీవేమిమాట విన్నావో చెప్పరాదూ ?

కైవ—అప్పయ్యగారూ ! ఈయూల పొద్దున్నే గోనుగారి యింటికాడికెళ్ళి అక్కడె యిన్నానండి.

బిం—అబ్బబ్బా ! చంపుచున్నావుగదా ! ఏమి విన్నావు. ఆడుగలేక నోరుపడు చున్నది.

కైవ—చెపుతా నప్పయ్యగారూ ! కోపపడకండి. బుద్ధి లేనివాళ్ళము. గోనుగారి యింట్లో నాకరు—ఆడి జిమ్మడి ! ఆడి మొకంమండా ! ఆడికేం పాయ్యాలమో కాని ఆడు చెప్పినాడు. ఆమా టీవంగానే నావొ ళ్ళొణుకెత్తింది. నాగుం డిప్పటికి దడదడ కొట్టుతోంది. చూడండ డప్పయ్యగారు. ఆద్ధమేమో చూడండి.

బిం—అమ్మో ! నీ గుండె దడదడలు చూచుటకు నాకు వ్యవధిలేదు. నేను వంట జేసికొనవలెను. (అని లోనికిం బోవుటకుం గిరుక్కున మంలెను.)

కైవ—(బిందుమీరకొంగు బట్టికొని) పట్టప్పయ్యగారు కోపమువద్దు. ఏమో మన నుండబట్టక మీమీ దాపేచ్చమాలాన్ని, ఆ మాట నిజమేమో కనుక్కుందు కొచ్చి నాను. వలోకమును నాకు కావాలా అప్పయ్యగారు. చిన్నమ్మాయిగారి నొక్కపూట నుండకపోతే కడుపులో యెల్లాగో నుంటది.

ఆ మాటలు వినక బిందు తన దారిం బోవుచుండెను.

కైవ—(మీరకొంగు పదలకయె కూడబోవుచు) అప్పయ్యగారు వినండి. వినండి. గోనుగారి నాకరు—ఆణ్ణి మోసుకుపోను. ఆణ్ణట్లగోనిప్పలాయ్యా, ఆడి కొడుకునట్లగోనిప్ప లాయ్యా, ఆడికోడలునట్లగోనిప్పలాయ్యా, ఆడిల్లు దిబ్బగాను ఆడు చెప్పినాడమ్మా!

బిం—విడిచిందుకొనకయె వంటసాలకు జనియెను.

కైవ—నే పట్టించినమాట కాదమ్మా యిది ! ఈలాటిపాడుమాటలు ఆడు చెప్పాలి కాని మళ్ళీవరు చెప్పగలరు ? మీరు సంచోరు. మీ రాలాంటి పనులు చెయ్య రనుకొని నేను నమ్మలేదు.

బెస్తయ్యాల్లు తనవెంట నంటి రా బిందు వంటయింటిలోనికిం జనియెను.

కైవ—అప్పయ్యగారూ ! ఆమాయచచ్చినోడు ఈలాగన్నాడండి. మీరంట మమ్మందటిని యిక్కడ దిగబెట్టి కలకత్తా కాపురమెళ్తారంట ; అమ్మాయిగారూ ! ఈ చేతులతో పెంచిగానుకందా మిమ్మల్ని. కంటినూపు నోటిమాట లేకుండా యెల్లిపోతా రామ్మా ? చిన్నమ్మాయిగారికి నాపెరుగన్నా సేవన్నా పాణంగందా ! ఇక నే నెందుకు నా పెరుగెందుకు ?

బిం—(ఆమెప్రాణము విసిగించినందు కించుక కోపించినను మూగ్ధ తకు చిఱునవ్వు నవ్వి) ఈ మాట చెప్పటకేనా అవ్వా ! ఇంతసేపు యెముకలు కొరికినావు. ఈ మాత్రపు దాని కింత యేడు పెందుకు ? వెళ్ళటో మానటో యిప్పటికి మాలోమాకే తేలలేదు. నిన్నరాత్రి శరచ్చంద్రుడు వచ్చి కలకత్తా రమ్మని పిలిచినాడు. వెళ్ళుటంచే మాటలా ? అక్కడ ఖర్చునకు సంసారము గుల్లయగును. మేము భాగ్యవంతులము కాముకదా!

కైవ—"అక్కయ్యా! నా ? మంచివాళ్ళు మరేద గలోరు కలకత్తా యెల్తారా ? అక్కడవర్ణం, ఈవర్ణం, ఆనిలేడా లుండవంట. మంచిచెడ్డలేవంట. మాలమాదిగ తురక దూదేకులు బ్యామడు ఆంతాసంకరమంట గాదు! అమ్మా! మీదిబంగారమంటిల్లు. చల్లగ యిక్కడే వుండు తల్లీ. ఆ గోనుబాబయ్యగా రెక్కడికైన యెల్తారు. ఆయనకేమమ్మా? పెళ్ళిమా బిడ్డా ? ఆయన తెల్లోళ్ళ యిసుళోలులో సదువుతున్నాడంట. ఆ సదు వవ గానే సీమ కొత్తాడంట. అయ్యాదేవుడా ! అలా వెళ్ళినోరు తమరు సల్లగుండారు. ఉన్న సుట్టాలగొంతులమీదికి తెస్తారు. అమ్మా ! సీమయొక్కడుంది ? గంగదాటెల్లాలా, లంక దాటెల్లాలా ?

బిం—సీమ వెళ్ళవలసినవారు చాలసముద్రములు దాటవలెను. గంగదాటి లంక దాటి యింక యెటికి వెళ్ళవలెను.

కైవ—ఓలమ్మా ! గంగమ్మతల్లి కొట్టాంచుదాటి బతకడమే ! లంకదాటెల్లిన మనిషి మళ్ళి బతి గొత్తాడా ! ఒచ్చినా, ఆర్నూ రాచ్చసులై యొత్తారంట. ఒచ్చినోళ్ళు మణుసుల్ని బతిగుండగానే వీళ్ళు తింటారంటగాదూ. ఆవు నవును. గోనుబాబయ్య సీమెళ్ళి కేంజేత్తాడు. ఆయనకు పెళ్ళిమా బిడ్డా నాతల్లి. ఈకొంపకి నీవు మాలచ్చిమిలా గున్నావు. ఈయూ గొడిలిపెట్టి యెల్లకమ్మా, కొంపకనిపెట్టుకుండు.

బిం—అనక మళ్ళీగమ్ము. తరువాత మాటలాడ వచ్చును.

కైవ—ఆల్లాగే మమ్మా! నూడుండి ఆమ్మాయిగారు బోశేకిన తరువాత పెరుఁగెల్లాగుందో పెప్పుఁడి.

బిం—ఆలాగే.

కైవ—(కొంతదూరము పోయి మరల వెనుకకుఁ దిరిగి వచ్చి) అప్పయ్యగారూ! ఈ యింటికి మాలక్ష్మింవి. కూంత నామాట గేపకముంచుకొని యిల్లాదిలిపెట్టి ఎల్లకమ్మా!

బిం—అది మన మాలోచించుకొనవచ్చునులే. మేము వెళ్ళుటనుగూర్చి యింకా నిశ్చయము కాలేదు. వెళ్ళినను గొన్ని నెలలేకాని యెల్లకాల మక్కడ నుండము. కోతల నాటికి తిరిగి వత్తుము. ఈయిల్లు విడిచి మేమునూత్ర మెక్కడికి పోగలము.

అట్లు బిందు తమ కలకత్తాప్రయాణము నిశ్చయములేదని నాలుగైదుపారులు ధ్రువముగా జెప్పినపిదప నాపల్లెయిల్లాలు మనశ్శాంతి గలిగి మెల్లఁగా వరిగెను. ఆదినము నసే హరిమతి యను పేద గొల్లముసలిది వితంతువగు తనకోడలను వెంటఁబెట్టుకొని బిందుంజూడవచ్చెను. ఆ ముసలిదాని కొడుకు బ్రతికియున్నప్పుడు వాండ్రకు గొంతభూమి కొన్ని పశువులు నుండెను. అప్పుడు పాలు పెరుఁగు లమ్ముకొని వాండ్రు సుఖముగా గాలక్షేపము సేయుచువచ్చిరి. హరిమతికుమారుఁడు మృతినొందుటఁజేసి యాఁడువాండ్రిద్దఱు నేలదున్నుకొనలేక యితరుల కమర్చిరి. పాలికాఁపులు వాండ్రకిచ్చినస్వల్పమిక్కిలి స్వల్పము. ఇల్లు గడవక నొకదాని వెనుక నొకటిగఁ బశువులన్నిఁటిని వాండ్రమ్ముకొనిరి. చివర కొకటి రెండావులు మిగిలెను. అందుచేత నత్తకోడండ్రిద్దఱు బిందు గృహమునకుపచ్చి బిడ్డల జబ్బుచేతగాని మటియే కారణముచేతగాని యామెపనిఁజేసికొనలేనప్పుడు పనియంతయుం జేసిపోవుదుంరు. బిందు వాండ్ర కేదశనము తీరునంత సాయము చేయలేకపోయినను బంటలసమయమున వాండ్రను మఱచిపోక చేతనైన సాయముఁ జేయుచు వచ్చెను. ప్రాతఁబట్ట లేవైన నున్నయెడల బిందు చలికాలము ముసలిదియు, నామె కోడలు గప్పుకొనుటకు జాగ్రత్త పెట్టుచుండును. అత్త కోడండ్రలో నెవరికి రోగము వచ్చినను బిందు కనికరముపెంపున వారికి సగ్గుబియ్యము, పటికిబెల్లము సామాన్యములైనమందులు పంపుచుండును. సాధారణముగ బీదవాండ్రు మిక్కిలి చిన్న యుపకారములకుసైతము గృతజ్ఞులై యుందురు. కావున గొల్లముసలిదియు బిందు తనయెడ నప్పుడప్పుడు చూపుచు వచ్చినదయకు నభిమానముసకుఁ గృతజ్ఞత కలదైయుండి బిందు కలకత్తా బోవుననువార్త నామెయు విని చూడవచ్చి కొంతసే పామె ప్రక్కంగూర్చుండి వెక్కి వెక్కి యేడ్చెను.

బిందు హరిమతి నోదార్చి కోడలికొక ప్రాతఃచీరనిచ్చి వాటిని బంధించెను. హరిమతి చనిపవెనుక నాయుూరి సాలెవాని భార్యవచ్చెను. ఈమె వికారరూపముగల దగటచే మగడామెను సరిగ నొల్లకపోయెను. దానికిం దోడగ నామె యెల్లప్పుడు రోగముగలదై బలహీనురాలై పనిపాటలు సరిగా జేయలేపోవుటచే నత్తగా రెప్పుడు దిట్టి పోయుచుండెను. కడచిన శీతకాలములో నడుములో నొప్పి బయలుదేఱినందున నామె చెలువుసకుబోయి నీరు తేజాలదయ్యెను. అందుకుం గోపించి యత్తగా రామెనుగొట్టిరి. ఏమియుం దోచక యామె యపుడేడ్చుచు బింకడకుబోవ కృపారసపూర్ణతయగు బిందు మందులు తెప్పించి వేయకేకపోయిన వేదో తైలముం దెప్పించి యామె నెడలోం గూర్చుండబెట్టి యా తైలము నడుమునకుం గొన్నిరోజులు మర్దనముజేసెను. ఆ రోగ మా చికిత్సతో నుపశమించెను. సాలెపడంతి యా యుపకారమును మఱవక బింబునెడ జాల విశ్వాసము గలిగియుండి యామె గ్రామమును విడిచిపోవునని వినిచ్చి యేడ్చెను. ఆమె యేడ్చి పోయినపిదప హీర యను నొక బోయజాతి యాడుదివచ్చెను. హీర మగడు పల్లకులమోసి కావలసినంత డబ్బు గడించుచుండును. కాని తెగతాగి యా సొమ్ములన్ని బాదుచేసి యింటికిబోయి పెండ్లామును బాదుచుండును. ఆ కథవిని బిందు జాలినొంది భర్తతోడిపై నతఁడుబోయి దాని మగనిం బిలిపించి చివాట్లు పెట్టెను. అది మొదలు నొని వాడు భార్యను మునుపటంతగా బాధపెట్టుట మానెను. అందుచేత హీర బిందు పేరుం జెప్పివ ప్రేమక్కుచు నామెయెడ గడు కృతజ్ఞత గలదైయుండెను. ఆమెయు బిందు ప్రయాణమునుం గూర్చి విని తన పసిబిడ్డ నొక క్రొత్తగుడ్డ జుట్టబెట్టి యా బిడ్డ నెత్తికొని బిందువద్ద కలవుబుచ్చుకొనుటకు వచ్చి మీదయవల్ల యీతూరి నాలుగురూపాయలు వెనకేసుకొని యీయేడిల్లు వేయించుకొన్నాము. కుట్టుదాని కీ క్రొత్తరుమాలు కొనుక్కున్నాము. మీ రెల్లకమునుపు దీవించండమ్మా ! నన్ను బిడ్డని దీవించండని వేడి కొనెను. బిందు తల్లిని బిడ్డను దీవించెను.

కేపియను బ్రాహ్మణస్త్రీ, భామయను శేటగొపస్త్రీయు, శ్యామయను గోరి స్త్రీయు, మోహమాయ యను చాకలిదియు నింక నిట్టిదేవాండ్రు చాలమంది బిందు దర్శనముంజేసి యామె తమ్ము విడిచిపోవునని విచారించిరి. పాపము బిందు వాండ్రినెడబాటు నోదార్చి పంపివేయవలసి వచ్చెను. ఆ గ్రామములో బింబు కుటుంబముకన్న భాగ్యవంత ములైన కుటుంబము లనేకము లున్నవి కాని దుర్దశ్టవంతులు దేవాండ్రు నగు నిరగు పారుగు వాండ్రమీద నీ భార్యాభర్తల కున్నంత కనికరమా యూరిలో నెవ్వరికిని లేదు

ఇంచుకదయు దవ్యంత యభిమానముఁ గల మనుష్యులయంసు భియభక్తులుండుట లోకమం దంతటఁ గలదు. హిందూదేశమున నీ విధమైన యనురాగము మతీతయెక్కువగఁ గనఁ బడుచున్నది.

— ♦ —

ఆ అవ ప్రకరణము.

చిన్ననాటి నెచ్చెలులు.

సాయంకాలము బింబు పెద్దతల్లిగారియింటికిఁ బోయి యచట నుమను, గాం గలిసికొని కాఁగలించుకొనెను. మున్ను చిన్నబిడ్డలయి యాడుకొన్న యీ ముప్పు ర్పు డెత్తింటి కోడండ్రై వేఱుచేఱు గ్రామముల వసించుచున్నను వారి హృదయములనుండి పిన్ననాటి ప్రేమ తొలఁగిపోలేదు. చాల కాలముఁ గడచిన పిదప నొండొంసులం గలిసికొన్నందున నా ముప్పురు నా సాయంకాలము బ్రొద్దుగూఁకుదాఁకుఁ బన్ననాటి ముచ్చటలను, ప్రస్తుతపు గృహకృత్యములను గష్టసుఖములను జెప్పుకొనిరి. కాళీ నల్లని మేనుకలదై సార్థక నామధేయుఁడై యుండెను. ఆమె నెమ్మి ముఁ సుందరముగా నుండెను. కాని విచారములు, మనోవ్యధలు, నామె వయస్సు చిన్నదైనను ముఖలావణ్యమును తగ్గించెను. ఆమె కన్నులు కొంచెము గుంటలు పడియుండెను. ఆమె సన్ననిచేతుల ఒంగారు మురుగుల జతియుండెను. మృదువైన యామె కంఠమును శుద్ధసువర్ణమయమైన పట్టీ యలంకరించెను. ఆప్పు డామె సాధారణమైన చీరఁ గట్టుకొనెను. ఆమె సహజముగఁ బలుచనివైన తన తలవెండ్రుకలను నాఁకుముడిగా జుట్టికొనెను. కాళీ గడుసుదనము విశేషముగా నెఱుఁగని సాధుస్వభావము గలది. ఆమె ప్రతిదినము గృహకృత్య మంతయు స్వయముగాఁ జేసికొనుచు రండుసారులు మాత్రమే భుజించుచు దైవవశమున పచ్చడికిష్టములను శాంతముతో నపి యించుచు జన సమ్మర్దవర్తనముఁగలిగి కాలుపుఁగు నేయుచుండెను. అంతలో నాఁటుకత్తెలు ముప్పురకు నీ క్రిందివిధమున సంభాషణము జరిగెను

బిం—కాళీ! ఎంతకాలమైనదే నిన్నఁజూచి.

కాళి—బిందక్కయ్యా ! ఇంతకంటె తఱుచుగా మనమేలాగున కలిసి కొనఁ గలము. పెండ్లికాఁగానే నేను వర్థమానమువెళ్ళి యత్తవారి యింటనే యుంటిని. పుట్టింటి కెప్పుడోగాని నన్ను రానీయరు.

ఉమ—ఎందుచేతనే ? నేను ప్రతిసంవత్సరము దుర్గాపూజనాటికి పుట్టింటికి వచ్చుచునేయున్నాను.

కాళి—ఉమా ! నీసంగతివేఱు. నీకు మాతుసామ్యమా. ధనపురములో నీకు గావలసినవంతమంది నౌకరులున్నారు. ఇంటిపని నీవేమీ చేయునక్కఱలేదు. సవారీలోఁ గూర్చుండి హాయిగ వచ్చెదవు నీకేమమ్మా ! నీలాగు మాకలాగున సాఁగఁ గలదమ్మా ! మాది పెద్దకుటుంబము. మావాఱు, మఱఁదులుఁ గలిసియున్నారు. తెల్లవాఱితే బారెడు చాకిరీ. నేను లేకపోతే పని యేలాగున జరుగును. ఇప్పుడు నేను వచ్చువఱకు పనిచేసి పెట్టుమని మా యాఁడబిడ్డను బతిమాలుకొన్నాను. ఏలాగుననో దయాదలఁచి యావిడ యొప్పుకొన్నది. కొద్దిరోజులు గనుక నామె చేసిపెట్టును కాని చాలకాలమైన నామె యంగీకరించునా ?

ఉమ—కాళీ ! మీకగ్రహారములు భూములు నున్నవని విన్నాను. వాటిమీఁది మంచి రాఁబడియున్నదఁటకాదూ. మీయాయన కెన్నో గుఱ్ఱపు బండ్లున్నవట. అన్ని బట్టిపెట్టినయాయన యింటిలో నౌకరుల నెందుకు పెట్టఁగూడదు ?

కాళి—బిందక్కయ్యా ! నౌకరులనుబెట్టి పనిచేయించుట మొదటినుండి యాచారములేదు. మాయత్తగారు చాలనిష్ఠకలవారు. వంటలక్కలు వండినవంటలుతినరు. నౌకరు లేవస్తువు ముట్టుకొనుటకు వల్లకాదు. నౌకరులు చాలమందియున్నారు. వాళ్ళు కచేరీచావడిలోను, మావారిదగ్గఱ పనిచేయుచుందురు. ఇంటిలోపలి పనంతయు మాయింటి కోడండ్రే యుదయము మొదలు సాయంకాలమువఱకుఁ జేసికొనుచుందురు. ఆదిగాక మీఁదకొన్నఁతి రాఁబడికూడ మాకులేదు. కర్చుబోలెడు. అప్పులుగూడ నగుచున్నవట. ఏమో లోపలపడియుండి యివి యెప్పుడయినను వినుటయేగాని మేమే మెఱుంగుదుము.

ఉమ—మీయాయన దోసలకు పెద్దపెద్ద విందులుచేసి చేసినపుడెల్ల మిక్కిలి డబ్బు కర్చుచేయునఁటకాదూ. అప్పులగూడున్న మొదట కర్చులు తగ్గించుకోరాదూ. నీ వామాత్రము సలహా మీవారికిఁ జెప్పలేవంటే.

కాళి—ఈలాటి వ్యవహారములలో నే నేమిటి, యాలోచన చెప్పుట యేమిటి. ఆయన కుటుంబయజమాని. నేనో, యొదిగిదొగ్గి యుండవలసిన కోడలను. అటువంటి సంగతులగుఁబట్టి యాయనతోనోరెత్తి మాటలాడఁగలనా? మేన త్తలు చాల సారులు కూకలవేయుఁగా వినియున్నాను. వాళ్ళమాట లత్యుగ్రు ఆయనకు?

ఓం—అయితే మీవా రేమంటారు?

కాళి—అనుట కేమున్నది? కుటుంబము చాలగొప్పది. పేరుప్రతిష్ఠలు కలది. మనము వెనుకటి యన్నదానములు, నిష్ఠలు జరుపుటయే గాక గొప్పయు నిలబెట్టికొనఁ దలఁచుకొన్న, వైభవముతో వింతులు మొదలగునవి చేయుచుండవలెనని యాయన చెప్పుచుండురు. ఓంకక్కయ్యా! నీ వెఱుఁగుదువో లేదో కాని, దొరల కాయనంటే ఎంతో చులకన. దొరలు ప్రతి కమిటీలోను యాయనను వేయుదురు. ఆయన లేని కమిటీ యా యూరులేదట. ఆయన ప్రతిదినము సదయమున సాయంకాలమున వారినిఁ జూడఁబోవు చుండును. ఆన్ని విషయములలో వా రేలాగునఁ జెప్పిన నాలాగునఁ జేయుచుండుదురు. అందుచేత దొరలు మావారి బూర్వకాలపు పెద్దమనుష్యులని మెచ్చికొనుచుందురు.

ఓం—మీవా రస్తమానము దొరలనే జూచుచుండుటంవి కదా, వటియింటి వ్యవహారము చూచువా రెవరు?

కాళి—మాచువారు లేకేమి. మాయత్తగారు లేరూ? ఆవిడ డెబ్బదియేండ్లైదైన నిప్పటికి నడుము వగలలేదు. తాటిదెబ్బలాగున నిప్పటికి నిటారుగా నున్నది. ఇంటి వ్యవహారములు చక్కఁబెట్టుటలో నామెకున్న దొమ్మిక, యీ పడుచుకారులో నెవ్వరికిని లేదు. ఆవిడదే పెత్తనము. ఆవిడ మాటేమాట. అంతయధికార మావిడదే. మావారిపేన త్తలు ధైర్యమయినవారే కాని మాయత్త గారి మాటంటే గడగడ లాడుదురు. ఇక కోడండ్రిము మాఁమాట చెప్పనేల? ఆమెను మేము పూజించుదుము. ఆమె పెత్తనముచేత నింటివ్యవహార మంతయు గడియారము లాగున సరిగా జరుగుచుండును. గడియ రాత్రి యుండఁగానే లేచి యాబిడ శీతాకాల మైననుసరే వర్ష కాలమైనను సరే చన్నీటస్నానము చేసినట్లు చీరఁగట్టికొని జపము తపము పూజయు రెండుగంటలసేపు చేసికొనును. ఆమె లేచిన వెనుక మేము నాకరులు లేచి యెవఁటపని వారు చేసుకొనుచుందుము. ప్రొద్దు పొడుచు నప్పటికి సీళ్ళు తోడువాండ్రు, వాకిలి యూడ్చువాండ్రు, పొయిలో నిప్పువేయువాండ్రు

గజగజలాడుచు బనులు చేయుచుందురు. ఆవిడ జపము చాలించి పిల్లలకుఁ జద్దియన్న ములఁ బెట్టించి నౌకరుల కన్నములఁ బెట్టించి పఁటలుచేయించి మగవాళ్ళ భోజనము లైనతరువాతఁ గోడండ్ర నన్నములు తినుడని చిట్టచివర నామె భోజనముచేసి మధ్యా హ్నము కొంచెముసేపు పరుండును. మధ్యాహ్నము నిద్దుగలేచి మరల సాయంకాలపుఁ బనిఁ జేయించి యందఱు దిని పండుకొనువఱకు నెంతరాత్రియైన నామె నిద్దుగపోదు. ఇంటిలో నేది యెవరికిఁ గావలసిన నది యామె నడుగవలసినదే. మావారు తల్లి యెంత చెప్పిన నంత. ఆవిడ గీచినగీటు దాటదు. ఇంటిలో నొక సంతర్పణ రానీ సమారాధన రానీ, పెండ్లి కానీ వఁచి కానీ చెడ్డ కానీ యేదైన నావిడ చేతులమీదుగా జరగవలసినదే.

బిం—డెబ్బదియేండ్లు దాటినయావిడ యింతపనిఁ జేసినదంటే చిత్రముగానే యున్నది. ఆవి డెవరో యసాధ్యురాలు లాగున్నది.

కాళి—బిం దక్కయ్యా! నీవు వేళాకోళము చేయుచున్నావు కాని యాలాటి యావిడ మనదేశమున నెక్కడను లేదు. ఆవిడ పూర్వకాలపు మనిషి. పూర్వపువాళ్ళు పాళ్ళు పంపుళ్ళు లేకుండ నొకయింటనే కలిసియున్నపు డీలాటి పెద్దవాండ్ర చేతి మీఁదుగా సంసారములు జరుగుచుండునవి. ఇప్పటివాండ్రు నాలుగుపాయలు తెచ్చి కొనుటకు శక్తిరాగానే తమ పెండ్లామలుఁ దామె వేరింటికాపురములు పెట్టి కుటుం బములోనుండి విడిపోవుచున్నారు. దేశములో విభాగములు కాని కుటుంబములు నూట నాటి నొకటి రెండెక్కడనో మా కుటుంబములవంటివే యున్నవి. కాని తఱుచుగాలేవు.

ఉమ—అయితే మీవారి మేనత్త ఆవిడ యధికారమునకు లోబడి యున్నారా?

కాళి—ఉన్నారుమరి. ఒక తల పెత్తనము లేకపోతే సంసార మేలాగున జరు గును? పెద్ద మేనత్త మంచిది. ఏ గొడవలతోనకి రాదు. తక్కిన యిద్దరు ఒక్కొక్క ప్పుడు ధుమధుమ లాడినను మా యత్త మాటప్రకారము నడిచి తీరవలయును. మూడవ యావిడ కొంచెము కోపధారి. ఆ త్తగారికంటె నావిడకే మేమండటి పెక్కువ జడియుదుము.

ఉమ యామాట కుత్తరము చెప్పక కాళి యత్తవారింట వంటయింటిలో దా నుండిన పక్షమునఁ బనిచేత, జనసమ్మర్దముచేత నుపిరి సలుపక తాను బాధ పడవలసి యుండునని మనస్సులో ననుకొనెను. ఉమ పిందూసుందరి యయ్యె వేరింటి కాపుర మున కలవడిన పగుటచేతను, బట్టణములలో నసింపువారి మనంబులో నుండునట్టి నవ

నాగరకపద్ధతు లామె మనస్సులోఁగూడ దృఢముగ నాటియుండుటచేతను ముప్పది నలువదియేఁది యొకయింటనే గలిసియున్నారనియు, నొక ముసలమ్మ పెత్తనము క్రింద సంసారమంతయు జరుగుచున్నదనియు వినఁగానే కాళి కుటుంబసితి బాగుండలేదని యామె జాలినొందెను. కాని యును పూర్వాచారము లిష్టములైన స్త్రీ లాలోచించి నట్లు తాను గూడ నీ విషయ మాలోచించినయెడలఁ గుటుంబము లవిభక్తములుగా నుండుటవల్ల శరీరదార్ఢ్యము విద్య గలిగి ధనసంపాదనముఁజేయు నదృష్టవంతుఁడు తన కుటుంబములో నున్న యుపయోజకులను, దుర్బలులను సత్రములపాలు జేయక వీధుల పాలుసేయక పోషించుటకు వీలుండునని యామెకుఁ దప్పక తోఁచియుండును. అటు లామె తలపోయుచుండ నఁద లొక్కనిమేష మూరకుండి పిమ్మట నీ విధమున సంభాషించిరి.

కాళి—ఉమా ! మీ వారు కలకత్తా వెళ్ళినారఁటే ?

ఉమ—ఆ ! వెళ్ళినారు. పదిపన్నెండు మాసములనుండి యచ్చటనే యున్నారు. తమధ్య నన్నుగూడ దీసికొనిపోవఁ బలుచఁ బిలిచినట్లు తల్లికి వర్తమానము పంపించినారు.

కాళి—ఔను. మా తమ్ముఁడు శరచ్చంద్రుఁడు చెప్పినాడు. మీ యాయన కలకత్తాలో దివ్యభవన మొకటి యద్దెకుఁ బుచ్చుకొన్నారని ఎంతో సొమ్ము ఖర్చుపెట్టి చిత్రవస్తువులతో నింపినారని విన్నాను. ఒక జత వల్లగుర్రములను మఱొకజత గోధుమ రంగు గుఱ్ఱములను గొన్నారట. మీ వా రెక్కెక్కడు గుఱ్ఱపుబండ్లవంటివి సాధారణముగా రాజులకైన లేవని మావాఁడు చెప్పినాడు. ఆంతేగాక యాయనగారు కలకత్తాలోనున్న తోటలో నెక్కడో యొకచోట బూఁదోటయున్న మేడ యొకటికొని పూలమొక్కలు వేయించి, పొదరిండ్లు కట్టించి మేడయడుగున స్ఫటికపురాయి పరపించి దానిని దేవేంద్రి సభ చేయదలఁచుకొన్నారఁట. ఆహాహా ! ఏమే యుమా నీ యదృష్టము !

ఉమ—(చిఱునవ్వు నవ్వి పిఱపి మొగమున విచారముతోప) కాళీ ! వల్ల గుర్రముల జతలు, గోధుమ గుర్రముల జతలు, పూలతోటలు, స్ఫటికపురాళ్ళు, తాపడము చేసిన మేడలు మొదలగునవే యాఁడుదానికి సౌఖ్యము లేఁజాలినపట్టున మీయుమయు నదృష్ట వంతురాలే. కాని బ్రహ్మదేవుఁడు మననుదుట నేమి వ్రాసినాడో యెవ్వరెఱుఁగుదురు. (అని యామె నిట్టూర్పు విడిచెను.)

కాం—(దానినిఁ జూచి) ఉమా ? ఏమి వ్రాసినాఁడో యనసేల ? అదృష్టమే వ్రాసినాఁ డనుకొనరాదూ ?

ఉమ__బిందక్కయ్యా ! జ్ఞాపకమున్నదా ? మన చిన్నతనములో నదృష్టములు చెప్పు బైరాగి వచ్చినాడు. నీకు జ్ఞాపక మున్నదోలేదో వాడు మనచేతులు చూచి మన యదృష్టములు చెప్పినాడు.

బిం__నాకు జ్ఞాపకము లేదే.

ఉమ__కాళీ ! నీకైన జ్ఞాపకము లేదటే.

కాళీ__నాకసలే జ్ఞాపకము లేదు.

ఉమ__వాడు చెప్పినమాటలు నామనస్సుమీద నచ్చు గ్రుద్దినట్లు నాటినవి. అందుచేతనే నాకెక్కువ జ్ఞాపకమున్నది. పండ్రెండేండ్ల క్రిందట మన మీ నెలలోనె యీచుట్టుప్రక్కలనే యాడుకొనుచుండగా నప్పుడే సాయంకాలమయినది. కొంచెము గ్రుడ్డివెన్నెల వచ్చినది. అప్పుడొక బైరాగి పెద్ద జడలు తాను వచ్చి మనదగ్గఱ నిలుచుండెను. అప్పుడు భయముచే గడగడ వడకితిమి. అప్పుడతడు "భయము లేదమ్మా ! డబ్బులు తెచ్చికొనుడు. మీ యదృష్టములు చెప్పెద" వని కూర్చుండెను. కాళి యొక డబ్బిచ్చి తనచేయి చూపించి కొన్నది. మన కాళి గొప్పనిష్కప్రతిష్ఠగల కుటుంబములోనికి వెళ్ళునని యాతడు చెప్పెను.

బిం__ఆమహానుభావుడు నన్ను గురించి యేమి చెప్పినాడే !

ఉమ__ఇదిగో జెప్పుచుండగానే__మీ యమ్మప్పుడు చెఱువునకు వెళ్ళినది. చెఱువునకు వెళ్ళికపోయినను మాపిన్ని దగ్గఱ, పాపము డబ్బొకప్పుడున్న దాయేమి ? డబ్బు లేలేక యూరకే నీవు చేయిచూపించి కొంటివి. అప్పుడు నీచేయి చూచి వాడిట్లు పల్కెను. 'నా చిట్టితల్లీ ! నీవు భాగ్యము, ప్రతిష్ఠగల కొంపలోఁ బడవు. పేదవాని చెట్టఁబట్టి వానితోఁ గలిసి యింత కలోగంజో త్రాగుచుందువు.

బిం__ఏమీ ! భాగుగానే యున్నదే. ఆతడు చెప్పినమాట నా కిష్టముగానే యున్నది. అయితే నిన్ను గురించి యేమి చెప్పినాడు.

ఉమ__చెప్పుచున్నాను. విను. ఆపేళ మాయమ్మ నాకిచ్చిన నాలుగు డబ్బులు నేను వానిచేతిలోఁ బెట్టితిని. ఆడబ్బులు పుచ్చుకొని వాడు నామొగము కేసి చేతికేసి యెగా దిగా చాలాసేపు చూచి నన్నుదగ్గఱగా బిలిచి చెవిలో నిట్లు గుసగుసలాడెను. "అమ్మా ! నీవు భాగ్యవంతుని జెట్టఁబట్టెదవు కాని భాగ్యమే సుఖము తేఁగలిగిన పక్ష మున నీవుసుఖపడుదువు. గ్రహస్థితి మాత్రము సరిగా లే" దని పలికి వాడు తన దారిం

బోయెను. ఆమాటలు విని భయముచే నిశ్చేష్టురాలనయి యక్కడనే పాతుకు పోయినట్లు నేను నిలిచి యుంటిని. (ఈవృత్తాంత మెఱిగించునపుడు శరీరము వడఁకెను.)

బిం__(తొందరతో) ఏమే యమా ! ఆలాగున వడఁకుచున్నావేమే ? ఎన్నఁడో పన్నెండేండ్లక్రిందట నెవఁడో బైరాగివాఁడు వచ్చి ప్రేలిన యువక తపక మాటలు తలచి కొని నిజమని నమ్మి నీ గ్రహచారము బాగు లేదనుకొను చున్నావా ? ఎంతవెఱ్ఱిదానవే! కష్టములు దుఃఖములు వచ్చునని భయపడెద వేమి ? అంతభాగ్యము నఁతివైభవముఁ గల దానవు నీవే యిట్లనుకొంటే యింక మే మేమను కొనవలయును.

ఉమ__(కన్నీరు తుడుచుకొని, ధైర్యము దెచ్చుకొని గుంభనముతో) నాకే లోటునులేదు. ఆదేళదిమ్మరి బైరాగివాఁడు చెప్పినది నేను మాత్రము నమ్మినానను కొన్నావా ? ఆదేమోకాని కలకత్తా ప్రయాణముమాట తలఁచుకొన్నప్పు డెల్ల నాకేదో కడుపులో బెంగగానుండును. కాని బిందక్కయ్యా ! మీరు గూడ కలకత్తారాను యున్నారు కదా. మనకాళి పర్మానములో నుండును గదా ? ఆది కలకత్తాకు మూఁడు నాలుగుగంటల ప్రయాణము. మనము ముగ్గురము చిన్నతనములో నప్పచెల్లెండ్రవలెఁ బెరిగినాము. యావజ్జీవము మనమాలాగునసే యుండుదము. మనలో నెవరికైనఁ గర్మము చాలక యేదురదృష్ట మయిన సంభవించినను మనలో మన కనురాగము పోకుండనుండిన నదేచాలును.

అని పలుకునప్పు డుమకంఠధ్వనిలో యంతర్గతము లైన దుఃఖములు, నవ్యక్తము లయిన మనస్తాపములు కాళికి, బిందుకుఁ బొడకట్టును. కాళీబిందులు కారణము చెప్పమని యామెను బలవంత పెట్టుక తమ నీలాంగులతో నామె కన్నీరు దుడిచి తమ యనురాగ మెన్నటికి మందగింపదని ధృవముగఁ బలికి యామెకు ధైర్యమూఁ గొల్పిరి. ఒక యూరనే పుట్టి పెరిగిన చెలిమికత్తె లైనందున నామువ్వురు నీఁకటి పడ గానే యెవరి గృహములకు వారు పోవఁదలఁచి లేచినప్పుడు మువ్వురిహృదయములు చెవరి యేకాలమున కెవ్వరి కే కష్టములు మూఁడునోగదా యని భయపూరితము లయ్యెను.

—♦—

వీడవ ప్రకరణము.

మాతాపుత్రులు.

కలకత్తానుండి బొంబాయికిఁ బోవునట్టి సాయంకాలపు మెయిలు బండి మఱు నాడు మధ్యాహ్నమున మొగలుసరాయిమకాము జేరెను. కాశి వెళ్ళిదలచిన బాట సారు లాబండిని విడిచి గుంపులు గుంపులుగా నక్కడనుండి కాశికిఁ బోవు వేఱొకబండి నెక్కుటకు మాటలుచేఁ బట్టికొని బయలుదేఱిరి. అరెండవబండి వారిని గంగాతీరము నకుఁ దీసికొని పోయెను. ఈకథా కాలమునాటికి గంగమీఁద వంతెన కట్టఁబడి యుండ లేదు. కావున బాటసారులు చిన్నపొగయోడ నెక్కియో నావల నెక్కియో గంగానదిని దాటి యద్దరినున్న కాశి చేరవలసి వచ్చెను. వచ్చిన తీర్థవాసులు నానావర్ణములవారు కదా. ఇట్లు నానాజాతులు సమావేశమగుట హిందూదేశమునందే గన్పడును. ఆజాను బాహులు, దృఢశరీరులు నగువిహార దేశస్థు లొకచేత బాణాకట్టియు, రెండవచేత మూటయుఁ బట్టుకొని కాశిలో దిగిరి. ఈజనులు పాటుపడుటకుఁ గష్టములోర్చుటకు నలవడినవారు. ఒకపూట నన్నము లేనంత మాత్రమున శోషిల్లరు. సాధారణముగా నేయటుకులోఁ దిని కడుపు నిండించికొని పయనములు సలుపఁగలరు. హిందూదేశము నందు నానాభాగములందుఁ దిరిగి వర్తకము సేయుటకుఁ బ్రసిద్ధి కెక్కిన మార్వాఁడీ వర్తకులు రాజపుత్ర స్థానమువనుండి బయలుదేఱి, భాగ్యవంతులగు తీర్థవాసుల కమ్మ జూపుటకు సీమమల్లుతానులు, జపానుపట్టుగుడ్డలు, బొంబాయిబట్టలు, చెన్నపట్టణపు చారలగుడ్డలు పూలయద్దకపు గుడ్డలు పెద్ద పెద్ద పెట్టెలతో వారణాసిలో దిగిరి. పొట్టి యాకృతులు, గట్టిశరీరములుం గల చోటానాగపుగ్రామజనులు పుణ్యక్షేత్రములకెల్లఁ బుణ్యక్షేత్రమయిన కాశికానగరము వచ్చిరి. బంగాళాదేశమునందలి పల్లియలనుండియు బట్టణముల నుండియుఁ బయలుదేఱిన యాడువాండ్రు తమ యాజన్మమనోరథ మైన కాశీపుర గోపుర దేవాలయ సందర్శనము నిమిత్తము శ్రమశ్రమ పడుచు, భాగీరథీ పుణ్యజలంబుల బలుమాఱు తనివోవక చూచుచు, బెదరి యిటునటు గనుఁగొనుచు జనుల గుంపులనడుమనుండి యొక్క శ్రేణిగాఁ బోవఁజొచ్చిరి.

కరచ్ఛత్రుఁడు గంగయొడ్డున దిగి యప్పటికి సాయంకాల మయినందున నుప యమునుండి నిరాహారియైయున్న తన తల్లిని జిన్న యంగడియొద్దకుఁ దీసికొనిపోయి

ఫలాహారము చేయించెను. శరచ్చంద్రుడు తల్లిని, తల్లికి సాయముగా నుండుటకు నొక పనికత్తెను వెంటబెట్టుకొని కాశికిఁ బయనమై, వర్ధమానపురమందు బొగబండి నెక్కి, నడుమ మొగలుసరాయ వద్ద దిగి వేఱొక పొగబండినెక్కి గంగయొడ్డున జేరెను. పూర్వాచార ప్రియులగు హిందువులు పొగబండి ప్రయాణములో నే పదార్థమునైన భుజింపట యనాచారము కావున, శరచ్చంద్రుని తల్లి పయనముచేసిన యెనిమిదిజాములు గూడ నుపవసించెను. ఫలహార మైనపిదప నతడద్దెనిమిత్త మేర్పడిన యొక చిన్నయింటికిఁ దల్లిని దీసికొనిపోయి పామాను లాకగదిలోఁ బెట్టించి భోజనము చేయించి పండుకొను టకుఁ బ్రక్కఁ వేయించెను. తీర్థవాసు లనేకు లాపూటనే రేవుదాటి యద్దరినున్న కాశినిఁ జేరుచున్న నారాత్రి యాకసము మబ్బులోఁ గప్పబడియుండుట చేతను, దఱుచుగా మెఱుపులు కన్పడుట చేతను, శరచ్చంద్రుఁడు మరునాఁ డుదయమున, రేవుదాటవచ్చునని రాత్రి యీవలయొడ్డున గడపెను.

రెండుగడియలరాత్రియుండఁగా లేచి ముసలమ్మ కాలకృత్యంబుల దీర్చికొని స్నానమొనర్చి జపముఁ జేసికొని సిద్ధముగ నుండెను. అంతలోఁ గుమారుఁడు మేలు కాంచి తల్లినిఁ దోడ్కొని రేవుదాఁట నదియొడ్డునకుఁ బోయెను. అప్పుడే సూర్యుఁడుదయ శైలము నలంకరించి గంగానదిలోఁ బ్రతిబింబితము లగుచున్న యానగరగోపుర దేవాలయ శిఖరసౌధములమీఁద బంగారుమేలిముసుంగుఁ గప్పెనో యన మెల్ల మెల్లఁ దనకాంతిం బ్రసరింపఁజేసె. గంగ కిద్దరినుండి చూచితమా కాశీ నగరమువలె నయనానందకరముగా భక్తిజనకముగా గనంబడుపట్టణము ప్రపంచమున మఱొకటి లేదు. దేవాలయముయొక్క శిఖరము లాకాశమండలమును భేదించికొని పోవున ట్లున్నతములై చూడ నెంతో ముచ్చ టగా నుండును. అడుగున నీటిదరినున్న దేవాలయపు మెట్టమీఁద నెక్కువారు, దిగువారునై తీర్థవాసు లెడతెగకయుందురు. విశాలగర్భముగల యమ్మహానదియొక్క పుణ్యజలబిందు గుళ్ళియొక్కయు, గోపురముల యొక్కయు, మేడలయొక్కయు ముందటిభాగములఁ దడిసి పావనముఁ జేయుచుండును. అనేక దేవస్థానములనుండి గంటలమ్రోతలు శంఖ నాదములు గంభీరముగ నీదరినున్నవారి కా ప్రభాతసమయమున వినవచ్చెను. ఎట్టని యెక్కలు, తెల్లని గోడుగులు దూరమున దృగ్గోచరములయ్యెను. ఆదివఁ కెన్నఁడు నట్టిపట్టణముఁ జూచి యెఱుఁగదు కావున శరచ్చంద్రుని తల్లి కాశికానగర దివ్యసౌందర్య మును జూచినతోడనే హర్షమునకుఁ గద్గుతమునకు బరవశత్వమునకుఁ లోనయ్యెను. సంసార సంబంధములను దెగఁగోసి, బంధువుల విడనాడి, భూలోక స్వర్గమయిన

యమ్మహానగరమున ధర్మకార్యములఁ జేయుచు భక్తిశ్రద్ధాయుక్తులై తన జీవితమునంతటి చరమావస్థ గడుపం దలంచిన హింసాపూరితంతువునకు సాధారణముగా నిహలోక వైభవమేదియు సంపాదింపలేని లోకిసామాన్య సంతోషము కాశీసందర్శనముపలనఁ దప్పక గలుగును. అమాయకురా లయిన యాయవ్వ నదియొడ్డున నిల్చి దాని మహోపహింసం దలంచి యానదిలో స్నానముఁ జేయునట్టిభాగ్యము తన్నుఁదీరమునఁగనున్న కాశీనగరముఁ జూచునట్టి భాగ్యము భగవంతుఁడు మహానుగ్రహము చెంపున కనుమఁ గలిగించి జన్మము సఫలముఁ జేసి నందుకుఁ బట్టరాని సంతోషమొంది యాసందబాష్పముల విడిచెను.

కాలేజిలో నిండ్లషుఁ బనుపుకొనుచున్న నవనాగరికుఁడయ్యు శిరచ్ఛంఖుఁడు గూడ నమ్మహానగరవైభవమును చెప్పటిపారి కినుగొనిపోవ్వాఁడు మహోత్సుకత్వము నొందెను. ఆర్యుల కథలకు, విద్వాంసులకు, చుత్తములకు మోక్షకారణమైన యాపురముం జూడ మూఁడువేల సంవత్సరముల క్రిందటి బాలుల ప్రజ్ఞాంశులు వాని తలపుల బాఁతెను. ముప్పది శతాబ్దముల క్రిందట నుత్తర హిందూస్థానము భారత రామాయణాంశములగు నితిహాసములతో బ్రసిద్ధికెక్కిన కొసలపాఁచాలనియొక్కయు గోసల విదేహులయొక్కయుఁ బరిపాలన క్రిందనున్నప్పుడు కాశీరాజులు పాండిత్యమునకుఁ బ్రతాపమునకుఁ బేరుపడి యుండిరి. పురాతనములైన యుపనిషత్తులుఁ గూడ నేటికిఁ బ్రసిద్ధులగు కాశీరాజుల చరిత్రములను జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవి. మహోత్సుకుఁడగు గౌతముబుద్ధదేవుఁడు మొట్టమొదట సేవనమునందు నిష్కలుషములగు తన సిద్ధాంతములను జనులకుఁ బోధించెనో యాలేఁడి తోఁట సారనాథ మనియెడు హేతుతో నీవాణాసియందే యున్నదని బౌద్ధమత గ్రంథములు చెప్పుచున్నవి. ఈనగరము శివుని త్రిశూలాగ్ర మందున్న దనియుఁ బ్రళయకాలమందుఁ బ్రపంచసూత్యులు మిటనొకసారి వెలుగుచుఁ బ్రపంచమును భస్మపటలముఁ జేయునాఁడునుఁ బుష్కలావర్తమేఘములు పాఁడమి చేయునప్పుడు సురక్షితమై ప్రపంచమును మొదటనాఁడుఁ, బ్రాణకోటి నివ్వటిల్లు భూమండలం బీ పురాణములు పలుకుచున్నవి. ఆయుపంచల యేప్లే సుహాస్యవీక్షణ పరిపాలనము నా కాపద్బాంధవు నప్పుడప్పుడు తుడిపెట్టి యుండవచ్చును. కొన్ని దేవాలయములను సేవించి యుండవచ్చును కాని దుర్భేద్యమైన యాస్థుల మతవిశ్వాసము పరమతిసహనము లేని యొకదేవతలు మహాన్మదీయ చక్రవర్తుల హస్తములలోలేరు. అనుచుటనే యెన్ని సాములు కొల్లపెట్టబడిన, యెన్ని దేవాలయములు సేలం గూల్చబడిన నీనగరము మూఁడువేల సంవత్సరముల క్రిందట

నెల్లుండెనో, నేడును నట్టులే చెక్కుచెదరక యార్యులకు వంద్యమై, దర్శనీయమై స్మరణీయమై యొప్పుచున్నది. హిందూ దేశమందలి మహారాజులు రాణులు దనుజన్మములు చరితార్థములు చేసికొనుటకు దానమున నొండొరుల మించునట్లు లీలాగ్యనగరంబున సత్రములు, చావళ్ళు, గుళ్ళు, గోపురములుఁ గట్టించి నిరతాన్నదానంబులు నిత్యోత్సవంబులు జరుగునట్లు మాన్యముల, నగ్రహారంబుల ధారాదత్తముఁ జేసిరి. నేపాళ భూపాలురు, దక్షిణదేశపు బ్రభువులు, హోల్కారుభార్యయగు నహల్యాబాయియు, శీకుల దొరయగు రణజితసింగును, గాశీనగరంబునకుఁ బ్రస్తుతసౌందర్యము గల్గించిన మాన్యులు. ప్రపంచమునం దనేకరాష్ట్రములు పుట్టిపోయినవి. ఆనేకమతములు తలయెత్తి నశించినవి. కాని హిందూరాష్ట్రము, హిందూమతము మాత్రము నశింపలేదు. అందుచేతనే హిందూదేశముయొక్క ప్రాచీనమతము, ప్రాచీనవైభవము జనులహృదయముల నేటికిని నాటి కొని యున్నది.

శరచ్చంద్రుఁడును, తిల్లియు నొకటిన్నాఁ డెక్కడ గంగదాటి శ్రీవిశ్వేశ్వరాలయ మందలిగంట భగవంతుని యుదయకాల సేవలకు రావలసినదని జనులను బిలుచుటకోయన మోఁగుచుండఁగానే స్నానోత్థులమలపట్ట దిగిరి. కుమారుఁ డదివరకు జాబులమూలముగా గుదిర్చినయింటికిఁ దల్లిండ్రిసికొని పోవం దలఁచెను. కాని యామె కానంద పారవశ్యమున నేమాటయు వినఁబడదయ్యె. కన్నులకు మిఱుమిట్లు గొలుపుచున్న విశ్వేశ్వరాలయ శిఖరము తప్ప మఱియేవస్తు వాఁటికిఁ గానబడదయ్యె. ఆహోవెల జూచినతోడనే యాయప్ప దానికి ముమ్మాఱు ప్రదక్షిణముఁ జేసి సింహద్వారమువద్ద ముమ్మాఱు చాఁగిలఁబడి లేచి యాలయముఁ బ్రవేశించెను. అపుడామె మనసున ప్రపంచమేలేదు. గర్భాలయ ములోఁ జిరకాలమునుండి యాశ్రయించియున్న చీఁకటులను బోఁగొట్టనందులకువిచారించి చిక్కనో యనునట్లు మూఁడునాలుగు దీపములు కళాకాంతులు లేక వెలుఁగుచుండెను. అర్చకుఁడు వేదమంత్రముల జదువుచుండెను. కింగుకంగుమని పెనుగంటలు మ్రోగుచుండెను. నానాజాతుల తీర్థవాసులు కినుపండువుగాఁ జూచుటకు గుంపులుగుంపులుగా విశ్వేశ్వరవిగ్రహముచుట్టుం జేరిరి. ధూపధూమములు గర్భాలయమును నావరించి విశ్వేశ్వరు నర్చించువారికన్నులు కసపడకుండఁజేసి మెల్లగ ద్వారమునుండి యావలకు వెడలిపోయి యాకాశమునం గలియుచుండెను. ప్రతిమనుష్యుఁడుఁ దాను దెచ్చిన పుష్పములను సామియెదుటనున్న పళ్ళెరమునఁ బడవేయఁ జొచ్చెను. అర్చకుఁ డాపువ్వులతో మహేశ్వరుం బూజించి, గంగానదీ పుణ్యజలంబులు తీర్థవానులపై జల్లి, వారు ప్రార్థనలుముగించి

మోగెడుగంటలు మ్రోగుచుండగనే వచ్చెడు క్రొత్త తీర్థవాసులు వచ్చుచుండగనే ఒగదీశ్వరుడగు విశ్వేశ్వరునకు గడపటి ప్రణామముఁ జేసి పోవుచుందురు.

శరచ్చంద్రు డింగ్లీషుకాలేజిలోఁ బట్టభద్రత్వము జగవుమన్న వాఁడగుటచే గుడిలోనికిం బోక యావలనే తల్లికొంటుకఁ గనిపెట్టుకొని యుండెను. పోవకున్నను మహా గంభీరములైన వేదమంత్రములు చెవినిబడుటయు, భక్తిపరవశులగు తీర్థవాసుల సాష్టాంగ దండప్రణామములు కంటబడుటయు నతఁడుగూడ మనసుకరఁగ లోలోపల విశ్వేశ్వరుఁ బ్రార్థించె. క్రైస్తవమతబోధకులయొక్కయు నింగ్లీషుసేర్పు నుపాధ్యాయులయొక్కయు బోధనలు హిందూవిద్యార్థుల మనస్సులను బూర్వాచారములనుండియు బ్రాచీనమతము నుండియుఁ ద్రిప్పి వానియెడ ద్వేషముగల్గించెను కాని, యిటీవల నవీనమైన మతము దేశమున బయలువెడలి యతిప్రాచీనములైన యుపనిషత్తులలోని ధర్మములే యార్యుల ధర్మములనియు నవియే విశ్వసింపదగిన ప్రమాణములనియు చింతాబాలురకు బోధించుచున్నది. వేదాంతశాస్త్రమందనగా నుపనిషత్తులలో గంభీరవాక్యములతోఁ దొలుదొల్లఁ దెప్పఁబడి నదియు నీనాఁటి హిందూవు లవలఁ బెంచుటకుఁ బ్రయత్నము సేయుచున్నదియునగు పరిశుద్ధాద్వైతమతమును నిర్మూలించుటకు క్రీస్తులు, పారసీకులు క్రైస్తవులు పోరాటంబులు సలిపిరి కాని యవియెల్ల వ్యర్థములయ్యె.

శరచ్చంద్రునితల్లి యన్నపూర్ణాలయమునకుఁ దక్కిన ముఖ్యాలయములకుఁ బోయినపిదపఁ గాని బసజేరుట కిష్టపడదయ్యె. మాతృవిధేయుఁడైన యా కుమారుఁడు తల్లివెంట జనసమూహముల నడుమనుండి సన్నసందులలోఁబడి యొకగుడినుండి మరియొకగుడికిఁబోయెను. ఆ సందుల కిరువంకల మేడలు, మిద్దెలు క్రిక్కిరిసి యుండెను. వాటిమీఁద నానాదేశములనుండి వచ్చిన నానాజాతి స్త్రీపురుషులు పలుపలువిధములగు చిత్రవస్త్రముల ధరించి, పలుభాషలు మాటలాడుచుఁ గ్రిందనడుచువారిం జూచుచు నిలిచిరి. దుకాణదారులు తమదుకాణములలో బియ్యము, సప్పు, కూరగాయలు మొదలగు నవి గంపలలోఁ బోసి యమ్మజూపిరి. ఆ సన్నసందులనుండి యాఁబోతులు ప్రక్కయందుగలమీఁది యంగళ్ళలో నున్న బియ్యము, ధాన్యము వీలుచిక్కినపుడు నోరెడు తీసి బొక్కుచు నెవరిచేతకిఁబోక, నెవ్వరిచేత నదలుపుసేయఁబడక స్వేచ్ఛగాఁ దిరుగుచుండును. ఎట్టని జరీపట్టుచీరలు కట్టికొని మనఃపూర్వస్త్రీలును, కొంచెము శ్రేష్ఠవిలువగలపోకలు గట్టిన బంగాళీ స్త్రీలు, నేలఁదాఁకునట్లు పావడలఁగట్టి యుత్తరహిందూస్థాన స్త్రీలు దారిలోఁ జెల్లాఁకిందను, దేవాలయములలోను గనంబడు దేవతావిగ్రహములకు డబ్బులు,

పట్టు సమర్పించుచుఁ గలసి మెలసి తిరిగిరి. దేవాముండ బూడిదఁ బూసికొన్న సన్యాసులు, గోపిచందనము మొగము నిండ మెత్తుకొనిన భక్తులు, తీర్థవాసులగౌరవంబు సకును దానఁబట్టకును, భ్రాత్రులైరి. ఈ విధముగ నెడతెఱపి లేక తీర్థవాసులతో నిండి యున్నను వారణాసియంటు నన్ని నగరములంగంటవలె వాణిజ్యము విశేషముగఁ జరుగు చుండును. అంగట్ల యూరిపుఖండమందుఁ గాసియాఖండమందు బండిన సరకులతో నిండియుండును. గొప్పవర్తకుల కొఠీలు హిందూదేశమంతకు హుండీలు వ్రాయుచు నితర వర్తకుల హుండీలు చలామణి చేయుచు నుండును. నూలుగుడ్డలు, పట్టుబట్టలు, వెండి బంగారు నగలు, కట్టాణిముత్యములు, జాతిరత్నములు, జాపురపు నినుపపాత్రలు, కాశీ రాగిసామానులు, మామూమూల సరుకులలో నైతము కొట్లలో నమర్పబడి బాట సారులకు వెలకు దొరకును.

దివ్యస్థల సందర్శనము ముగిసి మధ్యాహ్నము తిరిగినమ్మటఁ బల్లకీదారులు మరల నొకసారి స్నానము చేయువలయునని గంగనై పరిగిరి. గంగలోపలనుండి పైపటకు నున్న మెట్లన్నియు స్నానార్థమైవచ్చిన యాత్రావ్రాతో నిండి యుండెను. పురోహితులు, పండాలు భాగ్యవంతులగు తైర్థికులవెంటఁ బ్రతిదివ్యస్థలమునకుఁ బోవుచుండిరి. బ్రాహ్మణులు స్నానములు చేసి గంగలో మొలబంటి నీళ్ళలో నిలిచి జందెములు చేతఁబట్టికొని మంత్రములు చదువుచుండిరి. దశాశ్వమేధ ఘట్టమునందున్న మణికర్ణికా తీర్థమయొక్క మెట్లు భాగీరథీ పుణ్యజలములలో మునిగి బహుజన్మసంచితమైన పాపమును గడిగివేయుదలఁచు తీర్థవాసులయొక్క కాళ్ళ రాపిడుంచే నటిగిపోయెను. జాము ప్రొద్దువేళ కా మాతాపుత్రులు బసఁజేరి యేదోయింత పండికొనిరి. పాపమా యిల్లాలు భర్తృవియోగమైన తరువాత నంతటి యానందముఁ బొందిన దినమదే తప్ప యొండులేదు. పతి కాలధర్మము నందిన దినము మొదలామె కాశీకానగరమునకుఁ బోయి యచ్చట నుపవాసములు, పుణ్యకార్యములు, దానధర్మములు, దేవతాదర్శనములుఁజేసి జీవనము గడప వలయునని తలంచిన తలంపు చేటికి సఫలమయ్యెనని సంతసించెను.

శరచ్చంద్రుఁడు తల్లితోఁ గలసి మూఁడురాత్రులు, మూఁడుపగ్గ్లు, కాశీకానగరమున గడపెను. తనయూర నున్నప్పుడే శరచ్చంద్రుఁడు కాశిలోఁ దన తల్లికొక బస కుదుర్చుమని యొక పండాబ్రాహ్మణునికి వ్రాసి యున్నంచున నతఁడు వారవచ్చినప్పటికి నదియొడ్డున నొకమేడలో రెండవయంతస్తు మీద రెండుగదులు కుదుర్చియుంచెను. ఆపండాబ్రాహ్మణుఁడు ప్రతిదిన మాపెవెంట దివ్యస్థలమల కన్నిటికిరగి, పురోహితుఁ

డయి సహాకారియై, హితోపదేశకుడై మెలంగుచు వచ్చెను. తీర్థవాసులు పుణ్యక్షేత్రములను జేరఁగానే, పండాబ్రాహ్మణులు వారికి బసలు గుదిర్చి సౌఖ్యము లొనగూర్చి వారిచ్చు స్వల్పధనములు గ్రహించి సంతసింతురు. ఈబ్రాహ్మణులు క్షేత్రములకు వచ్చు తీర్థవాసులపేళ్ళన్నియు వ్రాసికొని వంశపరంపరగాఁ దను పుత్త్రిపౌత్రుల కిచ్చిపోవుచుందురు. ఈజాబితాలలో మనపూర్వులెవ్వరు తీర్థయాత్రలు చేసిరో వారి పేర్లుండును. ఇట్టిపండాలు, కాశిలో, ప్రయాగలో, మథురలో, బృందావనములో నసేకులున్నారు.

ఆపండా శరచ్చంద్రుని తల్లినిమిత్త మొకవటలక్కనుఁ గుదిర్చెఁగాని యాయవ్వ యామె చేతివంట దిన నిష్టపడిక స్వహస్తపాకము జేసికొని వితంతువులకు విధింపఁబడిన యేకభుక్తమును జరిపెను. అంగుచేత నాపంటకత్తె పనికత్తె యగుటకుమాఱువుసలమ్మకుఁ జెలికత్తెవలె నుండి సాయముండుట కుపయోగించెను. ఇట్లు మూఁడు రాత్రులు మూఁడు పగళ్ళు గడచుటయు మునలమ్మ నాలుగవనాఁ డుదయమున స్నానము జపము ముగిసిన పిదపఁ గొడుకుం బంపివేయవలసి వచ్చినందుకు మిక్కిలి విచారగ్రస్థయై కొడుకుం గలిసి విశ్వేశ్వరాలయమునకుఁ జని దేవతాదర్శనకాలము సమీపించినదని తెలుపుటకు మ్రోగుచున్న ఘంటానాదము విని తీర్థవాసులు మందమందలుగా లోనఁ జొరఁబడుచుండఁగా నామె లోని కరుగఁ జాలక కొడుకున కెదురుగానిలిచియుండి ముడతలుపడిన ముది చెక్కులనుండి కన్నీరుసోనలుగా బ్రవహింపఁ గొడుకు సేపూరకుండి విశ్వేశ్వరు నుద్దేశించి యిట్లు వేఁడుకొనియె. "ఓవిశ్వేశ్వరా! సంసారబంధములనుండి విడిపోవుట మిక్కిలి కష్టము. ఈదీనురాలు నీపాదసేవలే యేమఱుపాటు నీయునట్లు కటాక్షింపుము. ఈ సేవకురాలి యేకపుత్త్రుఁడు సంసారయాత్రలో గష్టములపాలు బడకుండునట్లు దీవింపుము."

ఆంతట శరచ్చంద్రుఁడు తలవంచి తల్లియెదుట నిలువంబడుటయు నమ్మాతృదేవత కొడుకుతలపైఁ జేయివైచి, నిమిరి, యాశీర్వదించి యిట్లనియె. "నాయనా! వెళ్ళు. మీ నాయనగారు నడచినధర్మమార్గములనే నడువుము. కులగౌరవము పెద్దల పరువు ప్రతిష్టలు నిలువఁ బెట్టుము. పాపము మీయక్క కాళి నోరు వాయి యెఱుఁగనిది. దాని నేలాగున కనిపెట్టెదవో. నేను నీకు నేమీ చెప్పనక్కఱలేదు. దాని భారమే నీది. హేమచంద్రుఁడు, బిందు, సుభ నీతోఁ జిన్నప్పటినుండియు స్నేహము చేసినవారుకదా! వారందఱి కిష్టుఁడవై యెప్పటివలె నుంకుము. వెళ్ళు నాయనా! వెళ్ళు. ఈకాలపు చదువులు చదువుకొని, గొప్పవాఁడవై యుద్యోగములు చేసి, బిడ్డలతండ్రివై భగవంతుని పాదములే నమ్ముకొని యుండుము. ఆప్రభువే మన కన్నికష్టముల దాటింపఁగలవాఁడు.

నాయనా! మీయమ్మమాట నీకు తలపెట్టక యామె నీపుణ్యస్థలములలో విడిచిపోమ్ము. మనశాస్త్రములలోఁ బెద్దలు విధించిన ధర్మములను, జపతపములను జేసికొని, తుదఁగా మృతమే ప్రతిదినమద్రావి శాలక్షేపముచేసి మీయమ్మ తనయసికల నీగంగలోనేకలుపును. తండ్రీ! నీ వెక్కడనున్నను మీయమ్మ దీవనలు నీవెంటవచ్చి నిన్ను గాపాడును." అని మఱియు నేదియో యువఁబోయెను. కాని దుఃఖమంతకన్న నామెను బలుకనిచ్చినదికాదు. శరచ్చంద్రుఁడు సహజముగ ధైర్యముగల పడుచువాఁడయ్యుఁ దల్లి కడసారి పలుకులతోఁ బ్రత్యుత్తర మీయలేక యామెయడుగులపైఁ బడి వెక్కివెక్కి యేడ్చుచుపసాగెను. అంతలో విశ్వేశ్వరాలయములోని గంటలు ఖంగుఖంగని మ్రోయఁ జొచ్చెను. వేదమంత్రనాదము లతో గూడి ప్రతిధ్వనులిచ్చెను. అవి వినఁగానే తల్లికొడుకుల హృదయములు దుఃఖమును విడిచి భక్తిపరములయ్యెను. తల్లి కన్నీరుఁ దుడుచుకొని "బిడ్డా! నన్ను విడువుము. ఆవల స్వామిసేవాకాల మయినది. నేను గుడిలోనికిఁ బోవలయును. ధర్మము నెఱవేర్చ వలసినప్పుడు పితికికూడ విడిచి ధైర్యముఁబూనుము. దయగలవాఁడవై పదిమందిచే మంచి వాఁడనిపించుకొమ్ము. మీపూర్వులపద్ధతులే యనుసరింపుము పెద్దలయాచారములే నడుపు" మని పల్కెను. అనవుడు మాతృభక్తి యావేశింప శరచ్చంద్రుఁడామె కిట్లనియె. "అమ్మా! నీకోరిక ప్రకారము మెల్లప్పుడు నడచుకొనియెదను. నీయిచ్చకు విరుద్ధముగా సంచరించువప్పుడు నేను బ్రతుకక పోవుదునుగాక!" అని పల్కి మరలఁ దల్లియడుగులకు మ్రొక్కి యామె పాదములు కనులనద్దుకొని యామె సెలవుఁగైకొని తన నిమిత్తము కని పెట్టుకొనియున్న నావనెక్కెను. పడవవాఁడు వెంటనే యానావపరి ద్రోసెరి. అది క్షణములో నావలియొడ్డు జేరెను.

మరల దేవాలయఘంటానాదము, వైదికమంత్రధ్వనియు బయలుదేఱెను కాని యవి యాపుత్తిపవ్సిలకు శ్రవణగోచరములు గావయ్యె! సంసార బంధమునకుఁజిక్కి యాయిల్లాలు భగవంతుని సేవసైతము మఱచిన దీయొక్కసారియే ఆమె ధ్యాన మంతియు నామె భూలోక సౌఖ్యాధారమై, కనులచందమామయైన యాపుత్తి రత్నము మీఁదనే యుండెను. కన్నీటిచే మాంద్యముఁ జెందిన యామెదృష్టి కొడుకెక్కిన యా చిన్ననావ కంటి కగపడినంతవఱకు దానిమీఁదనే నిలిచెను. అనంతరము గంటలు మ్రోగుట మానెను. వేదపఠనోచ్చారణములు ముగిసెను. ఉదయ ప్రభాకరుఁడు గోపురముమీఁద దేవాలయముమీఁద దనకాంతి పర్యవేసెను. ఆయవ్వ యాలయముఁజొచ్చు వఱకు నామెమనసు మనసులోలేక పోయెను. అయినను జాలసేపామె విశ్వేశ్వరస్వామిం బ్రార్థించి పుత్తి వియోగమునఁ బరువెక్కిన హృదయముతో మెల్లగ బసకుఁ జనియెను.

సుధాశరచ్చంద్రము

రెండవ భాగము

ఎనిమిదవ ప్రకరణము

పట్టణము.

బిం—సుధా ! నీ వీలాగున నొకసారి వచ్చెదవా ?

సుధ—అక్కయ్యా ! పిలచుచున్నావా ?

బిం—అవును. ఆ చీర నుదికినాను. ఆది యింటిమీదఁ గారవేయుము. నూతి దగ్గఱ నీళ్ళు పోసికొని నిప్పుంటించెదను. పాలది వచ్చువేళయైనది. అబ్బా ! ఈనూతిదగ్గఱ స్నానముచేయుట నాకెంతో కష్టముగా నున్నది. మనయూరి చెఱువెంత మంచిదో ! హాయిగ నీళ్ళలోదిగి స్నానముఁ జేయవచ్చును.

సుధ—(చిఱునవ్వునవ్వి) కలకత్తాలో నేదిచూచినను నీకుఁగిట్టదు. నాకిక్కడ స్వర్గములో నున్నట్లున్నది. ఇది యెంతమంచి పట్టణమే ! ఆహాహా ! ఆ బజారులు, ఆ దుకాణములు, ఆ పెద్దపెద్ద మేడలు, అంతములేని వీధులు, వేలకొలఁది మనుష్యుల గుంపులు, ఆ గుఱ్ఱపుబండ్లుచూచి యెవరు సంతోషింపరు ? మన తాళ్ళిచెఱువులో నిట్టివేమైన నున్నవా ?

బిం—బజారులకు దుకాణముల కేమిలే. పల్లెటూరైనను మనయూరు మన తాటాకుల యిల్లు స్వర్గము కాదఁటే ! అక్కడ హాయిగనిట్టలు దిరుగవచ్చును. మంచి గాలి, వెలుతురు. దొడ్డిలో కావలసినన్ని పాదులు కూరలు గదా ? తోటలో

మామిడిచెట్లు. ఈకలకత్తా యింటిలో నవి యెక్కడున్నవే? గుట్టములు బండ్లు భాగ్యవంతులకుఁ గాని మనకెందుకు? మనకీ పెద్దయింటికంటె యిల్లెందుకో. సరిగా వెలుతురైన లేదు. శుభ్రమైన గాలిరాదు. చుట్టాలసెవరినైనం జూడవలయునంటే పల్లకీ లెక్కి తలుపులు మూసికొని వెళ్ళవలెను. మనమిక్కడ పంజరములోఁ జిలుకలవలె నున్నాము.

సుధ—అక్కయ్యా! మనము పయికి వెళ్ళినప్పు డెన్ని చిత్రములు చూచుచున్నామో యాలోచించు. మొన్న బావ మనలను బండియెక్కించి మ్యూజియమునకుఁ దీసికొని పోయినాఁడా! ఆహా! యెన్ని చిత్రవస్తువులు చూచినామో యక్కడ. అక్కడనుండి ఆవేవోతోటలలోనికి వెళ్ళినామా! అక్కడ చిత్రమైన పక్షులు, జంతువులు మనము చూడ లేదూ? ఇల్లు కదిలినామంటే ఆన్నీ చిత్రములే.

బిం—నాకెల్లప్పుడు బండ్లమీఁద తిరుగుట యిష్టములేదు. మనయూరిలో బండి యెక్కవలసిన యవసరమేలేదు. ప్రతిదినము హాయిగనడిచి చెఱువుకు వెళ్ళి స్నానము చేయఁగలముగదా. ఆక్కడందఱిని మనమెఱుఁగుదుము. మనల నందఱెఱుఁగుదురు. అందఱు మనలం జూడవత్తురు. మన మందఱను జూడఁబోదుము. అక్కడ మనకేగోపా లేదు. పట్టణమన్న పేరేగాని యీమహారణ్యములో నొకరి నొక రెఱిఁగినట్లు కనఁబడదు.

సుధ—అక్కయ్యా! కొంతకాలముంటే యిక్కడ మనుష్యులు పరిచయ మగుదురు. మొన్నను దేవీ ప్రసన్నుఁడు గారి నౌకరువచ్చి వారియాఁడవాండ్రను జూచుటకు రమ్మని పిలువలేదూ! చంద్రశాఖుఁడు నిన్ను కొన్నిపండ్లు మిఠాయిలుఁ బంపినాఁడు కదా!

బిం—సరే కొన్నాళ్ళుంటే ఎవరోకొందఱు పరిచయులు కాకపోదురా యేమిటి? వాళ్ళు భాగ్యవంతులు; మనము పేదవాళ్ళము. వాళ్ళకు మనకు మన సెట్లు కలియఁగలదు? వారు మనతో గౌరవముగా మాట్లాడుటయే మనకుగొప్ప.

సుధ—ప్రతిరో జుదయమున శరచ్చంద్రుఁడు మనయింటికివచ్చి అందరి మనుష్యులను గురించి యన్నిసంగతులం గురించి చిత్రచిత్రముగఁ జెప్పుచుండును గదా! అతఁడు పుస్తకములం జదివి యర్థమువెప్పినపుడు నాతూనకే వినవలయునని యుండును.

బిం—శరచ్చంద్రు నంతమంచివానిని మనము సాధారణముగఁ జూడము. అతఁడు పగలెల్ల పరీక్షకుఁ జదువుకొని పాపము సాయంకాలము తిప్పక మనలం జూడవచ్చును.

ఆతడంతసేపు మనపద్దనెందు కుండు మనుకొన్నావు! మన మొంటిగ నుండి పోదుమని. అందుకిక్కడ నున్నంతసేపు పుస్తకము లవతల పాఱవేసి మన సౌఖ్యములనే జూచు చుండును. ఆతనికి డబ్బున్నవాడనని, చదువుకొన్న వాడనని గర్వములేదు. ఆతనిది చాలమెత్తనిమనసు. ఈకాలంపుకుఱ్ఱవాళ్ళలో నటువంటివా రెందఱు?

సుభ—అక్కయ్యా! పాలది వచ్చినది.

బిం—(పాలదానిదగ్గఱకు వచ్చి) ఈపూటకైన కొంచెము మంచిపాలు తెచ్చి నావా? లేక నిన్నటిలాగు సగముసీళ్ళు సగముపాలునా? కిలకిత్తాలో కావలసినన్ని కుళాయి లున్నవి. నీళ్ళకుఁ గొదవ లేదు కదా. ఇంక పాల కేమికొదవ? వీపు తెమ్మువిపాయి కావు పాలరంగు నీళ్ళు.

పాలది—అమ్మా! కాసుఁగుఱించి కిల్లాటికి పాలిత్తానండి. దోంచేసి సూడండమ్మా! మంచియో చెడ్డయో మీకే తెలుత్తాది.

బిం—అవునే పిల్లా! నే నెఱుఁగుదును. మాయిం చేవగల మాఆవు మాకు సోలల పాలిచ్చునది. ఆపే మాపిల్లలకు సరిపోవునది. నీవు నీనుపాలిచ్చినను సరిపోవుటయే లేదు. ఎన్నిత్తాగిన పిల్లలకాఁకలి తీఱుటయే లేదు. కాఁచుటకు కుండలోఁ బోసినప్పుడు నీళ్ళు పోసినట్లుండును కాని పాలుపోసి నట్లుండదు.

పాలది—అమ్మా! మీయింటి పాలంటివి యిక్కడెల్లగొస్తాయిత్తల్లే! ఆక్కడావులు బయలకెళ్ళి కడుపునిండా మేసొస్తాయి. మంచి పాలిస్తాయి ఇక్కడావులను సాల్లోకట్టిపెట్టి రోజల్ల మేపుతాము. ఇమ్మంటె మరిచిపాలెల్లగిస్తాయి?

బిం—నిన్న మంచిపెరుగు తెమ్మన్నాను. తెచ్చినావా?

పాలది—ఇదిగో నమ్మా తెచ్చాను. (ఆ ముస్సిడంత పిడత తీసియిచ్చెను)

బిం—అబ్బో! యీ పిడత నాలుగుడబ్బులా?

పాలది—నాలుగు డబ్బులకే మనమొగ్గ పడుకున్నాము! మీకాస్తే యీ పూటకి పరిపించి కినుకోండి. ఇంకొక పొద్దివర్తన తెచ్చివిస్తే యిలాంటికానే ప్రమ్మనండి. మీవాడికుంటనే చాల్లని దేవుళ్ళాడుతాము, ముందాదగా మీపన్గ మే చేత్తాముండి?

చిం—సుధా చూడమ్మా ! మీడాబుల కలకత్తా పెరుగుచూడు. ఇది నాలుగు డబ్బుల పెరుగు గట. కొంచెము నీళ్ళు కలిపిపోసుకో. లేకపోతే నీకైన సరిపోదు. ఎవరు వారు ? దాసీదా యేమిటి?

దాసి—(ఎదుటికివచ్చి) ఆవునమ్మా నేనే.

చిం—ఓసీ ! ఈరోజున బజారుకు కొంచెము పెందలకడ వెళ్ళు. ఈవేళ మావారు పదిగంటలకే యెక్కడికో వెళ్ళవలెనట. త్వరగా వంట గావలెనట ఏ చేపలు తీసికొని రాగలవు ? మంచి కోయి చేప లేగలవా !

దాసి—లేలేకేమమ్మా ! అయి పీసం. మంచి కోయిచాప రెండు మూడు నాలుగుడబ్బు లుంటది.

చిం—ఏమిటి ? అయితే కలకత్తామనుష్యులు తిండి తినకుండ తూకే బంట్లోక్కి తిరుగు చుందురా యేమిటి ?

దాసి—తినకేమండమ్మా; కరుచు చేసుకుంటారు. తింటారు. మేము నాలుగు డబ్బుల చాపలు తెచ్చుకుంటామండి. ఆదే సందాలా పొద్దున్న గడుపు కుంటాము.

చిం—అయితే మాగరుచేపధర యెంత ?

దాసి—మాగరూ సెత్తకమ్మా ! ఆదొక్కొక్కటి నాలుగు డబ్బులో అయిదు డబ్బులో ఆటు డెబ్బులో. బజారు మండి పోతుందమ్మా. కానలేము. మేము పల్లెటూలోళ్ళమే, ఆక్కడున్నప్పుడు సంతలో చాపలు కొనుక్కునోళ్ళం. ఆదరికే కలకత్తాలో రమ్మంటే వత్తాయా ? రొండుపూటలూ పట్టడన్నం యేలోన్నెకెతారు గనుక మీపాదాల్నీడని బతుకుతూవున్నాం గాని లేకపోతే చణముండ గల్నాండి.

చిం—సరే వెళ్ళువెళ్ళు. మట్టగిడసకాని బొమ్మిడాయికాని నీకు తోచినది మూడో నుంచిది తీసుకురా ! ఒకడబ్బు రొయ్యలు తీసుకురా ! వాటితో పులుసు కాచ వలెను. ఒకడబ్బుతోటకూరకూడ తీసుకురా. మాయాయిలో నున్నప్పుడు మా దొడ్డిలో గావలసినంత బచ్చలికూర, ఎంతమందికోపెట్టి మేము తినేవాళ్ళము. బంగాళాదుంప లక్కడ చాల ప్రియము. అవి చాలా తీసికొనరాకు; వాటిబరులు కిందో, పెందలమో, చామో, చిలగడదుంపలో తీసికొనిరా ! కొంచె మరటిదూట ఆరటిపువ్వు తీసికొనిరా !

యేమి పాపమువచ్చినదే, అమ్మా! అరటిదూట అరటిపువ్వు డబ్బుపెట్టి కొనవలసి వచ్చినది. మాయాబారిలో వరటిచెట్లడవిలాగున పెరుగు చుండును.

అని బిందు పాలవానివద్దనుండి పాలుఁ బెరుగు తీసుకొని డబ్బులిచ్చి దానిని బజారున కంపి పాలుఁ కాచి మేడమీదికి దీసికొనిపోయెను. అప్పటికామె బిడ్డలిద్దఱు లేచిరి. ఆ బిడ్డలకన్నము పెట్టి పాలుత్రాగనిచ్చి పక్కలెత్తి యాపెగది యూడ్చుచుండెను. అంతలో దాసి బజారునుండి కూరలు తెచ్చినంతన బిడ్డల నాడించుమని దానికప్పగించి తాను వంటయిల్లు బ్రవేశించెను. సుధ సాకులందిచ్చి యక్కగారికి సహాయురాలై పైపని చేయుచుండెను. అంతచేత నామె బియ్యము కడిగి యిచ్చి కూరలు తరిగి నూనె యుప్పు మిరపకాయ తాళింపు మసాళాలు చుఱుకుగా నందిచ్చెను. బిందు వంటఁజేసెను.

పైసంభాషణలంబట్టి హేమచంద్రుఁడు సుధా బిందులందొడ్కొని కలకత్తా నగరమునకు వచ్చినట్లు చదువరులకుం దెలియునుగదా! ఆతఁడట్లువచ్చి కొన్ని దినములు శరచ్చంద్రుని యింటనుండి తరువాత రెండంతస్తుల మేడ వడ్డెకుపుచ్చుకొని యందులో బ్రవేశించెను. వారిని వేరింటఁ గాపురముచేసి సొమ్ము పాడుచేసికొనక తనతోఁగలిసి యుండుఁడని శరచ్చంద్రుఁడు బ్రతిమాలెను. తమయింకి యాతని చదువునకు భంగము కలుగఁజేయునని తలఁచి వారక్కడ నుండరైరి. అంచేత శరచ్చంద్రుఁడే వారి నిమిత్తము భవానీపురములో నెలకుఁ బదిరూపాయలయద్దె కొకయిల్లు వెదిరెను.

ఆ చుట్టుప్రక్కల మనుష్యుల నాకేకుల శరచ్చంద్రుఁ డెఱుఁగును. అంచేత హేమచంద్రుఁడుగూడ వారికి బరిచితుఁడయ్యెను. అందులోఁ గొందఱు కలకత్తా హైకోర్టులో వీడర్లు; కొందఱు గవర్నమెంటు కిచ్చేరీలలోను తెల్లవారి వ్యక్తిసంఘములలోను గుమస్తాలు, కొందఱుద్యోగములు లేక సాంతియా స్తిమిత జీవించువారు కొందఱు చీనాబజారులోను బారాబజారులోను దుకాణములు పెట్టికొన్నవారు. వీరుగాక యనేకులు తగిజీవనాధారములేక యెప్పటికప్పుడే పట్టి యాశలుగొలుపు సామహాపట్టణ నక్షత్రపుఁ బాట్లగనుపుకొనుచుండిరి భవానీపురములోనున్న భాగ్యవంతులు పల్లెటూరినుండివచ్చి నుంచున పరయు గౌరవమును గల హేమచంద్రుని మిక్కిలి యాదరించి తమ దివ్యభవనముల కిప్పుడప్పు డహ్వానించి విలుచుచు హృదయపూర్వకమైన మైత్రితో, దయతో, వాత్సల్యముతో వచ్చి ఆప్పుడప్పు డాయనను గొందఱు వింసిలతో విలుచుచు వచ్చిరి. ఈ విధముగఁ బరిచయము క్రమముగ నభివృద్ధి పొందుటకు

నతని కక్కడకొండఱు మిత్రులేర్పడిరి. హేమచంద్రుడు తనభార్యవలెనే తన పల్లెటూరు సౌఖ్యము, స్వేచ్ఛ, యిక్కడలేదని విచారపడుచుండును. కలకత్తాలోనున్న సందడి గొడవ వానికి గిట్టక పోవుటఁ దనయూరిస్నేహితులతోఁ గలిసియుండుటకు తనయూరి గొడవలు వినుటకుఁ గుతూహలము పడజొచ్చెను. క్రొత్త మిత్రులు తనయెడఁ జూపిన దయ కతఁడు సంతసించెను. కాని మేడలపట్టణమని చెప్పఁదగిన కలకత్తాలో గొప్పవారికి భాగ్యవంతులకు సాధ్యమయినంతవఱ కతఁడు దూరముగానే యుండెను హిందూదేశపు రాజధానియైన యీనగరమున నున్న గొప్పవారు దొరతనమువారివలన గౌరవములు, బిరుదులు, మెప్పులు బడయఁ దలఁచి పడెడుపాటులను హేమచంద్రుఁ డొకమూల కాపుర ముండియు నూత్నులుద్ధి యగుటచేఁ గనిపెట్టి యాశ్చర్య మొందుచు వచ్చెను. ఎక్కడఁ జూచినను గొప్పవారికి విందులు, పన సతిర్పణలు, నాట్యములు, సభలు, ఎక్కడ చూచిన గొప్పకార్యముల నిమిత్తము చందాలు, ఎక్కడచూచిన నున్నత పురుషుల స్తోత్రపాఠములు, జనుల కెడతెగని వినోదములు మహోత్సాహము బుట్టించు వ్యాపారములు గదా! ఈ ప్రయత్నమఁ జేయఁజేయ, నోపికగల వేటకాని గురితప్పక యేటుతగిలి పడెడు జింకవలెనే, మనోధములైన బిరుదులు మెప్పులు చిట్టచివర కాపే క్షించినవారికి వచ్చు చుండును. హేమచంద్రుని కట్టియాశలు లేమి యట్టిపోకలంబోక యీ బిరుదుల వేటకాండ్ర చమత్కృతములు మాత్రము కనిపెట్టి యిక్కడపడుచు వచ్చెను. ఆతనికి విశేష లోకానుభవమే యున్నపత్యమున నీ యుత్సాహము కలకత్తా నగరమందెగాక ప్రపంచమునం బ్రతిస్థలమునందండు సనియు, జ్ఞానవంతులుఁ బ్రశాంతులు పరోపకారార్థము తనవలెనే జీవింపఁ దలచువారు పండితు పరుగులవంటి యీ యాశల పొంతం బోవరనియుఁ దెలిసికొని యుండును.

ఎప్పటివలెనే జానుసెలలో వర్షములుకురియ నారంభించెను. ప్రపంచమునందలి యితరదేశము లందువలెనే హిందూదేశమునందుగూడ గాలిమార్పులు విలక్షణముగ గన్పట్టుచుండును. శీతకాలమందు, అనఁగా నవంబరునెల మొదలు ఫిబ్రవరిసెల వఱకు నాకాశము నీలమై మంచుకురిసెడు చలిగాలితో నిండియుండును. ఆకాలమున గోధుమలు మొదలగు ధాన్యములు పండును. పంటలుగల ప్రతిమలు నోములు తీర్థయాత్రలుఁ జేసికొనుచు జనులిత్తరి మహోనందభరితులై యుందురు. సాధారణముగా మార్చిసెలలో వేసవికాల మారంభమగును. పశ్చిమోత్తర గ్రామములందు పీచు వేడిగాల్పులు భూములార్చివేయును. నానాటికి సూర్యుడు మంటలం గ్రక్కునట్లు తీక్షణుఁడై గ్రామంబులఁ బట్టణంబులఁ దపింపఁ జొందఁజేయును. పడమటిభాగముల నెన్నో యెడారులనుండి వేడి

గాడ్పులు వీచి శరీరంబుల శోషింపఁజేసి జంతువులను వడపీనుఁగులను జేయును. కూలివాండ్రలసి పోదురు. దుకాణదారులు కునికిపాట్లు పడుచుందురు. పంటకాఁపులు వెచ్చనూర్పు చుందురు. సూర్యుఁడు సహస్ర కిరణములతో దేశములు దగ్ధము సేయునట్లుండు కాలమున జంతుజాలమెల్ల చైతన్యము దక్కినట్లుండును బంగాళాదేశమందు వేడిమిక్కుఁ కాని తేమ యెక్కువగ నుండుటచే నా వేడియే మిక్కిలి బాధకరముగ నుండును. జూను నెలలో వానలు కురియఁగానే దేశము చల్లఁబడును. ఈ వర్షములు మూఁడు నాలుగు నెలలవఱకు నిరఁగా కార్తిక మాసమువఱకు గుభ వృష్టిగ నురియును. ఈ వర్షములచేత బంగాళాదేశమందు వేలకొలఁదిమైళ్ళ నేల జలప్లవితమువం దున్నట్లుండును. పల్లెలు సముద్రమధ్యమందలి దీవులవలె కానబడుచుండును. చెఱువులు మడుగులు సాన్నులు జలపూరితము లగును. నదులు గట్లమీఁదనుండి పారలి ప్రవహించును. ప్రతి గ్రామమునందు నీడ నొసంగెడి చెట్లతోఁపులు గట్టుగనుండును. పరిచ్ఛేలు విశాలములగు మైదానములమీఁద మొదట నాకుపచ్చగాను, పండిన పిదప బంగారు పోతిబోసినట్లు పచ్చగాను దర్శనీయములై పంటకాఁపుల నానందవార్ధి నోలలాడించును వానలు పట్టణవాసులకు విశేషసౌఖ్య కరములు కావు. కావున మేఘచ్ఛన్నమై నల్లనైన యా కాళమువలెనే హేమచంద్రుని హృదయము విషాదపూరితమై యుండెను. గొలుత భయపడినట్లె యా రాజధానిలోఁ దగిన యుద్యోగము సంపాదించుకొన వలయునని యతఁడు చేసిన ప్రయత్నములు నిష్ఫలములయ్యెను. జీవనాధారములు దొరకక గిజగిజ తన్నుకొనుచు సర్వప్రయత్నములం జేయుచు నొండొరలం గెంటికొనుచు నానా శ్రమలంబడుచుండు జనులమధ్య తన మొగము జూచువారు తినకుఁ దోడ్పడువారు దొరకరని యతఁడు నిరాశఁ జెందెను.

ఆతఁడు పట్టణమునఁ జూడవలసినవారిం జూచి చేయఁదగు ప్రయత్నము చేసి గృహమునకు వచ్చునప్పటికిఁ బరమసతీప్రతియు సాధుశీలయు నగు బిందు భిక్షమిత్త మేదో మంచివస్తువుచేసి యుంచును. వేఁటకుక్కలు పుచ్చకాయబద్దలు తూఁజేసిన యుసిరికాయలు నిమ్మపండ్లాసముఁ జక్కనియు తెలిపిన చల్లని నీరు సిద్ధముచేసి బిందు మగనికి వేసవికాలశ్రమ దీర్చుచుండును. ఆవి త్రాగి వేఁటలో హేమచంద్రుఁడు మనో విషాదమునెల్లఁ దొలఁగించిన బిందు సంభాషణలను విని సాలవ్యథలను భీగములను మఱచిపోవును. సాయంకాలమైనతోడనే బిందు తన యిద్దఱిపిల్లలం దీసికొని డాబా మీఁదికిఁ బోయి భిక్షసంగాపనంఁ గూర్చుండి తను యూహాటలం దలపెట్టి ప్రశాంతమైన యా గ్రామమునకును మనుష్యులగుంపులకును మహాతరంగములలో నండియున్న

యీ పట్టణ మహాసమ్రదమువలెనుగల భేదమాత్ర మెప్పుడు నాతని వినోదపెట్టుచుండును. ఆమె తన యూహనున్నట్టికంటే గొంచెము చిక్కును. కలకత్తాలో నెల్లప్పుడు గాలి లేని గదులలో నివసించుటచేత మొగము వివర్ణమై వికాసశూన్య మయ్యెను.

పరమమిత్రుడగు శరచ్చంద్రుడి మాత్రము ప్రతిసాయంకాలము వానిని దప్పక చూడవచ్చును. అతడు రాగానే బీది దంటయిల్లు విడిచి యాముదపు దీపము వెలిగించి చాపపఱచి యాతనికడ గూర్చుండును. శరచ్చంద్రుడు హేమచంద్రుడు సుధాబిందుల గలసి యిష్టగోష్టితో సాయంకాలము సుఖముగా గడుపు చుండును. శరచ్చంద్రుడు చాకచక్య మధికముగ గలవాడు కాలేజీలో నేర్పబడి విద్యార్థుల మనస్సుల మీద మూర్తిమంతమైనట్లు వాటుకొను ప్రకృతి శాస్త్రములు దేశచరిత్రములు మొదలగు సాంగ్లేయ విద్యలం గూర్చి యతడు వినుగు విరామము లేక వారితో నెప్పుచుండును. అప్పుడప్పుడు కలకత్తా నగరమునొక్క సంపదలు దారిద్ర్యములు మహాసౌఖ్యములు దుఃఖములు వర్ణించి చమత్కారముగ నుపన్యసించు చుండును అందు ముఖ్యముగ దవ దేశస్థులైన మహనీయులు లోకోపకారార్థమై పడెడుపాటులం గూర్చి యుపన్యసించు నపు డెరిగెడు కరుణమెత్తి తీవ్రమైన పలుకులం బలుకుచుండును. ఆ లోకోపకారులలో ముఖ్యముగ నేమహనీయుడు సంఘసంస్కరణమునకు బంగాళీభాషాభివృద్ధికిని దనజీవి తము ధారవోసెనో యాపవిద్యాసాగరు, తన్నిమిత్తమే శరీరసౌఖ్యము గోలుపోయి ప్రాణమునర్పించిన యాత్మయశుమారుని బలుమా ఱులు ప్రశంసించు చుండును. బంగాళీ దేశమందు శ్రీ రాజారామమోహన రాయలుపలెనే యుత్తమాంగుస్థానమంగు బరి శుద్ధానీక మతముం బోధించిన శ్రీదయానంద సరస్వతిగూడ శ్లాఘించు చుండును. బంగాళీభాషలో నవీన చిత్రవచన కావ్యములు వ్రాసిన బంకిమచంద్ర చటర్జీయు నగ్ర గణ్యమైన కవిత్వముగ నెప్పిన మధుసూదనదత్తు విద్యావిషయములు జనులకు గొత్తిగొత్త వస్తువులు గొలిపిని మెచ్చుచుండును. మఱియు బ్రపంచము నెందెందు యిట్టి భాగములలో బ్రిటిషు వారి పాలనక్రింద నున్నజనుల కెస్వాతంత్ర్యములు లేవో యవియే మనదేశస్థులకు గూడ సంపాదింపఁ జాల బ్రయత్నించిన గామగోవాలుగ మారిచ్చు ప్రముఖ్యసంస్థయు లని భాషించుచుండును. శరచ్చంద్రుడు వెనుకటి మహనీయుల ప్రశంసతో దనవినోదికి పూర్వులమార్గమునే యనుసరించి దొరతనమువారి కొలువుపూటములలో హిందూదేశస్థుల యభిప్రాయములు గూడ నెఱిగి స్వాతంత్ర్యముల సంపాదింపఁ దలంచునా నాటి పత్పురుషులం గూర్చియు నెడనెడఁ జెప్పుచుండును. అప్పటిగవ్వరు జనులుగారైన

రైపను ప్రభువుగారు దేశపరిపాలనమందు హింసువుల యాలోచనమును సహాయమును స్వీకరించినందు కాయనను బలువిధముల బలుమాటు లొనియాడుచుండును. శరచ్చంద్రుని యుపన్యాసములను హేమాదు తమ్మునిమాటల కిలరు నన్నవలెనే విని సంతసిల్లుచుండును. చిన్నప్పుడు శాళ్ళిచెఱువు గ్రామమున మామిడి కాయలు జాపండ్లు దొంగిలించిన కుఱ్ఱడగు శరచ్చంద్రుడు కలకత్తాలో బహువిద్యల నేర్చి యింతవాడైనాడని పక్షపాతము గదుర్చ, లోబుట్టువట్లు వానిని ప్రజ్ఞకు మెచ్చి పొందు సంతసించుచుండును. మక మకలాడుచున్న చిన్న దీపము గల యాగదిలో శరచ్చంద్రుని యుపన్యాసములను బిందు హేమచంద్రులే గాక మఱియొక్కరుగూడ వినుచుండును. వికాసవంతమైన శరచ్చంద్రుని మొగము కనబడిన లోడనే సుధ నిద్రాహారములు మఱచి యొకమూల కూర్చుండి యాతని పలుకులే వినుచు వానినివంకనే చూచుచుండును. దేశసేవలఁజేసెడు లోకోపకారులను మెచ్చుకొనుచు వారివలెనే తన జీవితముంగూడఁ బరోపకారార్థము, గడుపదలంచినట్లు పలికెను శరచ్చంద్రుని మృగుమధుర సంభాషణలను సుధ విని సంగీతము విన్నంత మాయిచెంది పరవశ యగుచుండును.

శరచ్చంద్రుడు మేఁతలో తన యుపన్యాసముల సందడి ఐడి యొకప్పుడు చమురంతయుఁ గాలి దీప మాఱిపోవుపఱకు రమారమి రెండుజాములరాత్రి పఱకు వారి కడనుండి విధిలేక వారివద్ద సెలవుపుచ్చుకొని యెన్నో తీమార్పణలు చెప్పి బయలుదేఱి నక్షత్రకాంతులు మాత్రమే గల యా నిశీథసమయమున నిశ్శబ్దములగు పురవీథులంబడి తనయింటికిం బోవుచుండును. అప్పుడు హేమచంద్రులు చాలసేపగుటచేఁ జల్లబడి బిరుసెక్కిన యన్నముఁ దిని పండుకొందురు. సుధ మధ్యాహ్నవేళ పాఠశాలకు నొందించు మహానందముతో నిద్రించును. నిద్రాసమయములోఁ గూడ నిశ్శబ్దమైన తక్కిన రెండు జాములలో నామె చెవులలో మనోహరుఁడైన యొకానొక పురుషుని శ్రావ్య కంఠధ్వని అమృతబిందువులవలె పడుచుండును.

పదియవ ప్రకరణము

కాలము గడచిన కొలఁది శరచ్చంద్రునకు నూతనచైతన్యము గలిగినట్లుండెను. విద్యాభ్యాసము నిమిత్తము పల్లెటూళ్ళనుండి పోయి కలకత్తా పిండలను పట్టణములలో

నుండెను బాలురు మనోల్లాసము లేక యెంతో విమనస్కులో జీవితము గడుపుచు
ఇంగ్లాండులో నున్నట్లు హిందూదేశములో విద్యార్థులకు విద్యాధ్యయనము కొరకు పాఠశాలలోనే
బసలుంతవు గావున చిన్నతనమందే తలిదండ్రులకు దూరులగుట మాత్రమే కాక విద్యార్థుల
గృహసంబంధమైన బాధ్యతను కాని, కుటుంబములతో గలసి యుండుటవలన జనించు
లాభములను గాని పొందక బడివిడిచి పెట్టగానే పాఠాంశాలయందు గొంచెమునీ
ఆడియో కనబడు జేసియో బహుళులయి సంపత్సరాంతమునందు రాబోవు పరీక్షలు
జయమువుచుందురు. ఈపరీక్షలో విజయము కీలుగిటరయి జీవనయాత్రకు భవిష్యన్మార్గ
వకు సాధారమై యుండెను. హిందూదేశములో, విద్యార్థులకు సహాధ్యాయులకు కొర
శాలలోనేకాని యింటిపద్ధ సంబంధమించెగ. ఓజ్ఞు విద్యార్థుల ప్రవర్తనముల కనిపె
వారినపడరం దిద్దుట కవకాశముండెను. గురుశిష్యుల కన్యోన్య ప్రేమ యల్పము. ఇంగ్లీ
బాలురు కలసి మెలసి చర్చలు చేయుటయు గాని యాటలవిషయములం బాధ్యులవు
టయు గాని తగిన సంఘములు లేవు. ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలలో
కలిసికొని పాఠములు చెప్పుదురు, అనంతరం మావిద్యార్థులను వెనుగొడవలు గల బజా
వీధినో, జన బాహుళ్యము లేని సందుగొందులనో యిండ్లు తిమ్మనలకుం బోయి రాత్రి
ప్రొద్దుపోవువరకును దెల్లవారు జామునను శ్రమపడి చదివి భవిష్యద్వృద్ధి కాధారమైన
పరీక్షయం దాటిదేయుటయుం దమళ కీని కాలమును వినియోగింతురు. కుస్సహమైన
యీ విద్యాపరిశ్రమచే నశేకులు పదుచుతనమందే కాలధర్మము నొందుచుందురు. ఆనే
కులు బ్రతికియుండి పరీక్షలయందుం గృతార్థులై జీవచ్ఛవంబుల వలె దొరతనమువారి
కొలువులలో నే చిన్నయుద్యోగమో సంపాదించు కొందురు. బలిష్ఠమైన ప్రవర్తనము
ప్రోన్నతమైన బుద్ధి గలకొందఱు దుస్సహములైన యాబాధలలో నడగిపోక యాశతిన
జీవనమార్గములోనే యుత్తమమైన మార్గము వెదకికొని యుత్సాహ పూరితులై యాదరిద్ర
పీతులలోనే గొప్పయూహలను హృదయమున నంకురింపఁ జేసికొని పెద్దలై సంసార
యాత్రలోఁ బ్రవేశించిన పిదప దనుకాలము కరీరము దేశమునిమిత్త ముపయోగింతురు.
అట్టి మహనీయులు మృతజీవులై దేశ చరిత్రమందు గనఁబడు చున్నారు.

శరచ్చంద్రుడు పట్టణములో నేకాంత జీవనముచేత నశేకులవలె బలహీనుఁడుగాక
జేవదార్ఢ్యము మనోదార్ఢ్యముగలవాఁడై బాగుపడెను. కాని తఱుచుగా నెవ్వరితో
మాటలాడుట కిష్టములేక యేదోయాలోచించువాఁడు పోలె జూచువారల కగపడు
చుండును. తాళ్ళచెఱువుగ్రామమునుండి బంగుపియోగియై వచ్చిన యీపడుచువాని కంటె

కలకత్తా నగరములో నున్న విద్యార్థు లెవ్వరు నెక్కువ పరిశ్రమ జేసియుండిరి. ఈతని వలె నుల్లాసము లేనివాడు నుండెరు. విచారమే యాతని స్వభావమున కిచ్చమగసరిలోయి నట్లుండును. సాయంకాలమునఁ దోడి విద్యార్థులు షికారునకుఁ బోవుచప్పుడు సయిత మితఁడిట్లు కిటలకి దీపములు పెట్టకమునుపు కినుఁగీఁకటి వ్యాపించుచుండఁగ దనచీఁకటి గదిలో నిట్టట్టు పచారులు చేయుచు నాంగ్లేయనుహాకవులలోఁ గనకిష్టుఁడైన సక్స్‌పి గ్రంథమునుండి యావేశము దెచ్చించుకొని పద్యములను గొన్నిటి గట్టిగ వల్లించుకొనుచుండును. ఇట్లు శరచ్చంద్రుఁడు తనహాస్యమాత్ర మనకోధములలోలోనఁ దొంగిలి కొనుచు దాను వేరొక ప్రపంచమున నున్నట్లు బ్రతిందుచుఁ గష్టపడి విద్యాభ్యాసము చేయుచుండెను చిరకాలవియోగ మైనపిదప పెండిరు నొకసారి చిన్నతనమందున్న ట్లసుధాబిందు హేమచంద్రులం గని యుండెఁగాని భాగ్య మొడగూడుటచే శరచ్చంద్రుని జీవనమునకు నూతనతేజము కలిగెను. అతని యుల్లాసములలో నొకమార్పు గలిగెను. చక్కని జవరాలి విలాసమేఁ డిపనుచేఁ లోలోనఁబడఁగ యున్నదృఢానురాగముగల మనుష్యుని మనసుమీఁద బడిసిన ట్టితనిమనస్సుని మనస్సుమీఁద బడిచేయును. స్త్రీజనస్వభావమైన దయతో నుండినయొక్కమాట యతని హృదయమును ముట్టెను. స్త్రీసామాన్య లక్షణము నొక్క యాడుదాని యతని మనసంద మరపుఁజేయును. బిందు యొక్క సాధుస్వభావము నామె యాకారము నామె కాంతియుఁగు నాతనినిఁగుణముల యంకురములు మాచి యాశ్లేషాయము సొబ్బగాఁ గలిపి చిన్నారి డోయాడుదానియందు గురుతిని గొనవ మామెయందుఁ గల్పించెను. ఆమె శాంతస్వభావము వానిమనస్సున కొక త్రోత్తెకాసము కల్పించెను. వేదిదినములో మానందనిలయమున మామెగృహము శరచ్చంద్రుని మనసు నాకర్షించెను. ఇట్లనేక మాసము లతఁడి త్రోత్త యానంద ప్రపంచమున బ్రొద్దులు గడపఁబోచ్చెను. జన్మమెత్తి తరువాత నతఁడు యోష్యరాలు స్త్రీయాదరిణ మనియెడు నొండ కాఁగుట కెరుఁగఁడు. హేపుచెల్లుఁడు. కలకత్తా నగరము త్రోత్తతావసుటచే దనయూహాపోహము నెచ్చెమాయు శరచ్చంద్రు కాయు నిలు నలరీవాసం దమ్మునికరణి నాచరింప నొచ్చెను. సుగము నచ్చియిలే ఎయుల్పువలెల్ప మ్ము నింటికి వచ్చితప్పుడెల్ల నప్పుబాటులుం బోలె శరచ్చంద్రు నాచరించు మొనను.

ఇట్లు లపర్యుత్సుకుఁడై సుధమీఁద మృగుమైన యనురాగ మాతని హృదయ మునం బ్రవేశించెను. ప్రభాతకాలమున నతఁడు గనులలో చిమ్మచీఁకటి నిమ్మ తిమ్మ తూర్చుండు నప్పు డామె సుందర విగ్రహము వానికన్నులయెదుట నిలుచుండినట్లు

కానబడుచుండును. పుస్తకములమీద ధ్యానము లేనప్పు డామెమీదఁ ధ్యానము నిలుపుచు వచ్చెను. మనోహరములుగ నుండిని ప్రాచీనదేశచరిత్రములు, వంతకంటె రచిలేని యీకాలతత్త్వ శాస్త్రములను జదువ నతఁడు ప్రయత్నించుచునపుడు మనసు వాటిమీఁద కరుగదయ్యెను. పులకాంకురములు మేనంతయుఁ బొడమఁజొచ్చె. కాలేజి యావరణములో నతఁడొంటిగఁ దిరుగునప్పుడు చెవిలో మృగువైనస్వరము లాతనికి వినఁబడ జొచ్చెను. తన మనోరథంబులకుఁ దన యుద్యోగంబులకు నిలయమైన యాగృహమునకు బ్రతిసాయంకాల మతఁడు పోవుచుండ వాగింజాడ వలయునను నోరికిగాక యంతకంటె నెక్కువదేదో యాతనిని ముందుకు గెంటజొచ్చెను. స్వప్నోత్ప్రేక్షణగు రహస్యాభిలాషను దీర్చికొన వలయునని మనమేదో పనిజేయునప్పుడు సయితము దానిని మఱచిపోయి, పరోపకారము నిమిత్తమే పాటుబడుచున్నట్లు మన మప్పుడప్పుడు తలంచికొను చుండుముగదా! అందుచేతనే ప్రసన్నతను సాయంకాలము చనువు గట్టిపెట్టి ప్రియజన దర్శనము చేయఁదలఁచి శరచ్చంద్రుడు భవానీపురమునకుఁ బోవుచుండెల్ల ప్రొత్తపట్టణములో నెవ్వరి నెఱుఁగక నొంటిగనున్న తనకుగూరివారి కుపకారము సేయ బోయినట్లే భావించుకొను చుండును. ఆ గృహంబునుండి యర్ధరాత్రిమున నిర్మనుష్యములగు వీధులలో నడిచి యతఁడు బసకుఁ బోవునపుడు తనసహాయ మపేక్షించిన చుట్టాల నిమిత్తము తాను చనువైన మానుకొని వెళ్ళిన ట్లతని మనస్సు సంతుష్టి జెంది సంతోషముఁ జెందుచుండును.

ఒకనాడు శరచ్చంద్రుడు సాయంకాలమున మిత్రగృహమునకుఁ బోయినప్పుడు హేమచంద్రుఁ డప్పటి కింటికి రాలేదు. ఓందు వంటయింట బనిజేసికొను చుండెను. సుధ డాబామీఁద శరచ్చంద్రుని సమీపమునఁ గూర్చుండెను. అప్పుడు నల్లని యాకాశ మండిలమున నక్షత్రములు ప్రజ్వలములై పొలయుచుండెను. మలయమారుతములు చెట్ల గూటిలం గదపఁజొచ్చి [illegible] బుడమవారికి చల్లగాలి యెంతో సౌఖ్య ప్రదమయ్యెను. చీఁటులు [illegible] తనకు [illegible] దాఁగికొనునో యాయనట్లు సూర్యకిరణ [illegible] యుదయమగుచుండ [illegible] యా గమనయమున సుధ లెక్కపెట్టు మీఱిన యా నక్షత్రముల కాతీరని [illegible] జూచుచుండెను. ఆతెరి చంద్రబింబమువలె పెఱయుచున్న సుధ ముఖారవిందముఁజూడ శరచ్చంద్రునకు వలపుకైపులు తలకెక్కెను. అదివఱకు పలుమాఱులు లేజోరాసులగు నక్షత్రముల కాంతిగూర్చి వారివారు ముచ్చటించిరి. శరచ్చంద్రు డదివఱ కెన్నోసారులు

గ్రహరాజగు సూర్యునిచుట్టుఁ దిరుగుచు గగనమండలమును లేదోపంకముగఁజేయు గ్రహముల నామధేయముల నాకుఁజెప్పి మూఁడువేల సంవత్సరముల క్రిందటనే మన పూర్వజ్యోతిశ్శాస్త్రజ్ఞులీగ్రహసంచారమును మిక్కిలి నేర్పుతోఁ గనిపెట్టిరని బోధించుచు వచ్చెను. మఱియు నక్షత్రము లనంతకోటు లనియు వానికన్నులకుఁ గనఁబడునవిగాక కానఁబడనివి కోటానుకోటు లున్నవనియు దక్షిణదిక్కునుండి యుత్తరదిక్కునకు వ్యాపించి మనకిన్నులకుఁ బెల్లగ నగపడు లెక్కనే మన పెద్ద లాకాశగంగయని చెప్పుదురనియు బలుమాఱుచెప్పి జ్యోతిశ్శాస్త్ర సంబంధములైన మన పూర్వగాథల ననేకముల నెఱిఁగించుచు వచ్చెను. మఱియు సర్వనియామకుఁడగు భగవంతుని శాసనంబునఁ దమతమ కర్తవ్యములలో నించుకేయుఁ గ్రమము తప్పకసంచారములు చేయు ననంతగ్రహములంగూర్చి యుపన్యసించి యా గ్రహములలో చిత్రవిచిత్రములగు జంతుకోటు లున్నవనియు లేవనియుఁ బండితులు సేయు వాదములఁగూర్చి ప్రసంగించి జ్యోతిశ్శాస్త్రవిషయమున జాల జ్ఞానమును గరిగించెను. ఈ యుపన్యాసములవలన సుధ క్రొత్త ప్రపంచముఁ జూచినట్లు సంతసించెను. నక్షత్రములంగూర్చి క్రొత్తకథ లనేకములు నేర్చికొనెను. ఈ జ్ఞానముఁ గరిగించిన జ్ఞానిధానమైన బాలకుమారయంకు మునుపటికంటె నెక్కువ ప్రేమము లర్పించెను. ఆట్లు కొంతసేపు చుక్కలవంకఁజూచి యామె సంతసించి "ఈ రాత్రి నీవు నక్షత్రముల గుఱించి చెప్పుటలేదేమి? వాటి గూర్చి నీవు చెప్పుమంఁడగా నాకు విపరీతమైన యున్న"దని శాస్త్రజ్ఞునిం బలుకరించెను. శిరస్సార్ద్రుఁడు కిలగనుచు మేలొక్కొన్న వాఁవిమునఁ దెరిపి చిన్నారి చుక్కలు వెలయఁగునని మెఱయుచున్న సుధ నేత్రములవంకఁ జూచి చేసిచేసి నక్షత్రముల గూర్చి యాలోచించుట లేదని పలుకఁ జెప్పెను. అనవుడు సుధ తన పరాభవమునకు మనంబున వ్యథయొంది "ఓట్లయిన నీవు దేని గూర్చి యాలోచించుచున్నావు?" అని యడిగెను. "నేనా! ఈ ప్రపంచమును గుఱించి; యందులో నా కుటుంబమునుగుఱించి యాలోచించుచున్నా"నని బదులు చెప్పెను. "కుటుంబమును గూర్చి నీవాలోచింప వలసిన దేమున్నది; తల్లి, ఆప్పగారు కావలసినంత మంది బాంధవులు నీ కున్నారు. మీయూరిలో నీకు మంచి యిల్లున్న"దని సుధ యడిగెను. "మాయయ్యకు నాకు మిక్కిలి ప్రియమైనదే కాని యొండరున్నను నాదిగాను సంపూర్ణమైన కుటుంబము కాదు గదా? అప్పలు చెల్లెండ్రు తల్లిదండ్రులు మొదలగు చుట్టములవలనఁ గలిగెడు సౌఖ్యముగాక మనుష్యున కితరసౌఖ్యములు గూడ కలవుగదా" యనెను. అనఁగానే సుధ త్రుళ్ళుచూకుఁడి యతఁడేవిషయమును మాటలాడుచున్నాఁడో యని తెలిసికొనలేక ననుమానము లేని మనస్సుతో "నీవన్నది నాకుఁ దెలిసినదిలే, నీవు మంచి

యదృష్టవంతుడవు. నీకు మంచి కుటుంబసౌఖ్యమే కలుగును. నీకు త్వరలోనే పెండ్లి యగును. నీ పెండ్లామంత యదృష్టవంతురా లెవ్వతెయు నుండదు. నీ పెండ్లియైన తరువాత మేమందరము మీయింటికి వచ్చి నీ పెండ్లామును జూచుచుందు" మని సుధ మాటు పలికెను. అనవ్రతు సుధ పలికిన పలుకులకుఁ దగిన యుత్తరము తెనమనంబున దోపమి శరచ్చంద్రుడు మొగ మవ్వాలపక్కకుం ద్రిప్పి తి చేతితో నామెచేయిం బట్టు కొనెను. అప్పటికిని సుధ యాతని నుంగోభావము గ్రహింపలేక "యేమోయీ! నీ చేతులు చల్లగ నున్నవేమి. వగటూడవేమి? నామీద కోపము వచ్చినదా యేమి. లేక నాకుఁ బెప్పఁగూడదని దీర్ఘాలోచన యేమైన నున్నదా" యని ప్రశ్నవైచెను. వైచుటయుఁ జిర కాలమునుండి మనంబున నణఁగియుండిన యభిలాష పొంగిపొరల నేదోయొకమాట యన దలచి, "ఆందువా మాకురునా" అని యతఁడు కలవరము పడుచుఁ జెప్పెను. ఎట్టకేలకు మాటయు నోటి చివరకు వచ్చెను. కాని యా కాలము స్థలము వానియెడ భీతిభావము వహించెను. అంతలో డాబా మెట్లమీద నడుగులచప్పుడు వినబడెను.

హేమచంద్రుఁ డింటికిఁ బ్రొద్దుపోయివచ్చి బిందుందోడ్కొని డాబామీదికి వచ్చెను. బిందు సుధాశరచ్చంద్రులజూచి మగనితో "చూడండీ! యీకుట్టవాండ్రు. ఈ నక్షత్రముల గొడవలో బడి యున్నమగూడ మఱచిపోయినా"రని పలికెను. ఆ దంప తులు మెల్లెక్కి వచ్చుచున్న జాడ గనిపెట్టి శరచ్చంద్రుఁడు దొంగపలె నుధాసమీపము విడిచి డాబాచివరకు బోయి యేమియు నెఱుగనివానివలె నక్షత్రములు జూడ నారంభించెను. అతని గుండెలు తటతట గొట్టుకొనెను. అతనికాళ్ళు వణకసాగెను. అప్పుడతడు మనసులో "అమ్మయ్యా! దేవుఁడయవల్ల నోటిచివరకు వచ్చినమాట జారవిడువలేదు నయమే; భగవదనుగ్రహమువలన పరువు దక్కినది కాని లేకున్న కొంప త్రవ్వుకొని పోవును. నమ్మి చనువిచ్చినవారియింట నేను ద్రోహము దలపకుండ దైవము కాపాడె" నని తలంచి తనకీయాపద గడువంబెట్టినందుకు భగవంతుని నొక్కనిముసము ప్రార్థించి మనస్సు కుదురు పరచుకొని బిందుకిడకువచ్చి యామెతో మెల్లగ నిట్లు మాటాడెను.

'బిందు వదినె! ఔను. నీవన్నట్లు నక్షత్రములవంక జూచుచు నింక నపకారవశ ప్రసంగముల జేయుచు తిండి మఱచిపోయి కాలమును వృథాగా పాడుచేయుచున్నాము. ఇంకైన జాగ్రత్తగ నుండ వలయును. పరీక్ష దగ్గరకు వచ్చుచున్నది. పరీక్షలో మీఅబలె నన్ను గట్టిగా గృషిచేయవలెను. మీకీములు ప్రస్తుతము సుఖముగ నున్నదిగద! మీకే వైన సదుపాయములు కావలసివచ్చినప్పుడు మీరు నాతో జెప్పండి. ఇంక మాంసు

మునుపటివలె ప్రతి సాయంకాలము, బహుళ వారమున నొకసారియైన వచ్చుటకు వీలుండదు' అనవుడు హేమచంద్రుడిట్లనియె. 'అది మంచిపని. నీకాలము మామూలమున వృథయైపోవుచున్నదని మేము తలుచుచుగా నుంటిని భయ పడుచున్నాము. మాకేమి కావలసినను దప్పక నీకు వర్తమాన మంపగలము. మాకు నీవు చేయదగినపని యేమున్నను నీసహాయము తప్పక పొందుదుము. మేము మరియొకలాగున ననుకొందుమని తలంపకు. మన మన్నదమ్ములంటి వాళ్ళమే! పరీక్షకనుత్రము గట్టిగా జదువుము. నీవు మంచు మంచు వృద్ధి కాగలవాడవు. నీపనిమాత్రము మానుకొనవద్దు. తనకునీతినధర్మము కలదా!' అనిన తత్క్షణమే వారు విడిపోయిరి. శరచ్చంద్రుడు సుధవంక మతియొకమాఱు చూచి మఱేమియుం బలుకక వీధిలోనికిఁబోయి నీటి యను మహాసముద్రమునబడి బసకు బోవజొచ్చెను. అతడు మెల్లగిని వెళ్ళఁజూడనే 'ఆక్కయ్య! శరచ్చంద్రునకు మనమీద నెందుకైన గోపము రాలేదుకదా!' యని వ్యాకులచిత్తముతోఁ బలికెను. పలుకుటయు బిందు 'అబ్బే! కోపమెందుకే. అతఁడు తనపరీక్ష యేమగునోయని చెంగఁ బెట్టుకొన్నా' డని బదులు చెప్పెను. అనంతర మొకగంట తిరువాత హేమచంద్రుడు భోజనముజేసి తన యెప్పటివాడుకచొప్పున వీధిలోనికి షికారుబోయెను; సుధాబిందులు నిద్రపోయిరి. అప్పటికి జంద్రోదయ మయ్యెను. వెన్నెలతో నిండిన వీధులు కలకల నవ్వుచుండెను. హేమునకు తనలో దానేదో యాలోచించుకొనుచు నమారమి యొక గంటసేపు తిరిగెను.

కలకత్తాలో నిశ్శబ్దములైన వీధులన్నియు జంద్రోదయమున దీపితములయ్యెను. హేముడు భవానీపురము దాటి, చాలదూరముపోయి బాలిగంజియను పేటబ్రవేశించు నప్పటి కొక గుఱ్ఱపుబండి చప్పుడువలన నతని యాలోచన కంతరాయము గలిగెను. అప్పుడతఁడు వెనుకకు దిరిగి చూడ ధగధగ మెఱయుచున్న రెండుదీపములు గల తెల్లని రెండుగుఱ్ఱములబండి యొకటి వాని కగపడెను. హేముఁడు ప్రక్కకు నొత్తిగిలి నిలువఁ బడెను. ఆబండి యాతని ప్రక్కనుండి గడచుగఁ బోయి మంచిదీపములచేత నలంకృతంబై తోటనడుమ నున్న యొక గృహమువద్ద నిలిచెను. ఆబండియందున్న స్త్రీలకు నల్లగుఱ్ఱ ములు గల మఱియొకబండి వచ్చి యాదారినే పోయియాతోటనే ప్రవేశించెను. ఆబండి నడుచు చుండఁగా హేమచంద్రునకు లోపల కూర్చుండిన స్త్రీలనవ్వులు వినఁబడెను. అది యేమో తెలిసికొనవఁ గోరి యాతఁడు రాతోటద్వారమునకెదురఁ బోవ నక్కడ గుమ్మము ముందర నిట్టలు జగజగుచున్న దీర్ఘదృఢకాయుఁడైన మనుష్యుడొకఁడు కనఁబడెను. లోపల నడచుటకుఁ బక్కగఁ దీర్చబడిన బాటను తిలిగి నానావిధములను మిక్కిలుగలిగి

యక్కడక్కడ స్ఫటికవిగ్రహములు కలిగి చిత్రచిత్రముగ సీటిం బయికి వెదజల్లు ధారా యంత్రములు గలిగి యతిమనోహరమగు నొక యుద్యానవనము కనబడెను. అందుండు భవనములలో వెలిగించిన దీపముల కాంతి ప్రతిగవాక్షమునుండి మంటలట్లు గనబడు చుండెను. ఆవి యన్నియుం జూచి హేముడు మెల్లగాను వినయముగాను ద్వారపాలకా! యీతోట యెవరిదని యడిగెను. ఆ ద్వారపాలకుడు చేతితో గడ్డము మీసము సవరించు కొని యిట్లుత్తరము చెప్పెను. "అయ్యా! ఈతోట, యిల్లు నెవరివో యెఱుగవా! ఈపట్ట ణమునం దున్న గొప్ప వారందఱితోట యిల్లెఱుగకుందురు. అందఱు నింగు విందారగించిన వారె! నీవు కొత్తవాడవు వని తోచుచున్నది" "అవును. నేనీమధ్యనే యిక్కడికు వచ్చినాను కాని యీవైపెప్పుడు రాలే" దని హేముడు బదులుచెప్పెను. "అంతే కావచ్చును. ఏమన నీచుట్టుపక్కలనున్న వారందఱు నీ యిల్లెఱుగుదురు. గొప్ప బిరు దులు పొందినవారు, జమీ దారులు, ప్లీడరులు, వక్కులు వేసేల? కలకత్తాలో నున్న గొప్పవారంద ఱితోటలోకి వచ్చి పోవుచుంద"రని ద్వారపాలకుడు ఉత్తరము చెప్పెను. "నీవు చెప్పినది నిజమే. నేను వేదవాడ నగుటచేత నీయుద్యానవనము సంగతియు నీ యజమానుని సంగతియు నాకంతిగా దెలియదని హేముడు పలికెను. ఆనవుడు ద్వార పాలకుడు చిఱునవ్వు నవ్వి యొకవిధమైన భీతితో "అవును. మా యజమానుడంటివంటి బీదవానిని పిలుచునా? ఈరాత్రి మంచి మేజువాణి యున్నది మా యజమానునిస్నేహితు లందఱు వచ్చుచున్నారు. ఈ యూరినాటకశాలలో నాట్యమునకు మిక్కిలి ప్రసిద్ధి కెక్కినదొకర్తకి యా మేజువాణి జూచుటకయి యేను, కలకత్తాలోనున్న పెద్దమనుష్యు లనేకులు దాని నగుమోము జూచిన మాత్రమునసే తరింపఁ గలమని దానిలోసమే పర్తు" రని పలికెను. "మీతోట యజమానుడెవరో చెప్పవైతి" వని హేముడు వానిని మరల నడుగ వతడు నవ్వుము సిట్లనియె. "ఓయి వెఱ్ఱివాడా! నీవు నిజముగ నెఱుగవనే యెఱుగవా? ధనపుంజమిందాగలైన ధనంజయు ప్రభువుగారిదీ తోట. ఈమాటలు వినగానే హేమచంద్రుడు పిడుగుపాటున నడిగినట్లు భీతుడై చప్పునచప్పన వీధిప్రక్క నున్న యొక యరుగుమీద చతికిలపడి తన రెండుచేతులం బట్టుకొని కూర్చుండెను. అప్పు డతనికి నిమిష మొకయుగమువలె దోచె. కన్నులనుండి తోగగు బాష్పములు చేల తడుపుచు బోచ్చె. అప్పుడు కొండొక సేపుపగచి నిట్టూర్పు విడిచి యాతడు తనలో నిట్లనుకొనియెను "ఆయ్యో! ఊహూ! భాగ్యము మీదఱలు మిద్దెలు నల్లగుట్టములు తెల్ల గుట్టములు సౌఖ్యము సీయజాలవు కదా? ఇంచుచేతిలో నీవెల్లప్పుడు తో చిన్నతోయి మనసులో నేదో బాధపడుచున్నట్లు కనబడుచుందువు" అట్లు తలంచుచు హేమచంద్రుడు

డరగంటసేపు నోటమాటరాక విచారించి యెట్టకేల కతడొక దృఢనిశ్చయముఁ జేసి కొనెను. ధనంజయుఁడు వివాహమైనప్పటినుండి తాళ్ళిచెఱువు గ్రామమునుఁ బచ్చుచు బోవుచుండుటఁ జేసి హేమచంద్రునకుఁ బరిచితుఁడగుటయేగాక యాతనియెడ గౌరవము జూపుచువచ్చెను. అందుచేత నాతనికి మంచి సలహానిచ్చి దురాచారములనుండి యాతనిం ద్రిప్పఁ దలచెను. ఇట్లు చెయుట కార్యాతియే యాసందడిలోనే ధనంజయుఁడు జూచి మాటాడుట మంచిదని హేముఁడు తలంచెను. తలంచి లేచి ద్వారమునకడకుఁ బోవ, నీకేమి కావలయు నయ్యా! చాలాసేపటినుండి యేమి పనిపాటులు లేకుండా నీపిచ్చుప్రక్కలనే తిరుగుచున్నానని ద్వారపాలకుఁడడిగెను. ''నేను మీయాజమానునిఁ జూడఁ బలయును. లోనికి బోవచ్చునా?'' యని హేముఁడు మరల నడిగెను. అప్పుడు ద్వారపాలకుఁడిట్లనియెను. ''ఈఁడంటనకు నిమ్మనుఁ బోనవలెనని నేనెఱుఁగుదునన్నాను. ఇటువంటి మహోత్సవ సమయములయందు మీవంటివారి సాధారణముగ వీలుపరు మీరు లోపలికిఁ బోవుట మాయజమానునకిష్టముండదును'' అని హేముఁడిట్లనియె. నాపేరు హేముఁడనియు నేను తాళ్ళిచెఱువునుండి వచ్చితిననియు మీయాజమానునితో జెప్పుము. చెప్పగానే యాయన నాకు బిన్నపమిచ్చును. అప్పులుకులకు ద్వారపాలకుఁడిట్లు బదులు చెప్పెను. 'చాలమంది పల్లెటూళ్ళినుండి తాళ్ళిచెఱువునుండి వచ్చిరి మాయజమానునిఁ జూడవచ్చుచుందురు. ఒకొకవారి జూచుట కాయన కేపెనిపట్టణములోఁ దీరుఖడియే యుండదు' అని హేముఁడికిందితేఱుంగని వానికి బదులుచెప్పెను. 'దర్వాంజీ! మీయాజమానుని యుత్తివారు తాళ్ళిచెఱువు. అందుచేతి బాల్యమునుండి యెఱిఁగినవాడనగుటన్ను లోపలకు రానియ్యుకపోదువు' ఈమాటలు వినఁగానే ద్వారపాలకునకు కొంచెము జంకు పొడమె 'నీయనను లోపలకు పోనిత్తునా' యని తలంచి సందేహించి మరల తనలో 'ఈయన మాయమ్మగారి పుట్టినింటివంశమువాఁడైన పక్షమున నీయన కగౌరవము జేసితినని మాయజమానుఁడు రోసింపవచ్చు' నమకొని యాయనకొక కుర్చీచ్చి కూర్చుండఁబెట్టి యాయన లోన యజమానునకు సెలవిఁగొని లోపలకుఁ బోయెను. హేముఁడు డబ్బరంటకని పెట్టుకొని యుండ నిట్టకేల కాపరిజనుఁడు వచ్చి ''యజమానుని సెలవైనది. లోపలకు దయచేయుఁ'' డని చెప్పి తాను ముందుండి దారిమాపి విశాలమగుచున్న మెట్టమీదనుండి గొంపోయి మేడ యెక్కించి చూపుడు ప్రసేఁ బట్టెను.

ధనపుఁ బుట్టి జనించినవాఁడైన ధనేశ్వరుఁడుగాఁడు వాఁడు ధనంజయుఁడే పెద్దవాఁడు. హేముఁడు లోపలి కరుగునప్పటి కతఁడు తన భృత్యులపు చేఁ గాండ్రు పరిచర్యలఁ జేయ నొక

గదిలోఁ గుర్చీమీదఁ గూర్చుండెను. హింసువు లెంతభాగ్యవంతులైన నెంత దురాచారము లలోఁబడి భ్రష్టులైనఁ దమచుట్టములను గౌరవించుట మాత్రము మఱవరు. ధనంజయుఁడు కుర్చీమీదనుండి లేచి తన భాగ్య మిటతీండ్రికూఁతురు మగఁడగు హేమచంద్రునిఁ బలుక రించి కుశల మడిగి ఆతలపుమెత్తలుగల కుర్చీమీఁద గూర్చుండఁబెట్టెను. తోడియల్లుడు చేసిన గౌరవమునకు హేముఁడు మిక్కిలి సంతసించి గదివైపుఁజూచి యచట చేయబడిన యలంకారమును గని యద్భుతము నంది నిశ్చేష్టుడయ్యెను. ఆతఁడిదివరఁ కెన్నోసారులు వీధిలో నిలిచియుండి చౌరంగియను వేటలో నున్న దివ్యభవనముల వంటి దొరలమేడలు చూచెను మఱియు గవర్నరు జనరలుగారి మహామందిరముయొక్క సింహద్వారములను గూడ బలుమారు చూచెను. కాని సాహసించి యెన్నఁడు లోనఁజేరలేదు. డాలహౌసీ చౌకులోను పాతకోర్టు వీధిలోను మహాశోభతో దీప్తఁబడి యుండు నింగ్లీషు వర్తకుల యంగళ్ళు (షాపులు) గూడ కొంత దవ్వునుండి పలుమాఱు తొంగితొంగి చూచెను. కాని జాగ్రుతధ్యమం దెన్నఁడు ధనపురపు జమీందారు తోటలోనున్న మందిరముపంటి రాజమందిరమును బ్రవేశించి యెఱుఁగఁడు.

ఆ జమీందారుని స్నేహితులలోఁ గొందఱు చమత్కార సంభాషణలకు దెలివి తేటలకుఁ బేరుపడిన వారదివరకే యుక్కడకు వచ్చియుండిరి. ధనంజయుని కుడిప్రక్క చిఱునవ్వులు నవ్వుచు నమతి యనునొక నవయౌవన ప్రాయుఁడు నల్లని యంచులు గల థోవతిగట్టి యట్టియంచులే గల యుత్తరీయ మొకటి పల్లెవాటుగ వేసికొని కూర్చుండెను. ఈయన కేయుద్యోగము లేదు. ఈయన కలకత్తాలో గొప్పచిరుదులు కలవారియొక్కయు భాగ్యవంతుల యొక్కయునండను నంటిపెట్టుకొని తిరుగు చుండును. ఈతఁడు తేనెటీగ పలె భాగ్యవంతుల గృహములనుండి ధనము స్వీకరించి తేనె పట్టువంటి తన యిల్లు నిండ వేసికొనును. ఈయన బోడుగుట్టపుబండి పురజనుల కందఱకు నానవాలే. ఈయన తనఖా పత్రాదేజులు వ్రాయించుకొనియు, ప్రామిస్సరీ నోట్లు వ్రాయించుకొనియు సాధారణ ముగ వడ్డీ కప్పులిచ్చి ముఖ్యముగ ముందుముందు జమీందారులు కావలసిన హైనర్లకు సలహాలు చెప్పి వారికెంతో యాప్తుడై యుండునని యాయనం జూచినతోడనే చుట్టు ప్రక్కలవారు గుసగుస లాడనారంభించిరి. కాని యా మాటలు గట్టిగా నివరు వెప్పు కొనలేదు. నమతి వద్ద చమత్కార సంభాషణలు ప్రజ్ఞలు నోటిమంచితనములు గలవను టకు సందేహము లేదు. ఆతని పొరుగున యనునాథు డను పెద్దమనుష్యు డొకడు కాపుర ముండెను. ఆయనయు జిత్రసంభాషణలకు విశేషజ్ఞానమునకు నందెవేసిన చెయ్యియని చెప్పవచ్చును; ఆయన పీడకరు. వేషభాషలయందు నాచారములయందు నీకు డింగ్లీషువారి పద్ధతుల నవలంబించెను. ఆంగుచేత నాంగ్లేయపద్ధతుల మీద వింతలు నమ్మువారా? ఎన

యము లైన సంగతు లేవి తెలిసికొన వలసివచ్చినను వానికన్నిటికి నీయనయే ప్రమాణము. విదేశపు సారాయములలో నేది మంచిదో యాయనయే చెప్పవలయును. వింతలకు బిలుచునపుడు పంపబడు చీటుల విషయమున నాయనమాట ధర్మశాస్త్రమే. ఆయన యుపన్యాసము లిచ్చుటలో మేటి. ఆయన వెనుక నొకసారి హిందూజాతీయత్వము హిందువుల యాచారముల శ్రేష్ఠత్వము ననువిషయములం గూర్చి నగరమంతకము దిచ్చిన యుపన్యాసములు విని పురజనులు మహానంద భరితులైరి. ఆయన యదృష్ట మేమో కాని పడుచువాండ్ర కందఱి కాయనమాట గురి. భాగ్యవంతుల కాయన పరమమిత్రుడు. వివాహసంబంధములు గావలసినవారి కాయన యాలోచన మత్యావశ్యకము.

ఆయన వెనుక పూర్వపు పద్ధతిలోని వాడగు హరిశంకరుడు కూర్చుండెను. తెల్ల కోటు, కోటుజేబునకంటి తళతళ మెరయుచున్న దట్టపగు బంగారపు గొలుసుగల పూర్వపద్ధతివేషము నాయన ధరించెను. ఈయన పూర్వకాలపు వాడగుటచే నూహలు మాటలు బూర్వకాలపువై యుండెను. ఆయన కింగ్లీషు భాషలోగల జ్ఞానము విశేషమైనదికాదు. కాని తెలివి మాత్ర మసాధారణమైనది. కావున బుద్ధిసూక్ష్మతకు జేయవడిన పడుచువాండ్రనేకులు హరిశంకరుడు సుఖముగా జేసెడు జీవయాత్రను జూచి లేము కట్టికి సంధివింప దయ్యెనని విచారపడుచు వచ్చిరి. నవనాగరకులగు నీకాలపు బంగారులవలె బోడితలతో నీయన కచేరీలకు వెళ్ళక సన్ననిపాగ చుట్టుకుపురులాగున జుట్టి తలపైబెట్టు కొని పోవుచుండును. ఈయన మాటలాడునట్టి యింగ్లీషుకూడ పూర్వకాలపు వారి యింగ్లీషువలె మిక్కిలి యేసగానుండును. అందుచేత క్రొత్తపద్ధతులు నేర్చికొని పాడుగాక యున్న పూర్వాచార పరాయణుడని యూరోపీయను లతనిమీద దయ గలిగియుండిరి. అంతియెగాక పూర్వాచారములకు మతవిషయము లకు సతడే ప్రమాణమనియు నవనాగరకులై పెద్దపిన్న తారతమ్యము లెరుగక తెల్లవారి యెడ వినయము జూపక యుండునట్టి యీనాటి పడుచుజంగాళీ లందఱుసయినం జూచి మర్యాదలు నేర్చుకొన వలసినదనియు చూరోపీయను లిచ్ఛాపూర్వకముగ వచ్చిరి. హరి శంకరుడు లోక వ్యవహారజ్ఞుడైన పూర్వకాల వేషము లాపాటి వ్యవహారమని తోచి నందున దానినే యవలంబించెను. ఆందుచేత హిందూవు లెల్లవారి వేషభాషల నవలం బించుట యిష్టములేని యూరోపీయులను హరిశంకరుడు స్వతంత్రుడు మాయుడు కాని వాడనియు మెచ్చుకొని యాతనికంటె ఎక్కువ తెలివి, యెక్కువ చిరకాలాను

భవము గలయుద్యోగస్థుల వశేకులను మూలకు ద్రోసి యీయనకే జీతము వృద్ధిజేయుచు వచ్చిరి. ఈయనయు నలుగురతోడిపాటు స్నేహితులు హెచ్చరించుచుండ నొక గ్లాసు చీకటిగదిలోఁ బుచ్చుకొని యప్పటికి గృహమునకుఁ బోయి పిదప పూర్వాచార పరాయణులు కడుపు చక్కలుగ నవ్వునట్లు నాటిరాత్రి యచ్చట జరిగిన వినోదములెల్ల రసపుష్టిగ జెప్పి శ్రోతలహృదయములను వెక్కిరించెను.

మరిశంకరుని ప్రక్కను పల్నీమఖండాచారములు సర్వోత్తమములని, కింకణము గట్టుకొన్నవానివలె వాదించు కర్మకారుఁడు కూర్చుండెను. ఈకర్మ కారుఁడు యూరపు ఖండమునకుఁ బోయి యచ్చటి నాగరకత సంతను దనతోఁ దెచ్చెనో యన్నట్లు ముడు తలు లేనికోటు మెడపట్టి క్రొత్తమాదిరి సులోచనముల జోడు దాల్చెను. యూరపు ఖండములో నేకొత్తసారాయి బయలుదేఱినను హాని నీతఁడు చవిచూచి తీరవలసినదే. అతని యాంగ్లేయభాషోచ్చారణము నిరిష్టమైనది. ఆయన యింగ్లీషు పదార్థులు చిత్రము లైనవి. వేయేల? ఆయన యింగ్లీషువారికంటె నెక్కువయింగ్లీషువాఁడు. ఆయనపదార్థులు చేష్టలు చూచి యాయనకంటె తక్కువ చనువుగొన్న మిత్రులు మెచ్చి నొనియాడుచు వచ్చిరి. అజ్ఞానాంధకారమయమైన మనదేశమునుండి తెచ్చిన జ్ఞానతేజస్సును వెడజల్లు చున్నట్లు గొందఱు తలంచిరి. ఒకరినినుసరించు నిష్టము గల కుఱ్ఱవాండ్రు కర్మకారుని యభినయములు సంభాషణలుఁ గొంతవఱకు పట్టుకొని తామును నాగరకతలో మిక్కిలి వృద్ధిపొందినట్లు తలంచుచు వచ్చిరి.

మరిశంకరుని రెండవప్రక్కను దిగంబరుఁడు విశ్వంభిరుఁడును గూర్చుండిరి. వీరు తోఁటకూటిప్రక్కల నున్నవారిలో గొప్పవారు. గొప్పవర్తకులగు ముక్తీయారులు, వారివెనుక సన్నని తెల్లకోటులు పట్టురుమాళ్ళు దాల్చి దృఢశరీరములు గల పదుచు వాండ్రు గొందఱు కూర్చుండిరి. కమ్మని తావియు మకరందమున గల పుష్పగుచ్ఛము మీఁదఁ దుమ్మెదలు వ్రాలినట్లు సొమ్ము నిష్ప్రయోజనముగాఁ బాడుచేయుటలో మితి యెఱుఁగని ధనపురపు చిన్నజమీందారుని చుట్టు వానాపద్ధతుల మనుష్యులు చేరిరి. ఈ విధములైన కలయికలు విందులు మన పల్లెటూళ్ళ విడిచిపోయి చూచితిమా యితర ఖండములయందు మేటలేక కానఁబడు చుండును.

ఆటువంటి సభలోఁ బాపము హేమచంద్రుఁడు ధనపురపు జమీందారునకెట్లు సభా చెప్పగలడు? ఆయన నెట్లుచీవాట్లు పెట్టగలడు? ఆయన హీత ముపదేశింపఁ

బ్రయత్నించి వాని తపోధ్వాతముగా హేమచంద్రుఁడు తోఁట, తోఁటలోని మేడలు మిక్కిలి దర్శనీయములై యున్నవని పలికెను. పలుకుటయు నచట చేరిన మిత్రులందఱు త్రొత్తగ గొన్నమేడలు దివ్యసుందరములుగా నున్న వని బలిబలియని మెచ్చిరి. ధనంజయుఁడు గూడ నాతని పలుకుల కలరి కొంచెము పేపుండి జరుగఁ దలచిన మేజువాణి జూచి పోఁదలచినవఁడని హేముని గోరెను. హేముఁడాసందర్భమున నుమయొక్క తండ్రి మాటయుఁ దాళ్చిచెఱువు గాళ్యసుము మాటయు నించుక తలపెట్టెను. పేదబంధువుల మాట తలపెట్టుట ధనంజయునకు బొత్తుగ నిష్టములేక పోయెను. జ్ఞానసంపన్నులైన యాతని మిత్రులు హేముని సంభాషణలను ధనంజయునికంటె సెక్కువ యసహ్యించు కొనిరి. కాలమువృధయగుచున్నదని యందఱు తొందఱుపడిరి. సమయానుగుణముగళ్ళంగార వేషములు ధరించిన నవనిలాసినుల నవ్వులు త్రుక్కిగదినుండి వినంబడి యమ్మహాభాగసికులతో పీనుల వింనొనరించెను. ఆసభాసులలో నొకఁడు వీణపై చేయివైచెను. మఱియొకఁడు సారాయిపోసి త్రాగెకు గ్లాసులపంక నువ్విళ్ళూఱుచుఁ జూడసాగెను. వేఱొకఁడు గడియారముపంకి చూచెను. అనూచాన లెటింగి హేమచంద్రుఁడు ధనంజయునివద్ద సెలవు పుచ్చుకొని విచారగ్రస్థుఁడై పోయెను. ఇప్పటికి పాపము హేమునకుఁ గొంతప్రపంచ జ్ఞానము కలుగబోలు. అతఁడు గృహమునకుఁ బోవునప్పటికి రెండుజాములు రాత్రి దాటెను. ఇల్లుజేరి యతఁడు భార్యతో మాటలాడక పండుకొనెను. పాపము దుఃఖాతిశయముచేత నతఁడు పలుకలేక పోయెను.

పదియవప్రకరణము.

తెల్లవాఱఁగానే హేమచంద్రుఁడు మేలుకాంచి తన మనోగత వృత్తాంతము నెవ్వరికిం జెప్పక దానినుగువఁ బ్రయోజనము లేదని గ్రహించి తనలో నిట్లనుకొనెను. "కష్టములు వచ్చినప్పుడాఁదివాఁడ్రి కాఁదనాఁడ్రి సహాయము చేయవలయును. కావున నాకుఁదోఁచిన దంతయు నాభార్య కెఱిఁగించెద. ఆవిడ యేమిచేయవలయునో యది చేయును" అనియాతఁడు తలచుచుండఁగానే బుద్ధిమాంద్యరాహిత్యము బిందు విషాదమనియెడు సీడచే నావరింపఁబడిన సుగంధ మొగమును జూచి ఓ కొడుకు "యేదైన గుర్వార్థ తెలిసి నదా?" యని యడిగెను. హేమచంద్రుఁడు కడచిన రాత్రి తాను కన్నులారఁ జూచిన

దంతయు బూస్మగుచ్చినట్లు భార్యకు వినిపించి చాల విచారపడెను. అంత సతీ పతులిట్లు మాట్లాడిరి.

హేమ—ధనంజయుఁడు తెలివిమాలి పడుమతనముచేతఁ జెడుత్రోవలలోఁబడి పాడైనాఁడు. అతనిచుట్టు పచ్చిదొంగలవంటి మోసగాండ్రు చేరినారు. అతని యాస్తి యతని స్వాధీనములో నెంతోకాలముండదేమో యని భయపడు చున్నాను. పాపము భార్యయొంటికత్తెయె. యే సంతోషములేక బెంగఁపెట్టుకొని క్రమముగాఁ జిక్కి చచ్చి పోవునని నాకు విచారముగా నున్నది.

బిం—(ఈమాటలు భర్తకోట వెడలఁగానే కన్నుల నీరుపెట్టుకొని కొంతసేపటికి దన చీఁకొంగుతో నీరద్ది) ఇంతమట్టుకు వచ్చునని నే నెరుంగుదు. నేనేకాదు పాపము! ఊహకూడ నెరుంగును.

హేమ—కలకత్తాకు రాకముందామె యెట్లిరిగి యుండును?

బిందు— అది నేను చెప్పఁజాలను. ఇక్కడికి రాకముందె యామెకు మగని దురాచారములు కొన్ని తెలిసి యుండును. కాని యామె గంభీరమైనది. గనుక మనో వ్యథలు హెచ్చఁ జెప్పుకొనుట కిష్టము పడినదికాదు. వెనుక శాళ్మిచెరువు గ్రామము విడిచి వెళ్ళునప్పుడామె తన మందస్థితి విచార కరముగా నుండునని కొంచెము గ్రహించినట్లు తోఁచుచున్నది. ఏమంటే ఊరు విడిచి వెళ్ళినప్పుడేదో పెద్దబెంగ పెట్టుకొన్న వాళ్ళేడ్చిన ట్లేడ్చినది.

హేమ—అయిన నిప్పుడు మన మేమిచేయఁ గలము. నేనువిన్నవానిని బట్టి చూడఁగా ధనంజయుఁడు కొద్దికాలములోనే ఐశ్వర్య మంతయుఁ బోగొట్టుకొనును, విశేషించి రోగిష్టివాఁడగును. అప్పుడు పాపము అంతిచక్కని యువ డబ్బు కిబ్బందిపడి నానాబాధలు పడఁతలసి వచ్చును.

బిం—మీరెప్పుడో రెండేండ్ల సంగతినుగూర్చి విచారించు చున్నారు. నేనుదాని ప్రస్తుత బాధను గురించి విచారించుచున్నాను. ఊసు యెంతో యభినూనముగలది. మగఁడు చేసెడు నిరాదరణమెట్లు భరింపఁజున్నదో గదా! ధనపుగములో నున్నప్పు డెంతోమంది చుట్టాలతోఁ గలసి మెలసి యది యుండినది ఈ కలకత్తాలో రెండవ యాఁడుదాని మొగమైనఁ జూడకుండ ఖైదులో నున్నట్లేలాగున నున్నదోగదా! పోని

వాళ్ళ గొడవలో బడియుండుటకు బిడ్డలు పాపలు లేరుగదా! కొంచెముసేపు, ఊబుసు పుచ్చుకొనుటకు చుట్టాలు పక్కాలు లేరుగదా. మనసులోనున్న కష్టము సుఖము వెళ్ళబుచ్చు కొందమంటే ఆప్తులులేరుగదా. పోసీ మీరైన వెళ్ళి యొకపర్యాయము దాని నెందుకు చూడలేదూ?

హేమ—రాత్రి తోటలో సంగతులు కన్నులారఁ జూచినతరువాత నాకు వారింటికి వెళ్ళుటకు మనస్కరించుటలేదు. పోసీ నీవువెళ్ళి కొంచె మోదార్చు. తరువాత భగవంతుఁడున్నాఁడు.

ఆ దివసమే సుధ్యావన్నభోజనములైన తరువాత బిడ్డలను సుధ కప్పగించి బిందు సవారిలో గూర్చుండి తిమ్మపులు మూసికొని భాగ్యవంతురాలైన యమును జూడ బోయెను. సుధయు నమునఁ జూడవలయునని ముచ్చటబడెను. కాని బిందు "యీవేళ గాదు. వీలైనప్పుడు మరియొక సారి నిన్ను దీసికొని వెళ్ళెదనులే" యని చెల్లెలను వారించెను. బిందు తూర్చున్నసవారీ ధనపురపు జమీందారుగారి యింటి వీధిగుమ్మముదాటి తిన్నగా లోపలికిఁ బోయెను. హిందూదేశములోఁ జిరకాలము మహమ్మదీయుల పరిపాలనము నిలిచినందున స్త్రీలకు ఘోషా ప్రబలుటచే నీ దేశ స్త్రీలు ముఖ్యముగా నుత్తర హిందుస్థాన స్త్రీలు సాధారణముగా నొకరినొకరు చూడవలయునన్నవిడే పద్ధతి. దక్షిణ హిందూస్థానములో స్త్రీల కింత ప్రబలమైన ఘోషాపద్ధతి లేదు. బిందు సవారీదిగి మెల్లెక్కి మేడమీఁదికిఁబోయి విశాలమైన పడకటిల్లు గాంచి యందు తలదువ్వుకొనుచుఁ గూర్చుండిన యమును గనుగొనియెను. కనుగొనినతోడనే భయముచే బిందు మేనించుక పడక "ఏమీ! మా యగారిలోను దేశమంతటను జక్కనిచుక్క యని పేరుపడిన యమునయేనా యిది" యని సందియపడెను.

యేలయన నామె ముఖము తెల్లఁబడి జబ్బుగానుండెను. కన్నులు పూర్వలావణ్యము నెడబాసి విషాదమును సూచించుచుండెను. భుజములమీఁదుక లగపడుచుండెను. చిక్కిదనమునకు నిలయమైన యామెశరీరము శల్యచర్మావశిష్టమై యుండెను. ఆప్పటికి వాలుసు మాసముల క్రిందట నవనవోన్మేషము గలిగి హొయలు గొలుపుచుండిన యా బాలిక యప్పుడు జబ్బుగానుండి నలువదియేండ్లదానివలె కనఁబడెను. పట్టెవాయులై మెడమీఁదఁ బడుచుండెను. శుష్కించిన హస్తములకు ముగురుగులు వగులఁజొచ్చెను. మెట్లమీఁదనుండి పైకి వచ్చుచున్నప్పుడు చప్పుడు విని యుమ తలయెత్తి బిందుఁజూచి లేచి

వెళ్ళబోయి మొగమున గొంత సంతోషము మొలకలెత్తఁ దన చిన్ననాటి చెలిమికత్తెను గాఁగలించికొనెను. అంతట వారికిఁ బ్రసంగసంభాషణము జరిగెను.

ఊమ—చిట్టచివటకు మీరిక్కడికి వచ్చినారూ? ఈ నాలుగు మాసములనుండి నేనెన్నివార్తలు నిన్ను బలఁచికొన్నానని చెప్పను. నీవు సుఖముగా నున్నావా? పిల్లలు బాగున్నారా?

బిం—(ఊమయొక్కస్థితి యామె ముఖచర్యవల్లను దీర్ఘచింతం దెలియఁజేయు మాటలవల్లను దెలిసికొని తన మనోవిచారము నడఁచుకొని) అమ్మాయి! మేమును బాగున్నాము. నీవేలాగున్నావమ్మా? నీవింత చిక్కిపోయినావేమే.

ఊమ—దానికేమిలే. నేను కలకత్తాకు రాఁగానే నీకొఱకత్తెచేఁ గొంచెము జబ్బు పడినాను. ఇప్పుడు నెమ్మదిగానున్నది. ఇప్పటికి దగ్గు అప్పుడప్పుడు వచ్చుచున్నది. ఈ యూరినీరు పడదేమోనటి తెలియదు. ధనపుపుగాలి యింతకంటె మంచిది.

బిం—ఇంతలో నీవు ధనపురము వెళ్ళుటగాని మనయూరు వెళ్ళుటగాని లేదా యేమి? మేము జేపీపూజలనాటి కక్కడికి వెళ్ళుదుము. మీరురారూ?

ఊమ—బిందక్కయ్యా; ఆ మాట నేనేలాగునఁ జెప్పఁగలఁను. మావారు వస్తున్న వెళ్ళనిత్తురా?

బిం—అయిన నీసంరక్షణ మిక్కడ కనుఁగొనువారెవరు? మేమెక్కడో దూరమున నున్నాము. పిల్లలను వదలిపెట్టి వచ్చుట చాల కష్టము. నీకు పాడుదగ్గు పట్టుకొన్నది. చిక్కిశల్యమైపోయినావు. నిన్ను చూచువారెవరు ఊమా?

ఊమ—మీ మఁదిగారు డాక్టరును బిలుచుకొని వచ్చినారు. ఆయన ప్రతిదినము వచ్చి చూచుచున్నారు. ఆయన యిచ్చిన మందు పుచ్చుకొనుచున్నాను.

బిం—కావచ్చును. దాని కేమి. ఇప్పటి నీ స్థితిలో నెవరోయొకరు చుట్టాలో మఱొకరో నిను గనిపెట్టుకొని యుండవలెను. మీయత్తకు త్రాణమెందుకు వానినావు కావు? వానినపక్షమున నావిడవచ్చి కొన్నివారములు నీవద్ద నుండునుగానూ? ఉండి కొంచెము నీకు జవ చేరినతరువాత నిన్ను తాళిచెఱుత్త తీసికొని వెళ్ళును. స్థలము మార్చుటవల్ల కొంతజబ్బు తగ్గుదల వచ్చును.

ఉమ—మాయమ్మ నెందుకు కష్టపెట్టవలెను? డాక్టరుగారిచ్చి యేదోమందిచ్చు తున్నాడు గదా? కావలసినంతమంది నౌకరులున్నారు. వాళ్ళేకనిపెట్టగలరు. ఏమో నా కేలోటు లేదుగదా! ఆవిడకు వర్తమాన మంపుట యెందులకు? విచారము గలుగ జేయుట యెందుకు?

బిం—నీకు వైద్యులు లేకపోలేదు. నౌకరులు లేకపోలేదు.తల్లి సంరక్షణమువంటిది మరియొకటికాదు. అలాటిదక్షతి నీకిప్పుడు తప్పక యుండి తీరవలయును. నౌకరులే గాని, మీవారు కనుగొనుట లేదా?

ఉమ—(నెమ్మదిగా) కనుగొనకేమి. కావలసినవన్నీ యియ్యనేయిచ్చుచున్నారు.

అనగానే తన మనోగత విచారమును లోకమందెవ్వరికిని ప్రాణమిత్రులకైనను జెప్పక యుమ లోలోన బాధపడుచున్నదని బిందు కనిపెట్టెను. "ఈ మోహమును నే నెట్లుభేదింతు నీరహస్యమునెట్లు తెలిసికొందు నీమె కెట్లు సాఖ్యమ, నోడగూర్తు" నని బిందు తనలో విచారించుకొని సోదరీ స్నేహముపుటకొల్ప వెండియు నిట్లనియె. "ఉమా! నామాట వినవే. మీయమ్మ వచ్చి కొంతకాలము నీవద్దనుండుట మంచిదని నాకుదోచు చున్నది. అప్పు డప్పుడు మనము రోగములచేత దుఃఖములచేత బాధపడక మానము. అప్పుడాత్మ బంధువుల యాదరణము మన శరీరరోగములను మనోరోగములను మాన్పును. నీవు మిక్కిలి జబ్బుగా గనబడు చున్నావు ఆదగ్గుండ గూడదు. నీవు శరీర విషయమై జాగ్రత్త పుచ్చుకొనవలెను. మీయమ్మ కీవేళ జాబువ్రాయుము. లేదా యింటికిపోయిన పిదప నన్ను వ్రాయనిమ్ము. అమ్మాయి! కొన్ని నెలల క్రిందట నేను నిన్ను జూచినపుడు నీవెంతో భాగుంటివి. ఇప్పుడా మనిషివే కావని తోచు చుంటివి. ఎంత మారిపోయి నావే తల్లి!" అని యామె మొగముమీద జేయివైచి యామెతల తన హృదయమునకు దగ్గఱగఁ జేర్చుకొనియెను. మోహమును భేదించుటకు మిక్కిలి ప్రశస్తములైన చులకి యుపాయములను స్త్రీలే యెఱుగుదురు గదా! అందుచేత నుమ ప్రేమాసక్తిరేకైన బిందు ప్రసంగముచే మెత్తవడియెను. దయార్ద్రసహితములైన యటువంటి పలుకుల నామె విని చిరకాల మైనది. ఆ పలుకులతో నామె హృదయము నిండిపోవఁ గన్నులు దడి సెను. అంతవారిట్లు ప్రసంగించిరి.

ఉమ—బిందక్కయ్యా! చిన్నప్పటినుండి నీకు నేనంటే పంచప్రాణములుగదా! అమ్మా! (అని మఱి మాటాడ లేక కన్నీరు చీఱుకొంగతో దుడుచుకొనఁ జొచ్చెను.)

బిం—వెట్టిపిల్లా ! నీకు నేనంటే మాత్ర మంత్రేమి చిన్నప్పటినుండి లేదా ; ఇప్పుడు లేదా ?

ఉమ—అక్కయ్యా ! నీవంటే నాకాలాగే యున్నది. నాకఁతములో ప్రాణ మున్నంత కాలము నీమీఁద ప్రేమ నాకు పొమ్మన్నను బోదు.

బిం—అయిన నీమీఁద నెంతో ప్రేమ నాకున్నప్పుడు నామీఁద నెంతోదయ నీకున్నప్పుడు నీకడుపులో బాధ నాకు తెలియకుండా దాఁచవలె ననుఁ ప్రయత్నము నీకెందుకే ? నీ మనసులో నెంతిష్టోపడు చున్నావో నాకు తెలియదూ ? నీయాశ లన్నియు నడుగంటిపోయిన మనియు నీవిప్పుడు తెగించి యున్నావనియు నేను తెలిసి కొన లేదనుకొన్నావు ? నీవు కొత్తగాఁ గాఁపురమునకు వెళ్ళినప్పుడు నీమగఁడు నిన్ను నేల నడుపనీయకుండ నెంతో గారాబముతోఁ జూచుచుండువాఁ డని సంతోషము కడుపులోబట్టలేక నీవెన్ని సారులో నాచెవిలో రహస్యముగాఁ జెప్పితివి. ఆమాటలిప్పుడు జ్ఞాపకములేవా ! అసంతోష మంతయు వేడు సన్నగిల్లి పోయినదని నేను కని పెట్ట లేదనుకొన్నావా ? ఇప్పటికి నాదగ్గఱ నీగుట్టు దాఁచఁ దలఁచుచున్నావా ? అమ్మాయీ ! నేను నీవు క్రొత్తవాళ్ళవలె యొకరిగుట్టొకరివద్ద దాఁచుకొన్నపట్టమున మన కిక్కడ తల్లితోడు ఎవరుందురు ?

శోపలుకులు హృదయమును జయించుటఁజేసి యుమ తాళలేకపోయెను. ధైర్యము భేదిల్లెను. ఆంతేట నుమ తన మొగము బిగుకడుపులో బెట్టుకొని కన్నీరు విడిచి కడుపు పగిలి కొంతసేపేడ్చి యవ్వలమొగమెత్తి యిట్లనియె. బిందక్కయ్యా ! నేనిదివఱకెన్నడు నాగుట్టు నీకడ దాఁచలేదు. ఇఁకముందు దాఁచఁ దలఁచుకోలేదు. నామాటవిని యీవేళ తూరుకో ! ఈమాటు వచ్చినప్పుడు నాకథ నంతయు నీకుఁ జెప్పెదను.

బిం—కాదు కాదు. నీకథంతయు నాకీవేళనే చెప్పి తీరవలయును. కడుపులో దిగమ్రింగిన పట్టమున చాఁపలు దుఃఖము మనస్సును దహించివేయుఁ. తల్లితోడుతో కష్టముఁ జెప్పుకొన్నపట్టమున కొంత మనస్సునకుఁ దెఱపిగా నుండును.

ఉమ—బిందక్కయ్యా ! నే నేమియు దాఁచను. నీవగ్గఱ దాఁచవలసినదేమియు లేదు.

బిం—ఉమా ! నీశరీరములో నింతజబ్బుగా నున్నదిగదా ! నీమగఁడు, ఈస్థితిలోఁ గనుఁగొనవలసినంత సరిగాఁ గనుగొని నిన్నాదరించుచున్నాఁడా ?

ఉమ—నాకు కావలసినదంతయు నిచ్చుచున్నారు. నా చికిత్స నిమిత్తమొక వైద్యుని బెట్టినారు.

బిం—ఉమా! తొలుగున, ఆకసు ఆందకుండా పోకను పొందకుండా యేలో రెండు కల్లబొల్లిమాటలు చెప్పి నన్ను పంపివేయఁ దలఁచుకొన్నావా? నేను కొత్తవాడనుకొన్నావా? ఆన్నము, బట్ట, వైద్యుఁడు ఇవియేనా మనము భర్తలను కోరదగినవి? నే నిమన్నియు నిన్నడుగ లేదు. నీవు క్రొత్తగా గాపురమునకు వెళ్ళినప్పుడు నీమోద చూపినంతదయ నీభర్తగారిప్పుడు నీమీఁద జూపుచున్నారా? ఆదినాకు కావలసినమాట! ఆడది యాఁడదాని నితికిన్న స్పష్టముగా నడుగవలెనఁటే? మగనియనుగ్రహమే భాగ్య వంతురాలికిఁగూడ భాగ్యము. పేదరాలికిఁ బెన్నిధానము. ఆడవాళ్ళ కందరకుఁబతి యను గ్రహమేప్రాణాధారము, బ్రహ్మానందము. అటువంటి యనుగ్రహము నీభర్తగారికిఁ గలదా?

అవపుడు ఉమ నోటినుండి మాటరాక తలయూఁచి బిందుకడుపులోఁ జేర్చెను. బిందు చెల్లెలియవస్థ జూచి విషాదపూరితమై మెల్లన నిట్టనియె: ఉమా! పతియను గ్రహము పోగొట్టుకోఁదగినది కాదు. పెనిమిటికి నీమీఁద దయతెప్పి పోకుండ శక్తించిన లేక చేయవలసిన ప్రయత్నములన్నియు జేసితివా?

ఉమ—అక్కయ్యా! ఆయనదయ నిలుపుకొనుటకు నేపడినపాట్లు పరమాత్ముఁ డెఱుఁగునే. ఆయనకు నామీఁద ననుగ్రహము తప్పినను నాకాయనమీఁద దయపోలేదు. ఆయన నొక్కసారి కన్నులారఁ జూడవలయునని నే నెంతో తహతహపడుచుందు. పాపమాయనకు నామీఁద విసుగుపుట్టినది కాఁబోలు (తొడ్డపటి పలుకులకు నప్పు డుము లెంతోచిత్తోద్భము నొందెను.)

బిందు—నీ కాయనమీఁద ప్రేమ యున్నదన్నమాట చెప్పవలయునఁటే తల్లీ! నాకు తెలియదా? నీమనసు నేనెఱుఁగుదును. నీకంఠములోఁ బ్రాణ ముండగా నీవాయనమీఁద ప్రేమ తీసివేసినుఁగోలేవు. కాని ఆఁడదానికి భర్తమీఁద ప్రేమయున్నంత మాత్రమిచేత చాలదు. మగవాఁడు కూడా, ఆమెదానివద్దనుండి యొక్క ప్రేమమాత్రమే కోరఁడు. గుంభన లెందుకు? ఆడది ఆఁడదానితో మాట్లాడి నపుడు తోఁడఁబుట్టినది తోఁడఁబుట్టినదానితో మాటలాడినట్లు నేను నీతోమాటలాడెదను. పెనిమిటిని సంతోషపెట్టుటకు, ఆయనకటాక్షము తనమీఁద స్థిరముగా నిలుపుకొనుటకు, ఆఁడది యెన్నో నేర్పులు నేర్వవలయును, ఒక్క ప్రేమతోఁజాలదు.

ఉమ—అక్కయ్యా ! చెప్పుచెప్పు. వినుచున్నాను.

లీ—ఉమా ! నీకు తెలియనిది నేనిప్పు డేమియుజెప్పలేను. నీకేగాను. ఈజ్ఞాన మాడవాళ్ళికందరకు స్వతస్సిద్ధముగానున్నది. మగఁడు మనకు ప్రాణస్నేహితుఁడు, సహకారి గనుక ఆయన వచ్చునప్పటికిల్లు కలకలలాడుచుండు నటులు సంతోషము తాండవ మాడుచుండునట్లు ఆయన మనసులో నుండు విచారము లన్నియు బోవునట్లు మనము చక్కఁజేసి యుంచవలెను. పతికిఁ గోపము వచ్చినప్పుడు మనము శాంతము వహించవలెను. చీవాట్లు పెట్టినప్పుడు మన మవి మఱచి పోవలయును. ప్రతిదినము వచ్చునట్టి కష్టనిష్ఠురములకు మనము మనసు పాడు చేసికొనక భక్తి వినయములు గలిగి యుండవలెను. ఈస్వల్పవిషయములు మనము నేర్చుకొన్నపక్షమున మన యిల్లు సంతోషమునకు పుట్టినిల్లయి యుండును. ఇవి నేర్చుకొనకపోతిమా బ్రతుకు పాడు బ్రతుకై యుండును. ఉమా ! అతి భాగ్యములో నుండుటచేతి లోకవ్యవహారము నీకంత చక్కఁగాఁ దెలియదు. వేదసంసారము కలదాన నగుటచే లోకానుభవము నాకెక్కువగా గలదు. నిష్కళంక చరిత్రలుగల మగవారిని పరమపతివ్రతలైన యాడువారిని యెందరనో యెరుంగుదును. పరస్పర ప్రేమలోను వారికిఁ గొఱఁత లేదు. కాని వారి దాంపత్యములు దగపటములులైనవి. ఎందుచేతనో వారు పడునట్టి ఖేదయింతింతగాదు. ఎల్లప్పుడు మగవాని మొగమే మటమట. ఆడుదాని మొగము కొఱకొఱ. వారి గృహములు సంతోష రహితములై దగ్ధమైపోయిన సౌఖ్యానురాగముల స్మశానము లట్లు కనబడు చుండును. ధనవంతులైనా మిది జీవనమునకెంతో వికాసమును దెచ్చును. ఓరిమిలేక పోయెనా యిల్లు చికటికోణమట్లుండును. మనస్సులు చెడిపోయిన తరువాత కార్యములేదు. ఎండిన మోళ్ళైనను జిగురించును. గాని విరిగిన మనస్సు లతుకుకొనవు. ఆళ లడుగంటి పోయిన వెనుక అనురాగము లశాశ్వతమంచే యంతరించిన వెనుక భార్యాభర్తలు తమతప్పులు తెలిసికొని "అయ్యో, మాలో నెవరివద్దనైనఁ గొంచెము శాంతి మున్నపక్షమున సంసారనిర్వహిస్సారము గాకుండ, నీదినము లన్నియు నెంతో సౌఖ్యముగా వెళ్ళునుగదా" యని పశ్చాత్తాపము నొందుచుందురు. పాఁడినకార్యమేమి ? పాకము ముదిరిపోయిన తరువాత దేవయాత్ర నడపుట మరియొకసారి యాడి చూచుట కాదు గదా. గతించినది గతించుటయే. యౌవనము మరలిరాదు. పోయిన సంసారము తిరుగుపడదు.

ఉమ—అక్కయ్యా ! నీవు చెప్పినది కఠినముగానున్నను సత్యమే. ఈప్రపంచమందనేక గృహములు గతించిన యనురాగములయొక్క చాయఁజే నల్లబడి కేవలము

స్థానములవలెనున్నవి. మనచిన్నతనమందు పుస్తకములలో సీతారాములయొక్క దాంపత్యము, సావిత్రీసత్యవంతుల యనురాగము జదివి వివాహమునైన తరువాత మన జీవనములుగూడ నావిధముగానే యెడలేని సౌఖ్యపరం పరులై యుండునని యెంతెంతో యాట లాడితిమి. కాని పెద్దవాళ్ళమై లోకవ్యవహారములు చక్కగా దెలిసికొన్న తరువాత వెనుకటి మనకోరికలు స్వప్నములని తెలియుచున్నవి. ఇప్పటికి కన్నులు తెరచినవా మని తెలిసికొనఁ గలము. కాంత సంతోషములు తప్పక నిలుచు నని తలఁచినచోట్ల ఎడతెగని వైరము నిలుచుట చూడఁగా శరీరము వణకునుగదా. అధికారము కొఱకు, డాబుల కొఱకు ఆడువాళ్ళు, మగవాళ్ళు గిజగిజ తన్నుకొని చచ్చుట చూడఁగా ప్రపంచము మీఁద వినుగుపుట్టును. సజ్జనుల మంచితనములు కనిపెట్టి తాము సౌఖ్యపడు దుష్టమతుల మనము చూచుచుందుము. స్వలాభమునుజూచుకొనని యోగ్యులయొక్క నెత్తురు పీల్చివేయునట్టి యాత్మలాభపరాయణులఁ గూడ మనము చూచుచుందుము. తెంపులేని యీకయ్యము యేండ్లు గడచిన కొలది మరింతపట్టమై భయంకరమగును. చిట్టచివర కిద్దరిలో నెవరో యొకరుచచ్చి బూడిదయైన తరువాత కలహమంత మగును. ఆప్పుడు కొంపమీద పెంకు లెగిరిపోవునట్లు లేడుపులు, పెడబొబ్బలు బయలుదేరును. చచ్చిన వాని కన్నులు చేరడేసి యున్నట్లు పోయినవారలను వేయినోళ్ళఁ బొగడుచు హారతులు దీయుచుందురు. చచ్చినతరువాతఁ జేసెడు విలాపముల కంటే బ్రతికియున్నప్పుడు రవంతసహకరము జూపినను, ఒక్క మంచిమాట యాడినను, యెంతో బాగుండి యుండును గదా యని యప్పుడు పయివారికిఁ దోచును. బ్రతికియున్నప్పుడు కట్టుకొనుటకు బట్ట లియ్యనివారు చచ్చినతరువాత శ్రాద్ధభోక్తలకు వస్త్రములిత్తురు. బ్రతికియున్నప్పుడు తిన్నగా దిండియైనఁ బెట్టనివారు చచ్చినతరువాత భోక్తలకు మామిడిపండ్లు వడించి పంచభక్ష్య పరమాన్నములతో భోజనమిడుదురు. ఇది మన బ్రతుకులలో నున్న విచారభాగము. మన పూర్వకవీశ్వరులిటువంటికథల నెప్పుడు వర్ణించి యెఱుఁగరు. వారేగాదు, ఈనాటి ప్రబంధవేత్తలు గూడ నీకథల వ్రాయరు. ఇది వ్రాయుటకు వీలులేనంత యరుచిగా నుండునని గాఁబోలు వారు వీటిని ముట్టరు.

బిం_ ఊహూ ! నీవు చిత్రముగా మాటలాడు చున్నావేమి ? నా మాటలకు నీవు తప్పర్థము చేసికొన్నట్లు తోఁచుచున్నది. కియ్యాలు ప్రతి గృహమందుఁ గలవు. కొన్నిండ్లలో నవి ముఖ్యముగ సంతోషమును గూర్చుటవేళ్ళతోఁ బెల్లగించివేయును. ఇప్పుడు నేను చెప్పినవి మాటమాట నొకటిగా యెల్లసంసారములలోను జరుగునవిగావు లోకములో నాఁడవాండ్రు మగవాండ్రు పట్టుపురులుగాఁగు కావునఁ గొన్ని లోపము

లుంతును. అయినను సంసారములో నొకరికొకరు సహాయముఁ జేసికొనవలసియున్నారు. కాబట్టి దౌరితిమి గలిగి యొకరితప్పుల నొకరు క్షమించుకొనుచు దేవయాత్ర సఫలపలయును. ఊమా ! నీవు చాలా బాధలుపడినావు. అంచుచేత సంసారము నిస్సారమని తలంచు చున్నావు. నీమాటలు వినఁగా నాకు భయమగుచున్నది. నీ సంగతి నాకు బోధపడినట్లే లేదు.

ఊమ—అక్కయ్యా ! నాసంగతి నీకు బోధపడునట్టి కాలము రాకపోవుటయే మేలు. జాలిగుండె గలవానిభార్యవు నీవు. అయోమయములవలె నున్న సంసారముల సంగతి నెట్లు తెలిసికొనగలవు ? తాళ్ళిచెఱువులో నున్న మీతాతి యాకుల యిల్లు భూలోకస్వర్గము. వేయేండ్లకు నది యాలాగునసే యుండవలెను. నాదృష్టముపేరు. నేను నీవలెఁ బెనిమిటి కనుకూలముగా నడచుకొను దానసైనాను. అయిన గూడ నీభర్త వలె కాఁతమార్తిగారు. బిందక్కయ్యా ! ఇన్నెందులకు ? మాగొడవలు తడిచి తడిచి యడుగకపో. ఈ సంసారపు పందెము మేముగూడ నొక్కసారి వేసిచూచినాము. అందులో గట్టిదెబ్బ తిని దౌడిపోయినాము.

బిం—ఊమా ! ఓడిపోయినట్లు నీవనుకొను చున్నావు. కాని నీవోడిపోలేదు. వీదో వగడు చిన్నతనముచేఁ గొంచెము తప్పులోపడినాఁడని యిరువదియేండ్ల పిల్లవు సమస్తము మునిగిపోయిన దానివలె నన్నియు వదలుకొని తూర్పుండుట కాగులేదు. ఇది నేనొప్పుకొను. నీకు కావలసినంత యదృష్టము పట్టుదలఁచి యున్నది. ఏదోసాధనము చేసికొనుటకు వీలులేని యాపదలు లేవు. సరియైన ప్రయత్నముఁ జేసివయెడల మంచి మార్గమునకుఁ దిరుగనిమగవాఁడు లేఁడు. ఎడతెగని ప్రేమచేతను, బతిభక్తి చేతను, ఆఁడుది సుష్టుపఱచుకొనుటకు వీలులేని సంసారముండదు. మన యజమానులు ఆవఁగా మగవారు తమ కుక్కలమీఁద చూపించినట్లే చిఱునవ్వులు నవ్వుచు నొకప్పు డను రాగమును జూపుదురు. మఱియొకప్పుడు మనము వారిపాదములపైఁ బడి వేఁడుకొను చున్నను అపాదపద్మములతోఁ దన్ని వేయుదురు.

బిం—పైవిధమున నెంత బ్రతిమాలుచున్నను మనస్సుమాత్రము కలక లేఁనందున నామెమాట లన్నియు నప్రియములై దెలుపుచుండెను. ఊమకు గలిగిన యవమానముల నామె నోటినుండి చెప్పించి యామెకు బాధ గలిగించినందుకు బిందు మిక్కిలి విచారించెను. ఏలయన నుమ సహజముగా గర్వము గాంభీర్యము గలది గావున తనయవస్థ

సౌవ్వరికిం దెలుపుట కిష్టము లేనివై [illegible] డొకసేపు విచారించి బిందు మతికొంతసేపు మారుమాటాడఁ జాలకపోయెను. ఆయిన నుమమీఁద నామె కధికప్రేమ యుండుటచేతను, ఆమె మనస్సు స్వస్థపరచఁగల దను నమ్మకముండుట చేతను దనకు దగ్గఱచుట్టమూఁ బ్రియసఖియు నైన యామెను దుఃఖమహారణ్య మధ్యమున విడిచిపోవుట కిష్టములేక యామెను మఱింత దగ్గఱతీసి యక్కునఁ జేర్చి తలమీఁదఁ జేయివైచి నిమిరెను. ఉభయులు మిక్కిలి యలసిపోయిన చంటిబిడ్డలే తల కడుపులోఁ జేర్చి యామె యొడిలోఁ బండుకొనిరి. అప్పుడు బిందు మెల్లగ నిట్లనియె. "అమ్మాయీ! ఊరూ! నీవీలాటిమాట లాడకే. నీమాటలు వివరంగా నాకెంతో బాధగానున్నది. బాధలు దుఃఖములు మన కందరకు వచ్చును. మన సీతిగతులెట్లున్న నాకష్టములను ధైర్యములో సైచుకొని మనము వాటిని జయింపవలెను. పూర్వకాలములో నాడవాళ్ళు అత్తమామలలోను, అడబిడ్డలలోను, గాఁపురములు చేయుచుండిరివారు. కొడుకులు తమసంపాదనమంతయుఁ దెచ్చి తండ్రిచేతిలోఁ బోసిరివారు. కోడళ్ళందఱు నత్తగారు చెప్పినట్లు వడుచుకొని పనిపాటలు చేసిరివారు. తల్లిదండ్రుల పెత్తనము క్రిందనుండి సంసారము లెంతో గట్టుగా గౌరవముగా జరిగిపోవుచుండెడివి. ఈమాయకాలములో పెండ్లాలు కాపురానికి రాఁగానే యత్తమామల యదుపాజ్ఞలు లేకుండ, మగఁడు పెండ్లాము వేఱేయుండవలెనని బుద్ధులు పుట్టుచున్నవి. అన్నదమ్ములు వేఱేయుండుటయేగాని మునుపటిలాగునఁ గలిసి యున్నకుటుంబ మొక్కటియు లేదుగదా. ఇది యొకందుచేత మంచిదేయై యుండవచ్చును. కాని కొత్తకాపురములు పెట్టినపుడు మగవాఁడు ఇల్లు దిద్దుకొనుటకు సమర్థుఁడై యుండవలెను. ఆఁడది గృహకృత్యములు చేర్చి యుండవలెను. ఉబలాటపడి క్రొత్తకాఁపురములు పెట్టుటయే గాని మనవాళ్ళివిమాత్రము చేర్చికొనుట లేదు. అందుచేత ననురాగ ముండవలసినచోట కలజడి, యైకమత్య ముండవలసినచోట వంతశ్శీతములు బయలుదేఱుచున్నవి. నామాటనమ్ము. మన సుఖదుఃఖములకు మన బుద్ధులు మనము కర్తలము గాని యదృష్టలోపములు గావు.

ఊమ—(కొంతివరకు మనస్సు కలకదేర) అక్కయ్యా! చూడఁగా నాబుద్ధికి మన పూర్వపుపద్ధతులే యింతకన్న సౌఖ్యములుగాఁ గనఁబడుచున్నవి. పెద్దవారికి జడిసి పడుచు మగవాళ్ళు భయభక్తులు గలిగి యుండిరివారు. కోడళ్ళు పనిపాటలు శ్రద్ధగలిగి చేసిరివారు.

బిం—అమ్మాయీ! మన మాడవాళ్ళము. ఈ మంచిచెడ్డలు విచారింపఁదగిన వాళ్ళము మనము కాము. ప్రపంచ మంతటఁ బూర్వపద్ధతు లణగిపోవుచున్నవనియు

నిష్పటి పద్ధతిప్రకారము మగడు పెండ్లాము ఎఱుగనుండి తమ భార్యాపిల్లలకరికి తగలనీయకుండఁ దమకష్టసుఖములకుఁ దమరే పూచీపడి సంసారఘోరయుద్ధమును జేయుటకు ధైర్యసాహసములు గలిగి యుండవలెనని మీ బావగారు తరుచుగాఁ జెప్పుచుందురు. ఇదియే గాక మఱియొకటికూడ నున్నది. తమకుటుంబములనుండి బంధువులనుండి విడిపోయి యీదోసకార్యమును మీరుదవేసికొని దానినిమిత్తమయినవచ్చు క్తివినియోగించువారనేకులు కలరు. సకల సకల సంసార బంధము లెగగొసి యీశ్వరారాధనము నిమిత్తమే పాటుపడువారు కొందఱు గలరు.

ఊమ—అక్కయ్యా! ఈశ్వరారాధనముసకై తమజన్మము వినియోగించెడువారు ధన్యులుగదా. అటువంటి మహానుభావులు సంసారములు వదలివేసి చేతకానంత మట్టుకు లోకుల కుపకారములు చేయుచు నొకచోట నిలువక దేశాటనము చేయుచు సెల్లప్పుడు బ్రహ్మానంద మనుభవించు చుందురనియు వారు వచ్చినపని ముగిసినవెనుక నవాయాసముగఁ బరమపదము పొందుదురనియు మనశాస్త్రములుచెప్పుచున్నవి. ధనపుర ములో మేమున్నప్పుడు కాషాయవస్త్రముల ధరించుకొని మాయింటి కప్పుడప్పుడు యోగులు యోగినులు వచ్చుచుండెడివారు. నేను వారిని దఱచుగా జూచెడిదానను. ఆప్పుడు నేను వారినెంతో గౌరవించి భోజనముపెట్టి వారు చూచిన దివ్యస్థలములను గురించి దేవాలయములను గురించి చిత్రచిత్రములుగ వర్ణించి వారు చెప్పుచుండఁగా రాత్రి ప్రొద్దుపోయెడిదనుక మేలుకొని యెంతో ఆసక్తితో వినుచుండెడిదానను. జ్ఞానులైన మన పెద్దలు దుఃఖభారముచేతఁ గ్రుంకిపోయినవారి కటువంటి జీవనమే యుత్తమమని యేర్పఱిచినారు. అటువంటి సౌమ్యురాలు నాకుఁ గూడఁ గలిగిన భాగుండును.

బిం—ఊమా! వారు ధన్యులన్నమాట నిజమే కాని యది మనవంటివారికిఁ గర్తవ్యమైనది గాదు. ఈ లోకములో మనవంటివారముగూడ ధన్యులమగుటకుఁ గొన్ని ధర్మము లేర్పడి యున్నవి. అవి మన నిత్యకృత్యములలోనే యున్నవి. ఈ కృత్యములను మనము భక్తిశ్రద్ధలతోఁ జేసితిమా మనము లోటు లేకుండ భగవంతు నారాధించిన వారమే యగుదుము. దయాళుఁడైన భగవంతుఁడు మహామునులయొక్క, ఋషులయొక్క కార్యముల సౌలభ్యమాదర్శించునో మన చిన్న చిన్న పనులఁగూడ నంతిగానె యాదరించును. ఈ విధముగా శ్రమపడి మనధర్మముల మనము నిర్వేర్చితిమా యవసానకాలమందు గత దినములలో మనము జేసిన చర్యల నన్నిటి జ్ఞాపకము దెచ్చుకొని నిర్భయముగా మనము శరీరము విడువవచ్చును. సర్వసాక్షియైన భగవంతుడు గూడ మన చర్యలను మెచ్చును.

ఉమ—చెప్పు అక్కయ్యా ! చెప్పు. (అని బాష్పములతో నిండిన తన కన్నులెత్తి యామెవంక జూచి) సంతాపము నొందిన నా మనస్సునకు నీమాట అమృతమువలె నున్నవి. చిన్నపుడు నీమాటలు నే నెంతో ప్రీతిగా వినుచుండెడి దానను. ఇప్పుడు పెద్దదానైన తరువాతఁగూడ నీ మాటలు నీ సలహాలే కావలసినదాన నైతిని. నేను పట్టి తెలివి తక్కువమొద్దును. నాతల్లీ! నీకు దండము పెట్టుదును. గాని నేను చేయవలసినపని యేమిటో తెలియజెప్పి నన్ను నీ కడుపులోఁ బెట్టుకోవే.

బిం—"ఓసీ ఉమా ! ఆలాగంటివా నీకు స్మారకము లేదనుకొనవలసి వచ్చును. నీవంటి నిగర్వులున్నారఁటే. నీకున్న భాగ్యము, నీకున్నటివి మతొకరికున్న పక్షమున జిన్నప్పటి స్నేహితులతో, అందులో మావంటి పేదవాళ్ళితో పల్లెత్తి మాటలాడుదురా? ఇంత మంచి మనస్సున్న యాఁడుది అన్నికష్టములుదాటి గట్టెక్కి తప్పక సుఖపడగలదు. ప్రస్తుతమీ నీకున్న బాధలను బోఁగొట్టుకొనుటకుఁ బ్రయత్నించు. ఆఁడదాని కుండవలసిన శాంతిము, విశ్వాసము నీ మనస్సులో నుంచుకో. ఆటుపిమ్మట పెనిమిటి మనస్సు మెప్పించిన భార్యవై కుమార్తె తల్లివై యెంతో ఆంత సుఖ పడుదువు" ఈ మాటలు వినఁగానే యుమయొక్క పెదవులమీద పచ్చియు రాని జిరునగవు కొంచెము మొలక లెత్తెను. కాని యామె దానికిఁ బ్రత్యుత్తరముమాత్ర మీయలేదు. అంతలోఁ దలవాకిట, గుట్టపుబండి చప్పుడు నౌకరుల పరుగులు గడబిడలు వినవచ్చెను. ఆధ్వనియేమో వెనుకటి యనుభవమునుబట్టి యుమ చిక్కఁగా నెఱుఁగును. ఆంతట నామె తన పినతండ్రి కూతురువంక జూచి లోలోపలనుండి వచ్చుచున్న గుబులు వడఁచుకొని మిక్కిలి మెల్లగా నామెతో నిట్లనియె : "బిందక్కయ్యా ! ఆ కిటికీలోనుండి యొక్కమారు చూడు. మా సంసారసౌఖ్యము కొంత నీ కగపడును" అనవుడు బిందావంకఁ జూచెను. చూడఁగానే యామెగుండె దడదడ లాడెను. ధనంజయుఁడు కోటలోనుండి యింటికి వచ్చెను. ఆయన కట్టిన వస్త్రములు చెదిరిపోయి యుండెను. ఒంటినిండ గుడ్డ యెఱుఁగక స్మారకము లేకయున్న యా పురుష విగ్రహమును సేవకులు పట్టుకొని మేడమీఁదికి దీసికొనిపోయి త్రాగిన సారామత్తు నిద్రలో దిగిపోవుటకై పండు కొనఁ బెట్టిరి. ఆయవస్థఁ జూడఁగానే బింబకన్నులు బాష్పపూరితములు కాఁగా నుమవద్దకు వచ్చి కాగలించుకొని, "తల్లీ ఉమా ! ఆడఁది పడవలసిన బాధలు, అనుభవింప వలసిన యనుభవములు నవధించు చున్నానే అమ్మా ! నీవెంతబాధపడు చున్నావో దేవునకుఁ దెలియుదువలెను. నాలుగుమూఁడు మాసములలోనే యెంతో మారిపోయినావు.

వీవు చిక్కి మారిపోయియున్నావు. అయితే అయినదిలేఅమ్మా ! లోదరపడకు. కోపగించుకొనకు. ఎంత దుఃఖము వచ్చిన నంతదుఃఖము పడకు. ఈబాధలన్నియు నెంతో దౌర్భాగ్యతో పడుము. యిప్పటికిని, ఆయనను సంతోష పెట్టుటకు మంచిమార్గమున ద్రిప్పుటకుఁ బ్రయత్నముఁ జేయుము. ఇంతకంటె దుర్వ్యసనములలోఁ దగిలి తిన్నగా భ్రష్టులై పోయి తిరిగి బాగుపడి పవిత్రమైన సంసారసౌఖ్యమును మరిగి నడచుకొన్నవారినెందఱినో యెఱుంగుదును. ప్రకాశమానమైన నీప్రబుత్వమున కిడ్డమువచ్చిన దుఃఖమేఘములను దొలగింప చేయుమని నేను దైవమును వేయింవిధములఁ బ్రార్థించెదను. ఇది భగవంతుడే చేయవలెను. మనుష్యమాత్రునివలనఁ గాదు.

ఉమ__భగవంతుఁడుగాదు, నామరణమే యీదుఃఖమును దీర్చును. అని మెల్లగాఁ దనలో వనుకొనుచుండఁగా బింగు వెళ్ళుదునని చెప్పి కన్నులనుండి బాష్పములు దొరగ నామెము వదలి వెళ్ళెను.

పదునొకండవ ప్రకరణము

దేవీనవరాత్రములు

దేవీనవరాత్రములు సమీపించినవి. దేశ మంతయు నవనవ విశాసముతో నిండి యుండెను. స్త్రీలుపురుషులు తమకు, బిడ్డలకు నూతనవస్త్రములుసంపాదించియువిధరించుట కెంతో ముచ్చటపడుచుండిరి. పాతశాలలు కట్టివేసిరి. పూజలు జపముచున్న గృహము లలో నాటకములాడుటకు, జాతరలు చేయుటకు నేర్పాటు చేయఁబడెను. సింహవాహ నము నెక్కిన పీరరసాధిపతియగు కాళికాదేవి యొక్క విగ్రహములు కుమ్మరవాండ్రు వేలకొలఁది చేసి యలంకరించి యమ్మఁజొచ్చిరి. గృహయజమానురాండ్రు, భోజనపదార్థ ములు సంగ్రహించుట మొదలగు ప్రయత్నములు వివిధముగా చేయఁజొచ్చిరి. పెండ్లియైన కూతుళ్ళు గతల్లులు తమ యల్లుళ్ళనిమిత్తమై మంచి మంచి పిండివంటలు వండి సిద్ధము చేసిరి. దూరప్రదేశములలో నుద్యోగములు చేయుచున్న పడుచువాండ్రభార్యలు పుట్టిన యిండ్లనుండి యీపండుగకుఁ దప్పక తమ భర్తలు వత్తురని నిశ్చయించుకొని దినములు లెక్కపెట్టుకొనఁ జొచ్చిరి. "నామగనికి సెలవుదొరకునా ? దొరగా రాయనకుఁజిక్కడీకి

రానిత్తురా? ఎందుకు రానీయరు? ఆదొరలు మాత్రము తమ స్వదేశములో నున్న తమ భార్యలను జూడవలయునని అప్పుడప్పుడు తలంచుకోరా? ఆని భర్తల యాగమనమును బ్రతీక్షించు చున్న యువతులెంతో దలంపఁ జొచ్చిరి.

భాగ్యవంతులకు విలాసవంతులకు భోగ మనుభవించు కాలమిదె. రహస్య స్నేహములు గలపడుచువాండ్రు తమ ప్రియురాండ్రతో గలిసి పడవ షికారు వెళ్ళుటకై నావలదెప్పు పుచ్చుకొనిరి. నాటకశాలలో నృత్యగానములు సల్పుటకై తగిన యేర్పాటులు చేయఁబడెను. ఈమహోత్సవమునకు సర్వవిధప్రయత్నములు జరుగును గనుక ఇది యున్నదా ఆది యున్నదా యని వేరుగ నడుగనక్కరలేదు. ఈపండుగసంతోషము పట్టణములలోకంటెఁ బల్లెలలో విశేషముగానుండును. భగవతియైన భూదేవి శరత్కాలపు పంటలను లోకమున కొసంగెను. రైతులు చేలుకోసి కుప్పలునూర్చుకొని భూయజమానులకు శిస్తులిచ్చివేసి ఋణదాతలకు బాకీ మొత్తములుతీర్చి ధాన్యములు గాదులలోను పురులలోను బోసికొనిరి. మంచిపంటలు పండించిన కాపుల పడుచుభార్యలు గాదుల లోని ధాన్యము కొంతచాటుగఁ దీసికొని దగ్గరసంతలకుఁ బోయి ఆధాన్యమిచ్చి అందు చీరలు, నల్లపూసలు, గాజులుకొని తెచ్చికొనిరి. స్త్రీలుఁ బురుషులు తమకిమస్థితికిఁ దగినట్లు పోడిమిగఁ బంటపండుగలు చేసికొనిరి. మొత్తముమీఁద నీదేశములో నున్నట్లు పోడిమిగ తనివిగలిగి జీవించు పంటకాపులు లోకమందెక్కడను లేరు.

వానలు వెనుక బట్టినవి. మునుపు వందల కొలఁది మైళ్ళస్థలము నాక్రమించి పెచ్చు పెరిగి గట్లకెగదాసిన మహానదులు ప్రవాహములు కాలక్రమమున సన్నగిలి నిజ గర్భములో మాత్రమే యాక్రమించుకొని యుండెను. భూదేవియుఁ బావనస్నానముజేసి క్రొత్తబట్ట కట్టుకొన్న దానివలెఁ బచ్చదనము దాల్చి రమణీయముగఁ గనఁబడెను మనోహరమైన యాశరత్కాలమందు చంద్రుఁడెల్లను సుప్రసన్న ప్రభావంతమై పాలమీఁదను బురములమీఁదను గ్రామములమీఁదను ఆరామములమీఁదను వనకీర్ణములం బ్రసరింపఁజేసి వెన్నెలలఁ గురియుచు మహానంద జనక మయ్యెను. వాయువులు వేడిమి యును జలియును లేక సుఖముగ శరీరముల స్పృశియించుచు భోగ్యములై యుండెను. వేయేల? ప్రతిపన్నువు పండుగ దినములలో నుండవలసిన విధముగ సుఖప్రథముగ ఉత్సాహభరితముగ నుండెను. గ్రామములయందలి ప్రతిగృహమందు ధాన్యములను దంపుటవలన చెరుగుటవలనఁ గలుగుచప్పుళ్ళు వినఁబడుచు వచ్చెను, గుడిసెలలోఁ గాపురము సేయు

వేదలు గడిలోఁ దమయింట్లను సేసికొనిరి. ఈశరత్కాలపు పూజ పంటకాలపు పూజయే యని చెప్పవచ్చును. ఏఁబయన, సింహరాసి వెలుకవచ్చెడు కన్యారాశిసే సింహము మీఁద నెక్కివచ్చెడు పర్వతకన్య యైన పార్వతిగ జనులుభావించిరని తోఁచు చున్నది. సంతోష కరములైన ఈపండుగ దినములు సయితము, ఉమకు సంతోషమును గలిగింపవయ్యె. స్వభావముచేత నామె మితభాషిణి. దానికిం దోడుగ మగని యనాదరణమును మనోరథ భిగ్నతయు నామె హృదయమున లోతుగా నాటుకొనియెను. ధనంజయుఁడు ఉన్నత చిత్తయైన యామెకంట నెప్పుడు పడిన నొకవిధమైన సిగ్గును జిన్నతనమును బొందఁజొచ్చెను. కాని యతనిపెద్ద నున్న మంచిగూడ మనము చెప్పుకొన వలయును. తప్పుమార్గమును బట్టి సొమ్ము వమ్ము చేయుచున్న యాదూబ యసహ్యకర్ముఁడైన తన దుర్వ్యసనము మానవలయు ననియు మానలేకున్న వధువుపక్షము పైకతిఘోరముగఁ గనఁబడకుండ నుండ వలయుననియు హద్దుమీఱకుండ నుండవలయుననియుఁ గొన్ని నాళ్ళు ప్రయత్నించెను. కాని యతఁడు దుర్బలుఁడుఁ బరాధీనుఁడు నగుటచేఁ జిరకాలమునుండి యాభ్రష్టించిన దురభ్యాసములు వానిప్రయత్నముల నణఁగఁద్రొక్కెను. అదియునుఁగాక, అతనిపైన బ్రతికి, అతనిసొత్తురుఁ బీల్చుచున్న స్నేహితులతని కొకవేళ మంచిబుద్ధి పుట్టినను మనసు విరిచి హానిని తృణములో ద్రిప్పివేయఁ జొచ్చిరి. అందుచేత నెప్పుడైన తృణకాల మతఁడు వ్యసనముల జిక్కక యున్నను వెంటనే మునుపటికంటె నెక్కువ యగాధములోదుముకుచు వచ్చెను. దానిఫలమేమన, తనభార్యకు మనోవ్యధ కలుగుచేమో యని తెలివి వచ్చినప్పుడు కొంచెమాలోచించుకొని సాధారణముగ భార్యయున్న లోపలిమందిరమునకు, బోవుటయే మానుకొనెను. ఉమ సంభవించిన దురవస్థం దలంచి లోలోపల కుళ్ళి దుఃఖము దిగమ్రింగుటయే గాని యొకరిని నిందింప లేదు. తనకడుపులో బాధ నొకటితోఁ జెప్పికొనలేదు. బిందు వచ్చి యీమెదురవస్థకు వగచినప్పుడు మీఁదపడి యేడ్చినప్పుడు గూడ ఉమ లేనిచిఱునవ్వు మొగమున దెచ్చి పెట్టుకొని తనగుట్టు చెప్పక యేవోమాటలతో నామెనోదార్చి పంపివేసెను. తపగృహాకృత్యముల నెప్పటి యట్లే తప్పక చేసికొనుచు నామె బిందుతో నింతో శాంతముగాను అప్పుడప్పుడు సంతోషముగాను మాటలాడుచు వచ్చెను. అదియునుఁగాక ఆమె రుచిగల వంటకములొన్ని స్వహస్తముతోనే వండి, యనురాగబంధమును దెంపివేసి లోపలికి రానొల్లని యాజీవితేశ్వరుని కొఱకై చావడిలోనికిఁ బంపుచుండును.

ఆట శరచ్చంద్రుఁడుహేమచంద్రుని యింటికి తరచుగ వచ్చుట మానెను. అప్పుడప్పుడు బిందుమాత్ర మతని నొకసారిరమ్మని వర్తమాన మంపుచు వచ్చెను. ప్రతిదినమూ

మధ్యాహ్నమున బిందుయొక్క పనికత్తె తోసిన చెఱుకుముక్కలు, పంచదార నద్దిన యనాస పండుముక్కలు మతిపోగొట్టి భక్ష్యములు శరద్భాద్రుని నిమిత్తము కష్టపడి నుథ సిద్ధము చేయుచున్నదని యాతఁడు స్వల్పకాలములోనే గ్రహించెను. "పాప మీయాఁడువాఁడు నా నిమిత్త మింతకష్ట మేల పడవలయును? నానిమిత్త మిటనిండ నీవస్తువుల దీసికొని రావ" ద్దని యతఁడొకటి రెండుసారు లాపనికత్తెతోఁ జెప్పుచు వచ్చెను. ఆట్లనుటయే గాని తెచ్చినప్పుడెల్ల నొక్కముక్కయైన మిగుల కుండనతఁడు భక్షింపుచు వచ్చినందున నాబెట్టుసరి పై పయిదేగాని మనఃపూర్వక మైనది గాదని యాపనికత్తె గ్రహించి యెప్పటియట్లె ప్రతి దినము ఫలహారములఁ దెచ్చి పెట్టుచువచ్చెను.

ఇట్లు కొన్నివారములు గడువ దేవీనవరాత్రములు వచ్చెను. భవానీ పురమందు మిక్కిలి సంపన్నుఁడయిన దేవీప్రసన్ననిగృహమంగు గొప్పయుత్సవములు జరిగెను. ఆగృహమందు గొప్పదుర్గవిగ్రహము పూజింపబడెను. అహోరాత్రము లెడతెరపిలేక గానములు జరిగెను. అచ్చటి జాతరలు నాటకములు చూచుటకు జనులు గుంపులు గుంపులుగ వచ్చిరి. దేవీప్రసన్ననిభార్య ముందు వసారాలో నొక తెరవెనుకఁ గూర్చుండి మూఁడు రాత్రులు దీపములు పెట్టినది. మొదటు తెల్లవారు వఱకు మేలుకొని కన్నుమూయక జాతరలు చూచెను. ఇరుగుపొరుగున నున్న గొరవము గలయిండ్లలో స్త్రీలందరు వచ్చి యామెచుట్టునుఁ గూర్చుండి యాయుత్సవములం జూచిరి. ఆక్కడి నాటకపు కథలు రాధాకృష్ణుల శృంగారకథల నుండిలేకుండ వ్రాసినవి. పాడినపాట లెంతోరమ్యముగా పరవశము చేయునవిగా నుండెను. చూడవచ్చిన స్త్రీలు తమబిడ్డలను గూడ దీసికొనివచ్చి రాత్రియంతయుఁ దమలపాకుల నమలుచు, కథాభాగముఁ జెప్పులు దోర చెట్టుకొనివినిరి. ఆనాటకప్రయోగమందు విరహతాపముచేత బాధపడుచున్న రాధ యను రామ బద్ధుఁడయ్యుఁ దన్నుపంచన జేసి పోయిన యాటకర్కరి గోపాలకృష్ణుని లీలలను గూర్చి గానము జేసి యేడ్పింపఁబడ్డప్పుడు, చూడవచ్చిన స్త్రీలందరు విశేషముగ దుఃఖించిరి. దేవీ ప్రసన్ననిభార్య బిందునుగూడ బిలిచినందున వెళ్ళకపోవుట మంచిదిగాదని యామె మూఁడు నుర్సవములకుఁ బోఁ దలఁచి యొకనాటిరాత్రి బిడ్డల నిద్దరను సుధ కప్పగించివెళ్ళి రాధాకృష్ణ నాటకములను జూచెను. ఆమె తిరిగివచ్చి భర్తతోఁ గలిసి మాటలాడు సప్పటికి తెల్లవారెను "నాటకము చక్కగా నున్నది. ముఖ్యముగా దనమోద మహా కోపము దాల్చినరాధను శ్రీకృష్ణుఁడు బతిమాలికథపట్టు మిక్కిలి బాగున్నది మీరొక రాత్రి వెళ్ళి యిందుకు చూచి రాఁగూడదూ?" అని బిందుభర్తతోఁ బలికెను. "చాలు

చాలు; కొత్తగా గాపురమునకు వచ్చినప్పుడు నారాధను వేను బతిమాలునప్పటికి నాప్రాణము విసికిపోయినది. ఆయనుభవము మఱొకసారి నాకక్కరలేదు" అని హేమ చంద్రుడు పరిహాసముగా బదులుచెప్పెను. "లేనిపోనికథలు కల్పించకండి. నాకెత్తిమీద నపవాదులు వేయకండి. మీకు పాపము రాగలదు" అని తనచేయి మగనినోటి కడ్డము పెట్టెను.

దేవీపూజ, ఆశ్వయుజ శుద్ధ నవమినాటితో సమాప్తమయ్యెను. ఆదినము గొప్ప యుత్సవము జరిగెను. క్రిక్కిరిసిన వీధులలోను, గృహములలోను కూడలి యైన ప్రదేశములలోను నదీతీరములను మృదంగాది వాద్యముల ధ్వనులు పిక్కటిల్లెను. స్త్రీలు బురుషులు తమకుగల సమస్తాభరణములం ధరించి మేలి వస్త్రములను గట్టుకొని సముద్రతరంగములవలె వెనుకకు ముందుకు బోవుచు వీధులు నిండిరి. పేదలలోఁ బేదలు కూడ నెట్లో సంపాదించి క్రొత్తబట్టలఁ గట్టుకొనిరి. భాగ్యవంతులు వైభవములచేతను దానములచేతను దమభాగ్యముల బ్రకటించిరి. దేవీవిగ్రహములను భేరీమృదంగాది వాద్యములతోను సంగీతములతోను వీధుల వెంబడి నూరేగించిరి. సాయంకాలము కాగానే యీయూరేగింపులు కాగడాలతోను, కెరడీపములతోను బచ్చడీపములతోను జరిగెను. ఊరేగింపు కాగానే ప్రతి విగ్రహము నదిలో బాఱవేయఁబడెను. ఆనంతరము చిత్రమై సంతోషకరమై హిందూదేశమందు మాత్రమే వ్యాప్తమయిన యాచారము జరిగెను. అది యేదనఁగా గొన్నిమాసముల క్రిందటను సంవత్సరము క్రిందటను మిత్రులు బంధువులు, తల్లిదండ్రులు, బిడ్డలు, ఆన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు నొక్కసారి కలిసికొని పరస్పర యోగక్షేమము లడిగి తెలిసికొనుట, పెండ్లియైన యాఁడు పడుచులు మేలిముసుఁగు వేసికొని భర్తలకును బెద్దలకును మ్రొక్కుదురు. చిన్న పిల్లలు గుంపులు గుంపులుగాఁ గూడి బంధువుల దర్శనము చేయఁదలఁచి వారు బసలుదిగి యున్న గృహము లన్నిటికిఁ బోవుదురు. ముసలమ్మ లాబిడ్డలను గౌఁగిలించుకొని కన్నుల నానంద బాష్పములు గారఁ జిరంజీవులు గమ్మని వారిని దీవింతురు. "నాకెత్తి మీఁద నెన్నివెండ్రుకలున్నవో యన్నియేండ్లు బ్రతుకవలెను. లక్ష్మీదేవియు సరస్వతీదేవియు మీయిండ్లలో శాశ్వతముగాఁ బడియుండవలెను. మీరు బంగారపు కలములఁ బేఁబట్టి పేరు ప్రతిష్ఠ సంపాదింప వలయును. కుమార్తెండ్రులై మనుమలను మునిమనుమలను నెత్తి నుఱిముగా నుండవలయును" వలువ గలదుస్తులు ధరించి వచ్చి తమ పాదములకు భక్తితో మ్రొక్కిన చిన్నబిడ్డలను తలలు నరసినవృద్ధస్త్రీలు కొందరు సైవిధమున మనఃపూర్వకముగా

దీవించిరి. తీయుత్సాహములోఁ బూర్వము మనస్సులో నాటుకొనియున్న కోపము, అసూయ మొదలగునవి యంతరించిపోయెను. అనేకసంవత్సరములనుండి మనస్సులు దిరిగి పోయి మాటలుపోక యున్న చుట్టములు స్నేహితులు ఆనాఁటిరాత్రి సమాధానపడి నట్లును, తల్లిదండ్రులమీఁద కోపగించి యిల్లు విడిచి లేచిపోయిన పెంకి పిల్లలు పశ్చాత్తాపపడి యెంతో వినయముతో మరల మాతాపితలను చేరినట్లును అనేక నిదర్శనములు గలవు. సర్వజన సంతోషకరమైన యాదిన మనోకాభిప్రాయ భేదములను నణఁచి వేయును. అనేకహృదయ వ్రణములను మాన్పివేయును. మరియు వైరములు శాశ్వతములు కావనియు పొందుగలిగి యున్న యెడల లాభము గలవనియు స్త్రీలకు బురుషులకుఁ దెలియఁ జేయును.

బిందు రాత్రి భోజనము ముగించునప్పటికి రమారమి పదియొకండుగంట లయ్యెను. బిడ్డలు నిద్రపోయిరి. సుధయు భోజనముచేసి పండుకొనఁ బోయెను. హేమచంద్రుఁడు గూడఁ బండుకొనెను. హిందూగృహములలో నున్న వాడుకప్రకారము గృహాయజమానురాలొక్కతెయే భోజనముచేసెను. పనికత్తెయుఁ బగలెల్ల పనిచేసి యింటికి బోయెను. భోజనానంతరము బిందు వంటయింటి తలుపుమూసి గొళ్ళెముపెట్టి మేడమీఁదికిఁ బోవఁదలచు చుండఁగా నెవరో తలుపుఁ దట్టినట్లు చప్పుడు వినఁబడెను. "ఇంత ప్రొద్దు పోయిన తరువాత వచ్చువారెవరు చెప్పుమా" అని సందేహించి బిందు తలుపుఁ దీయక యూరకుండెను. అంతలో నాచప్పుడు రెండవమారయ్యెను. "ఎవరాతలుపుదగ్గర" అని యామె బిగ్గరగా నడిగెను. అందుకుఁ బ్రత్యుత్తరము లేదు. భర్తయారాకవలనైనవచ్చి యుందురేమో యని యాయన నొకసారి యామె లేపఁదలఁచెను. కానిహేమచంద్రుఁడు మిక్కిలి యలసిఁ పండుకొని నిద్రపోవుటచేత వచ్చిన మనుష్యునిపేరు తెలియకుండ మగనిని లేపుటకామె యిష్టపడకయ్యెను. ఇష్టపడక మెల్లమెల్లగా నడుగులు పెట్టుకొనుచు వీధితలుపుదగ్గరకు వెళ్ళి నెమ్మదిగా దలుపుతీసెను. తీయఁగానే యొకమనుష్యుఁడులోపలఁ బ్రవేశించెను. అతఁడెవరో చీకటిలో బిందునకుఁ దెలియలేదు. కాని యొక నిమిషములోనే వచ్చిన యతఁడు భగచ్చంద్రుఁడని యామె తెలుసుకొనెను. కాని యతఁడింతో మాయ్వుఁడై యుండెను. అతని తలవెంట్రుకలు చాలకాలమునుండి కత్తిరించుకొనక పోవుటచేత మొగముపై బడజొచ్చెను. అతనికన్న లెప్పటియట్లుండక మునుపటికంటె మెరయుచుండెను. అతని మొగము తెల్లబడెను శరీరము మిక్కిలి కృశించియుండెను. భుజములపైనున్న యుత్తరీయము ఉండవలసినంత పరిశుభ్రముగా లేదు.

"బిందూ ! ఇంతకాలమునుండి నిన్నుజూచుటకు రావందుకు నీవు నన్ను క్షమింప వలెను. ఈవేళ ఆశ్వయుజ శుద్ధ దశమి యగుటచేత నీకు నమస్కారములుచేసి పోవలెనని వచ్చితిని" అని శరచ్చంద్రుడు పలికెను.

"అబ్బాయి ! నీవు చిరంజీవివై త్వరగా బెండ్లికొడుకువుగమ్ము. నేను బ్రతికి యుండగా నీవు ఒక యిటివాడివై హాయిగా నున్నప్పుడు నిన్ను చూడవలెనని యున్నది. అప్పగారు తమ్ముని కింతకంటె నెక్కువ దీవనలేమి యివ్వగలదు" అని బిందు బదులు చెప్పెను.

అందుకు శరచ్చంద్రు డేమియు నుత్తర మీయక వంగి బిందు పాదములకు నమస్కారము చేసెను. బిందు వానిని మరల దీవించి లేవనెత్తెను. అప్పుడు వా రిట్లు మాటాడిరి.

బిం—నీ యేమవర్తమానము మేము ప్రతిదినము వినుచుండుటచేతను మాకేదైన దిక్కు సంభవించినయెడల నీవు తప్పక వచ్చి సహాయము చేయుచుండుదువని నమ్మి యుండుటచేతను నీవిన్నాళ్ళునుండి మాయింటికి రాలేదని నాకు గోపములేదు. కాని బాయనా ! రాత్రి పగ లొక్కటేవరుసను జదివి శరీరము పాడుచేసుకొనుచున్నావేమి ? ప్రాణములకంటే బుస్తకము లెక్కువా ? నీకండ్లు గుంటలు పట్టినవి. మొగము తెల్లబడినది. నీవు రాత్రి చాల ప్రొద్దుపోయినదనుక మేలుకొను చున్నావని తోచుచున్నది. నీవు చిన్నప్పటినుండి యుక్తాయుక్తములు చక్కగా నెరిగినవాడవు నీకు నేను చెప్పవలసిన యవసరమున్నదా ? నామాట వినుము. రాత్రులు సరిగా నిద్రపో. అన్నము వేళపట్టున తినుము. నీవంటి తెలివితేటలు గలవాడు పరీక్షలను గురించి భయపడనక్కరలేదు."

శర—(చిఱునవ్వుతో) బిందూ ! పరీక్షలలో దేలుటవల్ల మనుష్యునికి సౌఖ్యము కలుగునా ? మన హేమచంద్రుడు ఏ పరీక్షలయందు తేలినాడు ? అతడు పొందెడు సౌఖ్యములతో నూరవవంతైనా బొందెడివారెంద రున్నారు ?

బిం—ఇన్ని సంగతులు తెలిసినవాడవు పరీక్షకోసము బెంగపెట్టుకొని శరీరము చెడగొట్టుకోవలసిన యవసర మేమున్నది ?

శర—పరీక్షను గురించి నాకు బెంగే లేదమ్మా !

బిం—అట్లయిన నీకీ మనోవేదన, బెంగ యెందువల్ల కలిగినది ?

అందుకు శరచ్చంద్రుడు ప్రత్యుత్తరము చెప్పక యెత్తుగానున్న చప్టామీద బిందును గూర్చుండబెట్టి యామె ప్రక్కను దాను కూర్చుండి యామె రెండు చేతులు పట్టుకొని తన యొడిలమీదకు లాక్కొనెను.

బిం—ఇదేమిటోయి కంటనీరు పెట్టుకొను చున్నావాయేమి? నేను వినగూడని బెంగ యేదైన నీ మనస్సులో నున్నదాయేమి?

శర—మనమిద్దరము అప్ప తమ్ముడు పెరిగినట్లు పెరిగినాము. నీవు వినగూడని బెంగలు నా హృదయములో నేమియు లేవు. నీ మనస్సులో నున్నది మర్మము లేకుండ నీవు నాతో జెప్పుదువు. అలాగే నేను నీతో జెప్పుదును.

బిం—అది తెలిసియుండియు మన చిరకాల స్నేహము మఱచి వన్న గ్రొత్త దానివలె జూచుట నీకు ధర్మమా?

శర—నీవే గ్రొత్తదానవైతే ఇంక నీ లోకములో నావాళ్ళు లను శబ్దము నా కుండనే యుండదు. నాకడుపులో నున్నది దాచక నీదగ్గఱ వెళ్ళబోసుకొనుటకే వచ్చినాను. కాని నేను పట్టి దురదృష్టవంతుడను. నిర్భాగ్యుడను (అని ఆతడు గొంచెము పడుకొను ఆతని కన్ను లెర్రబడెను.)

బిం—(ఆతురతతో మెల్లగా) భయపడకు. నీ మనస్సులో నున్నదంతయు అప్పగారివంటిదాన నగు నాతో జెప్పు.

శర—చెప్పనా? కాని నా మనస్సు పాడుమనస్సు అయిపోయినది. నేను స్నేహమున్నచోట ద్రోహముచేసిన పాపాత్ముడనైనాను. మా అప్పవంటిదానవు నీవు కనబరచిన దయకు విశ్వాసఘాతుకుడనైతిని. నా హృదయము చీకటిపలె నల్లగానున్నది. ఇటువంటి పాడుహృదయము నీకుమాత్రమెట్లు వెల్లడిచేయగలను! (అని యతడు ఆమె ప్రేమ్ళు ఎర్రబడునట్లు బిందు చేతులు గట్టిగా బట్టుకొనెను.)

శరచ్చంద్రుడు అప్పటికిని గడగడ వడకుచుండెను. ఆతనికన్నుల నించనిప్పులపలె నెర్రపడెను. ఇటువంటి స్థితిలో నతని నెన్నడును బిందు చూచియెరుగదు. చిన్నతనము నుండియు వానిని సోదరభావముతోడ జూచుచున్న తన విషయమున శరత్తు చెడ్డతలంపులు తలంచుచుండునా యని యామె యొకసారి సందేహించి, అటువంటిది స్వప్నమునైన జరుగదని మరల నిశ్చయించుకొని మరల భయంకరాకారముతో నొడలు

తెలియనియట్టులున్న యా పడుచువానిని జూచి మనస్సులో భయపడి యా భయమును నివారింపఁ బ్రయత్నించి మునుపటివలెఁ బనువుతోఁగాక కొంచెము కఠినముగా "నేను నిన్ను చిన్నప్పటినుండి నా తమ్మునివలె జూచినాను. మీ యప్పవలె నీవు నన్ను చూచినావు. అందుచేత అప్పగారితోఁ దమ్ముఁడు చెప్పవలసిన విషయమైనయెడల నీమనస్సులో నున్న సంగతి తప్పక చెప్పుము" అని పలికెను.

శర—అయ్యో ! నా మనస్సులో నున్న యూహలు అప్పగారితోఁ చెప్పఁ దగినవి కావే.

బిం—అయినఁ జెప్పకు. ఆడుదాని చేతు లీ ప్రకారముగాఁ నీవు పట్టుకొనఁ గూడను. అప్పగారియెడల నెంతగౌరవ ముండవలెనో యంతగౌరవముతోఁ మాటాడుము. (అని కోపముతోను దుఃఖముతోను బదులు చెప్పెను.)

అంతట శరశ్చంద్రుఁ డామె చేతులు వదలివైచి తల వంచుకొనియెను బిందు తిత్తరపడి "అంతటి దయాళుఁడై అంతటి సత్యవంతుఁడై అంత శాంతస్వభావుఁడైయున్న ఈ చిన్నవాఁడు ఆట్టి చెడ్డతలంపులను మనస్సులోఁ బెట్టుకొనియుండునా ?" యని మఱల వితర్కించి సందేహమునుండి విముక్తురాలై ధైర్యముతో నిట్లనియె "అబ్బాయీ ! నేను వినఁగూడనిది నీ మనస్సులో నేదియునుండదు. నీ మనస్సులో నున్నది స్వేచ్ఛగాఁ జెప్పు. నేను వినఁదలచుకొన్నాను."

శర—ఈదయఁ జూపినందుకు భగవంతుఁడు నీకు సకల సౌఖ్యములిచ్చుగాక ! నేను మర్మమువిడిచి నా మనస్సులో నున్నది నీతోఁజెప్పెదను గాని నేను చెప్పకమునుపు నాకొక అభయప్రదానమిమ్ము. ఈనా కోరిక నెరవేఱక భగ్నమై పోయినయెడల నా మాటలు నీ హృదయములోనే స్థాపితములై యుండవలయును. గాని యెన్నఁటికినిఁ బైకి రాగూడదు.

ఆశ లడుగంటిపోవ, దీర్ఘవిచారమగ్నుండనై, బ్రతుకవలసిన దుర్గతి నాకుఁ బట్టవచ్చును. కాని నేను దానికి సంకుచేయను. నాకంటె పవిత్రయై, గౌరవార్హయైన పడఁతిని గురించి లోకులు కాకులట్లు తేలికమాట లాడుట నా కిష్టములేదు.

"శరచ్చంద్రుఁడా ! నీవు నామాట నమ్ముము. నేను నీ రహస్యమును బయటఁ బెట్టను" అని బిందు ప్రత్యుత్తరము చెప్పెను.

అంతట శరచ్చంద్రుఁడు తన యంతరంగ సంక్షోభము నడఁచుటలో యుక్త హేతులను హృదయముమీఁదఁజెట్టి యదుముకొని ప్రార్థనపూర్వకముగా బిందు హస్తమును బట్టుకొని తన మొగమామె కగపడికుండ చేయుటకై తలవంచికొని స్పష్టముగా వినఁబడని సన్న యెలుగుతో నిట్లనియె : 'నీ చెల్లెలు', నిర్మలహృదయముగల యా చిరంతరువు సుధ, భూలోకమునకుం దిగివచ్చిన యచ్చెర. ఆమె నా భార్యయగున ట్లనుగ్రహింపుము.

శరచ్చంద్రుని హృదయమందలి మోహపు బడిపాన నిష్కృతి బిందు గుర్తించెను. కడచిన యారుమాసములో చిత్రచరిత్ర యామెకెప్పు డర్థమయ్యెను. హిందూవివాహము పరమ పాతకము, లోకనింద; అలోచించుటకు వీలులేని వెఱ్ఱితలంపు.

అట్లటజీరియు నతఁడు చంచలమైన యామోహము పలికించిన భీకరపు నిట్లు పలుకఁజొచ్చెను. "అక్కా ! బిందూ ! నామాటవినుము. నమ్మినవంచనకు ద్రోహముచేసిన దుర్మార్గునిమాట వినుము. మీరు చూపిన యాదరణకుఁ కృతజ్ఞత లేక విశ్వాసఘాతుకుఁడైన వాని మాట వినుము. తొల్పుకాయగ్రామమున మీయింటి చితంతువైయుండిన మీచెల్లెలు సుధను నేను చూచి యాఱుమాసము లైనది. చూచినతోడనే నాలోఁగొంత జీవనము డైలఁదేరినట్లు నేను తెలిసికొంటిని. ఆంతకుముందు నే నేకాకియగు విద్యార్థిని. పుస్తకములుతప్ప నాకు మిత్రులులేరు. చదువు తప్ప వేఱేవ్యాపారములేదు. పదుమువాఁడ్రి యన్యోన్యానురాగములఁగూర్చి నేను పుస్తకములలో మాత్రమే చదివితిని. కాముకులు రంగస్థలము మీఁదినటులని తలంచితిని. ఈశ్వరదత్తములైన సహజమాధుర్య సౌందర్యములు కలిగి తన వైధవ్య మందభాగ్యతరమో గుర్తెఱుంగక యుండిన యా యమాయకురాలిని, అనవనీతహృదయురాలిని, అచిన్నదానిని నేను చూచినప్పటి నాకివఱకు కెన్నఁడు గలుగని - యిట్టిదని వర్ణింపరాని యొక మనోవికారము కలిగెను. కాలమే ప్రేరకముగ నట్టివికారము నడఁచు నని నేను నమ్మియుంటిని. నావిద్యా గోష్ఠి, తత్సంబంధమగు వ్యాపారములు దానిని తుడిచివేయునని విశ్వసించి యుంటిని. కాని నేను కలకత్తాకు వచ్చినతరువాత, రెండవ మారుమాఱు జూచినప్పటి నుండి ఆనిన మంతకంతకు నాకెక్కినది. అక్కా ! బిందూ ! దినదినము మీ యుత్తరములు వచ్చినప్పుడు నన్ను సోదరప్రేమము జూపి పలకరించితిని. తిమ్మిరి గారాము సేయుట యన్న వలెనే హేయుఁడను నన్ను గాఁబిలిచితిరి. హృదయమునందు మోహాగ్ని రగులఁబెట్టుచు, మాటలయందు మాయసేయుచు నేను మీపవిత్రగృహము జొచ్చితిని. ఆ కృతఘ్నుఁడ

సౌందర్యముగల యాదివ్యవిగ్రహమును కనుల పండువుగా నేను చూచినకొలఁది నిషిద్ధమైన యాప్రేమరసమును నేను జుఱ్ఱుకొన నారంభించితిని. పలుమఱులు సాయంకాలమం దిక్కడికివచ్చి నక్షత్రము లాకాశమున ద్యోతులవలెఁ బ్రకాశించువరకు నేనామె ప్రక్కను గూర్చుండుచు వచ్చితిని. ఆపుడు నామనస్సున పైలుదేఱినవికాసము నాయంతరంగము నుల్లాసితులాపుమ వచ్చెను. నీకు దయకలదేని పిచ్చివాని విపరీతభావములను క్షమింపుము. నమ్మినవారియెడ ద్రోహముచేసిన మూర్ఖుని దురాలోచనలను మన్నింపుము" అని శరచ్చంద్రుఁ డాగెను. ఆగుటయు బాగ్భూషణ్యములైన యాతని నేత్రములు తళతళ మెఱసెను. ఆట్లొక నిమిషసమాధి ప్రశాంతస్వరముతో మరల నిట్లనియె.

"ఆనాఁటి సాయంకాలమున నేను కన్నులు తెరచితిని. నేనొక పెద్దగోతిలోఁ బడి చుంటిని తోఁచికొంటిని. నేను సుధనుకూడ బాధించుచుంటినేమోయను భీయమునఁ బిచ్చియె త్తినట్లయితిని. నాయొనర్చిన యపరాధమునుండి పాపమునుండి భగవంతుఁడామెను గాపాడునని నేను నమ్మి నా మనస్సులో నేపడుచున్న యాహాబాధ యించుకేనియు నామెకుఁ దెలియకుండఁ జేసితిని. ఆదినము మొదలుకొని నేనుమోయిల్లు వదలిపెట్టి తిరిగి మొమ్ము త్రొక్కిచూడలేదు. మఱచిపోవుటకై ప్రయత్నించితినిగాని నా ప్రయత్నములు వ్యర్థమయ్యెను. ప్రాణముతోనేగాని తుడిచిపెయుటకు వీలులేనిభావములు కొన్నియుండును. పనిబడ్డఁడు చేతులెత్తి ప్రవాహము నాపుటకుఁ బ్రయత్నములు చేసినట్లు నేనీరెండు మాసములు నాయనురాగ ప్రవాహము నాపఁబ్రయత్నించి వ్యర్థుఁడనైతిని. నామనస్సు పుస్తకములమీఁద స్థిరముగ నిలుపుటకుఁ బ్రయత్నించితిని. నాట్యరంగములకుఁ బోయి నా మనస్సును వేఱొకమార్గమునకుఁ ద్రిప్పఁ గమకట్టితిని. కొలువుదినములలో నా కళాశాలలోని విద్యార్థులతోఁ గలసి మెలసి, యాడితిని; పాడితిని, మ్రుచ్చటించితిని. ఎన్నో సంగీత సరణులకెగి గానమునువిడిచితిని. కాని యొక్కదినము కాదు కదా? యొక్కనిముసమైన నేనీ తలంపుల మరవఁజాలనైతిని.

ఈ రెండుమాసముల చరిత్రము చెప్పి నీకు విసుగుపుట్టింపఁ దలచుకొనఁజాలను. తలఁదాచుకొనుట కిల్లులేక వీధిలోఁ జేరి కాలక్షేపముచేయు నిర్భాగ్యుఁడునైతిని నాపడిన పాటులు పడియుండెఁడు.

అక్కా! బిందు! నా మనస్సులోనున్న దున్నట్లు చెప్పుటకు నీవనుమతించితివి గావున నేను సర్వమును గఁ బలికితిని. ద్రోహిని గర్హించినట్లు గర్హింపక నా మీఁద మనుపు మోసిన ప్రేమ చూపుము. మైత్రి తగ్గింపకుము. నేనెంతో పాపము చేసితిని.

నేను నిన్ను వంచించితినను మాట పరమేశ్వరుడెఱుగును. నీవు నాయెడలఁ దిరస్కారముఁ జూపుదు వేని, ప్రపంచములో నిఁక నామోద మభీష్టమఁ జూపువారెవరు? నేను మునుపు గట్టి మనోధైర్యము కలవాఁడ ననుకొంటిని. నీనిమ్మడు పడిపోకున్న బలిదానముఁ డను. అక్కా! బిందు! నన్ను మన్నింపుము. నన్ను దిరస్కరింపకుము."

ఆ పలుకుల కేమని బిందు ప్రత్యుత్తర మీయఁ గలదు? హిందూ వితంతువు యొక్క వివాహము తలఁచు కొనుటయే వెఱ్ఱి. ఆకార్యము మహాపాతకము కంటె ఘోరకృత్యమని హిందూ ప్రపంచమంకయు మీఁద పడును. ఆమాట బిందు శరచ్చంద్రుని కెప్పుడెట్లు చెప్పఁ గలదు? ఆశాభంగము చేత నా పశుచువాఁడు ఘోరకృత్యమే దయినఁ గావించుకొనవచ్చును, లేదా బ్రతికియుండఁగానే యతఁడాశాభంగముచేత నుల్బణమై మొల్ల డీలుపడి మరణదుఃఖ మనుభవింపవచ్చును.

కాని యా యువతి, యువతీజన సామాన్యమైన విజ్ఞానము, వివేకము మొఱయ, లేనిశాంతముఁ దెచ్చిపెట్టుకొని యెంతో సానునయముగ నిట్లు పలికెను.

"శరచ్చంద్రుఁడా! దుఃఖపడకుము. పాపము చేసితినని, నేరము చేసితినని నిన్ను నీవు నిందించుకొనకుము. చిన్ననాఁటనుండియు నాతెమ్మనిపలె నిన్నుఁ జూచుకొన్న దానను నేను నిన్నుఁ దిరస్కరింతునా? భగవంతుఁడు నాకిన్నిదమ్ముల నియ్యలేదు. ఆ ప్రేమ విడజాడి యిప్పుడునేను నిన్ను దిరస్కరింతునా? నేనాలాగున చేయలేను. సాధువైన యాఁడుదిగాని మగవాఁడుగాని తిరస్కరింప వలసినంత మహాపాపము నీవు చేసిన దేదియు లేదు. సంఘసంస్కర్తలు కొందఱు పైలుడేటి యీ నడుమ వితంతు వివాహములను మతిలి నుద్ధరించినను, మనయాచారములు వితంతు వివాహములను సమ్మతింపవు. అయ్యాయి! నీవుకోరిన కోరిక మిక్కిలి యసాధ్యమైనది. నీవిషయమై భర్తగారితో మాటలాడి, యాయన యిష్టప్రకారము నిర్ణయింపవలెను. కావున దుఃఖింపకుము. నా భర్తగారు దీనిని సమ్మతించినను సమ్మతింపకపోయినను మేము బ్రదికి యున్నంత కాలము నీమీఁద మాకు మునుపటియనురాగమే, మునుపటి దయయే, మునుపటిమైత్రియే యుండునని నిశ్చయముగా నమ్ముము"

శరచ్చంద్రుఁడు—అక్కా! నీవింతదయగా మాటలాడినందుకు పరమేశ్వరుని యనుగ్రహవర్షము నీపైఁ గురియుగాక! నేను నాపాపములను దాపక యొప్పుకొనిన యీ పాడుదినమున నాస్నేహితురాలు మహోపకారమొ మొగము త్రిప్పుకొనక యెప్పటి మైత్రితో నాపై నెఱపునట్లు చేసిన యీ వాగ్దానమును నేనెన్నఁడుమఱవను."

బిం—"నీవు మాపైఁ జూపినప్రేమకు, మాయింద గురిసిన దయానవర్షమునకు మేము కృతజ్ఞులమై యుండక, యీమాత్రమునకే కోపించి మొగముల త్రిప్పుకొన్నచో మేము సాశనమై పోవలసినదే. గాని యీరాత్రి యీసంగతి మఱలఁ దలపెట్టకుము. మఱియొక ప్రసంగము చేయుదము. నీవు భోజనము చేసినట్లు లేదు. ఏమైనాతిందువా? మావాటిమిత్తము పలుచనియట్లు పోసినాను. అందులోఁ గొన్ని మిగిలినవి. కాళ్ళు చేతులు కడుగుకొని నాలుగట్లు భక్ష్యములతిని యిటికి వెళ్ళుదువు గాని."

శర—అక్కా! వన్న క్షమింపుము. నాకేమియుఁ దినవలెనని లేదు. ఇంటిసాజబ్బుచేయును. నేనింటికి వెళ్ళుదును. నేను కొంచెము విశ్రమించవలెను.

బిం—అట్లయిన నీ ఫ్రియమున వచ్చి మావాతితో నాలోచింపుము. నీ మనస్సులో నున్న దంత వారి యెదుట వాఁచి చెప్పుము.

శర—"హేమునిఁ యెదుట నా పక్షమున నీవే వహించి వాదింపుము. అంతయు నీకేవదలితిని. ఈ విషయ మేదో తేలువఱకు నే నతిసీఁ గలుసుకొనఁ జాలను."

బిం—"ఇది లోకమలో లేని వ్యవహారము గనుక మావారు దీని నిటో యిటో తేల్చుటకుఁ గొంత కాలము పట్టును. తుదలోపున నీవెప్పటి వలెనే యప్పుడప్పుడు మాయింటికి వచ్చుచుఁ బోవుచుండుము."

శర—ఈ వ్యవహారము తేలువఱకు హేమునిగాని సుధనుగాని నేను చూడఁ దలఁచుకొనలేదు. నన్ను క్షమింపుము. కాని యీసంగతి పొంబాటున నైనను, ఆమె చెవి చేరనీయకుము. ఆశాభంగము చేతను, దుఃఖముచేతను గుందవలసి నట్లు వానిధి యుండవచ్చును. కాని సుధ బాధ పడవలసిన యవసరము లేదు."

బిం—"అయితే సరే. నీవే వచ్చి మమ్ముఁ జూచుట కిష్టములేక పోయిన పక్షమున మావాఁకేమి నిర్ణయింతురో నీకు జాబువ్రాసి తెలియఁజేసెదను."

శర—"వద్దు వ్రాయవద్దు. నేనే యెప్పుడో వచ్చి యీసంగతి రహస్యముగా తెలుసుకొని పోదును. నే నెప్పుడు రావచ్చునో, యెప్పుడు మీనిర్ణయము తెలిసికొనుటకు వీలుగా నుండునో చెప్పుము."

బిం—"అబ్బాయి! నే నెట్లు చెప్పఁగలను? ఒకపూట రెండు పూటలలో నిర్ణయించ గల విషయము కాదు గదా యిది! ఇది జాగ్రత్తగా నాలోచించ వలసిన

విషయము. అంచులో మావారురోజచవ చేయుటకు జాల కాలము పట్టును. రెండు మూడు వారములు తరువాత పత్తువా ?"

శర—"అలాగే కానిమ్ము ఆది దీపాలమావాళ్ళి యుగును. అదిసమున పట్టును."

పంచపాండవప్రకరణము.

అమ్మలక్కల సంభాషణము.

శరచ్చంద్రుడు బిందుగృహము విడిచి వెళ్ళుచుండగా దేవీ పసన్నుని గృహము నుండి పనిక్తెయొకర్తు వెలికి నివేదనమును చేసిన భృత్యులు కొన్ని సీసికొని లోపలికి వెళ్లెను.

అప్పుడు బిందుకు దానికి నీ క్రిందసంభాషణము జరిగెను

పనికత్తె—మా అమ్మగారు మిమ్మందఱని చాలాచాలా అడిగినానని చెప్పిదీనికి నైవేద్యము పెట్టిన పిండివంటలు కొన్ని మీకిమ్మని కాస్పుంది నేను మాయింటికి గాక చాలాయిండ్లకు వెళ్ళి వచ్చినాను. అందుచేతి అలస్యమైంది

బిం—ఆపళ్ళెములో బెట్టు; మా పళ్ళెము చేపుపంపించెను

పనికత్తెయట్లు చేసి తన మేలిమునుగు సవరించికొని, మొగిమాటి ప్రక్కకు ద్రిప్పి, రెండో భావాభ్యితిముగా జిన్ననవ్వు నవ్వెను.

బిం—నీవెందుకే నవ్వుమన్నావు? తుచ్ఛజాతిమలలో మాయింట చేసిన వినోదములుగాని చమత్కారములు గాని యున్నవా యేమి?

పని—నే నెతేగినంతమట్టుకు మాఅమ్మగారిట్లో ఆటుపంటి వేమియు లేవు. (తని బిందుకు వినబడవలెనని కొంచెము మెల్లగాదనలో దాట్లను కొనెను) ఇదే గొప్ప వినోదము. గొప్పవా టిటువంటిపనులు చేసిరా అని వినోదము. మావంటి వేదవారు చేసిరా అమ్మలక్క లాడిపోసికొందురు.

బిం—నీవేమిటి గొణుగుచున్నావు? వినోద మేమిటి?

పని—కాదమ్మా! కాదు; మేము కడపుకూటికి పనిచేసికొను వేదవాళ్ళము. మా జీతములు తెచ్చికొని మా పొట్ట పోసికొందుమేగాని గొప్పవారి గొడవలెత్తుటకు మాకేమి వాక్కున్నదమ్మా!

బిం—అమాట కర్థమేమిటి! స్పష్టముగా జెప్పలేవఁటే పిల్లా!

పని—(మఱల మేలిముసుఁ గొకప్రక్కకుఁ దొలగించి విషపున్నవ్వు నవ్వి) లేదమ్మా! మఁటేమి లేదు. ఇప్పుడే మీలోపలినుండి వెళ్ళిన పడుచాయన యెవరు? పొద్దుపోయిన తరువాత ఈలాటప్పుడు ఎవరైన స్నేహితుఁడు మిమ్ము చూడవచ్చి కాఁడా యేమిటి?

బి—(కొంచెము ఝడుపడి తనలో) వీధితలుపు తీసియున్నది. శరచ్చంద్రునికు నాకు జరిగిన సంభాషణం పొంచుండి యిని వినియుండునా? (ప్రకాశముగఁ దొట్రుపడుచు) ఏమే? నీకన్నులు పోయినవా యేమిటి? శరచ్చంద్రుని నీవెఱుంగవా? ఎఱిఁగియుండి యెఱుంగనట్లు నటించుచున్నావా?

పని—లేదమ్మా! లేదు. మీరయవిల్ల నాకన్నులు పోలేదు. శరచ్చంద్రుఁడు గాఁబోలు అనఁగొన్నానమ్మా! కాని తిల్లీ! గొప్పయింటి పడుచుళభ్యాయిలు తలాగున చేయవచ్చునా? మీయాచారపద్ధతులు నాకేమో తెలియవమ్మా! కలకత్తాలో నే నిరువది తొమ్మిదియేండ్లు పనిచేసినాను. కాని యిటువంటి సంగతి నే నెక్కడను జూడలేదు. గొప్పవారి పద్ధతులతో మాకేమిపని తిల్లీ! మాజీతాలు, రెండుపూటల భోజనాలు మాకు సరిగా నుంటేచాలు. ప్రొద్దున్న, సాయంకాలము మాకడుపునిండి గూడు దొరికి నన్నాళ్ళు మాచట్టు ప్రక్కల నేమిజరుగునో చూడవలసిన యవసరము మాకేమున్నది?

దేవీప్రసన్నుని యింటిపని కత్తెలు పెంకెతనమునకుఁ బేరుపడినట్లు బిందు మునుపే యెఱుంగును. కాని యిటువంటి యప్రశస్తవాక్యములు పలుకునని యూహ యెన్నఁడు తలఁచియుండలేదు. ఆమెను అటువంటి సమయమున శాంతము విడిచి కోపింపుట వ్యవహారము మఱి తప్పుచేయుట యని యూహించి లేని చిఱునవ్వు తెచ్చి పెట్టుకొని పలికెను.

బిం—ఏమే పిల్లా! శరచ్చంద్రుని పద్ధతులు పిచ్చివని నీవెఱుంగవా? అతఁడు పుట్టువాఁడు. వివాహము కాలేదు. దీక్షగా చదువుటచేతను, ఏకాకిలాగున నొక్కఁడే యుండుటచేతను మతి చెడినది. అతనిమాటలు, చేతలు లక్ష్యపెట్ట వక్కరిలేదు.

పని—అమ్మా! మతిచెడిపోవచ్చును. దానికేమి? కాని యీలాగునఁ జేయవచ్చునా? పెండ్లిపిచ్చ యెత్తినపట్టున వెళ్ళి వివాహమాడవలెను. కాని నీమంచర తనవిధముగ వెట్టి వెట్టి ప్రేలాపనలు ప్రేలుట మంచిదా? అమ్మా! ఆయనకో నిన్ను పెండ్లి చేసికొనవలెనని లేనుకద?

బిం—ఛీ! నీమొగము మాడ! యీలాటిమాట లాడుటకు నీకు సిగ్గు లేదఁటే? కాదే పిల్లా! అతఁడొక చక్కని పిల్లను చూచినాడు. దానిని పెండ్లిచేసికొనవలెనని కోరుచున్నాఁడు. తల్లి కాశిలో నున్నది గనుక ఆమెతోఁ జెప్పుటకు వీలులేక నాతో జెప్పుటకు వచ్చినాఁడు.

పని—అమ్మా! ఎవరా పిల్ల?

బిం—వివాహము స్థిరపడిన తరువాత నీకే తెలియఁగలదు.

పని—అమ్మా! దాపలికి మెందుకు? చెవులు లేవా, కన్నులు లేవా మాకు! కనఁబడక పోవుటకు వినఁబడక పోవుటకు మాకంత ముసలితనము రాలేదు గుండె పగిలి పోవునేమో యన్నట్లు మీసుద్ధకోసమాయన మొఱఁబెట్టుట నే వినలేదనుకొంటివా? సరే, సరే, దాచుకోతల్లీ! కాకపోతే యింటిపట్టు బైటపెట్టుకొని ఆపకీర్తి కొనితెచ్చుకొనువారు గలరా యేమిటి? ముండమోసిన పిల్లకు పెండ్లా? వేదవాని కొంపలో ఇటువఁటిమాట పుట్టినా కులమువాళ్ళఁదఱుఁ జేరి ఈపాటికి తప్పు పట్టరా? అధీవము తప్పినపిల్లకు పెండ్లా? చాకలి కొంపల్లో మంగలికొంపల్లో సైతమిటువంటి మాటెప్పుడు వినలేదు.

తపలుకు చెవిని పడఁగానే బిందు మొదటిసారి భీయపడెను. శరచ్చంద్రుఁడు తన యెడలఁ జూపిన మోటుతనమును గూర్చి ఆపాదుపనికత్తె మాటలాడి నంతసేపు అత్యుము లేక పోయెను. ఒక పెంకిదానిమాటవల్ల తన నిష్కళంక జీవమునకు మచ్చ కలుగదనియు, తనయదాచాని సంపత్తి జగద్విఖ్యాతి మగుటచే జట్టి పెట్టరు వమ్మురనియు నామె యెఱుఁగును. కాని సుధ చిన్నబిడ్డ, వితంతువు; లోకనింద నలుసంత పుట్టినను యావజ్జీవము దాని పేరు చెడిపోవును. శరచ్చంద్రునిమోరిక పిచ్చి మోరిక యని బిందు

మనసులో నెలుఁగును. ఆ వివాహము జరుగువది కాదనియు నామె నమ్మకము. కాని సుధాశరచ్చంద్రుల శీర్ష్యమీఱ వసుంధరాచ్ఛాయాయైన బ్రాలెనా, ఆది కాఱుచిచ్చువలె వ్యాపించి బాలికను, దానికీర్తిని నాశనముచేయును.

ఒక్కనిమిషమువఱ కామె మనస్సు మితిమీఱిన బాధపడెను. బిందు మనోధైర్య మించుకేనియు కదలక చిక్కఁబట్టి పెట్టలెఱుంగు రొక్కనాణెము తీసియిచ్చెను. భిక్ష్యనులు మొదలగు సూడిదలు తెచ్చిన పడతెత్తలకు రెండుమూఁడణాలు బహుమాన మిచ్చుట సాంప్రదాయ సిద్ధము. అవంకఁబెట్టి బిందు మాపాయతీసి యారాత్రి దానిచేఁబెట్టి యిట్లనియె. "నీవు దేవీప్రసన్నుఁడు గాంచియింట చిరకాలమునుండి పనిచేసిన పనికత్తెవు. ఈ నవరాత్రములలో ఈరూపాయ పెట్టి క్రొత్తచీఁకొని కట్టుకో. శత్రుఘ్నుఁడు మై నీవువిన్నది కన్నది రెండవ కంటివారికిఁ దెలియనీయకు. తెలివితేటలుగల స్త్రీలు పిచ్చివాని మాటలు పాటి సేయరు. ఈ వివాహము జరుగువది కాదు. వితంతువుకు వివాహమన్నది కన్నదా, విన్నదా? కులస్తులలో ఇంతో అంతో పేరుప్రతిష్ఠ గలవాళ్ళము. మావాఁడే ఇగురు పారుగువారికి, స్నేహితులకు మితిమీఱిన గౌరవము. శరచ్చంద్రుని తల్లి భూదేవతయని మహా పతివ్రతయని కాశీలోవారందఱు మామెకెంతో గౌరవము చేయుచున్నారు. అతని చెల్లెలను ఆచార వ్యవహారములు, మంచి సాంప్రదాయములగల గొప్పయింటివారు చేసి కొన్నారు. అన్నిమర్యాద లడుగంటఁద్రొక్కి యిటువంటిపెండ్లి చేయుటకు శరమా? లోకానుభవముగలవారు పిచ్చివాని ప్రేలాపనలు లెక్కసేయరు. అతని పిచ్చిచేష్టలు నీవు రెండవ కంటివానికిఁ దెలియనియ్యఁగూడదు సుమా!"

ఆ పనికత్తె బిళ్ళకుమములాగున తెల్లనిరూపాయ చేతిలోఁ బడఁగానే కాంతించి వెనుకటి ప్రసంగము మఱచిపోయెను. ఒక్క నిమిషములోనే మారి యామె యెంతో వినయముతో బిందుతో మాటలాడెను.

పనికత్తె — "అమ్మా! మీరన్నమాట నిజము పిచ్చివానిమాటలెవరు పాటిచేయుదురు? శరచ్చంద్రుఁడుగారు చేటిరాతి కించెము సిద్ధిపుత్తురొన్నాళ్ళేమో? ఆది మనసులో ఆచాఁమే కాని తప్పుకాదు. మాయింటిలో మాత్రము పఠంచువాళేమి చేయుచున్నారనుకొన్నారు? వారు రాత్రి చాటుగా జాతివారిసారాలు తెచ్చి తప్పుతాగుదురు. అమ్మా! వారిగంతులు, కేకలు నే నేమని మనవి చేయగలను! పిల్లలు తల్లిదండ్రుల మాట వినరు. చుట్టాలయెంటను, పెద్దలయెంటను, ఇబ్బందిపడులు చేసినందుకు సిగ్గుపడరు. పాడుకాలము వచ్చినదమ్మా! పడుచువారు తమరు చేయవలసిన పనులు కుఱుచిపోయి

చెడిపోయి అల్లరిగా దిరుగుచున్నారు. శరత్తుగారిమీద నేనెందుకు నిందలు మోపవలె? ఆయుననడకను గుఱించి నేనొకరితో కొండెములెందుకు చెప్పవలె? నామాట నమ్మకున్నా! నేది బయలుపుచ్చుదువని మీమనసులో బెంగ పెట్టుకొనవద్దు."

ఆ పనికత్తె మిక్కిలి సంతుష్టి జెంది యా యిల్లు విడిచిపోయెను. కాని గ్రుడ్డను పెట్టుటకు సిద్ధముగానున్న కోడిపెట్టవలెనే యా రహస్యమెక్కడ క్రిక్కునా యని యాయె తల్లడిల్లఁ జొచ్చెను. దానిస్వభావము తెలిసికొని తెలివిగలిగి రూపాయి పాడు చేసికొనక పోయినపక్షమున మిక్కిలి బాగుండును. ఎంగుచేతనగా దానిచాకిరహస్యముచెప్పి దానిమనసుల విరివిగా వెల్లడిచేయుటకు మొదటిసాధనము. కలకత్తాలో గృహములయందలి సుకిత్తెలు తమ యజమానులగుట్టు పుట్టు చెలులుపెట్టునంత మహావేగమున విశ్వప్రపంచమందలి నానా భాగములయుంగుండు టెల్గ్రాపులీగలు బహిరంగ వార్తలసైతము వెల్లడి చేయఁజాలవు.

దేవీప్రసన్ననిభార్య మఱునాఁ డుదయముఁ దనయింట నొక చాపమీద గూర్చుండి ఇద్దఱు వృద్ధవితంతువులతో మాటలాడఁ జొచ్చెను. ఈ సామాన్యునకు సహజమైన లోకనిందయే యామె పల్లవిగా నెత్తికొని, శాంతిము లేవ్యాఖ్యానము చేయుచు, నిచ్చవచ్చిన తెఱఁగున ముచ్చటించెను.

ఆక్కలారా! సరిగా నేననుకొన్నట్లే జరుగుచున్నదమ్మా! ఈ సంగతి జరుగునని నే నెఱుఁగుదును. ఏమంటే ఈ దినములలో గొప్పయింటివాళ్ళకు నీచులకు భేదమేది? ఆడమైనది ఆపల్లెనుండి వచ్చి నేను కాయస్థజాతి దానినని చెప్పుకొని కాయస్థులతోఁ గలసి మెలసితిరుగుచుండును. వీళ్ళందఱు పరువుప్రతిష్ఠలుగల కాయస్థులా తల్లీ! పరిపరి నాలుగుతరములలో వీళ్ళెప్పుడైన గొప్ప కాయస్థకుటుంబములతో సంబంధములు చేసినారా యేమిటి? ఆలాటివాండ్లతోఁ గలసినందులకు మా నోటిలో గడ్డిపెట్టవలెను. వాండ్లకప్పేమున్నదమ్మా! మా వాకిటినుండి సాయంకాల మింటికి రాయిచ్చి ఆయనతో నేనీసంగతి చెప్పకమానను. అమ్మా! ఇంతెందుకు? తనదగ్గ, తనగొప్ప, తన పరువు, తనప్రతిష్ఠ మావారు గుర్తెఱుఁగకున్నారు గాని యెఱిఁగినపక్షమున ఇటువంటి వారితో కలసి మెలసి యుండుట కిష్టపడుదురా? ఇది ఈలాగున జరుగునని నే నెన్నాళ్ళి క్రిందటనో తెలిసికొన్నాను. వాండ్రు ధివానీపురములో కాపురము చేయుటకు వచ్చిన క్రొత్తలో, మాయింటికి వచ్చి పుణ్యకమాటు చూచుటకో తీరుబడి లేకపోయినట్లు.

దానినిబట్టే వారెటువంటివారో నాకు తెలిసిపోయింది. అంతకన్న చిత్రమైనసంగతి చూచినారా! ఆ విధవపిల్ల అంచుచీరలు కట్టుకొని మగనితో కాపురము చేయుచున్న దానివలె నున్నదమ్మా! అయ్యో! అయ్యో! ఇది యంతయు జరుగునని నే నెఱుంగుదు నమ్మా! ఏమంటే, మర్యాదలు పుట్టుకతో రావలెనుగాని నేర్చికొంటే రావమ్మా! కిరస్తాను లలోను తురకలలోను విధవవాండ్రకు వివాహములున్నవట గాదు? అమ్మా! అలాగే! అచ్చముగా అలాగే! తురకలకున్న, కిరస్తానులకున్న మనవాళ్ళ కేమంతమర్యాద మండి పోయినది.

అనవుడు వృద్ధవితంతువులలో శ్యామతిల్లి యిట్లనియె. "నిజమే అమ్మా! నిజమే. ఇంతెందుకు? విధవపిల్ల అవునా! మంచివితంతువు లందఱు చెసినట్లు ఆపిల్ల ఏకాదశివా డుపవాస ముండినుసుమా! పుణ్య స్త్రీలవలె చేపలకూడు ఆపిల్ల తినునటే! తూపే సుద్ద ఏకాదశికిదా, మన మీరాత్రి పగలు చేపుసాయంకాలము వఱకు తూడి వన్నముతీర్చు మట్టుకోమన్నప్పటికి మనము మట్టుకొంగుమా?"

ఇంతిలో భూమతిల్లి మండుకొని యిట్లుపలికెను. అక్కా! ఈచిత్రము వినుమ. ఆవిధవపిల్లను గుఱ్ఱపుబండ్లమీద దెక్కించి షికారు తీసికొని వెళ్ళిరి. ఏమి చెప్పను! మ్యాజిస్టరు మాచుటకు, పుస్తకములలోటులు మాచుటకుగూడ దానిని తీసికొని వెళ్ళినారటే! ఇంతకన్న ఊన్నదా లోకంలో? తూసిగ్గు చాలగు?

ఆయిద్దరు వృద్ధవితంతులు తివమాటాడుటచేత మఱింత యుత్సాహము కలిగి, దేవీప్రసన్నుని యిల్లాలు మోల విజృంభించి యిట్లనియె. "ఆపిల్లకు, పిల్లనుగన్న తల్లికి ఇంతకంటె ఆప్రతిష్ట ఉన్నదా? అసిగ్గుమాలినపిల్ల తలబూది మేలిముసుగు వేసికొన కుండా బాహాటారితో ఎగటుబడి మాటలాడు నటే! శరచ్చంద్రునికి మంచి మంచి పిండివంటలు, వేపుడుకూరలు తయారుచేసి పంపించునటే! ఇంటిలో శరచ్చంద్రుని తప్పెమున్నది అక్కా! ఆతడు మగవాడు. పైగా పెండ్లికాలేదు. ఆపైని పెరజాణలు అప్పచ్చెల్లెండ్రిద్దఱు పట్టి లాగుచుండగా కుర్రవాడు వలలో పడకపోవునా? ఆఅప్ప చ్చెండ్రను మాగుమ్మముదాటి రానియ్యను."

ఉత్సాహముతోడ గూడిన తీవ్రభాషణము యొక్కధ్వని దూరముగా నున్న నూతిదగ్గఱ పనిచేయు పదుచులు, తోడండ్రు పదుచు వ్యాపకములకు పరిశ్రమించుచుండ పుక్కిటిపురాణములు చెప్పుకొనుటలో లోకాపనిందలు వినుటకు

సాధారణముగా నేదో పనిఒకరు చెట్టి యక్కడకూడుతూ చేయుచుండురు. వారీ విధముగా మాటలాడిరి.

"అక్కా ! ఏమిటమ్మా ! యిటొడవ ? ఈరోజు, తరువాత రోజు రుకో" అని యొకరెండు యడిగిరి.

"ఏమి ? నీవు వినలేద ? ఆయ్యోవాశ్లీ ! ఆట్టయిన ఏమి వినాన్నన్న?" అని మఱి యొకరెండు బదులుచెప్పెను.

"చెప్పవమ్మా ! ఎవరో మంచిలను గుఱించి లోకులమాటలాకొను చున్నట్లు లున్నది."

"చెప్పేద నుండవమ్మా ! ఏదోయూరినుండి యిమధ్య హేముడని ఒకరేడు వచ్చి భవానీపురములో కాపురము చేయుచున్నాడు. ఎఱుగుదువా ? ఆతని పెండ్లాము మఱదలు ఉన్నాడు. విన్నావా ? ఆమఱదలు విధంతువ్వ. ఆవిధవపిల్ల శరచ్చంద్రుని వివాహమాడువట !"

"పుక్కిటి పురాణాలు చెప్పకు. నేనివి నమ్ముదనను కొన్నవా యేమిటి ? ఇంత చిత్రాలు ఉన్నవా ? విధవపిల్ల యేమిటి ? పెండ్లిచేసి కొనుట యేమిటి ? లేదు పుట్టించకు."

"లేకేమిటమ్మా ? గొప్పపండితులు విద్యాసాగరుల వారిని గుఱించి నీవు విన లేదు ? 'సీతావనవాస' మని ఆయన చేసిన పెద్దపుస్తకము మొన్ననే కాదటమ్మా నీవు చదివినావు; ఆవిద్యాసాగరులవారే మన హిందువులలో విధవలు తిరిగి వివాహము చేసికోవచ్చునని తీర్పు చేసినారు. ఆయనయే పురోహితులై కొన్ని వివాహములు చేయించినారు. అంకెదూర మెందుకు ? ఆయనకొడుకే విధవముండ్రను వివాహ మాడినాడు."

"అక్కా ! నిజమే నమ్మా ! నిజమే. విధవముండలకు వెదకి వెదకి మగలను సంపాదించి పెట్టునట్టి అవిద్యాసాగరుడు గొప్పపండితుడే; ఎలాగైన పత్రమున ముసలి ముండల కర్మ మేమిశాలింది ? వాండ్లకూడ పెండ్లిచేసికొని హాయిగ ఉండవచ్చును."

"ఉండకేమి ? ముదతలుపడిన ఆముదపుచెట్టు మీగాకు, ఆ కొన్నికోళ్ళకు తలకిపచ్చు పెండ్లికొడుకు లున్నపత్రమున వారు పెండ్లిచేసికో వచ్చును."

"సరే. ఆట్లయినయెడల శ్యామతల్లికి, భూమితల్లికి తిరిగి కల్యాణయోగము కలుగును కాబోలు! పాపము! ఆడిక్కుమాలిన ముండలు వైధవ్యబాధలు పడలేక, ఉపవాసములు చేయలేక నానాక్లేశములు పడుచున్నారు. ఎప్పుడో ఒకనాడు నోరు పట్టలేక ఒక చేదముక్క కొరికి, తినరానివస్తువులు తిని కక్కుర్తిపడి వైధవ్యపీడ మాన్పుకొనుచున్నారు. ఆకక్కుర్తి ఆక్కఱలేకుండా స్వేచ్ఛగా ఉండవచ్చును. ఆక్కయ్యా! నిజముగా విద్యాసాగరుడు వారి పాలిటి దేవుడైవచ్చి, వైధవ్య విమోచనముచేయించి, పెండ్లిచేయించి, పుణ్య స్త్రీలనుచేసి మగలతో కాపురా లేర్పఱుప వచ్చును."

"ఆలాగున నోటికి వచ్చినట్లు మాటాడకు. ఈనీమాటలు అవిధవవార్కు విన్న పక్షమున నీపని మట్టము చేయుగురు. శరత్తుమాట చెప్పనేల? అతడు తెలివిగలవాడు, ముందరికి రాదగినవాడు అని విన్నాము. మంచిపిల్లవాడని కూడ చెప్పుకొనుచున్నారు. ఇటువంటి ఆప్రతిష్టపెండ్లి చేసికొని అతడెందు కపకీర్తి పాలు కాదలచుకొన్నాడో"

"వలపు కొలుపులో బడినవారికి తెలివితేటలు చచ్చిపోవునని పెద్దలు చెప్పుదురు. వినలేదా! పాపమా చిన్నవాడు శరచ్చంద్రుడు ఆపడుచుముండ మాయలలో బడినాడు. ఆవలపు విషములాగున తలకెక్కినది. ఇక వానిపని చెల్లే"

"ఆవిధవ పిల్లకు వయస్సెంత?"

"పదహారని చెప్పుకొనుచున్నారు. ఆది యెట్లుగా బాగుగా ఈన్నది. మాయ వవ్వులు నవ్వుచు శరత్తును పలుకరించి బుట్టలో వేటుచున్నది. పానకాలు, మజ్జిగ తేటలు పంపునట. అందులో ఏనిమందులు కలుపుచున్నదో ఎవరెఱుగుదురు? పాపము శరచ్చంద్రుడేమి చేయగలడు? ఎంత చదువుకొన్నప్పటికి మగవాడు కదా! పెద్ద పెనుభూతములాగు ఆవిధవపిల్ల ఎదురఁ బడగానే ఈకుర్రపాడవ కట్టు లాగ కలడా? ఆతని మనసు చెడిపోయి దాని స్వాధీనమై పోయినాడు."

"ఆట్లయిన వారికి ఆదివఱకే స్నేహ ముండవలెను."

"వారిస్వగ్రామములో కలసి యున్నప్పుడు ఒకరినొకరు ఎఱుగుదురని ఆదివఱకే స్నేహమున్నదని చెప్పవలెనా? ఆక్కడ ఏమిజరిగినదో నాకు తెలియదు. విశ్వము తలక్రిందులు కానీ, వాళ్ళనుగుఱించి ఒక్క ఆబద్ధపుమాట చెప్పను. వారు కలకత్తాకు వచ్చినది మొదలుకొని ఏమి జరుగుచున్నదో అందఱకు తెలిసియున్నదే. శరత్తు ఆపిల్లను తీసికొని వెళ్ళి తనయింట్లో ఉంచుకొన్నాడు. దానిసే కాదు. దానిప్పను!

అప్పు చెనిమిటిని గూడ తన దగ్గఱనే పెట్టుకొన్నాడు. ఇందుచేతనే కాబోలు హేమాండు మనసులో అనుమాన మేదోతోచి వేఱే ఇల్లొకటి అద్దెకు పుచ్చుకొని పెండ్లామును మఱుదలను తీసికొని అక్కడకువెళ్ళి పోయినాడు. అమ్మా! నాతల్లీ, అవిలాస మేమని చెప్పను నీకు? కృష్ణమూర్తికోసము బెంగపెట్టుకొని ఎంతచిక్కిశల్యమైనదో నీవెఱుగుదువు కదా! ఆలాగే ఊరిలో లేనప్పుడు ఆవిధవపిల్ల బెంగటిల్లి సగమై పోయినదట. అప్పుడు పరగుపరగున శరత్తువెళ్ళి ప్రక్కను కూర్చుండి, బుజ్జగించి, రాత్రి పగలు వదలక ఓదార్చినాడు. ఆబ్బో! ఇది పెద్దచిత్రకథ. అక్కా! ఆంతకథ నేఁజెప్పఁగలనా? విద్యయను చిన్నది సుందరుఁడను చిన్నవాఁడు ఒకరి నొకరెంత మోహించినారో విన లేదా? వారు ఒకరినొకరు విడిచిపెట్టి ఉండలేక పోయినాగు. సుందరుఁడు కేలసారంగమ్ములోనుంచి విద్య పఱతెచ్చుకొన్నగదిలోకి చల్లగా వెళ్ళినాఁడు. ఆకథ ఇప్పుడు తిరిగి జరుగుచున్నది. ఈనాటి పడుచుపిల్లకాయ లంబాయి సుందరుఁడు చేసినటక్కరి తనము చక్కఁగా గుర్తెఱుగుదురు గనుక జాగ్రత్త."

ఈయపవాదము నూతిదగ్గఱనుండి దాసీజనము పనిచేయుచోటికి మెల్లమెల్లఁగా ప్రాకెను. ఆపనికత్తెలు కదిపిన లేసెపట్టులోని లేసెటీగలజాలె ఎడ తెఱపిలేక ఆఱుచుము పఱుచుము ఝుంకారముతోఁ జెప్పుకొనఁ బొచ్చిరి.

"అప్పా! నిజమేనా? ఆవిధవపిల్ల నిజముగా పెండ్లిచేసికొనునా?"

"అందులో నీకు సందేహ మెందుకు? ప్రధానమై పోయినది. ప్రయత్నమిదివఱకే యైనది. మఱుదలకు హేమాండు పెండ్లిపట్టలు కొన్నాఁడు. వగలు చేయించినాడు, నిజమా, నిజమాఅని మూలము తెలియఁగనే నీవనుకున్నావు."

"గొప్పవారియింట విధవవాళ్ళు పెండ్లి చేసికొనుట తప్పులేకపోతే పేదవాళ్ళ ఇంటిమండెలు గూడ నిశ్చయముగా పెండ్లి చేసికోవచ్చును."

"ఎలా చేసుకోగూడదు? ఆపల్లెపిల్లవాడు నీకు బజారులో కనఁబడినప్పుడు ఎన్నోసారులు నీపతినితో మాటలాడుచుండఁగా చూచినాను. వాఁడు దిట్టమైన విధవముండను చేసికో దలచుకుంటే వాడునీకు తగినవాఁడేనా?"

"నిర్భాగ్యురాలా! సిగ్గు, సిగ్గు; ఛీ అలాటిమాటలు నన్నానకు. నీసంగతి నాకు తెలియదనుకొన్నావా ఏమిటి? ఆ పడుచు హోమటి కీమధ్య భార్య చచ్చిపోయిందికద?

ఏలికలు, లవంగాలు అమ్ముకొనే ఆయన ఆయన కిల్లు చూచిపెట్టఁదగినవారు ఆస్తిను వండిపెట్టువారు ఎవరులేరు. ఏదోయేలికలు లవంగాలు కొనవలెనని వంకఁబెట్టి, నీవెన్ని మాట్లో ఆయనదుకాణమునకు వెళ్ళి, ఆరగంటనే పేదో గుసగుస లాడుచుండఁగా నేను చూడలేదా? ఇల్లుచక్కఁబెట్టుటకు నీలాటి దిట్టమైన పిడికాయంటిమండను ఆయన చేను కొంచెం భాగుండునను గాదు?"

"నీమొగముమండ! నిన్ను కాటిలోఁబెట్ట! పాడుముండా! పోలకు"

ఈమయొక్కతల్లి యప్పటికిని తాల్పుకారుగ్రామములోనే యుండెను. ఈ యువ నింద యామె చెవినిఁగూడ పడెను. పడగానే గ్రుడ్లనీళ్ళు గ్రక్కుకొని తనలోఁదానే విలపించి, ఆట్టి అప్రతిష్టకార్యము చేసి మల్లికవఁశమువకు మచ్చ లేపలదని భావకూఁతురను ఓఁచక జాబిట్లు వ్రాయించెను.

"కూఁతిరా! మీ తండ్రిగారు బ్రతికియున్నపర్యంతము తన విలేంతుపుత్రిక మంజుల వివాహము చేసికొనఁట కొప్పుకొనునా? నాతల్లీ! నీయమ్మ బ్రతికియున్నపర్యంతము ఈ యప్రతిష్టకార్యమున కామె సమ్మతించునా? సుధ ఎమియెఱుఁగును? ఆది చిన్నపిల్ల. తల్లివైనను దండ్రివైనను దానికి నీవేకదా చింతా! ఈ భూమిమీఁద దానిని కష్టముల పాలుచేయకు. ఆది విధవదియై పరువుమర్యాదలతో బ్రఁతుకకుండ దానికి పెద్దమచ్చ తెచ్చి పెట్టకు. దానిని గఁగలోదింఁకు దానిని మఱింత నిర్భాగ్యశాలిని చేయకు."

ఈవార్త వర్ధమాన పురమునకుఁ బ్రయాణము చేసెను. అక్కడ కాళి జబ్బుచేసి మంచమెక్కి భిక్తుపచారణలు చేయుచుండెను. ఆమె బింగుకిట్లు విచారముతో జాబు వ్రాసెను.

"మావారు మంచమెక్కినారు. నేను రాత్రి పగలు ఆయన మంచము వదలి పెట్టక యున్నాను. ముందు శీతకాలములో వెచ్చనిచోటగుటచే రాణిగంజికి, ఆయనను తీసుకొని వెళ్ళవలసిన దని వైద్యులు చెప్పుచున్నారు. మేమక్కడ ఒక యిల్లు తగుర్పు కొన్నాము. ఒక వారము దినములలో మేమక్కడికి పోవుచున్నాము. నే నెక్కడున్నప్పటికి నీకు సుధకు ప్రేమతో మేలు కోరుచుందును.

ఓసీ! బిందూ! సుధను గురించి కొన్ని చెడ్డవాసులు వినుచున్నాను. ఈ మాట లేమిటి? మచ్చలేని మన కుటుంబమునకు శాశ్వత డాగువేయఁ దఁచు కొన్నాఁడా?

బిందూ! నీవు తెలివి గలదానవు నీగుణము బంగారమువంటిది. మాతమ్ముడతడు పిచ్చివెధ్తిన పతుమున మీ యింటి నుండి వెళ్ళిగొట్టుడు ఆప్రతిష్టపనికి ఒప్పుకొనవద్దు. విధవపిల్లలతో వివాహము చేయువద్దు. మీరాటువంటి పెండ్లిచేసినపక్షమున నా ఆత్తవారి ఇంటిలోనివారు నా మొగ మింక చూడరు, మీకాళ్ళు మీకీకమీద కనబడ్డదు"

ఆ జాబులు బిందు తన భర్తకుఁ జూపి లోలోపల దుఃఖించెను. బిందు కదురహస్యముగా డాక్టరు దలచిన రహస్యము భేరీజిహ్వాగల యపవాదము లోకమంతటను వ్యాపింప జేసినది. పాపము! అమాయకురాలైన యామె చెల్లెలి పేరు ముంగట కీడ్చి తెచ్చి జనులు తిరస్కారము చేయ జొచ్చిరి.

శరచ్చంద్రుడు కోరిన కోరిక యేదో విధముగ పరిష్కరింపఁ బడుశక్తి విషయము నుధచెవిని బడితిరంగ నట్లు హేమాడుడును బిందు సర్వప్రయత్నములు చేసిరి. ఎన్నటికిని మనోనాథుఁడగుటకు వీలులేని మనుష్యునకు గాఢంపువలపు గలదని విశ్వాసమునకుఁ దెలుపుట, సంతోష శూన్యమైన యామె వ్యర్థజీవనమునం మతింత కష్టభాజనము చేయుట గాక యన్య ప్రయోజన మేమున్నది? ఏ యపనిందతో జనులామెపేరు కట్టి వాడుచున్నారో, యా యపనింద నామె శ్రవణ గోచరము చేయుట పలన నామె కుళ్ళి కుళ్ళి యేడ్చి కృశించిపోక మానునా?

కొంతకాలము వారు చేసిన ప్రయత్నము సాగినది. కాని పూర్తిగా దానిమీఁద యసాధ్యమయ్యెను. అనుమానములు లేని యమాయకురాలయ్యు సుధ గృహములో నేదో చిక్కు సంధించిన దనియు, గొప్పసమస్యయేదో తన యొప్పయొక్కయు, శీల యొక్కయు మనస్సుల నాక్రమించిన దనియు జాడకట్టెను. సుధ తన యప్పయొక్క విచార సూచకమైన మొగమును, మౌనభావమును పలుమారువిలోకించి, యాటులుండుటకుఁ గారణమేమని యడుగ దలచియు సాహసించి యడుగలేక పోయెను. మిత్రులనేకులుపచ్చి హేమని జూచి మాటలాడుటయు, సుదయకాలమందతఁడు పలుజాబులు వ్రాయుటయు, రాత్రి ప్రొద్దుపోవువరకు బిందుతోఁ గలసి యాలోచనలు జేయుటయు నామె కనిపెట్టెను. తన పేరు, శరచ్చంద్రుని పేరు పలుమారె త్తినతోడనే తమయంటి పనికత్తెతో పరగింట కంతు సెక్కువసేపు గుసగుసలాడుట యామెకు వినఁబడెను. వారమున కొక్కసారి వారియింటికిఁ బోవుచుండగలది భావగర్భితముగ సుధనుజూచి చిన్న నవ్వునవ్వి మనసుపట్టలేక యెట్టకేలకు స్వల్పకాలములోనే యింటి యజమానురాలవై యుండెఁగా కన్నుల చల్లగా నిన్ను

చూడఁగోరుచున్నానని పరిహాసమ్ముగాఁ బలికెను. రహస్యములు బయటఁబెట్టవద్దని తన కామాట చెప్పినవారెంతో యొట్టుపెట్టించుకొని చెప్పినను, చాకలిది శరచ్చంద్రుని యొక్కయు సుధయొక్కయు బట్టలుతికే యుదుకుటకు వేయమని తోరెను.

ఈయాఁడువాండ్ర యభిప్రాయ మేమైయుండును? వైకి వేర్ధమిచ్చుటట్టి దెప్పకు మాటలతో నొక వేద విరించుచున్నారని యన వచ్చునా? అట్లు వారుచేయుచురని సుధ భావింపలేదు. ఎలయున నామె యెవ్వరి మనసు నొప్పించి యెఱుఁగదు ఆంతకుమును పెవ్వరు మిక్కిలి వేదకురాలైన యాబిడ్డను కొట మాటలతో నొప్పింపలేదు. ఆట్లయిన నిటువంటి మాటల భావమేమై యుండును? ఆపలుకుల భావములు స్పష్టముగఁ దెలుపవలసినదని సుధ నొక్కి యడిగెను. కాని మంగలిది మౌనము వహించి నోరెత్తదయ్యె. చాకలిది మాత్రమిట్లనెను. "శరచ్చంద్రుడు గారు తిప్పక యాలస్యముగానో పెండలకడినో యెవరినో యొకరిని పెండ్లిచేసికొనక మానరు. వేదదానను గనుక ఆయింటి వాడుక నాకే యిప్పించవలసినదని యడిగినాను."

సుధ దానిమాటలలో యర్థార్థము గ్రహించినదో లేదో మన మూహింపఁ జాలము. అనుమానములు లేని యమాయక స్త్రీ, లొకప్పు డిటువంటి విషయములలో మన మూహింపఁ లేనంత దీర్ఘదృష్టిగలిగి లోతుగఁ బరిశీలించును. ఈచిత్రకథ యంతయు నామెకు మూలమట్టదెలియక పోయినను, చీఁకటితెఱలమయుగవ నిలిచి యావలిగట్టు తెలిసికొనుటకై గిజగిజ దన్నుకొనుచున్న స్త్రీబుద్ధికుశలత మార్గప్రదర్శియగు ప్రభా కిరణమును గనిపెట్టలేదని చెప్ప వలసుపడదు. అజాగ్రతగా నోట వెలువడు సామాన్యపు మాటల నామె యధికశ్రద్ధతోఁ చెవియొగ్గి వినఁ జొచ్చెను. సాధారణముగా నెవ్వరుగాని సరకుచేయని యల్పసూచనల సత్యంత జాగ్రతితో నామె గమనించుచు వచ్చెను. తన భవిష్యత్కాంక్షితిని, తన యదృష్టమును మఱుగుపఱుచుచున్న యూహాస్యాంధకారమునఁ బ్రవేశించి చూచుటకు, ఆమె స్త్రీస్వభావము భగీరథ ప్రయత్నము చేయఁజొచ్చెను. ఆమె యెవ్వరి నేప్రశ్న లడుగలేదు. ఏసమాచారమునకైఁ బ్రయత్నింపలేదు. కాని వెల వెల బాఱి చుండిన యామె మొగము, కన్నులలోని తళుకు నిళ్ళ్బడ్డమైన యామె యాలోచ నమును, హృదయగతమైన సంతోషమును వెల్లువుచ్చుచుండెను.

ఎట్టకేలకు యదార్థమంతయు తెలుసుకొమని యామెమనస్సు నెదుట మీటసెను. ఒకనాటి సాయంకాల మామె పండుకొన బోవుచుండఁగా నేలమీఁద యొక నలిగిన

కాగితము కనబడెను. అది యాపెంతీసి చూచెను. ఆందలి వ్రాత తన పినతల్లిదని యామె కనిపెట్టెను. అందు రహస్యము లుండునని యనుమానము తోచినందునను, తన పినతల్లి యేమిప్రాయునో చూడవలయునను కుతూహలము పొడముటచేతను, జాబు నాపి యాముదపు దీపముకడకుఁ దీసికొనిపోయెను. అది బిందుపేర వ్రాసినజాబు. బిందు చదువుకొని దానిని జాగ్రత్తగా బాటవైచెను. ఆజాబులోని సంగతులు చదువుకొన్న కొలఁది సుధయొక్క చేయివడఁకెను, గుండె కటకటఁ గొట్టుకొనెను. కాగితము చేతిలో నుండి నేలజారిపడెను. చేష్టలుతగ్గి కొయ్యబారి వెనుకకు పుటి తెడబడుచు కిట్టయ్య మంచముపైఁబడెను.

ఆట్టి సమయమున హిందూవితంతు వనుభవించు లజ్జాముఖములు మొగటి భావములై యామెమనసులో మొలకలెత్తెను. అంత మంచివాఁడు, అంతదయ గలవాఁడు, అంతచదువుకొన్నవాఁడు, అంత బుద్ధిమంతుఁడు గదా శరచ్చంద్రుఁడు. అట్టివాఁ డిటు వంటి యాప్రతిష్ఠకార్యము నేల తలపెట్టెనో? ఆమెను తనకిమ్మని యేల యడుగవలెనో? ఏల యాపెను శలుగుటలో నవమానపఱుచవలెను? తనగతి పినతల్లికిఁ దెలిసినది. శరత్తు తోఁబుట్టువులకుఁ దెలిసినది. ప్రపంచమంతకుఁ దెలిసినది. తనచుట్టములకు, జతకాఁ లకు నామె తన మొగమింక నేలాగునఁ జూపఁగలదు? అపవిత్రమై, యమంగళమైన విషయము తన చేతులో నుఱికినదన్న జ్ఞానము మిక్కిలిమాలిన లజ్జాభావము బాధ మనసును నావరించెను. తలగడవీఁదఁ మొగము పెట్టుకొని కన్నీరు వెలికిఁ గోఁకుండ నేడ్చెను.

నిశ్శబ్దమైన యాచీఁకటిరాత్రి యందు నిమిర లేక నిమిషమైన విశ్రాంతి లేక యామె మంచమువీఁద బడుకొనియుండి, బాధకరములైన తలంపు లామె హృదయమును తల్లడిలఁజేయఁదొడఁగెను. ఆమె పరాధీన సముద్రములో మునిగి పోయెను. తాను పలుమాఱులు చదివియున్న రామాయణ మహాకావ్యమందలి కథా నాయిక యగు జనక రాజనందనవలె భూదేవి రెండుపాయలుగాఁ బగిలి నూనవుల కిన్నులకుఁ దానెన్నఁడుఁ గనబడకుండ దన్ను నిజగర్భమునకుఁ దీసికొనిపోవు నట్లు చేయమని ధరణిని వేఁడుకొనెను. గంటలు గడచిపోయెను. అర్ధరాత్రిమందలి మహోగ్రకాంతారాకృతిమయముగా నన్నగిలి యుషఃకాలమందలి మంద మందమై తేఁటోఁకువగా మాఱిపోయెను. కాని సుధకు దుఃఖవిమోచనము కాలేదు. తెల్లవాఱగానే దగ్గఱిమిత్రులకు, దాపున నిరుగొరుగుల వారు వీరనేల, తన యత్తవారు మొగమాపెట్టు చూపఁగలరు?

ఉదయకాలమందలి యరుణారుణప్రభలు తోఁచిన తోడనే సుధ తన యప్ప మొగముఁ దేఱిపాఱి చూచుటకును, మేడమెట్లు దిగిపోయి యెప్పటియట్ల గృహకృత్యములు నెఱవేర్చుటకును భీతుపడినదియుంబోలె నప్పుడు చేయుకుండ తనమంచముదిగి, దొంగదానివలె లోపలికి వచ్చెను. వెళ్ళి యంట్లుతోమి, చెంబులు తళిచి, వాకిలియూడ్చి నీళ్ళుతోడి మనోవ్యధ మఱచుటకో యన నేదోపని చేయఁజొచ్చెను. తెలుపుతెఱచి సేవకుఁడు లోపలఁ బ్రవేశించినప్పుడామె యులికిపడి పడఁకెను. ప్రాయిలో నిప్పు వేయుట కామె వంటయింటిలోనికిఁ బోయినప్పుడు నిత్యము పాలు తెచ్చుగొల్లది వచ్చెను. ఆమెను జూచికూడ సుధ భీతుపడెను.

ఈ విధముగా దినములు నిశ్శబ్దమైన సంక్షోభముతోఁ గడచెను. గాఢమైన లజ్జాభావ మామెను దిగఁద్రొక్కఁజొచ్చెను. ఆమె లేతహృదయము మహాభారముచేత గ్రుంగిపోయెను. ఈ చిత్తక్షోభము చాటున, నీ మహాభీతియు మఱుమాటున నామె హృదయమున నాశయసిద్ధి రహస్యప్రభాతేళు మెఱయకపోయెనేనీసుధ స్త్రీస్వభావమునకు విరుద్ధలక్షణములు కలది యగును. ధీరస్వభావము గల శరచ్చంద్రుఁడు పిన్నవాడయ్యు ప్రపంచమంతయు నేకమై భిన్నాభిప్రాయముఁ బాపినను సరకు సేయక దయారసపూరితమైన హృదయముతో నామె యింటికి రాకపోయినను సుధనే తలంచుచు, వివాహము చేసికొనుట కామెనిమ్మని లెగించి యడిగినాఁడు కదా! ఈ తలంపు లామె మనస్సున మొంగలపడఁజొచ్చినప్పుడు యుపతీజన సహజమైన రహస్యానందమును గొంది కంపమొందఁజొచ్చెను. ఎడనెడ నది యపవిత్రమై యపరిశుద్ధమైన యానందమని తలంచెను. పవనవోస్నేహభాజనమైన యా యువతి హృదయమందలి యంధకారావకాశము లెల్ల మహాశౌర్య ప్రభలచేత దీపితంబులు కాకపోయిన పక్షమున నామె మానసాంగణకంటక సతీతమో యుద్ధమమోయైన జంతువై యుండవలయును.

ఒకనాఁడు మధ్యాహ్నము వేళ సుధ తండ్రికొను గడిలోనికిఁ బోయెను. అప్పుడు సుధచేతిలో నొకపుస్తకముదాల్చి చదువుచు, నివాహములోఁ గూర్చుండెను. అక్కను జూడఁగానే సుధ పుస్తకము మూసివైచెను.

"అమ్మాయి! నీవు చదువుచున్న పుస్తకమేమిటి?" అని తెలిసికొన వలయునను కుతూహలముతో వ్రేఁ బడిగెను.

"ఇది బంకించంద్రదటర్జీ చేసినపుస్తకము" అని సుధ సిగ్గవగాన్నలు పంచి ప్రత్యుత్తర మిచ్చెను.

"ఆ పుస్తకము చేరేమిటి?"

"డీలిషేరు, విషపుస్తకము."

ఆనవుడు బింబు కోపదృష్టితో ఎంచి కొంచెము కిరస్కారముతో "ఆ పుస్తకము నాచేతికిమ్ము. అది చదువవద్దమ్మాయి!" అని మందలించెను.

సుధ పుస్తక మప్పచేతికిచ్చి "ఎది నచువగూడని చెడ్డపుస్తకమో యేమిటప్పా!" అని మెల్లగా నడిగెను.

"సుధా! చెడ్డదికాదు, బంగాళీభాషలో నిది ప్రథమశ్రేణి చిత్రవచన కావ్యము. నీవు చిన్నదానవు. ఇపుడే యిది చదువగూడదు."

"అప్పా! పోనీ, దానికథ సంగ్రహముగా జెప్పు. కథ యెట్లు పరిణమింపుమో తెలిసికోవలెనని కుతూహలపడు చున్నాను."

"కథచిన్నదే. ఒక బాలవితంతువు చిత్రకావ్యములోని కథానాయకుని వివాహమాడును. కాని పెండ్లిచేసికొని యామె సుఖపడలేదు. బహుకష్టముల ననుభవించి తుదకు విషము తిని చచ్చినది."

ఈ మాటలు వినగానే సుధ మొగము వెలవెలబోయెను. వెంటనే మాఱు మాటాడక యామెగది విడిచి యావలకుఁ బోయెను.

పదమూడవ ప్రకరణము

దీపాలమావాస్య

హిందూదేశము చిత్రము లగుపండుగులకుఁ ప్రసిద్ధి కెక్కినది. అవి యెన్నైనగాని. అందు దీపాలమావాస్యవలె మిక్కిలి చిత్రమైనదియు మనస్సునకు నచ్చునదియు మఱి

యొకపండుగ లేదు. ఆది దీపపూజలు జరుగు మాసమున నవంగా నాశ్వయుజమాసమున నమావాస్యనాటి రాత్రి జరుగును. పల్లెయనక, పట్టణమనక, కుగ్రామమనక, గొప్ప యూరనక దేశమందంతట ప్రతిగృహమందు దీపములు వెలిగింతురు. మహానందముతో భాణసంచా కాల్తురు. ఆ దీపముల యొక్కయు, బాణసంచయొక్కయు దేదీప్యమాన కాంతులముందట నమావాస్యనాటి కాఱుచీకటులు పటాపంచలై పోవును. ఆకాశము నందలి నక్షత్రములు భూమిమీది దీపకాంతులమందట మినుకుమినుకుమనుచు వెలవెలబాయును. భాగ్యవంతుల భవనములు బహుదీపపంక్తులతో నలంకరింపబడును. నిరుపేదయైన స్త్రీసైతము తాను చెమటోడ్చి సంపాదించుకొన్న యొకటిరెండు డబ్బులు వ్యయముచేసి చముగ్గులు పసుపుకుంకుమలు మందటి నొక్కదీపమైన వెలిగించును.

ఈ పండుగనాటి రాత్రి కిలక్షానగరి మెప్పటియట్లే ప్రభాభాసమానమయ్యెను. ధనవంతులు పుణ్యము నిమిత్తమై దానపూర్వకముగా గనక వస్త్రము గురిపించిరి. ఘన కార్యములు చేయ సమకట్టియున్న చాకచక్యము రవంతయు నడుగి పోయిన తిరువాత శేలమీద కలకిందుగా గూలుసెట్టి యుత్సాహ పూరిత యువజనంబులవలెనే పేక బువ్వలు నక్షత్రకుండల మాటి పెటుక్కున ప్రేలి క్రిందం బడజొచ్చెను. బొటులు, నేలటపాకాయలు పెళేలున వ్రేల గొప్పధ్వని చేసి యిరాటి యుసిక యువకవిజనం బులవలెం బేరు లేక యదృశ్యమయ్యెను. లంకాపురులు మహోజ్వలములగు వగ్నిచక్ర ములవలె గిర్రునదిరిగి కొంతనడికిం దమ చేతనుండ గొల్పడ కొయ్యమక్కలు మాత్రమే మిగిలెను. వీధులలోను, వాకిళ్ళలోను, డాబాలమీదను పిల్లలు గుంపులు గుంపులుగా గూడి మెరమతాబులు, పచ్చమతాబులు కాల్చి సంతోషించిరి. ఎండిన జనపకర్రమోపు లంటించి కొందఱు పెద్దపెద్ద కెరటిమంటలు వేసిరి.

శరచ్చంద్రుడు వెలయుచున్న దీపములను, మతాబులు మొదలగు బాణసంచలను జూడఁ జెవులు దిబ్బడివేయునట్లు బ్రేలుచున్న నేలటపాకాయల చప్పుడు, పేలుచున్న పేకబువ్వలచప్పుడు వినక్కప్రతిగృహమందు జనులచేతి నాటిరాత్రి విధిగా బూజింపబడిన కాళికావిగ్రహమును సరకు చేయక, యిల్లు వెడలిపోయెను. చప్పుడుకాకుండ నడుగు లిడుచు, గుండె కదదడఁ గొట్టుకొన నరిడు హేమాని బసఁజేరువఱకు భవానీపురమునందలి సందుగొందులం బడి విసవిసనడిచిపోయెను. ఆనుకొన్న ప్రకారము లింటి వచ్చి తన నిమిత్తము వీధిలో నిరీక్షించు చుండువని యరిడు తలంచెను. కాని హేముఁడే వచ్చి

యతనిరాకకెదురు చూచుచుండెను. అతడు శరచ్చంద్రుని చేయిపట్టుకొని వెలుపలి గది లోనికి దీసికొనిపోయెను. పాపమీ చిన్నవాడితలిదండ్రులవెంటఁ బడి ఎంచుకొని కొండంత యాసయుఁ, గ్రుంగఁదీయుభయము హృదయమును మల్లడిఁగొన గ్రుడ్డివాఁడువలె నాటు పోవుచున్నది చూడలేక లోపలఁ బ్రవేశించెను.

హేముఁడు దీప మెగసనఁదోసి యిట్లనియె: "శరచ్చంద్రుఁడా! నీవు చెప్పినమాటలు నాభార్య నాతోఁ జెప్పినది."

ఆవనకెట్లో మాటలాడుటకు ధైర్యము తెచ్చుకొని శరచ్చంద్రుఁ డిట్లనెను "నేనతిసాహసముఁ జేసి యింటికిఁ గా, నీసుంచితివమువాఁ నను, నీవు నాయందుఁ గల విశ్వాసమునకు దగినట్లునేను ప్రవర్తింప లేదని నీవెంచిన పక్షమునఁగాని, నీవు చిన్న వాఁటనుండియు నన్ను మిక్కిలి ప్రేమతో నాదరించితివి. గావున నాసాహసమును నీవు మన్నింపుము"

"అభ్యాయి! శరచ్చంద్రుఁడ! నీవు చేసినదస్యలేదు. నేను మన్నింపవలసినది లేదు. లోకులంతయు నిన్ను నందింపనీ, నాకు నీయెడఁగల గౌరవప్రేమలు మాత్రము చెదక యథాప్రకారముగానే యుండును."

ఆమాటల కుత్తర మిచ్చుటకు శరచ్చంద్రునికి మాటరాలేదుగాని యాతని కన్నులు వాగ్రూపముగాని కృతజ్ఞతను దెలుపుచుండెను. అది హేముఁడు చూచి మఱల సంభాషణము మొదలు పెట్టెను.

"మీరు చిన్నపిల్లలైన నాటనుండియు నిన్ను నాభార్యయు సోదరునివలెఁ జూచుచువచ్చినది. ఇకమందుఁగూడ నామె నీయెడ వెనుకటిప్రేమ చూపకమానదు. నీవు మమ్మడిగినదానికి మాకు నీపైఁగోపములేదు. ఎప్పటిగౌరవమే కలదు. ఈ విషయమున నీకుఁగల దయకు, ధైర్యమునకు, నిన్ను మేము గౌరవించుచున్నాము.

"నీదయకు, చిందు చూపినదయకు నేనాజన్మాంతము కృతజ్ఞుడనైయుండెదను" అని శరచ్చంద్రుడు పలికెను. హేముఁడు మనోరథసిద్ధి నూచింపని వ్యవహారసరళిలో మాటలాడుచున్నాడని శరచ్చంద్రుఁడు గ్రహించి దిగులుపడి జొచ్చెను.

అప్పుడు హేము డిట్లనియె "ఈవిషయమై మున్ను నీకుఁగలుగుచున్న సంగతి సందర్భములు చక్కగా విచారించితివా? తొణఁకుబెణఁకులైన మోహావేశమున నీవు పలుకుట లేదుకద?"

"హేముఁడా! నామాటవిను. నేను మిమ్ముడుగకముందే చాలకాలము మిక్కిలి జాగ్రత్తగా అవిషయమై విచారించితిని. నేను మిక్కిలి చక్కగాఁ బనిచేసితినని నాయభిప్రాయము"

"నీవునాకంటె నెక్కువ చదువుకొన్నావు. శరచ్చంద్రుఁడా! అయినప్పటికి నాకన్న వయసులో నీవు చిన్నవాఁడివు. ఒకటి రెండు విషయములు నీకుఁ దోచక పోవచ్చును. అటువంటివి నన్నుఁ జెప్పనీ. నీవు చేసికొందలఁచుకొన్న వివాహము పూర్వాచారపరాయణుల కందటి కసహ్యము."

"మూఢవిశ్వాసముచేత దురభిప్రాయము పెట్టుకొని గ్రుడ్డివారివలె సన్మార్గముఁ గానక మాటలాడువారి యభిప్రాయములను నేను లెక్కచేయను. మనసులో నేవిధమైన బాధపడక, ఇటువంటి సందల నే నిదివరకే భరించినాను. యావజ్జీవసుఖము నిమిత్త మిటు వంటిసందలను నే నవలీలగా భరింపఁగలను."

"శరచ్చంద్రుఁడా! దీనికి నిన్ను వెలివేయుదురని యెఱుఁగుదువా?"

"మన పూర్వాచార పరాయణులు కాపలెనంటే వెలివేయుదురయ్యా"

"మిక్కిలి పగవుఁబ్రతిష్ఠలు గల నీకుటుంబమున కిది కళంక మగునని యెఱుఁగుదువా?"

"హేముఁడా! ఇది పాపకార్యము కాదు కాఁబట్టి కళంకముగాదు. ఇది యపవిత్రమైన పాపకార్యమని నీకుఁ దోఁచినయెడల మానివేయ వలసినదని చెప్పు. నీమాట ధర్మశాస్త్రముగా నేను శిరసావహించెదను."

"వితంతువు పునర్వివాహము నేనికొనుటలో దోషమెంతమాత్రములేదు. మన సనాతనధర్మశాస్త్రములు, మన యాచారములు సమ్మతించినదే యిది. ఇటీవల నేటి కాలమునే ఆది చేయఁగూడదని జనులకు దాని విషయమై వ్యతిరేకాభిప్రాయము కలిగినది.

"దానిసంగతి అంటే అయినపట్టున, తప్పలేనిదియు తప్పక మేలు కలిగించు నదియు నైన యీఘనకార్యమును మన మీమాత్రమునకు బిచ్చియభిప్రాయములకే మాన వలసినవాఁడవా? ఏఁబడితేఁ దర్లక్రిందట సముద్రమిదాటి వెళ్ళకూడదని మన పెద్ద లంగటభిప్రాయపడినారు. కాని యీదినములలో పందలకొలఁది యూడువాండ్రు మగ

వాండ్రు ఓడ్రదేశమునకు, బర్మాకు, చెన్నపట్టణమునకు. సింహళమునకుఁ బతివారము సముద్రముమీఁద బొగయోడలెక్కి వెళ్ళుచున్నారు. దీని వేళే యభివృద్ధి; మార్పు బొత్తిగా లేకపోవుటచేత చైతన్యరహితమై జాతినాశము నొందును."

"శరచ్చంద్రుఁడా! నీవు మంచిబుద్ధిమంతుఁడవు. చక్కనియాలోచన గలవాఁడవు. నీను; తవిషయమునంతయు మర్మము లేకుండ నీ యెదుట విప్పిచెప్పెదను. మనస్వభావమొకప్పు డాకస్మికముగా వస్తుతోత్సాహపూరితమై యుండును. అది యాపజ్జీవము వెనుకటి బలిమి గలిగి స్థిరముగా నుండదు. యౌవనప్రారంభమునకు సహజమైన యనురాగాతిశయముతోడను గాఢదయతోడను నీవు సుధను పలుమఱుంటివని నే నెఱుఁగుదును. వయసుమీఱిన కొలఁదివలపు వేఁడున్నంత దృఢముగా నుండకపోవచ్చును. ఇది అసంభవముకాదు. నామాటకిడ్డముకాకు. నేను చెప్పుదలఁచుకొన్న దేదో తెలిసుట్లు చెప్పనియ్యి. సావధానముగావిను. సుధపై నీకు నిజమైన గాఢానురాగము కలదా లేదా యని సందేహించెదు. అయివప్పటికే వేఁడుఁబ్రాయపు వేపు సన్నగిల్లఁజేసెను. తొందరపడి చేసినకార్యము యావజ్జీవము దుఃఖహేతువు కాఁబట్టును. నిన్ను వెలివేయుదురు. ప్రాతపద్ధతివారు నీకుటుంబముతో సంబంధబాంధవ్యములు మానుకొందురు. నీతోఁబుట్టువులు లం దొరకరు. పదిమంది చుట్టాలుకలసి హసించుచోటికి నీకొడకులను జేర్చరు. గడచిన తనములో తొందరపడి సామాన్యకార్యముచేసి యుండకపోయిన పక్షమునను, మిక్కిలి నాప్తులైన ప్రియమిత్రుల మితోపడిమలువిని యుండిన పక్షమునను, జీవితముయొక్క యవసానదశయందు బంధువైరము, బహుదుఃఖము కలుగఁబట్టు మాటు పరిశీలసుఖము, విశ్రాంతి కలిగి యుండదనియు, నీ పిల్లపుపుత్రులు బహిష్కరింపఁబడి నిరాదరింపఁబడక, కావలసినవారిచే గౌరవింపఁబడి యాదరింపఁ బడుదురనియు ముసలితనములో నీవు వ్యర్థమైన పశ్చాత్తాపము నొందవచ్చును. చిన్నవాఁడవైనను నీవు స్వతంత్రముగా నెల్లవిషయములు, లెలిసికొనుటకుఁ దగినయీడు గలవాఁడవు. కలకత్తాలో నసేకకాయస్థగృహములలో సుధను మించిన చక్కనిపిల్ల లెందరో యున్నారు. నీవంటియల్లుఁడు దొరకినప్పుడు కన్నులు నడ్డికొని స్వీకరించని మామగారు కాఁదుస్తులలో లేఁడు. ఇదమిద్ధమని నిర్ణయించుటకు ముందు లెస్సగా నాలోచించు. తొందరపడకు. చిరకాలము బ్రతుకఁదలచిన వాఁడవు. ముందుమాట గట్టిగానాలోచించుకో. పడుచుతనముందు వివేకముతో వర్తించి ముసలితనమునకై సుఖము మూటకట్టి దాచికొనుము"

ఆమాటలన్నియు శరచ్చంద్రుఁడు ఖాతరుతో నాలకించి మెల్లగా నిట్లు బదులు పలికెను. "మేనమామఁడా! నన్ను నమ్ము. ఆకస్మికముగా వివాహముచేసే గాని, గ్రుడ్డివలపు

చేతఁగాని నీ వ్యాపారములో దిగలేదని ముమ్మాటికి వమ్ముము. నాజీవయాత్రలో సుఖపడఁ గోరుచున్నానుగాని పోనాడఁ దలఁచుకొనలేదు. వార్ధక్యమందు నాతుఁగలుగఁ బోవు పశ్చాత్తాపమును గూర్చియు నీవు చెప్పినావు. నలుప్రక్కలఁ బరికించి యోగ్యపాత్రి చూడుము. మనజాతిలో గౌరవపాత్రములైన ప్రముఖులెందఱున్నారో? చిన్నతనమందు ధైర్యముతోడిసి గౌరవముతోడిసి నమ్మినట్లు లాచరించి వార్ధక్యమున వగచి పశ్చాత్తాపము నొందినవాఁడొక్కఁడైన వారిలోఁ గలఁడా? హింసాదేశములో సత్యములైన మత ధర్మములు బోధించినందుకు బహిష్కరింపఁబడినవారు పలువురు గలరు. ప్రతిష్ఠ, పాండిత్యము, మహాధికారము, గొప్పపదవి, మొదలగునవి సంపాదించుటకై ప్రయాసపు ఖండనము నకు వెళ్ళినవారనేకులు గలరు. సంఘసంస్కరణము ప్రారంభించి తమ గృహములయందు, తమ కుటుంబములయందు దానిం బ్రవేశపెట్టి కార్యశూరులై ఘనకీర్తి గాంచిన వారనే కులు గలరు. ప్రశస్తమైన సంఘజీవనమునం సంస్థాపించిన యీ మహోత్సవములో నొక్కఁడైన బాల్యకాలమునఁ దానుఁ జూపిన ధైర్యసాహసములకు వగచి పశ్చాత్తాపము నొంది బాధపడినవాఁడు గలఁడా? వెలివేయఁబడినందుకు విచారించినవాని నొక్కనిని నేలు మడిచి చూపఁగలవా? ఓహిప్పుఁ మన కొక్కఁడంటి భయము లేదు. మనుపటి బాధ లిప్పుడుండుటకు వీలేలేదు ఇప్పుడు బహిష్కరింపఁబడిన వానికి ధర్మకార్యములు నిమిత్తమై బాధలు పడిలిగదా ఇదే చాలునని సంతోషించుటకైన నవకాశము లేదు. తువాకిమందుఁ గనిపెట్టిన తరువాత, అమ్మలు విండ్లు మూలఁబడినట్లే పూర్వాచార పరాయణులచేత గొప్ప యాయుధమైన బహిష్కార మిప్పుడు మూలఁబడి త్రుప్పు పట్టుచున్నది. యూరోపుఖండములో విద్యనేర్పుటకుఁబంపని గొప్పకుటుంబము కలతక్కాలో నేటికాలమున నొక్కటైనలేదు. వారిని వెలివేయువాఁడెవడు? దేశమందున్న ముఖ్య వర్ణములను బుద్ధిమంతులను వెలివేసినపక్షమున సంఘములో నిఁక యోగ్యులెవ్వరు, తెలివి లేటలు మిగులనేమిగలవు? మనల నడిపించువారు మనకు విద్య నేర్పువారు, మనకై శాస్త్రములు పఱువారు, సంఘ సంస్కరణమునకై పాటుపడువారు, రాజకీయ విషయ ములలో మనయభివృద్ధికై పోరాడువారు హింసా సంఘములలోనుండి బహిష్కరింపఁ బడనగినవారే యగుదురా? ఇంతెందుకు? హేమచంద్రుఁడా! వీరెవ్వరుగదా? ఎవరిపరిశ్రమ మనజాతి పురోభివృద్ధికి మూలాధారమో యభివృద్ధిమార్గమున నడిచుసపుడు మనకెవ్వరి బుద్ధివ్యవసాయము మార్గదర్శియై మనకు బ్రోత్సాహము కలిగించి, మనచేఁగూడి ధీరకార్యములు చేయించునో అసహోత్సాహులందఱు, ఆ సాయకులందరు వారే. మహోన్నతుఁడైన విద్యాసాగరుఁడు, మనీషావంతుఁడైన మధుసూధనదత్తు, మహోత్సాహి భూరితుఁడైన

కేశవచంద్రసేనుడు, దేశాభిమాని యగు నరేంద్రనాథ బెనర్జీ మున్నగువారిని మనవారి దినములలో, వేగునకు మాత్రము వెలివేసినారు. ఈ నాయకులను దలఁచుకొనకుండ పింపుసంఘమునుమాట లెవ్వరు తలఁచుకొందురు? ఈ నాటి హిందువులలో మిక్కిలి గొప్పవారుగా శ్లోకులుగా పేరొందిన వీరిలో నొక్కరి గర్వింపని హిందువుఁ డెవఁడున్నాఁడు? నా పిచ్చిమాటలు పాటింపక మన్నింపుము. ఈ సంబంధములో నన్నుతుల్యులైన యీ మహాత్ముల నామధేయములఁ బేరుకొన్నందుకు నన్ను క్షమింపుము. నేను నవనాగరకుఁడనుగాను. నాయకుఁడనుగాను, పేదవిద్యార్థిని. స్వసౌఖ్యమునఁ జూచికొనునట్టి యార్యులాధపరాయణుఁడను కాని యీదినములలో వెలివేయుట పిచ్చిప్రయత్నమని మాత్రము చెప్పఁదలచుకొన్నాఁడను. అధర్మము కానిదియు, అగౌరవము కానిదియు నైన కార్యమొకటి చిన్నతినమందుఁ జేసినందుకుఁ జెడిపోయిన వాఁడెవఁడును లేఁడు."

"నీవు మిక్కిలి సమర్థతతో లెస్సగా వాదించినావు. నీవు తొంగుపడలేవనుట గ్రుడ్డివలపువనకుఁ బిక్కి పరవశుఁడవై పరిచేయులేదనియు నీ నిక్కితాత్పర్యమును నే, సంయుక్తసంతసించు చున్నాను. నామాట వినుము. స్వయం కృతాపరాధములచేతనున్న సాహసములచేతను మన దుఃఖములను మనమే తెచ్చిపెట్టుకొందుము గాని లోకము మనకు దుఃఖము తెచ్చి పెట్టజాలదు."

"హేముడా! నే నాలోచించఁ గలిగినంత నెమ్మదిగా నాలోచించి చూడఁగాఁ దేలిన ప్యవసాన మేమనఁగా, నేను దుర్దృష్టములు తెచ్చుటకుఁ బ్రయత్నించుట లేదు. సౌఖ్య సంపాదనమునకే నేను ప్రయత్నించు చుంటిని. ఆమును నే నెనేక దినములు, అనేక మాసములు పరిశీలించి చూచితిని. ఆమె నాయెడ నాచేసిన పత్యమున నన్నుం దలఁచుకంటె నెక్కువ ధన్యురాలు లేదు. ఆమె యుదాత్తత్వమును బట్టియు, విశ్వాసమును బట్టియు, ఆమె నిర్భయత్వమును బట్టియు, భక్తిని బట్టియు, ఆమె సత్యాసక్తిని బట్టియు, పవిత్ర చరిత్రమును బట్టియు, నే నామె వలపు నిలిపితిని. ఎనిమిది హృదయములు ఎనిమిది శరీరములు తిరుగుచున్నయిచ్చి యామె యనుగ్రహించునో ఆతనిని భగవంతుఁడు సైతము గ్రహించును. హేముఁడా! నేనెంతో నెమ్మదిగాను మోహావేశ శూన్యముగాను మాటాడుచున్నాను. ఈ యంతసాహసములనుండియు నాహృదయమును బ్రబలుచేసి తలఁచుకొన్నప్పుడెల్ల నాకు చిత్తచాంచల్యాదివికార భావములను నేర్పకు నాయనస్సు చెంతకు రానియ్యలేదు.

కాని యొక్కమాట మాత్రము చెప్పెదను. ఏమనఁగా ఈవిషయములో నామనోరథము భిన్నమై నాయాశ లడుగంటె నేని నాప్రయత్నములు వ్యర్థములు. నాజీవనము నిష్ప్రయోజనము. నేనెందుకు బనికిరాను. నేనింకఁ బ్రయత్నింప వలసిన విషయమే యుండదు. సంతోషగృహితమై పరమార్థశూన్యమైన యీబ్రతుకు నేనేమిచూచికొని బ్రతుకుదును?"

"శరచ్చంద్రుఁడా! సిగ్గు సిగ్గు! ఆలాగనబోకు. దేవామనోదార్ఢ్యములు గల నీవంటి పడుచువాఁడు తాను వలచినకన్య తనకుఁ జిక్కలేదని జీవితపథమార్గములను భ్రష్టములు చేసికొని, ప్రయత్నములు భిన్నములు చేసికొని పాడుగుట భావ్యమా? నుగ్ధ నీకు చేజిక్కి నదికాదని ఆటువంటిమేధను ఆటువంటిశక్తిని, వ్యర్థము చేసికొని యావజ్జీవము సేయఁ దలఁచిన మహాకార్యము లన్నిటిని మానుకొని ఆళులమధ్యఁ బ్రొక్కికొని చెడిపోవచ్చునా?"

"హేమాఁడా! నీనిశ్చయ మిదా? ఎంతదృఢమైన హృదయమైతిని, జీవయాత్రలోఁ దనకుఁ జేదోడు వాదోడుగా నుండి కాపాడుటకుఁ బ్రాణసఖియ మనఁ జొంచునన్న మాట నీవు మఱిచితివి. ఆళీమాదనే మనుష్యుఁడు బ్రతుకు చుండును గాని బానిసవలె నిరర్థకముగా పనిచేయఁడు. నీవిదివఱకే ఎదోఫక్కిగా నిశ్చయించుకొన్న పక్షమున నావాదము వ్యర్థము. అంచుచేత నీకును బింగుమను నేను చేసిన యపరాధము మఱచి పొమ్ము. చేయఁబోలేనని నేనేయపరాధమును జేయలేదు. గానువ నాతెలివి తక్కువను మన్నింపుము. మనయూరిలో నేను చిన్న పిల్లవాఁడ నైనప్పటినుండి నామీఁద నీవు చూపుచువచ్చిన యాప్రేమతో నే నన్నప్పుడప్పుడు తిలఁచుకొనుము."

అని శరచ్చంద్రుఁడు బాష్పబిందువులు వెడలుచున్న తనకన్నులు వాని కగపడకుండ జేయుటకై తన మొగమావలకుఁ ద్రిప్పికొనెను. హేమాఁడు మెల్లగా తనపై జేయి వైచి యిట్లనియె. "నీమనస్సునకు నొప్పి కలిగించితినేని నన్ను క్షమింపుము. నీవు తొందరపడి క్షణధంగురమైన మనోవికారముచేత నిటుల చెయ్యుమంటివేమో కినుగొనుట సుఖము నీకుఁ గూడ జేయుమే యని తలంచితిని. నీవు సంపూర్ణముగా నాలోచించి, యిది మంచిదేయని తలంచిన పక్షమున నీధైర్యమునకు నేను మెచ్చుకొనుచున్నాను. నీదయకుఁ జేనాశ్చర్యపడుచున్నాను. నీవివాహమును నేను హృదయపూర్వకముగ నంగీకరించుచున్నాను. నాభార్యతనకీవిషయ మంగీకారమే యని తనకోటితో తా నే నీతోస్వయముగా బిప్పటికై మేడమీఁద నీళోసము కనిపెట్టుకొని యున్నది. ఆపారకనుణా

సముద్రుడను భగవంతుడు పాపమునందభాగ్యశాలగునుద్ధయొక్క జీవనమునకు సంతోషము, సౌఖ్యము ప్రసాదించి యనుగ్రహింపఁ దలచుకొన్నపుడు నాభార్యయు నేను దానికడ్డముగా నిలిచి చెడగొట్టుదుమా? పరమేశ్వరుడు నిశ్చింతపామర్చి నిరవధి రానందమిచ్చి రక్షించుగాక!"

ఆమాటలకు శరచ్చంద్రుడు ప్రత్యుత్తరము చెప్పలేకపోయెను. శరచ్చంద్రుఁ డంత వరకుఁ బిగబట్టి యుంచిన బాష్పబిందువులు హేమునిచేత అపహరింపబడినెను. హేముఁడు మాటాడుమాటాడక మేడమీఁదకు వెళ్ళుమని చేతితో సంజ్ఞచేసెను.

బిందు మేడమీఁద నాముదముదీపము పెట్టి నేలఁ జూపుచేసికొని కూర్చుండెను. అప్పుడు శరచ్చంద్రుఁడు కలతపడిన మనస్సుతో, సిగ్గుతోచెడు మొగముతో నాపై కడకుఁ బోయెను. తన కృతజ్ఞతను గౌరవమును దెలియజేయుటకై యతఁడు బిందు పాదములకు నమస్కరించెను.

"అంధకార బంధురమగు నాజీవనమునీఁద నూర్యప్రభవమ్మితివి. ఇందుకు నేను నీ కేమిప్రత్యుపకారముఁ జేయగలను, బిందూ!"

మన దేశములో స్త్రీలు లోఁబుట్టువుల భర్తలగు బావలను, పుట్టఁదులను హాస్యముచేయునట్టి యాచారము కలదు గావున బిందు శరచ్చంద్రుఁడు తన చెల్లెలికి మగఁడై, తనకు మఱఁదియైనట్లే భావనచేసి యిట్లు పరిహాసోక్తులు పలికెను. "ఆబ్బాయీ! శరచ్చంద్రుఁడు! నాలోకరాకు; నాపాదములకు నమస్కరింపవద్దు. ఈవిధముగా బతిమాలుకొని అనుగ్రహము సంపాదించుకోవలసినవారు నేనే యున్నారు. నేను కాను"

శరచ్చంద్రుఁడు సంతోషపారవశ్యమునుండి తెలివిఁ దెచ్చుకొని కృతజ్ఞతా సూచకముగా మరల నిట్లనియె. "నీవు నాపక్షముఁ బూని నీమగనితో వాదము చేసినావు. ఈ కార్యమున కతనిసమ్మతి పుచ్చుకొన్నావు. యావజ్జీవ సుఖప్రదానము చేసినందుకు, నేను నీఋణ మేలాగునఁ దీర్చుకొనఁ గలను?"

"మాసమ్మతి యెందుకు నాయనా! పెండ్లికొడుకు తానే మనసిచ్చి ముందుగా పెండ్లికూతురిని వరించినాఁడు. పెండ్లికూతురు పెండ్లికొడుకుమీఁద దన కటాక్షమిది స్థిరకే సమ్మతించినది. మధ్య సమ్మతించుటకు మానటకు మే మెవరము?"

"బిందూ! నీమాటిపోటిమాట లొక్కనిమిషము కట్టిపెట్టు. ఇందుకు సమ్మతించితిని మనఃపూర్వకముగా జెప్పి మా యిద్దరిని దీవించవమ్మా! ఈ భూలోకములో అన్ని విషయములకంటె నీదీవన నే నెక్కువగా భావించుకొందును! సుధ ఇప్పటికిని చిన్నపిల్లే కదా? అప్పగారు పెలవీయకుండ ఆమె యేలాగున సమ్మతింపగలదు?"

"ఆది ఇప్పుడు చిన్నపిల్ల కాదు. చిన్నైదైనను ఈ విషయములు మాకంటె దానికి బాగుగా దెలుసును. ఆమ్మయ్య! అదెక్కడి! చిత్రవిచిత్ర గ్రంథాలు చదువుకోగలదు. పలపులు పిలపులు దానికెంచక్కగా తెలియును."

"వేళాకోళము కట్టిపెట్టి కొంచెము నీపు వ్యవహారకరిగా మాట్లాడవమ్మా ! నీకు దండముపెట్టెదను"

"నిన్నీలాగున బతిమాలుకోవలెనయ్యా! మీ యాబిడ కోప పడగలదు. నా చెల్లెలికి కోపము తెప్పించుట నా కిష్టములేదు. ఆమె వ్యవహారములలో జోక్యము కలుగఁ జేసి కొని పెత్తనము వహించుట అంతకంటె ఇష్టములేదు."

"నే నోడిపోయినా నమ్మా! ఈ యుత్కృష్టసమయమున మీ సలహా పుచ్చికొని వ్యవహారము పరిష్కరించుకోవలె ననికొన్నాను. చేడేమో కాని నీవిత్త కఠినముగా నున్నావు! ఎంతబతిమాలుకొన్నను పెత్తనము కున్నావు "

"వ్యవహారము పరిష్కరించితిరో. ఎవరుపడ్డారు? పెండ్లికొడుకు పెండ్లికూతురు గలసి రహస్యముగా వారిష్టము వచ్చినట్లు వ్యవహారమిదివరకే పరిష్కరించుకొన్నారని నే ననుకొన్నానే! ఇంక పురోహితుడు వచ్చి పీటలమీద కూర్చుండబెట్టి పెండ్లి చేయుటే తరువాయి. సుచిపోయినానని కాలేజీలలో చదువుకొను పిల్లవాళ్ళు మంత్రములు మానివేసి పురోహితుని పిలువక వివాహములు స్వయముగా తామే చేసికొందురేమో! అడవాళ్ళు చేయవలసిన లాంఛనములు కొన్నియున్నవి. అవి మేము చేయవచ్చునా? లేక పెండ్లికూతురే చేసికోగలదా? సుధను పిలుతునా? పోనీ, ఇప్పుడే వివాహము జరిగించుకోవచ్చును.

బిందుయొక్క హాస్యగర్భప్రసంగమున కారాత్రి విరామములు కనబడక పోవుటచే శరచ్చంద్రుడు విసిగి వెళ్ళిపోవుటకై లేచి కడసారి యొకవిన్నపము చేయుదలతు కొని, యామెచేతులు రెండు పట్టుకొని యిట్లనియె. "నీవు కఠినముగాను నిర్దయగాను

కూటలాడు చున్నావు గనుక నేను వెళ్ళిపోయెదను. నేను వెళ్ళికముందు దయతో ఒక్కమాటమాటాడి మా వివాహము 'సరే, పంచిచే' యని దీవింప వమ్మా! నీదీవన, నీ ప్రేమ నాకీలోకములో అందరి దీవనలకంటె, ప్రేమకంటె యెక్కువ. నీ వంటివారు నాకీలోకములో లేరు."

ఆ విన్నపము విని చింపు మెత్తపడి సామాన్యస్త్రీవలె నీ విధముగా బల్కెను.

"దయాసముద్రుడైన భగవంతుడు నా చెల్లెలికి వివాహసౌఖ్యము నిచ్చిన వప్పుడు నేను దానికిడ్డము నిలుతునా? దిగజడిసివారి కూతిలోలయై లేనిత్తి నిరుపేదలను నెవరులో రక్షించువట్టి భగవంతుడు నా చెల్లెలికి సుఖము గలుగజేసి రక్షించుగాక! ఇటువంటి దృఢమైన హృదయము, దయాస్వభావము గల మనుష్యునకు ఎటువంటి గొప్పదళ దగియుండునో అటువంటి గొప్పదళ, అభివృద్ధి ఐశ్వర్యము నీకు కూడా భగవంతుడియ్యవలెనని కోరుచున్నాను. సుధ నీకు ప్రేయరాలై, పతివ్రతయై, పదిమందిలో ఇటువంటి ఆడది లేదనిపించుకొనునట్లు నడచుకొని నీకు సుఖము కలుగజేయవలెనని కోరుచున్నాను"

ఈ సంభాషణ నుగునప్పటికి రాత్రి ప్రొద్దుపోయెను. శరచ్చంద్రుడు ఇంటివద్ద నెలవు పుచ్చుకొని వెళ్ళెను వెళ్ళునప్పు డతడు తనంటి మనుష్యసంతుడు భూలోకములో లేడని యానందించెను అతడు మెల్లమెల్లగా మేడమెట్లుదిగి ముందటి వాకిలిలోకి వచ్చెను. పచ్చనిపట్టి కిటికీలో చల్లని విసరబడెను. విసరబడగానే ఆ చలువ కిరణలకు ఆహ్లాదపడెను. అమృతమయకిరణాలతో [illegible] అమృతము తొట్టుచు తాళిమి చేయుచు సుధ వాకిటగపడెను. ఆ భూలోకంలోని ఆ సుందరి విగ్రహమును శరచ్చంద్రుడు సరిగా రెండుమాసములనుండి చూచుటలేదు. ఆంగనేత వతడు తన మనోరథమై, తన వలపులకు రాణిచేసి వెలయుచున్న యా యమాయకురాలి విగ్రహమును రెప్పవాటు లేక చూచుచు, నిశ్చేష్టుడై [illegible] మాటలాడజాలక నిలువబడివున్నంతలో మనోజ్ఞమైనకైపు తలకెక్కినట్లు మాటలనేతి వణికి చుటకు వీలులేనితిలపులు తడబోతిండెములై యతని యంతరింద్రియములను బ్రవేశించెను.

సుధ తలుపు గొళ్ళెమువైచి, తాళిము తిగిలించి రెండడుగులు వెనక్కు వచ్చెను. మగలిన క్రొత్తను నిశ్చేష్టుడై నిలిచి మాటాడజాలక తిన్న జూచుచున్న శరచ్చంద్రునిం జూచెను. ముద్దుమాటగట్టు నామె మొగమున పిగులోచెను.

ఆసీనునఁ దలపంచికొనెను. శరచ్చంద్రుని దృష్టిప్రసారమునుండి తన మొగమును గప్పి పుచ్చుటకు మొదటిసారి యామె మేలిముసుఁగు కన్నుల కడ్డముగాఁ దీసికొనెను. నిలువఁ బడినప్పు డామె మేనుఁబడఁకెను. నులివెచ్చని నెత్తురు మైకి ప్రవహించి మొగమునకును, మూసికొనిన పాపిటలకును నందరమైన యరుణకాంతినిఁ గలిగించెను. అంతట నామె దీప మూఁది యార్పివైచెను. ఆర్పివైచిన సిగ్గుగలిగించుచున్నయాయవస్థనుండితప్పించుకొనుటకై మరియొక యెడ కరిగి దాగి యుండెను.

భరతఖండములో వధూవరుల కింకఁబెఁ బెక్కుఁగ సమావేశములు, సంభాషణలుఁ గలుగవు.

పదునాల్గవ ప్రకరణము

మాతృకాసనము.

అర్ధరాత్ర మయ్యెను. పండుగురాత్రి వెలిగించిన జ్యోతులు క్రమక్రమముగా నాఱిపోయెను, సంతోషముతోఁ గలసికొన్న మనుష్యులగుంపు లదృశ్యము లయ్యెను. ఆసమయమున శరచ్చంద్రుఁడు నిర్జనములై మాటుమణఁగి సందులగొందులనుండి మాఱు మూలలనున్న తనబసకుఁ బోయెను. నాఁటిరాత్రి జరిగిన వృత్తాంతములు తలఁచుకొన్న కొలఁది వానిగుండె దడదడఁ గొట్టుకొనసాగెను. ఈసుహాసౌఖ్య మనుభవించు నదృష్ట మతనికిఁ బట్టునా లేక యాపండుగరాత్రి వెలిగించిన దీపములు జ్యోతులు క్రమక్రమముగ నారిపోయిన తరువాత నంధకారబంధురమగు ప్రపంచమువలెనే, యాసల్లాయు నడుగంటిపోవ నతని హృదయము మునుపటికంటె నధికముగ దుఃఖభాజన మగునా?

ఆడుగులు చప్పుడు కాకుండ నతఁడు తన బసఁజేరెను. చేరఁగానే సీపకుఁ డొకఁడు జాబొకటి తెచ్చి చేతిలో బెట్టెను. పెట్టఁగానే ముందతఁడు వడఁకెను. మేడమీఁద దీపములేదు. అతఁడు మేడమెట్లు మెల్లమెల్లఁగా నెక్కుచుండ నేదో క్రొత్తకీడు తనకు మూఁడఁ దలచుకొన్నదని గొప్పభీయ మతనిమనస్సు నావరించెను. కడిచిన రెండుమాస ములనుండియు నతఁడున్న వ్యాకులముచేత నతని నరములు బలహీనములయ్యెను. అతఁడు

దీపముకడకుఁ బోయి జాబు జదువ సమకట్టునప్పటికి వాని చేతులు వడఁకెను. దానిమీఁద కాళీపాముద్ర చూడఁగానే అతని కంపము మతింతి వృద్ధియయ్యెను.

ఆజాబు వానితల్లివద్దనుంచి వచ్చెను. అందులో నిట్లుండెను.

"బిడ్డా! శరచ్చంద్రుఁడనా! నీవు నిరంతరారోగ్యముఁ గలిగి చిరంజీవి వగుటకు, నీప్రయత్నములు మనోరథములు సిద్ధి పొందుటకు, నీకెల్లప్పు డానందము కలుగుటకు భువనేశ్వరస్వామిని నే నెల్లకాలము ప్రార్థించు చున్నదానను.

కుమారా! నీవిషయమై నే నొకచెడ్డవాఁడక విని మిక్కిలి ఖేదపడు చున్నాను. నీవు నాకు సుపుత్రుఁడవు. నీతల్లిమీఁద నీకు మిక్కిలి ప్రేమ. నీవీఁద నెంత చెడ్డవాఁడక పుట్టింపు నేనది నమ్మను. భర్తను గోల్పోయి దుఃఖించు చున్న తల్లిని మఱింత దుఃఖ పెట్టనని నే నెఱుఁగుదును.

అవిధవపిల్లను సుధను నీవు పెండ్లియాడుదువని ఇక్కడ అందఱు చెప్పుకొను చున్నారు. అది పాపకార్యము. అందువల్ల నీతండ్రిగారి కప్రతిష్ఠయు, నామనస్సునకు మేరలేని దుఃఖమును సంభవించును. నీవు నయవిధేయతలు గలవాఁడవు. మాతృభక్తికల వాఁడవు. గనుక తల్లిమనస్సు నొప్పింపవు.

నాయనా! ఈప్రపంచములో నేనెన్నోకష్టములు పడి యున్నాను. మీతండ్రి గారు నన్ను దుఃఖసముద్రములో ముంచి వెళ్ళిపోయినారు. నీచెల్లెలికోసము నే నెంతో దుఃఖపడు చుంటికో నీవే యెఱుఁగుదువు. నీవే నా నిధిపము. నీవే నాప్రాణాధారము. నేను నీమీఁద పుట్టెడాస పెట్టుకొని యున్నాను. నేను బ్రదికే నన్నాళ్ళు బ్రదుకఁబోను. కాబట్టి యీమునలితనములో బ్రతికియున్న నాలుగు దినములు నన్ను దుఃఖ పెట్టకు నాయనా!

నా తండ్రీ! నా తలమీఁద ఎన్నివెండ్రుక లున్నవో అన్ని సంవత్సరములు బ్రదుకఁ బలెను. దయాసముద్రుఁడైన విశ్వేశ్వరుఁడు విన్ననుగ్రహించి, నీమనస్సు పవిత్రమైనట్లు మీఁద నిలుచునట్లు చేయుఁగాక! ఇంతకంటె తల్లి కుమారుని నిమిత్తము వేఁడదగిన దేమున్నది? నాయనా! నిన్నొకసారి చూచిపోవలె ననే త్వరపడి కలకత్తాకు వచ్చితిని."

శరచ్చంద్రుఁడా జాబు మొదటనుండి చివరవఱకుఁ జదువుకొనెను. ఆంతతోఁ దృప్తిపొందక నూఱుమఱులఁ బఠించుకొనెను. ఆంతట జాబు పట్టు లేక చేతులనుండి

చారికింగబడెను. శరీరము కంపించెను కన్నులు చీకట్లు గ్రమ్మెను ఒడలు తెలియుక మూర్ఛిల్లినేలఁ బడెను తోవి యెప్పుడు వచ్చునో యటుఁ డెఱుఁగఁడు. అతఁడు లేచి కిటికీతలుపులు తెఱచి, చీఁటివైపుఁ జూచుచు నిశ్శబ్దముగా గవాక్షములోఁ గూర్చుండెను. అప్పుడెతని యంతరాత్మలో మహావేదన ప్రారంభమయ్యెను. నోరు మెదపక, కాన్పు ములైన పిదపఁ కూఁడ డుగ్గు డుఁ గూర్చున్నచ్చోటు, ప్రేతకళ యాపహించినట్లుండెను.

తన యుత్సాహము భగ్నమైనందున కిలఁపింతుగా విచారింప లేదు. ఇచిత్రమందలి సకల సౌష్ఠవములను, వానిలోఁగల హృద్యమతిని కుఁడెను. సంతోషహారిత్తై, విశ్వాసపూర్ణమై, నిర్వ్యాజమైన జీవయాత్ర తాను చేయఁగలఁడు. కాని హేమాంగ్రని ఓంమను దలఁచుకొన్నచ్చోటు, తన యంతవిశ్వాసముంచినయమాయకురాలను సుధను దలఁచుకొన్నపుడు, నతని గుండెలు నీరై పోవఁజొచ్చెను. ఈవాడుకదేహమంతట వ్యాపించి నట్లతఁ డెఱుఁగఁడు. తాను మొదట మాట యిచ్చి, పిదప సుధను జేకొనఁ బెనుఁ దీసివేయుక్రమము లోకపరంపరయు నిమ్నశ్రేణికి మైన యాకుటు బమును నిందించి కాకులు పొడచిచినట్లు పొడుచుచున్నట్లు తలఁతు డెఱుఁగఁడు. నిర్వ్యాజప్రేమతోఁ దన్నాశ్రయించిన తోషమెట్టిదో యెఱుఁగని తనచిత్తమును సౌఖ్యభాజనము సంతోషము చేసిన యాకుటుంబమునకు ఆప్రేమనిలయమునకు స్వయముగాఁ దానే పరాధీనము కాఁదలఁచుట భ్రాన్తుఁడగు తనకే దోషము. తోఁటుపుత్రుఁడంటి నెక్కువగాఁ దన్ను జూచినవారిని తెఱఁగుపఱిచి నెక్కువగారము చేసిన హేమాంగునకు దాను చేయఁదలఁచిన ద్రోహమును గూర్చి యాయన తెఱఁగు చిత్తమునఁ దలఁచెను. ఇంటిలోనిదే యింటివారినందఱిని గనుఁని, చుంబించి, పిదప మెల్లమెల్లగా నాపకై ద్రోకి పాతిపోవు కోడ్రతాచువలె, మొదట నంతి నమ్మ బోకి, యంతిమ గ్రంథము వఱిఁచి, చిట్టచివఱకు వారినందఱ నపకీర్తిపాలు చేసి, కుటుంబనాశన మొనరించి వచ్చుటదమ్మయని యతఁడు విచారించెను. "అమ్మా! ఒక్కవిషయములో నేను నీమాట వినఁజాలనందున క్షమింపుము. నేను వారి మోముచ్చు జూడలను." అని తిల్లనుద్ధరించి చిరచ్చిత్రుఁడు లేచి బయటకు బోయెను.

అనంతర మక్కడు మాయామయ్ మెఱుఁగునుఫను, నిర్మలహృదయము గలసుధను, దన్ను నమ్మినసుధను దలఁచిచిలచి విచారించెను. అటు మాసముల క్రిందట నామె రెండుదివ్వ లెఱుఁగఁ యుండెను. ఏపాప మెఱుఁగని యాచిన్నదాని మనస్సున కిటు ల్రొత్తల్రొత్తయాసలు గొల్పెను. ఆయుఏహృదయము నతఁడు నవసంతోష రసముతో నిండెను. ఆట్టిపసికూన నిప్ప డితఁడు వదలఁ బోయు పలసినదా? యావజ్జీవము ఆపనింద

పాలై పంపిమొయునత దిక్కుతూలిన్నదై యాపై యుంత్రవలసినదా? ముదలు వితంతువు వివాహము చెనికో దలచుటయే నింద. అనింద యెట్లో యోర్వవచ్చు ననుకొనగా, జేకోదఁచుకొన్న పురుషుడు చేసికొనక, కారణము చెప్పక, యకస్మాత్తుగా మాని కొనుటచే నేదోదోషము దానికిడి నుండబట్టి యతిడు వదలివేసె నని లోకులు వ్రేలు పెట్టి చూపి కలకాలమూ మెను నిందిస్తురు. ఆమె పేరు సంసారస్త్రీ లెత్తుడనిపేరుగా సెంచి యమ్మలక్కలు గుసగుసలాడుదురు. ఇట్లు పరిత్యక్తయైన యామందభాగ్యురాలు గడినోర్వలేక, మనోవ్యాధిపీడితయై మంచమెక్కవచ్చును. వెలికిబుచ్చుటకు వీలులేని దుఃఖ భారముచేత గ్రుంగి యసేకులు గతించినట్ల యామెయు నకాలమృత్యువువాత బడవచ్చును. ఈతలంపులతో వతని తల గిఱ్ఱున దిరిగెను. ఆరేయి పీచుచున్న చల్లనిమంద మారుతములు తనపై బ్రసరించి సేద దేర్పవచ్చునని యతిడు తల కిటికీలోనుండి యావలకు బెట్టెను. లోకమంతయు నిద్రించుచుండెను. అంధకారము భూమి నంతయు నావరించెను. ఆపరరాత్రి యందు లెక్కకు మీటినచుక్కలు సమ్మోహనము జెందిన విశాల ప్రపంచమును జూచుచుండెను.

కాలక్రమమున దూర్పుదెసయందు దెల్లనిరేఖలు పొడసూపెను. అంతలో వతనికి దల్లి జ్ఞాపికి వచ్చెను. దుఃఖసముద్రములో మునిగియు దన్ను మిఱిలేని గారాబమున బెంచి, బ్రబికి నన్నాళ్ళు బ్రుతుకజాలక, జీవిత శేషమందు సంరక్షకుడుగా, నూతకోలగా, నేడుగడయుగా దన్నే నమ్ముకొని యున్న మాతృదేవత మనఃపథమున జొచ్చెను. "ఓతల్లీ! నీవు చెప్పినమాట వివక, నేను నీయెడల దుర్వినయము జూపవలసినదా? నీమనసునకు నేను నొప్పి గలిగింపవలసినదా? ఈభూమిపైన నీవుండవలసిన కడపటి దినములలో నీకేసౌఖ్యము లేకుండజేసి నిన్ను నేను బాధింపవలసినదా? శతవృద్ధవైన నీమనస్సు క్రొత్తదుఃఖములతో నింపి, నీజీవితకాలము హ్రస్వముచేసి నీకు నేను శీఘ్ర మరణము గలిగింప వలసినదా? తల్లీ మాటదాటిన తిరువాత నేను బ్రతికి యెందుకు? చచ్చి పోవలసినదే."

ఆట్లు తలంచుచు నరేడు గవాక్షము మీదనే తల పెట్టుకొని యుషఃకాలము సంతతి చల్లనిమందమారుతములు మేను సోక నిమేషకాలము నిదురించెను. ఉదయకాల పూర్వసంధ్యాకిరణములనుండి కొంజగురాకులవంటి యరుణోద్గమములు గదిలోనికి బ్రవేశించుటకు నతడు డావిధమున నిమురించి కొండొక వడికి మేలు కాంచి యెట్టయెనుట వెలవెలబారు

మొగముతో దయారసము గ్రక్కుచున్నట్లు చూడ్కులతో బ్రసరింపఁజేయుచు నిలిచి యున్న యొకయువ్వను జూచెను.

"నాయనా! నీ మొగమున నెత్తురు లేదు. వెలవెలఁ బాఱుచున్నది. బెంగ బెట్టుకొన్నట్లున్నావేమి? రాత్రి యంతయు ఎందుకు మేలుకొన్నావు తండ్రీ! పరుపుమీఁదపండుకో. కొంచెము ప్రొద్దెక్కినదాక నిద్రపో." అని తెల్లవారు జామున బండిదిగివచ్చిన తల్లి శరచ్చంద్రునిపైఁ జేయివైచి పలికెను.

తల్లి మాటలు చెవిని బడగానే యతని హృదయము మీఁద పన్నీరు చిలికినట్లయ్యెను. వెంటనే యాతఁడు కూర్చుండినచోటునుండి లేచి యామె పాదముల పడ్డ గూర్చుండి కన్నీరుతో మాతృపాదారవిందముల కభిషేకముఁజేసి గద్గదస్వరముతో మాటలాడెను. "అమ్మా! నీమనస్సునకు నేను నొప్పి కలిగించినపక్షమున నాబుద్ధిహీన తను మన్నింపుము. నేను నీమాట జవదాటను."

అని తల్లి యెగుటఁ బ్రియపుత్రుఁడు మాటలాడ వలసిన భాషాభిక్షలతో మాట లాడెను. హిందువుల మనస్సులో సమస్తభావములకంటె మాతృదేవత యెడల భక్తి భావము మిన్నయై వెలుఁగు చుండును గదా!

తెల్ల మొసలికన్నులు బాష్పబిందువులతో నిండి తుణకాలము గ్రుడ్డి వగునట్లు లాయువ్వ యాట్లు లనియె. "అబ్బాయీ! కాటికి కాళ్ళు చాపుకొని యున్న తల్లిని బాధపెట్టవని నే నెఱుఁగుదును. పుట్టి బుద్ధి యెఱిగిన తరువాత నామాట దాటి యెఱుఁగవు. భగవంతుఁడు పాలించి నీకున్ని సౌఖ్యములు కలుగఁజేయును."

ఇది జరిగినయొకివారము తరువాత నొకనాఁటిరాత్రి యొకపడుచువాఁడు హరా గ్లాలుసేషనుకడకు వెళ్ళుటకు హుగ్లీనదిమీఁది పంటెన మీఁదుగా నొక్కఁడు బోవు చుండెను. బాటసారులు గుంపులుగుంపులుగా నతనిప్రక్కనుండి పోయిరి. ఎడతెఱపి లేక బండ్లు వేనవేలు పరంపరగా నడచెను. ఆసేకకంఠమల్వని కళ్ళు మండలమంత వ్యాపించెను. కాని యాపడుచువాఁడు పంచినతెల యొత్తక తనదారి బోయెను. పంటెన మీఁద వెలిఁగించిన దీపములు క్రింద నిటిలోఁ దళితళి మెఱసి సుంచఁజేసెను. హిందూ దేశ మంతటితో నత్యధికవ్యాపారము గల యాసేషనుపద్దనుండి సరకుబండ్లు కిటుకిటుగునని నడిచి, మహాపట్టణమునఁ బ్రవేశింపఁ జొచ్చెను. కాని శరచ్చంద్రుఁడు దాని వంకఁజూడనే లేదు. అతని మనసు విచారముతో నిండి యుండెను. అతని యడుగులు మెల్లమెల్లగాఁ బడెను.

దీపాలపండుగు తరువాత మహావిచారపీడితుఁడై యతఁడు కలకత్తాలో నొక వారము గడపెను. ఆతఁడు మిత్రులను జూడవెళ్ళుట మానుకొని గదిలోనే కూర్చుండెను. కాని యొకనాఁ డైనఁ జదివి యెఱుఁగఁడు. పుస్తకము చేఁబట్టలేదు మూసిన పుస్తకములు మూసినట్లే యుండెను. ఆతని మనస్సున కేవ్యాపారము సంతోషముఁ గలిగింప లేఁ పోయెను. ఏలయన జీవన సుతనికంధకార బంధురమై, సంతోషకిరణమై ప్రయోజనము లేని దియ్యెను. తల్లినిమిత్త మతఁడు స్వాస్థ్యము విడిచెను. ఆస్వాస్థ్యాభావమువల్ల నతని యాళాబంధము లెల్ల దిగిపోయెను. ఆతని ప్రయత్నములు వ్యర్థములయ్యెను.

తన భర్తకు గుణ్మత యధికపడ్యో ననియు, నఁగుచేత మగనిని వెంటఁబెట్టికొని తాను రాణీగంజికిఁ బోయి యుండె ననియు సోదరి యుగ్రకాళియొద్ద నుండి యతనికి జాబులు వచ్చెను. ఆజాబులు మఱలమఱలఁ జదువుకొనఁగా నతని మనస్సునకుఁ గ్రొత్త తలంపు తిట్టెను. తాను రాణిగంజికిఁ బోయి తన భావకుపచారము చేయుపలెనియకిఁదు నిశ్చయించుకొనెను. తాను వలచిన వలపులాడికి దూరముగా నుండి వచ్చునని యతఁ డీపనికి దొరకొనెను. ఒకరు వెడలఁ గొట్టకుండ తనంతట తానే దేశభ్రష్టుఁడై ఇందంగు సంచారము చేసి కాలక్షేపము చేయు వలయునని యతఁడు సంకల్పించెను. తన జన్మ స్థలములో నెవరికి జ్ఞప్తికి రాకుండ, బంధుమిత్రులస్మరణమునఁ దగుల కుండఁ గడు దూర మున హిందూదేశమం దేదో మూల నుండుట కతని కిచ్ఛ పుట్టెను. అట్టియేకాంత జీవనమువల్ల కలకత్తాలోఁ దాను గడపు చున్న దుఃఖజీవనమునుండి తనకు విమోచనము కలుగు నని యతఁడు నమ్మెను. భూలోకములో నితఁడసంతోష మేదియు లేదు. గావున నట్టి ప్రవాసమే యతనికి సుఖోపశమనమై యుండును.

"అమ్మా! నన్ను వెళ్ళనీ. పాపము కొలి దుఃఖములోనున్నది. మహాసత్రమువంటి యీ యింటిలో దానిమగనికి సరిగా సపండిప్పించి యాదరించువారెవరున్నారు?" అని శరచ్చంద్రుఁడు తల్లితోఁ జెప్పెను.

"నాయనా! కలకత్తాలో నిన్నొక్కరినే విడిచి నీ వెట్లువెళ్ళెదవు! మాట పలుకు ఆప్తులులేక, నా అన్నవారులేక, కాశీలోనుండిన, కొడుకు దగ్గఱలేక, ఈ మహాపట్టణములో ఒక్కడానను నేనెటులసుఖ నుండఁగలను?"

"అమ్మా! నీవొక్కరెవ్వు ఉండినక్కఱలేదు. నేను లేనప్పుడు హేమఁడో నీకొడకు; వీఁడు నీ కూఁతురున్న నెక్కువగా నుపచారము చేయును."

"నీవు చదువుమాని యేలాగున వెళ్ళుదువు? పరీక్ష దగ్గఱకు వచ్చుచున్నది కాఁబోలునే?"

"అమ్మా! ఈ సంవత్సరము పరీక్షకు వెళ్ళను. ముందుసంవత్సరము వెళ్ళుదును. కాళిమగనికి మనమిప్పుడు సరియైన వైద్యము చేయించక యశ్రద్ధచేసితిమా, యావజ్జీవము విచారింపవలసి వచ్చును."

ఈ ప్రశ్నకామె యుత్తరమియ్యక యతఁడు పోవుట కంగీకరించెను. రాజీగంజి నుంచి యల్లునకు సెమ్మదిగానున్నవార్త తెలియువఱకుఁ గొన్నివారములామె కలకత్తాలో నుండి పిమ్మట వారణాశికి వెళ్ళఁ దలఁచుకొనెను.

ఇందునిమిత్తమే హుగ్లీపంటెనమీఁదనుండి శరచ్చంద్రుఁడొకనాటిరాత్రి హవ్రాస్టేషనుకు వెళ్ళెనని యీఁతఱి మీరు చదివియుండిరి. అతఁడు వెళ్ళిపోవునప్పుడు హేమునిఁగాని బిందునుగాని చూచి తన ప్రయాణవార్త చెప్పలేదు. అట్లు మర్యాద నతిక్రమించి వెళ్ళినందుకు హేతువు వారూహించికొనఁ గలరని యతఁడెఱుఁగును. తనయెడఁ దప్పున్న పక్షమునఁ దనయందు దోషారోపణముచేసి నిందింపక, వారు భగ్న మనోరథుఁడైన మందభాగ్యుని దురవస్థకు జాలిఁదలఁచి, విచారింతురని యతనికి గట్టి నమ్మికయు గలదు.

ఎఱిఁగినవారి కెవ్వరికిఁ గనఁబడకుండ బండిలో నెక్కవలెనని శరచ్చంద్రుఁడు నిశ్చయించుకొనెను. అందు ముఖ్యముగా హేమునకుఁ గనఁబడకుండ వెళ్ళవలెనని యాతని సంకల్పము. ఏలయన హేమునిదర్శనము వెనుకటిమాటలు జ్ఞాపికిఁదెచ్చి శాంతకలిగింపఁ నూ కాని యాలాగున జరుగలేదు. స్టేషనుదాటి యరుఁగుమీఁదకు వెళ్ళఁగానే యతనికి మొదట గనఁబడినమనుష్యుఁడే హేముఁడు.

కనఁబడఁగానే హేముఁడు శరచ్చంద్రుని కిష్టము లేకపోయినను దనచేతితో వానిచేయిపట్టుకొని యిట్లనియె "ఏమది? నాకుఁ గనబడకుండ మొగము చాటుపేయుచున్నావేమి? ముఖ్య స్నేహితులను జూడకుండ వెళ్ళవచ్చునా? ఇంత తేలికగా స్నేహబంధము విడఁగొట్టుకొనుటకు మాకీ లోకములో మఱెవ్వరైన స్నేహితులున్నారా?"

"హేముఁడా! కారణములు నీకుఁ దెలియవు గనుకనా? నన్నడుగఁబోకు. నా నీచపుగుణములున్ను, నా పిటికీరితనమును నాకు మఱుల జ్ఞాపకము చేయకు."

"అయ్యా! భరద్వాంగ్రుడూ! లోకులు నిందించుచున్నారని నిన్ను నీవు నిందించికొనకు. నీవు ముసుపు మంచి మనోబలము గలవాడివు. నీవుచేసినదానిలో దోష మేమియు లేదని నీవు భావించినపక్షమున ఈ చౌర్యమును పోయి యెప్పటి మనోబలము నీకుఁ గలుగును. పెద్దది, మాతృదేవత. ఆమె కిష్టములేకుండ సుధను వివాహము చేసి కొనుట ధర్మమని నీవు తలంచుచున్నావా? నీతల్లి గుండెపగిలి, యేడ్చి, బెంగపెట్టుకొని త్వరగా చచ్చిపోవునట్టి కార్యము చేయుటకు మేమామాత్ర మెప్పుకొందుమని నీ వనుకొనుచున్నావా? నీ ధర్మము నీవు నెఱవేర్చితివా, లోకములో నెవఁడి జడియనక్కఱ లేదు. పోగవకు నీసోదరుఁడైన అనిపించుకొనుటకు పీలులేకపోయినను, నిజమైన సోదర ప్రేమ నీపైఁజూపి నిన్నాదరించిన మంచిస్నేహితుఁడీలోకమున నీకొకఁడు కలఁడని నీ వెన్నఁడు మఱచిపోకుము."

అప్పుడు చిట్టచివరగంట వాయించిరి. ఆమాట లన్నిటికిఁ దగిన యుత్తరములు చెప్పుట కపకాశము గాని, శక్తిగాని భరద్వాంగ్రునకు లేకపోయెను. "సోదరునికంటె నెక్కువవాడివు. నే నెక్కడ ఉండనీ. ఎన్నఁటికి, నీదయను, నీప్రేమను మఱచిపోను. మా అమ్మకు నా నమస్కారములు చెప్పుము. నామాట జ్ఞాపకముంచు కొమ్మని బిందుతో మఱిమఱి చెప్పు. వస్తెప్పుడు జ్ఞాపకముంచుకొమ్మని—" అని యింక నేమో చెప్పఁబోవుచుండ జిల్లుమనిపూసి బండి వెళ్ళిపోయెను. అందుచేఁ గడపటిమాట చెప్పుటకు వీలులేకపోయెను.

పదునైదవ ప్రకరణము

మగనివిచారము.

హేమునిగృహము సందడిలేక సంతోషశూన్యమై చిన్నబోయి యుండెను. అందుచేత భరతుఁడు స్వగ్రామమును తొల్పుకారునకుఁ బోవఁగోరుచుండెను. భరద్వాంగ్రుఁడు వెళ్ళిపోవుటవలన హేమునిగృహమున కెంతోవెలితి కలిగెను. ఆవెలితి కందఱు విచారించుచుండిరి. తమ్మునికంటె నెక్కువగాఁ జూచుకొనుచున్న ప్రాణమిత్రుని వియోగమునకై హేముఁడు మనస్సున మిక్కిలిదుఃఖపడెను. భరద్వాంగ్రుని యున్మత్తమనోహరమైన యోగివిషయములను సగౌరవముగా విని, రసవంతమైన యతని సంభాషణములను సంతోష

పూర్వకముగా నాలకించు చుండుటచేత బిందుయొక్క యాలోచనలు దీర్ఘములైన యాశీతకాలపు సాయంకాలములయందు వానిమీఁదికి బోవం బొచ్చెను. అంతకుఁ బూర్వము జరిగిన కార్యములంబట్టి హేమునిగృహము కొద్దికాలముక్రిందట మరణము సంభవించిన గృహముపలె నిళ్ళబ్దమై శోభాహీనమైయుండెను. ప్రాణసమానుఁడైన యామిత్రుని యెడఁబాటు వారికి బంధుమరణముపలె దుఃఖము కలిగించెను.

సుధ యెన్నఁడు నధరస్పందము చేయలేదు! ఆమె యుదయమునందు సాయంకాలమునందుఁ దన యప్పబిడ్డలకు సంరక్షణ సేయుచుండెను. తక్కిన వేళల నింటి పనిపాటల నెడతెఱపిలేక చేయుచుండెను. పూర్వవృత్తాంత సంబంధమైన తలఁపు హృదయమున నుండినను, వాగ్రూపమున దాని నామె యెన్నఁడు వెలిఁబుచ్చలేదు. ఆమె కన్నులయందు వెనుకటి ఛాళధళ్యము లేదు. మనోజ్ఞమైన బాలికావిలాసము పోయి "ప్రాఢబాల్య మనుభవింపక తప్ప" దను నైరాశ్య ముదయించెను. అయినప్పటికిని మద్దులు మూఁటగట్టుచున్న యామెముఖము దీర్ఘవిషాదమును సూచించు చుండెను.

కలకత్తా నివాసము తనకు గుణహేతువయ్యెనని భావించి, తన కనుకూలమైన స్వగ్రామవాసముఁ జేయుటకై వారు ప్రయత్నములు చేయఁబొచ్చిరి. ఒక నాటి సాయంకాలము బిందు పనిచేత నలసి, చెక్కునఁ జేయిఁ జేర్చికొని యేకాంతమునఁ దన గదిలోఁ గూర్చుండ నొకజాబు వచ్చెను. పైపేరు చూడ నది యుమ వ్రాతివలెఁ గనఁబడెను.

అనుకూలమైన శీతకాలపుగాలి తగిలినలోడనే యుమయొక్క దేహస్థితి చాగుపడెను. ఆమె తిరిగి యారోగ్యదశ నొందెనని బిందుకు వర్తమానము వచ్చెను. కాని జాబువిప్పి చూచినతొలది విచారసూచన లామె నేత్రములలోఁ గనఁబడెను. ఇటుపంటి దని యూహింపరాని భయావేశమున నామె హృదయము కొట్టుకొనెను. ఆజాబు చిన్నది. అం దిట్లుండెను.

"అక్కా! బిందూ! నిన్ను చూడవలెనని యున్నది. ఈసాయంకాలము రాఁగలవా!"

"కొన్నివారములనుండి చిత్రవిచిత్రములైన యూహలు నాతలలోఁబ్రవేశించినవి. ఎన్నఁడు లేని నిశ్చయమొకటి నామనస్సు నాందోళింపఁజేయుచున్నది. అది యేమో నీ కిప్పుడు తెలియదు. అది నీకు ముందుముందు తెలియఁగలదు. చిన్ననాటినుండి నాకు

నీమీఁదఁ గల సోదరీప్రేమతో నేటిసాయంకాలము నిన్ను గట్టిగాఁ గౌఁగలించికొన వలెనని యున్నది.''

''ఇప్పటి నాబ్రదుకు తలచుకొన్నప్పుడు పిచ్చి యెత్తు నేమోయని యొకప్పుడు నాకు భీతము వేయుచుండును. ఆలాటప్పుడు కొల్పుకొరలో మనము చిన్నప్పుడాఁడు కొన్ని ఆఁట పాటలు, ముచ్చటలు జ్ఞాపకము చేసికొందును. కొంత దుఃఖము దానితో నుపశమించును. మనలను సృష్టించినవాఁడు మనకు సుఖము గలుగఁజేయక పోఁడు. లేదా మనకు శాంతియైన నిర్యాణమిపోఁడు. బిందూ ! అంతేనా ?

''నీకు నామీఁద గల ప్రేమ నాసుఖమును బోఁగొట్టు మండును. నామీఁద నీకున్నంత ప్రేమ మాఅమ్మకైనను లేదు. అందుచేతనే ఈ సాయంకాలము నిన్ను చూడఁబలెనని నాకంత గట్టికోరిక. తప్పక రావలెను సుమీ.''

ఆమె యీజాబు నొకమాఱు చదువుకొని తనవి నొందక మరల మరలఁ జదువు కొనెను. చదువుకొన్న కొలఁది నామె కేదో యిట్టిదనరాని భీతము తోఁచెను. అది యాకస్మికముగ వచ్చుటచేతను, దానిపైఁ బ్రసందర్భముగ నుండుటచేతను నామెభీతియు మఱింత యెక్కువ యయ్యెను. అంతటి యాత్మగౌరవము కలిగినది, యంతటి మితభాషిణి యైనది, బాధ లెన్ని పడు చుండినను నంతే నిశ్శబ్దముగా భరింపఁజాలినది యైన నామె యీ విధముగా నెట్లు వ్రాయఁగలిగినది? ఆ చిత్రవిచిత్రములైన యీ యూహలేవి ? ఆమెకు గలిగిన యీనిశ్చయమేమి ? ఈశ్వరునిపిల్ల నసేక్షించుచున్న యీ శాంతమేది ? అని తలంచుచున్న బిందు మనస్సున భీతికరములైన భావములు పొడకట్టెను. ఆమె మేనువడఁకెను.

ఆమె లేచి చెల్లెలిం బిలిచెను. ''అమ్మాయీ ! సుధా ! పిల్లలను గొంచెముజాఁది, అన్నము పెట్టి రాత్రి పండుకొనఁ బెట్టఁగలవా ? ఉమ పాపము మనోవ్యాధితో బాధ పడుచున్నది. దానిని నేను చూచుటకు వెళ్ళవలెను. నాకోసము కనిపెట్టుకొని యుండ వద్దని, నేనొకవేళ ప్రొద్దుపోయి వచ్చినప్పటికి ఎవ్వరు రాలేదని పెందలకడ పడుకొనవద్దని మీ బావతో చెప్పు. ఉమ యెంతోకష్టములో నున్నది. నాయనస్సులో నిశేషము భీతముగా నున్నది.''

ఉమ జాబుతోఁగూడ నొకపల్లకీ ఎంపినంయన బిందు దాని నెక్కి వెళ్ళి పోయెను.

ఉమయొక్క గృహము ప్రవేశించుచుండఁగా నామె యండియలు తటతటఁ గొట్టుకొనెను. కాని యుమను చూడఁగానే యా భయము కొంతవఱ కుపశమించెను. బిందు పోవునప్పటి కామె నెమ్మదిగా బట్టలు సర్దుకొనుచుండెను. బిందును జూడఁగానే యామె చిఱునవ్వుతో సమీపించి, కౌఁగిలించికొనెను. మనోవ్యాధినిగాని దుఃఖమునుగాని పిచ్చినిగాని నూఁచించు చిహ్నము లేవియు నామె మొగమునఁ గనఁబడలేదు. అంతకు మున్ను జబ్బు పడుటచేఁ గాఁబోలు మొగ మింకఁ తెల్లగానుండెను. ఎందుచేతనో గాని యామె కన్నులలో నదివఱకెన్నఁడు బొడికట్టని మెఱుపు కనఁబడెను. బిందు ప్రేమ యుట్టిపడునట్టులామెను గాఢాలింగనము చేసికొని సరాజ మృదుమధురమైన విధమున మాటలాడెను.

"అమ్మాయీ! ఉమా! నీజాబు చూడఁగానే నేను కొంచెము భయపడితిని. అందులో నీతప్పు లేదు. నాదేతప్పు. నేను తఱుచుగా నిన్నుఁ జూచుటకు రావలసినది. ఆవిధముగా నేను వచ్చినపక్షమున నీమనసులో ఈ విధముగా చిత్రవిచిత్రములైన ఆలోచనలు పుట్టకపోవును. ఏమోగాని మనకుఁగూడ కష్టములు సంభవించినవి. అందుచేత దుఃఖములపాలైనాము. నిన్నుఁ జూచుటకు నేను తఱుచుగా రాకపోయినందువల్ల నీమనస్సునకు నొప్పి కలుగఁజేసితి నేమో యని నేననుకొనుచున్నాను. అట్లయిన పక్షమున నన్ను క్షమింపఁబలయుననుమీ? ఉమా! నీమీఁద నాకున్న ప్రేమ ఎన్నఁటికి మాఱిపోదమ్మాయి! మమ్మాటికి మాఱిపోదు."

"నీకు నామీఁద నెంతో ఆపేక్ష యున్నదని నేనెఱుఁగుదును. మీరు పడుచున్న బాధలుగూడ నేనెఱుఁగుదును. ఈవేళ నిన్ను చూడవలెనని నాకెంతో ఆతృతనైనది. అందుచేతనే నీకు జాబు వ్రాసితిని. నీవు తప్పక వత్తువని నేనెఱుఁగుదును. అంతటిదయ నామీఁద నీకెప్పటికి ఉన్నది. పాపము సుధ యేలాగున్నది? కరచ్ఛంద్రుఁడు కలకత్తాను, మిమ్మందఱినికూడ వదలివేసి వెళ్ళినాడు కాబోలేమి?"

"అదికాదే, ఉమా! మనసుధబ్రతుకు ఆచ్చటలు ముచ్చటలు లేనిదైపోయినదని దానిమాట తలచుకొన్నపుడెల్ల నాకెంతో దుఃఖము వచ్చుచుండును. కరచ్ఛంద్రుఁడు ఇల్లు వాకిలి పదలిపెట్టుకొని దేశములపాలై పోయినాడు."

"ఈ వ్యవహారము ఆతని తల్లికి తెలియుదా? ఆర్థములేని పిచ్చిఆచారమేకో యున్నదని పట్టుపట్టి కొడుకును యావజ్జీవము పెండ్లిపేరంటములు లేకుండఁజేసి నిర్భాగ్యుని జేయఁబలచుకొన్నదా యేమిటావిడ!"

"ఆతనితల్లి తెప్పేమున్నదమ్మా! యిందులో, ఆంతకన్న భూదేవత లోకములో లేదు. కాని మనమతీసు, ధర్మశాస్త్రము, ఆటువంటి వివాహము లొప్పుకొనవని అమె నమ్మకము. మత విరుద్ధమైనపని కొడుకు చేసినపక్షమున ఆబిడగుండెపగిలి చచ్చిపోవును. అందులో మాదేశప్ప మేము తొందరపడినాము, పడినందుకు ఫలమనుభవించినాము."

"మేలు చేయవలెనే చేసినావు. మన మెంతిజాగ్రత్తపడినను, ఎంత దూరదృష్టితో బనిచేసినను, మూడవవలచుకొన్న కీడులు రాకుండ ఆపలేము. భగవంతుని సంకల్ప మక్కయ్యా! చేతగానిమనుష్యులము మనమేమి చేయగలము? ఒకప్పుడు విశేషబాధ, మన మనుభవించలేనంత విశేషబాధ మనకు గలుగుచుండును. మనము పడవలె. ఆలాగే పడవలె."

"అమ్మాయీ! ఊమా! నీకీడులలో బాధేమిటో కొంచెము నాకుచెప్పవమ్మా? నీవు పడగలిగినబాధకంటె ఎక్కువబాధే పడుచున్నావు. నీవలె ఎంతోఓరిమితో సాధారణముగా ఏయాడది యటువంటి కష్టము పడలేదు.

"అక్కయ్యా! ఈకష్టమొకకష్టముకాదు. నాకష్టములన్నిటిని నేనుజయించగలను?"

"ఈమధ్య జబ్బు పడినావుకదా! పూర్తిగా నిమ్మళించినదా జబ్బు? కొంచెము బలము చేరినదా?"

"బలము చేరకేమి? దయ్యము లాగున్నాను. ఒకప్పుడు దయ్యమువలె క్రూరముగా నుండవలెనని నామనస్సులో సంకల్పము కలుగుచుండును."

ఈమాటలనుచుండ నామెకూ జటువవ్వు వాడమిరు. కన్నులు ఆనితిళి మెఱసెను.

"ఊమా! అలాగనకే. నీమాట వినఁగానే నాకు భయము వేయుచున్నది. పిచ్చి పిచ్చిఊహలు ఊహించుకొనకు. ఈఁచ్చ యూహాలు కోసుకొను బ్రతికెయుంటలు. దుఃఖిభారములు ఓరిమితో భరించుటకోసము."

"కాని అక్కయ్యా! ఒకప్పుడు మిక్కిలి బలవంతుఁడు కూడ పడలేనంతకష్టము పచ్చినప్పుడు ఆకష్టము ఎలాగో ఒకలాగుసోగొట్టుకొన్నట్లు పుస్తకములలోఁజదివినాను.

యజమానుడు కొరడా పుచ్చుకొని వీపు బ్రద్దలగుచున్నట్లు కొట్టుచున్నప్పటికి దెబ్బలు తినునట్టి నీచపు బానిసవాడు నిరాశచే నవ్వుచుండునట."

"నీవేమో పిచ్చిపిచ్చి మాటలాడుచున్నావే ఉమా ! నీవెప్పటి లాగున మాట్లాడుటలేదు. భూలోకములో నేయాడవాండ్రకు లేనంతి ప్రేమ నీకున్నది. ఏయాడవాండ్రు పడనంత కష్టము నీవు పడుచున్నావు. నీవల్లదోష మున్నదని నేనేలాగున నన్నగలను ? ఒకమూల ప్రేమ మనస్సులో నిలుపుకొని, ఒక మూల బాధపడుచు, మనకు భగవంతుడు విధించిన ధర్మము మనము చేయుచుండవలసిన దని నీమనస్సే నీకు చెప్పగలదు. మనభార మవతల పారవేయకూడదు. మనలోనొక ఆలోచన చేయుగూడదుఈజీవనమందు మనము పడు బాధలు కష్టములు దుర్బలమైన స్త్రీస్వభావము సహింప లేనంత వేదన కలుగఁ జేయుచున్నప్పటికి దేహములో శక్తియున్నంతవఱకు మనము తప్పటడుగులు పెట్టుము సైపను, విశ్వప్రయత్నముచేసి మన ధర్మము మనము నడప వలయును. మన పాలఁబడిన ధర్మము మనశక్తివంచన లేకుండ యథావిధిగా నెఱవేర్చి, ఆటమీఁద యేచెట్టుక్రిందపడి గ్రుక్కెడు ప్రాణము పదలినను సరే. ఇటువంటి ధర్మములు తల్లిపాలతో కూడ మన కబ్బినవి. ఈ ధర్మములు మనుచి పోకుండ నీవెప్పటికి మనసులో పెట్టుకో పలసినవి."

"అక్కా ! బిందూ ! నీవు చెప్పినమాట లెప్పటికి సరియైనవే. నీవెప్పుడు మంచి దానవే. మనము చిన్నపిల్లలమైనప్పుడు ఈ బుద్ధులే నీవు చెప్పుచువచ్చితివి. పెద్దదానవైన తరువాతఁ గూడ నవే నీవు జ్ఞాపకముంచుకొని యాదటంపుచున్నావు. ఏమోకాని ఈరాత్రి యవి నాతలకెక్కుటలేదు. అక్కయ్యా ! ఆసంగతులు మాని వేరేసంగతులు నాతో మాట్లాడు నా కెంతమాత్రము తోచుటలేదు. నామనస్సు కుదురుగాలేదు."

"ఉమా ! ఆది చేయఁగూడదును. ఆజాబువల్ల నేను తెలిసికొంటిని. విచారకరమైన యాస్థలమువిడిచిపెట్టి మరొక చోటికి వెళ్ళుటకెందుకు ప్రయత్నము చేయవు ?"

"అక్కయ్యా ! నేనెక్కడికి వెళ్ళుదును ?"

"ఎక్కడికా, మీయమ్మదగ్గఱకు వెళ్ళు. ఆవిడను ఇక్కడకురమ్మని నేను వర్తమానము పంపడలచు కొన్నాను. కాని నిన్న నీవు వర్తమానము పంపనీయకపోతివి. నీశరీరములో నెమ్మదిగానన్నది. గనుక ఒకసారి తొల్పూరు గ్రామమునకు వెళ్ళు. మనోహరమైన యీశీతకాలమంతయు గ్రామము నవనవలాడుచు మనసును కుల్లాసముఁ గలిగించుచుండును."

"వెళ్ళుదువనకో; అమ్మగారియింట విశేషకాలమునే నుండుటకు వీలుపడునా? నీవెఱుంగవఁటే అక్కయ్యా! అత్తింటికోడలు ఎంతకాలము పుట్టింట నుండగలదు? పెనిమిటిని వదలిపెట్టి విశేషకాలము పుట్టింట నున్నపక్షమున ఊరివారందఱు అమ్మను, నన్ను కాకులు పొడిచినట్లు పొడవరా?"

"అలాగైన పక్షమున మీయత్తవారి తండ్రితాతలు పూర్వమునుకాపురముండిన ధనపురము వెళ్ళరాదా? అక్కడకావలసినంతమంది చుట్టాలు, బంధువులు ఉన్నారు. అక్కడ ఈలాగున నొక్కరెవ్వు నుండినక్కరలేదు. కలకత్తాలో ఉన్నంత విచారకరముగా నుండదు నీబదుకు."

"అక్కయ్యా! అక్కడ ఆంగికంబే సెక్కువ విచారముండును. ఏమంటే ధనపురములో మాయిండ్లు ఎంతో పెద్దవి. చావళ్ళు విశాలమైనవి. గదిలో మాటలాడితే ప్రతిధ్వనులు పైలుదేరును. అవి నేను వింటినా, ఆధ్వనులు దయ్యముల మాటలలాగున భ్రమపెట్టుచుండును. అక్కయ్యా! ఆపాడుకొంప నాకువద్దే తల్లీ! నేనొక్కరెవ్వు దిక్కులేని దాననై ఆయింటికి మఱల వెళ్ళుట నాకిష్టములేదు."

"అయ్యో! ఏమే అమ్మా! ఈలాగున బాధపడుచున్నదానికి నే సహాయము చేయలేక పోవుచున్నాను. పోనీ, కొన్నాళ్ళు మాయింటికి వచ్చిఉండగలవా? మేము స్వర్గామము వెళ్ళిపోవువఱకు మాతో నుండవచ్చును. నీకాప్తులైన దగ్గఱ చుట్టాలతోను బంధువులతోను కొన్నాళ్ళు హాయిగా నీవు గడుపదలచుకొంటే మీవారు మాత్రము ఒప్పుకొనరా?"

"అక్కయ్యా! మీకిష్టాలకు సాగుము నేనెంతకు? మీ రెక్కడ నున్నప్పటికి మీ మనస్సునకు సుఖమున్నది. మీయింట విచారము లుండవు. నేనువచ్చితినా, మీ సుఖముకూడ చెడిపోవును. నావిచారములు నాకష్టములు మీరు ఈదవలసివచ్చును. నామనస్సుకు నిమ్మగువుట్టినదాక, నాతల దిమ్మెక్కినదాక నేనిటువంటి యాలోచనలే చేసినాను. కాని నాకిష్టము గట్టెక్కించుగల ఉపాయము కనపడలేదు. అయినప్పటికి నావిచారములు జయించగలవని ధైర్యమున్నది. చూచికొని తెలిసికోగలిగితే దిక్కుతోచిన ఆడదానికి కరణము లేకపోలేదు."

ఈకడపటి మాటతప్ప డామె మొగమున లేవవ్వుతోచెను. కన్నులలో స్వభావవిరుద్ధమైన మెఱపు కనబడెను.

"అమ్మాయీ! ఉమా! నీమనసులో ఉన్నదేమిటో ఇప్పటికి నాతో నీవు చెప్పలేదు. నేను నీకు మనఃపటిందనే కానా? చిన్నప్పటి స్నేహితురాలను గదా, ఇంతమాత్రము నమ్మఁ గూడదా?"

"నామనసులో ఇప్పటి కేమీ శంకయు లేదే అక్కయ్యా! అలోచనలు ఒక దానినొకటి తిలుముకొని వచ్చినట్లు మనసులో నిండి పొవుచున్నవి. నాకు తల వినుఁగు పుట్టినది. ఈరాత్రి నీపరిపూర్ణదయ, నీప్రేమ నామీఁదఁజూపి ఓదార్చు, నీదయ కావలసినసమయ మిదే. నామనసులో నేమున్నదో అదియావత్తు కొద్దికాలములోనే నీకుఁ దెలియఁ గలదు."

"సరే. అలాగేకానియ్యనే ఉమా! నేను మఱల నిన్ను చూచుటకు త్వరగానే వచ్చెదను. ఆవచ్చినప్పుడు నీమనసులో నున్నదేమిటో వినిగాని వెళ్ళను. ఇప్పుడు రెండు జాముల రాత్రి అయినది. నేనిఁక వెళ్ళవలెను. భగవంతుఁడే నీకు శరణమై నిన్ను రక్షింపవలె నని నాకోరిక."

"దేవుఁడే మన కెప్పటికి శరణము." అనమాటలే ఉమనోటనుండి కడపట వచ్చెను.

బోయలు పల్లకి మేడక్రిందఁ దెట్టికొని కనిపెట్టుకొని యుండిరి. బింకను సాగనంపుటకై యుమ మేడమెట్లు దిగివచ్చెను. అక్కడనా రొండొరులను మఱల చిక్కఁగౌగిలించుకొనిరి. ఉమ బిందుకిడుపులోఁ దనతలఁ దెట్టికొని కొంచెము సేపు విచారించెను. అంతకాలమునుండి యామెహృదయములో గట్టిదాళిమువైచి బంధించిన దుఃఖమంతయు నొక్కమారు పొంగిపొరలి వ్రైపికివచ్చెను. కన్నీటిపఱదలు విపులద్వారములై ప్రవహించెను. ఆమె చాలసేపు మాటలాడ జాలక విపశ్చయై వెక్కివెక్కి రొదచ్చెను. గుండెపగిలిపోవునా యన్నట్లాయువతీరత్నము సిట్టూర్పు విడిచెను. అట్లు దుఃఖపడుచు నామెతనయందత్యంత ప్రేమయు సభిమానముఁ గలిగి యాప్రాణమిత్రమును వదలలేక మాటిమాటికి బిగియారఁ గౌగలించుకొని, యేమి తోఁచెనో కాని యాకస్మికముగా బిందును విడిచి చివాలున వేఁడ మెట్లెక్కి తన గదులలోనికిఁ బోయెను.

"దుఃఖపడు. తల్లీ! దుఃఖపడు. ఈలాగున దుఃఖపడవలసిన దని భగవంతుడు నీకొసఁ వ్రాసికొనివాఁడ." అని బేడ్డము బిందుకిడుపుకి పల్లకిలోఁ గూర్చుండెను.

తరువాత గంటసేపటి కాయువు సెమ్మదిగా దనబట్టలు, నగలు సర్దుకొను చుండెను. సుందరమైన కంఠమునుండి యామె కంఠె దీసివేసెను. మణిబంధ హస్తముల నుండి మురుగులు, పాదములనుండి యందెలుకూడ తీసివేసెను. అంచుచీర విడచి వితంతువులు కట్టుకొను సైనుపంచె తాల్చెను. గదిలోని దీప మార్పివేసెను. అవ్వల నెంత మాత్రము చప్పుడు కాకుండ బొటనవ్రేళ్ళిపై నడిచి యావలకుఁ బోయెను.

విశాలమైన యాగృహము నిశ్శబ్దమై యంధకారనిబిడమై యుండెను. సేవకు లందఱవిపణికే పంపఁబోని నిద్రపోవు చుండిరి. వాకిట నున్న దీపములు సైత మార్పివేయఁ బడెను. ఈమె మెల్లమెల్లఁగా నసేక ద్వారములు దాటి, నడిమివాకిలి దాటి చప్పుడు కాకుండ పీఠికలపుగిడియ తీసెను. తలుపు తీయఁగానే చలిగాలివ్వున వచ్చి తాకెను. చీకటిలో నుండి వచ్చియుండుటచేత వీధిలోని దీపములన్నియు నామె కన్నులలో మెఱపులల్లు మెఱసెను. ఒక నిమిషమపాటు కామె చేష్టలు దక్కి యుండెను. మఱి యొక్కనిమిషము నిదానమై నిలిచి వెనుకకు తిరిగిచూచెను. ఆనిమిషము గడచిపోయెను. ఇరువదియేండ్ల ప్రాయంపు జవ్వని, భాగ్యవంతుఁడగునొక గొప్పజమీందారుని యిల్లాలు మహాంధకారబంధుర మగు శీతకాలపు రాత్రివేళ సేకతింబ కాలిబడకను వీధులవెంబడి సంచరించుచు, నంతఃపురము విడిచి కాన్యాప్రపంచమునం బడియెను.

ఆరగంటనడచినప్పటి కామె యలసిపోయెను. ఆమె అలసిపోయి రాజవీధిప్రక్క నున్నయొకచెట్టుచాటున నిలువఁబడెను. నిలుపఁబడి చలి కోర్వలేక గజగజ వడఁకెను. ఆసమయమున మఱల నామె కిర్ధ్యము తోఁచి గుండె కొట్టు కొనెను. మఱల నింటికి బోవఁదలచి కొన్ని ఘడియలసేపు నామెతిగావలసినంత వ్యవధియుండెను. ఆమెయింటికి దారి యెఱుఁగును. పీఠికలు పప్పటికిఁ దెఱచి యుండెను. ఆమె యిల్లుజేరి, యెప్పటియట్ల కావ్రుము సేయఁచ్చును. తాత్కాలికమైన యీయున్మాదావస్థ రెండవ కంటివానికిఁ దెలియదు. బిగు చేసిన ధరోపదేశములు, ముద్దలంపులు చెవులలో గింగురు మని యామె కిప్పటికిని వినఁబడు చున్నట్లే యుండెను. ఏదో యొకొనొళ్ళిబ్బము మద స్వామినో స్త్రీధ్వన్యుమూల నామెహృదయమున నుపదేశము చేసినట్లామెకు దోఁచెను. ఆ చలిగాడ్పులు మీఁదవీచి పడకించినప్పు డాయెలనాగ యాగి సంజేహింపఁ బోచ్చెను. అప్పుడు సైతమామెయే గృహదేవత? ప్రపంచము శూన్యము.

అప్పుడు వల్లగుల్లములు లాగుచుండిన గుఱ్ఱపుబండి యాదారిని వెళ్ళెను. దాని దీపము లుళిళిళి మెఱసెను. ఆ బండిలో స్త్రీలు నవ్వినచప్పుడు వినబడెను. తెల్లని

తోడుగుట్టములు లాగుచుండిన బండియొకబండి వెంటనే యాదారిని నడచెను. అది యామె కత్యంతిసమీపమునుండి పోయెను. ఆ బండిలోని దీపములకాంతి తళతళ మని పూర్తిగా నామె మొగముపైఁ బడెను. ఆమె చటుక్కునఁగదలి యాచోటు విడిచి చెట్టువెనుక దాగెను.

బండిదీపముల నిమిషమాత్ర తేజములో నామె మొగము కనబడఁగానే బండిలో నూర్చుండిన మనుష్యులలో నొకఁడుతూడ లేవఁబోయెను. ఆతనిమిత్రుఁడది కనిపెట్టి, చెట్టుమఱుఁగున దాగిన మానవతివంకఁజూచి "ఆమె మిక్కిలి చక్కనిది. అంత అందమైన కన్నులు నేనెప్పుడు కాఁడలేదు" అని పలికెను.

"ఆమె చక్కఁదనమునుమాట నేనాలోచింపఁబోలేదు. వెలవెల బోఁయుచున్న యామెమొగము చూడఁగానే నేనెటిఁగిన స్త్రీ యొకర్తెనాకు జ్ఞాపకము వచ్చినది. ఆమె యీమెవలెనే యుండును. చాలకాలమునుండి నే నామెను జూచియుండలేదు. మొగమును బోలిన మొగము లుండుననుమాట నిజము. పోనీ చిత్రముగా నున్నది" అని రెండవయతఁడు బదులు చెప్పెను.

బండ్లు గబగబ వెళ్ళిపోయెను. చెట్టువెనుకనుండి యిమ యాపలకుఁ బోయి దాటిపోవుచున్న బండ్లవంకి, దీపములవంక విరుద్ధముగాఁజూచెను. "ప్రాణేశ్వరా! నీకు వేయినమస్కారములు. క్రుంగిపోవుచున్న నా హృదయమును మీరు పూర్తిగొన్నిరి. ఏమి చేయవలెనో నాకిప్పుడు తెలిసినది." అని తనలో నను కొని యామె యాచోటు విడిచి పోయెను.

మఱునాఁ డుదయమున ధవంజయునిగృహమున గొప్పకలవరము సంభవించినది. పెద్దపెట్టున కేడ్పువినఁబడెను. ఎప్పటియట్ల పనికి తెల్లకామె పరుపుమీఁద గనఁబడలేదు. పరిచారికలు నూతిదగ్గఱ, నడిమివాకిలిలోను జూచిరి. గాని యామె యొక్కఁడను గనఁబడ లేదు. వాకిలి తుడుచునట్టిదాసి యామెడాల్చు ప్రాఁతసేలువ నడిమివాకిలిలో దొరికినదని పట్టుకొనివచ్చెను. వీధితలుపుతీసి యున్నదని ద్వారపాలకులు చెప్పిరి. చాలసేపిటట్ల వెదకిరి. కాని యామె కనబడలేదు. గృహయజమానురా లదృశ్యయయ్యెను.

వెదుకవలసినదని పట్టణమం దన్నిచోట్లకు మనుష్యులు పంపఁబడిరి. అశ్వేష ణార్థమై ప్రతిబంధువుని యింటికి, ప్రతి మిత్రునియింటికిని పలువురు మనుష్యులు వెళ్ళిరి. అట్లు వెళ్ళిన మనుష్యులందఱు యజమానురాలి వృత్తాంతము తెలియలేదని యొక్క-

తొక్కిరు దిగులుపడుచు వచ్చిరి. బిందు గృహమునకు వెళుకఁబోయిన మనుష్యులు నిషేధము వఱకుఁ గడచినరాత్రి యుమ యింటిపద్ద నుండెనని మఱలివచ్చి చెప్పిరి.

ధనపురమునకు, వర్ధమానమునకు, తాల్పుకారునకుఁ గూడ మనుష్యులను బంపిరి. యజమానురాలి వృత్తాంత మెంతమాత్రము తెలియలేదని వారా సాయంకాలమే కాళ్ళీడ్చుకొనుచు వచ్చి చెప్పిరి.

ఉమ కనఁబడలేదని కలకత్తా పోలీసువారికి సమాచారము తెలియఁజేయఁబడెను. ధనము పోలీసువారిని విచారణకుఁ బురికొల్పును గావున సొమ్ము కర్చుపెట్టిరి. కాని పోలీసువారి విచారణలుకూడ వ్యర్థమయ్యెను. తెలిసికొనుట కాధారమేమియుఁ దెలియలేదు.

భయంకరములైన యనుమానము లంతరమనస్సులలోఁ దోఁచెను. చెఱువులు నూతులు వెదకిరి. అని వ్యర్థమయ్యెను. దిక్కులేనివారి శవములను బెట్టుచోటికి సేవకులు పోయి వెదకిరి. ఆమె శవముక్కడఁ గనఁబడలేదు.

ధనంజయుని గృహము నిరాశచే దుఃఖభాజనమయ్యెను. ఏడ్పు లొంతసేపటి కణఁగిపోయెను. పీనఁగు వెల్చిన యిల్లువలె గృహము పాడువారి యుండెను. ప్రొద్దు నిలువని శీతకాలపు దినమిట్లు వెళ్ళిపోయెను. కళాహీనమైన యా గృహముమోద వెఱపుఁ గొలుపునట్టి సాయంకాలచ్ఛాయలు వ్యాపించెను. చేసిన భోగట్ట యంతయు వ్యర్థమయ్యెను. వెదుకి వెళ్ళినవా రందఱొకే పదలుకొని వెనుకకు వచ్చిరి. ఆమెను గుఱించి యేమియుం దెలియలేదు.

దీపములు పెట్టినతెరువాత నుడికినబట్టలు దీసికొని యింటిచాకలిది వచ్చెను. యజమానురాలిని గూర్చి చాకలిదేమో చెప్పఁదలఁచుకొన్నందున విలపించుచున్నవారు దానిచుట్టుఁ జేరిరి; కాని దానికథ స్వల్పము. విచారకరము.

కలకత్తానగరమునందలి స్త్రీలు తెల్లవారుజామున హుగ్లీనదిలో స్నానము చేయుటకుఁ బోవు వేళికుముందే యజమానురాలు నదియొడ్డున నొంటిగఁ దనకుఁ గనఁబడినట్లది చెప్పెను. పట్టణము మేలుకొనకమునుపే పొందలకడ స్నానముచేసి వెళ్ళుటకై యామె తెల్లవారుఝామున నదియొడ్డునకు వచ్చి యుండవచ్చునని చూచినది తలంచి

యొకటి రెండు మాటలుమాత్రమే యామెతో మాటలాడి తిన దారింబోయెను. ఆది మఱల నామెను జూడలేదు.

చాకలి దీక్షిత జెప్పు చుండగాఁ వినువారు నోట మాట లేక చూడఁ జొచ్చిరి. తమయభిమానురాలు కలకత్తాలో నేవిధముగా జీవించెనో వారందఁ జెఱుఁగుదురు. ఆమె హృదయములో నెట్టితలఁపు లుండెనో వారికిఁ దెలియును. చిరకాలక్లేశ మనుభవించు చున్న మందభాగ్యురా లగు తన యభిమానురాలు తెల్లవారుజామున స్నానము చేయు టకుఁ గాకి నిరంతిరాయ సుఖ వేదనలుండి విముక్తిఁ బడయుటకై పరమపావనమగు భాగీరథీమాతృ గర్భమున శాశ్వతనివాసము చేసి కొనుటకై నదితీరమునకు వెళ్ళి యుండు నని వారి మనంబుఁ జనించెను. జనించినతోడనే గొల్లలను మాలపల్లెవారిని పెద్దపెట్టున కేడ్చిరి.

కడిచినరాత్రి ధనంజయుఁడు విలాసధామము లగు తన మిత్రులతోడ గుట్టుపు బగ్గమీఁద నూరుబ్రాటకు షికారుపోయి మిక్కిలి ప్రొద్దుపోయిన తరువాత మఱలి వచ్చెను. ఆతఁడు బాడి దిగునప్పటికి మద్యపుమైకమువల్ల గలిగిన యెఱుపు ముగమునుండి జారలేదు నడచు నప్పు డిడుగులు నిలువకి తిడబడెను. సేవకులు చేయూతయిచ్చిమేడలో నతని గదిలోనికిఁ దీసికొనివెళ్ళి యతిభార్య కినఁబడుట లేదనువార్త మెల్లగాఁ జెప్పిరి. ఆదిపిడుగుపాటువలె నాకస్మికమై భయంకరమై యతిపైఁ బడి నిర్విణ్ణునిఁ జేసెను. మద్యపునుత్తుచేత నదివరకే తఱతిరిగి తూలు చున్న యాపయనుకాఁ డది విని నిశ్చేష్టుఁ డయ్యెను.

ఆశాంతరిము భార్యనిచిలోనికి వెళ్ళి మిఁదకుమినుకు మను దీపపువెలుఁగున నేమియుం దోఁచక తెల్లవారుఝామునకు నిట్టట్టు పచారు చేసెను. అతని హృదయము పూర్వము దయా వంతమైన దగుటచే నతఁ డప్పు డింత సుర్వర్తనుఁడైనను దురంతమైన యాదుర్వ్యసనము వాని హృదయమునుండి జాలని వెడలఁగొట్ట లేకపోయెను. తాపపూరితముఁ జేసి యాలోచ నలచేత మద్యప్రకోప మెగిరిపోయెను. పగటిలాలసకుఁ బాత్రమైనవోధ మెట్టువచ్చి నచ్చే లలితవిలాసమై, లావణ్యరాశియై కొంజిగురాకువలె మెత్తనై కృపారస నిలయమై యామె యతినిం జేరెను. నూతన సమాగమ మైన యాదినములలో స్త్రీసమాజమైన యామె గాఢానురాగము, సుధురవిలాసము, మనోజ్ఞసురతములు, రవాస్యభాషలు, శృంగార చేష్టలు, చిఱునవ్వులు నతనియధీనమే చేసెను. ఆతనికంటె నామెకుఁ బ్రేమస్థానములేదు. అంతకంటె నన్యుఁ బూచి యెఱుఁగదు. సలచి యెఱుఁగదు. ప్రతిరాత్రి యాయెలనాగ యతని ప్రక్కను గూర్చుండి, తనహృదయ మాతని పక్షమునం జేర్చి మనోజ్ఞము లైన

తనయాలోచనలను, తనకోర్కెలను, తన కష్టసుఖంబులను వతనిచెవిలో రహస్యంబుగా జెప్పి యతనిమన సుప్పొంగఁజేసెను. అతని కన్నులముందటనే యాచిగురుబోడి బాల్యమును విడిచి మిసమిసలాడు నిండుజవ్వని యయ్యెను. ఆలరుఁదీగ మ్రానును వల్లుఁగొను తెఱఁగున నామె యతని వలపునఁ దగులుకొని యుండెను. ఆంతే కాదు. ప్రాణాంతముపఱకు నప్పురుషసాధ్వి మూగదియుం బోలె నియ్యో, మెట్టో యనక, యెట్టిపరాభవములు ప్రాప్తించినను, నేదియు ననక కన్నులప్పగించి కాంతియొగ వానిననుభవించెను. ప్రియురాలులేని యాశూన్యగేహమున జూచినకొలఁది వతనికన్నులనుండి చుక్కలెనుక చుక్క పొడమి, యెట్టని చెక్కులనుండి దిగజారఁ జొచ్చెను. తాను మొగముఁ జూడకపోయినప్పటికి, నాత్మహత్య గావించి కొన వలసినంత దురవస్థకుఁ దోలివప్పటికిఁ దన్నే దైవముగా నమ్ముకొని ప్రేమించిన యాకాంతిపై వతనితలఁపులు పాఱెను.

బండిదీపముల తళతళకాంతులు ప్రసరింపనప్పుడు విధిలో దనకుఁ గలఁబడిన యావెల్లమొగము మనస్సున మఱల నిల్చెను. ఆనడుమ జబ్బుపడినందున రోగచిహ్నములామె ముఖమును బాయలేదు. కాని దీర్ఘ విచారచ్ఛాయలు బలవత్తరములై, రోగచిహ్నములం గప్పివేసినట్లుండెను. ఆమె కన్నులు బండిలోఁ గూర్చుండి పోవుచున్నప్పుడొక్కనిమిష మటులిటులై నిలిచెను. ఆనిమిషమం దామెకు మనసులో నింతకయాళవొడమి యుండవచ్చును. అది ప్రేమాస్పద మైన నిమిషము. ఆకన్నుల కితఁడు తగిన ప్రత్యుత్తర మీయలేదు అంచుచేత నవి కాళ్ళుచేయుగా మూసుకొంచుకొని పోయెను.

దీర్ఘ విషాదమున గుండె పగిలిన యాయింతి సర్దిచక్కగా నమర్చిన ముద్దినుసు చీలను ధన జయుఁడు మఱల సరిచెసి. కాపురము చేసిన యెనిమిదేండ్లు ధరించి చిట్ట చివరకుఁ దన ప్రాణనాథునికే విడిచిపోయిన నగల నితఁడు పైకిఁ దీసెను. ఆమె చక్కనిసెన్నొసటి పై మున్న వెలయుచుండిన వజ్రాల పాపటబిందువును, నామె వక్షస్థలము నలంకరించుచు వచ్చిన యాణిముత్యాలహారమును, పునస్సంధానము నాటి రాత్రి తాను స్వయముగా నిచ్చిన కంకణాలును, మటీలోన్ని యితరాభరణములును, నొక్కొక్కటిగాఁ, దీసి పరుసగాఁ దనయెదుటఁ బెట్టుకొనెను. అంచులో నొక్కొక్కదాని జూచినప్పు డతని కొక్కొకపూర్వ వృత్తాంతము జ్ఞప్తికివచ్చెను. ఒక్కొక్క మహోన్నత సమయము తలఁపునకుం దట్టను. ఎన్నో మాసములనుండియుఁ గొన్ని సంవత్సరముల నుండియు నతనిని విడిచిపోయిన తలంపులు తండోపతండములుగా నప్పుడు వచ్చి యతని

మనను నాక్రమించెను. భార్యక్రొత్తగా గాఁపురమునకు వచ్చినప్పుడు తన హృదయ
మును మధురముగాను బవిత్రముగాను జేసిన యనేకవిషయములు, పలుతావులు వాని
శూన్యమనస్సున కప్పుడు జ్ఞప్తికి వచ్చెను.

తండ్రిపేరు పాడుచేసి, తల్లి మందలింపులు సరకుసేయక యతఁడు యథేచ్ఛముగా
సంచరించెను. పితృపితామహార్జితమైన ధనము దుర్వ్యయముచేసెను. వీధులలోని మురికి
కాలువలలోనుండు బోదురుకప్పలకన్న నీచులగు స్త్రీ పురుషులతో వసతఁడు సహవాసము
చేసెను. స్త్రీజన సహజమైన హృదయపూర్వ కానురాగముతోఁ దనచెట్టఁబట్టివచ్చిన
ప్రాణమిత్రముయొక్క ప్రేమను నిష్కారణముగా చెండనాడుకొనెను. ఆతఁడు భార్యా
భర్తల కుండవలసిన ప్రేమబంధములనెల్లఁ ద్రెంపివేసెను. మానవహృదయమునందుండు
దయాధర్మములను దగ్ధముచేసెను. ఉన్నతభావములనెల్ల నీచపఱచెను. తిన్ను నమ్మి, వలచి
యిలఁజొచ్చిన పరమసాధ్వియైన భార్యను బహుమానములు, బహుదినములు బాధపెట్టి,
మనోవ్యథపాలుజేసి తుదకు బలవన్మరణము చేసికొనవలసిన దుస్థితిపాలుచేసెను. తాను
తెచ్చిపెట్టిన వినాశనమును దలఁచుతలచిచూడ నా త్రాగుబోతునకు, నా ధూర్తవిటునకుఁ
బశ్చాత్తాపము కలుగఁజొచ్చెను. ప్రియురాలిసంబంధమైన వస్తువులలో నప్పటికి మిగిలి
యున్న చీరలమీఁదను, వగలమీఁదను, శూన్యమందిరములోని గోడలమీఁదను వాని
దృష్టి ప్రసరింపఁగానే పట్టలేనంత దుఃఖమతని మనంబునఁ బొడమి మనస్సు బ్రద్దలుచేసి
కొని పైకివచ్చి మందిమందుఁ బ్రతిధ్వనించెను.

ప్రభాతకాల సంబంధములైన తెల్లనివెలుఁగులు గదిలోఁ బ్రవేశించి సుఖమలిన
మైన యాతని మొగమును మీఁదను గుంటలుపడిన యతని కన్నులమీఁదను బడెను. ఆ
వెలుగునఁ బ్రియురాలి చిరుమడతలలోఁ తెల్లని వస్త్రమొంటి యతనికింటఁబడెను. అది
యొకజాబు. ధనంబయుఁడు చెదిరిన లేఖవెండ్రుకలను వెనుకకు సర్దుకొని, వడఁకుచున్న
హస్తములతోఁ బ్రియురాలుగ్రాసినయాజాబునందుకొనెను. ఆలేఖమీఁదవ్రాయునప్పుఁ
భార్య కంటనుండి పడిన బాష్పబిందుపుల డాగులప్పటికిని గానవచ్చుచుండెను. ఆ
జాబునం దిట్లుండెను.

"భర్తగారూ!—నేను మీ దృష్టికిఁ బరకాలమునుండి భార్యను గాఁబోయినను
నేను వెళ్ళిపోవుచున్నదానను గాచున మిక్కిలిదారుణమైన యీ పేరుతో మిమ్ము కడసారి
పిలుచుచుండు.

నేను మీయింటికివచ్చి, మీయన్నముదిని, యెనిమిది సంవత్సరములపాటు మీయిల్లాలనిపించుకొని, మీప్రేమ సంపాదించుకొని యుంటిని. ప్రలోభ్యయొక్క పరుషవాక్యమైన పలుకుక, కోపాలోచనము కొంచెమైన గుండెలలో నిలుపక నేనిప్పుడు మిమ్ము పదలిపెట్టి వెళ్ళిదలచు కొన్నాను నా ప్రాణము 'హరీ' యనుపటకు నేను మునుపటి ప్రేమనే మీమీద నిలిపి మిమ్మే తలచుకొనుచుంటిని. మీరును మనుపు ప్రేమించిన చిన్నదానిని జ్ఞాపకముంచుకొనుటకై ప్రయత్నింపుడు.

ప్రొత్తగానేను కాపురమునకువచ్చిన దినములలోనే నేను మీకంటి కసవ్యముగా నుండక ప్రేమాస్పదురాలనై యుంటిని. ఆ మంచిదినములనే తలచుకొని నేనిప్పుడు చనిపోయెదను. నేను మీపాదముల సన్నిధిని గూర్చుండి కరుణారసమొలికిన్ను మీ నేత్రములవంక దనివితీరక చూచుచు, వలపులు గులుకు మీ పలుకులనే నా చెవులకు విందుచేసికొనుచు నెప్పటికి నీ రాత్రియే యుండవలయును గాని తెల్లవారకూడదని కోరుకొనుచు దీర్ఘమైన యా శీతకాలపు రాత్రులనే తలచుకొనుచుబోయెదను. పగలెల్ల పాటుపడియో, పయనమునొసీయో శ్రమపడి మీరువచ్చి మిక్కిలి మక్కువతో నన్ను దగ్గర గౌగలించుకొన్నప్పుడు మీ బాహుబంధనమునకంటె స్వర్గము విశేషసౌఖ్య ప్రదముగా నుండదని నేననుకొంటిని. అట్టి సమయములను గొన్నిటిని నేనిప్పుడు స్మరించుకొనియెద.

ఆ యానందము శాశ్వతముగా నేనుభవింతు ననుకొంటిని. కాని దైవనిర్ణయము మఱియొకలాగయ్యెను. అందుకు నేను చింతింపవలెను. నా హృదయమెంతో పరితపించినది. నాతల నిమ్ముసట్టినది. ప్రపంచమంతయు చీకటికోణమై సంతోషశూన్యమైనంతనే దిక్కులేక నేను భగవంతునే శరణుజొచ్చితిని.

నేనింతలోతు మనోవ్యధ పడుచున్నను పతివ్రతాధర్మము నడుపుటకై ప్రయత్నించితిని. నేను తెలిసియో తెలియకయో యెన్నడైన నాధర్మము తప్పియుంటినేని ప్రాణేశ్వరా! మీరు నన్ను క్షమింప వలయును. మనసు విరిగి పోయినపుడు కోపోద్రేకముచే నవరానిమాట లాడినపక్షమునను, మనోవ్యధాభారమున నేను మీ మొగముం జూడక వినువుకొన్న పక్షమనను, ప్రాణేశ్వరా! మీరు నన్ను క్షమింపవలయును. ఈ జీవితములో నేను మిమ్ము కోరినట్టి నా కడపటికోరిక యిదియే. బాష్పపూరితములైన కన్నులతో మిమ్మీకోరిక కోరుచున్నాను. మఱియొకకోరిక కోరుటకు నేను బ్రతుకను,

నేను పోయినతరువాత మీరు సుఖింపుడు. మీరు గొప్ప కుటుంబములోపుట్టి వారు. మీరన్న దేశమందంతట గౌరవము కలదు. మీశత్రు మగునేని మీవెనుకటి పిచ్చి జీవనమును మటుచిపొండు. మిమ్ము నాశనముచేయుచున్న మిత్రులను విడిచిపెట్టి స్వతంత్రముగా బ్రతుకుడు. మీహృదయము మిక్కిలి మంచిది. ఆంతఃకరణశుద్ధిగా వడుము కొనుడు.

ఆపద్బాంధవుడైన పరమేశ్వరునివైపునకు మీయాలోచనలను బ్రసరింపఁ జేయుడు. వర్ధమానపట్టణమున నొక పాషణస్థలము కలదు. అక్కడనూటయెనుబది దేవాలయములు కలవు. అవి యొకదానిప్రక్కి నొకటిగా నున్నవి. ఒక్కొక్కి దేవాలయమున నొక్కొక్కి విగ్రహముకలదు. అప్పుడప్పు డాదేవాలయములకుఁ బోయి విగ్రహరూపముతో నెవ్వనిని గనఁబఱుచుటకు మనము వ్యర్థముగాఁ బ్రయత్నింతుమో యట్టి లోకేశ్వరుని భక్తితో నారాధింపుడు. మంచివారుపించుకొనుటకు, గొప్పకార్యములు చేయుటకుఁ బ్రయత్నింపుడు. మీకు సుఖజీవనము గాక! దుఃఖభాజనమైన తన జీవితముయొక్క తుదవఱకు మిమ్మే ప్రేమించిన మందభాగ్యురాలగు నీ స్త్రీని జ్ఞాపకముంచుకొనుడు."

ఱణకు చున్న యాతనినేతులనుండి యాజాలు క్రిందఁబడెను. ఆ మందభాగ్యుఁడు తలతిరుగుటచే ముందుకతూలి హస్తములు చాచి నేలఁబడి మూర్ఛిల్లెను.

సుధాశరచ్చంద్రము

మూడవ భాగము.

పదునాఱవ ప్రకరణము

దేవాలయము.

స్వప్నము

తత్ప్రభవమైన కాళీరాణీంజిలో భర్తయైన జగత్కిశోరరాయలకు శ్రద్ధతో సంరక్షణ సేయుచుండెను. ఆది కలకత్తానగరమున కెగువను రైలుమార్గమున నూటయిరువది మైళ్ళదూరమున నున్నది. అక్కడ బొగ్గుగను లుండుటచేత రమారమి యేఁబది సంవత్సరములనుండి రాణీగంజి ముఖ్యక్షేత్ర మైనది. ఇంగ్లీషు కంపెనీలు బొగ్గుగనులలో బనిచేయుటనిమిత్తము కూలివాండ్రను విశేషసంఖ్యలుగఁ జెట్టి దేశమునకుఁ గావలసిన బొగ్గులను త్రవ్వించి సిద్ధముచేయుచున్నవి. ధనవంతులై, వ్యవహారకుతూహలులైన హిందూదేశపు లనేకులుకూడ స్వయముగా గనులు త్రవ్వించుటకుఁ బ్రారంభించిరి. ఎన్నో చిన్నగనులలో పాటి పెట్టుబడి మీఁదనే పని జరుగుచున్నది. గనులలోనుండి త్రవ్వితెచ్చినబొగ్గు హిందూదేశములో నున్న పాగబండ్లనిమిత్తము పాగయోడల నిమిత్తము నుపయోగపడుటయేకాక కలకత్తా మొదలగుసహరములలో వంటకట్టెలకు మాటుగాగృహములలో నుపయోగింపఁ బడుచున్నది.

గనులున్న యితరస్థలముల వలెనే రాణిగంజియు ముఱికిపట్టణము. అక్కడి గాలి బొగ్గుగమ్మలో నిండియుండును ఆయినను నేల మిట్టపల్లములు గలిగి మొత్తముమీఁద శుభ్రముగా నుండును. స్వాస్థ్యబలము కలిగించుచుది. గనులకు దూరముగా మంచిమంచి భవనములున్నవి. అవి శీతకాలములో మిక్కిలి సుఖప్రదముగా నుండును. కలకత్తానుండియు, వర్ధమానపట్టణమునుండియు జనులనేకులు తమదేహాస్థితి

చక్కఁజేసికొనుటకై రాణిగంజికిఁబోయి యీ భవనములలో నివసించు చుండురు. జగత్కిశోరరాయలునిమిత్తము పెద్దభవనమొకటి యద్దెకుఁ బుచ్చుకొనిరి.

ఆ రోగియొక్క దురదృష్టముచేత నతనివెంట తల్లి, భార్య గాక ముగ్గురు మేనత్తలు వఱిగొండఱు దూరపుఁబంట్లనులు చాలమంది పిల్లలు వచ్చిరి. వారందఱు తమ్ము రానిమ్మని బతిమాలుకొని రోగివెంట వచ్చిరి. ఆతని భార్యతోఁ గలిసి యతని కుపచారము చేయవలయు ననియే వారి ముఖ్యసంకల్పము. తనమీఁద వారి కంత దయ యుండినందుకు జగత్కిశోరరాయలు సంతసించెను. కాని పెద్దకుటుంబపు గొడవ మంచ మెక్కి ప్రశాంతిఁ గోరుచున్న యా రోగికి సరిపడక రోగము తిరుగఁబెట్టెను. తిరుగఁ బెట్టినప్పుడు జీవించునా లేదా యని యెల్లవారికిని భయము కలిగెను.

ఆ స్థలమందున్న యింగ్లీషువైద్యుఁడు క్రమముగా వచ్చి రోగినిఁజూచి, శ్రద్ధతో మందిచ్చుచుండెను. కాని యిట్లోనున్న యాఁడివాండ్రు పలుమాఱు కవిరాజులను బిలిపించియు, సన్యాసులను రప్పించియు, శాస్త్రవేత్తలను బిలిపించియు, జ్యోతిశ్శాస్త్ర జ్ఞులను రావించియు సలహా యడుగుచుందురు. బంగాళాదేశములో వైద్యులను గవిరాజు లందురు. ముసలమ్మలు చాలమంది కిశోరరాయని తల్లినిఁ జుచ్చి, తీర్థయాత్రలు చేసినందువల్ల మహాదృష్టముగా వచ్చెకుఁ రోగములు కుమరునని చెప్పుచుందురు.

అందులో నొక్కతె యిట్లనియె.

"అమ్మా! రాణిగంజిలో నున్న యింగ్లీషుడాక్టరుకు శస్త్రవైద్యము బాగుగాఁ దెలియును. ఆకస్మాత్తుగా వచ్చినరోగముల కింగ్లీషువైద్యము పనికివచ్చుట గాని మన దీర్ఘవ్యాధుల సంగతి ఆ డాక్టరుకుఁ దెలియదు. తల్లీ! నా మాట నమ్ము. మన కవిరాజులు పెద్దవాండ్రు. లోకానుభవము గలవారు. రోగలక్షణములను చక్కఁగా గ్రహించి నెమ్మదిగా వైద్యముచేసి, లోంచె మూలస్థానైపుటికి రోగములు నిశ్శేషముగా కుదిర్చివేయఁగలరు. ఎన్నో నెలలు వర్షాకాపు మన్నెజ్వరము పట్టుకొని మా కుట్టివానిని పీల్చి పిప్పిచేసినది. మొదట నింగ్లీషువైద్యునిచేతకు వెళ్ళిగా క్వయినా, పాపాణము మాత్రమే యిచ్చినాఁడు. ఎప్పటి కదే మందు. క్వయినా లొన్నాళ్ళవరకు జ్వరము నణఁచిపెట్టినది. కాని రోగము నిశ్శేషముగా మానలేదు. చిట్టచివఱకు నేను మా పిల్లవానిని సనాతిక్‌బట్టీలో నున్న కవిరాజావద్దకుఁ బంపితిని. ఆయన మందులు మహాద్భుతములు. ఆయనపేరు దేశమంతట ప్రాఁగుచున్నది; ఆయన మా కుట్టివాని నాఱుమాసము లింటఁబెట్టుకొని, పథ్యపానములు స్వయముగాఁజూచి నడిపి సుంచిమందు లిచ్చినాఁడు.

మా పిల్లవాని శరీరము వజ్రశరీరమైనది. హాయిగా నింటికి వచ్చినాడు. ఆప్పు డున్నంత బలముగాను, ఆరోగ్యముగాను, మావాడు మరెప్పుడు లేడు. మన కవిరాజులలోఁ బెద్దవారి నెవరినైన వడుగు తిల్లీ ! మన దీర్ఘవ్యాధులు వారెఱుంగునుగు క్షణములో కుదిర్చివేయుదురు. పరమేశ్వరుఁడే మీ కుమారునకు దీర్ఘాయువిచ్చి, సిరి, సంతతిచ్చి రక్షించఁగలఁ డమ్మా !"

కిశోరరాయుని కెట్లున్నదో విచారించుటకు వచ్చిన మరియొక యువ్వ యందుకొని యిట్లు చెప్పెను.

"వైద్యు లేమిచేయఁగల రమ్మా ! చావు బ్రతుకులు సర్వేశ్వరుని చేతిలోనున్నవి. రోగములు తెచ్చిపెట్టఁ గలవాఁ డతఁడే. కుదర్చఁగలవాఁ డతఁడే. ఎన్ని సంవత్సరములో నేను శూలనొప్పినల్ల నానాబాధలు పడిపడి, అన్ని మందులు త్రిమ్మఁగలేదమ్మా ? మంచుల వల్ల కుదిరినదా నాకు ? చిట్టచివఱ కొక సన్యాసివచ్చి తారకేశ్వరక్షేత్రమునకు యాత్ర వెళ్ళివలసిన దని చెప్పినాఁడమ్మా. నేను కాలినడకనే ఆ క్షేత్రమునకు వెళ్ళి ఆక్కడ తీర్థవిధులు చేసికొని, వెండ్రుకలు తీయించుకొని వచ్చితిని. మూఁడవనాఁడు రాత్రి తారకేశ్వరుని దయవల్ల నే నొక కలగంటిని. ఆ కలలో నా కెవరో యింత ప్రసాదమిచ్చిరి. ఇచ్చిన పురుషుఁడు కనఁబడలేదుగాని చేయికనఁబడెను. ఆదే నా కన్నిమంచుల కంటె నా కెక్కువమందైనది. తారకేశ్వరములో నే నొక వారముండి త్రొత్తదానినై వచ్చితిని. నాటికి నేటికి శూలనొప్పి రాలేదు. ఆముగ్గురమూ వచ్చేనా భగవంతుఁడే మన రోగముల నన్నిటిని మాన్పఁగలఁడు. మీ కొడుకు కెంతోమందిని బోషించుచున్నాఁడు. ఎంతోమందికి సహాయము చేయుచున్నాఁడు. భగవంతుఁ డాయనను జల్లుకుదిర్చి బాగు చేయకపోడు."

తన యిద్దఱు పిల్లలను మెటఁచెట్టుకొని వారిం బాచిపోవ్రటము పట్ట్ర మానవ ముసలమ్మ యిలాగనెను.

"తీసికొని పోఁగలవాఁడు భగవంతుఁడే. ఇవ్వఁగలవాఁడు భగవంతుఁడే. జగన్నాథ స్వామి వారి యనుగ్రహము లేకపోయిన పక్షమున నాకీ పిల్లలిద్దఱు దక్కుదురా ? ఎందుకమ్మా, నేను తారకేశ్వరమునకు వెళ్ళినతరువాత పుట్టిన ప్రతి పిల్ల ఎవో రోగపడి, చచ్చిపోయినది. ఇల్లు వల్లకాఁడై పోయినది. సంతోషము లేమిటో యీ మొగమున కెన్నఁడులేదు. ఇలాగనుచుఁ గన్నమ్మనుండి చకచకా మాయింటికి వచ్చినాఁడు.

ఆయన మూగొడవవిని భయములే దని చెప్పి దీవించి, జగన్నాధస్వామి యొక్కడే రక్షింపగలడు గాని యితరులకు సాధ్యముకాదని చెప్పి, జగన్నాధయాత్ర చేవలసిన దన్నాడు. అమ్మా ! జగన్నాధమంటే చాలదూరము. రైలుమీద కలకత్తా వెళ్ళినాము. అక్కడనుంచి పాగయోడనెక్కి సముద్రము దాటినాము. సముద్ర మంతో ఆల్లకల్లోలముగా నుండినది. కెరటము లెత్తుగా లేచినవి. ఊర్పుస్సు గదులలోనికి నీరుపచ్చినది. నాలుగుప్రక్కల నల్లనీళ్ళసముద్రమును చూచినప్పుడు నేను మాఱు జన్మమధ్యములో నేలచూతు ననుకో లేదు. కాని నేను జగన్నాధస్వామినే నమ్ముకొని రాత్రి నాలుగు జాములు ఆతనినే స్మరణచేసికొనుచుంటిని. మఱునాడు దయమున మేము క్షేమముగా లేవుజేరితిమి. తిరువాతి ఏడుపగళ్ళు, ఏడురాత్రులు పుణ్యసరస్సులలో నేను స్నానములుచేసి, స్వామివారి రథోత్సవమును జూచితిని. ఏడవనాటి రాత్రి జగన్నాధ స్వామి నా కొకస్వప్నము కనిపించెను. తిరువాతి నేనుమాయూరికి వచ్చితిని. ఆవల ఈరెండు కాయము కాచినవి. ఈగడియపటకు ఈబిడ్డలమొగము చూచుకొని సంతోషించుచుగల ఆదృష్టము పట్టినది. పెద్దపిల్ల వాని కేడేండ్లు. చిన్నపిల్లవానికి ఆయిదేండ్లు వయస్సు. అమ్మా ! నాబిడ్డలనద్దతీని దీవింపు నీవు పుణ్యాత్మురాలవు తల్లీ! భగవంతుడు నీదీవనలు విని, మావంశము నిలిపి యీ యిద్దఱు పిల్లలను రక్షించును."

చూడవచ్చినవా రాయన్ను విడిచి పోవునప్పటికి మిక్కిలి వ్యాధుపోయెను. రాత్రులు సరిగా నిద్రింపక కొడుకుమంచము కనిపెట్టుకొని, యతని యవస్థ చూచుచు పగలతని పథ్యపానములు చేయించుచు నొక్కనిమిస మైనవిశ్రాంతి యెఱుఁగక కష్టపడు చుండినప్పటికి కీళ్ళరాయనిపెల్లి దెచ్చుస్థితి యించుకేనియుఁ జెడలేదు. ఈమెకే కాదు. హిందూదేశమం దసేకవృద్ధవితంతువులకు రోగపీడితులైనవారి కుపచారము చేయుటయే పరమార్థము. ఆరాత్రి ప్రొద్దుపోయినప్పటికి నామె చూడవచ్చినవారితో మాటాడి సాగనంపి కుమారుడు పండుకొన్నగది లోనికి వెళ్ళెను. కుమారుడు నిద్రించుచుండెను. కోడలు మగనిపాదములవద్ద కొంగుపఱుచుకొని పండుకొనెను. అవ్వతరమామె తనగది లోనికిఁ బోయి కొంతసేపు మేలుకొని తెల్లవారుజామునఁ గన్నుమూసెను.

చేకువ నామె కొకస్వప్నము వచ్చెను. రోగపీడితుఁడైన కుమారుని విషయమై యత్యంతము తపించు చున్న యామెహృదయమున కాకలి యమృత ప్రాయమయ్యెను. ఆకల యిట్టిది. భయంకరమైన చీఁకటి రాత్రివేళ నామె యొక్కయడవిలోఁ దన కుమారునివెంటఁ బయనమై వెళ్ళుచుండె నట. ఘాతుకమృగములు చింత నిప్పులవంటి

పెద్దకన్నులు తెఱచి, యామెవంక జేతిపాఱచూచు చుండెనఁట. దూరమునుండి నక్కలు కూయుచుండె నఁట. ఆమె దారితప్పి కాళ్ళు పొక్కులెక్కునట్లు మిక్కిలి శ్రమపడి నడిచి కొడుకుతోఁ బయనము చేసె నఁట. కాని మార్గము దొరక లేదఁట. ఆదుఃఖములో నామెముఁఖించి బిగ్గఱగా జగన్నాథస్వామినిఁ బిలిచి వేడుకొనె నఁట వెంటనే తూర్పున వెలుఁగు కనబడెనట. దూరమునుండి యెవ్వరో చేయెత్తి "ఇదిదారి, ఇటు రండు, రం" డని పిలిచి రఁట. అప్పు డామెకు ధైర్యము కలిగెనఁట. అంతట వా రందఱు మహారణ్యమును గడుచుపఱతకు, లేఁత సూర్యునియెండ పొలములమీఁదనుగ్రామముల మీఁదను వ్యాపించుపఱతకు, నడిచి రఁట. తరువాత నామె కుమారుఁడు రోగముపోయి, బలముకలిగి సుఖముగా నింటికి నడిచివెళ్ళె నఁట. కాని యామెతన్నుఁ బిలిచినపురుషునిఁ బూజించె నఁట. అప్పుడీవిధమైనధ్వని యామెకువినఁబడెనఁట. "అవ్వా! సముద్రతీరము నందుఁ గాపురమున్న వాఁడను నేనే" అంతలో మెలఁకువవచ్చెను. ఆమె కన్నులు తెఱచి చూచునప్పటికి జాలకట్టలలోనుండి సూర్యునివెలుఁగుగదిలోఁ బ్రవేశించు చుండెను. మెల కువ పచ్చినప్పటికి స్వప్నములో వినఁబడిన మాటలధ్వని యామె చెవిలో ఖంగు మని కొంతసేపటివఱకు వినఁబడుచునట్లే యుండెను.

ఆమె తిరిగి గృహమందున్నవారి కందఱకుఁ జెప్పఁగానే, యింటిలోఁ బెద్ద కిలిబిలి పుట్టెను. ఆడిగినవారి కందఱకు విసుగు లేక యామె తాను కన్న కలతెఱఁగు మఱలమఱలఁ జెప్పెను. విష్ణుమూలమ్మ లెందఱో కన్నుల నానంద బాష్పములుగార జగత్కిశోరరాయుఁడు శీఘ్రకాలములోనే యారోగ్యవశ ప్రాప్తిం మని చెప్పిరి. జగన్నాథస్వామివారి యాలయమునకు జగత్కిశోరరాయలు యాత్ర చేసినపక్షమున నతఁడో రోగబాధ నివారింపఁజేయు వని, స్వప్న ఫలము చెప్పుటకై వచ్చిన పురోహితుఁడు పండాలు కల విప్పి చెప్పిరి. కిశోరరాయనితల్లికి స్వప్నములు కలిగెను ఫలము కుమారుని దీర్ఘరోగ్యము బాగుపడుటయే గాక మఱియొ విశేషముగూడ నుండునని తోఁచెను. కాని యామె తనయభిప్రాయము నెవ్వరికినిఁ జెప్పలేదు.

ఎనిమిదినెలలు చూచుకొన్నాఁడే కలకత్తానుండి రాణిగఁడ్డి వచ్చెను. గాఁగాఁ తోఁబుట్టువు దిరిగివచ్చినందుకు గూడవల్లి వృత్తాంతము చెప్పెను. అది వి ని కలచిన్నారెడ్డి భీతుఁడయ్యెను. "అమ్మమ్మా! జగన్నాథస్వామి మనమీఁద నుగ్రహం పచ్చినది అందు కాకిలియే ఆనవాలు. ఈసంకల్పము నీవు సహాయము చేసి నెఱవేర్చవలసు."

"కాని, అక్కయ్యా! ఇది పిచ్చిపని. శరీరములో డబ్బెత్తు బలమైనను లేనప్పుడు నీ మగనిని తీర్థయాత్రకు దీసికొనిపోవుట కేవలము పిచ్చిపని. ఆది దీర్ఘప్రయాణము, ప్రయాణపు బడలిక భావను జంపివేయును."

"కాదు, తమ్ముడూ! ఆలాగుకాదు. జగన్నాథస్వామి అనుగ్రహించిన పట్టి మున ప్రయాణపు బడలికయే యుండదు. ఆయన తల్లికి ఈయాత్ర యిష్టము. మేన త్తల కిష్టము. మీ బావగారు కూడ వెళ్ళి నిశ్చయించుకొన్నారు. తమ్ముడూ! నీవు సహాయము చేయవలెను. మాలో కెల్ల దృఢమైనవాడవు నీవే. నీ సహాయము లేనిదే యీ పనికాదు. ఈ తీర్థయాత్ర మాచేత నీవు చేయింపవలెను."

ఆ మాటలు విని శరచ్చంద్రు డాశ్చర్యపడెను. రోగికి దనచేత సైనంతిసాయము చేయుటకు, మంచివైద్యము చేయించి బ్రతికించుటకు గంపంకయాళతో నత డక్కడకు వచ్చెను. కాని యొక ముసలమ్మకన్న పిచ్చి కలను బట్టి యీమె యాజ్ఞాప్రకారము తీర్థయాత్రచేసి, రోగిప్రాణము దీయుటకై యొక పన్నుగడ బయలుదేరెనను.

ఆ యాత్రి నాపివేయుటకు దనశక్యము కాదని యతడు గ్రహించెను. ఆయినను తన శక్య మైనంతవఱ కాపన్నుగడ సాగకుండ జేయుటకును, బావగారికి దీర్ఘప్రయాణము చేయుటకు శరీరదార్ఢ్యము గలుగుపరకు యాత్ర నిలుపుచేయుటకును సర్వప్రయత్నములు విధిగా నతఁడు చేయదలచుకొనెను.

మధ్యాహ్న మతిడు రాణిగంజిలోనున్న యింగ్లీషు డాక్టరును జూడబోయెను. రోగి విషయమై యతడు పుచ్చుకొనుచున్న జాగ్రత్తకును శ్రద్ధకును శరచ్చంద్రు డతని యెడ తనకుగల కృతజ్ఞతను జూపుచు బ్రశంసించెను.

"ఊ—దానికేమిలెండి. అందుకు నన్ను బ్రశంసింప వక్కఱలేదు. మా శక్యమైన దేదో మేము విధిగా జేయుదుము. మీ బావగారికి శీఘ్రముగానే నెమ్మదిగా నుండును. పెద్దవాడు కాడు గనుక కుదురుటకు సందేహము లేదు."

"అయ్యా! మీరు సమర్థులు. శ్రద్ధచేసి యెట్లయినను రోగము మాన్పగలరని నేను నిశ్చయముగా నెఱుగుదును. కాని—కాని—" అమాంద శరచ్చంద్రుడు మాటాడ లేక పోయెను.

కాని కాని యని శరచ్చంద్రు డాగుటచేత సందేహము కలిగి వైద్యుడు "నే నుదయమున జూచి వచ్చినతరువాత రోగము తిరుగ బెట్టెనా యేమి?" యని యాశ్రమములో నడిగెను.

"అయ్యా! తిరుగబెట్టుటే నయము. అంతకంటే నధమమైనపని జరుగుచున్నది. వైద్యమువల్ల రోగములు మానును. కాని బుద్ధిపూర్వకముగ జేసినతప్పులు మానవు."

"రోగి యజాగ్రతచేత దేహస్థితి పాడుచేసికొనెనా యేమి?"

"తల్లి యేదోకల గన్నదట. అందుచేత జగన్నాథయాత్ర తనజాడ్యము కుదుర్చునని రోగి తలచుచున్నాడు."

"జగన్నాథయాత్ర! జగత్కిలోయడు మిక్కిలి నీరసముగా నున్నాడే. జగన్నాథ మెంతదూరము? ఏలాగున ప్రయాణము చేయుదలచుకొన్నాడు?"

"గాలుమోద కాదు, స్టీమరుమోద కాదు. రాణిగంజినుండి పూరీజగన్నాథము పటకు రావబాటమోదనే ప్రయాణము. శరీరస్థితి సరిగా లేనివానికది బాధాకరమైన దీర్ఘప్రయాణము. అది మాబావ మరణమునకే వచ్చినది." అని శరచ్చంద్రుడు తలవంచి యొకటి రెండు బాష్పబిందువులు విడిచెను.

వైద్యుడు కూర్చున్నచోటునుంచి లేచి, యిట్టటు పచారుచేసెను. బంగాళాదేశమతని గదిగోడమోద ప్రేలాడుచుండెను. ఆ పటములో రాణిగంజి జగన్నాథపు రాజబాటను సూచించునట్టి పాడవుగీతను ప్రేలిలోగీసినట్లు స్పృశించి పిమ్మట బల్లమోదనున్న కొన్ని వైద్యగ్రంథములు తెఱచి యేమో చదివి, మూసివేసి, శరచ్చంద్రునికడకువచ్చి తన స్థానమున మెల్లగా గూర్చుండెను.

"ఈ పిచ్చిప్రయత్నము మానించుటకు మీరు నాకు సహాయము చేయవలెను. డాక్టరుగారూ! శరీరస్థితి యీవిధముగా నున్నప్పు డిటువంటి ప్రయాణముచేయుట చేతులార ప్రాణము తీసికొనుటయే అని మీసహాయములో నేనాచూనకు నచ్చజెప్పుడగును."

"నేనాలోచించుచున్నాను. ఈ ప్రయాణమువల్ల అతని ప్రాణరక్షణము కావచ్చునేమో అని నేనాలోచించుచున్నాను." అని వైద్యుడు ప్రతిమాటపగ్గఱ నించుక యాగుచు మెల్లగా బదులు చెప్పెను.

"విశ్వాసబలము రోగము మాన్పఁగలుగునని మీరాలోచించుచున్నారా?" అని శరచ్చంద్రుఁడాశ్చర్యముతో నడిగెను.

"నేను దానినిగటించి యాలోచించుటలేదు. విశ్వాసబలము రోగనివారణ చేయవచ్చును. గాని వైద్యులము ఆమాట తలచకొనము. నేను మీ బావకు సరిగా ఒక నెల మందిచ్చితిని. ఆయనరోగము పట్టుబడినదని నా నమ్మకము. పైగా ముసలివాఁడుకాఁడు. నలుపదియేండ్లకంటె నెక్కువ లేదనితలఁచెదను. అనేక సంవత్సరములు పగ్గమానపట్టణమందలి మన్నెజ్వరము పీల్చి పిప్పిఁజేసి నీరసపెట్టినది. జాడ్యము కుదురుట కష్టము. కుదురునని నేను నిశ్చయముగాఁ జెప్పలేను. నీరసమే ఆయననిప్పుడు క్రమక్రమముగాఁ జంపుచున్నది. సంవత్సరమంతటిలో మిక్కిలి మనోజ్ఞమైన యీ శీతకాలములో బంగాళాదేశమంచు మిక్కిలి యారోగ్యప్రదములైన జిల్లాలలోనుండి దగ్గఱ దగ్గఱమనుషులు చేసుకొనుచు నేనాఁటి కానాఁడే క్రొత్తసలములఁ జూచుచు దీర్ఘ ప్రయాణము చేసినపక్షమున సంపూర్ణారోగ్యముఁ జెందుటయే గాక మీబావ క్రొత్త మనుష్యుఁడై, మఁ దనేకసంవత్సరముల వలను జాడ్య మన్నది యేమో యెఱుఁగక యుండును."

ఆమాటలు విని శరచ్చంద్రుఁడు మహాశ్చర్యము నొంది, "ఈప్రయాణములో చలి తగులకుండ నతనినిఁ దీసికొని వెళ్ళుట సాధ్య మగునని మీరతలంచుచున్నారా?" యని వైద్యు నడిగెను.

"ఆటిజాగ్రత నీవే పెట్టవలెను. ఇట్టి జాగ్రతపెట్టుటకై నమ్మకము గల మనుష్యుఁడు కిళోరీరాయునివెంట నే కాలిగింటి పట్టుకు నీవు తప్ప మఱెవ్వరునులేరు. నీ వాయనతో వెళ్ళిఁ దలఁచుకొంటే గాని, ఆయన యీప్రయాణము చేయుటకు నే నంగీకరింపను."

"అయ్యా! నా కిది యిష్టమే."

"మంచిది. జగన్నాథప్రయాణము చేయుటే నిశ్చయము. రాత్రివేళ ఆయనను వెచ్చనిగదిలో నుంచుటకుఁ బ్రయత్నము చేయుఁడు. గాలి తగుల కుండఁ జేయవలెను. పన్నుడములు ఒత్తుగాఁ గప్పవలెను. సూర్యాస్తమాన మైన తరువాత గాని రాత్రి గాని ప్రయాణము చేయఁడ్డు. ప్రతిదినము సూర్యోదయ మైనతరువాత నొకగంటకు బైలుదేఱి

వలెను. చిన్నచిన్న మశాములమీద వెయ్యుడు. ఆయన పల్లకీలోనే ప్రయాణము చేయును కదా?",

"డాక్టరుగారూ! ఆవిషయమంతయు నేను చూచుకొందును లెండు"

"సాధ్యమైనంతవఱకు ఆయనతో జనము తక్కువగా నుండవలెను. ఇంటిలో నిజముగా మంచితలకాయ యున్నది. ఎవరంటే ఆయనకిల్లి. ఆమె చాల పెద్దది. ప్రతి విషయములో నామె లేకపోయిన లెంతో ప్రయోజనకరములు. ఆమె తిప్పక వెళ్ళి వలెను కదా! భార్య అంటే నీ తోబుట్టువే భార్య. పెనిమిటి కుపచారము చేయుటలో రాత్రి, పగలు వినుసులేకుండ, బద్ధకించకుండ అంతిజాగ్రత్తగ, అంత శ్రద్ధగ, అంతధీక్షగ పనిచేయునటువంటి యిల్లాలిని ఈదేశములోనే కాదు; మా దేశములోనే కాదు; నేనెక్కడ చూడలేదు. ఆమె లేనిదే క్షణము జరుగదు. కాబట్టి తప్పక వెళ్ళవలెను. సరే, నీవ్రమూడవ వాడవు. కొందఱు నౌకరులు తప్పమఱెవ్వరిని ఆయనవెంట వెళ్ళనివ్వవద్దు."

"రోగి మేన త్తలమా చేమి? వారు కూడ జగన్నాథక్షేత్రము చూడవలెనని ఉబలాటపడు చున్నారు."

"పాపము! ప్రేమ గల మేనత్తలు పిల్లలమందలతో వచ్చి గొడవపెట్టి, రోజున కంగుళీమంగుళీము చొప్పున మీఖావను జంపివేయు చున్నారు. ఆకొంపలో నున్నగత మందిజనము తో రోగము తగ్గుర్చుకొనుటకై స్థలము మార్చి ప్రయాణము చేయువాడు మఱియొక డుండడు. నామాటకు మీరు కోపగించుకొనవద్దు. మీమనస్సునకు నొప్పి కలిగించవలె నని నే ననుట లేదు. మీసమిష్టికుటుంబముల ఘక్కి మిక్కిలి మంచిదని నేను నొక్కిచెప్పగలను. నిరుపేద లైన యెందఱో ఆడవాండ్రు, ఎందఱోపగవాండ్రు దిక్కుమాలినవారై దుర్దినస్థలపాలు గాకుండ మీసమిష్టికుటుంబములే రక్షించుచున్నవి. ఆవిషయమై వ్యతిరేకముగా నేనేమియుం జెప్పం దలచుకొనలేదు. కాని రోగి మీవద్దకు వచ్చినప్పుడు వైద్యులకు గనుక మేముకొన్ని సంగతులు చెప్పవలసియుండును. కాని నాయభిప్రాయము మీ మనఃగా జబ్బుగానున్న సమయములో జగత్కోరాయలను పెద్ద సత్రమువలె నున్న ఆకొంపలో ఆగొడవలో పెట్టి మీరు చంపివేయుచున్నారని, నేనాయనను జూడవచ్చినప్పుడు శుభ్రమైనగాలి గదిలోకి వచ్చుటకు సాధన మేది యైన నున్నదాయని వెదుకుదుమను. గాని సాధ్యముకాదు. ఆపేక్ష గలచుట్టాల గొడవలోను, ఎద్దుముద్దు స్వరూపములైన నౌకరులగోలలోను, మంచివాసనైన వెట్టియెత్తిండునట్లు పిల్లలు చేయుగడబిడలలోను రోగి కొక్కనిమిష మైన విశ్రాంతిలేదని నేను కనిపెట్టితిని.

అయ్యా! ఆది యెప్పటికి సరిపడదు. నిజముగా నుపచారము చేయఁగలిగి తెలివిగల కొద్దిమంది మనుష్యులను దీసికొని నిరంతరము స్థలమువార్పులు గల దీర్ఘ ప్రయాణము చేయవలసిన దని నేను చెప్పుట కదొక ముఖ్యకారణము."

"అయ్యా! డాక్టరుగారూ! మీయభిప్రాయ మేమిటో సరిగా నాకుఁ దెలిసినది. మీసలహాప్రకారమే నడిచెదను. ప్రయాణములో రోగినిఁ గనిపెట్టి యుండుటకు కిశోరరాయనితల్లి కవిరాజు నొక్కనిని వెంటఁ దీసికొని పోవఁ దలఁచు చున్నది."

"ఆది మానిపించు మీ కవిరాజులలో గట్టివారు కొందఱున్నారు. మేమింత వఱకు వాడి యెఱుఁగని కొన్ని మూలికలు, మందులు వా రెఱుఁగుదురు. వేలవేము మొదలైన కొన్ని వేఱ్ఱి పనిచేయుటచూచి, మా మందులలోఁ చేర్చి మేము వాడు చున్నాము. కొన్ని దీర్ఘవ్యాధులలో నవి మిక్కిలి ప్రయోజనముగా నుపయోగించుచున్నవని నేనెఱుఁగుదును. నా మిత్రుఁడొకడు పురాణగ్రహణివల్ల చిరకాలమునుండి బాధపడుచుండెడి వాఁడు. ఇన్ని మందులుపెట్టుకొని, మేమాయువ రోగము కుదుర్చలేక పోయినాము. ఆది కొంతవఱకా రోగినిబట్టికూడ నున్నదిలెండి! రోగులలో నంత పనికిమాలినవానిని వేనెక్కడఁ జూడలేము. చప్పిడిభోజనముఁ జేయుమని మేము విధించి యుండగాఁ భక్షింపఁగూడని వస్తువులు కచేరిపెట్టెలోదాచుకొని, యెవ్వరుచూడకుండఁ దినుచుండెడి వాఁడు. ఆయివస్పటికి గట్టి కవిరా జొకఁడు ఆతనినిఁ జేరదీసి కఠినపథ్యము చేయించి, ఆఱువారములలో జబ్బు కుదిర్చినాఁడు. కాని మీ కవిరాజులలో నసేకులు ప్రజ్ఞలేని వారు. బూటకపు వైద్యులు. మీ భావ విషయమై వేఱే కవిరాజు లక్కఱలేదు. కడచిన నెలలలో కావలసినన్ని మందులు క్రమింగినాము. ఇఁక మందులు వేయనక్కఱలేదు. పరిశుభ్రమైన గాలి తగులనిచ్చి గొడవలు, గోలలు లేకుండఁ జేయుఁడు. మందు లక్కఱ లేకుండ ప్రకృతియే ఆతనిరోగము కుదుర్చును."

"డాక్టరుగారూ! మీరు మా కెంతో యుపకారము చేసినారు. మేము మీ ఋణము తీర్చికొనలేము. మీ సలహాప్రకార మేర్పాటులు చేయుదును. మేము యాత్రకు వెళ్ళువప్పుడు మా భావగారి మేనత్తలను వర్ధమాన పట్టణమునకుఁ బంపెదను."

"ముసలమ్మ లందఱిని వర్ధమానపట్టణములోనున్న కిశోరరాయల ప్రత్యేకిత గృహమునకుఁ బంపివేయుము. ఆది వారి కుడువగిన చోటు. నామాట తప్పు పట్టుకొనదు. ఆ ముసలమ్మలమీఁద నాకెంతో గౌరవము గలదు. నేను రోగినిఁజూచి తిరిగి వచ్చు

నప్పుడు పాప మా ముసలమ్మలు త్రోవలో నన్నాపి, తెఱచాటునుండి కిశోరరాయనికి నెమ్మదిగా నుండునా లేదా యనియు, సరస్వతీ పూజనాఁటి కార్యము కలిగి పీట మీదఁ గూర్చుండి పూజ చేయఁగలఁడా లేదా యనియు, రోగము కుదిరిన తరువాత పంక్తి నిలుచుటకై సంతానము కలుగునా లేదా యనియు నెన్నో ప్రశ్నలడుగుచుం డెడివారు. మేము చదువుకొన్న చదువులను బట్టి, ఆ ప్రశ్నలలో నొకదాని కైనను మేము నమ్మకముగాఁ బ్రత్యుత్తరము చెప్పఁజాలము. వారు పాపము నాకు కొన్ని పుష్పములు పచ్చిబటానీలు తోటలోనుండి పంపుచుండెడివారు. నా భార్య వాటినెంతో సంతోషముగా గ్రహించుచు వచ్చినది. ఏమైన నేమి, రోగి మంచమువద్ద మాత్రము వీ రుండఁదగినవారు కారు. ఆయనతో జగన్నాథమునకు నీవు, నీతోఁబుట్టువు, రోగి తల్లిమాత్రమే వెళ్ళివలసినది. ఈ మాట మనసులో పెట్టుకో. మఱి యెచటాలు వద్దు. ఏ స్నేహితులు వద్దు. ఏ కవిరాజులు వద్దు. ఏ మంత్రులువద్దు."

వైద్యుని కెంతో కృతజ్ఞుఁడై శరచ్చంద్రుఁ డా స్థలము విడువఁదలచెను. పూర్తి జగన్నాథమునకు వెళ్ళుటవలన జగత్కిశోరరాయలు సంపూర్ణారోగ్యముఁ బడయవచ్చు నని కోరుచు వైద్యుఁడు శరచ్చంద్రుని హస్తము స్పృశించి పంపెను.

పదునేడవ ప్రకరణము.

యాత్ర.

రాణిగంజినుండి జగన్నాథ దేవాలయము వరకు గొప్ప రాచబాటకలదు. అది మూఁడువందల మైళ్ళు నిడివిగలిగి యుత్తరదక్షిణములకు వ్యాపించియున్నది. ఇది మిక్కిలి మంచిబాట. ఈ బాటకుఁ దూర్పున నంతములేని వరిపొలములతోను, గొప్ప పట్టణముల తోను, లెక్కింప నలవిగాని జనసంఖ్యలతోను నిండియున్న బంగాళాదేశపు సమ భూములు కలవు. ఈ బాటకుఁ బడమటగా నేల క్రమక్రమముగ నెత్తుగనుంగును. అందు గొన్ని కొండలు గలవు. ఆ కొండలమీఁద సాలవృక్షములతో నిండిన పురాతన మహా రణ్యములు, మహారణ్యముల మధ్య సాగుబడికి వీలైన స్వల్పభూములు, భూములమీఁద చిన్న కొండపల్లియలు కావఁబడుచుండును. తూర్పు దిక్కున నిరుపమానమైన నాగరకత

గలిగి యార్య మహాజనుల కళలు పారిశ్రామిక విద్యలు నేర్చిన హిందూముస్లిమీయ జాతులు కొలవు పశ్చిమ భాగమున సౌతలులవంటి యాటవిక జాతులు కలవు. వీరు మొదట ననార్యులైనను సగమువరకు హిందువులై యున్నారు. వీరి వృత్తి యిప్పటికిని వేటయే. అనార్యమైన వారి స్వంతభాషనే వారు మాటాడుచుందురు. ప్రాగ్భాగమున దేశచరిత్రలో ప్రసిద్ధికెక్కిన వర్ధమానము, నవద్వీపము, డక్కా, క్రిస్నోరు మొదలగు జిల్లాలు కలవు. ఈ జిల్లాలు కళాస్థానములు అనియు, విద్యానిలయము లనియు బహు శతాబ్దములనుండి పేరుపడి యున్నవి. పశ్చిమమున చోటానాగపూరుతో జేరిన మిట్ట ప్రదేశములును, నుత్కలదేశములోఁ జేరిన స్వదేశసంస్థానములును కలవు. ఈ సంస్థానములలోని జనులు యుగయుగంబులనాటి మోటయాచారములు, మూఢవిశ్వాసములు గలిగి సగమునాగరకతఁ గలిగియున్నారు. హిందూదేశమునందలి యితరభాగములయందు వలెనే బంగాళాదేశమందుఁ గూడ నార్యనాగరకతాతరంగము వనపర్వత ప్రాంతములనార్యజాతులకు వారి సంతతులకుఁ బవలి పర్వతేతరాన్యములైన సమభూములమీఁదనే ప్రవహించెను. రాజిగంజినుండి పూర్ణగరమువకుఁబోవు బాటసారిగాని, తీర్థవాసుఁడు గాని సమభూములకు, బర్వతేభూములకు నడుమను, నాగరకులైన హిందూమహమ్మదీయ జాతులకును, విద్యాగంధశూన్యులైన యాటవికజాతులకును నడుమ సరిహద్దుగానున్న యా రాజమార్గము మీఁదనే నడువవలసి యుండును.

డిశెంబరు నెలలో నొకనాటి యుదయమున జగత్కిశోరరాయులు తన పరివారములోఁ గలిసి యా బాటమీఁదఁ బ్రయాణముఁజేయ నారంభించెను. దట్టమైన గవిసెనగలిగి, రోగి కవసరములైన యేర్పాటులు గలిగిన యొక పల్లకిలో కిశోరరాయలు గూర్చుండెను. మఱియొక పల్లకిలో సతిని తల్లియు, భార్యయుఁ గూర్చుండిరి. పరిచ్ఛారకుడు గుట్టమీఁదమీఁద పయనముచేసెను. గుట్ట మంక్ మంచిస్వభావుఁడయి గా పోయినను, రసమున కనాయాసముగా ముప్పదిమైళ్ళ ప్రయాణ మొక్కవాఁకసు జేయఁగలిగె నట్టి దేశవాళీమోటకట్టు. రెండెడ్ల బండ్లు రెండుకూడఁ గలవు. అందులో వంటసామానులు వేసికొని కొందరు పయనము జేయుచుందురు. ఈ బండ్లమీఁద సేవకులు రాత్రివేళ పైలుదీరి తెల్లవారునప్పటికి ముందు మజిలీకివెళ్ళి, యుదయమునే భటులుదీరి కిశోరరాయలు మేలుకొలిగువారు పచ్చినీళ్ళపట్టికి బనియేర్పాటులు మొదలైనవి చూచి వంటచేసి సిద్ధముగ నుండుదురు. పైలుబండ్లు రెండును పుర హిందూదేశములో గొప్పనాఁటి పయనము చేయుటకట్టి విధానము లివి. ఇరుపదాఱు గడియల భాగమునుండి యిప్పటికిని గొప్పవారి పయనము లిట్టిధమునఁ జేయఁబడుచున్నవి. పోలైన పర్వతములు, నాడవులు ప్రయాణమునకు

కాలినడకనుబోయి మట్టమధ్యాహ్నమువేళను, రాత్రివేళను, బాటలకు సమీపమునన్న పూటకూళ్ళ యిండ్లలోగాని, యుంగళ్ళలోగాని బసచేయుదురు. అక్కడ మూడణాల డబ్బులకు వారికి బస భోజనము కుదురును.

రాణిగంజినుండి రెండుమైళ్ళలోపుగా బయనముచేసి యీ జనము దామోదర నదీతీరమునఁ జేరెను. ఈనది పశ్చిమమున జనియించి కొంతివఱకుఁ దూర్పుగా బ్రవహించి పిమ్మట దక్షిణముగా బాఱి, బంగాళాఖాతి సమీపమున హుగ్లీనదిలోఁ బడుచున్నది. వర్షాకాలమున దామోదరనది పొంగి యుసేక క్రోశములవఱకు దేశము నాక్రమించును. ఆట్టిసమయమునఁ బల్లీయులు, చెట్లు జలాపృష్ఠములై మెట్టసముద్రమందలి దీవులవలెఁ గాన్పించి నేతిములకుఁ బర్వము చేయుచుండును. ఉత్తరపువైపున గొప్ప పోతిళట్లబారు వర్ధమానము మొదలగు పట్టణములను వరదభయమువలన రక్షించు చున్నది. దక్షిణవైపున నెన్నో మాఱులు గట్లు వేసినను, నది గట్లుచేదించుకొని పొంగి పొరలుటచే నావైపున గట్ల ప్రయత్నము వదలు కొనఁబడెను. అందువల్ల వర్షాకాలమున శ్రావణభాద్రపదాశ్వయుజ మాసములలో దామోదరనది దక్షిణపువైపున నిరంకుశముగా వ్యాపించి పైరులు నీళ్లు కొన్న విత్తనము లంటకుండఁజేసి, పాలము లన్నిటిని సేటితో ముంచి విశేష నష్టమును గలిగించు చుండును. దీని సహజస్వభావము చిత్రమై పాడుకట్టుచున్నది. దక్షిణపువైపునఁ గల నేలయంతయు నదీప్రవాహములో వచ్చినయొండుమట్టిపలక క్రమక్రమముగా నెత్తగుచుండు టయు, నుత్తరభాగమున నున్న ప్రదేశమంతయు మన్నెపుజ్వరములకు నివాసమైన పల్లపు నేలగా నుండుటయు సంభవించు చున్నది. ఇంజనీరింగుశాఖలోని యుద్యోగస్థులను, దేశపరిపాలనాధ్యక్షులగు నధికారులను నిరంతరి దీర్ఘాలోచనపాలు నేయునట్టి గొప్ప సమస్యలలో నిట్టిఁంటి చించలనదుల విషయములు ప్రధానములైనవి. ఈనదులు వాని కారులలో బహుదూరి వ్యాప్తములై దుర్నిరోధములై యుండి శీతకాలము నాటికే మిగుల సన్నగిలి దారములట్లు దృశ్యాదృశ్యములై యిసుకతిన్నెలసందున దాగుడుమూత లాడు చుండును.

అది డిశంబరు నెలయగుటచే జగత్కిశోరరాయలు సపరివారముగ దామోదరనది నవాయాసముగ దాటెను. ఒకచోటపడవ పల్లకులను గుఱ్ఱములను నెక్కించికొని లోతునీరు దాటించెను. తక్కిన నదీభాగము కొన్నిచోట్ల నెట్టియిసుకతిప్ప, మఱికొన్నిచోట్ల రెండడుగులలోతుగల స్ఫటికస్వచ్ఛమైన నీరు గలిగియుండెను. నది నుత్తరించి యాబాట సారులు శీతకాలపు రెండలో మఱలఁ బ్రయాణ మారంభించిరి.

రోగముచేత మంచ మెక్కి బండెలోఁ బడియున్నట్లు కేయుంబగలు గదిలోఁబడియున్న యారోగికి నిర్మలమైన యావాయువు, వెచ్చవెచ్చని యెండ సుఖప్రదముగా నుండుటం జేసి బైలుదేఱి కొలఁదిదినము లేయైనను నప్పటికే యామార్పువలన నతఁడు మునుపటికంటె శరీరదార్ఢ్యము కలిగినట్లు కనఁబడెను. అతనిత్రల్లికిని భార్యకును గూడ నా ప్రయాణము సంతోషదాయకమై యాళ్ళ కేరకమై యుండెను. కంటికగపడిన ప్రతివస్తువు క్రొత్తదే. ఇనుక తిన్నెలతోడనదియు, బహుదూరవ్యాప్తములగు నరణ్యములు, పశ్చిమభాగమున నున్నత్తమై కనఁబడుచున్న దేశము వారికి శ్రేష్ఠపర్వాయమానమై యుండెను. ఆన్నిటికంటె జగత్ప్రావనమైన జగన్నాథస్వామి యాలయము సందర్శింపనగునన్న యాళ వారి హృదయముల నానంద భరితములు చేసి, మనస్సుల నుత్సాహ పూరితములు చేసెను.

శరచ్చంద్రుని గుఱ్ఱము బాపఁగారి పల్లకీవెనుక మెల్లమెల్లఁగా నడచిపోవు చుండుట చేతి నతఁడు ప్రకృతి సౌందర్యమును గన్నులపండువుగాఁ జూచి మహానందము నొందుచుండెను. ఆందువలన నాప్రయాణము శరచ్చంద్రునకుఁ గలుగఁ జేసినంత యానందము తిక్కినవారి కెవ్వరికిని, జగత్కిశోర రాయలకు సైతము కలిగించి యుండదు. ఇట్టి యానందము నొందుచుండినప్పటికి శరచ్చంద్రుని మనస్సునుండి యతనికి గలిగిన యాళ భంగము నిర్మూలింప బడదయ్యెను. కాని కలకత్తాలోఁ దనజీవితమును మిక్కిలి దుఃఖ భాజనమును జేసిన విషయము లిక్కడ లేవు. ఇచ్చట నేకాంతముగ నతఁడు తన పూర్వ విషాదకరచరిత్రమును గూర్చి తలపోయఁ జొచ్చెను. నిరాశను నిశ్శబ్దముగ నిబిడము చేసి కొనఁ గలిగెను. తన పూర్వస్థితికిఁ బ్రస్తుతస్థితికి నడుమ మహాంతరాయములు ప్రవేశించెను. జీవించుట వ్యర్థముగాఁ దోఁచెను. గంటగంటకు మతినియెడుట నొక భువనమోహన విగ్రహము నిలిచి క్షణకాల మతిని కూరటఁ గలిగించుచు వచ్చెను. కాని యావిగ్రహము స్పృశియించుటకు వీలులేని పవిత్రదివ్యవిగ్రహమై, యామరణస్మరణీయమై యుండెను. అందు చేత నతఁడు దృఢతరోత్సాహపూరితులయ్యు విఫలమనోరథులైన యనేకయువజనులవలె యావజ్జీవ మామెనే స్మరియించుకొనుచు దీక్షాదిమ్మరియై యుండ నిశ్చయించుకొనెను.

రాణిగంజినుండి పదియైదు మైళ్ళదూరమున గంగాజలఘాటీ యను చిన్న గ్రామ ముండెను. ఆబాటసారు లాదినమున నక్కడ నిలిచిరి. శరచ్చంద్రుఁడు గుఱ్ఱము దిగి, చేయూత యిచ్చి కిశోరరాయలను బల్లకిలోనుండి మెల్లఁగా దింపెను. కాళ్ళ బసలో పక్కవేసి భర్తను గనిపెట్టుకొని యుండెను.

సూర్యాస్తమయమైన కొంతసేపటి కతడు నిద్రించెను. అతనితల్లి పంటయింటిలో బని లేవులక యచ్చటనుండి రాకపోవుటచే రోగిదగ్గఱ గనిపెట్టుకొని కాళీ శరచ్చంద్రులు మాత్రమే యుండిరి.

"తిమ్మండూ! నీవు సుధను వివాహము చేసికోవలె నని ఆలోచించు చున్నావట నిజమా? పాపమది యాధీనమతిప్పినపిల్లకదా? పితృతుల్యు వివాహమూడ వచ్చునా? మనవంశమున కది కళంకము తెచ్చును సుమీ!" యని యామె పల్కెను.

"అమ్మకూడ నట్లేయన్నది. అందుచేత నాసంబంధము విడఁగొట్టుకొన్నాను. చలచిత్తుడని, పొరపాటుచేసినాఁడని నీతిమ్మునివీఁద ప్రేమ నీవు కోసివేసి కొందువా అక్కయ్యా!" యని యాతఁడు బదులుచెప్పెను.

"తమ్ముఁడా! నీమీఁదిప్రేమ నేను కోసివేసి కొనఁగలనా? అమ్మయు నాన్నయు నన్ను గన్నట్లే నిన్నుమాత్రము గనలేదా? తిమ్మఁడక్కకు ప్రేమాస్పదుఁడు గాక మఱి యొకలాగుండునా?"

మనోవేదన గలిగించు నావిషయమై యక్కకుఁ దమ్మునకు జరిగిన సంభాషణ మంతే కాళీ యామాట మరల నెన్నఁడెత్తలేదు.

మొదటికాఁటి యుదయమువలెనే రెండవనాఁటి యుదయము కూడఁ బ్రభావంతమై యానందకరమయ్యెను. చెట్లమీఁదను గడ్డిమీఁదను వాణిముత్యములవలె మంచు బిందువులు వెలయుచుండెను. మంచుకిటియుట మానినతోడనే వెచ్చని సూర్యరశ్మి వ్యాపించిన తోడనే బాటసారులగుంపు గంగాజలఘాటినుండి బైలుదేఱెను.

బాట క్రమోన్నతమైన దేశముగుండఁ బోవుటచేఁ బ్రకృతి సౌందర్యము నేత్రమునకు మనోజ్ఞమై, దృశ్యనీయమై యుండెను. పల్లపుభూమి యంతయు జాగ్రతిగా సాగుబడి చేయఁబడెను. చేలు పసుపుపచ్చ వర్ణము కలిగి పాట్లలు పోసికొని కోతకు సిద్ధముగా నుండెను. తిక్కనచేల బాతిచేలయై యుండెను. ఆచేలలోఁ గనుచూపుమేర సెక్కిడఁ బూచిన నడివియే. ఆయడివులలో సెద్దులు దున్నిపోతులు తమ కిట్టగంటలు టక్కుటక్కు మని ధ్వనిచేయ, నాకుగుబురుల నడుమఁ గానఁబడకుండఁ బిచ్చికమేయు చుండును. అక్కడక్కడి సాగుబడి చెసిన పొలములు గల గ్రామములు కనఁబడును. కొన్ని చోట్ల గుడిసెలుమాత్రమే కానవచ్చును. తీర్థయాత్రాపరులకు, బాటసారులకు,

గావలసిన సరకు లమ్మెడియంగళ్ళు దూరదూరముగా బాటప్రక్కల నక్కడక్కడఁ గొన్ని కలవు. పడమటిదెసను పదియైదు మైళ్ళదూరమున నున్న నునూనియా పర్వతము సుందరముగా వారి కగపడఁ జొచ్చెను. దాని కవ్వల నంతికంటె నెత్తయిన పాచెటు మాన్యు కొండలు, వాని శృంగములు నభోభాగము నావరించెను.

మూఁడుగంటలు ప్రయాణము చేయునప్పటికి వారు తారకేశ్వర నదివద్దకు వచ్చిరి. ఇదియుఁ బడమటిదెస జనించి హుగ్లీనదిలోఁ గలియుటకై మొదటఁ దూర్పుగాఁ బ్రవహించి తిరువాతి దక్షిణముగా దిరిగిన యొక చిన్ననది. ఇది దామోదర నదికంటె సన్నముగా నుండును. ఈ నదిదాటి మన బాటసారు బంకూరాజిల్లాకు ముఖ్యప్రదేశమైన బంకూరాపట్టణమును జేరిరి. ఇటుకతోఁ గట్టిన యిల్లొకటి సౌఖ్యప్రదమైనది జగత్కిశోర రాయని బసనిమిత్త మా గృహయజమానుఁ డిచ్చెను. అనాఁటికి వారక్కడ నిలిచిరి.

పదునెనిమిదవ ప్రకరణము

ఆటవికబాలిక.

వర్ధమానపు జమీందారుఁ డగు జగత్కిశోరరాయని పేరు బంకూరాపట్టణములోఁ బ్రసిద్ధము. పగటిపనులెల్ల ముగిసిన తిరువాతి సాయంకాలపుదీపములు పెట్టినతోడనే గొప్పకుటుంబములోఁ జేరిన స్త్రీలు కొందఱు కిశోరరాయనితల్లి దర్శనము చేయుటకు నొక్కరొక్కరుగా వచ్చిరి.

"తల్లీ! నీవు మంచిపని చేసితివి. మీ కుమారుని జగన్నాథము తీసికొనిపోవుట లెస్సయైన పని. మనుష్యుల మందులు పనిచేయ లేనప్పుడు జగన్నాథదేవుఁడే జాడ్య నివారణ చేయఁగలఁడు. రోగబాధలు పడినవా రనేకు లాయనకటాక్షముపల్ల బాగు పడిరి." అని చూడవచ్చిన వారిలో నొకర్తె చెప్పెను.

"అమ్మాయీ! ఆ జగన్నాథస్వామి యనుగ్రహించి నా కొడుకునకు రోగ నివారణ చేయవలెనని మీరలిదఱు దీవించి పొండి. నా కుటుంబమున కాధారము వాఁడే కదా!

వాడెంతో బాధపడినాడు. ఈ మంచి మందునకే యన్నిసుంచులు మ్రింగినాడు. వ్యర్థమైనవి. నేటికి మహానుభావుడు జగన్నాథస్వామి యీ యాత్ర చేయవలసినదని యుత్తరవు చేసినాడు" అని కిశోరరాయనితల్లి పలికెను.

"అమ్మా! మీరు కలగన్నసంగతి మాకుఁ దెలిసినది. భగవంతుని కట్టియనుగ్రహము కలిగినది. గనుక మీ రెంతో యదృష్టవంతులు. భగవంతుని యుత్తరవు ప్రకారము మీరు నడుచుకోఁ గలిగిరి. గనుకె మీరు నిక్కమ్మీ యదృష్టవంతులు. జగన్నాథస్వామి తోవెల చూచుభాగ్య మందటికిఁబట్టునా? ఆ యాత్ర మేమికూడ చేయవలయునని చిరకాలమునుంచి యుబలాట పడుచున్నాము. కాని మేము పేదవారము. కాశీ ప్రయాణము చాలకాలము పట్టును. ఖర్చెక్కువగును.

"అవు నిది దీర్ఘప్రయాణమే. ఈ ప్రయాణ మేలాగున సాగునా అని నేను గంపెడుబెంగ పెట్టుకొన్నాము భగవంతుని దయవల్ల మేము ప్రయాణ మెట్టలో యారంభించినాము. ఇప్పటికి మా అబ్బాయి మనుపటికన్న బాగున్నాడు. పాప మా తోడికి నెలదినాలనుండి రాత్రింబ్రవళ్ళు లేదు ఒక్కనిముషము పగలైన విశ్రాంతిలేదు. దానికి మనిడఁజేసే యింతటి భక్తిగాదు. నాకు తెంతో విధేయురాలు. నా మాట జవదాటదు. అటువంటి కోడండ్రు ఈ కాలములో సాధారణముగా నుండరు. అర్ధరాత్రిములు నిద్రాహారములు లేక కనిపెట్టుకొని యుండుటచేత, ఆది వాలిపోయినది. శరీరములో రక్తమాంసాలు లేవు."

"నీవంటి ఆత్తగారికి భూదేవతవంటి అటువంటి కోడలు దొరకక మఱొకర్తె దొరకునా? ఆమె వంశపు విత్తుకట్ట మంచిది ఈకష్టములో మిమ్మును గనిపెట్టి మీవెంట వచ్చుటకు మీ కోడలితమ్ముఁడు చదువుమానుకొని వచ్చినాడని విన్నాను."

"అవునమ్మా! శరచ్చంద్రుడు మంచివాడు. వినయవిధేయతలు గలవాడు. అటువంటివానిని మనము సాధారణముగా జూడరాదము. కాని పాడుకాలాలు వచ్చి కూర్చున్నవి. కాలేజీలో మనపిల్లలు చేసేమి చుర్బుర్లు నేమ్చుకొంటుంరో తెలియదు" అనుచుండె శరచ్చంద్రుని విషయమై యామెవిన్న లోకవాద మొకటి జ్ఞప్తికి వచ్చెను. వచ్చినతోడనే యామె మొగ మించుక మాడెను. ఆ తలఁపంతలోనే యంతరించినంగున నామె మఱల నిట్లు పలికెను. "అవునమ్మా! శరచ్చంద్రుడు బాగుండెవాడు. పట్టణవాసములవల్ల గలుగు పాడిలవాటులు దరికి రాకుండఁ గొట్టినాడు. ఎల్లప్పుడు నా కొడు

కును గనిపెట్టుకొని యుండును. తమ్ముడు సైతి మంత జాగ్రతగా చేయఁడనుకో. అటు వంటి కొడుకును గన్నతల్లి అదృష్టవంతురాలు. రోగకాధ పడుచున్న నా కొడుకును శరచ్చంద్రుఁడు కనిపెట్టుకొని యుండి యుపచారము చేయుట చూచినప్పుడు నాకన్నుల నుండి నీళ్ళుకారును."

"అటువంటి జాగ్రత తూఁకేపోగు తల్లీ! అనాఁటి కానాఁడు మీ కుమారుడు భాగుపడి జగన్నాధస్వామి దయవల్ల పూరినుండి పఱిశోర్‌రమునకో హాయిగా మఱలి వచ్చును. తరువాత మనుమలు పుట్టినదాకా నీవు బ్రతికియుందువు."

"అమ్మాయీ! మమ్ముగుఱించి యిటువంటి మంచికోరికలు కోరినందుకు నీమీఁద దేవునికి దయ యుండవలెను. నేను వెడ్డదానను. మా అబ్బాయికి జబ్బుకుదిరిన తిరువాత మా యింటిపెత్తనము మా కోడలే చేయవలెను. నేను జగన్నాధస్వామివారి పాదముల వద్దనే యిఁకమీఁద బ్రతికియున్న నాలుగురోజులు గడపెదను."

"అమ్మా! మీరు బంగూరాలో ఎంతకాల ముందురు? తిరిగి చేపువచ్చి మీదర్శనము చేయఁగల మమ్మా!"

"ఇక్కడ డెంతోకాల ముండుటకు వీలులేదమ్మా! పూరి చాలా దూరమున్నది. మా అబ్బాయి దేహస్థితినిబట్టి చిన్న చిన్న మజిలీలు చేసికొనుచు వెళ్ళవలెను. పూరి వెళ్ళుటకు పదియేను దినములు పట్టునని చెప్పుచున్నారు. అటువంటి యాత్ర వెళ్ళదలంచుకొన్నప్పుడు దారిలో ఆగుటకు వీలెట్లుండును?"

ఈ విధమున నెడతెఱపులేని యా సంభాషణము రాత్రి ప్రొద్దుపోవుటకు జరుగుచుండఁ జూడవచ్చిన స్త్రీలొక్కొక్కరుగా జారిరి. అప్పుడు కిళోనరాయుఁడిల్లి వంటయింటికిఁ బోయెను. ఒకరైమాత్రము వెళ్ళక కనిపెట్టుకొనియుండెను. ఆది పదునాలుగు, పదిహైదు సంవత్సరముల వయస్సుగల బాలజాతి బాలిక. ఆది తిక్కుపజాతిది గావున లోపలికి వెళ్ళిలేక గుమ్ముము ముందటనున్న పసారాలోఁ గూర్చుండెను. వర్ధమానపట్టణమునుండి గొప్ప కుటుంబము యాత్ర వెళ్ళుచున్నదని విని యా మెగూడ వారినిఁ జూచి దండమూపెట్టి పోవుటకు వచ్చెను.

అప్పుడు జగత్కిశోరుఁడు గాఢనిద్రలో నుండెను. గుమ్ముపద్ద నెవరో బాలిక కూర్చున్నదని మునుపక్కపద్దనుండి కాళీగ్రహించి యా మెపద్దకుఁ బోయి, కృపారస మొల్కు సమాజమృదు భాషణములతో నా మెను బలుకరించెను.

కాళీయుడిగిన మాటల కామెయిట్లనియె.

"అమ్మగారూ! నేను భారిజాతి వేదదానను. మీరు వర్ధమానమునుండి వచ్చుచున్నారని జగన్నాధము యాత్రి వెళ్ళుచున్నారని విన్నాను. అమ్మా! నేను మిమ్ము చూడవలెనని యనుకొన్నాను. నా పెనిమిటి వర్ధమానములోనే పనిచేయుచున్నాడు. నే నిక్కడ పొట్ట గడుపుకొనలేక ఒంటిగా నున్నాను. పెనిమిటి దగ్గఱకు వెళ్ళవలెనని యున్నది."

"బిడ్డా! నీకథ యేమిటో చెప్పు. సంసారములో బాధలు మనకందఱు కున్నవే. నాచేతి సైనయెడల నేను సాయము చేయుదును."

"అమ్మగారూ! మీ రెంతో మంచివారు. లేకపోతే భారిజాతిదానితో చనువిచ్చి మాటలాడుదురా? పూర్వము మేము కొంచెము కలిగి యున్నవాండ్రమే. మా నాయన పడమట ఉండినాడు. అమ్మా! ఈ పట్టణమునుండి సుమారియాకొండ మీరు చూడగలరు. అక్కడనే మేము చిన్నతల్లెలో ఉన్నాము. మా నాయన పొలము దున్నుకొని జీవించినాడు. నేను చిన్నపిల్లనైనప్పుడు మా యమ్మ నన్నుదీసికొనివెళ్ళి పొలములలోనే బనిచేయుట నాకు జ్ఞాపకమున్నది."

"పిల్లా! మీయమ్మ ఆడదికదా పొలములో ఏలాగునఁ బనిచేయగలిగినది?"

"అమ్మగారూ! ఎఱుఁగరు కాఁబోలు. భారిజాతి ఆండవాండ్రము గనుకే మేమెల్లప్పుడు పొలములలోనే బనిచేయుచుందుము. మేము హిందుళల స్త్రీల వంటివారము కాము పొలములలోనే బనిచేసికొని బ్రదుకుచుందుము. మా మగవాండ్రు సేలదున్నుట మొదలైన మోటపనులు చేయుదురు. తొలకరించిన తరువాత ఊడుపుపోజులు వచ్చినప్పుడు ఊడుపుపని మాకు పదలివేయుదురు. భారిజాతి ఆడివాండ్రవలె ఆకూడ్చగల వారు మగవాండ్రలోనే గూడ లేరు. మేము మోకాలులోతు నీళ్ళలో నిలువఁబడి హోరున వానగురియుచున్నను, పెళ్ళున ఎండగాయుచున్నను ప్రొద్దున సాయంకాలము వంచిన నడుము మెత్తకుండ ఊడ్చుదుము."

"అలాగే నేనును విన్నాను. బంకూరాలో భారిజాతివాండ్రు ఎక్కువగానున్నారు కాఁబోలు?"

"అవును నిజమే. ఈ జిల్లా భారివాండ్రకు నివాసము. తిక్కినజాతివారికంటె మా జాతివాళ్ళే యిక్కడ ఎక్కువయున్నారు. మా నాయన మాజాతిలోకెల్ల మంచివాడు. వాడు మా యయ్యారికి పెత్తనదారు. వాడు నేలదున్నుకొని పన్ను లిచ్చుకొనెను. అమ్మగారూ! ఆదెల్ల పోగొట్టు కొన్నాము"

"ఏలాగున పోయినది ?"

"అమ్మగారూ! ఏలాగునా? పదేండ్ల క్రిందట ఆ కాళముమీదనుండి వాన ఒకచుక్కైన పడలేదు. అప్పుడు దేశములో గొప్పకరువు వచ్చినది. మానాయన దుఃఖములో మునిగిపోయినాడు. వాడి బాధ తప్పించుకొనుటకు, పని సంపాదించుకొనుటకు గ్రామము విడిచి వెళ్ళిపోయినాడు. వెళ్ళినతిరువాత ఒకవారము చూచినాము, ఒక నెల చూచినాము, ఆతనిజాడ మాకు దెలియలేదు. ఇంటిదగ్గఱ మేము ఉపవాసము చేసినాము. కొన్నాళ్ళు పోయినతిరువాత ముసలివాడొకడు మానాయన చచ్చిపోయినాడని వార్త చెప్పినాడు. ఉత్తరదేశములో ఎక్కడో సర్కారువారు కఱువుగొట్టు వాళ్ళకు బెట్టిసత్రములో పడి చచ్చినాడంట."

"పాపము నీవు చిన్నప్పుడే తండ్రి లేనిపిల్ల వైతివి కాబోలు ?"

"అవును నాకప్పుడైదేండ్లున్నవి. అప్పుడు మాయమ్మ ఇంటింటికి వెళ్ళిబిచ్చ మెత్తి మమ్ము రక్షించినది. దొరకిన తిండి లేనప్పుడు పస్తుపండుకొని ఎన్నో నెలలు గడపినాము. ఎదోతిని దినము గడుపుకొంటలేనప్పుడు మేమెన్నో సారులు కాయలు దుంపలు తెచ్చి కొనుటకు అడవులకుఁ బోయితిమి. అలాగుండగా కొన్నాళ్ళకు కఱువుకాలము వెళ్ళి పోయినది. మంచిరోజులు వచ్చినవి. భూదుదయపల్ల భూములు తెగపండినవి.

"పిల్లా! ఈభూమును మీరు పూజ చేయుదురు కాబోలు! అతఁడెవరు ?"

"అమ్మగారూ! మాపంటలు పండించుదేవుఁడే అతఁడమ్మా! మాకన్నము బట్టయిచ్చి తినబిడ్డలలాగున మమ్ము రక్షించువాఁడాయనే. మాజాతి ఆడవాండ్రు పంటకాలములో ఆయనమీద రోజురోజూ కావలసినన్ని కీర్తనలు పాడుదురు. ఆయనకు మేమెన్నో యుత్సవములు చేయుదుము."

"పిల్లా! ఏపేరుతో పిలచిన నేమి? మీకన్నవస్త్రము లిచ్చి పంటలిచ్చి మిమ్ము రక్షించునట్టి ఆదేవుఁడు మీమొఱ లాలకింపఁడా ?"

"ఏనకేమితల్లీ ! ఆయన జాలిగుండెవాడు. మనమే పాపాత్ములము. పాపములు చేసి మనబాధలు మనమే తెచ్చికొందుము. పంటకాలములో మా మగవాండ్రందఱు తెగ త్రాగుదురు. పండినపంటలు, తెచ్చుకొన్నడబ్బు త్రాగుడు క్రిందనే పాడు చేయుదురు. మామగవాండ్రు సారాత్రాగుట మానుకొనువఱకు మేము హిందువులవలె మంచివాండ్రము కాలేము."

"వాండ్రు త్రాగుడది వంటసారాలా ?"

"ఆవునుతల్లీ ! అదే వాండ్రను పాడుచేసి చంపివేయునది. పూర్వకాలమున బారి వాండ్రు తమ సొంతగ్రామములో మంచి కల్లు తీసికొని త్రాగుచుండెడి వారని మానాయన చెప్పుచుండెడివాడు. ఆది యంతచెడ్డదికాదు. ఆది తక్కు యెత్తించినను దానివల్ల బలముకలుగుచుండెడిది. అదొకవిధమైన యాహారమే. ఈ రోజులలో ఆయిదు మైళ్ళ కొకచోట, పదిమైళ్ళ కొకచోట, సారాదుకాణము. మామగవాండ్రు ఎక్కువ నిషా గల సారా త్రాగుటకే ప్రయత్నింతురు. సారాబలముచేయదు. అది యాహారము కాదు. అది విషము. అది మనుష్యులను జంపివేయును."

"పిల్లా ! నీమాట నిజము. మీవాండ్రు ఎంతశ్వేరగా త్రాగుడు మానివేయుదురో అంతమంచిది. హిందువులలో మహమ్మదీయులలోను సంటకాపులను, కూలివాండ్రను చూడుము; వారు త్రాగరు. అందునేత సొమ్ము పోగుచేయుదురు. మీరిడివిమనుష్యులు. హిందువులు తుగకలు చేసినట్లే మీరుకూడ చేయవలెను."

"మాయమ్మ బ్రతికియున్నప్పుడు శూలాగునే చెప్పుచు వచ్చినది. ఆదినాపెండ్లి చేసినదాక బ్రతికియున్నది. నాపెనిమిటి పెండ్లికాగానే మాయూరు విడిచి పోయినాడు. నాటికి నేటికి మఱలరానబడ లేదు. పాపము నాతల్లికూడ జచ్చిపోయినది. నేనిప్పుడేకాకిని. దిక్కెవరును లేరు." అని యాపేద బాలిక చీర మొగముపై వైచికొని యేడ్చెను.

"పిల్లా! ఎందుకేడ్చెదవు? నిజముగా నీపెనిమిటి బ్రతికియున్నాడుగా? నీకతడు కనబడునా?"

"అమ్మగారూ ! బ్రతికియున్నాడు. పరిమానములో నున్నాడు అని పరిమానమునుండి వచ్చినమనుష్యులు చెప్పినారు. ఆతడొక్కడె కాపురి ముండబోలు.

అందుచేత నన్ను మఱచిపోయెనేమో? అమ్మగారూ ! మీరు తిరిగి వర్ధమానము వెళ్ళేదరుకదా? ఈపేదదాని యవస్థ కొంచెము మనస్సులో జ్ఞాపక ముంచుకొంటిరా మీవల్ల నా కెంతో సాయమగును."

"పిల్లా! నాచేత నైనపక్షమున ఆలాగే చేసెదను. నీపెనిమిటి నిన్ను రమ్మని కోరినపక్షమున నీవు వర్ధమానము వత్తువా?"

"అమ్మగారూ ! తప్పక వచ్చెదను. ఈ యూరిలో నామొగము చూచువారే లేరు. నేను బంధూరావటకు నడిచి వచ్చినాను. ఈపైకి వెళ్ళలేను. నాదగ్గఱ డబ్బులేదు. పైగా నా పెనిమిటి నన్ను గుర్తుపట్టునో లేదో. మీరు వర్ధమానము తిరిగి వెళ్ళినతరువాత ఈ పేదబారిదానిమాట కొంచెము జ్ఞాపక ముంచుకొంటిరా మీ కెల్లప్పుడు బాగుండవలె నని దేవునకు దండములు పెట్టుకొందును."

"ఇటువంటి మంచికోరికలు కోరినందుకు దేవుడు నిన్ను రక్షించును. పేదవాండ్ర మొఱలు భగవంతునకు దేవాలయములలో మంత్రములకంటె ముందుగా వినబడును. పిల్లా! ఈరూపాయి పుచ్చుకో. మేము జగన్నాథమునుండి వచ్చువరకు ఈరూపాయి ఖర్చు చేసికొని బ్రదుకు. నాపేదబారిన్నే హితురాలిని నేనుమరచిపోనులే."

పందొమ్మిదవ ప్రకరణము

ఆడవికోట

మూడవనాఁడాబాటసారులగుంపు రమారమి యైదుగంటలు దీర్ఘప్రయాణము చేసి విష్ణుపురము జేరెను. ఈయూరుచిరకాల మొకచిన్న రాజ్యమునకు రాజధానియై యుండెను. ఇప్పు డది యొకకుగ్రామము. ఆందలికోట యడవిలో మాటుపడియున్నది. చుట్టు నున్న కందకము నానావిధములైన మొక్కలతో నిండియున్నది. పురాతన దేవాలయములు, రాచనగ్రొన్న నాళనములైనవి. ఉన్నతములైన బురుజు , విశాలములైన ద్వారములు నాళనములో సైతము ఒకవిధమైన గాంభీర్యమును జూపుచుండును. హిందూదేశ మిప్పటికి నిట్టిపాడుకోటలతో నిండియున్నది. ఇవియన్నియుఁ బూర్వపు

రాజుల యొన్నత్యమును, బరస్పర యుద్ధములను జ్ఞప్తికిఁ దెచ్చుచుండును అటువంటి పాడుప్రదేశములలో విష్ణుపురములో మనస్సునకు నచ్చునదిగంభీరమైనది మఱియొకటిలేదు.

ప్రశాంతమైన యీగ్రామమునందు హిందూసబ్ మేజస్ట్రీ టాకఁడు కచేరితీర్చి యుండెను. ఆతఁడు పూర్వము జగత్కళోరరాయల నెఱిఁగి యుండుటచేత సకుటుంబముగా నాయన 'జగన్నాథయాత్ర' వెళ్ళుచున్నవార్త విని, వారిని సగౌరవముగాఁ దన యింటికిఁ దోడ్కొనివచ్చి వారికి సకలసౌఖ్యములు కలుగునట్లేర్పాటుచేసెను. ఆతఁడు ప్రత్యేకముగా స్త్రీల కొకగది యిచ్చి రోగికి మరియొకగది యేర్పాటుచేసెను. మరియొకగది లేకపోవుటచేత నారాత్రి శరచ్చంద్రునిఁదనగదిలోనే పండుకొనఁబెట్టుకొనెను.

సాయంకాలము చల్లఁబడినతోడనే మేజస్ట్రీటు శరచ్చంద్రుని దోడ్కొనిపోయి పాడుకోట చూపెను. ఆది పూర్వము పెద్దపట్టణము. దానిచుట్టు రమారమి యేడు మైళ్ళప్రాకారముండెను. నడుమనడుమ బురుజులనేకములు గలవు. ఈచుట్టు గోడల లోపల పట్టణముండినది. పాడుపడుచున్న యిటుక మేడలు మిద్దెలిప్పటికిని గానఁబడుచున్నవి. ఈపాడుపట్టణములో సగము పాడుపడి, యాడవిమొక్కలతో నిండినదేవాలయము లెన్నోగలవు. శోధించి త్రవ్వి వెదకువారికిప్పటికి గొప్పగొప్ప ధాన్యపుగాదులు కట్టినచోట్లు కనఁబడును. సమీపారణ్యములోఁ బండ్రెండుగుల్లన్నరవాడవు గల గట్టి పటిమొకండెంగుళ్ళముల పాతికైవారముగలకన్నము గలిగిన ఘీంగియొకటి యున్నది. ఈఘీంగి సగమిసుకలోఁ గప్పఁబడియున్నది. కాని రెండువందలయేండ్లనుండి గాలితాకులు, వాన దెబ్బలు తిగిలినను లోనాము త్రుప్పుపట్టలేదు. చేత చెడిపోఁలేదు.

ఆపన్నప్రదేశములలోఁ దిరిగి, లోపట్టణముయొక్క సింహద్వారముదాటి వెళ్ళి నప్పటికి వెనుక నసేకళింగాబ్దము లాపట్టణమేలిన రాజులవంశస్థుఁడొకడు శరచ్చంద్రునకుఁ గనబడెను. అతఁడిప్పు డాస్థలమందే కాపుర ముండెను. కాని రాజ్యహీనుఁడై, దీనుఁడై యుండెను. పూర్వ మతిప్రబలమై యుండిన రాజవంశమొయొక్క మొలకయై, శిథిలమైన తమ పూర్వ్యరాజధాని యొక్క పాడుగోడలలోనే వసించు చుండిన యా వేదపురుషునిఁ జూచి యాతని పితృపితామహుల యాత్మ లెంతశోకించుచున్నవో కదా! విష్ణుపురరాజ్యము దానికి సంబంధించిన భూములునూడి నన్యాక్రాంతములైనవి. అందుచేత జగమెల్ల పుఱచి పోయిన యారాజవంశమొయొక్క సంతతివాఁడగు నీపురుషుఁడు దారిద్ర్యముతో దిన ములు వెళ్ళఁబుచ్చు చుండెను. బ్రిటిషు గవర్నమెంటువారిచే నొకచిన్న యుద్యోగము

నిచ్చిరి. మూర్ఖాభిషిక్తులవంశస్థుఁడైన యాపురుషుఁడు పస్తుతి ప్రభుత్వమువారినుగ్రహించి తనకుఁ జేసినమహోపకారమున కెంతయుఁ గృతజ్ఞుఁడగుచు, దినమంతయుఁ బాటుపడి తనయుద్యోగధర్మమును శ్రద్ధతో నెరవేర్చు చుండును.

ఆచిన్న యుద్యోగస్థునిఁ జూచి శరచ్చంద్రుఁ డెంతో జాలిపడెను. అతనిని మేజస్ట్రీటు రాత్రి తన యింటికి భోజనమునకు రమ్మని పిలిచెను. మూఁడు దినములు ప్రయాణము చేయునప్పటికి జగత్కిశోరుని దేహస్థితి యెంతో బాగుపడెను. మేజస్ట్రీటు పూర్వరాజవంశపు సంతతివానిని వెంటఁబెట్టుకొని సాయంకాల మింటికి వచ్చునప్పటికి కిశోరరాయలు పడకకుర్చీమీఁద గూర్చుండెను.

వారు రాఁగానే యతఁ డిట్లనియెను. "తఁపూర్వసంస్థానముల చరిత్రలు కనుగొన వలెనని నాకభిలాష మెండు. కాని యాపాత్రతోటగోడ లన్ని చూచుటకు నాకు శక్తి లేదు. ఇటువంటి యుత్కృష్టశిథిలములు గలరాజవంశములు బంగాళాదేశములో మిక్కిలి స్వల్పములు."

అనవుఁడు రాజవంశస్థుఁడు "మామీఁద మీ కెంతోదయ యుండుటచేనట్లనుచున్నారు. మామందిరములు నేలమట్టములైనవి. మాదేవాలయములు దిబ్బలగుచున్నవి" యని పలికెను.

"తఁపాడుదిబ్బలే మీవంశముయొక్క గొప్పతనమును జ్ఞాపకముచేయుచుండును. రెండువందలయేండ్లక్రిందటవర్ధమానరాజకుటుంబము, వీరభూమి రాజకుటుంబము, విష్ణుపుర రాజకుటుంబము బంగాళానవాబుక్రింద విశేషరాజ్యములు సంపాదించి గొప్ప ప్రభుత్వములు చేసియుండెననియు, నందులో విష్ణుపుర మెవరికిఁ దీసిపోక విశేషప్రఖ్యాతిఁ బడసెననియు వింటిని."

"మీరట్లనుకొనవచ్చును గాని వర్ధమానవీరభూమి సంస్థానములను మాసంస్థానముతోఁ బోల్చి జూచినప్పుడు నిన్న మొన్నటివి."

"మీసంస్థాన మంతపురాతన మైనదా? దానిచరిత్ర మీనోట నవనవలాడని కుతూహలపడు చున్నాను. ఎందుచేత ననఁగా దానిపూర్వవైభవము చక్కఁగాఁ దెలిసినవారు, చెప్పగలవారు మీరే."

"ఆయ్యా! ఆచరిత్ర మిక్కిలిదీర్ఘమైనది. ఆదియుఁగాక మావంశచరిత్రనే చెప్పుకొనుట భావ్యము కాదు."

"కాదు కాదు. నేను మీవలననే వివఁగోరుచున్నాను. నేను కుర్చీమీఁదఁ గూర్చుండఁగలిగి చాలకాలమైనది. పుట్టెడుశోకపడి లేచినవాని కించుకవినోదముఁ గలిగించుటకై యీపురాతనచరిత్ర నాకెఱిఁగింపుఁడు. ఒకగంటకాలము దీనిక్రిందఁబోవును. ఆంతలో మీభోజనముకూడ సిద్ధమగును. నాకు నిద్రవేళికూడనగును."

రాజవంశస్థుఁడు తనవంశచరిత్రము చెప్పుట కది నూరుపర్యాయములైనను వినుఁగు లేక చెప్పఁదొడఁగెను. జగత్కిశోరుఁడు కుర్చీమీఁదఁజేరఁబడి వినెను. ప్రాసవైభవ సూచకము లగు జీర్ణశేషములను శరచ్ఛంద్రుఁడు డప్పు డప్పుడే చూచి ఎచ్చుటచేత మిక్కిలి తమకముతోఁ జెవి యొగ్గి సావధానుఁడై గురువు చెప్పు పాఠమ్ము విను విద్యార్థి పలె శ్రద్ధతో నాలకించెను. పూర్వకాల చరిత్రలువినుఁ కుతూహలమున జగత్కిశోరుని తల్లియు భార్యయుఁ దెరచాటునఁ గూర్చుండిరి.

ఆతఁడు కథ యిట్లు ప్రారంభించెను.

"మావంశ చరిత్రము పుక్కిటిపురాణములతో నిండి యున్నది. కాని మాసంస్థానపు గాధలలో నెట్లున్నదో యట్లు చెప్పెదను. ఆంతయు విన్నతరువాత కల్పితకథ లేవో, సత్యచరిత్ర లేవో మీరు తెలిసికొనవచ్చును.

వందలకొలఁది సంవత్సరముల క్రిందట ఉత్తరహిందూదేశమందలి మధురాపుర ప్రాంతములయుఁ దుండడియొక రాజు పూర్వక్షేత్రమునకు యాత్రార్థమైవచ్చెను. ఆతఁడు తిరిగి పోవునప్పుడు దైవవశమున గర్భవతి యగు సతిభార్య దారి తప్పిపోయి యేకాకి నియై సంచరించి యొకచెట్టు క్రింద ప్రసవమై కుమారునిఁ గనియెను.

కనినతోడనే యామె చనిపోయెను. ఎవిధమునఁ జనిపోయెనో యెవరికిఁ దెలియదు. పసిపిల్లవానిని కౌస్తుభియావాగ్జి యను కాఁపువాఁడు తీసికొనిపోయి సంరక్షించి తనకొడుకట్లు పెంచుకొనెను. పిల్లవాఁడు క్రమక్రమముగాఁ దెరిగి పెద్దవాఁడయ్యెను. ఈ ప్రాంతిమున పసియింటి బ్రాహ్మణుఁ డొకఁడు బాలకునిఁ దనసేవకునిగాఁ దీసికొని పనులకాపరిఁజేసెను.

ఆచిన్న పసులకాపరి యీనాటున నున్నవాడ్డిజాతి పిల్లలతో వాడుకొను చుండెను. ఒకనాఁడతఁడు పనములోఁ దిరుగుచు, దారితప్పి యింటి కరుగులేక యలసి సొలసి నేలఁ బండుకొని నిద్రపోయెను. చెట్లయాకులసందునుండి సూర్యరశ్మి యతని ముఖముపైఁ బడెను. స్నేహితులు వానిని వెదకికొనుచు నచ్చోటికి వచ్చిరి. వచ్చిమామ నప్పటికి ద్రాఁచుబా మొకటి నానావర్ణములుగల తన పడగ విప్పి బాలున కెండదగుల కుండ గొడుగుగాఁ బట్టెను. ఇది మహారాజ చిహ్నమగుటచే నది చూచినవారందఱు ముందుముం దితఁడు రాజు కాఁగల డని నిశ్చయించిరి.

ఆ బాలునిపేరు రఘునాథసింగు. ఆంతలో నీదేశ మేలుచున్న ముసలిరాజు మృతినొందెను. అతని పుత్రర్కియలు మిక్కిలి గొప్పగాఁ జేయఁబడెను. అవి చూచుటకు జనులు గుంపులుగుంపులుగా బోయిరి. చూడవచ్చిన జనులలో రఘునాథుఁడొకఁడు. అప్పుడు రాచయేసుఁగు జనసమూహ మధ్యమునకుఁబోయి తొండముతో నా బాలకు నెత్తి ముసలిరాజు మృతిచేత శూన్యమైన సింహాసనమునఁ గూర్చుండఁబెట్టెను. అప్పుడు జనులయక్కజ మేమిచెప్పుదును? బ్రహ్మాండము ప్రతిధ్వనించునట్లు జనులందఱు ప్రతి ధ్వనులు చేసిరి. అంతట మంత్రులు సామంతులు రఘునాథుని రాజుగా నెన్నుకొనిరి. పట్టాభిషేక సమయమున నతఁడాదిసుల్లుడని బిరుదుపహించెను.

కథ సాయంకాలము ప్రొద్దుపోవుటకు జరిగెను. ఆకథకుఁడు రఘునాథుని యనంతరమున సింహాసనమునకు వచ్చిన రాజులను గుఱించి చెప్పి, వారు యుద్ధములు చేసిన తెఱంగు, నిరుగుపొరుగురాజుల గెల్చినవిధంబు, రాజ్యమును నలుదెసల వ్యాపింపఁ జేసిన భంగియు వర్ణించెను. ఆనేకాటవికజాతులతోడను, పురాతన మహారణ్యముల తోడను నిండియుండిన యా ప్రాంతిభూముల కన్నిటికి విష్ణుపురరాజులే ప్రభువులై యధికారము చేసిరి.

శతాబ్దము తరువాత శతాబ్దము వచ్చెను. కాని యా వంశముయొక్క మహాధి కారము రవంతయు సడలక నానాఁటికి దృఢమయ్యెను. బంగాళాదేశమును బాలించిన యాఫ్ఘను ప్రభువులు సదివాద్రులలో నున్న యీ సంస్థానముపైఁ దెఱుఁగరు పటానుల విజయధ్వజమెన్నఁడు విష్ణుపురముఁ జొచ్చి యెఱుఁగదు. బహుదేశ పరివ్యాప్తమై, క్రమసన్నివేశ సమేతమైన మొగలాయి చక్రవర్తుల యధికారము దాదాపుగ నుత్తరహిందూస్థానమం దంతట నాటఁబడెను. మహాపురుషుఁడైన యక్బరు చక్రవర్తి పదియాఱవ శతాబ్దమున హిందూస్థానమును బాలించినపుడు చక్రవర్తియొక్క

బంగాళాదేశ ప్రతినిధికి విష్ణుపుర సంస్థానము పేరునకు మాత్రము. కొంచెము కప్పము కట్టెను. కాని మొగలాయిరాజ్యము నానాటికి క్షీణింపఁగానే వారి సరిహద్దులలోనున్న విష్ణుపురరాజ్యము మఱల నొకసారి విజృంభించి సంపూర్ణస్వాతంత్ర్యము వహింపఁబడెను.

తరువాతి పదునెనిమిదవ శతాబ్దమున మహారాష్ట్రులు విజృంభించినపుడు ఫలవంతములైన బంగాళాదేశపు బయళ్ళను జయించుటకై యరణ్యమార్గద్వారమున రఘూజీభాన్‌స్లే యసంఖ్యాకములైన తన గుఱ్ఱపు దళములను బంపెను. మేము మడమదిరుగక నిలిచితిమి. ఎన్నిసారులో పోరాడితిమి. కొండదారులు కాచుటకై కాపరుల నియమించితిమి. వారిపేరు ఘాట్వాలులు. ఆదినములలో మహారణ్యము లవార్నిశము యుద్ధరవములచేఁ బ్రతిధ్వనులిచ్చెనని యు కూసీనదీతీరమందలి దట్టంపుటడివులయందు, మఱి యితర వనములందును బలుమాఱు సంచడికయ్యములు జరిగిన వనియు పెద్దలు చెప్పుదురు.

రఘూజీభాన్‌స్లేయొక్క సేనాపతి యగు భాస్కరపండితుఁ డొకనాఁడబ్బాటుగ విష్ణుపురద్వారములవద్ద సైన్యసమేతుఁడై నిల్చెనఁట. అప్పుడు మేము కోటతలుపులు మూసితిమి. బురుజులమీఁద మనుష్యుల నెక్కించితిమి. ఫిరంగులుదట్టించి బారుచేసితిమి. ఆఫిరంగులలో నొకటి చేఁటికైతము భూమిలో సగము కప్పఁబడియున్నది. మహారాష్ట్ర సేనానాయకుఁడగు భాస్కరపండితుఁ డా ఫిరంగిదెబ్బ తిగిలి రణరంగమున బడిచెనఁట. అది నిజమే.

కాని మహారాష్ట్రులు భయంకరశత్రువులు. వారితోఁ బోరాడుట కష్టము. ఏలయన మరాటి గుఱ్ఱపురౌతులు మెఱుపుతీగెలు, లేడిపిల్లలు. వారు మావలెనే కొండకనుమలన్నియు నెఱుఁగుదురు. వారికి దెలియనివిందులు లేవు. ఉప్పెనవలె వారు విజృంభించి పచ్చి వెంటనే మాయ మగుదురు. ఆయిన ప్పటికి మేము వెనుకంజ యిడక తొలివలె నిలిచితిమి. ఏలయన మా బురుజులు గట్టిగానున్నవి. ఫిరంగులు కాల్చువారు గురి తప్పువారు. మా శత్రువులు మహారాష్ట్రులు మాత్రమే కారు. మాకు సహజశత్రువైన వర్ధమాన సంస్థానముతోఁ గూడ మేమనేక యుద్ధములు చేయవలసివచ్చెను. మహారాష్ట్రులు మాపై నెత్తివచ్చినప్పుడు వర్ధమానరాజు సమయమదీయని మానాళనము నిమిత్తము వానితోఁ గలసి కుట్రఁజేసెను. ఇట్లనేక శతాబ్దములు ప్రభుత్వముచేసి విష్ణుపురసంస్థాన మిద్దఱు విరోధుల యిరుకునఁ బడి నశించినది. విస్తీర్ణమైన మా సంస్థానము కొంతవఱకు వర్ధమాన ప్రభువుల పాలఁబడెను. తిక్కినది శత్రుప్రభువులు పంచుకొనిరి. మా వంశము

యొక్క యధికార మంతరించినది. మారాజధానియొక్కయు కోటగోడలయొక్కయు శేషములు వాని పూర్వవైభవమును మాత్రము చాటుచున్నవి."

శరచ్చంద్రుఁడు చెవులు దోరఁబెట్టుకొని వినెను. కాని యారాజవంశస్థునికథ జగత్కిశోరుని నిద్రపుచ్చెను.

ఇరువదవ ప్రకరణము.

బంధుగృహము.

రెండుదినములు ప్రయాణముచేసి యాభాటసారులు మిధునపురము జేరిరి. మిధునపురము మిధునపురమండలమునకు ముఖ్యపట్టణము. చుట్టుప్రక్కలనుండు పల్లియలలోని జనంబు అవరిపడునట్లు బోయలు భ్రమనివారణార్థము వినుగు లేక చేయునోంకార ధ్వనులతోఁ బల్లకులు పట్టణసమీపము చేరునప్పటికి మెరితులవంటి దృఢకాయు లాయుధపాణులు గురు మనుష్యులు ప్రక్కదుకాణము మీఁదనుండి దిగి వచ్చి పల్లకుల కడ్డముగ నిల్చి యాగ పలసినదని కేక వేసిరి. వారి మోట్టవాలకములం బట్టియు, వారు చేతులం దాల్చినదుడ్డు కఱ్ఱలం బట్టియు విచారించితిమా పూర్వకాలమున వారు దారులుగొట్టు దొంగలను కొనుట కేవిధమైన సందియ ముండదు. కాని దినములు మారిపోయినందున వారు దొంగలు గాక, మిధునపురవాసులలో ముఖ్యపురుషుఁడగు బిసినబిహారిదత్తుయొక్క సేవకులై యుండిరి.

వర్తమానపురవాసి యగు జగత్కిశోరరాయలకును, మిధునపురవాసి యగు బిసిన బిహారిదత్తునకును ముఖపరిచయము లేదు కాని యొకరిపేరొక రెఱుఁగుదురు. అంతియె గాక వారిద్దరు కాయస్థశాఖలోనివా రగుటచే నేదోమూల వారికి బాంధవ్యము కలిసి యుండునని వారు నమ్మియున్నారు. జగత్కిశోరరాయలు మిధునపురమునకు వచ్చినట్టి దినము శరచ్చంద్రుఁడు ముందుగా బిహారిదత్తునకుఁ దెలియజేసి తగినబస యుఁ గావలసిన యేర్పాటులు చేయవలసిన దని వ్రాసెను. అందుచేతనే బిహారిదత్తుయొక్క సేవకులు యజమానుని యాజ్ఞప్రకారము బాటసారులను దత్తుగారి విశాలగృహమునకు దీసికొని పోవుటకై వచ్చిరి. బిహారిదత్తు కిశోరరాయల నిమిత్తమై ముందుగ మంచము పఱుపు

వేయించి వీధిగుమ్మమువద్ద నిలిచియుండి పల్లకి రాగానే కిశోరరాయలను జేయూత యిచ్చి దింపి మెల్లగాబాన్పుజేర్చి, స్త్రీలనిమిత్తమై యేర్పడినగదులలోనికి జగత్కిశోరుని యాడువాండ్రను దీసికొని పోవలసినదని తనదాసీజనము నాజ్ఞాపించెను. వారందఱు కొంచెము విశ్రమించి ఫలాహారము తిని కూర్చుండిన తరువాత దీపములు పెట్టిరి. అప్పుడు చిహారిదత్తు స్వభావమధుర మైన శీలముతో గుళలప్రశ్న చేయుటకై వారికడకుబోయెను.

"అమ్మా! పూరీయాత్రకుఁ బోవుచు మీరు మాపట్టణమును మాగృహమును పావనము చేసినందుకు నాకు మిక్కిలి సంతోషముగా నున్నది. నేను మీకుమారుని గుఱించి విశేషముగా వినియుంటిని. వర్ధమానములో నింతటి గొప్పస్థితిలో మఱియొకరు లేరు. ఆయనను చూడవలెనని చిఱుతకాలమునుండి కోరుచుంటిని. నాయదృష్టముచేతనే ఆయనయిక్కడకు విజయము జేసిరి. మీరు నాయిల్లు మీయిల్లుగా భావించి కొంతకాల మిక్కడ నుండవలెనని కోరుచున్నాను." అని యతఁడు రాయల తల్లినుద్దేశించి పలికెను. అవ్వరుకు నామె మేలిముసుఁగు వైచికొని యిట్లనియెను.

"నాయనా! నీవు మిక్కిలి మంచివాఁడవు. మాపూర్వ సంతోదయఁ జూపితివి. నీకిటువంటి శ్రమ కలుగఁ జేయువలెనని తలఁచుకొన లేదు. మేము మిథునపుర్మూలో నొక్కరాత్రిమాత్రమే నిలువఁ దలచితిమి. అరాత్రికి మీయింటిసమీపమున నేదో బసకుఁదగు వసుకొంటిమిగాని నీవిబ్బందిపడి మీయింటిలోనే బసయేర్పఱుతు వసుకొనలేదు."

"అమ్మా! ఏదో బసా? మాపట్టణముగుండ మీరు ప్రయాణము చేయుచున్న ప్పుడు మీ కేదో అడ్డకొంప తగినబస యగునా? నేను కొంపకట్టుకొని ద్రాగుబుమూలో కాపురము చేయుచుండఁగా నాకుఁ గలిగిన బిడ్డంతి గంజయన్నము పెట్టఁగలిగి యుండఁగా మీరు నాయింట బసఁజేయక వేఱొకచోట దిగినపక్షమున నాగృహమున కపమానము గాదా? ఎంతటిఁబుమున కప్రభుత్వ కాదా? పదుగురు నవ్వ రా?

"అయ్యగారి కానీ నాయత్తా! నీవును నాకు కుమారుఁడవే. నువ్వులు నుండుల తెప్పగాను. చిన్నవాఁడవైనప్పటికిఁ గీర్తిమంతుఁడవే. మాబడిపిల్లవాండ్లు రాజాస్థానమునకు వచ్చిపోవుచుండుటచేఁ బ్రతిరోజు నీకీర్తి మాచెవులపడుచునట్లు వినుచున్నాము నాయనా!"

"అమ్మా! నీధాన్యము నీకే యిచ్చియున్నాము కదిగి ఎట్టహాసమునకు వెళ్ళును. మనుఁబోకంటె మహోన్నతస్థానమున నుండుము. మీ కుమారునితోఁ బ్రస్తా పించిన శరచ్చంద్రుఁడు గొప్పవాఁడు. అరుదు నీవుగాఁ దాను నని యతఁడు

మొగముమీదనే వ్రాసియున్నది. అమ్మా ! ఆశరచ్చంద్రునిఁజూచినప్పుడు మాతమ్ముఁడు భీరాదుడు జ్ఞాపకము వచ్చును. ఆచ్చముగా నితనిది వాని వయస్సే. అతనివలెనే యితను గూడ మిక్కిలి మంచివాడు. కలకత్తాలో వీరి కిద్దఱకు పరిచయము గల దని నానమ్మకము."

"నాయనా ! వారిద్దఱు దీర్ఘాయుష్మంతులై వర్ధిల్లవలె. నేనుచూచినంత వఱకు శరత్తు మిక్కిలి జాలిగుండెవాఁడు. ఈ ప్రయాణములో నాకతఁడు కుమారునికంటె మిక్కిలిగా సపర్యోపచారములు చేసినాఁడు. కాని పడుచు పిల్లవాండ్రకుఁ గలకత్తా నగరము మిక్కిలి యపాయకరమైనస్థలము. కాలేజీపిల్లలు తాము చేయుచున్నపని యేమో తెలియక నడుచు చుంతురు. ఎందుకు ? మీ తమ్ముఁడు సీను వెళ్ళినాఁడు కాదా, అతఁడువచ్చిన తిరువాతి కులములో చేరునా ? భగవంతుఁడు పరిపాలించవలె నాయనా ! కాటికి కాళ్ళు చాపుకొనియున్న నావంటిముసలిది యింక నెన్నాళ్ళు బ్రతుకఁ గలను. ముందుముందెట్టి విడ్డూరములు పుట్టునో చెప్పలేము."

"అమ్మా ! విచారించవద్దు. ఆ విషయమై బెంగపెట్టుకొనవద్దు. కుఱవాండ్రెప్పుడు కుఱవాండ్రే. వాండ్రు తమకుఁ దోచినట్లుగాని చేయరు. వారు మంచివారై పరిగా నడుచుకొన్న పక్షమున దేవుఁడే వారికి సాయము చేయును. అమ్మా ! నామాటనమ్ము. శరచ్చంద్రుఁడు దేశమున కలఁకారుఁడై గొప్పవాఁడై యుండఁగా నీవు చూచెదవు. అంతవఱకు నీవు బ్రతికియుందువు. మా తమ్ముఁడు దేశస్థులలో మొదటివాఁడై పేరుప్రతిష్ఠలు సంపాదించువరకు మాతండ్రికూడ జీవించి కుమారునివైభవము చూచునని నా నమ్మకము. అమ్మా ! వారు వెఱ్ఱిచేష్టలు చేసినను పెద్దదానవు. వారినాశీర్వదింపుము. సజ్జనుల యాశీర్వాదములు వ్యర్థములు కావు."

"నేను వారిని మనఃపూర్తిగా దీవించెదను. భువనేశ్వరుఁడైన జగన్నాథస్వామి శరచ్చంద్రుని, మీ తమ్ముని దీర్ఘాయుష్మంతులను జేయుఁగాక ! వారు వృద్ధిలోకి వచ్చి సుఖపడుదురు గాక !"

"అమ్మా ! మీరక్కడ కొన్నిదినము లుందురు గాదా ? రాణీగంజినుండి చాల దూరము వచ్చినారు. జగన్నాథము మీరువచ్చినంతకంటె ఎక్కువ దూరమున్నది."

"నాయనా ! మే మైదుదినములనుండి ప్రయాణము చేయుచున్నాము. మేము త్వరగా బొంబాయి వెళ్ళవలెను. అందువలె నేఁడు ఉదయమే బయలుదేరవలె ననుకొనుచున్నాము."

"అమ్మా ! ఆలాగనవద్దు. వినుదినములు ప్రయాణము చేసినతరువాత మీకుమారుడు కొంచెము విశ్రమింపవలెను. మిధునపురములో నెన్నో దేవాలయములు లున్నవి. తీర్థవానులిక్కడిదేవతలను దర్శింపకుండ వెళ్ళరు. ఆధనుపుత్రము రెండుదినములైన నిలిచి యిక్కడ దేవాలయములను క్షేత్రములను చూచి పొండు. ఈ రెండుదినములలో శరచ్చంద్రునకు మాపట్టణములోఁ జూడవలసిన చోట్లు చూపెదను. మీకుమారుఁడును రెండుదినములు విశ్రమించిన పిదప మఱింతదార్ఢ్యము కలిగి ప్రయాణము సులభముగా జేయుఁగలఁడు."

ఆతని కోరికప్రకారము వారు రెండుదినములు నిలిచిరి. మరునాఁ డుదయమున బిహారిదత్తు శరచ్చంద్రుని దన గుఱ్ఱపుబండిమీఁద నెక్కించుకొని షికారు తీసికొని పోయెను. మిధునపురములో నున్నట్లు బండిషికారున కను వైనతావులు బంగాళాదేశములో మఱియొక పట్టణములో లేవు. ఎందుచేత నవఁగా జిల్లాలో సరసుకంటే కేల. కాబట్టి చాటలు మెత్తగ నుండును. పశ్చిమభాగమునఁ జాల దూరము పోయినతరువాత గంకరిబాట నిమ్నోన్నతి ప్రదేశమున వేయఁబడుటచే నొకచో నెత్తుగ నొకచోఁబల్లముగ నుండును. చుట్టుప్రక్కల స్థలము లడవివాలకము కలిగియుండును. ప్రశాంతి లేపూర్వకాలమున నెవఁడో యొకానొకరాజు కొండమీఁద కట్టినయొకకోట యాపాడుచోటున కొక వింతగౌరవము గలిగించు చుండును. అంతఁజక్కంద "కూసీ" నది శిలాసైకతమయమైన తన గర్భమునుమీఁద గలగల ప్రవహించు చుండెను. బిపిబిహారిదత్తు మిధునపుర వాసులలో ప్రధాన పురుషుఁడు. అప్పటిగవర్నరు జనరలుగాఁగల రిపన్ ప్రభువున్నగారు విశ్వాసపాత్రము లయినజనులమీఁద పట్టణపరిపాలనాభారము కొంతనిలిపి క్రొత్తకీర్తులఁ గొన్నిటి నేర్పఱిచి యుండిరి. దత్తు నిర్వహించు చుండినకార్యభారము లనేకములు గలవు. మిధునపురము మునిసిపాలిటీకి బిహారిదత్తు చేర్మన్ గా నియమింపఁబడుటచే నతనిపై మఱియొక క్రొత్తభారము పడెను. షికారువెళ్ళి తిరిగి వచ్చునప్పు డితఁడు మ్యూనిసిపల్ కచ్చేరిపర్యంతమొనను. ఆజిల్లాలోని యూరోపియన్ మేజస్ట్రేటు ప్రాతఃకాలమున షికారు వెళ్ళి తిరిగి వచ్చుచుండెను. అప్పుడు బిహారిదత్తు ఆయననుజూచి పలుకరించెను.

ఆజిల్లామేజస్ట్రేటునకు బిహారిదత్తుమీఁద నిష్టము, గౌరవము కలదు. అంగచేత నతఁడు గుఱ్ఱము దిగి మ్యూనిసిపల్ కచ్చేరి పరీక్షించుటకును నించుక సేపు సల్లాపము సేయుటకును లోనికి వెళ్ళెను.

"దత్తూ ! ఈ సమయమ హింమూదేశమువంగడ బ్రాభాగమున గొప్పయుత్సవములు చేయుచున్నారని పత్రికలలోఁ జదువు చున్నాము కాదా ?"

"ఔనయ్యా ! హిందూదేశవాసులు కృతజ్ఞులు. వారి మేఁకొఱకు పాటుపడు నట్టి యుదారశీలురనియెడి గృహ్యజ్ఞులయి గొంచెమెట్లు చూపవలెనో వారెఱుఁగుదురు. రిపన్ ప్రభువువలె జనులహృదయానురాగములు పడసిన రాజప్రతినిధి యీ తీరమున లేఁడు. అట్టి మహోపకారకుఁడు హిందూదేశమునుండి వెళ్ళిపోవుసమయము సమీపించు చున్నది. గావున ప్రజలు తమ విశ్వాసమును దగినవిధముగాఁ జూపఁగోరు చున్నారు "

"ఓ సరిసరి. మఱచిపోయితిని. నీవు రిపన్ పక్షపాతివిఁ గావా ?" యని నవ్వుచుఁ బల్కెను.

"అయ్యా ! నేను రిప్పన్ గారియెడ సంపూర్ణ పక్షపాతినిగాను. సగము పక్ష పాతిని. ఏలయన నీమధ్య కలకత్తాలో రిపన్ గారివిషయమున గొప్పగొప్ప యుత్సవములు జరిగినవి. అవి చూచుటకు వెళ్ళినైతిని కాని నేను నా పిల్లలనంపితిని. కలకత్తానగరములో నవివరకెక్కినవాఁడు లేనివిధమున వీధు లలంకరింపఁబడెను. భాణసంచ కాల్పఁబడెను. దీపములు వెలిఁగింపఁబడెను. మాపిల్ల లుదయాస్తమయము లదేగొడవఁ జెప్పుకొందురు. వాండ్రసంభాషణ విన నవకెంతో ముచ్చటగును."

"ఈ యుత్సవములేల జరుగుచున్నవో మీపిల్లలకుఁ దెలియునా ?"

"అయ్యా ! ఏడేండ్లవయస్సుగల చిన్నపిల్ల నొకదానినిఁ బిలిచి ఈ యుత్సవము లెందుకని నేనడిగితిని. "ఎందుకా ? రిపన్ ప్రభువు జనులయెడ దయగలవాఁడని, న్యాయ వంతుఁడని, యీయుత్సవములు చేయుచున్నారు." అని యా పిల్ల సందేహింపకుండ నెట్టిలన నుత్తరము చెప్పెను. ఆయుత్సవము చూచిన మగవాఁడు కాని, యాడుఁదిగాని పసిబిడ్డగాని యీ కారణమేమో యెఱుఁగకుండ నుత్సవముఁ జూచియుండలేదు. అయ్యా ! పసిబిడ్డనోటనుండి వెడలిన యాతోక్తి పలుకులు శిలాక్షరములై మాదేశచరిత్రము నలంకరించును "

"రిపన్ ప్రభువు నేఁడు మహోన్నతభరితుఁడై యుండును, ఉండవలసినవఁడే. ఈ కలకత్తాకు సమర్థుఁడైన మ్యూనిసిపల్ ఛేర్మనునిచ్చి రిపన్ ప్రభువు వా కుపకారము చేసినాఁడు. ఈ రిపన్ ప్రభువువల్ల ఛేర్మనుల సెన్సు కొనుట కధికారమియ్యఁబడిన పట్టణము

ఖిన్నయు విస్మయవిహారదత్తు
వ్యానిసిపల్ స్వపరిపాలనా

ఆమీకు నామీద
కరీము దాచుకొనక
కాలమున బుద్ధికుశలతయు
ఇంగ్లీషుకళాశాలలోను, వి
వంతులైన తలువాత మోవ
కొనుటకు సమర్థులముకాకపో
బనికిరానివారమై పోయితిమని

ంటి సమర్థులనే యెన్నుకొన్న పక్షమున రిపబ్లిక్ ప్రభువు చేసిన
వ్యవస్థ సంపూర్ణముగా బ్రయోజనకారి కావచ్చును."

దయగలను గనుక నట్లనుచున్నారు. నా కార్యమైనంతవరకు
నేను చేయుచున్నాను. కాని, హిందూదేశజనులు పూర్వ
దుఃఖాని సామర్థ్యమునందుఁగాని లొఁబడినవారు కారు.
ఇంగ్లీషుకళాశాలలలోను మూఁడు తరములనుండి చదువుకొని విద్యా
యిన పక్షమున నిజముగా స్వధర్మస్థితిలోఁబడి యెందుకుఁ
నమ్మవలసినది."

"నీసూటకొంతవఱకు నిజమే. ఆధికారకృత్యములు మీకు మేమప్పగించినకొలఁది
మీవల్ల మేమధికమైనపని పుచ్చు కొనఁగలము. రిపబ్లిక్ ప్రభువుగారి వ్యవస్థనుబట్టి యేర్పడిన
డిస్ట్రిక్టుబోర్డులకు నెన్నుకొనఁబడి వచ్చిన సభ్యులందఱు పనిచేయుటకిష్టము గలవారై
మిక్కిలి యుపయోగకారులై యున్నారని నేను చెప్పఁగలను."

"ఆంతకన్న నెక్కువమాట నే చెప్పఁగలను. రాజనీతిలో నిటువంటి యుదారభావ
ప్రదర్శనము జనులమనస్సులలోనున్న యసంతుష్టిని దొలఁగించి హిందూదేశములో
బ్రిటిషుసామ్రాజ్యమును స్థిరముగా సంస్థాపించును. మానవప్రకృతి యెల్లచోటుల నొక
రీతిగానె యుండును. పరిపాలనలోఁ గొంతిభాగము మాకప్పగించినయెడల మేము
రాజ్యభక్తి గలిగి రాజ్యతంత్రనిర్వహణము చేయుదుము. అధికారము లేమియు మా
కొసఁగక మమ్ము దూరముగఁ దోలినపక్షమున మేము రాజభక్తికిఁ న్యాయ్యములమై విరుద్ధ
విమర్శకుల మగుదుము. బ్రిటిషు సామ్రాజ్య చరిత్రి మనము చదివితిమా, దేశస్థులను
వ్యవహారదూరులుఁ జేసినప్పుడెల్ల రాజభక్తికిఁ న్యాయ్య, యసంతుష్టి బయలుదేఱిన వని
మనము తెలిసికొనవలయు. వారిదేశవ్యవహారములో వారికిఁ గొంతిభాగ మప్పగించినప్పుడు
సంతుష్టి, రాజభక్తి మొదలగునవి తప్పులమై యుండును."

"దత్తూ! నీ వింగ్లాండులో నున్నపక్షమున నీవు గొప్పవక్తవై వేదికలమీఁద
మహోపన్యాసములు చేయఁగల వని నాకుఁ దోచుచున్నది."

"నేను మహోపన్యాసకుఁడనుగాను. నేనెన్నఁడు ఇంగ్లాండు వెళ్ళియుండలేదు. కాని,
సాగ్రహితిలయే ధేశస్థులలోనుఁ దేశస్థులచేతిలోఁ గొంతివఱకైన వారి దేశపరిపాలనము

లేకపోయిన పక్షమున వది మంచి దొంతరము కాదని నాయభి[illegible] గాయము. దేశస్థుల [illegible]
దేశపరిపాలనవిషయమున వది గొంతప్రవేశ ముండినగాని యాదేశ[illegible] వ్యవహారములుచక్కగా
సమర్థింపబడవని నానమ్మకము."

"ఇది ప్రశస్తమైన ధర్మవాక్యము. ఉదాహరీలురు వ్రా[illegible] సీవ యే గ్రంథములో
నుండియో నీ నీమాట యేరి తెచ్చితివని నే నెఱుంగుదును. వాడ[illegible] ములు విడిచి యథార్థ
విషయములు మాటాడుకొందము. మొగలాయిచక్రవర్తులు, మ[illegible] హారాష్ట్రులు హిందూ
దేశసామ్రాజ్యము నిమిత్తము పోరాడుకొన్న కాలమునను, ని[illegible] కరిపెత్తనము లేకుండ,
నొకరిసెలవు లేకుండ నెవరికివారె యజమానులై పిండారిమాత్ర[illegible] ము ప్రదేశమును కొల్లగొన్న
కాలమునను మీదేశములో స్వపరిపాలన ముండినదా?"

"పదునెనిమిదవశతాబ్దమున హిందూదేశములో [illegible] రిగిన కార్యములను దలఁచు
కొనకుము. ఏలయనిన యూరపుఖండమునందుగూడ నా [illegible] లమున నెకేకదేశము లట్లే
యుండెను. కొన్ని మాదేశముకంటె హీనస్థితిలో నుండిన[illegible] వి. పందొమ్మిదవ శతాబ్దమున
యూరపుఖండములోని దేశములస్థితిగతులు మునుపటి[illegible] ంటె బాగుండుటకుఁ గారణ
మేమన, ప్రజాసంబంధములుగల ప్రభుత్వములు స్థాపింప [illegible] బడుటయే. హిందూదేశములో
మేముకూడ నటువంటి ప్రభుత్వమే కోరుచున్నామని [illegible] రుమన్నాము కాని ధర్మగర్భిత
మైన నిరంకుశాధికార మంగీకరింపము."

"దత్తా! నీవు తెలివిగల న్యాయవాదివి. నీవు గవర్నమెంటుప్లీడరుగా నుండి
నా పనికి మిగులఁ దోడ్పడితివి. యూరపుఖండవ [illegible] లోని దేశములు మిక్కిలి హీనస్థితిలో
నున్నప్పుడు సైతము స్వపరిపాలన బీజములు కలిగియుండెను. అటువంటి బీజములు
మీ హిందూదేశములో మొగలాయీలకాలమునను, మహారాష్ట్రుల కాలమునను నున్నట్లు
నీ యుదాహరణములు జూపఁగలిగితివేని నీవిం తకంటె నెక్కువతెలివి గలవాఁడవు గానేనొప్ప
కొందును."

"మాకు పూర్వము పార్లమెంటు లులేవు. జనప్రతినిధుల సంఘములులేవు. డిస్ట్రిక్టు
బోర్డులులేవు. కాని దేశములో నున్న సేనాధిపత్యము, పరిపాలకత్వము మొదలయిన
గొప్పపదవులన్నియు హిందూసంఘనాయకులకొఱకు, మహమ్మదీయ సంస్థానాధీశుల కెట్ట
సమానముగా నియ్యఁబడు చుండెడివి. జమీందారులు వారిసంస్థానములను వారి
సరిగా బరిపాలించుకొనెడివారు. గ్రామపంచాయితీలు గ్రామవ్యవహారములను

బక్కఁజెట్టుచువచ్చి
తిక్కువగానో పరిపా
ములను బరిపాలించు
పచ్చినది. ఆమహాజ
నాసుము వచ్చినది.'

వి. చక్రవర్తిన దర్బారులోఁ గూర్చుండి తెలివిగానో తెలివి
లించు చుండెడివాఁడు. అతని ప్రతినిధులు దేశమందలి నానాభాగ
ు చుండెడివారు. మహాజనమంతియు బల్లెటూళ్ళలోనే యుండుచు
మము పంచాయతీ మూలమున తన వ్యవహారము తానేచక్కఁజెట్టు

"ఓహో! నీవు గ్రామపంచాయతీలమాట చెప్తున్నావా! నిజమే! మాప్రభుత్వ
ములో గ్రామ ప చాయతీలు నశించిపోయినవని నేనప్పుడప్పుడు విచారించుచుందును."

"ఆయ్యా గ్రామపంచాయతి యనాగరిక పద్ధతి కావచ్చును గాని, ప్రపంచ
ములో మనుష్యు ిఱిగిన స్వపరిపాలన లన్నిటికంటే బురాతనమై పొగడ్తఁ గన్న
స్వపరిపాలన వ్యవ ్ యని నిస్సందేహముగాఁ జెప్పఁగలను. ఈనవనాగరిక వ్యాప్తిచేతనది
నశించినది. కాన్ ; జనులు తమవ్యవహారములను దాము చక్కఁజెట్టుకొనుటకై దాని
స్థానము దేద్దైన టువంటిపద్ధతి యొకటి మన దలనూపవలె నని మేము కోరుటసహా
జము కదా! బ్రి టిషు ప్రభుత్వము మాదేశములోఁ బుట్టి పెరిగిన స్వజాతీయప్రభుత్వము
గానసి మేమం తకం టెను కష్టపడు చున్నాము. కాని, మీరు బ్రిటిషు ప్రభుత్వమును
విదేశీయ ప్ర భుత్వ ముగాను, మాకంటరాని గాను జేయుటకై శక్తించన లేక పాటు
పడు చున్నారు. ఇట్లు మీరు చేసినంతకాలము బ్రిటిషు సామ్రాజ్యము మాదేశములో
దృఢముగా నుం దదు."

"ఇ గ్లీష పరిపాలకులు మీ కోరికలను, మీ యభిప్రాయముల ననుసరించి నడువ
రని మీ అ భిప్రా యమా?"

"; కార్లు చేయఁదలచు కొన్నను చేయఁజాలరు. ఎందుచేత ననఁగా బ్రిటిషువారు
హిందూ శములో జనులతోఁ గలసి మెలసి యుండక వేఱై యున్నారు. ప్రపంచములో
నుండురు. ఈలాగ న మీకే నాఁటో మాటలు చెప్పియున్నారు. వారు తఱుచుఁగా
గొప్పగొప్ప ల పెలపై లు తీసికొని మాటమాటికి యూరోపుఖండమునకుఁ బ్రయాణములు
సేయుచు హిందూ దేశపుజనులతో నెంతమాత్రము గలసి మెలసియుండరు. వారిలో
నెక్కువ సుందికి జన ంలపై మిక్కిలి తిక్కువసానుభూతి. వారిలో నధికసంఖ్యాకులకు
మాయభి ప్రాయము లమీఁద నల్పగౌరవము. ఇన్ని మాటలెందుకు? ఈ నాటియాంగ్లే
యులో భగస్తులు పూర్వకాలపుండుండిన మెస్రో, మాల్కమ్, ఎల్ఫిన్‌స్టన్ మొదలగు పరి

పాలకులకంటె నెన్నో రెట్లు తక్కువవారై యున్నారు''

''ఔను ! మేము పూర్వ మున్నట్లుగాక నేటికాలము. దారిసిబోవు పథూ
వలె మీ దేశములో నివసించు చున్నామన్నమాట నిశ్చయమా.

''అందుచేతనే హిందూరాష్ట్రీయులొక్క కార్యనిర్వాహ ాక సభియంచును, దేశ
పరిపాలనయంచును మాకు ముసుపటికంటెఁ గొంతయధికారమ ండవలసిన యవసరము
వచ్చినదని నావాదము. మేము బ్రిటిషుపరిపాలన మంగీకరించి యున్నాము. బ్రిటిషు
ప్రభువుల యదృష్టమే మా యదృష్టమం. అందుచేతనే పరిపా లనము స్వజాతీయమై
యుండవలయును గాని, విజాతీయమై యుండఁగూడదు.''

''దత్తూ ! నీవిషయము నీవు కనుసన్నగా తోఁ జర్చించితివి. ఇది నీయభిప్రాయమే
కాదు. విద్యావంతులైన మహాపురుషులయొక్క యభిప్రాయ మం ియు నట్టిదే. నీవంటి
పెద్దమనుష్యులు బ్రిటిషుపరిపాలనముతో నభేదభావమూని దానిలో నైక్య మొందిరనియు,
బ్రిటిషుపరిపాలనము శాశ్వతముగా సాగుటఎలన మీకుఁ గలిగెడు ాధిమ లేవో, తెలిసి
అనుభవసిద్ధముగా మీరు మాట్లాడు చున్నారనియు నామట్టుకు నే నమ్ము చున్నాను.
కాని దత్తూ ! మీమీద నభిమానములేని మూర్ఖులు, మోట వాండ్రు పలువుర
దేశమునందు గలరని నావలెనే నీవు నెఱుఁగుదువు.''

''దేశస్థులను గొప్పయుద్యోగములలోనికి రానియ్యక, ప రిపాలనవిషయములు
వారికందనీయక మీరు నిష్కారణముగా నట్టిమూర్ఖులకు, మోటవా డైనట్టి మూర్ఖత
విడంబనమున కవకాశము కలిగించుచున్నారు. మీరు దేశస్థులయంద విశ్వాస ముంచుట
వలన, వారిని నమ్ముటవలన మంచియుద్దేశము గలవారని, మతాభిప్రా యము గలవారని
సమాదరింపవన్నాను. వారిదూషణ, భూతకాలాపమ స్వీకరింప వచ్చునా, వెఱ్ఱియ్యాలా ?
బ్రిటిషుపాలనాభివృద్ధి జాతీయోన్నతి మొదలగు బలమగు కారణములచే, ని ప్పటివిధాన
వచ్చును. అట్లుచేసిన హిందూదేశస్థులకు గొ ప్పప్రభుత్వ ములలోనికి, మరి ప్రతిపక్ష
పోవుటకై రాజకీయ ములలో మా ర్గములు సై తమనాటనే ప్రవేశించి ప్రాబల్యము
గౌరవోన్నతులఁ జేయుదురు. అసంతృప్తులై, రాజద్రోహులై పోవుదురు. ఇది మాటలు సా రించెదరు.
దము. ఇదివఱకెన్నడు గని వినియెఱుఁగనిమహోత్సాహమును మీ చే నిలకడ మీరే నిర్మిం
చుకొందురు. నుండిదారి వ్రేపొక్కడురో, చెడ్డదారి వ్రేపక్కడురో మీ యిష్టము. సెల
వయ్యెను వచ్చినవు.''

ఆపలుకులు విని జిల్లామేజస్ట్రీటు నిమిష మూగి యాలోచనపూర్వకముగా మెల్లగ నట్లనెను. "దత్తూ! నీ కూట సరి కాదని నేను నిశ్చయముగా జెప్పజాలను. ఇంగ్లీషువా రొక్కసారి కుంది పనికుని దేశమైన భావించినప్పుడు వారు పట్టుదలతో దానిని తుదముట్టింతురు గాని వెనుకకు దిరుగరు. నాగలి చేతబట్టిరా చివర వఱకు వారు దున్నువఁ డనివాఁడే. మీకు స్వపరిపాలన మవసర మని వారికి నచ్చ జెలను. నచ్చెనా, వారి నాపజాలము. వచ్చువఱకు వారిని గదపజాలము. ఐనను నేనిది చెప్పగలను. హిందూదేశమునకు స్వరాజ్యము వచ్చితీరును. కాని యిది కాలక్రమమున ప్రాప్తించును. సరే! నేనింక వెళ్ళెదను, సలామ్. మీ కిచ్చేరీ నేను తగులఁజేయలేను. మాటలతో వాలస్యమైనది. నిన్ను జూచివెళ్ళువాఁకే మాటలాడక పోజాలను. నీయొద్ద నేదో మంత్రమున్నది. నీవు వనన్ను గలసికొన్నప్పుడు నాకేపాయు దోచును."

ఇరువది ఒకటవ ప్రకరణము

సామంతరాజు

మిధునప్రభుమునుండి బయలుదేఱి రెండుదినములు ప్రయాణముచేసి యాఫాలు సామంతరాజ్యమును సుగ్రీవాంధ్రనిక్షితీశ్వరమును జేరి మఱుది ప్రొద్దుగాఁ దేశమునుండి పంపబడిన దేశమును వీడి యుచున్నది. ఈయిరువురు నన్నివారు బయలుదేఱిన మాటలాడుకొనుచు దమ్మునమున్నవారి మోక్షభాష మాట్లాడుకొనుచు, ప్రొద్దుపుఱగా నగర్కృతి భాష పుట్టికలలో నొకటి. పరమాపదివశాత్తుగను నీడనికు తెంపున మున్న వేపల పత్రాములఁ బరిహారింపబడు చుండెను. కాని, పదిరమందిన్నూఱు సంవత్సరాంత శతాబ్దము తుదవఱకు హిందూరాజులయేలుబడిలోనే యుండెను. ఫ్రెంచివారు లుక్కెంబర్గుదేశమును జయించిరి. కాని వారు స్వల్పకాలముమాత్రమే పాలింపఁ గలిగిరి. ఏలయన, బదునెనిమిదవశతాబ్దమున మహారాష్ట్ర లాభాగమును జయించి పటాల హిందూరాజ్యమును నెలకొల్పిరి. పంతొమ్మిదవ శతాబ్దమున బ్రిటిషువా రాదేశమును స్వాధీనము చేసికొనిరి. ఈ విధముగా గడచిన వాలుగుశతాబ్దులలో నీసరినాఁడ్డుసేల యాసేక భూకంపాలను ప్రత్యక్షముగఁ జూచెను, ఓహ్మలకు మహమ్మదీయులకు, సుహమ్మ

దీయులకు మహారాష్ట్రులకు, మహారాష్ట్రులకు బ్రిటిషువారికి జరిగిన సంగ్రామము లన్నియు సీఘ్రాంతమునకై జరిగెను. ఈ కడిమద్దులయుద్ధములు జరుపవలసిన కాలము గతించినది. సువర్ణరేఖానదీజలము తన పూర్వగౌరవమును స్మరించుకొనుచు నడచుచున్నది యుగాంతకాలమేఘమెల్లమెల్లగా సాగరమున సంగమించుచున్నది. జగత్కిశోరరాయులు సపరివారముగ దాటుచున్న సమయమున నుదయకాలప్రభాకరుని యరుణారుణకిరణములు సువర్ణరేఖా జలములపైబడి కళకళలాడుచు జొచ్చెను. జగన్నాథక్షేత్రము సమీపించినకొలఁది తైర్థికుల సంఖ్య క్రమక్రమముగ నధికమయ్యెను. ఉత్తర హిందూస్థానమునుండియు, బేహారుదేశము నుండియు దృఢశరీరులగు మనుష్యులును, బంగాళాదేశపు బల్లియలనుండియు బట్టణముల నుండియు గుంపులుగుంపులుగ స్త్రీలును, జగన్నాథము బోవుచుండిరి. హిందూప్రపంచము యొక్క దూరప్రదేశములనుండి స్త్రీలు పురుషులనక సమస్తవిధములైన జనులు సముద్ర తీరమంచున్న యా క్షేత్రమునకు మందలుగఁ బోజొచ్చిరి. ఒకహస్తమునకే మాసముల పఱకెత్తి పట్టుకొని దానిలోని యెముక కొయ్యబారి చెయివాల్చుటకుగాని కదపుటకుఁ గాని వీలులేని యవస్థలోనుండి రెండవ చేతితో సకలకార్యములు చేసికొనుచున్న యోగులు కొందఱు, జగన్నాథస్వామికి మ్రొక్కుకొని నడుచుకయే నేల యుదయము మొదలు సాయంకాలము వఱకు చాగిలంబడి సాష్టాంగనమస్కారములు చేయుచునే పందలకొలఁది మైళ్ళదూరము ప్రయాణముచేయు రోగబాధితులు కొందఱు, శరీ మందంతట బూడిదఁ బూసికొని పొడుగుజడలు తలలనుండి వ్రేలాడు తావళీములు ద్రిప్పుకొనుచు నెవ్వరితోఁ బలుకక కన్నులు మూసికొనుచు ధ్యానముచేయుచు నయా చితముగా జనులుపెట్టు భిక్షములచేతనే బొట్టఁబోసికొను భిక్షులు కొందఱు.

పండ్రెండు పదమూఁడు పదునాఱవశతాబ్దులలో యూరపుఖండములో వ్యాపించియుండిన సమస్తవ్యాధులు, సమస్తనియమములు, దేహపీడనములు, తపములు మొదలగునవన్నియు నేఁటికాలమున హిందూదేశములోఁ గానఁబడు చున్నవి. దీర్ఘ వ్యాధులవల్ల నొప్పులవల్ల జీవితకాలమునుండి బాధపడు రోగులు, దగ్గఱచుట్టములను ప్రియబంధువులను గోల్పోయి దుఃఖపడుచున్న జనులు, దేహయాత్రయొక్క చరమా వస్థలోనున్న వృద్ధజనులు, హృదయకోశములయందు నిజవాంఛితములఁ గప్పిపుచ్చిన లేతకన్నియలు, పడుచుభార్యలు, బాధాపముక్తి నిమిత్తము, మోక్షము నిమిత్తము, మనోరథసిద్ధినిమిత్తము లండోపత్రండములుగ జగన్నాథక్షేత్రమును జేరుదురు. కారణ మేమనఁగా నీయా మూఢవిశ్వాసమును జూచి తత్త్వశాస్త్ర పారంగతులు నవ్వవచ్చును.

కాని సుఖకాలములందును, దుర్భరులసమయములందును బహుశతాబ్దములనుండి యొక ముఖ్యముగొలిపి మహాజనులను రక్షించినది విశ్వాసమే కాని తత్త్వశాస్త్రము కాదు. పూర్వచారిత్రములలో బ్రశస్తప్రకరణములని చెప్పదగిన మహోత్కృష్టకార్యములను మహాజనుల సేకముఖముగా ప్రదిప్పించినది విశ్వాసమేగాని తత్త్వశాస్త్రము కాదు. గాలి సుఖప్రదముగా నుండినందువ జగత్కిశోరుడు సపరివారముగా వది దాటి మధ్యాహ్నము కొంచెము సేపాకచోటమాత్రము విశ్రమించి యూపదినము ప్రయాణము చేసెను. ఆయనభానుమండల మస్తగిరీవ నిలుచువప్పటికి వారు బాలనూరు పట్టణమునకు జేరిరి. ఇది యుత్కలదేశములో జగన్నాధమునకు వెళ్ళుయాత్రికులకును పట్టణములలో మొదటి గొప్పపట్టణము. ఈ పట్టణము బంగాళాఖాతమున కెంతోదూరములేదు. ఇక్కడి సముద్రపుగాలి మనోహరమై యుండును నిది నివాసయోగ్యమైన తావయ్యెను. అందుచేత బంగాళాదేశమందు మధ్యభుజ్వరము వ్యాపించియున్న మండలములలోని ప్రజలు కొంచెము దూరమునిమిత్తమప్పుడప్పుడీ స్థలమునకు వచ్చుచుండుదురు.

అతిథిసత్కారతత్పరుడై జమీందారు వేకువన్నిక గన్నయాత్రికులను దనయింటికిం బిలుచుకొని పోయెను. అతిథిపూజయే హిందూగృహిణికిం బరమకర్తవ్యమని సనాతనధర్మము విధించుటచేత నాజమీందారుని రాణివాసపు జనము కిశోర రాయులతల్లికి భార్యకు లెక్కలేనన్ని యుపచారములు చేసిరి. ఆజమీందారుని రాణివాసపు స్త్రీల మాతృభాష యోడ్రమైనను వారు బంగాళీ భాషగూడ మాట్లాడనేర్చిరి కిశోరరాయులతల్లికి భార్యకు నోడ్రముగూడ వచ్చును. అందుచేత రాత్రి ప్రొద్దుపోవువఱకు రెండుభాషలలో యధేచ్ఛమైన సంభాషణ మంతఃపురములో జరిగెను. తెరువాత నుత్కళదేశసంప్రదాయ సిద్ధమైన విందు పిండివంటలతో జరిగెను. కిశోరచాపడిలో జమీందారు శరచ్చంద్రుని, జగత్కిశోరరాయలను విడియించెను. ఆసమయముననే యుత్కలదేశ సంస్థాన ప్రభువగు నొక సామంతరాజు జమీందారుని దర్శనము చేయుటకు వచ్చెను. ఉత్కలదేశము రెండుభాగములుగ విభజింపబడియున్నది. ఈభాగములను సైసర్గిక స్వరూపములే సూచించుచున్నవి. బంగాళాఖాతతీరమున నున్నదాన్ను భాగమున నున్న సమభూములలో విద్యావంతులయిన జనులు కాపురమున్నారు. వీరు ప్రత్యక్షముగా బ్రిటిషుపరిపాలనలో నున్నారు. పడమటివైపునం బర్వతమయ మైనయాటవిక ప్రదేశమున్నది. అక్కడ జనులనాగరకులు. ఆదేశమును బ్రిటిషువారికి లోబడి హిందూసామంతరాజులు పరిపాలించుచున్నారు. ఈరాండరాజులలోనొకడు బాల

ఈ రులలో నున్న యూరోపియన్ మేజిస్ట్రీటు గౌరవస్థానము చేయవచ్చి, పిమ్మట జమీందారుగా జూడవచ్చి, యచ్చట సాయంకాలమున జమీందారుగోడకు, శరచ్చంద్రుని తోడను, జగత్కిశోరరాయుల తోడను, సంసర్గాపము లాచరించెను. ఆసియా ఖండవాసులు తాల్పు వెలలేని దుస్తులతడు ధరించెను. అతని తిలపాగయున్నత మై యుపరంజి నగిషీపనులతో నిండి యుండెను. శరీరచ్ఛాయ నలుపు. కాని, విగ్రహము పౌరుషసూచకమై యుండెను. వయసుమీదిదివసు నతడు విశేష దేహదార్ఢ్యమును గొనివాస్పదమైన వర్ణన్నును దాల్చి యుండెను. బంగారపు జేసిపదువ్వలువలు ధరించి యతని కొడుకులిద్దఱుఁ దండ్రికిఁ జెరియొక ప్రక్కనగూర్చుండ గదికాపల చేతులలో చెండి కట్టలు దాలిచి స్వదేశసంస్థానప్రభువు రొక్క యుగగ్రత్తకుల మని యొకవిధమైన గర్వము పూని కొండఱు సేవకులు నిలిచి యుండిరి. క్రింద వాకిటిలో చెండుబోడలు కొట్టుకుమ్ములు గలిగి మిక్కిలి డాబుగా నన్నపల్లకులు మొయ్యు చుండెను. వాటి చుట్టును వాటిని మోయుబోయలు, సామంతరాజసేవకులు నిలిచియుండిరి. పూర్వపద్ధతి సిపాయిలు కత్తులు, డాలులు నేతఁ బట్టుకొనిరి రాజలాంఛన మగు నగుణచ్ఛత్రముదాల్చి కొందఱు, చామరములుదాల్చి కొందఱు వీవితో నిలువంబడిరి. రాజుగారుతిరిగి ప్రయాణము చేయుటకుఁ గొందఱు చాకిలివాండ్రు కాగడాలు సిద్ధముచేయుచుండిరి. కొందఱు సేవకులు చుట్టలు త్రాగుచు మాటాడి కొంచెంబోచ్చిరి మఱికొందఱు కార్యం జాపుకొని వెళకిలఁబండుకొనిరి. జమీందారుగా జూడవచ్చిన యీ గొప్పరాజును చూడఁగానే వాని పృత్తాంతము కొంతతెలిసికొనవలె నని కుతూహలము పుట్ట జగత్కిశోరుఁ డిట్లనియె.

"రాజా! నీ ప్రజలు బ్రిటిషువారి దేశములలో నున్న ప్రజలవలె నుందురా? వారుకూడ నీధ్రిభాష మాట్లాడుదురా?" అనవుడు సామంతరాజిట్లనియె. "అవా! నాప్రజలలో నసేకు లాంధ్రులు. వారాంధ్రభాషే మాట్లాడుదురు. బ్రిటిషు వారి క్రింద నున్నయాంధ్రదేశములోని కాపులవలెనే నేల దున్నుకొని బ్రతుకుదురు. కాని, యతి దూరమున నున్న కొండలలోను నడవులలోను వెనుకటి యాటవిక జనులసంతతివారున్నారు. వారి సాంతభాషలే వారు మాటలాడుదురు. వారి పూర్వాటవిక జీవనము లీపటికిని వదలిపెట్టరు. వారి గ్రామము లనఁగా వట్టడవులలోఁ గొన్నిగుడిసెల గుంపులు. వారి యావాహ్యవహారము లన్నియు సృష్టి కాదియం దుండినవని చెప్పవచ్చును. నా సంస్థానములో విశేషభాగమున నాతండ్రి కాలమున నీయాటవికులే నివసించుచు వచ్చిరి ఇప్పుడు తిక్కవచోట్ల యందువలెనే వారంతకంతకుఁ బలుచనగుచున్నారు.

ఏలయనగ దమకంటె నెక్కువవారుకలరు వారిధ్రువులవచ్చి చేరుచుండుటచేత నీయాట వికటించి వెనుకకు వెనుకకు వనంగా దట్టమగు వరణ్యములలోనికిబోయినవిధము చున్నారు."

"మీసంస్థానపరిపాలనము బ్రిటిషుదేశపరిపాలనమువంటిదే కాదా?"

"మేము బ్రిటిషువారిపరిపాలనముకే యటంటుము చున్నాము. నారాజధానిలో నొక న్యాయస్థానము, నొకకారాగారము, యొకకాలేజీ, యొకధర్మవైద్యశాల కలవు. కాని, మేము సాధారణముగ జనులను వారియిచ్చవచ్చినట్లు వదలివేయుదుము. వారు నెమ్మదిగా నడుచుకొన్నంతకాలము వారి గ్రామవ్యవహారములలో మేము నోక్యము కలుగజేసి కొనము. వారివ్యవహారములలో మేము నోక్యము తక్కువకలిగించుకొంటిమో వారి గ్రామపరిపాలన మిక్కిలి భాగుండును. మొత్తము మీద నెమ్మదిగలవారు. రాజునందు భక్తిగలవారు. కాని, మీసంస్థాన ప్రజలు కొన్ని సంవత్సరముల క్రిందట తిరుగుబాటు చేసిరని విన్నాము."

"ఔను! నిజమే ఆదులో కొంతవఱకు మాయుద్యోగస్థులదే తప్పు. వారు ప్రతిగ్రామమునుండి కొంతధాన్యము, కొన్నపశువులు, పన్నుక్రింద మాకు బంపుట యాచారము. మాయుద్యోగస్థులు వారు దున్నుకొనుచున్న భూములను గొలిచిధాన్యము నకు బశువులకుమారుగా గొంతసొమ్ము పన్నుగావిధించి పుచ్చుకోవలయునని తలంచిరి. ఆదిమపద్ధతులయందే యభిమానము గలయజమానులకు మాకొత్తపద్ధతులు లగ్గమైనవికావు. పాపమావెట్టివాండ్రు తమవిండ్లు, నమ్ములుదీసికొని తిరుగబడిరి. కాని పితూరీ వెంటనే యడఁగి పోయెను."

"ఇట్లయిన నేలకొలత మీరు మానుకొన్నారా యేమి?"

"మానుకొన లేదు. నాగిరకులు కావుపురమున్నచోట్ల నేలకొలత వేయించితిమి, వెనుక బడియున్న యామాగ్రులను వారిష్టమువచ్చినట్లు బ్రతుకనిచ్చుటే మంచి దని తోచినది. నానాటికి వవనాగిరక పద్ధతులు వానియంతట వవేవచ్చి దేశములలోనే ప్రవేశించును. అంతిబలవంతముగా వానిని దేశములోనే ప్రవేశ పెట్టుట లాధికరమని నేను తలంపను"

"మీరు చెప్పినది సరియైనమాట. బాలమూరు మేజస్ట్రీటుగారుకూడ మీయభి ప్రాయమునే బలపఱచుచున్నారని తూడి వింటిమి. అయన తొందరగా మీసంస్థానము నకు వచ్చి చూచిపోవుచున్నారా?"

"ఆహా! సంవత్సరమున కొకసారియో రెండుసారులో, ఆయన మా యింటికి మిక్కిలి యాప్తుడగు మిగిల పరిపాలకుడు. ఆయన మాసంస్థానమునకు వచ్చినప్పుడు మామందిరమందలి కాయజనము నేను సంతోషపూర్వకముగా రానిచ్చి మాచెఱసాల, మాదర్బారు, మా యాటలోని వాకిళ్లలను చూపుచుందును. ఆయన మంచి వేటకాడు. ఆయనయు నేనును గలసి కొన్ని వాఁడ్ని వేటలాడుదుము."

"మీరు సాధారణముగా తుపాకులతో వేటని వేటాడికొట్టుదురు?"

"అడివులలోఁ బ్రబలజాతిమృగములు కలవు. పెద్దపులులు మానుపటి కంటె తక్కువుగా లేవు. కాని, చిఱుతపులులు సామాన్యముగా గనబడు చుండును. ఎలుఁగుగొడ్డులు కనఁబడినచో మే యుండదు ఒకప్పుడు మే మడవిపందులవేటకై కాఁపుకాచి పోవుదుము. కాని సాధారణముగా మేము చెట్లలో దాగి యుందుము. అడివిమనుష్యులనే కూలి గుఱ్ఱమువారినిఁ జేయుండి గొప్పచప్పుడు చేయుదురు. అప్పుడాజంతువులు జడిసి పైకిఁబఱచి మా దృష్టిపథమునఁ బడును. నిరుడు మేజర్ పోట్లు చక్కని యెలుఁగుగొడ్డు నొకదానినిఁ బట్టుకొని తెచ్చినాఁడు. దాని కొమ్ములప్పటికి నాలుగ యించులలోనే యున్నవి."

"మీపెదపిల్లవాఁడుకూడ మంచిగురిగల వేఁటకాఁడని వినుచున్నాను."

"ఔను! ఆతఁడు తుపాకి కడుఁజేర్చుటలో పట్టుకొనఁగలఁడు. కొద్దికాలములోనే యతఁడు దేరుగాంచెను. ఆతఁడు కొంచె మింగ్లీషు నేర్చుకొనవలసిన దని నాకోరిక. ఈదినములలో దేశపరిపాలన కింగ్లీషు చాల తోడుపడును. మే మింగ్లీషువారి చట్టములను సూత్రములను వపలంబింపఁ దలచుకొన్నామఁ; గనుక ఇంగ్లీషుభాష వాఁడి దోసికొనుటలో మాకు మిక్కిలి సహకారి యగును."

"స్వదేశసంస్థానప్రభువులు ఇంగ్లీషుభాష నేర్చుకొన్న పక్షమునఁ బోడిపోవుచుని కొంద ఱనుచున్నారు."

"వారిని పాడుచేయున దింగ్లీషుభాష కాదు—కాని, యింగ్లీషుభాష ప్రజలకు రాజులకుఁ బరస్పరసంబంధము పోఁగొట్టును. ఒకరికొకరు మోసగుదురు. యుక్తియుక్తులు కాని రాజకుమారులు కిటకములో విద్యాభ్యాసము చేయుచున్నారు. అందుచేత వారునేక సంవత్సరములు సంస్థానములలో నూడిపోవుట సంభవించును. అందుచేత

అందువలన వారు ప్రజలనడుమనుండి నాతోడ గలసి మెలసి యుండరు వారు యుక్త వయస్కులై మగల సంస్థానములకు వచ్చినప్పుడు ప్రజలకు వారు కొత్త; వారికి ప్రజలు కొత్త. ఇది మిక్కిలి శోచనీయము. మీరు కానలసినంత యింపైన వారికి సేర్పింప పచ్చును. ఎంతఎక్కువ చదువుకొంటే మన కింతి మంచిది. కాని, నడుమ నడుమసంస్థాన ప్రజలతోడ గలసియుండు నట్లేర్పాటులు చేయవలెను. వారిమధ్యన గాఢపుర ముండవలెను. వారితోడ గలసి మెలసి తిరుగవలెను. వారు తమప్రజలని తెలిసికొనవలెను. తెలిసికొని వారి కిష్టసుఖములు తీరునని భావింపవలెను. ఆపదలతో వారికొఱకై విచారింపవలెను. అట్లు చేయుటచేత రాజు ప్రకృతిజనరంజకుడగును. శ్లాఘ్యపరిపాలకుడగును. దయుచూపి తిమా భీయంకరులను నాటవికులుకూడ లొంగిపోవుదురు."

"ఈస్వదేశరాజులలో నటేకులు తమ ప్రజలయెడ నిజమైనదయ జూపుదురని మీరు తలంతురా?"

"మాపురుషనియమే నేను నమ్ముదును. ఉత్కలదేశములో నిరువదిసామంత రాజ సంస్థానములు కలవు. నేను విన్న దాననిబట్టి దాదాపుగా సంస్థానాధిపతు లందఱు ప్రజారంజకులే. రాజులు మార్పుల నవలంబించుటలో సాధారణముగా జూడకుతనము జూపరు. అట్టివిషయములలోడ గొంత బద్ధకించి వెనుకండి యుందురు ఆది మంచిగుణ మని నేను వాదింపనుగాని, క్రొత్తబంధనలు, నవీన పద్ధతులు నాగరికత లేనిమాయాదిమ ప్రజలకు భీయము చిత్తక్షోభము గలిగించును. బ్రిటిషుదేశములో సంస్కరణ విషయమున మీరెంత తలబిసుగుగా వెళ్ళినను భయము లేదు. ఆనేకసహస్ర సంవత్సరములనుండి వచ్చిన ప్రాచీన నాగరికత కలదు విశేషించి మీకనాటి వర్తమానస్థితి పైనిశ్చయము విజ్ఞానము కలదు. మాసంస్థానప్రజలు తక్కువనాగరికులు. మేము మెల్ల మెల్లగా నిదుల మార్పులు చేసికొందుము. ప్రొద్దుపోయినది. ఇంక నాకు సెలవు దయ చేయవలయును."

సరునాడు దివయమున బజగత్కిశోరుడు సపరివారముగా ప్రయాణ మారం భించెను. ఆనైరికమార్గమున వెండుదినములు నడచినతరువాత వారు పవిత్రమైన వైతరణీ తీరమును జేరిరి. ఈనది బ్రహ్మాణీనదితో గలసి గొప్పవ్యాపము కురిసిన సంవత్సరమున నుత్కలదేశములో విశేషభాగమును వరదతో ముంచి యెత్తును. పడమటికొండలలోను మెట్టనేలలలోను బుట్టి యీ రెండునదు లక్కడక్కడవలెఁ బయనముచేసి సమభూముల లోఁబడి దొరలవలెఁ దొంగలను లోతును వెనుకల్పుగల యేకనదిగా నేర్పడి

మండలిశేవ్యగ్గణ పాగిరసంగమముఁ జేయును. శీతకాలములో నీరెండుపడులు సన్నబారిపోవును చుట్టు విశాలమైన యిసుకతిన్నె యుండును. కాని, వర్షాకాలములో వర్షము బారగ్భింపఁగానే నదులు రమారమి యిరువదివాలుగు గంటలలో సంపూర్ణముగ నిండిపోవును. వెనుకటిదినమున బచ్చనిచేలతో నిండియుండిన ప్రదేశమంతయు మఱు నాఁడు సాయంకాలము జలమయమై సముద్రమట్లుండును. గొప్పఁవర్షములు కురిసిన సంవత్సరములందు గ్రామములు పల్లియలు పటంవలతో మునిగియుండును. వంధభాగ్యు లైన యా గ్రామవాసులు స్త్రీలతో బాలురతో వృద్ధులతో మట్టిబ్బ లెక్కి, పచ్చి బియ్యమును, నీరు తీసిపోవుఁటకు, వారుడికెలు వాసయోగ్య మగుఁటకు నావావస్థల పాలై ప్రాణసంరక్షణము చేసికొను చుందురు. ఈ తూర్పుసముద్రతీరమందు ప్రకృతి వైపరీత్యములు బలవత్తరములై బహుశస్మకములు కలిగించుచుండును అనావృష్టి భయత్సగమున దేశమందు సగభాగమునఁ బంట లుండవు. మరుచటిసంవత్సర మతి వృష్టిచేఁ గొంపలు మునిగి పొలములు జలమయములై నరియొకవిధమునఁ బాటలుచెడి జనులుశ్రమపడుదురు.

జగత్కోరాయలు వైతరణీ బ్రాహ్మణితో సంగమించెడితావునకు మీఁదుగా నొకచోట వైతరణీదాటి పెద్దబాటవిడిచి కొంతకాలముక్రిందటిదేశమునకు రాజధానియైన జాజిపురమును, జాఁడగోరి ప్రక్కబాటను మరలెను. వేయి సంవత్సరములనాటి చిక్నాలు కొన్ని యా పట్టణమునఁ గలవు. అవి దాని ప్రాచీనగౌరవమును జాటు చుండును. ఏకశిలతోఁజెక్కిన యింద్రాణీవిగ్రహము, కాళీవిగ్రహము, వారాహీవిగ్రహము గమనింపఁగలవు. జగత్కోరానితల్లి భయభక్తులతో నింద్రుని రాణియైన నింద్రాణికి' బలాహదేవునిభార్యయైన భూదేవికి, మహాశక్తియగు కాళికి నమస్కరించెను. ప్రస్తుతము పూర్వపశిష్టమైన యాప్రాచీనపట్టణమందలి పెద్దయిండ్లనిండ గుడిసెలమాత్ర మత్యల్పములు పెళ్ళబ్బుగ వెలుతురుఁ జిమ్ముచున్న యా రాత్రికాలమున నవనాగరుఁడగు శరచ్చం ద్రుఁడు శైలము గొప్పతనమెల్లఁ గోల్పోయిన విస్మృతి ప్రాచీన సామ్రాజ్యమునొక్క యాశేషభగమున నక్కజము పడిచూచుచు దీర్ఘాలోచనాత్పరుఁడై చాలసేపు వాఁడొండుట నిలువఁబడియుండెను.

ఇరువది రెండవ ప్రకరణము.

సుఖములు — దేవాలయములు.

మరునాడు జగత్కిశోరుడు జాలిపుట్టుము విడిచి రాచబాట నెక్కి బ్రాహ్మణి వద్ది దాటి దివమెల్ల దీర్ఘప్రయాణముచేసి యుత్కలాల దేశమునందలి నదులలో మహానది యని చెప్పదగిన మహోత్పలేశ్వరమును జేరెను.

పడమటికొండలలోని బుట్టి శిలాపుత్రులైన సన్నజ్రోవలు గొంతవఱకు ప్రవహించి పిమ్మట సమభూములలోని పడి మిక్కిలి విడివియైన యనంతరము కొన్ని పాయలైనవి. ఈ రెండుపాయలనడుమనున్న దీవియందగ్ని బూర్వకాలమందొకానొక రాజు పెనిమిటిలేని మిక్కిలి మనికోటగ్గట్టించి చుట్టును బురుజులు కట్టించెను. ఈనాటనుండి యుత్కలాధిపతులకు రాజధాని యయ్యెను. ఆకాలములోనుండునదిమట్టము కంటె నిప్పుడు మిక్కిలి యెత్తుగల రాతిగట్టు పటిణమునిండ నొడ్డాణమువలె నున్నది. ఇట్టి కాలమునందు నదిపాళిగి పట్టణమువాడ బడుగుండి నీళ్ళు కాచుచుండును. వ్యాపారులు హిందూరాజులచేతను మహారాష్ట్రులచేతను నిర్మింపబడిన యీ గొప్పకోట బ్రిటిషుద్యోగస్థులుకూడ జాగ్రత్తగా గాపాడుచున్నారు. ఎలయన నగరరక్షణకదియే యాధారము. వర్షాకాలమున వరదలు వచ్చినప్పుడు పటుమాటు లేదనీరులు భీముతోడ నెకరడ వసించుకుమ లబ్ధప్రతిష్ఠలై చూచుచుండును. ఎండుచెలిమ గొప్పనదులన్నియు లంకు నీరు రమ్మని రాతిగట్టులపడుగున వచ్చును. అప్పుడు జనులు మిక్కిలి యుత్సాహవేదనతో దినములు గడిపి రాత్రి నలుజాములు కన్నులు మూయక కాలుగొనియుందురు. వరదలొంచెమక్కువగా వచ్చినా నగరులయిళ్ళు మహోన్నతప్రదేశమందుండుట చేత వారికి నష్టమేమియు లేదు. అనేకశతాబ్దులు మానవివేచనమీరగా బూర్వాహిందూరాజులు రాళ్ళతో నిర్మించిన యీ కోట వారికొక్క నిదర్శనమైనది. మిక్కిలి చెప్పదగినదేమనగా నిందుగూడ వచ్చిన యాంగ్లేయులు కొందఱు క్రమముగా నుండుట. ఆంధ్రదేశమున నగరు మున్సబు ఎట్లు కాలేడు. కొన్ని నిమిషములలోపల నగరవాసులు మున్సబుతమయ్యకు యుత్తరము మిన్నును మిట్టువంటిపెద్ద పోస్టాఫీసుకును మరి యిరువది ప్రయాణపు చిన్న యాఫీసులకును నిత్యము వేయి [illegible]

బల్లియలలోను గల యిండ్లుకిప్పలను బశువులను బచ్చికలను సంగ్రహించుకొని సాగరముం బ్రవేశించును. నదియెంత త్వరగాఁ బొంగినదో యంతత్వరగాఁ దీసిపోవును. గత దినసాయంకాల మెంతో యుపాయకరముగా నున్నది యొకప్పుడు మరునాఁడు తెల్లవాఱుసప్పటికిఁ బూర్తిగాఁ దీసిపోయి నగరవాసుల కఖండానందమును గలిగించును. వర్షాకాలమున నతి భయంకరమై బహుదేశపరివ్యాప్తమైన యా మహానది శీతకాలపు సాయంకాలమున సన్నగిలి ముంగుగాఁ దనయిసుకతిన్నెయ పాన్పుమీఁద నిద్రించు చున్నదో యనునట్లు పాఱుచుండెను. జగత్కిశోరుఁడు సపరివారముగా నుత్తరమువైపు నుండి నది దాటెను. కటకపురమందు హరివల్లభుఁడను నాయకపురుషుఁడు. అతఁడు పలుకుబడి యెక్కువకలవాఁడనియు, ధనవంతుఁడనియుఁ బేరుపడయుటయే గాక యతిథి సత్కారమందు మితిలేనియభిలాష కలవాఁడని ప్రతిష్ఠ కాంచినవాఁడు. అతఁడుగూడ జగత్కిశోరాయల కులమువాఁడే. మొరివుఁ జుట్టలేకుండిన నుండవచ్చును. అతఁడు వర్ధమానపు జమీందారును ధనయింటఁ దప్పు మఱియొకచోట బసచేయనీయ దలఁచుకొన లేదు. అతిసేవకులముంగుగాఁ బిత్తరపు గట్టునకుఁబోయి పల్లకులమోఁదఁబడి మనుష్యు లను దింపకయే యా పల్లకులను దేవుపడపలమోఁదఁ బెట్టించిరి. బోయలు నది దాటిన తరువాత మరలఁ బల్లకుల మోయంబోఁడగిరి. పుఁజనులను జూచినతోడనే తిమయాయాస మానాటికి కిడుచుటిందని సంతోషించుచు బోయలు మఱింత యుత్సాహముతో నోంకారధ్వనులు చేయుచుఁ బట్టణములోనికిఁ బోయిరి. అనుటొన్న వేళె వారు గ్రహస్థా నము జేరిరి. హరివల్లభుఁడు జగత్కిశోరాయలను, శరచ్చంద్రుని స్వాగతపూర్వకముగ నాదరించి స్వగృహమును ప్రవేశింపఁజేసెను. అతని యింటి స్త్రీలుకూడ మిత్రకుటుంబము నందలి స్త్రీలువచ్చినప్పుడు నెరపవలసినధర్మము మఱుపక జగత్కిశోరుని తల్లిని, భార్యను మిక్కిలి గౌరవముతో నెదుర్కొని లోనికిఁ దీసికొనిపోయిరి.

కిశోరాయతల్లి మంచి లక్షణికురాలు. ఇంటివారిమాటంచేత హరివల్లభుఁడు రొండు దినములపటుకుఁ దమ్ముక్కడ నుండిపోవలెనని నిలువఁ దలఁచుకొన్నాఁడని గ్రహించి, మఱు నాఁడు హరివల్లభుఁడు తిన్ను జూడవచ్చినప్పుడు మఱునాఁ డుదయమున నౌను పూరి జగన్నాథమునకు వెళ్ళవలె నని చెప్పెను.

ఆమెకు హరివల్లభుఁడు డిల్లనియె. "అమ్మా! మేము పుణ్యపద్ధతిమనుష్యులము. మాపుణ్యాదులు కూడఁ బుణ్యపద్ధతివే. మీ కుమారునివంటి, మీవంటి యతిథులు మమ్ము గ[illegible] చూచినంతమాత్రమున [illegible] మాకెల్లఁ గూడ భాగ్యము కాదు.

చండబలిశేవుర్గ్గిఱి సాగరసంగమమునఁ జేయును. శీతకాలములో నీరెండుమనుటలు సన్నికాలువలైపోవును చుట్టు విశాలమైన యిసుకతిన్నెలు యుండును. కాని, జూలైనెలలో వర్షము లారంభింపఁగానే వఱదలు రమారమి యిరువదినాళ్ళును గట్టులలో సంపూర్ణముగ మాతిపోవును. వెనుకటిదినమున బచ్చనిచేలతో నిండియుండిన ప్రదేశమంతయు మఱు నాఁడు సాయంకాలము జలమయమై సముద్రమట్టుండును. గొప్పుగొప్పలు కురిసిన సంవత్సరములందు గ్రామములు పల్లెలు పంటలతో మునిగియుండును. పందభాగ్యులైన యా గ్రామవాసులు స్త్రీలతో బాలురతో పశువులతో మట్టిబిట్ట లెక్కి, పచ్చి బియ్యమతిని, నీరు తిసిపోవుటకును, వారుండి లు వారయోగ్య మగుటకును నావాపస్థల వాఁటై ప్రాణసంరక్షణము చేసికొను మంచును. ఈ తూర్పుసముద్రతీరమందు ప్రకృతి వైపరీత్యములు బలవత్తరములై బహుసమ్మకములు కలిగియుండును. అనావృష్టి సంవత్సరమున దేశమందు సముద్భవమునఁ బంట లుండవు. మరుచటిసంవత్సరి మంచి వృష్టిచేతఁ గొంపలు మునిగి పొలములు జలమయములై గుడియొకవిధమున బాటలుచెడి జనులుశ్రమపడుదురు.

జగత్కోలాహలులు వైతాళిక బ్రాహ్మణులతో సంగమించెడితావునకు మీఁదుగా నొకచోట వైతరణీదేవి వెలసియుండి లోకాలోకాచలమునకు రాజధానియైన జాంబూమహాజాంబూ ప్రదేశమును సస్యశ్యామలముఁ జేయును. వీరు సంవత్సరములనాటి చిహ్నములు గొని యా పల్లెయందున్న సిలపై వ్రాసియుంచుదురు. అవి దాని ప్రాచీనగౌరవమును జాటుచుండును. వికీలతోడ్కిఁ బద్మప్రదాణీవిద్రుమము, కాంక్షగ్రహము, ఎరాంబవిగ్రహము నచ్చటఁగలవు. జగత్కోలాహలత్రిలోకపత్రికలతో సంగ్రహించి రాశీభూతమైన నింద్రాణికి' వరాహదేవుఁ భార్యయైన భూదేవిని, పరమేశ్వరుడు కాలిని వరుస్కొనఁగా, బ్రహ్మగారు వామావశిష్టమైన యా ప్రాచీనపలాశములందలి వేదయిన్నిందల గుఱించి యిచ్చట ఎక్కుతములు సిళ్ళబుమఱ వెలుతురుఁ బడ్డమున్న యా రాత్రికాలమున వసుధాకారుడను వేదస్వరూపుడు గొప్పవేదాంతి యొక్కఁడు గోప్పలో నుండి స్మృతి ప్రాచీన సాహిత్యమొక్కయాశేషగ్రంథమును వక్కొజముపడి చూచుచు దీర్ఘాలోచనత్పరుడై చాలసేపు వాఁడొగుటనిలువఁబడిగాయుండెను.

నకుఁ బోయి సోమవారమై చెప్పకుండఁ గూర్చున్నప్పుడు కలుపతోకుల నేలుకన్నగవతో, ముద్దగారు మొగముతో నను వారి పెంటవెట్టఁ దినుగు దినము లతరికి జ్ఞప్తికివచ్చెను. కాలక్రమమున నను వివాహితనై యుక్తవయస్కుఁడనై భర్తృత్వ గాంభీర్యము చేయ బోచ్చెను. ఉపధవపుఁ బుణ్యుండి పుట్టింటికి వచ్చినవనువార్త గ్రామమున వ్యాపించి వప్పుడెల్ల జనులాబిడ్డను జూచుటకై గుంపులు గుంపులుగా నామె పుట్టినయింటికిఁ గూడఁ గూడుచుండిరి. ఆభాసుఁ గాత్ర యువిధవ స్వభావించుటనేర్కి, నాదీప చూరిపోవుటనేర్కి, శ్రీచ్ఛగ్రహి మనోవీధి యాధ్యకాలంబుగ మన్నించెను.

ఉర్క్ లదేశము యొర్క్ పశ్చిమ భాగమందలి కొండలలో శరచ్చంద్రుఁడు గుఱ్ఱమెక్కి పయనము చేయుచుండఁ బటుకూటు నిక్కి యుత్తానదశలో నాదిను పుష్పతుల ననుసరించి ప్రతిష్ఠుచున్న యాకుటికిరణముల నిడి సెలసమీపమున నుండి పయనము సేయుచుండెను. రాత్రులు ఘంటాపథమ్ములు ఒకరిపట్టుబోలె పట్టపు వెలుగుపాదల నతఁడు పలుమారు ప్రవేశించెను. ఉన్నతమైన పర్వతము లెక్కి వానిశిఖరముల నుండి తన యెగుటఁ బటము పఱచినట్లు కనఁబడుచుండిన యుర్క్ లదేశపు సమభూములలోని పట్టణములను, వనములను, వరులను జూచి సంతోషించుచుండెను. దర్శనీయములైన యిటువంటివెవు లతని కాసంద ప్రయాణములయ్యెను. కటకములో నున్న కాలమున నతఁడు పట్టణమువదలి పడమటివైపున నున్న మెట్టనేలలుఁ జూచుతోడ్కితో నతిమోదము వెల్వుచు వచ్చెను ఒకమాఘతఁడు భీతుఁడై సంస్థానము ప్రవేశించెను. ప్రవేశించి యొక మెట్టనేలపై నిలిచి చుట్టుపక్కల నడవులతో నిండినకొండలు పన్నని కినుములు, పసిమిచాయలు వెదజల్లు పరిపాలకులు గలగుఱ్ఱని సుహృద్గణమును జూచు నప్పటి కతనిహృదయ మదివఱ కనేక వ్యాములనుండి యనుభవించి యెఱుఁగనియొక విధమైన విశ్రాంతియు పరమానందము నతఁడనుభవించెను. అంతేకాదు, అంతకంటె మఱియు లోపలిభాగమునకు వనములను గుట్టలను గడచి యరిగి హిండాల్ సంస్థానము వగసింగపూర్ సంస్థానము ప్రవేశించి, హిందూదేశమంతట బేరుపడిన బయ్యాల్ కొండనడుమఁ గూడఁ జొచ్చెను. మహానది టీకర్ర మొదలుకొని బయ్యాల్ నడుమ పరుచు సన్నని కొండదారిబడి ప్రవహించును. నది కిరుప్రక్కలఁ వనములలో నిండిన కొండలు నిలువుగా గోడలు పెట్టినట్లు నిలిచియుండును. మయూరములు వనమందుఁ దిరుగుచుఁ గానఁబడు చుండును ఏనుఁగులు మొదలగు వన్యమృగములు దారితెరువు లేని యాయుపవ్రజలలో నిరంతరము సంచరించుచుండును మనుష్య శబ్దము వినఁబడుటగ్గును. పచ్చగాఁ బ్రాకై నిర్మలజలసమేతమైన యామహానదీ ప్రాంతముల నెన్నఁడు మనుష్యుఁ

పడగొట్టివేసి జాడలేదు. బయ్యారంపర్వత కొండలకొంతవెనుకకు వెళ్ళును. అంచుచేత నది యచ్చోట వెడల్పైనది. ఖిల ఖిలయని సాగుచు నాగుళ్ళేరుగన్న యొకరెయ్యు తత్సమీపమున కలకలవ్యూమన్నట్లు ప్రవహించి చూపరులకు మనోహరమొసగుచున్నది. ఈవల రెండవ సమ్మక్కలు 1604 సంవత్సరాంతమున క్రొత్తగూడ గడపటి యుద్ధములో నెయోడిపోయిరి. ఈ రెండు ప్రక్షములలో నుత్కలదేశమును మహారాష్ట్రులు గోలుపోయిరి.

హిందూదేశమందు తప్ప వేరుదొసిన దియు నుత్కలదేశమందు ముఖ్యమైనదియు, వేరుక పుట్టించునది యు నగు నుతీయొక స్మారకములు. ఆది భూవనేశ్వరి. దానివీనాద బౌద్ధవిహారములు, భువనేశ్వరుని యాలయములుగలవు. జగత్ప్రసిద్ధుని తీర్థయాత్రాలయ ములకు చూపుగొరిపంగుచు వారిభక్తిభావమును పరీక్షించుటకై వారినిక్కడికి బంపెను. ఆది కీర్తిమంతుడు ప్రశ్నించుచు నిక్కువు వైభవోపేతములో నున్నది. కొంతకాలము సంపత్సంపదలు గల హిందూ స్వామిని కనికరించి బ్రహ్మవర్మయొక యశోకుడు బంగాళాదేశమును విస్తరించెనని సాహసవ్యయనంగీకరించుకొ లెను. ఆతడు గొడుగుటాకిబౌద్ధభిక్షణులను, మహబోధనులు మహావ్యాప్తి చేయుటలంచి యుత్కలదేశముంజొచ్చి నేటివఱకునిశ్చియమున్న యాలయములు గట్టించి పంపి వర్ధిల్లించిరి. ఆ ప్రదేశము కొండలచుట్టును కొండలలోనే ప్రవహించుచున్నవి. ఇవి పూర్వకాలమున సన్యాసులు తమ తపస్సుచేయు నొక్కొక్క ఆశ్రమమని వాసస్థానములు. వీని ప్రక్కనే గణేశగుహ మొదలైన విశాలగుహలు కలవు. ఇవి పూర్వకాలమువి చొద్దులు సభామంటపాకారములుగా గూడి యారాధనలుసలుపు స్థలములు. ఇక్కడ రెండుతెప్పల రాతిమెట్లు కలవు. దారిపేరు రాణినూయి. దీనిలో నెన్నో గదులున్నవి. ఎన్నో పండుపాకలు న్నవి. తిలుపులనిండా తాతిమ్మలెన్నో, చెక్కబడియున్నవి. ఈమార్గమ హిందూదేశములోని బూర్వకాలమున ప్రబలియుండిన శిల్పుల యొక్కయు, విగ్రహనిర్మాణలయొక్కయు, ప్రజ్ఞావిశేషంబుల నేటి వాగరకులకు సయితము సాటించుటకు నిలిచియున్న ప్రతిపాదితములంలె భాసిల్లుచున్నది. పాడుపడిన యీ బౌద్ధవిహారములలో చాలవేపు తిరిగి యొక్కజముపడుచుండి భువనేశ్వరీదేవాలయ ములు మాత్రమున్న స్త్రీలు వానిని రమ్మని ఎన్నినాన మంపిరి. ఆంచుచేత నతడు వెడలిపోయెను.

ఈ భువనేశ్వరమందే సి హవంశపురాజులు నివసించిరి. ఇట్టి మర్మేశ్వరములను స్థానములుండబట్టియే వా రుత్కలదేశము వైదవశతాబ్దము మొదలుకొని ఎండ్రెండవ శతాబ్దమువఱకు బాధింపఁ గలిగిరి. వారి రాజధానియు భువనేశ్వరమ ప్రాయశో

హిందూదేశము దాకాలమునన్న నగరములకు శిరోమణియై యుండవచ్చును. ఆక్కడి దేవాలయములలో గొప్పది యేడవశతాబ్దమునఁ గట్టఁబడెను. ఇంకను పందలకొలదిఁ చిన్న దేవాలయములున్నవి. ఇంగలో కొన్ని పాడుపడకుండ మంచిస్థితిలో నున్నవి. ఇవియెల్ల రాజవంశస్థుల ప్రతాపమును గొప్పతనమును ఘోషించుచున్నవి. ఈనాఁటి తెలికులు భాటసాయలు పాడుపడి యున్న నీ పట్టణమును మిక్కిలి యక్కజంపడి చూచి పారమ్ములేని పరిశ్రమతోడను, నిరుపమానమగ నైర్పుతోడను మలచఁబడి చిత్రింపఁబడిన రాతిపలకలతో నిర్మింపఁబడినట్టియు నూఁడుగులయెత్తును రెండువందల యడుగుల యెత్తును వేకశిలాఫలకములచేతనే ఆసన్నపఁబడిన పైకప్పు కలిగినట్టియు బురాతన మహాధివనముల యెట్టయెదుట నోట మాటలేక నివ్వెఱపడి నిలిచి యుందురు.

ఆఁడువాండ్రా మహాదేవాలయముయొక్క యంతర్భాగమును జొచ్చిరి. భువనేశ్వరుఁడైన భువనేశ్వరునకు నేటికిసయిశేము యథావిధిగాఁ బూజాసమస్కారములు జరుగుచున్నవి. ఆలయమంతటి మహోన్నతమైన మహోన్నతమై యున్నది దాని మీఁద విగ్రహములు విశేషముగా జొక్కఁబడి యున్నవి ఒక్కొక్క రాతిమీఁద నొక్కొక్కవిధమైన చిత్రపువు చెక్కఁబడి యున్నది శిల్పహస్తకౌశలము, బుద్ధికుశలత దెలియఁజేయని విగ్రహ మొకటైనను లేదనుట యతిశయోక్తికాదు.

ఆప్పుడు జగత్కిశోరునితల్లి శరచ్చంద్రునితో నిట్లనియె. "ఇది దేవాలయముల పట్టణమని నాకు దోఁచుచున్నది. ఈలాగున కట్టగలవారు దేవతలుగాని మనుష్యులు కారు. ఇటువంటి రాతిగుళ్ళు మన బంగాళాదేశములో విశేషముగా లేవు."

ఆనవుడు శరచ్చంద్రుఁ డిట్లనియె: "ఈ పురాతనపట్టణ మిటువంటిమహోన్నత దేవాలయములతో నిండియుండుటకు మనపూర్వులయొద్ద నతిమానుషమైన యుత్సాహము నతిమానుషమైన ప్రజ్ఞ యుండి తీరవలయును. అమ్మా! పూర్వులు జన్మమున కేదో పరమార్థము పెట్టుకొని యుండిరివారు. దేవాలయము కట్టించుటో, సత్రమువేయుటో, సరోవరము త్రవ్వించుటో వారిపరమార్థము. ఈ దినములలో మనమందరము పరమార్థమేమియు లేక బ్రతుకు చున్నాము."

"నాయనా! నీ మాట నిజము. విశ్వాసమున్నవారు విశేషకార్యములు చేయగలరు. ఇటువంటి యాలయములు కట్టించినరాజులకు దేవతలు తప్పక సహాయము చేసి

వారు. బిడ్డలారా! పడుచువాండ్రును దేహదార్ఢ్యము కలవాండ్రును జన్మములు చరితార్థములగునట్లు పరమార్థమునిమిత్తమై పాటుపడుఁడు. విశ్వాసముంచి యేదో పరమార్థము చేయవలెనని సంకల్పించుకొనుఁడు. ఆదే గురిగాఁ బెట్టుకొని పనిచేసిన పక్షమున మీ దేశమునకు మీరుకూడ నీదినములలో సయితమేదో కొంత యుపకారము చేయఁగలరు."

ఇరువదిమూడవ ప్రకరణము.

ప్రతిజ్ఞ.

జగన్నాథక్షేత్రమునకుఁ గడపటి మజిలీయైన కటకపట్టణమునుండి జగత్కిశోరరాయులు సపరివారముగా బయలుదేఱునప్పటికి మేఘాచ్ఛాదనములేని శీతకాల సూర్యమండలము వ్యాపారబాహుళ్యముచేతి జనసమ్మర్దముగాఁ గలిగిన యా నగరవీధులలోఁ దేజంబువెదజల్లి మొఱయుచుండెను. వారుమహానదియొక్క దక్షిణపుపాయను దాటిరి. ఈ పాయ కొన్ని మాసములక్రిందఁ బొంగి దేశమును ముంచిపెట్టి ప్రస్తుతము చిన్న చిన్న కాలువలుగామాఱి రెండిడుగుల లోతైనలేక యిసుకనదియని చెప్పఁదగి యుండెను. గుఱ్ఱమ్ములపల్లకులు దెవ్వుపడవ సాయముక్కాలేకయే నదినిదాటి, జగత్ప్రసిద్ధమన్న పూరీక్షేత్రమునకును, నక్షేత్రమునకునుగల యీబదిమైళ్ళమార్గము పయనము చేయసాగెను. దేశాచారమానుబట్టి యామజిలీకిచోట మంచినీళ్ళను పెట్టిరి. పథ్యాహ్నము నదిదాటిలో భోజనమునిమిత్తము కొంతసేపాగవలసివచ్చినను మొత్తముమీఁద సాయంకాల మునపటికి బాటసారులు తమ గమ్యస్థానమును జేరఁగలమనినమ్మి యుండిరి.

హిందూదేశమునొక్క ప్రతి భాగమునుండి వచ్చినట్టి తైర్థికుల సంఖ్య క్షేత్రము సమీపించినకొలఁది యడుగడుగున నధికము కాఁజొచ్చెను. వర్షాకాలములో నెనఁగా జగన్నాథస్వామివారి రథోత్సవసమయమునఁ బ్రతిదినము వేల కొలఁది మనుష్యులు బోవు చుందురు. ఆయుత్సవసమయమునఁ గాలసితి బాగున్న సంవత్సరములలో రెండు మూఁడులక్షలమంది జనులు చేరుదురు. తక్కిన దినములలో జనసంఖ్య యతివిశేషముగా నుండదు. కాని పుణ్యమాసములలోను ముఖ్యముగా మహోత్సవమైన శీతకాల

మందు తైర్థికప్రవాహం మొండిపోక యేదోవిధముగాఁ బ్రవహించు చుండును. దూరమండ లములనుండి స్త్రీలు, బురుషులు, రోగులు, భోగులు, భిక్షకులు, బైరాగులు, కుంటి వాండ్రు, గ్రుడ్డివాండ్రు, పిన్నవాండ్రు, పెద్దవాండ్రు, దేహము చాలించుటలోపల నెన్నడోయొక్కసారి చూచితీరవలయునని కోరుచుండెడి జగన్నాథక్షేత్రమునకు నెట్టెటో కాళ్ళీడ్చుకొని నానాశ్రమలు పడి పోవుచుఁ, విదేశప్రయాణము, నూతన స్థలదర్శనము మొదలగునవి నేటికాలమున యాత్రాపుష్కలమములో మతసంబంధము విడిచి లౌక్యవ్యవహారములోఁ జేరిపోయినవి కాని హిందూదేశములో నిప్పటికినవి మతముతో నవినాభావమును గొంది జనులకు విధిచోదిత ధర్మములుగా నేర్పడినవి.

మధ్యాహ్న భోజనము నిమిత్తము విశ్రాంతినిమిత్తము జగత్ప్రభోయఁదు సపరివారముగ బాటప్రక్కనున్న యొకయంగడిలో విడిసెను. పేదబాటసారు లట్టి విశ్రమస్థానముల నపేక్షింపరు. వారు చెట్టుక్రిందనే ప్రొద్దుఁ బెట్టికొని యాగంటలో నిత్తడిపాత్రతో గాని కుండతోగాని కావలసినయన్నము కూరలు వండుకొని తిని తిరిగి పయనము చేయుచుందురు. వాతావ్యమూలనుండి పచ్చి దృఢకాయులగు తైర్థికులు తరుచుగా నన్నమే వండుకొనరు. గోధుమపిండి పెరుగు తోడనో, పాలతోడనో కలిపి భక్షించి సంతుష్టులగుదురు. ఒకగంటలో వంట మొదలైన యెల్లపనులు ముగియును. వంటకుండ లోపలఁ బాఱవేయుదురు. ప్రొద్దులో నిప్పైనసరిగా నారిపోకమునుపే మాటలు ముల్లెలు భుజముల వేసికొని, కడపటి మజలీ నుండి జగన్నాథక్షేత్రమునకు బోవుబాటకు మరల నెక్కడ బసదిగక యన్నపానములమాట దలపెట్టక తలపంచికొని యేకదీక్షతోఁ బ్రయాణము చేయుచుందురు.

ఆట్లు చనుచున్న తైర్థికులకు గొన్నిమైళ్ళదూరమునుండే లోకానందకరమైన జగన్నాథస్వామివారి గోపురశిఖరము నేత్రపర్యంతమగుటయే గానఁబడును. ఆస్వాదు పవిత్రులైన తైర్థికులు ముందుగ పిట్టకు నిలిచియుండి చిరకాలమునఁ బరిచ్ఛిన్నమైన యాదేవా లయముయొక్క ప్రథమదర్శనమైనందునఁ బరిమానందభరితులై తమ సంకల్పము వీడుటే సంగుకు జగన్నాథస్వామికి జయము, జయమని కేకలు వేయఁదొడఁగుదురు. ఈధ్వని నలుప్రక్కల నుండి మిన్నవయినట్లగుచును. తమ సన్నకారుగుంపులతో స్త్రీలుకూడ హానందపారవశ్యము నసే కేకలువేసి ధ్వనిని స్థూలముచేయుటయు జగత్ప్రభోయనితల్లియు భార్యయు తామ ఘోషాస్త్రీలన్నమాట మఱచి సాంప్రదాయవిరుద్ధముగా బల్లకీలపుఁ బంచుకి వెలఁచి జగన్నాథస్వామి వాలుగోపుర శిఖరమును తిలకించుచుండ స్వామిని గన్నని గొంతు

కతో వేడుకొనిరి. బంగాళిదేశమునుండియు, ముత్తగహిందూస్థానమునుండియు, బహు వారములనుండియు, బహుదూరములనుండియు, దీర్ఘప్రయాణములు చేయుచుండిన మనుష్యులు తమపూర్వజన్మపుణ్యములు ఫలించిన వలెయు, దమకొరకే తీరెలుచిగిరించిన వలెయు నిమ్మ సంతోషింతురు. ఎలయన మనసారదర్శింపఁగోరిన పరమేశ్వరుఁడు దూరమున గోప్రశిఖరములోనుండి కనబడుచు దమమార్గాయాసము నపనయించు చున్నాడని వారు భావించు చుండురు. జగన్నాథస్వామికి జయము జయ మను కేకలు మూటి నగటికి భూనభోంతరములు నింపునట్లు వ్యాపించెను. ఆదిమాచి శరచ్చంద్రుఁడు తనమనసు పట్టలేక పరుగు మొన్పించి పూర్వమును మెల్ల మెల్లగా కేఁగుచేయుజనుల గుంపువడిమిక దీసికొనిపోయి యాయాసంబము తొలుగుఁడు నెఱుఁగనీఁడు. దేశమందలి కోటాన కోట్లజను లనేకయుతిన్నలు గా నేకజాతిగా యాలయమునులే చేసినపక్షమున, దేహయాత్ర జరుపు మానవకోటి యెద్దానిం దెలిసికొన లేక యజ్ఞానాంధకారమున పడవులాడు కొనుచుండుగో యుట్టి యఖిండ తేజస్సు మొకమూఁడుమూల కిరణముల నైన వారివ్యవ యములలో ప్రవేశ పెట్టఁగలిగినఁ బ్రయత్నము సేయు బుద్ధిమంతులు జీవాత్మయు నిత్యమునై నిష్ప్రయోజనములు కావని శరచ్చంద్రుఁడు తెలుపఁడు. "జగన్నాథ జీకీ జయ్" యను కేక లెత్తిన లంపాకంఠముల మీఁద నొకవిచిత్రమైనపల్లవి యయ్యెను. ఎట్టకేలకు వారు జగన్నాథముసమీపమున నున్న కిరివంతెనమీఁదికిఁ బచ్చినప్పటికి జయజయ ధ్వనులు బయలుదేఱెను. మహానందముతోడను, సంతుష్టితోడను వాకు పట్టణముఁ బ్రవేశించి నప్పటికి సంధ్యాకాలచ్ఛాయలు నలుదెసలు వ్యాపించెను.

పూరీపట్టణము రాకముందే జగత్కళ్యాణరాయుల పరివారమును గొందఱు పండాలు కలసికొని వారివృత్తాంత మడిగిరి. వేలకొలఁది పండాలు జగన్నాథ ఆతిథ్యముచుట్టుఁ దిరుగు చుండురు. వీఱిలో గొందఱు తెలుఁగులో విశేషపరిచయ ప్రయత్నము చేసి తెలిసినపలను వెంటఁబెట్టుకొని పోయెదరు. ఫుణ్యక్షేత్రములలోను మాలు రాజులనే మాకురాజనని వారిలోవారు చెప్పుకొనుచు చుందురు. ఇట్టి వెంగుళాట క్షణాంతరాయుల విషయమునఁగూడ జరిగెను. ఆ విచారయుక్తుఁడు వక్కాని విచారమట్టిది ఎట్లు లిపుఁ బడునో యను భీతిచేతనో లేక పండా తన ప్రాంత తీర్థయాత్రలలో నుండి వెంకటాద్రిమొదలు జగత్కళ్యాణరాయులయొక్క వంశావళిపుస్తకములలో నవరతము వ్రాసినవ్రాతలన్నియు వినిపించి వినిపించి తనచే వ్రాయించుకొనుటకు నిశ్చయించెనో కాని వారు పండా చెప్పుచుండ వ్రాయుచుండిరి.

జెప్పి వారిచుట్టములలో నెవ్వరెవ్వరు జగన్నాథయాత్ర చేసిరో వారిపేరు లుగ్గడించి తన కుటుంబమునకు వారి కుటుంబమునకుఁ గల సరియైన సంబంధము చెప్పి తన కెక్కువ యధికార మున్నదని స్థిరపరిచి యా పావనక్షేత్రమున వా రున్నంతకాలము వారిం దానే కనుగొనుటకు సమ్మతించి వారిం దన యధీనము చేసికొనెను.

గవర్న్మెంటువారి చట్టము ప్రకారము లైసెన్సు చేయఁబడిన గృహములలోనికి సామాన్యయాత్రికులను సామాన్యులైన పండాలు తీసికొని పోవుదురు. భాగ్యవంతుఁడైన వర్ధమానపు జమీందారుని విషయమున నట్లుగా లేదు. పురవాసియొకఁడు విశాలమైన తన భవనమును జమీందారుని యుపయోగము నిమిత్తమిచ్చివేసెను. మఱియొక పండావచ్చి తన న్యాయమైన హక్కును హరించికొని పోకుండునట్లా పండాబ్రాహ్మణుఁడు రాత్రి యంతయు నక్కడనే పండుకొని తిన్నగా నిద్రింపఁ జాలఁడయ్యెను.

జగత్కిశోరరాయుల తల్లిమాత్రము నిద్రబోలేదు. పూజ్యురాలైన యా యవ్వ కాలితోఁ గలసి దీపముదగ్గఱ గూర్చుండి శరచ్చంద్రుని కిట్లనియె. "నాయనా! నా కొక్కమాట చెప్పు? నీవు వెంకటేశ్వరుతు లెఱుఁగుదువు. ఈ గొప్పగుడి యెప్పుడు కట్టినారో చెప్పు? బహుమూల్యమైన సుప్రతీరమున జగన్నాథస్వామి యేలవెలసినాఁడో యా కారణమునుగూడ చెప్పు? దేనీ రాత్రి నిద్రపోను. జాగరము చేసెదను. నీకుఁగూడ నిద్ర సరిగా రాదని నేనుఁ దలఁచెదను. ముసలమ్మకోరిక తీర్చుము. జగదీశ్వరుఁడైన జగన్నాథస్వామివారి వృత్తాంతి మంతయుఁ జెప్పుము."

ఆమెకు శరచ్చంద్రుఁ డిట్లు బదులుచెప్పెను. "ఆ కథలు నాకంతి గాగుగా దెలియవు. భువనేశ్వరుఁడనుపేరుగల శివు నారాధించు నుత్కలదేశ ప్రభువులు సింహవంశపు రాజులు కట్టించిన భువనేశ్వర దేవాలయములు చూచితివిగదా? అవి యింతకుఁ బూర్వ మ్రాతవి. సింహవంశపురాజుల యనంతరమున గంగవంశపురాజులు సింహాసన మెక్కి యీ దేశమేలిరని చరిత్ర చెప్పుచున్నది. కాని వారు విష్ణుభక్తులు. ఆ వంశమునందలి మొదటి రాజులలో నొకఁడీ కోవెలఁ గట్టించెను."

"ఆదెప్పుడు నాయనా! ఈ మహాదేవాలయమును గట్టించి పుణ్యము గట్టుకొనిన యా గొప్పరాజు పేరేమి?"

"అనంగభీముఁడని వసతినిపేరు. ఆతఁడు రమారమి యేఁబదిపండ్ల సంవత్సరములు క్రిందట సింహాసన మెక్కెను. జగన్నాథుఁడైన విష్ణుదేవుఁడా రాజునకు స్వప్నములోఁ

గనఁబడి యుత్కలదేశపు రాజధానీనగరములను విడిచి దక్షిణముగా సముద్రతీరమునంటి యుండుకటకమునకు బయలుదేఱి పోవలయుననియు వక్కడఁ దనకొఱకొక గుడి కట్టింపవలసిన దనియు నాజ్ఞాపించినట్లొక కథ గలదు. ఆనందదేవుఁడు భగవంతుని యాజ్ఞ శిరసా వహించి యిఁగుడి కట్టించెనఁట. ప్రాచీన రాజధానులు క్రమక్రమముగాఁ బాడుపడి యైను. శివునియెడ భక్తి నానాఁటికి తీఁగించెను. క్రొత్తగోవెలయైన జగన్నాథస్వామి యాలయము, విష్ణుభక్తి, కాలక్రమమున నభివృద్ధినొందెను."

"శివుఁడు, విష్ణుమూర్తి యనునట్టివి వట్టి నామభేదములే గాని భగవంతుఁడొక్కఁడే. ఏ పేరుతో మనము బూజించినను బూజ లందుకొనును. పుణ్యక్షేత్రములలో నగ్రగణ్యమైన వారణాసిలో నేటికిని శివపూజయే జరుగుచున్నది. అక్కడ మిశ్రుల్లి చరమదినములు గడపఁదలఁచుకొన్నదికదా! అక్కడ ముఖ్యదేవాలయములన్నియు శివాలయములే. ఇక్కడ పూరీలో గోవెల విష్ణుగోవెల. దేవుఁడు విష్ణుదేవుఁడే. జగన్నాథస్వామి యను పేరుతో నున్నాఁడు. నీవేమియుఁ దెలియని యాఁడుదానవు నాయనా! కాని తెలిసిన వారు శివుఁడు, విష్ణుమూర్తి, యొకటేయని నాతోఁజెప్పినారు. అతనికే యెన్నో పేరులు పెట్టి జనులు పూజింతురు."

"అమ్మా! ఆ తెలిసినవారు చెప్పినది నిజమే. ప్రపంచమందలి యెల్లజాతులు సమారాధించునట్టి భగవంతుఁడొక్కఁడేకాని యజ్ఞానముచేత మనుష్యులు నామభేదము లను గ్రహింపక యొకరికొకరు జంపుకొని రక్తములు ప్రవహింపఁజేసిరి."

"నాయనా! పుణ్యాత్మురాలైన మిశ్రుల్లి హృదయము వారణాసినివాసవే యుంచి యా పుణ్యక్షేత్రములోనే దినములు గడపు నిశ్చయించుకొన్నది. మనము చక్కగా దేవాయాత్రి గడపి ప్రపంచవ్యవహారములలోనుండి, సంసారపు గొడవలలో నుండి పరుల్పదగిన కాలము వచ్చినప్పుడు మన శాస్త్రములు విధించిన ధర్మమిదే. జగన్నాథస్వామి నామోచ్చారణ కెప్పటియాగోస్వామియ్యవలె నాయనా! విధియురాలైన మాకాలిని బిడ్డలతల్లిజేసి దానియిల్లది దిద్దుకొనునట్లు చేయవలెనాయనా! భూలోకములో నేను జేయవలసిన పని యయిపోయినది. ఎంతలేసైన జీవితశేష మిక్షేత్రమునందే గడపఁదలఁచి స్వామివారి యిష్టప్రకారము నడుచుకొన్న పక్షమున జగన్నాథదేవుఁ డామెకు భక్తురాలిగా నంగీకరించు నేమో!" ఈచిట్టచివరి మాటలో నున్న గభీరమైన యర్థము విచారించి కాళీపడఁకేను.

మఱునాఁడుదయమునుఁ దూర్పుదిక్కున భానుమండలము ప్రభావంతమై యుదయించి వెలయఁజొచ్చెను. సూర్యోదయము కాఁగానే యూరుమేళాలయము లొక్కసారి మ్రోఁగబడెను. తెల్లవినతోడనే తీర్థప్రవాహములు పావనావరణములోఁ జొఱబడెను. ఆది విశాలమైన చతుర్వీథులు. పొడవాటియిండ్లవరుస లెడమప్రక్కలు. నెడమప్రక్కలు మప్పదియడుగులు. ఆయావరణము నిండ నెన్నోచిన్న దేవాలయములు, దేవతాప్రతిమలుకలవు. వాటినడుమ కైంకర్యములుజరిగెడు భోగమందిరమునకోడెను గాన మిగ్రహములజరిగెడు నాట్యమంది మతోడిన, తెల్లరులు గుమిగూడుసట్టి జనసమ్మేళన మందిరమతోడిను, రంగనాథస్వామివారి విగ్రహములుండెడి విమాన మంటెయెడు గర్భగుడి గోడను మహాలయము భాసిల్లు చుండను. సంవత్సరమున కొకసారి రథోత్సవ కాలమున నీవిగ్రహములు తోవెల విడిచి వసంతమండపకు దీసికొని పోఁబడును. ఉత్సవములోఁ సాయంకాలరాజులు కిలపఁ బ్రయాణ. ఆ కిలపతో మూఁడు గొప్పరథములు కట్టఁబడును. సంపన్నులగు భక్తులు రథములు కట్టుబాటులు, జరీబట్టలు స్వామికిఁబహుమతులు. విగ్రహములు మూఁడు; ఆ విగ్రహములు మూఁడుదెచ్చి జగన్నాథ విగ్రహమొక రథమునుమీఁదను, బలభద్రవిగ్రహమొక్కరథమునుమీఁదను, సుభద్రావిగ్రహమొకరథమునుమీఁదను బెట్టుదురు. వేలకొలఁది తీర్థవాసులు రథము త్రాళ్ళుబట్టుకొని లాగుదురు. ఆ సమయమున విశాలమైన వీథియు, దేవాలయశిఖరములు, గృహముల ప్రాకిస్వలు, మనుష్యుల మయమై జనసముద్ర మట్లుండును. రథములు కదల నారంభింపఁగానే చప్పటులాకాశము బీటలువాఱునట్లు బయలుదేఱును. ఆ ధ్వనికి భేరీభాంకారములు తోడనూరును. నిరుపమాన మహోత్సవములు జరుగు ప్రాగ్దేశములలో నైగమటువంటి యుత్సవము లుండునాయని సందియము తోఁచునట్లు రథోత్సవము నిరుపమాన వైభవముతో జరుగును.

రథములు దినదినము కొంచెము కొంచెముగా నడచును. తీర్థవాసులు మరునాటి యుదయమున మళంతి యుత్సాహముతో త్రాళ్ళుబూని పవిత్రమైన వాటుపాటకు సంతోషపూర్వకముగా గుమిగూడుదురు. విగ్రహములను పసుపుగృహమును జేర్చువఱకు ప్రతిదినమిట్లే రథారంభ మొక వారమువఱకు జరుగుచుండును ఒకప్పుడింతికంటె నెక్కువకాలము పట్టును. ఈ దినములలో తీర్థవాసులు పట్టణములోనున్న కోవెల లన్నిటిలోఁబడి సముద్రములోనో, పుణ్యతీర్థములోనో స్నానమాడి, స్వామివారికి భోగముచేసి నైవేద్యము చేసిన మహాప్రసాదమునే భక్షించుచుందురు. దినమునకు ఏ ప్రదేశములోనిదివేలమంది దేవతాదర్శనము చేయుటకు ముందు సముద్రములో స్నానము

చేయుదురు. రమారమి లక్షమందిజనులు ప్రతిదినము దేవాలయమునుండి దేవతానివేదనమైన భిక్ష్యభోజ్యములు దెచ్చుకొని తినుచుందురు. ఈ ప్రసాదము మిక్కిలి పవిత్రమైనది. ఇది వర్ణభేదము, జాతిభేదములేక యెల్లవారికిని బంచిపెట్టబడును. మహాప్రసాదము గ్రహించుట కిక్షవర్ణమువారు శైవ నుంత్యవర్ణమువారి ప్రక్కను విస్మరింపకుండుగా గూర్చుందురు. వర్ణభేద మవశ్యమని నమ్మువారక్కడ మాత్రము మిడిమేలింపు గలదని చెప్పుదురు. ఈ మిడిమేలింపు మఱి యేసలమునను మఱి యేసమయమునను జనులొప్పుకొనరు.

ఈ యుత్సవమైన తరువాతఁ తీర్థవానులనేకులు పట్టణమువిడిచి పోవుదురు. ఎక్కువ భక్తికలవారు స్వాధీనరథములు మఱలివచ్చునప్పుడు వాటిని లాగి సాయము చేయుటకై మఱికొంతకాలముందురు. మొత్తముమీఁద రథములరాకపోకలకు మూఁడు నాలుగువారములు పట్టును. వర్షాకాలమందలి యీ మూఁడునాలుగు వారములు సంవత్సర మంతలోను జగన్నాథ క్షేత్రమున మిక్కిలి పవిత్రమైన దినములు.

తైర్థికులల్పసంఖ్యాకులుగా సంవత్సరముపొడుగున నీక్షేత్రమునకుఁ బోవుచుందురు. జగత్కిశోరరాయలు వచ్చిపోవుట చాలమంది తైర్థికులు చెరిరి. నూళ్ళోదయము కాకమునుపు మిక్కిలి పెందలకడలేచి, జగత్కిశోరునితిల్లియు, భార్యయు భక్తిశ్రద్ధలతో పండా చెప్పిన చొప్పున వడువసాగిరి. ఆ క్షేత్రములో మూఁడు పవిత్రసరస్సులు కలవు. ఇంద్రద్యుమ్నసరస్సు, మార్కండసరస్సు, శ్వేతగంగయని వాటిపేళ్ళు. మూళ్ళోదయము కాకమునుపు వారిద్దరా సరస్సులలో నొకదానిలో స్నానముచేసి యా దినమున కుచిత మగునట్లు పట్టుబట్టలు కట్టుకొని నానాదేవాలయములు చూచుకుఁ గాలి వడకను బట్టణ మందు దిగఁజొచ్చిరి. కపాలలోచను దేవాలయము, జంబుకేశ్వరునిగుడి, లోకనాథుని కోవెల దర్శించి జగన్నాథాలయమున కావలనున్న మఠముల సందర్శించిరి. ఒకవీధినుండి రెండవవీధికి, నొక యాలయమునుండి వేఱొక యాలయమునకుఁ బాదచారియై పోవుచున్నను, జగత్కిశోరునిల్లి గాళ్ళునొప్పులు కాని, యాయాసము గాని యెఱుఁగ దయ్యెను. తీర్థవాసిని కుదయించినావేళము, బలము కాలియందుఁగూడ నుదయించుటం జేసి యా మెయు నలగ లేదు.

ఆ స్త్రీ లిద్దఱు మఱల బసకు వచ్చువఱకిని సూర్యబింబము నెత్తిమీఁదికి వచ్చెను. ఆలయమునుండి మహాప్రసాదము వచ్చును గనుక వారు బసలో వేఱేవంటఁజేసికొనలేదు. ఈమహాప్రసాదము చేయుటలోఁ దమచేబ్బ కొంకిపడుచేఁ దమకు పుణ్యమనిభాగ్యవంతులగు తైర్థికులు భావింతురు. ఒక్కదినమందే యేబదియాఱు పిండివంటలుండి రాసులు

రానులుగాఁ బోయుదురు. ఇందునిమిత్తము ప్రతిదినమును వేలకొలఁది రూపాయలు వ్యయము చేయఁబడును. ఆపిండివంటలు స్వామికి నివేదనము చేసి చుట్టుప్రక్కల పల్లియలలోని జనులకుఁ బంచిపెట్టుదురు. జగత్కళ్యాణుని పండ్రాభాహ్మఁ డాయనవద్దనుంచి పెద్దమొత్తమును లాగికొనెను. జగత్కళ్యాణుఁడు స్వామియాలయము ప్రవేశింపనప్పటికిఁ బదిగంటలయ్యెను. శరీరచ్ఛంద్రుఁడతనిచేయి బట్టుకొని తీసికొనివచ్చెను. అతఁడొడ్లియు భార్యయు గూడవచ్చిరి. ఆయంగనలిద్దఱు చిన్నచిన్న గుళ్ళపద్ద గొంతిధనమిమ్ముచు వచ్చి, యందఱు కలసి జగన్నాధస్వామియాలయము సమీపించిరి. ముందుగా వారు భోగమందిరమును దాటి పిమ్మట గాన మందిరము నతిక్రమించి పలువురు తీర్థవాసులు పరివేష్టింప జగన్మోహన మందిరమున నిలువంబడిరి.

వారియెదుట మందిరములోనే రమారమి పదియేనుగజముల దూరమున మణిమయ మైనరత్నవేదిక యుండెను. దానిమీఁదనే దేవతావిగ్రహములు మూఁడును కలవు. ఆవిగ్రహములు తీర్థవాసుల దృష్టిపథమునఁ బడఁగానే పాపన మైన యానంద పారవశ్య ముచేత వారినోటనుండి కేకలు బయలుదేఱెను. పరమభక్తులహృదయ ఘటములనుండి ప్రార్థనలు నెమ్మదిగాఁ బయలుదేఱెను. ఎంతోయభిలాషయు, నెంతో యాత్రముఁ దెలుపుచూపులతో నంధకారమయ మైనగర్భగుడిలో నున్న యావిగ్రహములను జూచి మూర్ఛావస్థలో నున్నట్లు మైమఱచిరి. నానాశ్రమల కాకరిమెఱ యాత్రిచేయుసప్త డెన్నో మాసములు హృదయమందు పరిఢిల్లియాశలు సఫలము లైనవి. పావనహృదయములు యందు గర్భితము లైనకోరికలు సెరవేఱినవి. భక్తిచేత సాష్టాంగనమస్కారములు చేయు వప్పు డానందబాష్పములు భక్తురాండ్ర కన్నులనుండి స్రవించు చుండెను. ఎట్టకేలకు నియమితసమయము వచ్చెను. ప్రధానార్చకుఁడు సంజ్ఞచేసెను. ఆస్వఢంబఱు స్వామి సమీపమునకుఁ బోవచ్చును. అంతట లౌకికులు నిశ్శబ్దముగా నడుగులు ముంగుకువేసి, భక్తిభక్తులతో రత్న వేదికాసమీపమునకుఁ బోయిరి. ఆచీకటిగుడి నిశ్శబ్దమై యుండెను. భక్తులు పెదవి గదపక యూఁకొండిరి వెలవెలబోవుచు దీపములు మంద కాంతిఁ జిమ్ము చుండెను. కాలు చున్న సుగంధద్రవ్యములపొగ మేఘములుగాఁ బైకి లేచుచుండెను. స్వామిదర్శనము చేయఁదలఁచి వచ్చినయాడువాండ్రు పాపములు తొడబడ వడఁకుచు నిలువంబడ, పండ్రాభాహ్మణులు వారినిస్వామిసన్నిధికి దీసికొని పోవుచుండిరి. ఆ కుఁగ వలు తిప్పెక్కడికిఁ దీసికొని పోవుచున్నారో యెఱుఁగక గోడలు, స్తంభములు చూడక పండాలవెంటఁ బోయిరి. పవిత్ర మైన దివ్యస్థలమున నుంటి మన్నమాటమాత్రమే యెఱిగి

యుండిరి. నోటమాట లేక సాష్టాంగ దండప్రణామము చేయుసప్పుడు దేవతావిగ్రహము లను మనసారఁ జూచుచుండిరి.

సమస్కారమైన తరువాత భక్తులు తామ తెచ్చినకానుకలు వేదికి మెట్ల మీది సమర్పణము చేయుదురు. బిహారుదేశమునుండియు, నుత్తరహిందూస్థానము నుండియు, వచ్చిన వేదకూలివాడు భోపతిలోఁగున గట్టినమూట విప్పి రాగిడబ్బులు సమర్పించెను. వర్తకునిభార్య బంగారుచీర సమర్పించెను. చిల్లరవర్తకుని యిల్లాలు పూవులనర్పించెను. భాగ్యవంతు లగుస్త్రీలు రత్నఖచిత మైన కంకణములు, కంఠాభరణములు సమర్పించిరి. జమీందారులు మొహరీల నిచ్చిరి. సమస్తవిధము లైనకానుకలను సమస్తవిధములైన జనులు సమర్పించి తమతమభక్తివిశేషమును వెల్లడిచేసిరి. జగత్కిశోరుని తల్లి యందరి కంటె జిట్టచివర గర్భగుడి వదలివచ్చెను. ఆమె గుడి విడుచునప్పుడు బాష్పములు కన్నుల నుండి ధారగుమారుని మొక్కియు, గోడలమొక్కియు శిరస్సులు స్పృశించి చిర కాలమునుండి హృదయమున వర్ధిల్ల జేయుచున్న యాప్రతిజ్ఞను బయలుపుచ్చెను. ఓజగన్నాథా! ఒలోకనాయకా! నాకుమారునకు దేహారోగ్య మిచ్చి ఐశ్వర్య మిచ్చి కాపాడుము. నాకోడలు కడుపెరుబిడ్డలతల్లియై గృహాయజమానురాలై మనుమల మనుమ రాండ్రి నెత్తవలెను. ఈలోకములో నేను డెబ్బదిసంవత్సరములు బ్రతికినాను. నాపని యైపోయినది. నేడు మొదలుకొని నేను నీసేవజేసెదను. నాశరీరము నీకర్పించెదను. ఈపట్టణములోనే యుండెదను. ఈముసలి దానికి నీవే శరణంచువు. ఈ సముద్రతీరమున నున్నవాడవు నీవే. నాహృదయమున నున్నవాడవు నీవే.

ఈప్రతిజ్ఞ వినఁగానే యక్కడనున్న వారి కందఱకు మేను కంపించెను. తల్లి కట్టిగహస్య మనోరథ మున్నదని జగత్కిశోరునకుఁ గాని, కాళికిగాని తెలియదు. ఆమె సంసారము సంతోషేచ్ఛతో దిద్ది చక్కఁదిద్దుచునచ్చెను. ఆమె లేనిచో గృహమున సంతోషమే యుండదు. అటువంటి మాతృదేవతను బ్రతిజ్ఞావిముక్తురాలునుజేసి మరల వెంటఁదెచ్చుకొనిపోవుటకు జగత్కిశోరుఁడాయలు తనకున్న యావద్ధనమునైన నియ్య సిద్ధముగా నుండెను. ఆమె ప్రాణములకంటఁ గొడుకునకుఁ గోడలికిఁ బ్రియమైన దిగుటచే నామెను దోడుకొని పోకుండ నింటికి మరలి పోవుట యనఁగానే వారిహృదయములు శూన్యములయ్యెను. కాని చేయునదిలేదు. ప్రతిజ్ఞ నోటనుండి వచ్చెను.

అప్పుడు కాళిదేవుచ్చు నత్తగారికిట్లనియె. "అమ్మా! మిమ్మునీ దీసికొని పోకుండ మేము వర్ధమానము వెళ్ళేము. గృహాయజమానురాలు లేకుండ మాకు గృహమేమిటి?"

"బిడ్డా! నీవే గృహాయజమానురాలవు కమ్ము! నీవంతు వచ్చినది. పిల్లలతల్లివి కమ్ము! జగన్నాథస్వామి నా మొఱ లాలకించినాడు. భూమిమీద నేనుబ్రతికివలసిన కాలమెంతో లేదు. చరమావస్థలో మావంటి ముసలివాండ్రు దైవభక్తిగల్గి, యీ ధర్మ లోక ప్రయాణమునకుఁ బ్రయత్నము చేసికొనుచు నుండవలెనని ధర్మశాస్త్రములు వాదించు చున్నవి. ఈ ప్రపంచములో నేను వచ్చినపని యైనది. ఇంతవఱకు నేను చెప్పివేసినాను."

సుధాశరచ్చంద్రము

నాల్గవ భాగము

పదునాల్గవ ప్రకరణము

సరస్సు.

పర్వతాగ్రము

శిరిచ్చంద్రుని నిర్మలకిరణాలు పచ్చి యదటముండిన దినములు సంతోషశోభ్యములుగా బెంగదేట్టుకొని గడుపవలసివచ్చెను. పుణ్యక్షేత్రమైన కాశీలోఁ దన జీవితశేషమును ధర్మమార్గమున భక్తిత్పరయై గడప నామె యెంతో యభిలాషపడెను. కాని ప్రాపంచిక పాశములు మరల నామెను సంసారగొడవలలోనికి లాగుకొని వచ్చినవి. వాటిబారినుండి తప్పించుకొని యెటులైన వారణాసీక్షేత్రమునకు మరలవెళ్ళి పడివలెనని యామె నిశ్చయించుకొనియుండెను. బిల్వేశ్వరరాయలను గురించియు సతీసిద్ధార్యను గురించియు శుభవార్తలప్పుడప్పుడు సరిగా వచ్చుచుండెను. వారిద్దరు సుఖస్థితిముగా మరల వ్యవహారమును చేపటలయుననియు, దాను సంసార బంధములనుండి వెండియు విముక్తురాలనై నిశ్చయమార్గములో గాలుపవలసిన ధర్మము చెక్కుచెదరకుండ నిర్వహించుకొనుట కిలుగగోవా లేని వనియు, నుదయాస్తమానములు గడుపుకొన్నారని నే నంతగా వ్రాసెదనా.

[illegible] యంత్యకాలము పూర్ణక్షేత్రమునందే గడుపుటకు [illegible] ప్రశస్తియుండుటచేతనే యామెను వారణాసిని చేర్చుకొన్నట్లు వ్రాసియుంచెను. ఆది మొదలు యామె [illegible] తాను ధర్మమార్గమున భక్తిత్పరయై [illegible] ఆమె [illegible] చేర్చి ప్రతిమ కృతక్రియాత్మయమై చేసికొన్నట్టి స్త్రీ మిక్కిలి మనుష్యురాలుగా [illegible] భాగము కొంతవఱకు [illegible]

లారఁజూచి సంతోషించినది. ఇప్పుడామె భక్తిమార్గమునఁ బడిపోయినది. అటువంటి యుత్తమజన్మము, ధార్మికవృత్తితోనే యంత మగుట యేమి యాశ్చర్యము! ఓ పరమేశ్వరా! నేను నీనిర్ణయ ప్రకారమే నడుచు చున్నయెడల వన్ని నీసేవకురాలనుగా సంగీకరించి, దుఃఖమగ్నుఁడైన నాకుమారుని సముద్ధరింపుము."

కుమారునిమాట జ్ఞప్తికి వచ్చినప్పుడెల్ల పాప మావృద్ధవితంతువు మొగము వెల వెలఁబాఱుచు లోనున్న బెంగఁ దెలియఁజేయు చుండును. ఆమెయాజ్ఞ శిరసావహించి శరచ్చంద్రుఁ డాత్మసౌఖ్యమును గోల్పోయినా డని యామె యెఱుఁగును. మాతృ వాక్యపరిపాలనము వలన నతనికిఁ గలిగినకష్టము గూడనామె యెఱుఁగును. శరచ్చంద్రుఁడు తల్లికి వ్రాసినజాబులు తెక్కువ. వానిలో విషయముగూడ సంక్షిప్తముగా నుండును. ఎప్పుడు వ్రాసినను భావమాట, తోఁబుట్టువుమాటేగాని తెనుఁగు లేమివ్రాయఁడు. కలకత్తాకు మరలఁబోయి విద్యాభ్యాసము చేయఁదలఁచుకొన్నట్లు జాబులవలనఁగనఁ బడును. ఒకనాఁడు సాయంకాలము శరచ్చంద్రునితల్లి దీపముదగ్గఱ నొంటిగాఁగూర్చుండి కుమారుని యొద్దనుండి వచ్చినసంక్షిప్త లేఖలను దిరుగి వేయుచుండెను. అపు డామె హృదయము శూన్యముగ నుండెను. ఆమెమనస్సు భీతి మాపహించెను. ఆమె మనో గతములైన యాలోచనల నెవ్వరికి విప్పి చెప్పలేదు. వానిని హృదయముసందే నిక్షిప్తము చేసి పలుమాఱు తనలో తానే వితర్కించుకొనుచువచ్చెను. గంభీరుఁడు, దయాశాలియు నగు తనకొమరుని జీవితము తెనుగ్వమువల్లను, దన లోక్యముపల్లను భిన్నమైన దని యాపెభీతిపడి వడకఁ జొచ్చెను.

కూఁతురు డిబ్బాటుగ నదృశ్యురాలయినదని విని యుమయొక్కతల్లి కలకత్తాకు వచ్చెను. ఆమె పలుమాఱు శరచ్చంద్రునితల్లినిఁ జూచుచుండెను. దిన దినము వారికి నేకవిషయములగూర్చి దీర్ఘసంభాషణలు జరుగుచు వచ్చెను. తిన కూఁతుగు తనకుఁదక్కువకి బెంగ పెట్టిపోయినందు కామె సహజమైన దుఃఖముతోఁ జెప్పుకొని యేడ్చెను. ఆడ్డంను దలఁచుకొనినప్పుడెల్ల మనస్సుదుఃఖపూరితమై కన్నులు . ప్పుపూరితములై యుండుననియు, నామెమాట యనుత్తుణము స్మరణము రాఁ మానదనియుఁ జెప్పి వగచి యిట్లనియెను: "అమ్మా! దైవమును నిందింపనేల? నేను చిలనివి తెనములపంట తోసి కొనక తెప్పనా. ఈ జన్మమలో నిటుపంటి ఘోరదుఃఖము సంప్రాప్తించుటకు నేను పూర్వజన్మములో నెన్ని పాపములు చేసినానో. విశ్వేశ్వరుఁ జూచి, కన్నులు పారలు [illegible] ప్రాయమ్ము నన్ను సుత మొనాకి నాబ్బము గట్టిపెట్టితిరి. గాని,

మజీ యేమి పేదవాని చేతిలోఁ బెట్టితిని, నాత్మీ నాయుమ పెద్దతనములో నాసహాయకుణ నేయుటకును, నాకు మనస్సంతోషము గలుగుటకును గంబియున్నము గినుచు నైన బ్రతికి యుండును గదా?"

ఆమెకు కరచ్ఛంగ్రుటిల్లి యిట్లనియె. "అక్కా! నిన్ను నీవు తిట్టుకొనవద్దు. భగవంతుఁడే మన కార్యముల నిర్ణయించును మన మాయువచేతిలోని పనిముట్లము. నిన్నుఁ దిట్టుకొనవలసిన యవసరము లేదు. ఎందుకంటే, మనయుమకు వివాహమైనప్పుడు దాని మగడుచెడిపోలేదు. తప్పదారులఁ బోక్కలేదు. అంకటివలెనే చదువుకొని బుద్ధిమంతుఁడై బాగుపడునని నమ్మితిమి. ఆతడు మనయుందరియిండ్లు కొఁ పేయుఁ గలిగినంత భాగ్యవంతుఁ డైనప్పటికి నడుమనడుమ తొల్లుకారు గ్రామమున కేలాగు వచ్చెడివాఁడో, వచ్చి గ్రామములోఁ నున్న పెద్దవాఁ నందఱను జూచి యేలాగు నమస్కారములు చేసి పోయెడు వాఁడో మనకన్నులతో మనము చూడలే దటమ్మా! ఆదినములన్నియు నాకు జ్ఞాపకమున్నవి. గ్రామమునకు వచ్చినప్పుడు ధనంజయుఁడు ;నన్ను జూచికి వెళ్ళెడు వాఁడు కాఁడు. పాపము! ఉనుఁనన్ను పిన్నీయని పిలుచు చుండుటచేత ధనంజయుఁడు నన్ను త్తగారూ యనిపిలుచు చుండెడివాఁడు. నీయుల్లు డాదినములలో నేను మాచిన పిల్లలందఱిలో బుద్ధిమంతుఁడు" ఉమత్తో యామె కిట్లనియె : "అగోడలు త్రివ్వకమ్మా! నాగుండె పగిలి పోవును అక్కా! నిజమే నీ వన్నయూట. మాధవనంజయుఁడు జాలి గుండె గలపిల్లవాఁడె. అప్పుడుగా దిప్పటి కైనజాలిగుండెవాఁడె. ఏ మైననేమి? పెద్ద గోతిలో దిగి చెడిపోయినాఁడు. నాత్మీని బట్టిపెట్టినాను."

"అక్కా! విచారింపవద్దు. ఉమకష్టములు గట్టెక్కినవి. తొల్లుకారు గ్రామములో మొన్నటిదాక నాతోడమిదఁ గూర్చుండి నాప్రక్కనాడుఁగొని నన్ను పిన్నీ, పిన్నీ యని యెంతో ప్రేమతోఁ బిలచుచు ముద్దుల మూటగట్టు చుండిన యాబ్బిడ్డను దలఁచుకొన్నప్పుడు పిచ్చియెత్తిపోవు నేమో యని నాకు భయము పేయును. నాకన్నుల నుండి నీటిబొట్లు రాక నెత్తురుబొట్లే రాలును. దానికి నేటికి శాశ్వత విశ్రాంతి కలిగినది. బ్రతికియున్న వాళ్ళిము మనమే దుఃఖములపాలై కష్టము లనుభవింపవలెను. విశ్వేశ్వరుఁడు నా కొమరుని కాయురారోగ్యములిచ్చి రక్షించవలెను. బాధలతోను దుఃఖములతోను నిండిన యీ ప్రపంచపు గొడవలలోనుండి నేను మరిలిపోయి కృష్ణా రావా యనుకొనుచుఁ గూర్చుండవలె."

"అక్కా ! దేవుడు నీ కుమారుని రక్షించును. ఏమంటే శరచ్చంద్రునివలె మంచి తనము దయాదాక్షిణ్యములుగల పిల్లవాని నా కన్నులతో నేఁ జూడలేదు. అతఁడు సోమనకు, బిందునకు, సోదరునికంటె సెక్కువగా నున్నాఁడు. మీ యల్లుఁడు యాత్రకు వెళ్ళుచున్నప్పు డతని సంరక్షణభారము మీవాఁడు చిరుప్రసాదము మాను కొన్నాఁడు. అక్కా ! అతఁడు క్షేమంలోనేవచ్చి నీ ముసలితనమందు నీకుఁ జేయూతయై నీ కానందము గలిగింపఁ గలఁడు."

ఈమాట వినఁగానే శరచ్చంద్రుఁడుతల్లి నిట్టూర్పువిడిచి సన్నిహితులుఁగున నిట్లనియె. "ఎన్ని గుండెమీఁద నొప్పులున్నప్పటి, వాని బాలుకు ముఖము చూచి ధైర్యపడి యుంటిని. ఆనే వాఁకు ధీరుఁడు.

"ఓహో ! పావము సుధను మీవాఁడు వివాహము చేసుకోవలెనని తలపెట్టిన మాటా నీ విప్పుడనుచుండినది? అక్కా ! ఆమాటలెత్తకు. ఆకాధ మనము మఱచిపోదము. సోముఁడు చిన్నవాఁడు. బిందు వాకన్న చిన్నది తెలివితక్కువపిల్లవాని మాటలు పాటించేసి తెలివితక్కువ యాలోచన జేసినారు. ఇపుడుకాకపదానికే బిందు విచారించుచున్నది. ఇప్పుడు పారఁబాటుచేతనైన నామె యాప్రపగ మెత్తరు. అక్కా ! ఈ యపనింద నీ కొడుకునకు బాధించదు. అతఁడు మగవాఁడు అతనికేమి ? ఆటువంటి సంగతులు ఆడవాండ్రకు మనకు బాధకలిగించును. బిందు మాల నెట్టికూటే తలపెట్టరు. పాపము ! సుధ యూఁజీవనము తీరని యపనింద పాలైనది అక్కా ! సుధ మునుపటిసుధ కాదు సుమా పాపము ! చిక్కిశల్యమై పోయినది కన్నులు గుంటలు పడినవి. మొగము పాలిపోయినది. నెత్తురుచుక్కలేదు. అట్టె మాటాడదు. పగలెల్ల నేదో పనిపాటలతోనే కాలక్షేపము చేయును. అది యెంతో సుకుమారి. పాపమీనింద కడచి యది యెట్లు బ్రతుకునో తెలియదు."

"ఆయ్యో కూతురా ! సుధను తలఁచుకొంటినా నాబాధలు నేను మఱచిపోదును. చిన్నతనమందే వితంతువైపోయినది కాదా. ఈ వృత్తాంతము జరిగినతరువాత వైధవ్య దుఃఖము రెట్టింపగును. కుట్టి పాడకట్టు, దానిలోపమేమున్నది ? ఎవరిలోపమని చెప్పఁ గలను ? నాకొడుకు దానిని వివాహ మాడవలెనని కోరినప్పుడు బిందు దురుద్దేశము లేకయే సమ్మతించెను. ఈసుధ్య కలకత్తాలో వితంతువివాహములెన్నో జరిగినవి. మన శాస్త్రము లటువంటి వివాహముల నొప్పుకొనుచున్నవని పండితులు చెప్పుచున్నారు. అ యుచేత నిటువంటి వివాహము తప్పుకాదని బిందు తలచియుండవచ్చును. చెల్లెలు

శరచ్చంద్రుడు కలసి యుకూలదాంపత్యము కలిగియుండిన పక్షమున లోకములోని యెవరికి కావలెనని యామె తలంచి యుండును. ఔనక్కా! బిందు మంచి యుద్దేశముతోనే చేసినది, ఆమెను నేను నిందించను. నుధను తీసికొని నాయొద్ద కొకసారి రమ్మని చెప్పు. ఒకసారి వాండ్రను జూడవలెనని యున్నది. ఎంతో శాంతము విశయములు పిల్లలు; వాండ్ర మొగములు జూచినయెడల నారమ్మలు చల్లగా నుందును."

"అక్కా! వచ్చి నిన్ను జూడవలసినదని తప్పక వారితో జెప్పెదను. కాని వాళ్ళకు పగలెల్ల పనులే యుండును, నేను పెద్దదానవైనాను. నేను వాండ్రకేవిధమైన సహాయము చేయగలను. నేనేనాటి నేయవలెనని చేయిపెట్టినను ముందుగా నాకు మాలే జ్ఞప్తికి వచ్చును. కన్నులు నీళ్ళుగ్రమ్మి కనబడవు. తూర తిరుగుకొనునప్పుడు నాకును జ్ఞప్తికి వచ్చును. ఆపనియంతే దానికొంతో యిష్టము. విశ్యాము ప్రాయమీరి పడవేసితినా, యునుజ్ఞాపకము వచ్చును. పంటలో నా కడియాలో సాయము చేయుచుండెడిది. నేనిప్పుడు పకీరులివ్వదానినైనాను ఇస్తాను నాకు సుధాచింగులుతిప్పలటి దిక్కెవ్వరున్నారు? దైవము వాండ్రినైన దీర్ఘాయుర్దాయమిచ్చి కాపాడవలెను."

"వాడు నాకు మా కాళీ శరచ్చంద్రులవంటివాడే. భూమిమీద నేనెన్నో దినములు బ్రతుకనని సుధాలింగులతోనే జెప్పు. చిన్నప్పటినుండి నేను ప్రేమించినవారిని ముసలితనములో మరిచిపోనని చెప్పు."

ఆ మరునాడు సాయంకాలము శరచ్చంద్రునితల్లి బిందును జూడవచ్చెను. సుధా శరచ్చంద్రుల వివాహ సంకల్పను చెడిపోయినతరువాత వారికుటుంబము నామె చూచుట కదే మొదలు. హేముడు పూజ్యురాలయిన యాయవ్వ నసాధారణమైన గౌరవముతో ప్రీతితో సన్మానించెను. పల్లకిలోనుండి చేయూతయిచ్చి యామెనుదింపి జాగ్రత్తగా బిందున్ను గదిలోని కామె నతిడు తీసికొనిపోయెను. ఆమెతజాది బిందు వినయముతో నెదురుగావచ్చి పాదములంటి నమస్కరించి యొక పీటమీదగూర్చుండబెట్టెను. ఆ యవ్వరాకి సుధయుజూచెను. గాని యా వృద్ధాంగనయొక్క దయాపూర్ణహృదయము లకుదగనిదియంబోలె నామె నేమిచేసిన దానిపలె సిగ్గుపడి తలవంచికొని గదివిడిచి యావలకు బోయెను.

"ఆమ్మాయీ బిందూ! యింతకాలమునుండి నన్నుజూచుట కొక్కసారియైన వచ్చినదానవు కావేమే? పిన్నీ, పిన్నీయని యెంతో ప్రేమతోడ బిలచెడుదానవు. ఆ ముపలమ్మను మరిచిపోయినావా యేమి?"

"లేదు పిన్ని. నేనెప్పుడును మరచిపోను. కలకత్తాలో మాకెన్నో చిక్కులు, రోగములు సంభవించినవి. మీరెట్లుగారా? తాల్లుకారు వెళ్ళిదలచుకొన్నాము. అక్కడ మావంటి సేవకాండ్రకు స్వేచ్ఛగా సుఖముగా నుండవచ్చును."

"నిజము నిజము బిందూ! ఈ పెద్దపట్టణము ద్రవ్యవంతులకు నుద్యోగస్థులకుగాని బీదవారికిఁ గాదు. ఇక్కడ నేనుగూడ నొంటిగనున్నాను. సంతోషములేదు. వారణాసి యెప్పుడు వెళ్ళుదునా యని తోచుచున్నాము. భూలోకబంధములు భేదించుట మిక్కిలి కష్టము. నాపని ఆయిపోయినది. నావంటి పెద్దదానికి దైవభక్తి, ధర్మకార్యములు బరిగినవి."

"పిన్ని! నీవు ధన్యురాలవు. జీవముయొక్క ధర్మములు చక్కఁగా నెఱవేర్చితివి. నీ జీవనమంతయు నెంతటనుండి చివరవఱకు భక్తిమయము. వారణాసిలో నీవు జీవితశేషముఁ గడపుట నీవెనుకటి పవిత్రచరిత్రకుఁ దగియున్నది. మేము సంసారపుగొడవల మధ్యను బడియున్నాము. నీ యుదాహరణము పాపకూర్మునఁబడి పోకుండ మావంటి వారికి మార్గదర్శకమగుఁ గాక! కాలి నుఖముగానున్నట్లు వార్త తెలిసినదా?"

"తెలిసినదమ్మా! భగవంతుని యనుగ్రహమున్నది. మా అల్లుఁడు జగత్కిశోర రాయులు జగన్నాథస్వామి యనుగ్రహముచేత రోగము కుదిరినది బాగుపడినాఁడు. వారు మరల వర్ధమానమునకు వచ్చియున్నారు. నా కొడుకుకూడ నాకు జాబులు వ్రాయుచున్నాఁడు. కాని, తఱుచుగా వ్రాయఁడు. తాను తిరిగి కలకత్తాకు వెళ్ళుటను గుఱించి యేమియు వ్రాయఁడు."

ఆ మాటలకు బిందు ప్రత్యుత్తరమియ్యక యూరకుండెను.

"అమ్మాయీ బిందు! నా కొమరుఁడు కలకత్తా చచ్చువఱకు నేను కనిపెట్టుకొని యిక్కడ నుండఁజాలను. సర్వజ్ఞుఁడైన భగవంతుఁడే నాబిడ్డను నడిపింపఁగలఁడు. భగవంతుఁడు పెద్దవాఁడైనాఁడు. తల్లిసాయ మపేక్ష్యము. నేనుండవలసివచ్చోటు వారణాసిగాని యీ స్థలముకాదు. దోష్యము కలుగఁజేసికొనుటవలన వానికి నష్టము కలుగునుగాని లాభము కలుగదు."

బిందు దానికి బదులు చెప్పలేదు.

"ఏది యెట్లయినను జాగుసేయక నేను వారణాసికి మరలి పోదలఁచినాను. బిందూ! మిమ్ము మరలఁ జూడను గనుక నిన్ను, సుధను జూచి దీవించి వెళ్ళలేనని

ఎచ్చినాను. మీరు తల్లిలేని పిల్లలు. నీమీద మీతల్లి కెంత ప్రేమో, నాకునంతే ప్రేమ. మీరు సుఖపడునట్లు సేయుటకు నాకు భగవంతుడు తోడ్పడుగాత !"

ప్రేమరసపూరితములైన యామాటలువిని బిందు కన్నీరు విడిచెను. కాని యప్పటికి మాటాడలేదు.

"పరమసాధువైన సుధమొక్కడ? దాని నొక్కసారి పిలు. నేను వెళ్ళకముందు దాని నొకసారి కాగలించికొని దీవించవలయునని యున్నది."

బిందు సుధను దీసికొని వచ్చెను. తాల్పుకొరుగ్రామములో శరచ్చంద్రునితల్లి చూచినప్పటికంటె సుధ పాడవెదిగి మిక్కిలి పలుచబడెను. ఆమె మెత్తని చెక్కులు తెల్లబడెను. కన్నులు దీర్ఘవిచారమును నూరించెను. చేతులు సన్నగా పాడవుగా నుండెను. చిన్ననాటి చిఱునవ్వు లామె పెదవులను విడిచి యెందోపోయెను. అతి బాల్యమున సంప్రాప్తమైన దీర్ఘవిచారము మొగమున నెలకొనియున్నట్లు స్పష్టముగ గనబడుచుండెను. ఈ మార్పులుమాచి శరచ్చంద్రునితల్లి వ్యసపడెను. సుధ తలక్రిందకు పంచి యా యవ్వచిగణము లంటినప్పుడు విచారజనితములో, పశ్చాత్తాపజనితములో బాష్పము లామెకన్నులనుండి బాలికశిరస్సుమీదఁ బడెను.

"బిడ్డా ! దగ్గఱమ్మ. నన్ను గొగిలించికొమ్ము ! మనపూర్వీకుల వంశపరిణామక్రమముగా దివించనిమ్ము. ఈ యైదాఱునెలలలోనే యెంతచిక్కిపోతివే తల్లీ ! చిన్నతనమండే నీకుఁ దగనిదుఃఖము వచ్చిపడినదే యమ్మా. చిఱునవ్వువెన్నెలలు గాయు నీ మొగము దుఃఖమేఘము మిందఁదగినది కాదు. నీ సుందరనేత్రములు దుఃఖబాష్పములకుఁ దగినవి కావు."

రాత్రి రెండు చుట్టముద్దగుఱ సుధను గూర్చుండఁబెట్టి పిల్లలను బండికొనఁ బెట్టుటకు వెళ్ళెను. చిమ్మరు లేక దీపము మినుకుమినుకుమను జొచ్చెను. సుధ పిన్ని కూడవలె జంకుచుఁ బిన్ననాఁడు తాల్పుకారులో నున్నప్పు డామెయొడిలోఁ గూర్చున్నట్లే యాయవ్వదగ్గఱఁజేరి కూర్చుండెను. ఆయవ్వమాన్సు పూర్వాది ములను బూర్వవృత్తాంతములను దలఁచుకొనియెను. మేవితీఁతువైన సుధతల్లి సుధనుదమయింటికిఁ దీసికొనిపోవుటయు, సుధ వచ్చియుండినమాటలతోఁ దమ్ము ప్రేమించుచారి కొంతకు సులభముగాఁ బోవుటట్టి శిశుసామాన్య సహజలక్షణముతోఁ జేతులుచాచి దగ్గఱకుఁ బిలుచుటయుఁ దా ఱత్తకొని ముద్దాడుటయు నామెకు జ్ఞాపకమిచ్చెను. తల్లిపోయిన తరువాత

సుధ మాతాపితృవిహీనయై తాసెప్పుడైనఁ బిలిచి యాదరించి నప్పుడు తల్లి పిలుపున కానందించినట్లే యానందించినదినమునుకూడ నామెకు జ్ఞప్తికివచ్చెను. ఆంతేకాదు. సుధ బాలవితంతువై తన దురదృష్టమును దోసికొనక లేక బాల్యచాపలముతోను, ప్రేమతోను దన గృహమును, దన హృదయమును వెలయింపఁ జేసిననాఁటి దినమునుకూడ నామెకు జ్ఞప్తికి వచ్చెను. తాను వారణాసి వెళ్ళిడునాఁడు సుధయేడ్చుచుఁ దనపాదములువిడువక, తన మనస్సు కరఁగించిన కథకూడ నామెకుమనోహర మయ్యెను. తల్లిలేని యాపిల్ల యాయవ్వ ప్రేమచేతను, దయాదాక్షిణ్యముచేతను పరిపాలిం. ఇప్పుడు సైతము నాపెయాళలడుగుంటఁజేసి యామె జీవనమును దుఃఖిభాజనముచేసిన భయంకరి పృత్తాంతములను మఱచిపోయి, చిన్న బిడ్డవలె నత్యంతవిశ్వాసముతో, మితిమీఱిన యనురాగముతో, నామెవద్దఁ జేరెను. కొన్నివిషయము లాయవ్వహృదయమునకు నొప్పింపలిగించెను. ఆమె హృదయమున గొప్ప బెంగ బయలుదేఱెను ఆబిడ్డను దగ్గఱకిసి యామె కౌగిలించికొని మెల్లగా నేదో ప్రార్థనముచేసెను. "భగవాన్! నేను పెంచినబిడ్డను నాచేతితోఁ గొట్టుపోఁడదు. అల్పజ్ఞానముచేతి నే నింకు దోసముచేసితిని. పరమేశ్వరా! నన్ను క్షమింపుము. నీయనుగ్రహము నాపైజూపవలెను."

ఇరువదిఅయిదవప్రకరణము

యాత్ర.

కలకత్తానగరమున దక్షిణపు దిక్కునఁ గలపేటలలో నాది గంగాతీరమున జగత్ప్రసిద్ధమైన కాళీభట్టదేవాలయము గలదు. పూర్వకాలమున గంగానది కాళీభట్ట సమీపమునుండి సన్నుద్రమునఁ బ్రవహించు చుండిన దనియు నది చేతి భూమిన మానవనిర్మిత భాగీరథీతీరమున శ్రీకాళికాదేవాలయము నిర్మింపఁబడిన దనియు నాపురాతత్త్వజ్ఞులంటారు. గంగానది యీవైపునుండి ప్రవహించుట మానెను. అందుచేతఁ గాలక్రమమున నాదిగంగ యని పేరుపడినయీపాయ తిప్పవేసికొని పోయెను. దన నీళ్ళనుపూర్వకాలమందువలెనే సేదుచైతము పుణ్యక్షేత్రముగా గణింపఁబడు చున్నది. కలకత్తాయను పేరుభట్టము రెండక్షరములు. సంస్కృతమందుగా శ్రీకాళికాపురి యనుచున్నట్లు కలకత్తా

లీపురాతనదేవాలయమునకుఁ దమభక్తిపూచకముగా నెన్నో కానుకలఁ బంపుచుందురు. ఉత్సవదినములలోఁ గలకత్తానగరస్త్రీలలో దేవాలయము చుట్టుపట్టున్న సందుగొందులు నిండియుండును. ఆలయసమీపమున నున్న పావననదీజలము పావనత్వముగోల్పోయి క్రొత్తనీరు రాక నిలువయుండుటచేత హేయమైనను జనులందులోనే మునిఁగి పవిత్రులమైతి మని భావించి పట్టుబట్టలు తొల్చి మడికట్టుకొని యాలయమునకుఁ బోయి స్వయముఁ బదివి బలి సమర్పించి పూజలు చేసి వత్తురు. మతసంబంధములైన కర్మలు దీర్చిన తరువాత యాపావనక్షేత్రమునఁ జేరుటకై కనపడిభిక్షకులకు దమయొద్దనున్న సొమ్ము వెచ్చఁబెట్టి యన్నార్తుల కన్నము పట్టించి వేదలకుఁ బనుకుఁ దోచినంతసహాయము చేసి పుణ్యము గట్టుకొందురు.

శీతాకాలమున మనోహరమైనయొకనాటి యుదయకాలమున శరచ్చంద్రుని తెల్లి పల్లకిమెక్కి కాశీపట్టణమునకు వచ్చెను. ప్రొద్దుక్రొత్తినాదికి రావలసిన యాసాధ్వి స్నానముచేసి దేవతార్చనము చేసి యన్నము భుజించి చేసి. తిరుమార్గపుకు గా మంచుటకు కొంచెము వెళ్ళినయొక మనుష్యుఁడు బ్రాహ్మణుని సమీపమున దేవాలయమును విడిచి జవమర్దము గలబండిని దాటి కొంతదూరమరిగి యొకచిన్న కుగ్రామ మేరేను. అకుటీరము చల్లని నీడలనిచ్చు చెట్లనడుమనుండెను. ఆకుటీరవుగుమ్ము మందరి నామె నిలిచి యుండెను. పండా బ్రాహ్మణుడు లోనికరిగెను. మఱియొక వృద్ధబ్రాహ్మణుడు వెలుపలికి వచ్చెను. డెబ్బది వర్షములు మున్ను దీక్షితమైయుండిన యాతని నుద్ధరకాయమును పంచివేసి వానివిశాలఫాలభాగము ముడుతలపడఁజేసి ఆనుగిలి మస్తంబట్టుపోలి కనిపించెను. పిల్లవాఁడు వెనుక బ్రేలాడుచుండెను. దేవతానామములు ముద్రింపబడిన యొకరుమాలు వతిను పైన వేసికొని కిట్టయాతఁడొచ్చి నిలువబడెను. తొల్పుకారు గ్రామమున నున్న ఘోషకుటుంబమున కీబ్రాహ్మణుఁడు గురువు. ఆతనిలోనూతి బొక పదుచువాఁడు వచ్చెను. ఆతఁడు నల్లనివస్త్రము నుండెను. అతఁడు మొగము నాని పావనత్వమును మతిసంబంధమైనశుద్ధిని నూచించు చుండెను. అతని కాసాము విస్త్రాంలు ధరించెను. ఆతని కరీరము సొగసుగమి పెరిగి దృఢయుక్తముగా నుండెను. ఆతని కన్నులు గాఢమగు నిద్రమూ లనుసూచించు చుండెను. వెండ్రుకలు జటలుగాఁ బెరుగుకొనియుండెను. అతఁడు కాశీనుండి పంచిన బ్రహ్మాచార్యుఁడు శరచ్చంద్రుని తల్లి పెనుతల్లి గురువుపాదములకు సాష్టాంగనమస్కారము చేసి పిమ్మట బ్రహ్మచారి వందనమాచరించెను

చేసెను. వారామెను లేవనెత్తి యాశ్వీదించి కుటీరములోనికిఁ దీసికొని పోయిరి. "మానాయనగారు దేహారోగ్యము గలిగి సుఖముగా నున్నారా" యనియామెనడిగెను.

"అమ్మాయీ! భగవంతుని యనుగ్రహముచేతి నేను సుఖముగా నున్నాను. నాబిడ్డకూడఁ సుఖముగా నున్నదా? పిల్లలు సుఖముగా నున్నారా? గృహము సుఖాస్పదముగా నున్నదా?"

"నాయనా! పరమదయాకరుఁడైన భగవంతుఁడు నాకు దీర్ఘాయుర్దాయము పోసినాఁడు. ఈలోకములో మనశ్శాంతి యెవరి కున్నది? నేను కలకత్తాలో నొంటిగా నున్నాను. కాశీపురము వెళ్ళఁగోరు చున్నాను. కాశీపట్టణమందె నాకు మనశ్శాంతి కలదు. నాయల్లుఁడు జగన్నాథయాత్ర వెళ్ళినాఁడు. నాకూఁతురు గొడుకు వానివెంట జనినారు."

"అమ్మాయీ! వారు పంచిపనిచేసినారు. జగన్నాథస్వామి యాయురారోగ్యములిచ్చి వారిని రక్షింపుము. బిడ్డా! భగవంతునే నమ్ముకో. ముసలితనమందు నీకితఁడే మనశ్శాంతిని సుఖమును ప్రసాదింపవలెను."

"అయ్యపాదములఁ నేను నమ్ముకొని యున్నాను. భగవద్విశ్వాసమే నన్ను రక్షింప చున్నది. కాని యాఁడుదానను గనుక అప్పుడప్పుడు నా హృదయము చలించు చుండును. ఆఁడుదానిబుద్ధి యపమార్గములు పట్టించును. తండ్రీ! నాకుఁ గలిగినకష్టములలో సాయము చేయవలయును. మహానుభావుఁడైన యీబ్రహ్మచారిగూడ నాకు దగిన సలహా నిచ్చి తోడుపడవలెను."

ఆనవుఁడు బ్రహ్మచారి యిట్లనియె. "అక్కా! నావల్లనైన సాయము నేను తప్పక చేసెదను. నీవు నన్ను జూడకపోయినను వారణాసిలో నేను నిన్ను పలుమాఱు చూచి యుంటిని. తొల్పూరు గ్రామమునకు నేనుక్రొత్తవాఁడను గాను. ఉమను బిందును వారిని వివాహములు కాకమునుపు చిన్నప్పటినుండి నే నఱుగుదును."

"అందులో బిందు సుఖముగా మగనితోఁ కాపురము చేయుచున్నది. ఆది యిద్దఱుపిల్లలల్లుల్లి పాపము! ఉమ పోయినది."

"ఉమ పోయినదా యేమి? గ్రామమునం దల్లరుముద్దుబిడ్డ గదా! అనాఁడు [illegible] గదా! [illegible] పరమానందమును గలిగించునదిగదా.

తళతళలాడుచున్న దానికన్నులు ముద్దులు మూటగట్టుదాని మొగము నాకెంతో బాగుగ జ్ఞాపకమున్నవి. అమ్ముడులబిడ్డ అచిన్నపాప యింతకుల్పకాలములోనే బోయిన దన్నమాట. వమ్మఁజాలకున్నాను. అక్కా! అది యేలాగునఁ బోయినది? ఎప్పుడు పోయినది?

"గమారమి నెలక్రిందట ఆది యిల్లువిడిచి పోయినది. మాటికనఁబడలేదు వివాహ విషయమున నది మందభాగ్యురాలు. దాని కిదే దీర్ఘవిచారము. తన దుర్దశ్లనును గూర్చి యెల్లప్పుడు విచారించుచుండెడిది తనకష్టసుఖములు తమ చేసికొనుటకని యేటికోపోగి దచ్చినదని చెప్పుకొనుచున్నారు."

"అక్కా! నే నామాట నమ్మను. ఆది నదిలో మునిగి చచ్చుచుండఁగా నెవ్వరు మాచినవారులేరు. ఆమెకష్టములు గట్టెక్కుటకు బాల్యకాలమున నామె జీవితము నాచ్ఛాదించిన దుఃఖమేఘములు విడిపోవుటకు నామె నేదేవాలకుమువనో నేపుణ్య క్షేత్రమునకో జనులకన్నుల కగపడకుండ భగవంతుఁడే దాఁచియున్నాడని నాయభిప్రాయము."

"బ్రహ్మచారీ! నీమాటలు వేదవాక్కులపలె సత్యములు కావలె నాయనా! పాపము ఉమతిల్లి నీవు దీర్ఘాయుష్మంతుఁడవు కావలెనని కోరి నీ కేమిచెప్పికొని బ్రతుకును."

"బిందు కిద్దఱుపిల్లలా? పాపనూమె సుఖముగా నుండవలె. తాల్పుకారులోఁగల బాలికలందఱిలో మిక్కిలి సాధువై, మంచిదై యెల్లవారికిఁ దలలో నాలుకవలెనున్న యా బిందు మొగము నాకు బాగుగా జ్ఞాపకమే. దానికొక చెల్లెలుండవలె. నేను చూచినప్పుడది పసిపిల్ల."

"ఆన్నయ్యా! దాని కర్మముకూడ కాలినది. చిన్నప్పుడే ఆది యాధీమతిప్పి పోయినది."

"అక్కా! ఇది మిక్కిలి విచారకరమే. ఈ విధముగా దుఃఖసంపూర్ణమైన నిండిన ప్రపంచములో నెవఁడు జీవింపఁగోరును? పాపము దానితల్లి యెంతో మంద భాగ్యురాలు. చిడ్డ తల్లికన్న మందభాగ్యురాలైనది. ఈము రాకముందే విచారించినవా. సర్వేశ్వరుఁడు సర్వజ్ఞుఁడు. ఆట్టివారి కితఁడే తోడుపడుపలె."

"అన్నయ్యా! నీ మాటలు సత్యములు కావలయు. పాపము! ఆ దిక్కులేని పిల్లనుగురించియే నేను మిమ్మును మా నాయనగారిని సలహాయడుగ వచ్చితిని. నా

మనస్సు మనస్సులో లేదు. నేను కష్టములోనున్నాను. నేను మీ సహాయము కోరి మీతో సాలోచించుటకు వచ్చినాను."

ఆ మాటలు విని గురు విట్టలాయె. "అమ్మాయీ! సందేహింపక చెప్పు. నేనీ ప్రపంచపు నొడవులు మానుకొంటినని నీవెఱుంగుదువు. అందుచేత నాయాలోచన నీకంత ప్రయోజనకారి కాదు. ఐనను నేను నా శక్తిననుసరించి నీకు సహాయము చేసెదను. కావలసిన యాలోచనము చెప్పెదను మన వేదశాస్త్రములలో నొప్పు ఒరిజ్జాతులైన మహానుభావులు నవకోపములలో నానేకులున్నారు. లోకవ్యవహారములన్నిటిలో వారాలోచనచెప్పి యభిప్రాయము నిచ్చినంగాని, విత్తోకృత్యనులలో ధర్మాధర్మము లసు దెలిసికొనగలిగినవారు వారెందెందుకు వెదకినంగాని, కానరాలము చెల్లిపోయినది. ఈ చరిమకాలములో నేను ప్రశాంతిచ్చుగా నిదములు గడుపవలయునని సంకల్పించుకొన్నాను."

"నాయనా! ఆది విత్తోకృత్యముల వ్యవహారమైన పక్షమున నే నితిహాసము శ్రవణపడి వత్తునా? మీనిష్ఠకు భంగము కలిగింతునా? నేను గుణిమములో నుంటినిగనుక ఊటనీళ్ళ తెమ్ము మీవద్దకు వచ్చితిని. మీరు మా కుటు బగుదురులు. నా మామగారికి మీ రాప్తులు. మావారికి మీరు పురోహితులు. నాకు మనశ్శాంతియు సాయమును గావలసివచ్చినప్పుడు మీయొద్దకురాక మఱియెవరిదగ్గఱ కోయను?"

"అమ్మాయీ! విచారింపకు. నీకు నా చేతనైనంత సహాయము చేసెదను. కాశీనుండి వచ్చిన యీ చిన్నవాడు నాకు స్నేహితుడు. వేదములు గట్టిగా జదివిన వాడు. నీవతని నెఱుంగకపోయినను అతడు నిన్ను, నీ వృత్తాంతమును చిన్ననాటనుండి యెఱిగినవాడు. అతడు కూడ శక్యమైన సహాయము చేయగలడు. నీవే కదలి నాయొద్దకు వచ్చుటకు నీ మనసులో నెంతో విచారించుండి తీరవలయును. కస్సుబుస్సు మనుగాని చెప్పు."

"నాబాధ నిశేషముగానే యున్నది. అది చెప్పుటకుగూడ నాకు శక్యమునాకున్నది. మహాత్ముడైన యీ బ్రహ్మచారి బింకుచెల్లెలను గుఱించి మాటలాడినాడు. ఆది చిన్ననాడే విధంతు వైనది. దాని కిప్పుడు యుక్తవయస్సు వచ్చినది. నా కుమారుడు శరద్వంద్రుడు దానిని వలచియున్నాడు. దానినే గాని వివాహము చేసికొనవని పట్టుపట్టి కూర్చున్నాడు. ఈ వివాహము మీరంగీకరించితిరా వారి జన్మము సార్థక

మగును. సుఖముగ జీవింతురు. సిద్ధించితిరా వా రీ భూమిమీఁద ఱువు కాలము జీవింపరు.''

ఈ సంభాషణ చెవినిబడఁగానే మఱలిబన్నిగట్టు కొయ్యబారిపోయెను. ఆతఁడు శరచ్చంద్రుని తల్లిని వివాహకాలమునుండి యెఱుఁగును. హిందువుల యాచారముల మీఁదను, సాంప్రదాయములమీఁదను నామె కమితగౌరవము కలదనియు నెఱుఁగును. ఱువారుఁడు విధంతువివాహము చేసికోఁ దలఁచుకొన్నాఁడని యామె చెప్పినప్పు డతఁడు మహోశ్చర్యరసమగ్నుఁ డయ్యెను.

''అమ్మాయీ! హిందువుల యాచార ప్రకారము విధంతువివాహము నిషిద్ధమని నీ వెఱుఁగవా? బ్రాహ్మణులు, మహాపండితులు చెప్పఁగా వినలేదా? వినుట యెందుకు? నీవు నెఱుఁగుదువు''

''ఈనాటి యాచార మెట్టిదని తెలిసికొనుటకు నే మీయొద్దకు రాలేదు. ఈ మాటనిఁచు కొనుటకు నేను మీయొద్దకు రాఁబలెనా? ఆచారమునకు, లోకాభిప్రాయమునకు విరుద్ధముగా నెడమఱటి సమయములు ప్రతి మనుష్యుని జీవితములోను సంభవించును. ఇది మనయాచారములకు విరుద్ధమైనను దోషము గాకపోయిన పక్షమునఁ జేయఁదగిన దగునా కాదా? ఇది సతివిరుద్ధమా? భగవంతుని కార్యమా? ఈ సంగతులు మీవలనఁ దెలిసికొనుటకై వచ్చితిని. తండ్రీ! ఆపదాని దుఃఖకర వృత్తాంతము శ్రద్ధతో వినుము.''

ఆని కన్నీరు విడుచుచు నామె వెనుక జరిగిన వృత్తాంత మంతయు సతినితో జెప్పెను. చెప్పుటలో నామె తన గృహవృత్తాంతము శరచ్చంద్రుని చరిత్రము దెలిపి యుమయొక్క కథను నామె తల్లియొక్కకథను సేకరించి పిన్ముటహేమునియొక్కయు, సుధాచింతలయొక్కయు వృత్తాంతములు తెలిపెను. తెలిసి వెండియు సుధాచింతలు కలకత్తానగరమునకు వచ్చినతెఱఁగు శరచ్చంద్రుఁడు దివదినము వారి యింటికి వెళ్ళి నేమ మఱసి వారి శిష్యులకై పాటుపడుచు నాదరించిన విధంబు నటులుండ సతినిహృదయంబు సుధపై నిలిచిన ప్రకారంబు మఱఁగుపడుచ కేకలిడెను. తరువాత సుధపై నప వాదములు పడుటయు నామె కపమానములు సంభవించుటయు, శరచ్చంద్రుని హృదయ మాకాశగ్నమై విషాద పూరిత మగుటయు నాయన్య భావప్రవాహ నేత్రమై విన్న వించి చిన్నకాలములోఁ దనజీవితమును చుట్టుఁ గ్రమ్ముచున్న దుస్సహ దుఃఖాంధకారమును జ్ఞాన

లేదో మూర్ఖులగుగురువులు కటాక్షపీక్షణ కిరణములచేత దవ్వుగ బాటాదోలి కటుంబమును రక్షించి తన సంగట గలిగింపవలసిన దని వేడుకొనెను.

వేడుకొని నటీయు నిట్లనియె. "ప్రణము మనయల్పజ్ఞానమునబట్టి నడచుచుందుము. ప్రపంచధర్మము వేఱు. సత్యము వేఱు. ఉమయొక్కతల్లి బిడ్డను వర్ధమాన పట్టణవంతు మిక్కిలి భాగ్యవంతున కిచ్చి వివాహము చేసెను. చేసినందుకు దాని గతియే మైనది? నాప్రక్కను గూర్చుండి కంటికి నేలకు నేకధారగా నహోరాత్రములు దుఃఖించు చున్నది. ఆదుఃఖ మా మె హృదయమున గొప్పపిడుగువలె బడినది. నేను గూడ గొంతకాలము గర్వము గలిగి యుంటిని. అందుకు నాకుఁ దగినప్రాయశ్చిత్తమైనది. ప్రపంచము నాకంధకారమయమై సంతోషశూన్యమైయున్నది. నాయాశ లన్నియు శరచ్చంద్రుని మీఁదను నాహేతువు కాళిమీఁదను, సుధాకిరణములమీఁద నున్నవి. వారల తల్లి చచ్చిపోవువప్పుడు వారిని నాకప్పగించి పోయినది. సుధాకరచ్చంద్రులనురాగ బంధమును నేను త్రెంపివైచితిని. కాని యాచిన్న పిల్లలబ్రతుకు దిక్కుమాలినదానను నేను పాడుచేసితి నని నామనస్సు బాధపెట్టు చున్నది. తండ్రీ! మనకార్యక్రములేమనుచున్నవో చెప్పు. తల్లి నైనందుకు నేను చేయవలసినవిధి యేమో చెప్పు."

తల్లి కుమారునిదీన చరిత్రమును జెప్పు విని కరుణామయుఁడగు గురువు జాలిపడి బాష్పములు విడిచెను. నైధవ్యదుఃఖభారవిస్రమ మై యిడుమలు గుడుచుచున్న సుధ నెత్తిమీద నిండలు వడిన పని వినినప్పుడు బ్రహ్మచారి కన్నులు కోపముచే నెఱ్ఱపడెను. ఇద్దఱు తృణమాత్ర మూరకుండిరి.

ఎట్టకేలకు గురువు తనమిత్రుఁ డైనబ్రహ్మచారిని జూచి యిట్లనియె. "కుమారా! చెప్పు. కాశీదేవాలయములలో నున్న పుణ్యగంధము లన్నిటిని నీవు శోధించితివి. సాధువులయొక్కయు బ్రహ్మచారుల యొక్కయు ముఖములనుండి యనేకధర్మములు విని యుంటివి. నీదృష్టినుండి మనవేదశాస్త్రము లొక్కమాటయైన దాచ లేవు సరస్వతీదేవి నీకు వరప్రసాదము చేసినది. నీకు వశమైనట్టు వాగ్దేవి యీ కాలమం దెవ్వరికిని వశవర్తిని కాలేదు. అతిదుఃఖపడుచున్న నీసోదరికి మనఁబున నూరట గలుగునట్లు దయాగర్భితములై ప్రేమ చిలుకుమాట్లి పలుకులు పలుకుము. మనమనోగతములైన తలంపులను నాకంటె నీవున్నట్టుగాఁ జెప్పఁగలవు. అందుచేత నీవే పలుకుము."

"అక్కా ! నీవు నావల్ల నేమి తెలిసికొనఁ గోరుచుంటివి? నే నీకెట్లుసాయము చేయఁగలను ?"

"చిరకాలమునుండి కలియుఁగోరుచున్న యీ యువదంపతుల సమాగమ మళా స్త్రీయమైన యధర్మమేమో చెప్పుఁడు. వితంతు వివాహములు జఱుగఁగూడదని భగవంతుఁడు శాసించినాఁడేమో చెప్పుఁడు."

"ఈశ్వరుని శాసనములను మన మతిని కార్యములపలన నూహింపఁగలము గాని యిది యాతని శాసనమని నిర్ణయింపఁగలమా ? వేదములు పరమేశ్వరుని శాసనమునకుఁ బ్రతిధ్వనులు."

"అన్నగ్యా ! అట్లేకానీ. వేదము లేమనుచున్నవో నాకుఁజెప్పు. "

"వివాహితలైన స్త్రీలు ధర్మపురుషాంతరమున మహాపతివ్రతలై బ్రహ్మచర్యులు సహపవలసినవదని వేదములు చెప్పుచున్నవి కాని, చేసికొనఁ దలఁచుకొన్న వితంతువులు పునర్వివాహము చెసికొనఁ గూడదని శాసించుటలేదు. చిన్నబిడ్డగా నున్నప్పుడు భర్తను గోలొల్పోయిన నుభవంటి వితంతువునకు శాస్త్రములుస్పష్టముగా వివాహము నంగీకరించుచున్నవి. ఈశ్వరకృపావిశేషమట్టి వివాహములనుగోరిపంపను. ప్రపంచమిదివఱకే దుఃఖపూరితమై యున్నది. మనుష్యుల బుద్ధిహీనతదానినిమఱింతదుఃఖభాజనము సేయుచున్నది.

"అన్నయ్యా ! అమృతప్రాయములైన యిటువంటిమాటలు నీనోటవచ్చి నందుకు నీకు వేయినమస్కారములు. కొలఁదినుపారముగా మనము కలసివసి పచ్చినపట్టుమన జనాభిప్రాయము పూర్వాచారము మొదలగున వీ దివిమలలో నెవల నాపఁగలవా ?"

"అక్కయ్యా ! నేను. సత్యమునుగ్రహించిన నిజమువారిని జనాభిప్రాయము, పూర్వాచారము నిలుపఁజాలవు నీవు వినియుంటివిగదా ? మహాపురుషుఁడైన విద్యాసాగరుని గుఱించి వింటివిగదా ! అతఁడు విద్వాంసులకంటె నిద్వాంసుఁడు. దయాశీలురకంటఁ బరమదయాశీలుఁడు. పావనులకంటె పావనుఁడు. మన శాస్త్రములు వితంతువులు సౌఖ్యవైధవ్యదుఃఖ మనుభవింపవలసినట్లు శాసించుట లేదని యితఁడు చాటించినాఁడు. మన ప్రభువులు విదేశీయులైనను జ్ఞానంతులై వితంతువివాహములు శాస్త్రీయములని ప్రస్తుతమైన ధర్మశాస్త్రములు నిర్మించినారు. ఈ లక్షములలో పిండి వితంతువు లెందఱో

వివాహములు చేసికొని పతివ్రతలై పరమసంతోషముతోఁ గాపురములు చేయుచున్నారని నీవు వినియుంటివి. నీ కుమారుఁడు తగిన యిచ్చవచ్చిన విధమున వివాహము చేసికో వచ్చును. దయామయుఁడైన పరమేశ్వరుఁడు దోషరహితులై చిత్తశుద్ధిగల సజ్జనుల కలయికను సౌఖ్యభోజనములు చేయును."

అప్పుడు గురు పిట్టనియె. "అమ్మా! బ్రహ్మచారి సరిగాఁ జెప్పినాఁడు. వెళ్ళి యతని యాజ్ఞాప్రకారము చేయుము. లోకులు కాకులు. ఇష్టమువచ్చిన ట్లనుచెదరు. నీవు నేను నటువంటి లోకులమాటలను నిరాకరింపవలసిన కాలము వచ్చినది నీవు నీ కుమారునకు సుధకుఁ జేయవలసిన ధర్మము చేయుము. పరమ దయాళుఁడైన భగవంతుఁడు భూమి మీఁదఁ బుట్టిన తనపుత్రికలు పారములేని దుఃఖ మనవసరముగ ననుభవింపవలసినదని కోరఁడు. అతఁడే వారి కూఁట గల్గించు సౌఖ్యప్రదమైన మార్గములఁ జూచుచున్నాఁడు"

"తండ్రీ! చిత్తమున కూరటగలిగించు మీ పలుకులచేతను, బ్రహ్మచారియొక్క వచోవిశేషములచేతను నా మనంబు తేరినది. ప్రాణము చల్లఁగానున్నది ఇటువంటి పరమ పావనుల యుపదేశబలమునఁ దల్లి బిడ్డలయెడ నెంతపని చేయఁగలదో యంతపనియు నేను జేసెదను.నమ్ము నామాట. నేను చిరకాలము జీవింపఁగ. సుధా శీరచ్చంద్రులు వివాహ మాడి యన్యోన్యానురాగము గలిగి చిరకాలము సుఖముగ జీవింపవలయునని నేను కడసారి ప్రార్థనఁ జేయుచున్నాను"

ఇరవది ఆరవ ప్రకరణము.

రాజగృహము.

సుందరమైన పర్ణశాలను విషాదమేఘము నావరించెను. బ్రహ్మచారిచేత మఁడిపి గొప్పసంస్థానములలో వర్ధమానసంస్థానమైనది. ఆసంస్థానాధ్యక్షుఁడు రోగపీడితుఁడై మరణమునకు సిద్ధముగానుండెను. అతనికి సంతతిలేదు. బజారుసుంకము దర్బారుసుంకము నంతఃపురపువ రందు బడిమంది చేరిన పోటులయందును నెల్లవారిమనస్సులను సంక్షోభపెట్టు నట్టిభిషయము మొక్కటే ఈయన మరణానంతరము రాజ్యమెవ్వరు? ఇ గాదిభార్య యెవరికి చెందును? రాజు తెచ్చి యిచ్చిపెంపుడు కుమారుఁడా?

సంతతిలేక యే గొప్పరాజయిన మృతినొందునప్పుడు హింసాదోషస్థుల మనంబు లటువంటిప్రశ్నలు కలతపెట్టుచుండును. మృతినొందినరాజునకు బుత్రసంతానము లేక పోయినయెడల వానిభార్య మటియొకపిల్లవానిని దెచ్చి దత్తస్వీకారము జేసికొనవచ్చునని యనేక సవాక్రసవర్ణ్ములనుండి వ్యవహారములను బోధించుచున్న ధర్మశాస్త్రము లధికారమిచ్చు చున్నవి. ఆది యాచారమైన రాజకుటుంబములలోనే గాక సామాన్యకుటుంబములలో సైతము వర్తించు చున్నది. ఆ దత్తుడు ధర్మశాస్త్రమును బట్టియు నాచారమును బట్టియు మృతినొందినవానికిం బుత్రుడై యతని సర్వస్వమునకు వానుడై యుండును. పెంపుడుతల్లి యతనిని దివ యింటికిం దీసికొనవచ్చి పెంచును. కుటుంబ సాంప్రదాయము లంబట్టి యతని నడపించును. అనుకూలమైన, యీ వ్యవస్థల్ల సంతతి లేక నశించవలసిన యనేక రాజకుటుంబములు పారంపర్యము గలిగి ప్రభ్యాతములై యున్నవి. ఈ దత్తస్వీకారములవల్ల జ్ఞాతులలోఁ బోరాటములు నశించును. వ్యాజ్యములకు వెళ్ళనక్కఱ లేదు. అన్యభాధలనేకములు తిగ్గిపోవును. సంస్థానప్రభువు భుగుషసంతానహీనుడై చనిపోవు సమయము తోను స్వయం [illegible] పంచాయితు పాలంపర్యము [illegible] నియు భార్యసంతుష్టులకిచ్చి చూపవచ్చును. ప్రభుత్వాజ్ఞనపేక్షించు యావ్యవస్థ మతి మే యంగీకరించి చెప్పినది. సంతానహీనుడై మృతినొందిన వానియాత్మ "పుత్రిస్య గతి ర్నాస్తి" యను నార్యోక్తికివిట్టి యుత్తక్రియలు చేయువారు లేక సంతోష శూన్యమై పరలోకమున కరుగును. దత్తపుత్రుడాతని నుపనయించి, గనుక నుత్తర క్రియల్లలోప మందదు, ఆ యుపెతి నాత్మశాంతి కలుగును.

ఆంగ్లేయ ప్రభుత్వమునకు హిందుప్రజలయొక్క యీ నాతిసహిష్ణుత నం కరించెను. హిందూదేశమును దనచిత్తమువచ్చినట్లు [illegible] దలచినయెడ గవ్వ నివరిలు స్వదేశసంస్థానప్రభువులు చెసికొనం [illegible] వారసులు లేకుండబోయిన సంస్థానము [illegible] నియతే డాళాగనము నేర్పుచేసు. బుద్ధిపూర్వకమ [illegible] యీనాయిగాస్థుమన్యాయ మీ 1857 సంవత్సరమున జరిగిన గొప్పసిపాయీ పితూరీకి ముఖ్యకారణము. అంతరాష్ట్రస్థ మైన [illegible] నిగ్రహం [illegible] యను విధేయ [illegible] హిందూదేశ ప్రత్యేకము వర్తించుచుండుట చేతనుగాదే [illegible] తాను స్వాయత్తుగ బాల్చే [illegible] సంగతిని నవీనసామ్రాజ్యమున [illegible] పంతొమ్మిదవశతాబ్దమున [illegible] స్వదేశ

సంస్థాన ప్రభువులు దత్త స్వీకారము చేసికొన వచ్చునని కాసించి యెల్లవారికి నమ్మిక కలిగించెను.

వర్ధమానసంస్థాన ప్రభువులు బలుమాఱు సంతానశూన్యులై దొరతనమువారిచ్చిన యీవాక్కు నుపయోగించుకొనిరి. అప్పుడు వర్ధమాన మేలుచుండిన పడుచురాజా సంతతిలేక మృతినొందుటకు సిద్ధముగ నుండినను రాజ్ఞి డగునన్న ప్రశ్న త్రొత్తగా బుట్టినది గాదు. అదివఱకు సంస్థానముల నట్టి ప్రశ్న పెక్కుసారులు పుట్టి జనుల మనంబులను కలఁత పఱచినది.

ఒకనాఁడుమధ్యాహ్నము పట్టణమందు ముఖ్యులైన పురుషులు మువ్వురు రహస్యముగా నొకగదిలోఁ జేరి యాలోచనఁ జేయఁ దొడఁగిరి.

వర్ధమానపట్టణమందు బ్రిటిషు ప్రభుత్వమువా రేర్పఱచిన కమీషనరొకఁడుండును. ఇతఁడు మిక్కిలి గొప్పయుద్యోగస్థుఁడు. అతఁడు వర్ధమానసంస్థానమును రమారమి కోటి జనులు కల మఱియొకటి జిల్లాలను బరిపాలించుచు నధికారము సేయుచుండును. అతఁడు వర్ధమానమునుండే కాపుర ముండి తిక్కినమండలములను సంవత్సరమున కొకసారి చూచి యామండలముల సరిగా నుండుటకుఁ దానువ్వూఁ పడియుండును. అతఁడు జనులందఱతో నత్యంతసంబంధము కలిగి యుండును. ఆమండలములలోని విషయము లన్నియు నతని కెడకే దీర్పునిమిత్తము వచ్చును. బహువ్యవహారసంబంధులైన కాగితములు పెట్టలు కట్టలుగా వచ్చిపడి యతని కాలము విశేషముగా నాక్రమించును. కలకత్తాలో నున్న ఇండియా గవర్నమెంటుతో నతనికి నిరంతరము సంబంధముండుటచేత నతఁడు తన యధికారమునందున్న జిల్లాలకు నిండియా గవర్నమెంటువారితో నాలోచించి యుత్తరువులు పంపుచుండును. పంపినయుత్తరువులు సరిగా నమలు జరిగినవో లేదో గమనించుచుండును. పని తొందర గలయొకదినమున నెడతెంపు లేని కార్యభారముచేత విసికి మధ్యాహ్నకాలమున నతఁడు తేయాకుసీళ్ళు పుచ్చుకొన్న తరువాతి వర్ధమానసంస్థానమును గూర్చిన విషయములను జర్చించుటకై తాను చేసినయేర్పాటు చొప్పున తనకిచేరి గదిలోఁ జేరి యున్న పెద్ద మనుష్యులను గలసికొనుటకై యాగదిలోనికిఁ బోయెను.

అట్లు వచ్చినయిద్దఱు పెద్దమనుష్యులలో ముఖ్యుఁడు వసువిహారుఁడు రాజ్యకుటుంబమునకుఁ గలబంధుప్రులలో నితఁడు ప్రత్యేంతసమర్థుఁడు, బలాఢ్యుఁడు. వసువిహారుఁడు సర్వస్వాస్థుఁడుచేత నన్నప్రభ్రహుఁడు. ఆజిల్లాలలో నతనికంటె గొప్పగాఁబ్రభువులేఁడు.

అతనికంటె గొప్పవేటకాడు లేడు. అతనికంటె నేర్పుతో నాలుగుగుఱ్ఱములు బండిని మిక్కిలి యపాయకరములైన స్థలములందును సన్ననిదారుల నడుమను వడుపగలవాడింకొకడు లేడు. వేటయం దతనితమకము సహజమైనది. ఆంగ్లేయులు విందులు చేసి కొన్నప్పు డతడు సరిగానాంగ్లేయుడువలెనే వ్యవహరింప నేర్చెను. అందుచేత నగ్నోట నున్న యూరోపిన్ స్త్రీలు సహప్రజ్ఞులుగల యాత్మీయుని సహజమైన నీవిమెచ్చి కొనియాడుచొచ్చిరి. ఈనుగుణసంపదలకుఁ దోడు వానికడ వ్యవహారములు చక్కఁజెట్టుటకుఁ గూర్చుండి పనిచేయుటకు మిక్కిలి యభిరుచి యుండెను. ఆక్టియోపికయు నట్టి తమకము నుండుటచేత జగిత్కాలానుభవముగల గొప్పయుద్యోగస్థులుకూడ వానియు క్తి కచ్చెరువడి వర్ధమాన రాజకుటుంబమునం దక్కఁటకు వెన్నునట్టి మనిషి యతఁడే యని నిరూపింప జొచ్చిరి. అతఁడదివఱకె సంస్థానవ్యవహారములఁ జక్కఁజెట్టులలోఁ గొంత ప్రధానస్థాన మాక్రమించెను. సంస్థానవిషయమైన తీర్పరియు పవనిహారుని సమ్మతిఁ బడయకుండ జరుగుటలేదు.

అతనితో వచ్చిన కొండవపెద్ద మనుష్యుఁడు నెమ్మదిగలవాఁడు, మంచి యాలోచన గలవాఁడు. ఏదోక్యమునకుఁ బోనివాఁడు. దుర్బలశరీరుఁడు. చిన్నప్పుడే తల నెఱసినది. అతనిపేరు సత్యచరణుఁడు. అతఁడు వర్ధమానములో గొప్పన్యాయవాది. బంగాళాదేశములో నతని సమానులు లరుగురా నుందురు. అతఁడు మితభాషి. అడిగిన ప్రశ్నలకు మాత్రము సరిగా నాలోచించి తగిన ప్రత్యుత్తరములు చెప్పును. అతఁడు పదిమందిలో దిరుగుట కిష్టముగలవాఁడు కాఁడు. విందులకు సభలకుఁ దఱుచుగాఁ బోనొడివాఁడు కాఁడు. తనపని యేమో తనగొడవయేమో. ఆపనిలో నతనిని మించినవాఁడు లేనేలేఁడు. సమానులు స్వల్ప సంఖ్యాకు లుండవచ్చును. ఆస్థానమందలి గొప్పగొప్ప యుద్యోగస్థులు వానిసలహా లేకుండ ధర్మశాస్త్రసంబంధమైన వ్యవహారములలో దిగెడువారుకారు. బంగాళాదేశమందలి గొప్ప ధర్మశాస్త్రవేత్తలు సత్యచరణునితో బరిచయము గలిగియుండి వానిని మిక్కిలి గౌరవింతురు.

పరిచారకుఁడు తేయాకు నీటిపాత్రలు తీసివేసినతరువాత వారికి మన్వాకు సంభాషణ మారంభమయ్యెను. కిమోషనరు ముందుగా నిట్లనియెను. "మనకిప్పుడు మూల నొక పెద్దబెడదవచ్చి పడినది. వర్ధమానరాజ్యము తిరిగి గొడవలలోఁ బడునని లోఁచుచున్నది."

"ధోమ. ఇంగ్లాండ్ కనుమరుగయ్యేది. ఈ రాజ్యానియొక్క యావత్తు చరిత్రము మొదటినుండియు నిట్లే చిత్రకథవలె జరుగుచున్నది." యని వసివాడుడు బదులు చెప్పెను.

"సరిగా నాలాగే జరుగుచున్నది. రెండు వందల సంవత్సరములకంటే బూర్వము నుండి దీని చరిత్ర కలదు గదా?"

"ధోమ! మహాసామ్రాజ్యమైన ఆంగ్లరాజ్యము పాలించు దేశమునుండి వచ్చి మనమానవ గాళ్వగుండి 1607 సంవత్సరమున నీ సంస్థానమును స్థాపించెను. కొంతవఱకు ప్లాసీయుద్ధము వెల్లువకు పరిగా మూండ్లనీయుండు సంస్థానమును స్థాపించబడినది. కాని యీబ్రాహ్మణుల సహాయుండైన కృష్ణరాయని కాలములో రాజ్యము వృద్ధి బొందినది. ఆతడు రాజ్యమున కొడ్డు ప్రతిపక్షులనుకొని మొగలాయి చక్రవర్తి వద్దనుండి తనయధికారము స్థిరముగుటకు ప్రయత్నములు చేయుచుండెను. ఆతని కాలమున జరిగిన పితూరికథ మీకెఱిగి యుండవచ్చును. ఏమనుకొంటి యీంగ్లీషు చరిత్రతో సంబంధముకలది."

"అంత చక్కగా దెలియును. మాకు మా యాంగ్లేయచరిత్రము తెలిసిన దానికంటె నుద్యోగస్థులతో బ్రతిదినము జఱుగునట్టి యుత్తరాదుల వ్యవహారము బాగుగా దెలియును."

"ఎఱుగరా? నుబ్బసింగను వాడు పితూరీచేసి యుద్ధమునందు కృష్ణరాయని జంపెను. ఈ పితూరీలో యింగ్లీషువారు కలుగజేసిన తిమ్మసాములు కొట్లచట్ట గోడుపెట్టుకొని బలపఱచుకొంటి. ఆ పితూరీచరిత్ర చిత్రకథలలె సమాప్తినొందినది. నుబ్బసింగు కృష్ణరాయని కూతురు సౌందర్యమును జూచి యామెను బలవంతముగ గొని పోవుటకు ప్రయత్నము చేసెనటయు, నా తిమ్మ తిక్కయ్యలైన యా యువతీమణి పితృభ్రాతుకుండైన యా దురాత్మునిపొందు రోసి వానిని ఖడ్గముతోడ బొడిచి చంపెననియు వాడుకగలదు."

"అది చిత్రమైన వచనకావ్యము కాగలదు. వసివాడుడా! నీవా కథలయిల వ్రాయఁగూడదు."

"వ్రాత నాకుఁ దగినపని కాదు. అందులో వేర్పుగలవారికా విషయము నేను విపిచివేయుచున్నాను."

"నీవు చెప్పినది సరే! వ్రాత నీ పని కాదు. నీవు గొప్పకార్యములు చేయుటకు జన్మించితివి కాని గ్రంథకర్తవగుటకు జనింపలేదు. ఈ సమయమందు నీకు గావలసినంత

పనియున్నది. కాని, చెప్పుచెప్పు. కృష్ణరామండు, నుబ్బసింగు ప్రపంచమునుండి యదృశ్యులైన తరువాత వర్ధమానము రాజ్యమూ లేకపోయినది?"

"కృష్ణరామని మనుమండైన కీర్తిచంద్రునిలో నీ వంశము నిజముగా భ్రష్టమైనది. తూర్పవను నుత్తరమనను సతీడు చాలాభాగములను సంస్థానములలో గలుపు కొనియెను. వాడుకి నిజమైన పట్టమునకు బడమట దిక్కున నడవులలో నేదో మూలనున్న విష్ణుపుర పృథ్వరాజుకూడ వాని మూలమునకు గొంత నష్టపడియెను. కాని కీర్తిచంద్రుడు తన సంస్థానమును పృథ్వీజేబిగొనుటతోడ దనివిపోవక స్వదేశరక్షణార్థమై కూడ నడుము గట్టుకొని నిలిచెను. మహారాష్ట్రులు బంగాళీయులమీద దండెత్తివచ్చినప్పుడు బంగాళీయులచేలచుండిన మహమ్మదీయుని పక్షమున నిలిచి కీర్తిచంద్రుడు పలుమారు పోరాడెను. 1710 వ సంవత్సరమున కీర్తిచంద్రుడు మృతినొందినప్పుడు వర్ధమానరాజ్యము బంగాళాదేశములో నంతట మిళ్యమైపోవలయ్యెను."

"తరువాత నేమి జరిగినది?"

"ఆ కథ మిక్కిలి దీర్ఘమైనది సంగ్రహముగా జెప్పెదను. ఆంగ్లేయులు బంగాళాదేశమునకు సర్వాధికారు లైన వ్యాపారులుగా డెందువాత వర్ధమానపు రాజయ్యెను. ఆతడు కీర్తిచంద్రునకు మూడవ తరమువాడు. తరమువాడు పాపము! తేజచంద్రునిదృష్టి కప్పటి గవర్నరుజనరలైన వారనుహేస్టింగ్సుచే నియమింపబడిన కలెక్టరులు పూర్వపు మహారాష్ట్రపు కలెక్టరుల వంటిను తు కలెక్టరుల్ కాక నధిక తిరుబాధకులై యుండిరి. మీరు వారనుహేస్టింగ్సు యొక్క చరిత్రమును, రాజులు సరిగా గడువునాటికి శిస్తు చెల్లింపజాలనందుకు వారనతడు చెటసాలలో నుంచిన కథను మీరెఱుగుదురు కదా!"

"ఎఱుగుదును గాని ఆప్పుడు వారన్ హేస్టింగ్సు ప్రాణములమీదికే వచ్చినది. అంచుచేత నతడు రాజులవుట్టి సొమ్ములొంటుకు పీడింపవలసి వచ్చెను. కాని యతని యనంతరమున గవర్నరుజనరలైన కార్నవాలీసు ప్రభువు వానికంటె నుపకారుడై పరిపాలనమునందుఁ గల లోపముల నన్ని సవరించెను."

"నిజమే! 1793 వ సంవత్సరమందు కార్నవాలీసుప్రభువు నేలపన్ను ప్రతి సంవత్సరము మార్పుచెందకుండ కాల్యశాసనముగ నెల్లకొంతి యిమ్మ్యావలసినదని యేర్పాటు చేయుటచేత బంగాళాదేశపు రాజకుటుంబములు నాశనమొందకుండ నిలిచెను. చేటి కాలమున నేల విశేషముగఁ బండినపట్టమున నది యంతయుఁ బ్రజలకే పోవును.

హిందూదేశమందలి పరగణాలన్నిటిలో బంగాళాదేశము మిక్కిలి భాగ్యవంతమై ఐశ్వర్యమున కాస్పదమై యున్నది."

ఆవ్యాడు సివిల్ కమీషనరిట్లనియె — "మీ జమీందారులు 1793 వ సంవత్సరమందు సేలపన్నువిషయమై జటిలిన శాశ్వతవ్యవస్థకు సంతోషింతురు. కాని మాదృష్టి కిది మటియొక లాగున నున్నది గవర్నమెంటువారికి రావలసిన శిస్తునకు వాద్దుసేర్పరుచుటచేత సర్కారువారికి నష్టము కాదా? రావలసినసొమ్ము రాకపోవుచుండుట లేదా? మీరు జమీందారులు కనుక మాదృష్టితో మీరు చూడలేరు. కాని సత్యచరణుఁవంటి లాయరు దీని విషయమై యేమి అభిప్రాయపడును?"

అంతనేపటినుండియు సత్యచరణుఁడు మాటలాడక వారిసంభాషణ వినుచుండెను. అప్పుడు కమీషనరు తన అభిప్రాయ మడిగినందున సవరస్పందము చేసి మెల్లన నిట్లనియె "అయ్యా! గవర్నమెంటు ప్రజలమేలు నిమిత్తమై యున్నది. ప్రజల హితము నకు విరుద్ధములైన వాక్కులు గవర్నమెంటువారి తుండజాలవు."

"నీ వన్నది సరే! కాని కృషి వృద్ధిచెందినకొలఁది భూములమీఁద శిస్తు హెచ్చు కట్టి దొరతనమువారు సొమ్ముక్కుప తీయుట ప్రజలకుఁగూడ లాభకరము కాదా?"

"కాదయ్యా కాదు! ఆది హిందూదేశములోఁ బొసికారదు. హిందూదేశములో మూసేతపనులు, తక్కిన చేతిపనులు క్షీణించినవి. మావాణిజ్యమంతయు యూరోపీయును వర్తకులచేతిలో నున్నది. మాదేశమందలిగను లన్నిటిలో యూరోపీయును వర్తకులే పెట్టుబడిపెట్టి పనిచేయించు చున్నారు. కాఁబట్టి మాజాతికి జీవనాధారము భూమిమీఁదఁ బండినపంట యొక్కటే. మాదేశపుజనసంఖ్యలో నైదువంతులలో నాలుగువంతులు సేలదున్నుకొనే బ్రదుకు చున్నారు. అవిభక్తయములో గవర్నమెంటువారు కొంతవాద్దు సేర్పరచి యంతికంటె నెక్కువ పుచ్చుకోమని నియమించేర్పరుచు కొన్నపక్షమున జనులు క్రమక్రమముగ బాగుపడి భాగ్యవంతులగుదురు. అలాగున మీరు బంగాళాదేశములో సేలపన్నుకు వాద్దుసేర్పరచినారు. అందుకే బంగాళాదేశము బాగున్నది. చెన్నపురి రాజధానియందును, బొంబాయి రాజధానియందును, ఉత్తరహిందూస్థానమందును మీరీవిధముగా సేలపన్నుకు శాశ్వతవ్యవస్థ సేర్పరుప లేదు. కాఁబట్టి యీపరగణాలు నిరంతర దారిద్ర్యమునకు నెలవులై యున్నవి."

"సత్యచరణుఁడా ! ఆది నీవేలాగున బుజువు చేయఁగలవు" అని కమీషను రడిగెను.

"కాటకముల చరిత్రములే నామాట బుజువు చేయును. శాశ్వతేవ్యవస్థయున్న బంగాళాదేశములో క్షామములు మిక్కిలి తక్కువ. కడచిన నూరుసంవత్సరములలో ప్రాణాపాయములు కలిగించిన కాటకములు లేనే లేవు. తక్కినపరగణాలలో క్షామములు మెండు. ప్రాణనష్ట మధికము. 1877 సంవత్సరమున దనఁగా ధాతసంవత్సరపు కరువునకు చెన్నపురి రాజధానిలో నేబదిలక్షలమంది చచ్చిపోయిరి."

"కాని, బంగాళాదేశములో గవ్వను మెంటువారు కిస్తునకు మాద్దుసేర్పరుచుటచేత జనుల కెట్లు సహాయము కలుగునో నాకుఁ దెలియకున్నది. నామిత్రుఁడైన వనవిహారుని యింటి జమీందారుల కాపద్ధతి యుపయోగకరముగా నున్నది. వారు విశేషధనము ప్రోగుచేసి తెలివిమాలిన పనులకుగాను వ్యయము చేయుదురు. కాని జనుల కేమి లాభమో చెప్పు ?"

"అయ్యా ! పంట విశేషముగా బండినప్పుడు బంగాళా జమీందారుల కేమియు లాభములేదు. ఆట్టి పంటవలన లాభము సామాన్యముగ జనులే యనుభవించి బాగు పడుదురు. బంగాళాదేశమందలి పాటకపుజనులు, సామాన్య సంసారులుకూడ దాచుకొన్న సొమ్ము భూములమీఁదఁ బెట్టుదురు. పంటలు బాగుగా బండెనా దానివలన మఱింత బాగుపడుదురు. కారునువాలీను ప్రభువులయొక్క ధర్మకార్యము చిరసౌఖ్య ప్రదమై కొద్దిమందికి మాత్రమే గాక కోటానకోట్ల జనులకు నుపకారమై సౌఖ్యము నాపాదించుచున్నది. ఇండియాకు వచ్చిన రాజప్రతినిధులలో లారెన్సుప్రభువు, కానింగు ప్రభువు మిక్కిలి గొప్పవారు. వారిద్దరు గూడి హిందూదేశమందలి యెల్ల పరగణాలలో నేలపన్ను విషయమున శాశ్వతేవ్యవస్థ నేర్పరుపవలయునని పాటుపడిరి. వారి ప్రయత్నములు కొనసాగియుండిన పక్షమున నేఁటికాలమున మన మిన్ని కరువులమాట వినకపోయి యుందుము."

"సత్యచరణుఁడా ! కొంతవఱకు నీమాట సరియే. నీవు దెలిసినట్లు జనులలోని యంతరువులు, విభాగములు నాకుఁ దెలియవు. కాని భూమిమీఁదఁ బంటలు విశేషముగ్ బండినప్పుడు దానిఫలము గొప్పవారు మొదలుకొని కొదివారి వఱకు కెల్లవారు సమానముగా ననుభవింపఁజేసేవని నీవు చెప్పేది యక్షరమున మా మాట నే నంగీకరించెదను.

కాని జనులందరు విశేషఫల మనుభవించు చున్నప్పుడు గవ్వ మెంటువారుకూడ దానిలో గొంతభాగ మనుభవింపగూడదా ? గవర్న మెంటు జనుల మేలుకొఱకే యున్నదని మీ యంతట మీరే యన్నారు కదా ! గవర్న మెంటువారివంతు వచ్చెడు లాభమంతయు జనుల మేలు నిమిత్తమే యుపయోగపడును. ఆ ధన మేదోరూపమున మరల జనులకే వెళ్ళి పోవును. అందువలన జనులవ్యవకము చేతిపనులు వృద్ధిపొందును."

"అయ్యా ! మా చూరిదృష్టవశమున హిందూదేశములోమట్టు కా విధముగా జరుగదు. రమారమి ముప్పదికోట్ల రూపాయలు ఆసంగా మాదేశస్థులు గవర్న మెంటువారికి జెల్లించెదు శిస్తులో సగము ప్రతిసంవత్సరము మీ యిం గ్లాండుదేశమునకు మా దేశము నుండి పోవుచున్నది దానికి దగిన ప్రతిఫలము మీ దేశమునుండి మాకు వచ్చుటలేదు. మేము పన్నులక్రింద నిచ్చుదానిలో సగము దేశములోనుండి వెళ్ళి జనుల కే రూపమునను వచ్చుటలేదు. నేటికాలమున భూమండలమున నేదేశ మీ విధమున నష్ట మనుభవించుటలేదు. ఇటువంటి నష్టము ప్రపంచములో నే దేశము సహింపలేదు. ఇట్లు నష్టపడుచున్న దేశమున దారిద్ర్యముండక, కాటకములుండక మఱేమి యుండును? ప్రాచీనకాలమందు రోమురాజ్యము గాలుదేశమును, సిజల్పదేశమును, సిసిలీద్వీపమును, పాలెస్టయిను దేశమును దోచుకొని వాటిని దరిద్రదేశములుచేసి తాను బాగుపడెనని మీరు నిందించుచున్నారు. ఆమెరికా ఖండమును, హాలండుదేశమును దోచుకొని తాను భాగ్యవంతురాలైనదని స్పెయినుదేశమును మీరధిక్షేపించుచున్నారు. ఇంగ్లండు హిందూదేశములో నటువంటి పద్ధతులే యవలంబించినమాట తాను తెలిసికొనలేకున్నది. హిందూదేశమును గొప్పకరువులు కునికిపట్లుగా, దారిద్ర్యమునకు ఒన్నభూమిగా చేయుటయే గాని యీ విధమైన ధనసంపాదనమువల్ల రో మెంత చాగుపడినదో ఇంగ్లాండు నంతే బాగుపడును. స్పెయిన్ సొంత మంగడంకు రచ్చినదో మీ దేశమంత ముందరకువచ్చును. నా యభిప్రాయము నేను దాచక చెప్పినందుకు నన్ను క్షమింపవలెను కాని యీ విషయమును మీరు మేము కూడి గట్టుగా నాలోచించవలసిన విషయమే."

"మీరు నా యభిప్రాయములను న్యాయముగా జెప్పినారు. అందుకు మిమ్ము నేను మెచ్చుకొనుచున్నాను. నేను మీతో నేకీభవింపజాలను. కాని కొన్ని విషయములలో మీ వాదమే సరియైయున్నదని చెప్పుచున్నాను. నా మట్టుకు నే నెప్పుడును మితివ్యయమే చేయవలయునని చెప్పుచుందును. ఎటోటి హిందూదేశమునుండి ధన మావిధముగా బోవుట మా కిష్టములేదు. కని ప్రమత్తేచ్ఛ పోరాదు చూచుకొనవలెను. కాని నాతీసు

ప్రభువు బంగాళాదేశమునందు శాశ్వతవ్యవస్థ చేసినప్పుడు తేజచందుఁ డుండినాడని యతని కాలపు సంగతులు పనివిహారుడు చెప్పుచుండెను. ఆది యేమో వింద ము."

"ఔనండి! కాని యింక నేను చెప్పవలసినది విస్తారము లేదు. 1832 సంవత్సర మందు తేజచందుడు మృతినొందెను. అప్పు డొకదొంగవారసుడు బయలుదేఱెను. అతఁ డొక గొప్పవ్యాజ్యము తెచ్చెను. అది దేశమున గొప్ప సంక్షోభము కలిగించెను. కాని యాదొంగవారసులు చివర కోడిపోయిరి. దత్తపుత్రుఁ డైన మహాతిబుచందుఁడు వెలిచెను గొప్ప సంస్థానమునకు గొప్పప్రభువై యతఁడు వ్యవహార మెంతచక్కగాఁ జేసెనో, 1855 సంవత్సరమందు బయలుదేఱిన సంతలుజాతివారిపితూర్‌లో గవర్న్మెంటు వారి కతఁ డెట్టిరాజభక్తితో సాయము చేసెనో, 1857 సంవత్సరమందు జరిగిన శిపాయి పితూర్‌లో నతఁ డేరీతి గవర్న్మెంటువారి పక్షము వహించి తోడుపడెనో, యెట్ట కేలకు 1894 సంవత్సరమందు గవర్న్మెంటువారు రాజప్రతినిధిగారి శాసననిర్మాణసభలో సభ్యుఁడుగా నేర్పరిచి యతని నెట్లు గౌరవించిరో మీ కందఱికి దెలిసిన విషయమే. సుప్రసిద్ధమై దీర్ఘమైన యాతనిజీవనము ముగిసిన తరువాత నిప్పటిరాజు సింహాసన మెక్కెను అతనిసద్గుణము లేమియు నితనివద్ద లేవు కదా! ఇతఁ డేలినదేశ్వల్పకాలము. సంస్థానము పాడుచేసెను. అధికారము దుర్వినియోగము చేసెను. అప్పుడు మిక్కిలి చిన్నతివయందే తన దురాచారములకు బలియై మంచిమొక్క మరణమునకు సిద్ధముగా నున్నాడు."

"పనివిహారీ! ఇది నిజముగా విచారకరమే! నాకు మిక్కిలిదుఃఖముగా నున్నది. బంగాళాదేశపు జమీందారు లందఱు మహాతిబుచందువలె బుద్ధిమంతులై తమ తమ సంస్థానములను బాగుచేసికొని మంచివారై యుండవలయు నని బ్రిటిషు గవర్న్మెంటు వారు కోరుచున్నారు. ఇప్పుడు పెంచుకొనబడు యిన్నిపిల్లలకు క్రమమైన విద్యాభ్యాసము కలిగి చిన్నతివయందే జోడిపోకుండ కట్టుదిట్టముగ నుండవలె నని కోరుచున్నాము. ఎవరని పెంచుకోదలచుకొన్నారో మీరేమైన జాడకట్టఁగలరా?"

ప్రశాంతి మనస్కుఁడైన యాక్కి ముని సుందరిముఖమును బట్టి యతని యభిప్రాయములకు సాధ్యము కాదు. అతఁ డిట్లు బదులు చెప్పెను. "ఆది చిన్న రాజకొక్క చూడుము. నీవది నమ్మవు. లేనా రాజు కొడుకు మాటలు మీరే వినుము.

ఆమె తనయిష్ట ప్రకారము చేయునట్టి స్వభావము కలది. అత్తగారిమాట కోడలు మన్నించును."

"రాజుత్ల్లో మంచిపిల్లవాని చేరి తీసికొని వచ్చినా?"

"ఆయ్యా! తీసికొనివచ్చు మని నమ్మకము కలగు. ఆమె మంచిమాన్సు కలది. చనిపోయిన మహాతల్లిచొంగనకుఁ బిగినభార్య. ఆమె వస్నుఁజేస్నె నాటనుండి యెఱుఁగును. అప్పుడీరాజకుటుంబమే నన్ను బోషించినది. ఆమె నన్నెప్పుడు మిక్కిలిదయతో వాదరించుచు వచ్చినది. కాలక్రమమున నామెకు నామీద గలగౌరవము తగ్గిపోయినను నే నామెయెడ ధర్మము తప్పికార్యము చేసిన పాపమునఁబోను. ఆమె యెడ గౌరవ విహీన మైనమాట నానోట నెన్నఁడు వెడలదు."

"పవనిహోర్! నీవంటివాని యొద్దనుండి తిర్వ్యతీకమైన కార్యము వచ్చు నని మేమనుకొంగుమా. కాని ముఖ్యాంశము విచారణచేయుదము. మీపిల్లవాడు మిక్కిలి చక్కనివాడు కదా? పద్మావతులో నతఁడు పంచరికంటె తెల్తవిగలవాడు చుఱుకైన వాఁడు. ఇప్పటిరాజు గారిని మీరును ఎఱుఁగుదురు కదా? రాణికి మీపిల్లవాఁడీఁద నభిమాన మయ్యు, నతనిచే పొందికొనునని యు వానికి గలదు. అదినిజమైన పక్షమున మీరే యతనిఁదీ జరుపు చెప్పించి విద్యాబుద్ధులు నేరుపవచ్చును. కాలక్రమమున నతఁడు బాగుపడి మహాగబుచందంతివాఁడై ప్రసిద్ధిఁ గాంచును. నేనూహించిన దానిలో నసంభవ మేమైన నున్నదా?" అని కిమీషరుదృష్టి యతనిమోదనిలిపెను. కాని పవనిహారుని మొగము మానుపటివలెనే దుర్భేద్యమై తలంపులను వెలిబుచ్చలేదు.

"రాజుగారిత్ల్లో వానికుమారునిపై నభిమానము నిలుపు నని నే ననుకొనను. చిన్న రాణీ వానికుమారునిఁ జేరుచుకొన నిశ్చయించు నేని రాజుగారిత్ల్లో పెంపు చెల్లగూడ దని కోర్టులలో దిగి పోరాడవచ్చును"

"ధనప్రయోగముచేత మార్గము సుగమము కాదా? రాజుగారికుమందలికొల్లు గొమ్ముతో నిండియున్న వాఁడు. రాజుగారిత్ల్లో కభిమానము గల బాలకులెవరైన నున్న పక్షమున వారికిఁ గావలసినధనమా మీ యిచ్చివేసి మీ కుమారుని దత్తత కంగీకరించిన బాగుండును."

"రాజుగారిత్ల్లో యిన్నతీమనస్కులు. అట్టి ధనము పాడిపూలోఁగాఁజూచును. కొన్నిసంవత్సరములు నా [illegible] నేనినను ఆమె దానిని గడ్డిపఱకుగా జూచి

యేతిమ్మునకో, యేబంధువునకో యిచ్చివేయుదును. ఆమె క్షేమవతి. సుఖజీవనురాలు. ఆమెకు సొమ్మక్కఱలేదు. ధన మామెకాశను గలిగింపదేరు.''

ఆసంభాషణము మఱియొకగంటసేపు జరిగెను. కాని యిదిమిద్దమని కార్యనిశ్చయము కాలేదు. చిన్నరాణి యెవరిని దెచ్చుకొనునో యని పద్మనాభుడువాసు లంచలు మిక్కిలియాత్రసుతో గనిపెట్టియుండిరి. దత్తకుమారుని యాలనలంకరించుకొన్న గుణాగుణములు, భోగ్యాభోగ్యములు చాటుగనులలోను, లాయకుల కిచ్చేరులలోను చర్చింపబడజొచ్చెను. ఇట్టి తలంపులలో బట్టణమంతయు రెండుభాగము లయ్యెను. చిన్నరాణి చేయబోవు కార్యనిశ్చయము నెల్లవారు మిక్కిలి యాత్రతో నిరీక్షించుచుండిరి.

కమీషనరుగూడ నామె చేయు కార్యనిశ్చయమున కెదురుచూచు చుండెను. ఆసాయంకాలము వసవిహారుడును, సత్యచరణుడును సెలవుతీసికొని పోవుచున్న డిట్లనియె. ''ఆమె యెవరిని దెచ్చుకొన్నను సరే, ఆ దత్తపుత్రుడు తన కృత్యములను జాగ్రత్తగా సెఱవేయుటకు గావలసిన విద్యాబుద్ధులు జాగ్రత్తగా నేర్పించెదము. యుక్తవయస్కుడగువఱకు నా బాలకుని సంస్థానము బ్రిటిషు గవర్నమెంటువారు చక్కబెట్టుచుందురు. గొప్ప మహారాజులకు గావలసిన విద్య, బుద్ధి, కార్యాపక్తి మొదలగునవి యలవఱచుటకే ప్రయత్నములు కావలెనో యా ప్రయత్నములు లన్నియు దొరతనమువారు తప్పక చేసి బాలకుని బాగుచేయుదురు.''

ఇరువదిఏడవ ప్రకరణము

సాయంకాలపు విందు.

కమీషనరుదగ్గఱ సెలవుపుచ్చుకొని వసవిహారుడు జగత్కిశోరరాయుల గృహమువకు గుఱ్ఱపుబండిమీద వెళ్లెను. కిశోరరాయులు వసవిహారుని, మఱియొండఱు మిత్రులను సాయంకాలమునకు జిన్న విందునకు పిలిచెను. జగత్కిశోరరాయులు జగన్మోహనశ్రీముఖి నుండివచ్చెను. ఆతని దేహస్థితి చక్కబడుటకై వైద్యులు క్రొత్తమనుష్యుఁడవలె నుండెను. మునుపటికంటె శరీరమునకు బలమువచ్చెను బలమే కాక సుఖచుతినమకూడి వచ్చియుండెను. ఆతని మేనత్తలు, తిమ్మలు, మఱి యితరబంధువు లనేకులు నిశాలక్ష్మి వాని

వైద్యుకన్యకామణినంగ నిపసించుచుండిరి. కాని జగత్కిశోరరాయలు మాత్రము పట్టణ మంతు మిక్కిలి తెరపిగా నున్నచోట భార్యాసమేతుఁడై తోటలో నొకయింటఁ గాపు రము సేయుచుండెను. రాణిగంజిలో నున్న యతినివైద్యుఁ డా విధముగాఁ జేయవలసిన దని యుపదేశము చేయుటచే నతఁడా హితోపదేశము ననుసరించుట నుంచిదని తలంచెను.

జగత్కిశోరుని యొక్కయు, భార్యయొక్కయు, బంధువులలో నొక గొప్ప మనస్పర్ధ కలిగెను. అతఁడు రోగపీడితుఁడైన దినములలో భార్య చూపినశ్రద్ధకు, జాగ్రత్తకు నిద్రాహారములు లేక చేసిన సేవకు నతఁడు కరుఁడయ్యెను. ఆతని మనస్సు కఠిన మాయెను. అందుచే నతఁడు మహాపతివ్రతయై పరమభక్తురాలైన భార్యయెడ మునుపటి కంటె నధికానురాగమూఁజూపి యొక్కపదములు నిలవాఁడై యుండెను. తాను జబ్బుపడి నప్పుడు తనమిత్తఁ జెంపట్టికప్పుడు పాలు కాచి గిన్నెలోబోసి యిచ్చుచు, దనకు నిద్ర పచ్చువఱకు మెల్లగ నేదో చల్లనిమాటలుచెప్పి లాలించుచు, తఱువాతి పాదము లొత్తుచు రాత్రి ప్రొద్దుపోవువఱకుఁ దనసంరక్షణమే యామె చేయుచుండుట యతిరు కనిపెట్టి చూచెను. తనకు మెలకువవచ్చి చూచినప్పు డామె తనపక్కనే కూర్చుండి తనకు నిదర పట్టినదో లేదో యని యామె యాతురపడుచుండుట నతఁ డిర్వొన్నారులు చూచెను. దాదాపుగా రాత్రి యంతయు మేలుకొని నాలవజామున జీఱుకొంగుఁ బఱచుకొని తన పాదములయొద్ద బండుకొనుటయు నతఁడు స్వయముగఁ జూచెను. తెల్లవారఁగానే యామె స్వస్నాక్ష్యము జూచుకొనక తన పథ్యపానములు చేయుచు, తన సౌఖ్యముల నిమిత్తము పాటుపడుచు నుండుటయు నతనికి స్వానుభవమైన విషయమే. అవి యున్నియు జూచిన పిదప మగని కాయిల్లాలిమీఁద నతిశయప్రేమ పొడమెను. అట్టి భక్తిగల భార్య మీఁద ననురాగము గలుగుట యాశ్చర్యమా !

భార్యాభర్తలిద్దఱు ప్రత్యేకముగా గాపురము సేయుచున్న యింటికి రమారమి యిరువది సంవత్సరములు వయస్సుగల యా బాలికి యజమానురాలై యిల్లు దిద్దుకొను చుండెను. అతఁడామెను తెలుముగాఁగలిసికొని తనవ్యవహారములలో వామె యాలోచన మడుగుచు శీతకాలమువరకాతఁడు పొద్దుపోవుఱకు నుద్యోగములైన యామెపలుకులువిని యాఁదరించుచుండెను. ఒకరి సంగతి యొకరికి దినములలో మిక్కిలి బాగుగాఁ దెలిసెను. కలసిన వారి హృదయములు కలిసిపోయెను. వివాహమైన తరువాతఁ జిన్న పెండ్లి

తూతురు వివాహోత్సవము కలిగి యుక్తవయస్కురాలై సంపూర్ణయువతియై గృహస్థుజ మానురాలైనప్పుడు హిందూదేశములో నీ నిధముగా భార్యాభర్తల కర్తవ్యానురాగము గలుగుచుండును. మొదట భార్యయై కాపురమునకు వచ్చి పతిభక్తి మొదలైన యుత్తమలక్షణములు చేర్చుకొని యువతియైన పిదప లలితమైన యనురాగమును జూపును. అట్లుగయించిన యనురాగము యావజ్జీవము నిలుచును. లేతప్రాయమున చేర్చికొన్న పతిభక్తి భార్య జన్మమధ్యమున చెక్కుచెదరు మరువగు. భర్తయు బాలికయై మొదటఁ దనవద్దకువచ్చి తన బిగియారకౌగిలిఁ బడఁగా, తన శిక్షలో జెలిగి విలాసవంతురాలై, యనురాగవతియై యువతీగర్వమైన యా భార్యను జన్మాంతమువరకు గాఢానురాగముతోఁ జూచును.

ఆ సాయంకాలమున జగత్కిశోరరాయలు కచేరీచావడిలోఁ దానుపిలిచిన పెద్ద మనుష్యుల సెలవొక్కని ఎన్నాళించుచుండగా సుఖముగా జగన్నాథయాత్ర చేసివచ్చి వందుకు ఓహూకరింపఁబడిన యువకులతో గలసి కాళీయింటిలోపల మున్సిటలాడు చుండెను ఆధికారములోను, పలుకుబడిలోను క్రమక్రమముగా వృద్ధికొనుచున్న వన వివాహుని జగత్కిశోరుడు హృదయపూర్వకముగ సన్మానించి యాదరించెను. ఆతనికే కాదు తన యాహ్వానమంగీకరించి యొక్కరొక్కరుగా వచ్చిన మిత్రులనందఱ యథోచితముగ సత్కరించి గౌరవించెను.

కిశోరరాయలు హృదయపూర్వకముగా సల్లాపములు చేయుచు వివివాహునితో యొకమూల గూర్చుండెను. అప్పుడు బహుదీపములతో వెలయుచున్న యా విశాల మందిరమున వీణానాదము, గాత్రగానము వ్యాపించెను. వనవివాహునకు లాలాసాహేబని రెండవపేరు కలదు. మిత్రులాపేరుతోఁ దఱచుగాఁ బిలుచుచుందురు. "లాలాసాహెబు! నిన్ను మరల జూచెడిభాగ్యము నాకుఁ గలిగినందుకు మిక్కిలి సంతోషించుచున్నాను. నేను వర్ధమానపట్టణము విడిచివెళ్ళినప్పుడు మరల బ్రతికివత్తునని తలంపలేదు."

"జగత్కిశోర! నిన్నిటువంటి మంచిదశలో జూడగలిగినందులకు సంతోషము కొంతది నీ కింకను నలువదియేండ్లయిన నిండలేదు. నీ కింక వచ్చే సంవత్సరములు సుఖముగా జీవింపవలెనని మేము గోరుచున్నాము. ప్రయాణము, స్థలమార్పు నీ కెంతో మేలు చేసినది. నీవు మునుపటికంటె బహుచువాడవులాగున గనబడుచున్నావు."

"బ్రౌను ! లాలాసాహేబూ ! ఈ ప్రయాణము నాకెంతో మేలుచేసినది. ఇల్లు విడిచి వెళ్ళుట కెన్నడిష్టపడని జనులకు మనకు బ్రాహ్మీముహూర్తులు తీర్థయాత్రలు విధించి నప్పుడు కేవలము మతసంబంధమైన కర్మలు చేయించుటయే వారి యుద్దేశ్యముకాదు. అంతకంటె నధికమైన యుద్దేశము లేవో యుండితీరవలయును. తీర్థయాత్ర యనగా స్థలము మార్పు, ప్రయాణము, నూతనప్రదేశ సందర్శనము. తీర్థయాత్ర మన దేహస్థితిం జక్కజేయును. జీవితకాలము వృద్ధియగును."

"బ్రౌను ! అది నిజమే. కాని పూజ్యురాలయిన మీతల్లి పూరీక్షేత్రములోనే యుండిపోవుటకు నిశ్చయించుకొన్నదట !"

"బ్రౌను. ఆమె లేనివేళ ప్రతిదినము మాకుఁ గనబడుచున్నది. కాని యామె చరమకాలమును బ్రశాంతముగా గొడవలు లేకుండ గడుపుటయే మంచిది. ఎందుచేత వనఁగా మా కసారమువంటి గొప్పసంసారము చక్కఁజెట్టుటచేత నామె దేహస్థితి యిదివఁకే చెడిపోయినది. ఆమె పూరీక్షేత్రములో నెక్కువకాలము బ్రతుకును. ఎక్కువ సౌఖ్యముగ నుండును. ఆమె కీమను మెప్పటికప్పటికి నాకుఁ దెలియుచున్నది."

"బ్రౌనది యాలాగే ! మీ యాబిడకూడ నీ తీర్థయాత్రాసుఖము సంపూర్ణముగా ననుభవించిన దటకాదా ? ఆబిడ యెవరినో యడవివాండ్ర కన్యను వెంటదీసికొని వచ్చినది. దాని నెక్కడనుండి పట్టితెచ్చినది ? ఆది బారివాండ్ర పిల్లకాదా ? దాని మొగము చక్కగా నున్నది. గొప్పయింటి హిందువుని మొగమువలె నున్నది. మీ యా బిడయొద్ద పనికత్తెగా నుండుటకు నటీ యే జాతిలోనుండియు నిటువంటిపిల్ల దొఱకదని నేను నిశ్చయముగాఁ జెప్పఁగలను."

"బ్రౌను ! ఆ కుట్టది బారివాండ్రపిల్ల. నాభార్య బంతురాసుండి తీసికొని వచ్చినది. దానికొక పెద్దకథ యున్నది. దానిని మగఁడు విడిచిపెట్టినందన దిక్కులేక యున్నది ఆ మోట మగనిని వెదకికొనుటకది యిక్కడికి వచ్చినది."

"నిజమనుగానే ? ఎవఁడా మూర్ఖుడు? ఇటువంటి చక్కని గొల్లచిన్నదానిని వదలిపెట్టి దేశములవెంటఁ దిరుగుచున్న యీ నిర్భాగ్యుఁ డెవఁడు?"

"లాలాసాహేబూ ! ఆదే నీతో నేను సరిగాఁ జెప్పఁదలయుకొన్న సంగతి. మేము వానిని కనుగొన్నాము. వానిపేరు మధుబాగి. ఆతఁడొక తోటవాఁడు. వాఁడే యీ

విశ్వాసఘాతకుడు. ఆ గులాము తన భార్యను తిరిగి చేపట్టునట్లు మీ యావచ్ఛక్తి వినియోగించి చేయవలెను."

"మనము యావచ్ఛక్తి వినియోగింపనక్కఱలేదు. వాడు తన భార్యను గలసి కొన్న పక్షమున మిక్కిలి యదృష్టవంతుఁడె. తా నింటియొద్ద విడిచిపెట్టివచ్చిన చిన్న పెండ్లామును మరలఁ దీసికొనివచ్చుటకు బంధూరా వెళ్ళవలెనని పలుమాఱఁడు నాతోఁ జెప్పుచువచ్చెను. అది నాకిప్పుడు జ్ఞప్తికి వచ్చినది. ఈ యడవి మనుష్యులసంగతి నీవెఱుఁగవా? వీరిది దేశద్రిమ్మరులు. వాండ్రకు మూరమానసున్న పెండ్లముకంటె దగ్గఱమనున్న సారాగిడ్డంగి మిక్కిలి ప్రియమైనది."

"ఆ విషయములోఁగూడ మేము పెండ్లికూతునకు మాట యిచ్చినాము. వానిని మనము కనిపెట్టి యుండవలెను. పోషింపవలసిన భార్యయుండఁగా వాఁడు తెచ్చిన సొమ్మంతయు పాడుచేయఁదలఁచుకొన్న పక్షమున మనము మాకుండఁ గూడదు."

"ఆపని మన మాపడుచుపెండ్లామునకే యప్పగింపఁబచ్చును. కొందఱు యువతుల ముఖారవిందములు మధురిలావణ్య సమేతములై యుండినను మనస్సులు దృఢములై యుందును. కొందఱు పడఁతుల చేతులు నవపల్లవకోమలములై యుండినను బండితేనము నకుఁ బేయువడి కొఱగానిమోటమగలను నినుపదుడ్డుతోఁ గొట్టినట్లడఁచి వంగఁదీసి గడగడ పడంకఁజేయును. ఏట్టకేల కాబాడ్డములు దయ దలంచి రక్షింపుమని భార్యలపాదాక్రాంతులగుదురు. ఈపడుచువారి పడంతి తన యింటికి యజమానురాలై కొలఁదికాలములో తనమాట చెల్లించుకొనఁబోయిన యెడల నాపేరు మాఱు పేరు పెట్టుకొనెదను. వెనుకటి మనలను బట్టి నేను గుణములను చెప్పగలనని నాకుఁ బేరు కలదు. ఆపేరు నేటితోఁ బోవలసినదే. తప్పిపోయిన మగనిని బట్టుకొనుట కాకట్టడి కాళ్ళిచ్చుకొనుచు బంధూరానుండి వచ్చి మగఁడు చేయి చిక్కిన తరువాత వానిచెల్లు లొగఁదీయవలెనో తెలియకుండునా? మధుబారి యీసారి సారాగిడ్డంగిలో కనబడెనా ఏపండెయుఁబోయు మన్న నాసండేము చేయుదును."

"లాలాసాహేబూ! రాజుగారి దివాణములో నామిత్రుఁడైన హేమచంద్రుని ప్రయోగ మిచ్చినవంతులకు నాకు మిక్కిలి సంతోషముగా నున్నది. అతఁడు మర్యాద గలవాఁడు. తిరిగివాఁడు, కాని గడిమంతెలోకి వచ్చి గొడవలలోఁ బ్రవేశించునట్టి స్వభావము కలవాఁడు కాఁడు. ఐదాఱుమాసములు కలకత్తా నగరమున నుండియుఁ దిగినపని

సంపాదించుకొన లేకపోయినాడు. మీ రతనిని నమ్మి యుద్యోగమిచ్చి సహాయము చేసినారు. హేముఁడు మీవిశ్వాసమునకుఁ బాత్రుఁడు. ఆతనిని నేను చక్కగా నెఱుఁగుదును."

"జగత్కిశోర! ఇటువంటి పెద్దమనుష్యుని నాకు సిఫారసు చేసినందుకు నేనే మీయెడలఁ గృతజ్ఞుఁడనై యుండవలెను. సంస్థానములో నేను కొంతకాలమునుండి పని చేయుచున్నాను. మనుష్యుల తెలిసితేటలు కనిపెట్టుటలో నాకుఁ గొంతప్రజ్ఞ కలదు. ఈహేమచంద్రునికంటె మంచివానిని నే నిదివఱ కెన్నఁడైన దివాణములో నుద్యోగము నకుఁ దీసికొని వచ్చితినో లేదో సందేహమే ఇంత యొందుకు? ఆదివఱ కాపరిగణా యంతయు మిక్కిలి యల్లరిగా నుండినది. ఇతని నిక్కడకుఁ బంపినతరువాతి మునుపటి యల్లరి యడఁగి ప్రశాంతముగా నున్నది. దివాణపు మొహరుచేసిన వ్రాత కాగితములు మీఁదకంటె హేమచంద్రుని నోటిమాటమీఁద రయితులకు విశ్వాస మెక్కువగానున్నది. సంస్థానములలో జఱిగెడు గడబిడ లన్నిటికి సంస్థానాధిపతులు వారిచేతఁ బంపఁబడిన యుద్యోగస్తులు ముఖ్యకారణ మని నాయభిప్రాయము. హిందూదేశపు రైతులకంటె మెత్తని కృషీవలులు, రాజభక్తి గలకృషీవలులు ప్రపంచమందు మఱెక్కడను లేరు. కాని వారిని మనము ధర్మము తెప్పకుండ దయతోఁ జూచినంతకాలమే యట్లుందురు."

"మీ రెంతపరీక్షించినను ఈ క్రొత్తయుద్యోగస్థునికంటె జాలిగుండె గలవాఁడు, న్యాయదృష్టి గలవాఁడు, మఱియొకఁడు కనఁబడఁడు. తొల్లుకారు గ్రామములో నితని యిల్లు కోర్టులె నుండుఁ. రైతులలో నమ్మవివాద లన్నిటి నితఁడు పరిష్కరించును. ఆపరిగణాలోనున్న 'జనులెక్కిడన' కొందఱుతప్ప సాధారణముగ వ్యాజ్యములు వేసికొని కోర్టుకెక్కరు. హేమునిభార్యనుగూడ నే నెఱుఁగుదును. ఆ చుట్టుప్రక్కల ఆ మాత్రిపు తెల్లవైనది, సాధువైనది మఱియొకతె లేదు తెల్లవిమాలిన రైతులు సరిహద్దును గుఱించియో, బీడుసేలను గుఱించియో వివాదపడు చున్నప్పుడు హేమని భార్య రైతులభార్యలను బిలిపించి వాండ్రతో మాటలాడి తానే యావ్యవహారము కొంత వఱకుఁ బరిష్కరించును. వెంటనే వివాద మడఁగిపోవును. ఆతెల్లవిమాలిన మొద్దులు మగ వాఁడు తిగిన కారణము లేకపో రాడు చున్నామని తెలిసికొని యిండ్లకుఁబోదురు."

"నిజముగ వారి దనుకూలదాంపత్యము. పర్గణాసంస్థానపు టుద్యోగస్థుల విశ్వాసమునకుఁ బాత్రమైన వారు చిఱుకాలము సుఖింపలేరయిరి. హేమునకు [illegible] తిలఁటి

వప్పుడు నీభావమటుంది శరచ్చంద్రునిమాట నాకు జ్ఞప్తికివచ్చును. అతఁడు హేమని మిత్రుఁడు. అతనిమాట యేమి చేసినావు ?"

"అతఁడు మాతో జగన్నాథము వచ్చినాఁడే. మమ్ము బాలతూరులో గలసి కొన్ని యుక్తిశిక్షలు సామంతరాజు వానిమీద మిక్కిలి ప్రీతిగలిగి తన సంస్థానములో బనియిచ్చి దగ్గఱ నిలుపుకొన్నాఁడు. అతఁడు చాకచక్యముగల పనులు చాలతెలివులు చూచుటలోను, క్రొత్తపనులు పట్టుదలతో జేయుటలోను మావాని కిష్టులాషమెండు. ఈస్వల్పకాలములోనే మావాఁడొక్కో దురాచారములను దొలగించి యాసంస్థాన మెంతోవృద్ధి చేసినాఁడని చెప్పుకొను చున్నారు. అతఁడు సంస్థానములో నున్న ప్రతికొండమీది కెక్కును. ప్రతిచెరియలోను దిగి చూచును. అడవులలోను నిర్జనములై భయంకరము లైన కొండకనుమలలోను దిరుగుటన్న నతనికెంతోసంతోషము. సంస్థానములో నున్న వేటకాఁడు కానీ, సగము మృగప్రాయు డగుకొండదొర కాని యెవఁడైనను సరే అతఁడు తన స్నేహితుఁడే యని భావింపనివాఁడు, అతఁడు తన మిత్రుఁడని విశ్వసింపనివాఁడు, సత్పురిపాలకుఁడని యతనిని గౌరవింపనివాఁడు నిశ్చయముగ లేఁడు."

"సరే! ఇది యంతియు శరచ్చంద్రుఁడు పంచివాఁడని చాటుచున్నది. జనుల జవయాత్రిలో క్రొత్తపుంతలు ద్రొక్కింప సామర్థ్యము గలవాఁడు, ముచినపెత గలవాఁడు, చాకచక్యము గలవాఁడు మనకుఁ గావలయును. కాని జగత్తిక్కోట! మీవాఁడు స్వగృహము విడిచి, మిత్రులను బాసి, యత్యంతప్రేమ గల తనసోదరిని విడిచిపెట్టి నిదేశములో నుండుటకు వనిభూములలోను పర్వతప్రాంతములలోను నివసింపఁబలయు నను సభిలాషయే కారణమా? లోకములోనున్న వానికి నిజమైనపక్షపాత మిచ్చి ప్రోత్సాహము నకు బలిపే మూలకారణము. బలపు సహాయము కాక భిన్నమగుటచే నతఁడు దేశియులపాలై పోయినాఁడని నిశ్చయించితిని."

"ఛీఛ్ ! లాలాసాహేబూ ! ఆని నిచ్చెరు పడినదా ? నీ [illegible] లేలాగున తెలియుచున్నవో, నీ వోతిగా జ్ఞాపకముంచుకొంటినో అని నేనాశ్చర్య పడుచుండును."

"మిత్రుఁడా ! నా యునికి ఎప్పటి కిప్పుడే యపాయములతోఁ గూడినదని నీ వెఱుఁగుదువు. నన్నుఁజూచి చిరునవ్వులు నవ్వువారిలోను, నాయొద్దనే కొలువుసేయు

వాటిలోను నేను జేపుదయమున చెడిపోయినను సంతోషించు వారనేకులు కలరు. కాబట్టి నేనెల్లప్పుడు నా కన్నులు తెఱచి చూచుచుండవలెను. నాచెవులు దోరఁబెట్టి యెల్లమాటలు వినుచుండవలెను. మీకుఁ దెలియని దారులనుండి నాకెన్నో సమాచారములు చిత్రకథలు ప్రతిదినము తెలియుచుండును."

"ఆలాగుండవలసినదే! మా బావమఱఁదిమాట చెప్పెద వినుము. ఆతఁడు కలకత్తాలో నొక చిన్నదానిని వలచినమాట నిజము. ఆ చిన్నది హేమునిమఱఁదలు. కాని యది వితంతువు. వితంతువు మరల వివాహము చేసికొనుట పురములో తప్పుగదా?"

"మనవాఁడు హిందూ వితంతువులు పునర్వివాహములు చేసికొనుట లేదా? మన వేదశాస్త్రములట్టి వివాహముల నొప్పుకొనుచున్నవని గొప్పగొప్ప పండితులు చెప్పుచున్నారు. ఆ ధర్మశాస్త్రముల యొప్పుదలనుబట్టియె బాలవితంతువుల తలిదండ్రులు కొన్ని వివాహములు చేసినారు. శరచ్చంద్రుఁడు గట్టిగా వివాహము చేసికోఁదలఁచుకొన్న పక్షమున నతనిదారినతని నెందుకు పదలివేయఁగూడదు? మనోరథసిద్ధి భంగమైన కారణముచేత నెంతో యక్కటికము పచ్చినట్టి కష్టవాఁడు తన బ్రతుకంతయు పాడుచేసికొని చెడిపోవు చుండఁగాఁ జూచుట న్యాయమా? ఆది యెంతో విచారకరము."

"లాలాసాహేబూ! నీవు సంఘసంస్కర్తవలె మాటాడుచున్నావే?"

"జగత్కిశోర! అట్లు కాదు. నేను లోకవ్యవహారమెఱిఁగిన మనుష్యుఁడుపలె మాటాడు చున్నాను. మన వేదశాస్త్రములంటే నాకుఁగల గౌరవముకంటె పుటీ యెవ్వరి కెక్కువలేదు. ఆ శాస్త్రములు మనలను వడిపించుట కేర్పడినవి కాని మనకు సంకెళ్ళు వేయుట కేర్పడలేదు. ప్రపంచమంతయు ముందుకుఁ గదలుచున్న యీ కాలమున మనముగూడ ముందంజ వేయవలదా? జగత్కిశోర! నామాట నమ్ము. మనకు వ్యతిరేకముగా నెందఱున్ని చెప్పినను జెప్పనీ. హింసువులము, కార్యవాగులము, కావలసిన కార్యము చల్లఁగాజేసికొని పోదుము. మనము సోమరులముకాము కాని మెల్లమెల్లగాను జాగ్రత్తగాను సభివృద్ధిఁ జెందుచున్నాము. రామమోహనరాయల నాటనుండి కాలాను సారముగా మనవలెఁ దమ యాచారవ్యవహారములను మార్చి చక్కఁజేసికొన సాహసించిన జాతివారు ప్రపంచమున మఱియొకరుండుట యరిది. మన మభివృద్ధిచెందుచున్న పూర్వాచార పరాయణులము. ఈ రెండును పరస్పర విరుద్ధములైనమాటలని నీ వనుకొనవచ్చును. నాకీ [illegible] గాను."

"లాలాసాహేబూ ! నీవు చెప్పినదంతయు నిజమే, కాని యెవరియభిప్రాయములను మనము మిక్కిలి గౌరవించుచుందుమో యట్టిపెద్దలపేరు లిప్పటికిని వితంతు వివాహము పేరుచెప్పిన సెంటిమాత్ర మొప్పుకొనరు."

"శరచ్చంద్రుడు డాపిల్లను వివాహమాడుట కెపరొప్పుకొనలేదు? మొత్తిల్లిష్టము లేదా యేమిటి ?"

"కాదు కాదు. ఆమె కీలోకవ్యవహారసంబంధమేలేదు. ఆమె మనస్సు, హృదయము జగన్నాధస్వామి పూజమీదను, పూర్తిక్షేత్రము మీదను నిలిచి యున్నది."

"అట్లయిన శరచ్చంద్రునితల్లికే యిష్టములేదా యేమిటి ?"

"ఔను ! మా యత్తగారే కాశికుండిపచ్చి ఈ వివాహము చెడగొట్టినది. కాని తనమూలమున కుమారునకుఁ గలిగినబాధ క్రమక్రమముగా నామె తెలిసికొని తల్లిప్రాణ మగుటచేత జాలిపడి విచారించి, పుణ్యాత్ములైన పెద్దలతో నాలోచించి యీవివాహము వెంటనే జరిగించవలసిన దనియు, జరిగినతరువాత కొడుకును కోడలును దన యాశీర్వా దము బడయుటకు వారణాశీకిఁ బంపవలసినదనియు, మమ్మాజ్ఞాపించినది. వర్తమాన మంపి యామె కలకత్తావిడిచి కాశికి వెళ్ళిపోయినది."

"అట్లయిన వివాహమున కాటంక మేమున్నది ? తముఁడు వితంతువివాహము చేసి కొనుట మీయాఁడవాండ్ర కిష్టములేదా యేమిటి ? సోదరుఁడు భిన్నమనోరథుఁడై చెడి పోయి యాపజ్జీవము కష్టపడునట్లు నీయాబిడ కోరినపక్షమున వాఁడు నిక్కువముగా నాలోచింపలేని దని నే వినుకొనవలసి వచ్చును "

"నాభార్యకు వేఱొయభిప్రాయములేదు. తల్లి యభిప్రాయమే యామె యభి ప్రాయము మాయాబిడ పరమసాధువు మెత్తనిస్వభావము గలదియైనను సోదరుని సుఖమునమి త్తమై యెంతదక్కైన వొడిగట్టఁదలఁచుకొన్నది. కాని నాకే ధైర్యములేదు. నేను సందేహించుచున్నాను.

"ఛ ! ఏమిమాటయ్యా ఆది. మగవాఁడవైనందుకు ధైర్యముఁ జూపుము. ఆఁడ వాండ్రకే వెరపిచ్చిపిచ్చి భీయములు సికుండెదరునా ? ఆధియునుఁ బాఱిపోలుము. నేను శరచ్చంద్రుని జూచినాను. మనుష్యులస్వభావములను జూడ గట్టులలో నేను కొంత

వటకు గట్టివాడను. ఆలోడు గొప్పచేసిసేకుడు. మహాకార్యములను జేయ సమర్థుడు. అట్టివాడును చిన్నతనమంచు భిన్నమనోరథుడై కాలము పాడుచేయఁ గూడదు. జగత్కిశోర! నీవు దీనిఁ గొడంబడి చేలో చేయివేయుము. తరాతి నేను బాలనూరుకు తింతివార్త పంపెదను. ఉత్కళ చోళపుసామంతరాజును నే నాయుగ్గుదును. నా నిమిత్త మతఁడు డాకుటవానిని విడిచిపెట్టును. నేను వర్తమాన మంపిన రెండుదినముల లోపుగా గాని లేక పొగయోడయో, పొగబండియో దీసికొని రాఁ గలిగినంతి చేగముగా గాని యతఁడిక్కడికి వచ్చును. అట్లు రాకపోయిన యెడల పడుచువాండ్ర మనోగతములు నే నెఱుఁగ నన్నమాట యుండదే."

"లాలాసాహేబూ! నీ ప్రజ్ఞకుఁ దగినసలహా చెప్పితివి. నీసలహా నాపంటిపిరికి వాఁడికి ధైర్యబల్యము పోఁగొట్టి ప్రోత్సాహము కలిగించు చున్నది. గొప్పతనమునకుఁ దీసికొని పోవుమార్గమున నీవు సాహసించి నడచు చున్నావు. నీకు మిక్కిలి గొప్పపదవి కనిపెట్టుకొని యున్నది. నీకుమారఁడు ధర్మాపురాజగు కాలము, నవన్నా మెంటువారి వల్ల నీకు రాజభిగదము వచ్చుకాలము నేను చూచెదను. నేను నీసలహా పొప్పకొంటిని. ఇదిగో! చేతిలో జెయి వేయుచున్నాను. నీయెడల నే నెప్పుడును కృతఘ్నుఁడనై యుందును."

ఇరువది ఎనిమిదవ ప్రకరణము

పశ్చాత్తాపము.

విందులకు వచ్చినమిత్రులు పోవుచుండుటచే గానధ్వని క్రమక్రమమున సన్న గిల్లి వది. పడిమనఁదలి దీపము లార్పివేయఁబడినవి. జగత్కిశోరాయలు లోపలి కటోగి భార్యప్రక్కను గూర్చుండి శరచ్చంద్రనకు పనివారుఁడు పంపఁ దలచిన తింతి వార్తను గురించి సుసగుసలాడెను. పరమసాధ్వియైన కాళీయాసంతోషవార్తనువిని హర్ష పులకితశరీరయై భర్తను దెలియఁజేయుటకు దగ్గఱఁ జేరెను. చేళములపాలై పోయిన తన ప్రియ స్నేహుఁడో యింటివాడై సకుటుంబసుఖమనుభవింపఁ గలఁడనియు, దిక్కుమాలి కడు దుఃఖపడుచుండిన సుధర్మపత్నియై గృహాయజమానురాలై ప్రసాదింపఁగల

సకలానందములకు నునికిపట్టయి యుండునట్టియు నొకతలంపు తనమనంబునఁ బొడమినంతనే కాళికన్నులనుండి బాష్పములు పెడలెను. ఆమె దాని తోరిక పెనతోయుటకు ప్రేమ్చు దాటును కాళియొక్క కొంకెమనస్సు తన సోదరునకుఁ బుట్టఁగలబిడ్డల మొగములఁ జూచినట్లు, తప్పటడుగు వేయుచు నాఁడుకొని తిండొయ్యకువచ్చి వచ్చియురాని త్రొక్కునడులతో అత్తా అత్తా యని పిలుచు చుండినట్లు, వాండ్రుదుమ్ములో నాడు కొనివచ్చి యాయమ్మ తనమీఁదఁ బడునట్లు మీఁదనెక్కి త్రొక్కినట్లు, తాను ముద్దు లాడినట్లు భావించుకొనఁ దొచ్చెను. ఆసంకల్పంగమున నామెకు బింకమడఁగవఁబడెను. బింకమాట నున్నఁగాకు రాఁగానే చనిపోయిన యుగుమాట జ్ఞప్తికివచ్చెను. దానితో విషాదచ్ఛాయ వచ్చి మేలుకొని యుండియు స్వప్నములు గనుచున్న యామె మనంబును గ్రమ్మెను. ఆ మగ్గురుభార్యలకు దిన్న వాటనుండియుఁ గలసి తగిగిరి. వంతశేషు లైన యిరువురు చెలికత్తెల హృదయములయందు ప్రియమిత్రమైన యామయావస్థ పటిపు రాక యెప్పటిప్పుడే త్రొత్తయై విషాదమునకై యుండెను.

అటులుండ రాత్రి రెండవజాము గూడ గతించెను దీపము మిణుకుమనుచు మనఁ జొచ్చెను. భార్యాభర్తలు తమసంతోషపు తలఁపులను, విచారతలంపులను తెంపులేక చెప్పుకొని గుసగుసలాడుచుండిరి. అప్పుడు వీధితలుపు నెవరో కొట్టినట్లు చప్పుడయ్యెను. జగత్కిశోరుఁడు చెవియొగ్గి వినెను. ఆచప్పుడు మఱల వినఁబడెను.

ఇంతే ప్రొద్దుపోయినప్పుడు వచ్చి పిలిచెడివారెవరు? నౌకరు లందఱు పండుకొని నిదురపోయినారు. నేనువెళ్ళి తలుపుతీసెదనని జగత్కిశోరాయలు పలికి వేగుపలికి వడిచివెళ్ళెను. భార్య యతనివెంట నడుచుచు చప్పుడు కాకుండ మనంబున నేదో యిట్టి దనరాని యాసఁ బెట్టుకొని మెల్లగా వెళ్ళెను.

కొత్త మనుష్యుఁడు లోపలికి వచ్చెను. నెలుఁగు మందముగా నుండుటచే జగత్కిశోరుఁ డతనిని గుర్తుపట్టలేదు. కాలి తటాలున వెనుకకుఁ దిరిగి ప్రక్కగదిలోనికిఁ బోయి తన ఘోపాస్థలములో నిలిచి త్రొత్తమనుష్యుని నైఖరి కనిపెట్టుచుండెను.

"అయ్యా! మీ రెవరు? ఈ యర్ధరాత్రిమువేళ నేమిగావలసి వచ్చినారు?" అని జగత్కిశోరుఁ డడిగెను.

"జగత్కిశోర! పూర్వ మొకానొకప్పుడు నేను నీ మిత్రుడను. నేనిప్పుడు నీ మిత్రుఁడ నసిపించుకొనుటకుఁ దగను. మన పూర్వస్నేహమునుబట్టి యీ రాత్రి యిక్కడ తలదాచుకొనుటకు వచ్చితిని. తెల్లవు ఉదయమున నాదారిని నేఁబోయెదను.

ఆ కంఠధ్వని మఱచుటకు వీలులేనిది. ఐశ్వర్యాధికారము గలిగి మున్ను గొప్ప వాఁడైయుండిన ధనంజయుఁ డావిధమునఁ బాటిపోవుచుండుటచూచి జగత్కిశోరుఁడు మహాశ్చర్య మొందెను. మొగము కృశించెను. కన్నులు గుంటలుపడెను. తలవెండ్రుకలు చిఱుకాలమునుండి చములెఱుఁగక మోటబారి చీకాకుబడి మొగముమీఁద బడుచుండెను. ఆతని వాలకము మృత్యుదేవత కాశ్రయమైనట్లు కనఁబడెను. ఆ ధనంజయుని చరిత్రమును సాధువైన యమచరిత్రమును దలఁచుకొనఁగానే జగత్కిశోరుని మనంబున నొకవిధమైన యేవపుట్టెను. కాని సహజమైన గృహస్థధర్మ మాయేవను జయించెను. జగత్కిశోరుఁడు దయాపూర్వకముగా నతనితో మాటలాడెను. "ధనంజయా! ఏమిది? మనము కలసికొని చిఱుకాలమైనది నీ వీటుపంటి దుర్దశలలోనికి వచ్చితివా? కొన్నిమాసముల క్రిందట నీవీ దేశములో మిక్కిలి గొప్పవారిలో నొకఁడవై యుంటివి. మీయూరిలో నెంతగొప్పవాఁడైనను మీ దగ్గఱకుచేయుట తినకొంతో గౌరవమని తలంచుచు డెడివాఁడుకదా? అదియెల్లఁబోయి చివరకింతగతిపట్టినదా? తలదాచుకొనుట కిల్లులేక నేఁడు దేశద్రిమ్మరివై యుంటివా? కాని ధనమునుబట్టిలో నీకు గొప్పభూములు మేడలు మిద్దెలు యున్నవి కావా? అవెవరు చూచుచున్నారు? నీపీలాగున నెందుకుఁ దిరుగుచున్నావు?"

"మా తండ్రియున్నప్పుడు మా వ్యవహారములు చూచునతఁడే విశ్వాసము కలిగి యిప్పుడుగూడ మాయిండ్లు భూములు చూచుచున్నాఁడు ఆవి మాకొల్లునకు వెళ్ళిపోవునవే కావా? నావంటి నిర్భాగ్యునకివి యుండఁదగవు నేను ఘోర పాపము చేసినాను. దానిఫలము పూర్తిగా ననుభవించినాను. నాకు నిశ్శాంతి కావలయును కాని యది ప్రపంచములో దొరుకుటలేదు. నా చిన్నతనములో నాకుఁ గొండఱుస్నేహితులుండెడివారు. వారిలో మిక్కిలి సాధువైన భార్యయొకతె. చచ్చిపోయిన నా భార్యకు నీ భార్య తోఁబుట్టువుకంటె నెక్కువగ నుండెడిది. నేను తొల్పుకారు వెళ్ళినప్పుడు నీభార్య నెన్నిసారులో చూచి పలుకరించుచు వచ్చినది. ఈసాధువై యతి దయాశాలిని యగు నీభార్య నేనిభ్యాగతుఁడనై యీరాత్రి యిక్కడికిపచ్చి యుండుటచేత నన్ను దీవించి మంచిమాటలాడి యీమె నవ్వాగరింప వచ్చును. నేను వేఱువెళ్ళకను. ఇఁకముందామె కెన్నఁడును కనుపడను. బాధపెట్టను."

అతి దీనములగు నతని పలుకులు విని కాళీ దుఃఖము భరింపలేక యతఁడున్న చోటునకు సత్వరముఁబోయి మేలిముసుంగుక్రిందఁ గస్నీరు వలపల కారుచుండఁ జన్నతన మంచువలెఁ యాతని చేయిఁ బట్టుకొని లోపలి గదిలోనికిఁ దీసికొనిపోయి యొకచో గూరుచుండఁబెట్టి గద్గదకంఠయై భర్తకిట్లనియె. "భర్త మనయింటికివచ్చి గౌరవింపఁబడలేదని యును యాత్మవిషాదము నొందుచేమోకదా. అతడెటువంటి బ్రాహ్మణుఁడు బ్రాహ్మణునకు బ్రాహ్మణుఁడు మా యును మగఁడే కదా. మీ రాతని ప్రక్కను గూర్చుండి యోదార్పవలయు. ఇది వేదేని యాహారము కావలసియున్నాడు. మిక్కిలి దుర్బలవఁబడి నున్నాడు. నే నీ లోపున మిక్కిలి త్వరగా నేదేని యాహారము సిద్ధముచేసి పట్టుకొనివచ్చెదను."

అని చెప్పి కాళీ వంటయింటిలోనికి వెళ్ళెను. కిశోరరాయ లభ్యాగతి ప్రక్కను గూర్చుండెను. ధనంజయుఁడు చనువరు లిదివఁట కెఱిఁగిన దీనవృత్తాంతమంతయు నతనితో జెప్పి యిట్లనియె.

"ధన నష్టమునకు నే నంతగా గుందుటలేదు. ఏమన నేను ధనము విశేషముగా గోలుపోయినను నా మాన్యములు, ముఖ్యాంశాలు నిలిచియున్నవి. మిత్రులు నన్ను పదలి వేసినా రను విచారముగూడ నంతిగాలేదు. పూర్వము నాకు మిక్కిలి యాప్తులుగా నుండునట్టి స్నేహితులు వ్రేలుచూపి నన్నొగులకు జూపించి నన్ను దిరస్కారభావముతో జూచి నన్నుగురించి గుసగుసలాడుచున్నారు. ఈ యేకాకిత్వములోనే నా యవమాన మునుగూడ నిర్విచారముగ భరింపగలిగి యున్నాను. కాని నా జీవితమును గేవలము నరకవాసప్రాయముగ జేయుచున్న యా మహాదుఃఖమొకటి యున్నది. మహాపతివ్రతయై నిష్కళంక చరిత్రమైన నన్నే ప్రేమించి, నన్నే నమ్మియున్న పరమసాధ్వని నానా బాధలుపెట్టి క్రూర్యము కటుపి చంపివేసితినన్న యాలోచన చావకున్నది. అదే నా హృదయమును గాల్చుచున్నది. నెత్తురుచుక్కలేక పాలిపోయిన యామె మొగము తేయుంబగిళ్ళు నన్ను వేధించుచున్నది. స్వప్నములలో నైతము తెల్లని మొగమగల యొకానొక యువతి రెప్పనేయుక కన్నులు నాపైనిగుడ్డి చూచుచున్నట్లు కనుపడును. నేనెంతో భీతిపడి కేకలువేయుచు నుల్లాలున నిద్రలోనుండి లేచుచుందును. స్త్రీ హత్యామహాపాతకము నాపైఁబడి వంటియున్నది. దానివలననే నేనుస్మర్తుడనైతిని. ఈ మనఃక్లేశము నేనింక చిటుకాల మనుభవింపఁజాలను."

"ధనంజయా ! నీవు ధైర్యముఁ దెచ్చుకొనవలయును. నీవు గొప్ప పాపముచేసితి వన్నమాట నిజమే. మన శాస్త్రము లేమిచెప్పుచున్నవో యెఱుఁగుదువా ? స్త్రీలు సుఖ

పడిన పక్షమున భగవదనుగ్రహములేక యాకుటుంబములు నశించునని చెప్పుచున్నవి. కాని యెంత ఘోరపాపమైనను ప్రాయశ్చిత్తము లేనిపాపములేదు. నీ ప్రాయశ్చిత్తము మిక్కిలి భయంకరమై చిఱకాలమునుండి నీచే ననుభవింపఁ బడుచున్నది. ఈర్ష్యయిని నమ్ముకో! నమ్ముకొంటివా నీకు మరణాంతి కలుగును."

ఈ మాటలు ధనంజయుఁడు సరిగా వినకయే తన మిత్రులతో మాటలాడుక తనలోఁ దానే యిట్లు మాటలాడుకొనఁ జొచ్చెను. "నేనొకసారి తాల్పుకారు గ్రామమున మా యత్తగారి యింటియొద్ద నుంటిని. అది వెన్నెలరాత్రి. గ్రామవాసు లందఱు గాఢముగ నిద్రించుచుండిరి. అప్పు డుమయు నేనును వెన్నెలలో షికారువెళ్ళి చెఱువుగట్టుమీఁద కూర్చుండి నీళ్ళిఁకేసి చూచితిమి. అప్పుడామెకు నేను బిగియారఁ గౌగిలించుకొని హృదయము హృదయముతోఁ జేర్చి మేలిముసుగుదీసి మొగము మొగముతో జేర్చిముద్దాడి యానందలహరిలో నోలలాడితిమి. అపుడు "నిన్నొక్క నిమిషమైన నేనెడఁ బాయఁజాలను. మనప్రేమకు చుక్కలతో నిండిన యాకాశము సాక్షి. నా జీవితాంతము వఱకు నిన్నొక్కఁ ప్రేమించెద"నని యామెతో నంటిని. చంద్రప్రభాప్రసారణముచే నత్యంత శోభాయమానమైన నాటి యామె ముఖము తెల్లబారిను గ్రహించినను నాకన్నులకుఁ గట్టినట్లు కనఁబడుచున్నది. కనఁబడి మా ప్రేమకు సాక్షియైన సనక్షత్రాకాశమువంక వేలుపెట్టి చూపుచున్నది. నేను చేసినప్రమాణము వప్పితిని. ఆకాశవాణి దృష్టిలో నేనసత్యవాదినైతిని."

"ఆకథల నన్నిటిని జ్ఞాపకము చేసికొనకు. నీకుఁదప్పక పిచ్చియెత్తును."

"నాకొకసారి ఇద్దఱుపిల్లలప్పుడామ పుట్టసంటనుండి ధనపురమునకు వచ్చెను. నాకు పందిచ్చిన వైద్యుఁడు పెదవివిఱిచి తెల్లబోయి దగ్గఱనున్నవారి చెవులలో గుసగుసలాడెను. మాతల్లి నాయవస్థఁజూచి వ్యాకులమునొంది నాయొంట నిద్రించుచున్న నేను భయపడి ఱొంగపట్టుకొందునేమో యను భయముచే నదవిడిచి యావలకుఁబోయి పలుమాఱుపిల్చుచు వచ్చెను. కాని యుమ యెంతచేతనో మిక్కిలి ధైర్యముగలిగి యుండెను. ఆమె హృదయము చలింపలేదు. ఆమె రాత్రియనక పగలనక నాప్రక్కనే కూర్చుండి యెన్నోసారులు నాచేవిలో భయపడకుడు. భగవంతుఁడు మనల నిద్దఱను వేఱుచేయఁడని ధైర్యము చెప్పుచు వచ్చినది. ఆమె యనురాగాతిశయముచేత నాకంతో ధైర్యము కలిగి బ్రతికినను యాసపట్టను. ఆ నాఁటినుండి నాకన్నులయెదుట నిప్పుడు

కనబడుచున్నది. నిశ్శబ్దమై మూసినతలుపులు కలిగి చీకటిచీకటిగానున్న యొకదిలో మగని మంచమ్మీప్రక్కను గూర్చుండి యుపచారము చేయుచుండిన వనుగులో యీ యిల్లాలిని బరమళాంతురాలైన యీ యిల్లాలిని చేనిప్పుడు సంతతము చూచుచున్నాను. భార్యను జంపుటకు గాబోలు ఆ పాడుభర్త బ్రదికెను."

"ధనంజయా! నీ పుణ్యమాయెను. ఆ గొడవలో దిగకు."

"అన్నిటిలో దారుణమైనది కలకత్తాలోని యీ కపటరంగమే. నా గుట్టుబండి వెళ్ళుచున్నప్పుడు బాటమీద చెట్టుప్రక్కను చలిచేత వడకుచుండిన యొక దీనురాలిం జూచితిని. దీపపువెలుతురామె మొగమున తళుక్కుమని ప్రకాశించెను. ఆమె కన్నులు నాపై నిలిచి నిశ్శబ్దమైన ప్రార్థనము చేసెను. కాని పెదవులు కదలలేదు. ఆ చీకటిలో నామెను విడిచి బండి సాగిపోయెను. కలకత్తా నగరమందలి యీటకత్తె యొకతె నా ప్రక్కను బండిలో నవుసు గూర్చుండె. ఆది చక్కనిదే కాని వట్టిపాపముండ. నా చేత బరాభూతియైన నా భార్య యీ చలిలో నిలిచియుండి నశించిపోయెను."

కాళీ యుపాహారములు సిద్ధము చేసికొనివచ్చి ధనంజయుని యున్మత్త ప్రలాపములు వినుచు నొక్క యురిగంట యావల నిలిచెను. విని విని యామె గుఱుకము తట్టలేక మేలిముసుగు దీసి యావల బాఱవైచి మిశ్రభాషిత్వమును వదలి చిత్తసంక్షోభముచేత గద్గదమైన కంఠముతో నిట్లనియెను.

"నీచే వట్లు పరాభవింపబడిన యీ పరమసాధ్వి నీ వలన మహా ప్రాయశ్చిత్తము గోరుచున్నది. ప్రాయశ్చిత్తమే మనకు విశుద్ధమైన బ్రతుకు బ్రతుకుట. గతించిన దోషమునకు బశ్చాత్తాపము కొందుట. ఆమెను దలచుకొని యీ మె పేరు నీవు గౌరవింతువేని యీమె కిష్టమైన సత్ప్రవర్తనము సదాచారము గలిగి నీ వికముంచు సడతువేని స్వర్గస్థురాలైన యిను వెనుకటి తప్పులు క్షమించును."

హృదయభావమును సంపూర్ణముగా వెలిబుచ్చిన యామె దృఢస్వరము విని ధనంజయుఁడు త్రుళ్ళిపడి తన యున్మత్తప్రలాపములు మాని మృదుస్వరముతో నెమ్మదిగా నామె కిట్లనియె. "కాళీ! నిశ్చయముగా నీ వట్లు తలంతువా? స్వర్గములోనున్న యాయిమ నా తప్పులు క్షమించునా?"

కన్నీరు పెట్టుకొని కాళీయిట్లనియె. "తప్పక క్షమించును. నీవు మంచినడత గలిగి బ్రతికితివా తప్పక క్షమించును. బ్రతికియున్నప్పుడు మంతబాధ పడినదో భగవంతుని కెఱుక. నేను దానిని జక్కగా నెఱుగుదును. అంత బాధ పడుచున్నప్పటికి దాని కెవ్వనిమీద రవంతైన కోపములేదు. నీమీద మొదలేలేదు. భూదేవత కదా మాయము. ఆది నీవు చేసిన యపకారము లన్నిటిని మఱచిపోయి స్వర్గమువందుండి నీ కెంతో మేలుచేయును. నీవు దానినే నమ్ముకొన్న పక్షమున నిన్నుఁ గాపాడును."

ఈ పలుకులు విన ధనంజయుని సంక్షుభిత హృదయముమీఁద నమృతవర్షము కురిసినట్లయ్యెను. కొంతసేపందఱు లూరుకుండిరి. చిన్నబిడ్డలె వకఁడు కాళీయొక్కఁడికి వెళ్ళిన వక్కఁడికి వెంటవెళ్ళెను. ఆమె యాజ్ఞాప్రకారము కొంచెముపాహారము పుచ్చుకొని, యొకచో విశ్రమించెను. మంచినుమీఁదఁ బండుకొనఁగానే బాష్పప్రవాహము కన్నులనుండి స్రవించి హృదయస్థితమైన దుఃఖభారమును డింపుపఱచెను. పశ్చాత్తాపముఁ జెందిన యా పాపకర్మునకు నిర్వ్యాజముగా నిర్మలముగా నాఁడునిద్రఁ బోయెను. ఉపశ్నిడఁబాసినది మొద లటుసంటి సుఖనిద్ర యతఁ డెన్నఁడు బోయి యెఱుఁగఁడు.

ఇరువదితొమ్మిదవ ప్రకరణము.

ఆన్వేషణము.

ఉపదశబ్దముగ సద్భశ్యులాలు కాకమునుపు ప్రవాసియుంచిన జాబును మఱునాఁడుదయమున ధనంజయుఁడు జగత్కిశోరీరాయలకుఁ జూపెను. జగత్కిశోరుఁడు దానిని భార్యకుఁ జూపెను. ఆమె బాష్పాకులలోచనయై దానిం జదివెను.

ఆది చదువఁగానే కాళీయొక్క మనస్సునఁ బిన్న యాశాంకురము మొలక యెత్తెను. ఎత్తుటయు నామె యిట్లనియె. "ఉపగంభీరమైనది. బేలుదికాదు. పూర్వవిషయములు బాగుగాఁ దెలిసినది. సామాన్యపు మందభాగ్యురాలివలె మాయుమ మూడచుల కనఁగా బ్రాణత్యాగము చేసికొనునా? కాళీసృష్టముసం దగుపడిన బ్రహ్మచారి మాయాస్థానో యనుచిన మనోభిమములు గూడుచిపోవుటకుఁ బుణ్యాపనము జేయుటకు నే పుణ్య

క్షేత్రమునకో మారువేసము వేసికొని యుండిన యుండవచ్చునని సందర్భవశమున బలుకలేదా? మహానుభావుడైన యీ బ్రహ్మచారిమాటలు సత్యము కాగూడదా? ఆమె వ్రాసిన యీ జాబులో వర్ణమానపట్టణపుదళి నూటయెరుబది దేవాలయముల మాట యామె యెత్తినది. ధనంజయుని భార్య యట్టిపట్ల బ్రతికి యుండవచ్చునా? మహాదోషభార మాతని హృదయమునుండి దింపివేయబడుట కాధార ముండవచ్చునా?"

ఈ యాళి పునాదిగా జేసి వారా దినమంతయు నల్లికపై నల్లిక యల్లి యచ్చట నుండవచ్చు, నిచ్చట నుండవచ్చునని యూహింపజొచ్చిరి. సాయంకాలమునకు గిశోర రాయలును, భార్యయు నతనిని దేవాలయములకు గొనిపోయిరి. ఆ యాలయములను మహాతిబుచందురాజు కట్టించెను. ఉన్నత గోపురములతో నవి యొకదాని ప్రక్క నొకటి వరుసగా నుండెను మహాతిబుచందుడు పూర్వ ముక్కడికివచ్చి యెముకలు నొప్పియెత్తు వరకు మొగమునకు జెమటకొల్వలు గారునటకు ప్రదక్షిణముచేసి ప్రతి దేవాలయము ముందట సాష్టాంగ నమస్కారము చేయుచుండెడివాడు. రాజుగారి తల్లి నేటికి సైతమీ దేవాలయములకు బోయి దేవతార్చనము జేయుచుండును. ఆ దేవాలయముల వ్యయమంతయు సంస్థానపు ధనము నుండియే. ఇతర స్థలములనుండి వర్ణమానమునకు తండోపతండములుగా వచ్చెడు తైర్థికులు పూర్వరాజుల భక్తి మూర్తీభవించినట్లున్న యీ యాలయంబులకు బ్రదక్షిణము చేసి, దేవతలం గొనిచి పోవుచుందురు.

జగత్కిశోరుడును, భార్యయు భక్తిశ్రద్ధలతో దేవతలను దర్శించి నమస్కరించి యర్చించిరి ధనంజయుడు మఱియొకసారి కన్నీరువిడిచి దుఃఖోపశమనము జేసికొనెను. పాపబ్రహ్మకు బ్రతికి చేసిన మహాపాతకములను భక్తి మొదలగువానిచే బోగొట్టుకొనవచ్చునని భార్యకిట్టడెపట జాబులో జేసిన హితోపదేశము నతడు జ్ఞప్తికి దెచ్చుకొని యీ యాజ్ఞ యీశ్వరాజ్ఞగా నెంచి దాని ననుసరించెను.

సాయంకాలము కొంత ప్రొద్దుపోయిన తరువాత గాళి పవిత్రుడైన దేవాల యార్చకుడుండు కుటీరమునకు బోయెను. అతడు మిక్కిలి వృద్ధుడు. అతనిం జూచి యామె దండప్రణామములం జేసి యాశీర్వాదుల బడసి యిట్లు పలికెను. "తండ్రీ! ఈ విగ్రహములు నిర్మించును జీర్ణాలయములనుండి మీ రిచ్చటనే జీవించినారు. ఆనేక శ్లోకములను మీరు దీవించినారు."

"బిడ్డా! నీ పట్టనవచ్చును. ఈ దేవాలయములు నా యధీనము జేసినవాడు మహాతేజుచుండుడు. ఆ వృద్ధరాజును నేను పలుమారు ఒక దేవాలయమునుండి మఱి యొక దేవాలయమునకుఁ దీసికొనివెళ్ళి విగ్రహములఁ జూపితిని. అతఁడు నిజముగా మిక్కిలి గొప్పవాఁడు. మన యాంగ్లేయప్రభువులుకూడ నతని ప్రభావ మెఱుఁగుదురు. ఎఱుఁగుటచేతనే బిరుదులిచ్చి గౌరవించిరి. గొప్పతనమేమిటందువేమో? అతని మనసెప్పుడును మతిమీఱుదనే యుండెడిది. వార్ధకదశలో నతఁడొక్కనాఁడైన నిక్కడకు రాకుండ దేవతాదర్శనముఁ జేయకుండ నూరకయుండలేఁడు. కాని యేమిశాశ్వతము? వెళ్ళిపోయినాఁడు ఆ శివలోఁ బోయినవాఁడా? అతఁడు యవనతీరమునిచ్చిన యీ చిన్న రాజ్యమునుకూడ మనలను విడిచి వెళ్ళిపోవు చున్నాఁడు."

"తండ్రీ! ఇక్కడ నేతాము జఁ జేయువాఁగ రాజులుమాత్రమేకారు"

"కాదు బిడ్డా! కాని పరమశివు యాలయములు పవిత్ర హృదయములలో వచ్చునట్టి భాగవతోత్తము లందఱకు సమానముగానే ప్రవేశింపఁదగినవి."

"జీవితములో దుర్భరమగు దుఃఖోపశమనము మతిమువంగుఁ గాంచవలయునని దుఃఖభారముక్రిందఁబడి నలిగిపోయిన హృదయములతో నిక్కడకు వచ్చియుండిన భక్తుల జనసమూహమును మీరు చూచి దీవించి యుందురు గదా?"

"అహా! అప్పుడప్పు డిట్టివారి సెందటినో నేను కనిపెట్టుకొనియుంటిని. ఎంచుచేతనన వందభాగ్యులకు మహాదేవుని చరణములదప్ప యన్యధా శరణమొక్కఁడనున్నది."

"ఆటివారిలో నొకదానికథ మీకు జ్ఞాపకమున్నదా? అది భయస్వరూపి చిన్నది. ముఖము లక్షణమైనది. అదికూడ వచ్చి తన దీనపరిస్థితి మీతోఁజెప్పికొని దుఃఖహారకమైన మీయాలోచనమడిగి యుండవచ్చును. ఎంతోకాలమైయుండదు. రొండు వారములక్రిందటనే."

"అబ్బో! ఇద్దరా, ముగ్గురా? అటువంటి వాఁడెందరో వచ్చుచుఁ బోవుచుందురు. కాని వాకటువంటి చిన్నదాని నొకదానిని జూచినట్లు జ్ఞాపకమున్నది. అది మిక్కిలి యందకత్తె. మొగముజూడఁగానే మహావిచారములో నున్నట్లగపడినది. నేనామెవంక నెన్నోసారులు చూచిచూచి దుఃఖకారణ మడిగితిని. అది భాలవింతవ్రు. గుండెపగిలి తెగయేడ్చినది."

"తండ్రీ! దాని విషయమై కాదు నేనడుగుచున్నది? ఇది పెండ్లియైనదే. ఏభాలవితంతు వెన్నఁడు వనుభవించి యెఱుఁగని ఘోరదుఃఖము వనుభవించి యిది భర్తను విడిచిపెట్టి వచ్చినది. ఆ మహాదుఃఖముచేతి నదికూడ మీదగ్నము చేయుటకు వచ్చియుండునని నేననుకొంటిని."

"బిడ్డా! నీవు జ్ఞాపకము చేయుటవలన జ్ఞాపకము వచ్చినది. నేను చెప్పినది బాలవితంతువుమాట కాదు. మఱచిపోయినాను పెండ్లియైనదానిమాటే. వితంతువువలె వది యాచమలేనిపంచె కట్టుకొని వచ్చినది. దండలకుఁగాని చేతులకుఁగాని మెడలోఁగాని, నగలులేవు. కాని కాలువలుగట్టు కన్నీరు తుడుచుకొనుట కామె చేతులెత్తినప్పుడు పుణ్య స్త్రీలయొద్ద గనఁబడు ఇసుపబిళ్ళ నాకుఁ గనఁబడినది. ఆ నగలు తీసివేసినను పుణ్య స్త్రీ, యుదిమాత్రము తీసివేయుఁగు. వితంతువు మగఁడు పోఁగానే దానిని తీసిపాఱ వేయును. దానివాలకమునుబట్టి, కట్టిబట్టుబట్టి యది వితంతువని నేను భ్రమించితిని గాని యది నిజముగా మగఁడు బ్రతికియున్న యాఁడుదై యుండవచ్చును."

"తండ్రీ! ఈనూత్రము మాటలుచెప్పి నూఱు ధ్యానము కలిగించితివి భగవంతుఁడు నిన్ననుగ్రహించుఁగాక! నీ జీవితి మెంత పవిత్రమైనా నీ చరమకాలమంతయు నంతి సుఖాస్పదముగాఁ గాక! కాని యామె మీతో తనబాధలు చెప్పికొన్నదా? చెప్పు తండ్రీ! చెప్పు. వినుటకుఁ జెవులు తొందరపడుచున్నవి. ఏదో వంచివార్త వినఁబడునను వాసతి నా హృదయ మిబ్బిబ్బిపోవు చున్నది"

"బిడ్డా! నే నెట్టిగిన దంతయుఁ జెప్పెదను. అమె తన గొడవేమియుఁ నాతోఁ జెప్పలేదు"

"తాల్పుకారునుండి గాని ధనపుమూనుండి గాని వచ్చినట్లయిన జెప్పలేదా."

"ఎక్కడనుండి వచ్చినదో యామాట చెప్పనే లేదు."

"కలకత్తాలోఁ దన కొక చుట్టము పక్కము లేకుండ, స్నేహితులు లేకుండ నే కాకియై యెంతో దౌర్భాగ్యస్థితి ననుభవించినట్లయిన జెప్పలేదా?"

"అమె దీనిగు విన చుట్టనేక దౌర్భాగ్యస్థితిలో నుండెనని నే నూహించితిని గాని నోటితో నేమియుఁ జెప్పలేదు."

"మగఁడు తన నిమిత్తము వెదకుకొనుచు వచ్చినప్పుడు తా నీ దేవాలయములలో నుందుననియైనఁ జెప్పలేదా?"

"మగనిమాటే యెత్తలేదు. తిరిగి వచ్చుటమాట యంకమునుండే లేదు."

"ఎక్కడికి వెళ్ళిఁదలఁచుకొన్నదో, ఎక్కడఁ గనఁబడునో చెప్పినదా?"

"పుణ్యనదీతీరములందున్న దేవాలయములఁ జూచుచు నెండలో పర్వానులక్కడ నుండి యిక్కడకు నక్కడినుండి యక్కడికుఁ దిరుగుచుండుగు. ఆమెయు వారివలెనే యొకచోట నిలువక దివ్యస్థలము లన్నిటికిఁ బోవు చుండును."

"తండ్రీ! దానిగురించి మీకేమియుఁ దెలియ దన్నమాటే. ఏమాత్రము జ్ఞాపకమున్నను సరే, చెప్పఁము. ఏమి యానవాలు చెప్పినను సరే, సంకల్పవశమునవాడినమాట యేదియైనను సరే, ఎలాగుంటే దానిభర్తయొక్క సుఖము, బ్రతుకు, సస్తము మీమాటలనే యాధారము చేసికొని యుండును."

"బిడ్డా! ఒకమాటయైన వాడలేదు. ఒక్క యానవాలైనఁ జెప్పలేదు. అందరి వలెనే వచ్చినది. దేవతాదర్శనము చేసినది. కాని యెందుచేతనో లేఁగయేడ్చినది. మరునాఁ డుదయమున వెళ్ళి పోయినది."

ఆయనవద్ద సెలవు పుచ్చుకొని కాళి దడదడ గొట్టుకొను గుండెలతో భర్త యొక్క సన్నిధికి వచ్చి యాప్తుఁడు చెప్పిన స్వల్పవృత్తాంతి మతని కెటిగించెను. జగత్కిశోరాయలు మిక్కిలి యాత్రాముతోఁ బ్రతిదేవాలయముకడకుఁ బోయి ప్రతి పూజారిని, గుడి కనపడిన ప్రతిసేవకుని యేమో కొన్నప్రశ్నలడుగఁ బోఁచెను. ఒక చుక్క చిన్నది విరింతువేషము వేసికొని యాదేవాలయములో నొకనాఁటిరాత్రి తల దాచుకొని మరునాఁ డుదయమున నెక్కడికో యాత్రి వెళ్ళినదని వారందఱుఁ జెప్పిరి. వారిలో నొక సేవకురాలన్నదియె. "పాప మా యిల్లాలిమఁడు అప్పటికి స్వల్పకాలమున క్రిందటనే పోయి యుండెను. ఏమంటే, మొగమిూద కుంకుమబొట్టు పెట్టుకొన్న యానవాలు కనఁబడుచుఁ యున్నది."

"కాని యామెతోఁ గలసి వెళ్ళినవారికి లెవ్వరు? వర్ధమానమునుండి యెవరైన వెళ్ళిరా?" యని జగత్కిశోరుఁడడిగెను. ఆలయమూలోనే కాపుగ మండునట్టి యొక పిల్లవాఁడక్కడఁజేరిన గుంపులోనుండి యిట్లనియె. "లేదు. వారందఱు క్రొత్తవారే.

గోవిందునితల్లి మాత్రము సేసెటేగిసది. ఆమెది గోయిపురము. ఆమెకూడఁ దీర్థయాత్ర వెళ్ళినది. ఆమె తిరిగి వచ్చినది."

కాళీ దేవాలయము విడిచి పల్లకియెక్కి యింటికి వెళ్ళునప్పటి కర్ధరాత్రమయ్యెను. కాని జగత్కిశోరరాయలు మాత్ర మింటికిరాలేదు. అతఁడు ధనంజయునితోఁ గలసి గోయిపుర గ్రామమునకు వెళ్ళెను. రాత్రి యంధకారమయమై యుండెను. కాలినడక కనుకూలముకానిచేలగట్లు మిక్కిలి సన్నముగా నుండెను. పైగా వాటిమీఁద శీతకాలపు మంచు కురిసియుండుటచే నవి తడిసి యుండెను. మిక్కిలి యాత్రము గల యాబాట సారులమీఁద నక్షత్రములు గగనమునుండి మిణుకుమిణుకు మను కాంతులతో సల్పజేజ మును బ్రసరింపఁ జేసెను.

తెల్లవారక ముందే వారాగ్రామముఁజేరి గోవిందునితల్లిని మేలుకొలిపిరి. ఆమె విశేషమేమియుఁ జెప్పలేదు. ఆచిన్నది తన ప్రక్కను గూర్చుండి యెంతోయేడ్చిన దనియు, తన దురవస్థ యేమో యెవరికిం జెప్పలేదనియు, నామె చెప్పి కన్నుల నీరు వెట్టుకొని యెట్టకేల కిట్లనియె. "ఆది యెంతోమంచిది. నాయనా! చిన్నపిల్ల. కాని దైవము తిన్నఁగాఁ జూడలేదు. అందుకనివితంతువై పోయినది. కాలినడకను, రైలుమీఁద మే మెన్నోరోజులు కలసి ప్రయాణముచేసి యెన్నో క్షేత్రములు చూచితిమి. కాషాయ వస్త్రములు కట్టుకొన్న యోగినులగుంపులలో నామె తిరుగుచూ గలిసి యుండెడిది. వారివలెఁ దాను గూడ కాషాయవస్త్రములు గట్టుకొని వారితో పోవలె నని కోరిక యున్నట్లు చెప్పుచు వచ్చినది. మే మందటము బాటప్రక్కన గూర్చున్నప్పుడామె చెట్టుక్రింద వంట చేసి కొన్నది. వంటసంగా మ మేమియులేదు. ఏదో పట్టి యున్నము గంజి. అప్పుడు నీ దురవస్థ యేమిటమ్మా యని నేనడిగితిని. అడిగినందుకేమైనఁ జెప్పి నదా? ఏడ్చి చూఁకుండినది. అన తల్లిదండ్రులు తొల్పుకారులో నున్నారనియు, అత్తవారి యూరు ధనపురమనియు మాత్రము చెప్పినది."

తొల్పుకారు ధనపురి గ్రామముల పేరులు వినఁగానే ప్రశ్నలు వేయువారి మనస్సులలో నాశ్చర్యకారణమ మటియొకటి బయలుదేఱెను. ఆతీర్థవాసిని నిశ్చయముగా నుమయేయని వాఁడు నిశ్చయించెను.

"ఆమెను మీరు కడసారి యెక్కడఁ జూచితిరి? ఆమెను మీరెక్కడ విడిచి వచ్చితిరి? చెప్పుమ్మా చెప్పుఁ మీమాటలవల్ల నూ కాబట్టాడ తెలిసినపక్షమున ధనపురి

మందలి కొట్లలోని ధనమంతయు మీ కాళ్ళదగ్గఱకు వచ్చియుండును. భార్యావియోగము కొంది విలపించుచున్న భర్త యావజ్జీవము మీయెడలఁ గృతజ్ఞుఁడై మిమ్ము దీవించుచుండును" అని ధనంజయుఁడు పలికెను.

"అయితే నాయనా! దానికి మగఁడున్నాఁడా? ఆపిల్ల వికింతువుకదా? ఆయ్యో! పాప మెంతదిక్కులేనిదై పోయినదయ్యా! దేశాలపాలై పోయినది. నేనునుకొన్నాను. దానికెంతో మొగమాటము, చేటుసిగ్గు. ఒకరితో మాటలాడ నిష్టము లేనిది. ఏదోమూల నొంటిగాఁ గూర్చుండుచు వచ్చినది. కుంకుమబొట్టు పెట్టిన యానవాలు మొదమూఁదఁ గనఁబడు చుండినది. కాని మే మెన్నోదినములు కలసి ప్రయాణము చేసినను మగనిమాట యామె యెత్తనేలేదు."

ఆనవుడు ధనంజయుఁడు గుండెలు కొట్టుకొన నిట్లనియెను. "అమ్మా! ఆవియటుండనిచ్చి, ఆమెను మీరెక్కడ విడిచిపెట్టితిరో, ఆమెను మీ రెక్కడ కడపటిసారి చూచితిరో ఆ స్థలము చెప్పుడు?"

"మే మిద్దరము వేఱుకాలేదు. నేనామెను విడిచిపెట్టలేదు. మే మందరము కలసియేతిరిగి పద్మాసమునకు వచ్చితిమి. ఆమె వాతో కలసి మాయాయారుపచ్చి మా యింటిప్రక్కనున్న కుటీరములోఁ దనవంటదానినే చేసికొని కొన్ని దినము లుండినది. కాని జనులందఱు ఈమె యెవరీమె యెవరని యెన్నోప్రశ్న లడుగఁజొచ్చిరి. ఆ బాధ పడలేక రెండుదినములక్రిందటనే యీ యాయారు విడిచి పెట్టి గయవెళ్ళుచున్న యాఁడు వాండ్రతో గలసి వెళ్ళిపోయినది. కాపాయవస్త్రములు ధరించి యోగినులలోఁ గలసి పోయునని చెప్పినది."

అప్పుడు ధనంజయుఁ డిట్లనియె. "మిత్రుడా! నాపని యైపోయినది. ఇఁకమీఁద నేను నాభార్యాసమాచార మడుగుటతోనే కాలము పుచ్చెదను. ఈజవిలిములో నాకు మఱియొకపనిలేదు. ఇల్లు వాకిలి విడిచిన దేశదిమ్మరిని నన్ను నీభార్య దయతో నాదరించినది. సజ్జనుల యాదరణమునకు, సహాయమునకు, నేను తగనివాఁడ నైనను మీరు నన్నాదరించి సహాయముచేసితిరి. నాహృదయము మీఁదనుండి గొప్పభారము దిగినది. మహాదోష కళింకము నా యాత్మనుండి తుడిచివేయఁబడినది నాభార్య యిప్పటినికి జీవించి యున్నదని నే నిప్పుడు తెలిసికొంటిని గనుక నాకిప్పుడెంతో బలము వచ్చినది. ఆమె నాకగపడుపటకు నే నీవిధముగా వెదకికొనుచు వెళ్ళెదను. లేదా, యీ మాస్వేషణములో నశించి పోఁజెదను."

వర్తమాన పట్టణమునుండి బంకిపురమున కొకరాత్రి ప్రయాణము. బంకిపురమునుండి ప్రత్యేకముగా నొకశాఖామార్గమున్నది ఆమార్గమునుండి రైలు బండియెక్కిన పక్షమున గయాక్షేత్రమునకుఁ బోవచ్చును. ఆ నగరమునిండ దేవాలయము లున్నవి. తైర్థికులైన హిందువులు గుంపులుగుంపులుగఁ బ్రతిదిన మిక్కడకువచ్చి చచ్చిపోయిన పితృసితామహాదులకు, బంధువులకు బిండములు వేయుచుందురు. గయలోనున్న ఫల్గునదిమీఁద స్నానఘట్టములు కట్టబడి యున్నవి. ఆక్కడ నుదయాస్తమయములు మాతాపితృభక్తులగు పుత్రులు, దుఃఖార్తులైన బంధువులు, మృతినొందినవారి యాత్మలకు శాంతి గలుగఁజేయుటకు శ్రాద్ధకర్మములు చేయుచుందురు. మృతినొందినవారిమీఁద హిందువుల కున్నంత భక్తియు, గౌరవము మఱి యే జాతివారికి లేదు. గయాక్షేత్రమునఁజేయు శ్రాద్ధకర్మములకంటె బిత్రీదేవతాకములైన పుణ్యకార్యములు వేఱులేవు.

ఆపట్టణమునకుఁ తైర్థికులు ప్రతిదినము తండోపతండములుగావచ్చి యొకనాఁడో, యొకపూటయో యచ్చట విడిసి, తాము వచ్చి పోయినట్లు రవంతైనను గుర్తు నిలుపక వెడలిపోవుచుందురు. అట్టినగరములో దనపే రెవ్వరికి జెప్పక ప్రచ్ఛన్నముగా వచ్చి ప్రచ్ఛన్నముగా వెళ్ళిపోయిన యొకానొక యాత్రుదాని సమాచారము తెలిసికొనుట యసాధ్యము కదా! ఐనను ధనంజయుడు ధైర్యము విడువలేదు. భార్యాన్వేషణమే యతని జీవితముయొక్క పరమార్థము. అపరాధమునకు దగిన ప్రాయశ్చిత్తము చేసికొనుటయే యతని సంకల్పము.

ఎండలో మిక్కిలి యిడుమలుపడియిచ్చిన సుధాన్యాళ్ళ కాలమున ధనంజయుఁడు గయలో నుమ్మ లేఁచుచున్న వీధులవెంబడి దిరుగ జొచ్చెను. అతఁడు ప్రతిరుకాణము దగ్గఱ భోగట్ట జేసెను. రాతి చిప్పలకు రాతిపళ్ళెములకు గయ ప్రసిద్ధి. తన భార్యను గుఱించి యతఁడాగంతుల నెన్నో ప్రశ్నలు వేసెను. దేవాలయము ప్రక్కల ఎండ గొండలలోని నిత్తడివిగ్రహాముల నమ్మెడు స్త్రీలను బురుషులను విసుగులేక సమాచారమడిగెను. పీఠిమాలలయొద్ద నతఁడు కొంచెముసేపు నిలువఁబడి దేవాలయములలోనుండి వచ్చెడి మనుష్యులగుంపులను పరిశీలించి చూచెను. పూజారులను, బాటసారులను, బ్రళ్ళలు వేయుచు నేటిగట్టుమీఁద నెన్నో సారులు తిరిగెను.

సాయంకాలము గడచి రాత్రి ప్రారంభమయ్యెను. కాని యన్వేషణము ముగియలేదు. బాటప్రక్కన నొకయింటిలోని నతి డబ్బుటిపులు కొని తెచ్చి భుజించి జలము

కొంచెము శ్రావి శ్రమ దీర్చికొనుటకు మెట్లమీద గొంతసేపు కూర్చొండెను. దేవాలయ ఘంటానాదము సాయంకాల సేవాసమయమైన దని ఘోషించెను. పాయంసమయ మందమారుతములు నదిమీదనుండి వచ్చి చల్లగా వీచెను. ధనంజయుడు తిరిగి తిరిగి యున్నందున కాళ్ళు నొప్పులుపట్టి యలసిసొలసి దుఃఖభారమున గుంది రాతి స్తంభము నకు జేరబడి నిద్రపోయెను.

అది చీకటిరాత్రి; ఆపట్ల పుప్పటికి నిర్మానుష్య మయ్యెను. క్రమక్రమముగా దేవాలయమునందును బజారునందును ధ్వని మందగించెను. చల్లగాలి యంతకంతకు జలి గాలిగా మాఱెను. అట్టిసమయమున నెవరో వచ్చి కడుజన్నివ యూబాటసారిని జేతితో మెల్లగ స్పృశించిరి. ఆస్పృశ్య యతనిని మేలుకొలిపెను. అతడు కన్నులు దెఱచి తిన యెదుట మెట్లమీద నిలిచి యున్నయొక ముసలి బ్రాహ్మణుని జూచెను. ఆబ్రాహ్మణుఁ డతని కిట్లనియె.

"నాయనా ! నీవెవ్వరు ? తెల్లకు లందఱు బసలకు వెళ్ళి పండుకొనిరి. ఈయర్ధ రాత్రమువేళ నీ విక్కడ నొంటిగా నెందు కున్నావు ?"

"తండ్రీ ! నేను పర్ధమానమునుండి వచ్చుచున్నాను. రెండుదినముల క్రిందట నిక్కడి కొకబాటసారులగుంపు వచ్చినది. ఆగుంపును వెదకికొనుచు వచ్చినాను. ఆగుంపుతో నొకచిన్నది వచ్చినది. ఆమెను దీసికొని పోవలెనని భర్త కోరుచున్నాఁడు"

"ఆగుంపులో నున్న మనుష్యుల పేళ్ళేమైనఁగనువా ?"

'ఆహా ! తెలుసును.'

"ఐతే నీవు కష్టపడి వెదకికొన నక్కఱలేదు. నాతో రా."

ఆబ్రాహ్మణుఁ డతనిని దేవాలయమునకుఁ దీసికొనిపోయెను. పందలకొలఁది పండాలు దేవాలయావరణములలోఁ గాపుర ముండిరి. ఆయన్వేషణము గురించియు, వెదకితెచ్చినవారికి వచ్చుగొప్పబహుమానముల గురించియు విని వారందఱుగుంపుగూడిరి. ఆ పేర్లు కనుగొనుటకై పండా లందఱు తమతమపు స్తకముల కట్టలు తిరుగవేసిరి. గయలో వడుగుపెట్టిన తెల్లకు లందఱి పేళ్ళు చిత్రగుప్తుని లెక్కవంటి యాపండా బ్రాహ్మణుల పుస్తకములలో నెక్కి యీరును.

"కనఁబడినది. కనఁబడినది ఆదియైయెనుఁగురు మనుష్యుల తండా; తల్లి, తండ్రి, పెండ్లి యైన కుమార్తెలిద్దరు, వారితో నొకవిశింతువులిద్దఱు వచ్చిరి." అని యొకపండా చెప్పెను.

"ఆవిశింతువు పేరేమి?" యని ధనంజయుఁడాత్రముతో నడిగెను.

"ఆది నా పుస్తకములో లేదు. ఆబిడపేరు లేమియుం జెప్పలేదు. తాల్పు కాఁపులో జన్మించిన దఁట, ధనపుర పుత్తవా రఁట."

'ధనపుగామా యేమిటి మీయభిప్రాయము?'

"ఏమియుండ వచ్చును. వ్రాతిసరిగా లేదు, ఆలుకుతొని పోయినది."

"ఆతండా యిప్పుడెక్కడున్నది?"

'ఇప్పటివఁటకు గయలోనే యున్నా రని నే వినలంచెదను. నేను వారి వెంటఁ బెట్టుకొని దేవాలయము లన్నియుఁ జూపితిని. సాయంకాలమునందు వారు చేయఁదలచిన దానములు జేసి, తాము బసదిగినయఁగడిలో నిద్రింపఁబోయిరి.'

'ఆయంగడి యెక్కడ?'

"ఆది మిశ్రాయి గోపాలునియంగడి."

"ఆయ్యా! త్వరపడు. త్వరపడు. ఆతండా యిప్పటికి నచ్చట యుండినా నీకు మంచిబహుమానము దొరకును."

ఆయర్ధరాత్రము మిశ్రాయి గోపాలుఁడు గాఢనిద్రనుండి మేలుకొల్పఁబడి కన్నులు నలుపుకొనుచు, "ఇదేమిటయ్యా! అపరాత్రమువేళ, నిద్రపోవు చున్న మర్యాదస్థులైన దేవసంసారులను లేపఁగొట్టి తీసికొనివచ్చు చున్నా రేమి? మీరు పోలీసువారా యేమిటి? కానీ యేదైనా జరిగినదా యేమిటి పట్టఁము లో?' అని సణుగుకొనుచు వచ్చెను.

తళతళ లాడుచున్న తెల్లని రూపాయయొకటి క్షణము వానిచేతిలోఁ బడెను. ఆది సణుగులను గొణుగులను నిమిషములో నంతమొందించెను.

"ఈ రాత్రి నీయంగడిలో నిద్రపోవుచున్న తండా మనుష్యులతో నేను కొంచెము మాటలాడవలసి యున్నది. నిన్నెంతో నేపు మేలుకొఁబెట్టను." అని ధనంజయుఁడతనితోఁ బలికెను.

"అది యేమైతండ్రా?"

"ఎఱుగవా! ఒక మగవాడు, బలుసు రాడువాండ్రు గలసివచ్చినతండ్రా. వారు వర్ధమానమునుండి వచ్చిరి. వాకిక్కడ రెండు దివసములనుండి యున్నారు."

"అయ్యో! వారు సాయంకాలము భోజనము కాగానే వెళ్ళిపోయిరి. ఒక జాగైనది బయలుదేఱి."

"అయితే వారెక్కడికి వెళ్ళినారయ్యా?"

"అది నే జెప్పలేనండి! నే నేమి పోలీసువాడనా పెద్దమనుష్యులు పోవు చున్నప్పుడు మీ రెక్కడికి వెళ్ళి చున్నారని యడుగుటకు?" అని వారంటుకక్కడ నుండగానే గోపాలుడు తడకలు దింపి యింగడి మూసివేసి లోపలికి బోయెను."

"ఒక్కనిమిష మాగవోయి. నీ యింగడి విడిచి వాళ్ళలాగున బోయిరి?" యని ధనంజయుడు డిగెను.

"హారనామని యెద్దుబండి యడ్డకుఁ గుదుర్చుకొని పోయిరి ఆఱువాండ్రు బలు గఱు బండెక్కిరి. మగవాడు వెనుక నడచుచు పోయెను" అని యతడు లోపలనుండి చెప్పి పండ కొనెను చుఱకనగా చేతిలో బిళ్ళికుడుమపలె రూపాయి పడినంగన సంతోషముగా నిద్రపట్టెను.

"అయ్యా! మేము చేయవలసిన దింతకన్న నే మున్నది? ఈపాటికి వ్యర్థమైన ప్రయత్నములు మాని యింటికి వెళ్లండి. తిప్పుదారి త్రొక్కిన యా యిల్లాలు తిరిగి తిరిగి విసికి చేసారి బుద్ధితెచ్చుకొని మరల మగనికడకుఁ దానే పోవును. దేశ దిమ్మరియైన యాడదానిని, గాలిని, పట్టుకొని యెవడు బంధించుఁ గలడు?" యని యూపండాపలికెను.

"అయ్యా! నీవనవపర మైనమాట లాడకు. మనపని యింకను ముగియ లేదు. ఆ బండివానియిల్లు కనుగొందము" అని ధనంజయుడు కొంచెము విసిగికొని పలికెను.

తిరిగి తిరిగి వారు బండివాని యిల్లు జొలసికొనిరి. చప్పట్లు గట్టిగా కొట్టగా కొట్టగా, తలుపులు తట్టగా తట్టగా, పాపము! బండివానిభార్య మేల్కొనెను. మేలు కొని తన మగఁడు పన్ని లియ్యనందున వానిని బట్టుకొని తీసికొని పోవుటకై వచ్చిన సర్కారు బంట్రోతులు వచ్చియుండి రనుకొని భయముతో గడగడవడఁకుచు వాఁకిలి తలుపులు తెఱచెను. తెఱచి యేడ్చుచు "బాబయ్యా! ఆయన యిట్లో లేడండి" యని బాసలుచేసెను.

"నీమగఁడు మనుష్యుల నెక్కించుకొని యెందో యీరాత్రి బండి తోలుకొని పోయినవాఁడు కాదూ?" యని ధనంజయుఁ డడిగెను.

"వెళ్ళినాఁడు బాబూ! కాని, సర్కారువారిపన్ను లెగవేయఁడండి. పెద్దమనిషి బాబయ్యా!" యని వడఁకుచున్న యా పడుచు ప్రత్యుత్తర మిచ్చెను.

"అమ్మో! సర్కారు పన్నులతోసము కాలేదు మేము. ఒక యాఁడది తప్పి పోయినది. ఆమెను వెదకికొనుచు వచ్చినాను."

"ఆయ్యో దేముఁడా! నా పెనిమిటి పని మేమఱుతుందో కదా; బాబూ యెవరి భార్యను? యెవరి కూఁతురిని? మా మగమనిషి యెఱిగిఉండి దాచఁడండి బాబయ్యా. వేరక చెసినాఁడండి బాబయ్యా! ఆలాటి ఆడమనిషిని నా కొంపలోనికి జేరియ్యనండి బాబయ్యా. మేము పేదవాళ్ళమే కాని బాబయ్యా, పరుపు గలవాళ్ళము. సీమరాణిగారి అనుగ్రహమువల్ల బ్రతుకుచున్నాము బాబయ్యా!"

"ఆది మే మెఱుఁగుగమమ్మా నీ పెనిమిటిమీఁద మేము వేర మేదియు మోప లేము ఆ తప్పిపోయిన యాఁడదాని పెనిమిటి ఆటిడ యేలాగున వెళ్ళినదో తెలిసికొని రమ్మని మనుష్యులను బంపినాఁడు ఆంగికోసము హరినాముని బండి యే వైపువెళ్ళినదో, యేయూరు వెళ్ళినదో యని తెలిసికొన వచ్చినాము" అని ధనంజయుఁడు పలికి యామె చేతిలో నొకరూపాయ పెట్టెను.

ఆమె ధైర్యము తెచ్చుకొని యిట్లనియె. 'ఆది నే జెప్పలేను బాబయ్యా! మా మగమనిషి తీసికొనిపోయిన మనుష్యుల నైనా నేను చూడలేదు. ఈ రాత్రి యెనిమిది గంటలకు బండి గోనాలని దుకాణము దగ్గఱకు తీసికొని వెళ్ళినాఁడు బాటసారు లక్కడనే బండెక్కినారు.'

"ఆతఁడు తిరిగి యెప్పుడు వచ్చును? ఎంతసేపు వెచ్చుచున్నాఁడో ఎప్పుడు తిరిగివచ్చునో నీతో జెప్పకపోవునా?" యని పండా బ్రాహ్మణుఁ డడిగెను.

'ఏపు పొద్దు నెత్తిమీఁదికి వచ్చేటప్పటికి కూడు తయారుగా నుంచమన్నాఁడండి బాబయ్య. మద్దినాలకు బుద్ధగయనుండి రాఁగల నని చెప్పినాఁడు."

ఆవఱుఁడు ధనంజయుఁడు మహోత్సాహముతో దాపున నున్న పండాబ్రాహ్మణునిచేయిబట్టి బుద్ధగయకు వెళ్ళుబాటవైపునకు లాగి యిట్లనియె. 'చాలు; బుద్ధగయ

యిక్కడి కెంతోదూరము లేదు. బండి జాముక్రిందటనే బయలుదేరినది. పండాజీ! ధైర్యము తెచ్చుకో! మనము తెల్లవారకముందే బుద్ధగయఁ జేరఁగలము. త్వరగా నడిచి తిమా త్రోవలోనే బండిని కలసికొనఁ గలము."

అని పలుక నాపండా బ్రాహ్మణుఁడు తనపడిన శ్రమకు గొప్పబహుమానము లాగిచేయ వచ్చునని దృఢముగా నమ్మి 'అలాగే చేయవచ్చును లెండి' యని బదులు చెప్పి తనలో 'భర్తను విడిచిపెట్టి మతికొందరుభార్య లీలాగున లేచివచ్చి మాపాలఁ బడినపక్షమున వారొల్ల నేతిలోఁ బడుదును గదా' యనుకొనెను.

గయాబ్రాహ్మణు లందఱివలెనే యీపండాకూడ దృఢదీర్ఘకాయుడు. ధనం జయుఁడు దేహబల మంతగా లేకపోయినను నివిషయమున గట్టిమనోనిశ్చయము కలిగి యున్నవాడు. ఆచీఁకటిరాత్రి మైలు తరువాతమైలు వారు విసవిసనడిచిరి. అప్పుడప్పుడు నేల నిమ్మొన్నతముగా నున్న చోట్ల నడుగుజారి పడుచుండిరి. ఒకరితోనొకరు తరచుగా మాటాడుటలేదు ఒకటిరెండు డొద్దుబండ్లు తమ కెదురుగా వచ్చినప్పుడు వాగనాముని బండినిగూర్చి వాండ్రడిగిరి. కాని, వారిప్రశ్నలకుఁ దగినయుత్తరములు రాలేదు. దారినిఁ బోవు ప్రతిమగవానిని, ప్రతియాఁడదానిని వారు ప్రశ్నలు వేయఁజొచ్చిరి. కాని యాపర్థమానపుతండా సంగతి తెలియ లేదు.

అలసిసొలసి బాటసారులు బుద్ధగయఁ జేరునప్పటికి నుదయకాల సంధ్యారాగ మద్దిని జ్వాలవలెఁ బ్రదీప్తమై పొడుపుకొండ నలంకరించెను. తెల్లనికులబండ్లు నిలిచెదు చోటు, బండియెద్దులకు మేతవెట్టుచోటు కనుగొనుటకు వారంతగా శ్రమపడలేదు. కొంత భోగట్ట చేసినతరువాత బండినుష్ట్రు డైన హరనాముని వారుకనుగొనిరి. అతఁడు రాత్రి యంతయుఁ బయనము చేసి చల్లగాలిలో నుండుటచే నప్పుడు చుట్టగాల్చుచు హాయిగా జలిమంట కాగు చుండెను.

ఆతని జూచి పండా యిట్లనియె 'ఓయీహరినామ్! గయనుండి బుద్ధగయకు రాత్రి యకాయకీ బండి గట్టుకొని వచ్చినంగుకు మందికిరాయి దొరికినది కాఁబోలు.'

"పండాజీ! లేదు. లేదు. తీర్థవాసులు పూర్వమిచ్చి వట్లిప్పుడు డబ్బిచ్చుటలేదు. ఆదిగాక మునుపటియంతమందిగూడ వచ్చుట లేదు. ఇంతకు మాబండివాండ్రి గ్రహచార మది. మాతండ్రి తాతలు బండిపోలి బ్రతికినారు గదా యని మేమును విడువలేక తోలు చున్నాము. లాభములు లేవు. నే నేమాత్రమో మీకు బాకీయున్నాను. జ్ఞాపకమున్నది.

పడ్డితోగూడ సంపత్సరము లోపుగా మీ కిచ్చివేయక పోనను. కాని యీరోజున నాసలపాదన కొంచెమే. ఇది మీకిచ్చిన పత్రమున నాపెండ్లము బిడ్డలు పస్తు పడ పలసినదే."

"నీపెండ్లము మంచిది. పస్తుండ లేదు. ఈమధ్యాహ్నము నీవు వెళ్ళినప్పటికి మంచితూర పండి నీకన్నము సిద్ధముగా నుంచును. నా కియ్యవలసిన బాకీ వసూలుచేసి కొనుటకు నేనిక్కడకు రాలేదు. ఈతీర్థవాసుడు మిక్కిలి దయగలవాడు. ఈయన నీకేదోబహుమాన మియ్యుదలచుకొన్నాడు. ఆది నీకిప్పించుటకు పచ్చిటని. ఈడుపాయి పెట్టి నీభార్యకు మంచిగోఁ కొని తీసికొనిపో. నీవు రాత్రి తీసికొనివచ్చిన మనుష్య లెక్కడ నున్నారో చెప్పు" బండివాడు కన్నులు మిక్కిలి యాత్రముతోను సంతోషముతోను మెటియనిట్లనియె. "పండాజీ! భగవంతుడుమీకు మేలుచేయువలె. నాపెండ్లము బిడ్డలు మీపాదములకు ప్రొక్కుచుందురు. నాయనా! ఇప్పుడే కాదు, మీరుమాకెన్నో సారులు దయగలిగి యుపకారము చేసితిరి. కాని నేను తీసికొనివచ్చిన మనుష్య లెవరో నేను బాగుగా నెఱుగను. బండిలో నలుగురాడవాండ్రు కూర్చుండిరి. ఒకముగవాడు వెనుక నడచివచ్చెను.

"సరే! ఆదియంతయు మే మెఱుగుదుము. మీతండ్రా యీస్థలమునుండి వచ్చినదో చెప్పు? ఆయూడివాం డ్రేలాగున నున్నారో చెప్పు."

"బంగాళాదేశములో గోప్పయింటి యూడువాండ్రవలెనే వారు దుస్తులు ధరించినారు. అందులో నొకామెడ పెద్దది. అమె కిదగుకూతు లనున్నాను. వారు పెండ్లిలేని వారే. వారుకట్టిన బట్టలనుబట్టి నేను పెండ్లయిన దనుకొన్నాను. నాలుగవయామెడ కొంచెము దూరముగా గూర్చున్నది. ఆమెచేతులకు కాళ్ళకు నగలులేవు. పండాజీ! తీర్థముల కెంతమందో చిన్న వితంతువులు వచ్చుచుందురు."

"వారిక్కడికి వచ్చి యెంతసేపైనది? ఎక్కడికి వెళ్ళియుందురు? నీబండిలో వారుతిరిగి గయకు వెళ్ళుదురా?"

"లేదు పండాజీ. నా కిరాయి యిచ్చి నన్ను పుపిచేసినారు. ఆయితే వారిక్కడ ఒకగోలో రెండురోజులలో ఆగుదురని నే ననుకొను చున్నాను. మేమువచ్చి యొక గంట యైనది. బుద్ధగయ పెద్దగ్రామము కాదు. వెతికితిరా మీకు వారు తప్పక కనబడుదురు. దాటిపోవుటకు వీలులేదు."

అప్పుడు ధనంజయుఁడిట్లనియెను. "పండాజీ! నీవు చేయవలసినపని సమాప్తమైనది. రాత్రి మీరుచేసిన సహాయమున కివిగో యీ రూపాయలు తీసుకొనుడు! తిక్కవపనినాకు వదలివేయండి! ఇంతవఱకు సాయము చేసిన భగవంతుఁడు ముందుగూడ నాకుసాయము చేయకపోడు!"

పండాబ్రాహ్మణుఁడు హరినామమని బండియెక్కి గయకుఁబోయెను. ధనంజయుఁడు తన యన్వేషణము సాగించెను. తూర్పున లేఖలు తోచినది మొదలు సూర్యోదయము వఱకు తెర్థికులు మూగువఱకు ప్రతి యంగడియందుఁ ప్రతి స్థలమునందు నతఁడు భోగట్ట చేసెను. అట్లు చేసిచేసి యెట్టకేల కతఁడు వర్ధమానపు తండానుగనుగొనెను. అతఁడామేను జూడగానే యతని హృదయ మాశాబద్ధమై దడదడ కొట్టుకొనెను. ఆ తండాలో మగవానిం జూచి యతఁడిట్లు పలుకరించెను.

"అయ్యా! మీరు వర్ధమానపు పురవాసులఁట! మీకు నమస్కారము. నేను గూడ వర్ధమానపు వాడనే. మీరీయాడవాండ్రి నీపుణ్య క్షేత్రమునకు యాత్ర నిమిత్తము తీసికొని వచ్చితిరి గాఁబోలు. పరమేశ్వరుఁడు వారి హృదయములకు మిక్కిలి ప్రియమైన కోరికలను బ్రసాదించుఁ గాత! కాని మీపండా మీతో మఱియొకచిన్నది వచ్చిన దని చెప్పినాఁడు. ఆ మె నాకొక్కఁడ కనఁబడ దేమి? ఆ మెయెక్కడికి వెళ్ళియుండును?"

ఆ మాటలు విని యతఁడిట్లనియె—"మహాప్రభూ! నమస్కారము. నాచత్వారపు కన్నులతో నేను సరిగా జూచుచున్నానో లేదో కాని, మీరు మా ధనపూరు జమీందారుగారి సంబంధించున్నది. మీ గ్రామములలోనే వారి కాపురము. వా పూర్వపుణ్యమువల్ల నేను మిమ్మిరోజునఁ గలిసికోఁగలిగితిని. ధనపురము జమీందారుగారికి వంగి నమస్కారము చెయ్యండి!" అని భార్యలోను బిడ్డలతోను చెప్పెను.

ఆ స్త్రీలట్లు వంగి నమస్కరించిరి. భార్య భర్తతో నేమో గుసగుసలాడెను. అనంతర మతఁడు గట్టిగా నిట్లు పల్కెను. "ఏలినవారిభార్య కలకత్తాలో మృతి నొందినట్లు మాయాఁడి చాల విచారించు చున్నాఁడని మనవిచేయు చున్నది. ఏలినవారు తిరిగి సుముహూర్తముగా వివాహము చేసికొని కొడుకులను గని మనుమలనెత్తి చిఱకాలము జీవింపవలెనని భగవంతుని వేఁడుచున్నది. మీ కొడుకులు, మనుమలు మీ వంటిమంచివారై సంస్థానము నిలుపవలెనని గూడ కోరుచున్నది." నాఁటికి ధనంజయుఁడు "దిక్కుమాలిన కోరికలు. నీ కోరికలు తగలబెట్ట" యని తనలో ననుకొని పైకి మృదువుగా నిట్లనియె

"అమ్మగారికి నా నమస్కారములు చెప్పండి. ఆటువంటి మంచి కోరికలు నా విషయమై యామె కోరినందుకు మిక్కిలి సంతోషించుచున్నాను. కాని మీతో వచ్చిన యా చిన్నదాని గురించి మీ కేమి తెలియునో చెప్పండి."

అవనతిడు పడుచు జమీందారునిపట్ల ననుమానముతో నెగాదిగా జూచెను. ఎందుచేత నన, ముందుపు కలకత్తాలో ధనపుపు జమీందారు చేసిన చేష్టలుకొన్ని యతడు వినెను. అంచేత యాత్రసమిత్తము మయకుఁ బాటిపోయివచ్చిన చిన్నదాని గురించి యా జమీందారు భోగట్ట చేయుట యసలి కిత లిష్టముగా లేకపోయెను. కాబట్టి యతఁడిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.

"అయ్యా! ఆమెను గురించి నేను విశేషముగఁ జెప్పలేను. ఆమె బాలవితంతువు. తీర్థయాత్ర చేయుటకై మాతండ్రాతోఁ బోవనది. అందుకని మేమువూతో దీసికొని వచ్చినాము. అమె గురుదేశములతో వచ్చినా? పాఁచుటకు భగవంతుఁడే యున్నాఁడు. మే మొకరిద్దరోకి పాంచికి రాని గృహస్థులము. ఆటువంటి వాండ్రితోఁ బ్రయాణము చేయుట కిష్టపడము. అపై నమ్మిన్న డెందుకు విడిచిపెట్టినదో, యెక్కడికి వెళ్ళినదో కనుగొనవలసినంత యవసరము మాకు లేదు"

ధన జమీందారు నిరాశాస్పదమగు వుత్తరమును, కోపముచేతను నావిష్టుడై పెదవి కొరికెను. లతితలు తీసెను. ముఖము ఎఱ్ఱ యాయెను. ఆతఁడా కాగితమును విడిచి వుల్లి పీఁకి పీఁకి చిన్నచిన్న ముక్కలుగా చించి, కిటికీ నుండి బైట యేసియు దోచుకొని పోయి మట్లుండుఁడని సూచ్యాదేశము.

అప్పుడొక గ్రామస్థుని కూఁతురు దాల్చిన నున్న పతివ్రత సాలనుండి వాలు తీసికొని తెమ్మంటి కాగారిని వెళ్ళమండెను. వాఁడట్లు పోవుచుండఁగనే యా చిన్నదానిమీఁది దాఁకిన్నలు పడియు. ఆది యక్కడ నేనుఁ తెలియుటకే పోయినను మాత్రము నిజము. స్త్రీ జంతువునకు సహజమైన జాలి యప్పు డామెహృదయమున నంకురించెను. ఆతని నుపేంద్రమున మఱిపించియు మీరది పిశాచిచేష్టలు నా మీఁద నుంచఁబడినవి. ఆతఁడు మీ ప్రయాణమున కడ్డుగా నుండుట యుచితము కాదు. ఆతఁడు మీ వెంట రాకుండ నేనే యేదో చేసెదనని యిచ్చిన మాట నిలుపుకొనుటకై నిలుచుండెను. "అయ్యా! నేను బ్రాహ్మణుల పిల్లను.

క్షాచెంబుతో మీరు త్రాగవచ్చును." అనియతని ప్రక్కనుగూర్చుండి పాలచెంబు డస్సిన మార్గపు నోటికడ్డుపెట్టెను. ఆతడా పాలుత్రాగి మెల్లమీదనే నిద్రపోయెను.

ముప్పదవ ప్రకరణము.

తపస్విని.

హిందూదేశమునందలి నానా పుణ్యక్షేత్రములలో బుద్ధగయవంటి పరమపావన స్థానికి చిహ్నములు కలది మఱియొకటిలేదు. క్రీస్తునకుమున్ను రమారమి యైదువందల సంవత్సరములక్రిందట భూమిమీదట జీవకాలము తిరిగితిరిగి వేసారిన యొక బాటసారి యిప్పుడు ధనంజయుఁడు విషాదుడై పడుకొనినచోటనే తూర్పుండి పాపకర్మములై సద్గతిద్రోహములగుచున్న మనుష్యుల దుర్గతినిగూర్చి విచారించి వారికి మోక్షప్రాప్తిగల్గు నుపాయ మెద్దియని వితర్కించి మనోవేదన నొందుచుండెను. ఆ బాటసారి గౌతమ బుద్ధుఁడు. ఆతఁడు బోధించినమతము బౌద్ధమతము. ఆమతమీ కాలమునఁ బ్రపంచములోఁ గలమానవజాతిలో నాల్గవవంతు జనులచేత నమస్కరింపఁబడుచున్నది. మానవహితమైన పరిశుద్ధజీవనము, సర్వభూతదయ, మనలఁగొట్టి బాధించువారియెడ క్షమ, మనలంద్వేషించు వారియెడ గాఢ ప్రేమ మొదలగు నుత్కృష్టధర్మముల నాచరింపుమని హిందువులకు, హిందువులకే గాదు లోకమానవులకు బోధించెను. ఆధర్మములను హిందూదేశ మందలి వేదములు పాదములు విని యవలంబించిరి. ఆవి చీనా దేశమునను, జపానుదేశమునను బర్మాదేశమునను, సింహళద్వీపమందును గలజనులచేత నంగీకరింపఁ బడినవి. భూతిళిందమున కసతిమూలమున నున్నతోర్తారుదేశము, సైబీరియాదేశము మున్నగుచోట్లనుసుఁ వ్యాపించెను.

హిందూదేశ చక్రవర్తులలో నగ్రగణ్యుఁడని చెప్పఁదగిన యశోకుఁడు క్రీస్తుశకమునకు ముందు మూఁడువందల సంవత్సరముల క్రిందట బౌద్ధమతి మవలంబించి యామత ధర్మములను బోధించుటకు [illegible] వారిని [illegible] యొక్క కొట్టకొనలకు పంపెను. ఈ బౌద్ధమత బోధకులు సింహళాదులకు త్రోత్తమతమును దక్షిణదేశము నలేగించిరి. ఈజిప్టు, సిరియా, మాసిడోనియా, గ్రీసు, ఇటలీలను ఏసియాదేశ సైదు పశ్చిమార్ధ్యములలో బౌద్ధమత బోధనము విపులముగాఁజేసిరి. ఎన్నఁక్రీస్తు

పుట్టినప్పుడతనిజన్మస్థానమగు పాలస్టయిన్ దేశములో బుద్ధదత్తుడగు నొకభిక్షువును ధర్మశర్మములను జనులకు బోధించుచు బౌద్ధసంఘములు నిర్మించుచుండెను.

మహాత్ముడైన కుశోక చక్రవర్తి గతించినతరువాత ననేక సంవత్సర శతములు చెల్లిన పిదప శాక్యసింహపూర్తిగా జైన మహాత్ముడు హిందువుడో మున్న బహాఉల్లాహుడగు గౌతమబుద్ధుడు సర్వభూతదయాత్మక మైన మతము మశంబుసందోలు లో నొల్ల భారతదేశమున మాంచంద్ర తారార్కసంస్థాయిగా నుండునట్లు జగద్ప్రసిద్ధ మైన యా దేవాలయమును గట్టించెను. ఆగొప్పదేవాలయము పూజాసామగ్రులు లేక కాల వశమున శైథిల్యము పాలయ్యెను. ఈకథాకాలమునకుఁ గొంచెముపూర్వము బ్రిటీషుగవర్న మెంటువారు దయారస ప్లావితులై భరతఖండమునొక్క ప్రాచీనోన్నత్యమునంతఁ గల గొంచమునేతి గుడిమరమ్మతు చేయించి సుచిస్థితియం దుంచిరి. ఆదేవాలయపు మెట్ల మీఁదనే పాపము! ధనంజయుఁడు నిద్రించి హృదయవేదన మఱచెను.

ఉదయకాల ప్రభాకరుఁడు దేవాలయముయొక్క యున్నతశిఖరమును దన యరుణతేజముచే మెఱయఁజేసి నలుదెసలఁ గాంతులు వెదజల్లెను. బౌద్ధసంబంధము లగు విగ్రహములు బొమ్మలు నానాట దొరకినప్పు డెల్లదెచ్చి దేవాలయ సమీపమున నొకచోటఁజాగ్రత్తఁ బెట్టిరి. సింహళస్వీపమునుండియు బర్మాదేశమునుండియు బుద్ధగయా క్షేత్రమును సందర్శింపఁ వచ్చిన బౌద్ధులోకులను గాపాడు వస్త్రములను ధరించిన శ్రమణ కొకడు దివ్యస్థలములకుఁ దీసికొనిపోయి దర్శనీయములను చూపుచుండెను. హిందూ మతస్థులగు తీర్థవాసులు గూడ నందందుఁ దిరిగి చెట్లక్రిందపడుకొనుటకై నిప్పులు రాజ వేసిరి. కొందఱు వర్తకులు తిమకొట్లు తెఱచి సాకులు వెలుపలికిఁ దీసిరి. తీర్థవాసులకు మిక్కిలి ప్రియములగు బొమ్మలు మొదలగు చిత్రవస్తువులను గొందఱు విక్రయింపఁ దొడఁగిరి. దట్టము లగుచెట్లతో, గడ్డియిండ్లతో, భవంతులతో నిండిన చిన్నగ్రామము బుద్ధగయ, దేవాలయమును జాటియుండెను.

గుడి మెట్లమీఁద నిద్రించుచున్న ధనంజయునిప్రక్కఁ నొకయంగన కూర్చుండెను. కాషాయవస్త్రములు ధరించినను నా యువతి బౌద్ధస్త్రీమణికాదు. ఆమె హిందూస్తాను రాలు. సన్యాసినియై యుండవలె లేక తపస్వినియై యుండవలె. ఆమె తలపై ద్రవిడ నైపుణ్యమాలుతోఁ గట్టుకొనియెను. ఆ రుమాలులో గొంతభాగము మొగము భుజము ల మీఁదను వ్రేలాడుచు నామెకు మేలిముసుగయ్యెను. ఆమెశరీరము నిండినట్టిమే

యెట్టనియంగరకా బొడిగి యొక కాషాయవస్త్రము నకుముకు గట్టుకొనియెను. సన్యాసులు ధరించుదండ మామెచేతిలో నుండెను. పాదములకు నగలులేవు. అలసి మేనుపుచి నిదురించుచున్న యా బాటసారివంక నామె యెన్నోసారులు చూచెను. అన్నిమాటు లామెకన్నులు బాష్పపూరితములయ్యెను.

ఆ నిద్రితుడు మేల్కొనునప్పటికిం జాలప్రొద్దెక్కివది. తనక్షేత్రములనంజూచు చున్న యా క్షేత్రములను జూచినతోడనే యతడు మహోత్సాహమునొంది కన్నులుమూసి తొవ చేతులు రెండుఁజెక్కి భగవంతుఁడిట్లు వేఁడుకొనెను. 'ఓ దయాసుయా ! పరమేశ్వరా ! ఇది స్వప్నమే యైనపక్షమున నాకు మఱలఁ దెలివిగావుండఁ జేయుము.'

"స్వామీ ! ధనపుత్రప్రియా ! నన్నునుఁబాసి మీరిక్కడకెట్లవచ్చితిరి ? ఇల్లులేక దేశద్రిమ్మరితనివన్న మీరనుసరింపరాదా ?" తపస్వినీమణులు భుజములుండి వెలువడిన మాటలు భూర్వాగాధలను, బూర్వకాలమునకు సంబంధించినట్టి మనోజ్ఞమైన పాటవలె నాతని చెవులకు విందొసరించెను.

"నాయాస్మ నంటియున్న పాపకళంకమును భగవంతుఁడు తుడిచి వేసెనా ? నా ప్రాణమా ! నా ఉమా ! నా ప్రియురాలా ! నిన్ను ప్రాణములతోఁ జూడ గలిగితినా ?"

"మీ యుమగాను. మీ ప్రియురాలుగాను. మీ భార్యగాను. ఓధనపుత్రప్రభూ! నేనేనుమహ్యునకు భార్యగానుండుట మానుకొంటినియు, నామనస్సు, నా హృదయము, నా శరీరము, నా ప్రాణము భగవంతునకే యర్పణ చేసికొంటినియు నా మేనునున్న కాషాయవస్త్రములే చెప్పుచున్నవి" యని యా యువతి మెల్లగాఁ బ్రత్యుత్తరమిచ్చెను.

ఇద్దఱు నొకనిముసము మాటాడుకుండిరి. కొంతసేపటికి ధనంజయుఁడిట్లనియె. "ఉమా! నీచేతులు నాచేతులమీఁదఁ బెట్టుము. చెడిపోయిన నాతిల పిచ్చిపిచ్చి శలంపులఁ దలంచి పిచ్చి వాఁడై యున్నట్లూహింపుకొనుట లేదనియు, నిజముగా జీవించి నీవు యున్నావనియు, స్వానుభవముచేత నన్నుఁ గ్రహింపనిమ్ము."

ఆ ముని తన హస్తముల మీఁదవైచి చిఱపరిచితమైన యా స్పర్శచే మేను పులకాంకురవంతమై వణఁకెను. వడఁకుటయు నామె వెంటనే తన చేతులను వెనుకకు లాగుకొనెను.

"ఊఁడు. ఊఁఁఁ! ఊఁఁఁ! వన్నె నీపాదములు స్పృశింపనిమ్ము: క్షమింపుమని నిన్నే వేఁడుకొందును. ఎఱుఁగుదువా? చిన్నప్పాయమున నీకు సేవగలుగఁజేసిన కష్టము లిన్నియన్ని కావు. నా హృదయముతుండు నిన్ను కరిమికొనియెను. హృదయము నుండియే కాను. నా ముంటనుండిపూఁఁ కరిమిచేసితిని. నూఁఁఁఁకాఁఁతత్తైవ నిన్ను రెండ్రిమ్మఱి జేసితిని."

ఆని యుత్తఁడాయుంగన రెండుపాదములు ఒట్టుకొని గడగడవడఁకుచు గన్నీటితో నామె పాదములను దడుపుచుండెను. వడఁకుచున్న యా పురుషుని పట్టుదప్పించుకొని తన పాదముల నావలికి దీసికొనుచు కామె నిజగిజ తిన్నకొని యెట్లో యావలఁబడెను. పడి యీసారి యతని దగ్గఱకుండఁక కొంచెము దూరమున నిలిచి సన్నని యెలుగుతో నిట్లనియె. "స్వామీ! ధనపుత్రప్రభూ! పూర్వాశ్రమవృత్తాంతము స్మరణకుఁ దేవలఁగ. గతంనాఁ్ది. ఆది మనయిరువుర్నవదుము భూస్థాపితము కావలసినదే ఎవ్వఁఁకును పాప కర్మంబులెల్ల గడిగికొమ్ము సమర్థుఁడో యాతని క్షమార్పణము వేడుఁడు."

"ఆహా! ఆఁఁడే నా పాపములను క్షమింపుఁగాక! ఆతని కరుణారసమే నా కిప్పుడు విశేషముగఁ గావలసియున్నది. నేఁఁంచిచిత్తక్షోభము నొందితినో నీవు తోసి కొన్నపక్షమున నీవుగూడ వన్నఁ దప్పక క్షమింతువు. గతవృత్తాంతము మిగుల భీకరమై భూరమై భవలను రాత్రియు వన్ను వేధించుఁది. నాఁఁంతిట తల యేఱుపట్టినది. దృష్టి మందగించినది. నే నెట్టస్థితిలోఁ బడితిని. ఆందుచేత నాకూపిరి సలుపలేదు. నాయెడల దయుఁజూపువారు లేఁ్ది. భూమరణము నావల్లనఁగెనని, స్త్రీ హత్యఁజేసిన మహాపాతకుఁడనని, నేవహోరాత్రములు కుందితిని. నానువను మండిపోయెను నాశత్తువు పేరుకొనిపోయెను. నాగుండె కొట్టుకొనుట మానెను."

"కటకటా! మీరు మహాదుఃఖి మనుభవించినారు. దుఃఖార్తులకు దయామయుఁడగు పరమేశ్వరుఁడే శరణము."

"ఆనరాత్రిను హత్యలు నాయెదుట జరిగినట్లు నేను స్వప్నములు కాంచితిని. ఆభయోత్పస్వప్నములోనుండి నేనుమేలుకొని భీయుకంపితుఁడనై కేకలువేయుచు గుభాలున లే తిని. ఆవంతాము నవపభూహృదయము నాశనము చేసితి ననియు మళ్ళగ జీవనము వంటిపాలు చేసితి ననియు నేను గ్రహించఁగలిగితిని. గ్రహించి బిగ్గఱగా నేడ్చితిని. నాయేడ్పు వినువారెవ్వరు? నాపై జాలిపడు వారెవ్వరు?"

"ఓధనపురప్రభూ! ఆలాగనవద్దు. నేను పరిత్యజించిన జీవితముయొక్క పూర్వవృత్తాంతమును గాని, తత్సంబంధములైన సుఖములుగాని దుఃఖములుగాని తలపనిచెప్పులఁబడరాదు."

"ఓహో! భక్తికూర్మునఁ బడినయెడల మనస్సున కూరట గలుగునని నీవుసంసారసంబంధములైన సుఖములు దుఃఖములు వదలుకొంటివి కాఁబోలు. ఇక నాయవస్థయెట్లుండెనో చూడు! నీవు విడిచిపెట్టివచ్చిన ప్రతివస్తువు, పూర్వపరిచితమైన ప్రతిపదార్థము నూతులవలె నాకన్నులలో గ్రుచ్చికొని నాకు బాధ గలిగించెను. ఆబాధపడలేక యెట్టకేలకు మిక్కిలి యసహ్యమైన యాకలకత్తా గృహము విడిచి తలదాఁచుకొనుట కేదైన ప్రశాంతమయిన యిల్లు దొఱుకునా యని వాడవాడలందుఁ దిరిగితిని. చివరకొక సారి మనవిందుగారి యింటికి వెళ్ళితిని. ప్రపంచములో నెక్కడనైన శాంతముండినపక్షమున నది యా మిగ్గృహమందే యున్నది. ఆమె హృదయమునందే యున్నది. చిన్నతనములో నీవంటే ఆమె కెంతో ప్రేమ. అలాటిప్రేమ మఱియెవ్వరికి నుండదు. నీ పేరామె కిప్పటికి జ్ఞాపకమే. ప్రాత స్నేహితులమాట అంతిచక్కగా జ్ఞాపకముంచుకొనువారు మఱిలేరు. ఆమె యనుగ్రహమును నేను వేడుకొంటినా, ఆమె నన్ను క్షమించి యించి మనస్సున కూరట గలిగించునని నే ననుకొంటిని."

ఊపఁ కన్నులు తడి యయ్యెను. మరలఁగలసికొను నాశలేక తాను విడిచివచ్చిన బాల్యస్నేహితురాలియొక్క మాట వినఁబడఁగానే కాషాయవస్త్రముల యడుగున మాటువడియు హృదయము శోకావిష్ట మయ్యెను.

"నేను బింబిగృహమునకు వెళ్ళియుంటిని! కాని యామె కలకత్తావిడిచి తాల్పు కారణకు వెళ్ళినది. అక్కడకు వెళ్ళుటకు నాకు మొగము చెల్లినదికాదు. అప్పుడు కాళీమాట జ్ఞాపకము వచ్చినది. ధనపురమున బయలుదేఱి వర్ధమానముపఁటకు రాత్రింబగలు నడచితిని. రాత్రులు పల్లెలలో గుడిసెలలోఁ దలఁదాచుకొనుచు గడ్డివాన్పులమీఁదఁ బండుకొనుచుఁ బయనము చేసితిని. ఒకనాటి రాత్రి మిక్కిలి ప్రొద్దుపోయిన తరువాత వర్ధమానముచేరి ఎడతెగనున్న చేతితో జగత్కిశోరుని తలుపు తట్టితిని. వారు జగన్నాథయాత్రచేసి క్రొత్తగావచ్చి యిల్లుచేరిరి. వారు నన్నెంతో దయతో నాదరించిరి. కాళీనాదుఃఖములు శ్రద్ధతో వినెను. సహజముగా మిక్కిలి మృదువైన యామెహృదయము జాలిచే గరగిపోయెను. ఆమె చిన్నప్పుడు పట్టుకొన్నట్లే నాచేయి బట్టుకొని గదిలోనికి దీసికొనిపోయి నీపేరు గౌరవించి నీయిష్టప్రకారము నేను నడచినపక్షమున నీవు నన్ను

దప్పక క్షమింతువని నాతో నొక్కి చెప్పినది అమాటలు బహుసంతోషమునపరుగుచున్న నాహృదయమునుమీద సమృతవర్ష బింగువులవలె బడెను. నీవు వెళ్ళిపోయిన తరువాత నేను హాయిగా నిద్రించినరాత్రి యూరాత్రియే. ఆమె చూపినదయకుఁ బ్రేమకు భగవంతుఁ డామెను రక్షించుఁ గాక!"

అట్లు చెప్పి ధనంజయుఁడొక్క నిముసమాగెను. రెండు కన్నీటిచుక్కలు చెలి యొక్క కంటినుండి దిగి చెక్కిలమీఁదఁ బడి జారెను. పిమ్మట సతీడు మునుపటికంటె నెమ్మదిగాఁ దనకథ వినిపించెను.

"ఉమా! నీప్రణయమునకు గడపటిగుర్తుగా నీవు విడిచిపోయినజాబు నిరంతరము నాహృదయమునం దున్నది. ఆజాబునుబట్టి నేను మాటాడెనెవరిది దేవాలయమునకుఁ బోగిటిని. కాళియు నామెమగఁడు వచ్చోటికి నామెంట వచ్చిరి. నిన్ను గుఱించి వారేమియు నెఱుఁగరు. వారునన్ను గోయిపుత్రుమువకుఁ బంపిరి. నీవు గయకు వెళ్ళితివని నాకక్కుఁడ దెలిసినది. నేను నిన్ను గయికుపచ్చితిని. నీకొలఁకు గుడిలోను బజారులోను వెదికితిని. నది ప్రక్కను నీమీఁద నొకికల గంటిని. ఇంకనధికముగాఁ జెప్పవలెనా? భగవంతుఁడు నాయువును నాకిచ్చినాఁడు నాప్రాణము నాకిచ్చినాఁడు. నాయాత్మ నాకిచ్చినాఁడు."

తపస్విని వేషముక్రిందనున్న యా స్త్రీహృదయము మఱియొకసారి శోక వ్యాకుల మయ్యెను. ఆ స్త్రీ నేత్రములు మఱియొకసారి బాష్పాకులితము లయ్యెను. గద్గదస్వరముతో నాతపస్విని యిట్లనియె. "ఓధనపుప్రభూ! మనుష్యమాత్రులకు క్షమించుటకు శక్తిలేదు. భక్తవత్సలుఁడగు పరమేశ్వరుఁడే మనజీవితములు పరిశుద్ధములగఁ జేయుగాక. కాని పనికిమాలిన యాదుదాని ప్రార్థనలు ప్రయోజన కరము లగునని మీనిమిత్తమాత్రప్రార్థనలు వినుమువాపు కరుణాసముద్రుఁడు, పతితే పావనుఁడు నగు పరమేశ్వరుని సన్నిధికిఁ బోవుచుందును. మీరు దారుణదుఃఖ మనుభవించినారు. అది దీర్ఘకాలముసాడి మనుభవించినారు. పూర్వకృత దోషము మీరు ధీయంకిం ప్రాయశ్చిత్తములఁ జేసికొన్నారు. ఈనా హృదయము మీయెడల రవంతయైన క్రోధము గలిగియుండదు. నేను జీవించి యుండినఁతకాల మిట్లే ఇందుకు భగవంతుఁడే సాక్షి."

"ఉమా! దయారసపూరితములైన యా పలుకులకు నన్ను భగవంతుఁడాశ్వదింపు గాక! నేను నీయెడల దోషములు చేసితనియు, నీవు యోగ్యురాలవై నన్ను క్షమించితి వనియు నేను జీవితాంతమువఱకు జ్ఞాపకముంచుకొందును. దోషములు చేసి మనస్తాం

తుఁడనై నేను నిన్ను మఱలఁ జేరితిని. వాదోపసహరణార్థము నీపు భగవంతుని ప్రార్థించితివి. ఇక్కడికి నాకథ ముగిసినది. నీ దుఃఖవృత్తాంతము చెప్పు ! నీ వేకాకివై యిట్లు సంచరింపనేల ? చెప్పు !

"ధనపురప్రభూ ! కాను. నా వృత్తాంతము దుఃఖకరమైనదికాదు. నిన్ను శరణు జొచ్చువారికి పరమేశ్వరుఁడు దుఃఖములుబాపి యూఁట గలిగించునుగదా ? తపస్వినీ శీలము గ్రహించి తీర్థయాత్రలు చేయుచు ధర్మకార్యముల నెఱపుచు భక్తిపరులై జీవ యాత్ర గడపువాట్టి యంగన లీ దేశమున నెంతోమంది కిలరు. వేనట్టివారి నెందఱనో గలసికొంటిని. వారు దేశమంతటఁ దిరిగి మానవసేవ్రిములు సాధారణముగాఁజూడఁదగునని యనేక పుణ్యక్షేత్రములను సేవించినారు. గంగామాతకు జన్మభూములైన గోముఖ మండలి మండిమ్బులు ప్రస్నలాఁ జూచినారు. కాశ్మీరమండలి మంచుకొండలలో దాగియున్న దివ్యస్థలములు మెట్టినారు దిక్షిణాపథంబున సీతారాముల నివాసముచేఁ బావనమైన గోదావరీసరంబుల కేగినారు. కృష్ణాకావేరితీరములం దున్నప్రాచీన దేవా లయముల సందర్శించినారు. సర్వవ్యాపకుఁడైన దేవదేవుఁ, నతనిచేఁ గట్టఁబడిన దివ్య స్థలములలో దర్శింపఁబడుచు, దుఃఖార్తులై, శోకపీడితులై వేదనపడుచున్న యాదేవదేవుని భక్తుల నాదరించి యేడిదెయేని సహాయము చేయుటయు వారి పవిత్ర సంకల్పము. వారి జీవనము యోగినీజీవనము. అనదియైన యీవేదరాలినిఁగూడ వారు దీవించి తగు సహాయముచేయుట కొడంబడిరి. వారిసాంగత్యముచేతి సంసారసంబంధములైన దుఃఖము లను మఱచి వేదనలను నేను మఱచి పోనుము. వారితపస్వినీవేషము నేను ధరించితిని. వారివలె మిక్కిలిపవిత్రజీవితమును గడపులుకై ప్రయత్నించెదను. అట్టి పవిత్ర జీవితము నందే నిజమైన యానందము కలదు."

"ఉహూఁ ! నీసంకల్పము మిక్కిలి గొప్పది. అది నీపూర్వాశ్రమ చరిత్ర గమనింపఁజాలి యున్నది. కాని భగవంతుఁడిఁ తిన దివ్యస్థలములను దర్శించి సేవింపువారి వ్యాజ నమస్కారములను మాత్రమే పరిగ్రహించి నన్ను వదలిపోను చున్నావా ? నిరాశుఁడఁ జేయకు, దుర్బలులను స్త్రీలనుపయోగకరంగా జేసికొని యుద్ధువారిని, వీరు పేదలన్న, పల్లెగుడులను రక్షించువారిని, సంతోషాశ్రువులు గ్రుచి ఓదార్చువారిని, భగవంతుఁడు చూపెడని నీయుపేక్షయమా ?"

"కాను ! నిరాశుఁడఁ జేయుచు ధర్మమార్గ మవలంబించువాఁడు దేవాలయముల లోని కైంకర్యములకంటె నెక్కుడు శ్రేష్ఠకార్యమున, యాబాలికవిషయమీఁద నిమ్ము బోకింతు

నెక్కువ బలిని జేవదేవప్రీత్యర్థమై చేయుచున్నా రని మన గ్రంథములలో వ్రాయబడి యున్నది. సంసారయాత్రకుఁ దగనియాడువారిఁ దగనివగవారిఁ గదా దుర్బలత్వము చేఁ దాపసవృత్తి నవలంబించు చున్నాఁడ. ధనపుర ప్రభో! ఆట్టి దుర్బలత్వముచేత బాధ పడువాటిలో నేనొకఁడను. సంసారధర్మముల నేను సరిగా నడుపఁ జాలనైతిని. ఇంక సన్యాసమే నాకుఁ బొసగఁ.”

‘ఉమా! సంసారధర్మములఁ నీవు సరిగా నడుపకపోలేదు. మహారణ్యములలోను నిర్జనస్థలములలోను తపస్సుచేసిన మునులలోను బ్రహ్మచారులలోను నీకంటె నెక్కువ క్లేశము నొందినవారుండరు. నీవలెఁ బరమశాంతముతో మహాధైర్యముతో దుఃఖముల నణుచుకొనిన వారుగూడ నుండరు. సంసారధర్మములను సరిగా నడుపఁజాలనివాడను నేను. పవిత్రపదార్థములమీదికి హృదయమునుద్రిప్పినవాడను నేను. దుర్బలుడగువాడను నేను కాబట్టి చేయరాని పనులు చేసినవాడను నేను. సహాయము కావలసినవాడను నేను. తప్పుదారిపడి పోయిన మగని యండనుండి చేయరాదియిచ్చియతనిని మంచిదారిని నడిపించుటకు దోసు పడినగూడదా?’

“ధనపురప్రభూ! నన్ను తిప్పుదారిని దింపవద్దు. ఆపదానిసవస్సు మిక్కిలి యర్థవంతమైనది. ఆది సాధారణముగా మంచిదారిని నడుపనే నడుపవద్దు. నడుచుచున్న దారిని మీరు మార్పవద్దు.”

“ఉమా! నామాట యటుండనిమ్ము. పాపము పుత్రికావియోగముచేత నత్యంత వైక్లవ్యమునొందిన మిత్రుఁడైన నీవు ఓదార్పవలదా? ఆమె పెక్కుపుత్రికానిధియుఁడు. పైశాచమునలో నామె కొంతటి కష్టనిష్టలు మనకెవ్వరు లేరుకదా! కాలమాన్పు మైపప్పుఁ జేత నీవొక్కపోయినంత లేదుకదా! నిన్ను కని పెంచినవంకకిదియా ప్రతిఫలము! ఆమె జీవితమస్తమించుకాలమున నామెకుఁ దనంతి యాహ్లాదము నీవు గలుగఁ జేయకుండదా?”

“ప్రాణేశ్వరీ! నేను రావాలనని తెలిసియు నన్ను పదలిపోయినదా?”

“ఎక్కడనెన్నండైనఁ జూచినంతనే మేము నీపైఁబాపి నిన్నిప్పటికిని బ్రేమించే జాడలుగానుచున్న ఈ ప్రియమిత్రుని బిడ్డను గౌగిలించుకొనుటకైన నొకసారి రాకూడదా? బిడ్డ పిల్లలనొకసారి యెత్తుకొని ముద్దాడరాదా? లేక వివస్వంతో పండ్రను మా సిన్నయేడ్చి మా సిన్నయేనని యీ ముద్దుమాట గట్టుకట్లబడుచుండెనే. నీకు ప్రేమమిత్రమైన కాళిదాసుఁడు చెప్పకటి సోదరీమైత్రి నెఱుఁగవలదా? పాపము! అల

చెడి దుఃఖసముద్రనిమగ్నమైన సుధ నూరార్పగూడదా ? ఇంటియొద్దకఱిగి చేయవలసిన యీ ధర్మములకంటె సన్యాసినీ ధర్మములు మిక్కిలి యుత్కృష్టములని నీవనుకొనుచున్నావా ?

బంధుమిత్రజనముల తలంపులు మనస్సున బాధరకాగానే వెక్కివెక్కి యేడ్చుచు ఊపు 'నాకిల్లులేదు వాకిలిలేదు' అనెను.

అనవుడు ధనంజయుఁడిట్లనియె "ప్రియురాలా ! నీకిల్లులేకేమి ? పళ్ళాత్తప్పుడైన నీ మగఁడహృదయమే నీకు దివ్యభవనమైన యిల్లు. క్రొత్తగా నీవు కౌపుగమునకు వచ్చిన నాటి కాలముఁదలచుకో ! నా కిన్నులకు నీవెంతప్రేమమై యుంటివి. కిర్మవళమున నేను తిప్పుదారుల పట్టితిని. నేను భ్రష్టుఁడనైతిని. ఘోరపాపము చేసితిని. కాని ఊహా ! నమ్ము నామాట. నీ యనురాగము నేనెన్నఁడు మఱువలేను. క్రొత్త పెండ్లికూఁతువై యెక్కుడు మనోహరమైన దానవై, యెక్కుడు మధురమైనదానవై కనఁబడుచున్నావు. వధూభవై మా యింటికివచ్చి నా శిక్షలోనే పెరిగి నిండు జవ్వనముదాల్చిన నాటికంటె వేవనాదోయమానమైన నాహృదయమున కిప్పుడెక్కువ ప్రియమును గూర్చుచున్నావు. ఇఁకమందు ధర్మార్థ కామములయందు నిన్నతిచరింపను. ఈ ధర్మపరిపాలనము నాచేఁ జేయింపుము ! నాయందు దోషారోపణము లేకుండ నన్నుఁగాపాడిన పరమేశ్వరునియెదల నేను గృతజ్ఞుఁడనై యుండెదను."

ఉమ మేను కంపించెను. కన్నీటిచే గంతము పూడిపోయెను. మానవ హృదయములోఁ బ్రభవించు ప్రతిరసమును లోఁబఱచుకొని యడచివేయవచ్చును. జ్ఞాపకమున్న ప్రతి విషయమును జెరిపివేయవచ్చును. కాని పతివ్రతయైన కాంత తాను మున్ను మనసారవలచి ప్రేమించిన యా మనోనాథుని యనురాగము మాత్రము మఱిపఁజాలదు. పృథుమైన స్త్రీ హృదయమునుండి బయలుదేఱుచున్న ప్రేమరసచిహ్నముల నడఁచి కప్పిపుచ్చుటకై యా తపస్విని యెంతో ప్రయత్నము చేసెను. ఎట్టకేలకామె మాటలాడినప్పుడు మనోదౌర్బల్య మెంతదాచినను దాగక స్పష్టమయ్యెను. "ఓధనపూర్ణప్రభూ ! గుర్బలురాలైన యాఁడుదానిని వదలివేయుము. మనము కలసికొన్నాము. విడిపోయినాము. ఎవరు ప్రారబ్ధానుభవంతిలో వారు నడుచుట మంచిది. పరమేశ్వరకైంకర్యమునందు నా కభిలాష యున్నది. దానిచే నాకు దుర్భరోపశమన మగును. సంసారములో నాకిట్టి యభిలాష కలుగఁగలేదు. ధనపూర్ణస్వామీ ! మీరుమట్టుకు మీకును గొప్ప కార్యాంతరములు గలవు. మీ సోదరులకు సాయము చేయవచ్చును. మీస్థితికిఁ దగినట్లు మీదేశమునకు, జాలకి సేవచేయవచ్చును. ఈ కృష్ణప్రభార్థములు మీచేఁ జేయించుటకు మిమ్ము గాపాడిన పరమే

ళ్వరుని గొలువవచ్చును. స్త్రీలలోలతకంటె నివి మహోత్కృష్టములైన ధర్మములు కావా? స్వామీ! ఈ ధర్మముల నెఱవేర్చి దీనురాలైన యీ యాఁడుదానిని దాని యిచ్చవచ్చిన తెఱంగున బోవుటకు విడిచివేయరాదా? ఇట్లు చేయుట భాగుండును. తరువాత నాకు మరణసమయప్పుడు ముక్తి గలిగినంటిమేని మనము మొదట దేనిలోఁ బ్రవేశించి కృతకృత్యులముగా లేకపోతిమో యీ సంసారసంబంధమైన సమాగమమును మఱల నపేక్షింపక కేవల మిత్రములవలె నుండవచ్చును."

"ప్రియురాలా! ఉమా! నేను కృతకృత్యుఁడను కానిమాట నిజము. నీవు వాప్రక్క మఱియొకసారి నిలుచువేని ద్వైతసహాయమున నేనొకసారి కృతకృత్యుఁడను గాఁగలను. నేను నీకపకారముఁ జేసితిని. అపమార్గములు పట్టితిని. తిరిగి గృహస్థుఁడ నగుటకు నాకుఁ దోడ్పడుము. దేవునియెడల చూగిలంబడి ద్రొక్కుట మఱచిన నేను నీయెడలఁ జాగిలపడి ద్రొక్కెదను. ఓ నాజీవతా! నాకు సహాయము చేయుము. నీకుఁ దగినవాఁడను నేనని పించుకొనుటకుఁ దోడ్పడుము."

"ప్రాణేశ్వరా! లెండు లెండు. నేనెల్లకాలము నీభార్యనే యనిపించుకొందును. నామాట నమ్ము! నేను జీవించినంతకాలము, నేను నీభూమిమీఁద దిరిగినంతకాలము, నా హృదయమున మీపైఁ బ్రేమ నిలిపియుందును. ప్రాణేశ్వరా! ఇందు మోసమేమియు లేదు. నా జీవితము పరమేశ్వరుని కర్పించు చేయుచున్నాను గనుక నన్నాఁడుదానినిఁ జేసిన యా పరమేశ్వరుఁడు అతిఁడు తిన హృదయములో భక్తివిషయమునఁ బెంపలసిన ప్రేమరసమును బెంచుగాక! నా మనసులోనున్నది నిష్కల్మషముగా నొప్పుకొంటిని గావున నేనేర్పఱుచుకొన్న పద్ధతిప్రకారము నడుచుకొనినింకు. నా హృదయమున మీ విగ్రహమే యుండునని మీరెఱుఁగుదురు. మఱఁగులేక మన తలంపుల నెఱుఁగఁజాలిన పరమేశ్వరునకు నేను జేయు ప్రార్థనలో మీపేరుగూడ గలిపి చేసెదను. కాషాయవస్త్ర ధారణము చేసినపిదప మనల సంసారములోనికెట్లు ప్రవేశింపఁగలను?" అని యిట్లు వేడ్చుచుఁ బలికెను.

"కాదు. ఓ ప్రియురాలా! ఓ స్త్రీశిరోమణీ! నీ హృదయము నార్ద్రార్ద్రచరణమునందు నిష్ఠితమైయున్నదేని యీ కాషాయశ్రీధారణము నిన్ను వారింపదు. వివాహమునాఁటి రాత్రి నీవు భుజమునపైఁ గట్టుకొన్న యాయినుపబిళ్ళ నీవు తీసి పారవేయలేదు. ఆశుభచిహ్నమింకను ధరించుటవలన నీవు తపస్వినీశీలము సంపూర్ణముగా గ్రహింప లేదనియు, నిప్పుడిప్పుడే దానినిఁ జవిమాను చుఁటినియు నేనెఱుఁగుదును.

ఏశీలము సంపాదించి మూర్ఖనమస్కారం చేసినవారు మరణం బూహ్యాలోకములకు వెళ్ళవచ్చును. అతిథిసత్కారములవలన నీకు నాదానపైయింటి గావున నీను నిన్నుం దీసికొనిపోవుటకు వచ్చితిమి. నీమోది ప్రణయ మెన్నండూ విడువ నట్టిదని, ప్రపంచమంతయు స్త్రీలాల్లన శిరోవేదనమై, పరమపాషాణ హృదయులై, బంధుగణమ నీవాసై చెలయుచుండుటకం దనవిధిగ్ధ యనిపించుకొనుటకు ప్రయత్నము చేయం దలంచినట్టి పుణ్యాత్మురాలా జేయము, హృదయపీఠి పుధిష్ఠింపుము."

హిందూదేశమందలి శీతకాలపు సూర్యోదయములు ప్రభావంతమై శోభనమోదము సూర్యోదయమోదము నిజకాంతిపుంజములు వెదజల్లి, పరిసర ప్రదేశంబులు రంజిల్లజేసి నిజమైన స్త్రీవలెం బ్రణయము జూపి నిజమైన స్త్రీవలె నొనుగుచున్న యా స్త్రీరత్నమువై సుమనోహరంతులు గురిసెను. కమిసపందిన్న గుళ్ళలో గంటలు కింగుకంగుమని యా యువతీయాకాలమన మెలయుచుపుడి గృహము విడిచి తరుగుచున్న యొక యంగన మగని రక్షాబ్రాహ్మణమంత్రపూతజలముల గృహీతయొన్నను. తిప్పుదారి త్రోక్కిన యొక మూన పురుషు భార్యాప్రణయాదరములు రక్షింపబడెను.

ముప్పదిఒకట్టన ప్రకరణము

శాల్పుకారు గ్రామము.

శాల్పుకార గ్రామమున వసంతకాలము నెలకొనియెను. లేతవెదురు చెట్టుమోదం బచ్చనియాకు మృదుత్వమై కవరబడెను. ఉన్నతమైన రావిచెట్లు పాతయాకుల విడిచి మెత్తకొంజిగుళ్ళు దొడిగెను. మామిడిచెట్లు పూచెను. చిట్టు ప్రక్కలనున్న ప్రదేశ మంతయుం గ్రొమ్మావి పూనెత్తావులతో గమగమలాడు చుండెను. మల్లెతీగ నువాసనల వెదజల్లు చెల్లగ్రొమ్మొగ్గలు దొడిగి సేలపై మొలిచిన మొక్కలమీది నక్షత్రములు రాత్రుల్లు శోభ నొదగుగూర్చు చుండెను. హిందూదేశజనులకు మిక్కిలి ప్రియమైన శాల్పుకారవ్వు ప్రతిస్థాయ చెలువునందు వికసించెను.

హేమచంద్రుండు బిందుతోడ గలిసి స్వగ్రామమందు స్వగృహమునం జేరెను. చెఱసాలలో నున్నట్టి తొంభైరోజులు గొంతకాలము పసించి వచ్చినతరువాతి స్వగృహవాసము వారికి హాయిగా నుండి వీడ్కోలుపు కొనినట్లుండెను. హేమచంద్రుని కిప్పుడు చేతినిండబనియుండెను.

క్రొత్తగావత్తడు కట్టించినచావడి యుడయాస్తమయములు పరిమార్జించెడి క్రొత్తులో నిండియుండును. ఉత్తరపు గూడాన్నము వండుటకు నగారాసము లనగా గోధుమ పిండులు లేక బియ్యము స్వేచ్ఛగా బంధుమిత్రులకు, సిగ్గరిపొరుగు వారిండ్లకుం బోయిమాచుచుండును. నూతోలిమయను కాటిమనిషి యుపాధ్యాయునికిం బోయి స్నానము చేయుచుండును. మధ్యాహ్నకాలమున మగడు పంటకాపులతోఁ బనిగలిగియున్నప్పుడు తిరుచుగా నామె పిన తిల్లిం జూడఁబోయి యుపజీవించి యున్నందుకు, దాని మగఁడు దాని నమరాగముతోఁ జూచుచున్నందుకు సంతసించి యానందాశ్రువులు విడుచుచుండును. బింగరొక్క చిన్న బిడ్డలు తియాయస్మస్మచుట్టుఁ జేరి మద్దులపలుకులు పలికి, యామెను మద్దుపెట్టుకొన, వేలవెంట్రుకలు లాగి, యామెహృదయము సంతోష పూరితము జేయుచుందురు.

శరచ్చంద్రుఁడు సుధను వివాహము చేసికొని నవవధూసమేతుఁడైస్వగృహవాసము చేయ స్వాగ్రామమునకు వచ్చెను. ఆనేకదినములు మాసములు విరహవేదనా దోషాయ మానములై భగ్నవనోరథములై యుండియు నన్యోన్యప్రీతిని విడువక యుండిన యాయుభయహృదయములు నవసమాగమ సౌఖ్యాబుధియం దోలలాడెను. సుధయొక్క కాటుక కిన్నలు మరల నొకసారిమెఱసెను ఆమె చెక్కులు మునుపటివలెఁ గృశించినవి కాక స్నిగ్ధములై సంతోషసూచకములై యుండెను. గతిసంపత్సమాన వేసవికాల ములోఁదన యప్పగారియింటఁ బిల్లికూనలం బెట్టుకొని యాడుకొన్న యాచిన్నబిడ్డ వేడు వలపులకు మురికియై, మెయిలు తెలుకొన్నది క్రొత్తదియై మెఱయుచుండెను. ఆమెయెంతి యడంచుకొన్నను నడిగనిరహస్య మయిన యానందము హృదయమున నిండి యుండెను. ఆమె గృహకృత్యములఁదుదిలి యింటికివచ్చినిలుచుని పుగాకి పంట చేయను శరచ్చంద్రుడు పగటెల్ల పనిచేసి గృహమునకు వచ్చినప్పుడు సుధచగ్గరకు యతఁడు పెట్టుకోఁదలఁచిన మద్దు తిప్పించుకొనుటకో లేక గడిలోనికి వచ్చి మద్దుపెట్టు కొమ్మని యాహ్వానము చేయుటకో సిగ్గున గడిలోనికిఁ జనును.

అగ్రహారవాసులు పునర్వివాహము చేసికొన్న యుపతి యని సుధ నప్పుడప్పు డనాదరణముఁ జేయుచుందురు. సవతినుని భార్యకూడ మధ్యాహ్నము తీరికయైనప్పుడు బింగు గృహమునకు వచ్చి యానాటి క్రొత్తవర్తమానములను గూర్చివిచారించుచుండును.

ఒకనాఁడాపె యేడ్చుచు వట్టనొచ్చి "అక్కా! అప్పుడు నేను చెప్పలేదా! కళ్ళుతాకెళ్ళితే మీకులమండదని చెప్పి వల్లుమట్టుకొని పోలేదూ? ఆమ్మాయి సుధ

ఏకీలము సంధ్రైన సూర్యనమస్కారము చేసినవారు పరమ బూర్వ్యాశ్రమములకు వెళ్ళవచ్చును. అనుశ్చనిమ్నమవలన నీకు నాదానవైయుంటివి గావున నేను నిన్నే దీసికొనిపోవుటకు వచ్చితిని. నీవీవాది ప్రణయ మెన్నడూ విడువ నట్టిదని, ప్రపంచమంతయు స్త్రీలలోల్లలో కీలోపితరసమై, పరమపావన చరిత్రలై, బంధురవము లీలాస్థై వెలయుచుండగా నీవనిధ్రు యాచించుకొనుటకు బ్రయత్నించు టేయం దలచినట్టి పురుషుని గృహము జేరుము. హృదయపీఠ మధిష్ఠింపుము."

హిందూదేశమందలి శీతకాలపు సూర్యోదయములు ప్రభావంతమై లోవెలిమోదను సోపానము మీదను నిజకాంతిపుంజములు వెదజల్లి, పరిసర ప్రదేశంబులు రంజిల్లజేసి నిజమైన స్త్రీవలెనే బ్రణయము జూపి నిజమైన స్త్రీవలె లక్షణమగ్గిన యా స్త్రీరత్నముపై సుమనోజ్ఞ కంతులు గురిసెను. సమీపమందున్న గుళ్ళలో గంటలు కింగుకడగుచుని యాయుదయకాలమున మేలుకొనుటకు గృహము విడిచి తరుగుచున్న యొక యంగన వెనుకనే పశ్చాత్తాపముచేత మనోగృహిణియొయ్యెను. తిప్పుదారి లోక్కిన యొక మూన పురుష భార్యాగ్రహణయాత్ర శకునమున దక్షింపబడెను.

ముప్పదిఒకట్టన ప్రకరణము

శాల్పుకారు గ్రామము.

శాల్పుకారు గ్రామమున వసంతకాలము నెలకొనియెను లేతవెచ్చదనము చెట్టుమోదట బచ్చనియాకు మృదుత్వమై కనబడెను. ఉన్నతమైన రావిచెట్టు పాతయాకుల విడిచి మెత్తనికొంజగుళ్ళు దొడిగెను. మామిడిచెట్టు పూచెను. చుట్టు ప్రక్కలనున్న ప్రదేశమంతయు గ్రోమ్మావి పూతెత్తావులతో గమగమలాడు చుండెను. మల్లెతీగ నువాసనల వెదజల్లు చల్లనిగొప్పమొగ్గలు దొడిగి వేలపై మొలిచిన మొక్కలమీది నక్షత్రములు రాత్రిపట్టు శోభ నొనగూర్చు చుండెను. హిందూదేశజనులకు మిక్కిలి ప్రియమైన శాయంకాలవ్యవ్యు ప్రతిధ్వనియ చెలువునందు వికసించెను.

హేమాండు బిందుతోడ గలిసి స్వగ్రామమందు స్వగృహమును జేరెను. చెఱసాలలో నున్నట్లు లలితతోడ గొంతకాలము వసించి వచ్చినతరువాతి స్వగృహవాసము వారికి హాయిగా నుండుటలో కొనినట్లుండెను. హేమచంద్రుని కిప్పుడు చేతినిండబనియుండెను.

క్రొత్తగావత్తడు కట్టించినచావడి యండియాస్థుయుములు పరిమార వచ్చిన క్రొత్తులో నిండియుండును. ఉత్తరపు గూడ్సానకు దగ్గు నగరావాసులనగా గిట్టదు కిబ్బదులులు లేక బిందు స్వేచ్ఛగా బంధనిర్ముక్తులగు, సిగరెట్టుదొరుకు వారియిండ్లకుం బోయిమాచు చుండును. నూరోర్వయసు కాంబడియుండే యాటలు కొనుటకుం బోయి వస్తాలను చేయుచుండును సుధ్యాహ్నకాలమున మగడు పంటకావుతోడ బనిగట్టిగియున్నప్పుడు తిఱుచుగా నామె పిన తిల్లిం జూడబోయి యుపజీవించి యున్నందుకు, దాని మగడు దాని నమురాగముతోడ జూచు మున్నందుకు సంతసించి యానందాశ్రువులు విడుచు చుండును. బిందుయొక్క చిన్న బిడ్డలు తమయప్పన్నచుట్టుం జేరి మధురపలుకులు పలికి, యు మెయి మర్దుచేట్టుకొన, చేలవెంగళకులు లాగి, యామెహృదయము సంతోష పూరితము జేయుచుందురు.

శరచ్చంద్రుడు సుధను వివాహము చేసికొని నవవధూసమేతుడైస్వగృహవాసము చేయ స్వగ్రామమునకు వచ్చెను అనేకదినములు మాసములు విరహవేదనా దోయాయమానమై భగ్నమనోరథులై యుండియు నన్యోన్యప్రీతిని విడువక యుండిన యాయువతీహృదయము నవసమాగమ సౌఖ్యాబుధియం దోలలాడెను. సుధయొక్క కాటుక కిన్నలు మరల నొకసారిమెఱసెను ఆమె చెక్కులు మునుపటివలెఁ గృశించినవి కాక స్నిగ్ధములై సంతోషనూచకములై యుండెను గతిసంపత్సమాన వేసవికాల ములోఁదన యప్పగారియింటఁ బిల్లికూనలం బెట్టుకొని యాడుకొన్న యాచిన్న బిడ్డ నేడు వలపులకు మూకయై, నెయ్యములు తెలుపుకొన్ని క్రొత్తడియై మెఱయుచుండెను. ఆమెయెంత యడంచుకొన్నను నజగనిరహస్య మయిన యానందము హృదయమైన నిండి యుండెను. ఆమె గృహకృత్యములఁదుడి దగిలి యింటికివచ్చి కొని సుగతికి పంట చేయును. శరచ్చంద్రుడు పగటిపొద్దు గడిచి గృహమునకు వచ్చినప్పుడు సుధయుగ్గాక యతఁడు పెట్టుకోఁదలఁచిన మగు లిస్తిచి కొనుటకో లేక గడిలోనికి వచ్చి మద్దుపెట్టు కొమ్మని యావ్వనము చేయుటకో సిగ్గున గదిలోనికిఁ జనును.

ఆగ్రామవాసులు పునర్వివాహము చేసికొన్న యతి యని సుధ నప్పుడప్పు డనాదరణముఁ జేయు చుందురు. సనాతనునిభార్యకూడ మధ్యాహ్నము వీరికైనప్పుడు బిందు గృహమునకు వచ్చి యానాటి క్రొత్తపద్ధతులను గూర్చివిచారించు చుండును.

ఒకనాఁ డాపె యేడ్చుచు వట్టుమై "అక్కా! అప్పుడు నేను చెప్పలేదా! కాఁపాపనెళ్ళితే మీకుఁలమండదని చెప్పి వల్లుగట్టుకొని పోలేదూ? అమ్మాయి సుధ

రోమైనదో చూడు ! నాతియ్యని పెరుగంటే యెంతో యిష్టముకదా ! నవ్వులేకుండా ఆయప్పకు ఊసే రాదుగదా. చిన్నప్పుడే పెనిమిటి పోయిన ఆపిల్ల తిరిగి పెండ్లాడునని యెవరను కొన్నారు. వీమమ్మా అక్కా ! నేనప్పుడు నీతో చెప్పలేదూ. కాలేజీలలో చదువుకొను పిల్లలు చెంతకైన సాహసులే, బ్రతికి యున్నవారిని గొంతుకలుకోసి చంపివేయ గలరు. వాళ్ళు." నవ్వుచు నామెకు బిండిల్లనిపెు. "శరచ్ఛంద్రుడు మాచెల్లెలి గొంతుకింకను కోయలేదు. ఆతడు దానిని వివాహము చేసికొని యావజ్జీవము సుఖపెట్ట దలచుకొన్నాడు."

"అది గొంతుకోయుటకన్న నన్యాయముకాదా ? అక్కా ! ఊరిలో నలుగురు ఏమి చెప్పుకొను చున్నారో విన్నావా?" యని యామె పరిహాసముగా బలికెను.

"అక్కా ! ఊరిలోనివాండ్రు నోరుమూసి పెట్టినదాక యిష్టమువచ్చి నట్లనుకొనీ ! మన మది లెక్కసేయఁ గూడదు. శరచ్చంద్రునికంటె మంచివాడు మన గ్రామములో లేడు. మా సుధకంటె మంచియిల్లాలును లేదు. సజ్జనరక్షకుడైన భగవంతుడు వారిని పరిలఁజేయవలెను."

"అక్కా ! బొనాను. పాపము సుధమంచిదే. నేను కాదనఁగలనా ? నాతియ్య పెరుగంటే ఆబిడ కిష్టుడుకూడ ఇష్టమే. నన్నిప్పటికి అక్కయ్యా అని పిలుచుచునే యుండును. ఆచిన్నదానిని నారాయణమూర్తి కాపాడవలెనమ్మా !" అని కన్నీటిచుక్క విడిచి యామె యవతలకు బోయెను.

తక్కిన యిరుగుపొరుగువారుకూడ నట్లే చేసిరి. కాలము చెడిపోయిన దనియు యువయువతీ జనంబులు చెప్పినట్లు వినక విధేయతిలేక పాడగుచున్నారనియు, వారు చెప్పుకొని విచారించిరి విచారించినను శరచ్చంద్రుని యొక్కయు సుధయొక్కయు మంచి తనముమాత్రము వారు మరుపఁజాలరయిరి. మంగలది కోపముచేత కొన్నాళ్ళు సుధను చూచుటకు రాకపోయినను నొకనాడు చీకటి పడిన తరువాత వచ్చి చూచి యామె కార్శ్యమొదపడి యుండ్రెను. చాకలది మొదట నిష్టము లేకపోయినను దరువాత వారిబట్ట లుదుక నారంభించెను. పరువుగల యిండ్ల బుట్టిన స్త్రీలు వారియింట జరుగు పడుగులకుఁ బబ్బములకు సుధను బిలువ సాహసింప రైరి. కాని యెవరేమైనను క్రోధము నిలుపక యెల్లవారిని సమానద్వేషముతోఁ జూచువట్టి యాపదమ సాధుశీలను జూచుట కెల్లవారు నామెయింటికే వచ్చుచుండిరి. హిందూదేశములో వెలి

యొక్క తీవ్రత మిక్కిలి తగ్గినది. పూర్వాచారములయం దభిమానము గలిగియుండినను జనులు కార్యవాదులు.

తారుణీమల్లికుఁ డొకనాఁడు వర్ధమానమునుండి స్వగ్రామమునకు వచ్చి శరచ్చంద్రునిఁ జూచి యిట్లనియె. 'కాలప్రవాహమున కెదురీతలాడినఁ బ్రయోజనములేదు. శరచ్చంద్రుఁడా ! నీవు గట్టిమనోనిశ్చయము కలవాఁడవు. అనుకొన్నదేదో చేసితీరుదువు. దీని సంగతి సంగ్రహముగా మూఁడుముక్కలలోఁ జెప్పెద వినుము. బ్రాహ్మణులకు మంచి సంతర్పణము కావలెను. కొంబట్టి గొప్పసంతర్పణ మొకటి చేయుదమూ.' అలాగునే తారుణీమల్లికునియింట నొక బ్రాహ్మణసంతర్పణము జరిగెను. తొల్పుకారు గ్రామములో నటువంటి దొన్నఁడు జరుగలేదు. దానితో శరచ్చంద్రునిపై గలవిరుద్ధభావము కొంత మందగించెను.

ఉదయం నొకసారి తండ్రియింటికి వచ్చి చాలదినము లుండెను. ఆమె కాషాయ వస్త్రములు విడిచి ముత్యాలతోను రత్నాలతోను మెఱసెను. ఆమెతల్లికి మఱియొకసారి నమస్కరించి బిందును గౌఁగిలించుకొని హృదయములు సంతోషముతో నుబ్బజేసెను. ఆమె శరచ్చంద్రుని గృహమునకు బోయి కింకములో బంగారపు గొలుసు, చేతులకు మురుగులుపెట్టుకొని తెన్నుజాడపచ్చిన వారిం జూచి సిగ్గున దలవంచుకొని మాటలాడక యున్న సుధను గనుగొని యానందపారవశ్యమున బొప్పుములు విడిచెను. విడిచి యామె సుధను గౌగిలించుకొని 'చెల్లెలా ! భగవంతుడు రక్షింపవలె నన్నా నిన్న" అని యామె పేటలు గల ముత్యాలహారమును దనమెడలోనుండి తీసి సుధ వక్షస్థలమున వేసి "ఇది నీవు వేసుకో సుధా ! నేను చిన్నప్పటినుండి నిన్ను నాచెల్లెలు లాగున చూచుకొన్నాను. చిన్నతనమందే నీవు విధంతువై హాయిగా నున్నందుకు మిక్కిలి సంతోషించుచున్నాను. ఈముత్యాలహారము నీబావగారు ప్రథమప్రణయములో నాకిచ్చినది. భగవంతుఁడు పరమదయాళువై నాకాయనను మరల దయచేసినాఁడు' అని పలికి యామె యంతకంటె నెక్కువ మాటలాడలేక పోయెను. సుధహృదయము తన హృదయముతోఁ బోల్చి కొగిలించి యాసమయమున నామె విడిచినబొప్పు బిందువులు, నిజముగా మితిలేని దుఃఖమనుభవించిన స్త్రీ, తనవలె మిక్కిలి దుఃఖమనుభవించిన మఱియొక సోదరియెడలఁ జూడవలసిన ప్రేమానుబంధమును వెల్లడి చేయుచు హృదయమును భేదించుకొని వచ్చిన పని చెప్పనవచ్చును.

సుధ తనసోదరభార్యయైనదని విని కాళీదాసుఁజాలుట కెంతో యుబలాట పడుచుండెను. కాని ప్రస్తుత మామె ప్రయాణము చేయుటకు వలను పడకపోయెను. జగన్మాతృయాత్రయు జగత్ప్రకాశోరాయుతల్లి ప్రార్థనలు ఘటించిన వనియు, వచిర కాలములోనే జగత్ప్రకాశోరాయుల కుటుంబము క్షేత్రశిఖరపు వలంకరింపఁబడు వనియు, జగత్ప్రకాశోరుని మేనత్తలు మితిలేని యానందముఁ దెలుపు వాక్యములతో నమతిల్లి కొక యుత్తరము వ్రాసిరి. ఆతని మేనత్తలు రాణిగంజలోనున్న ఇంగ్లీషు డాక్టరుస్తు బలి మాయి పిలిపించిరి. ఏమిపిల్ల పుట్టునని తెలిసికొనఁ వారి కెన్నో సారు లనిరి. ఆఁడుపిల్ల పుట్టక, తిప్పుక పుగపిల్లవాఁడే పుట్టునని యతఁడు దృఢముగఁ జెప్పలేనంపున వట్టి పనికి మాలినవాఁడని యా మనుష్యులందఱు నిర్ధారణముచేసి వెళ్లిపోయిన తినమునకు వాని బేవాట్లు పెట్టిరి.

వారములు దినములట గడచిపోయెను. ఒకనాఁడు వెన్నెలలేని రాత్రి సుధ తాళ్ళిచెఱువునకు వెళ్ళెను. త్రాటిచెట్లు తొక్కలనుండి పట్టలను పైకెత్తుకొనియుండెను. ఆకులసందునుండి సన్నినిగాలి పైలుదేఱెను. నక్షత్రములకాంతి చిన్ని తిఱగలుగల నీటిపైఁబడెను. నిశ్శబ్దమైన యా రాత్రికాలము చేదో మూర్ఖనికుంజమునుండి గండుఁ గోయిల సరిసమైన యొక వాద్యాధ్వనిని గ్రుమ్మరింపఁ జొచ్చెను. సుధయొక్క మేలి ముసుగు తలనుండి జారి మెడమీఁద బడెను. తుమ్మెద తొక్కలవంటి వల్లని దట్టపు కురులు ముఖాకృతిపైఁదను ప్రక్కనుండి జారి వక్షస్థలమునఁబడెను. ఆమె చీఱచెఱఁగు సాయంకాలపు మందమారుతముచే నిలుచుకి యిట్టటు గొట్టుకొనెను. ఆ చెఱువుగట్టు మీఁదనిలుపంబడి ప్రక్కిగాఁజొచ్చుగ్యము దిలకించుచుండి నామె చెవులకేదో సన్నని చప్పుడు వినఁబడెను.

ఆమె భర్తయొక్క మనోహరమైన దీర్ఘ కాయము పొదచాటునుండి కనఁబడెను. సుధ ఐందె జేలగట్టి పీఁచుగాళ్ళకీటికి సరళమైన ఇజ్జతన్నావేశంపు ముద్దుగా మేలి ముసుగు మొగమున పైటకొనెను.

"నీవిముసు గెందుకు? మనకు [illegible] చెట్టి చూచువా రీవ్వరును లేరు ప్రియులారా! మన మింక నాఁ యయ్యేంట్లు జేసుకొనుచు యున్నాము. ఆది నీతో జెప్పుదు కొక్కటి వచ్చితిని. నీప్రియుఁడు మళ్ళీ నను సడలుము కొఱకై వెళ్ళలేదు. మాతుస్సును జూచి యాయన యాఁడి స్వాగతమును పడియఁజేయలేదు."

"ఆలాగే చేయవచ్చును. ఎంత త్వరగావెళ్ళిన అంతి మంచిది. మన వివాహ మైనది మొదలుకొని మీ యమ్మగారిని జూడవలెనని నా చిత్తములో యభిలాషయున్నది. మా యయ్యయైనను నావిషయ నింత్రించెను గలిగియుండలేదు. ఇప్పుడు పూర్వకాలపు సంగతులు నామనంబునకు జ్ఞప్తికి వచ్చుచున్నవి. అవి యొకప్పుడు దిబ్బాటుగా వచ్చును. వసంతకాలపు సాయంకాలమున నే నిక్కడ నిలువబడియుండగా నా కొక్కసంగతి జ్ఞాపకము వచ్చుచున్నది. నేను చిన్నదాన నైనప్పుడు పండ్రెండు సంవత్సరముల క్రిందట మాయమ్మతో గలసి నే నీచోటనుకు వచ్చుచుండెడి దానను. నేను పిల్లనైనప్పు డాపె చిరిపోలియున్నది. భగవంతుడు నాయం దినుగ్రహము కలిగి ఆతిమంచిదానిని, అంతి దయ దలదానిని, అంతిప్రేమ గలదానిని నాకు దయచేసినాడు. నన్ను వారిదాని దీసికొని పోయిన నాబాల్యజలమాతో మీయమ్మ గారికాళ్ళు గడిగి యామె జీవన పొందెదను. ఆటువంటివారి దీవెనలు మన కీజీవితమున నెంతో సహాయము జేయును."

"సుధా! బ్రహ్మము. నీవు నిజము చెప్పితివి. పరమబుషీవరులి కృపీవెలు మన మతమున కెంతో సహాయపడును. నీవు నాకల్పవృక్షము తోడనీడవై యుంటివి. నాజీవిత కాలమునిండ నుదయించిన శ్రీ జ్యోతివి. నీవు నాయానందము. నీవు నాకాధారవు. నీవు నాకు గృహలక్ష్మివని కారణివి. నీవు నాదానవు"

ఆ శిల్పిబ్రాహ్మడు పలికి వికసించుచున్న మల్లెపువ్వువలె మనోహరముగా నున్న యా బాలకు మెచ్చుతిన బొమ్మలు చెవిచేసి ప్రణయగర్భితముగా నా యంగనాముఖ మెంతోసేపు నిద్దాగెను. ఆ పట్టు విడిపించుకొనుట కామె యెంతో ప్రయత్నించుచేసి యెట్టులో యాతని బాహువులనుండి తిప్పించుకొని కుంపిని మేనితో నిగ్గిదేలుచు నెమ్మొగముతో దువ్వడికొట్టులోను గుండెతో నెట్లచాటునకు దాగిపోయెను.

రాత్రి నిశ్శబ్దము నుండెను. స్వచ్ఛందమగు తొయ్యలి కాంతి చేయునుగాద

— ♦ ముగింపు ♦ —



ల [illegible] ప్రెస్, ఏలూరు.